గాయత్రి మహా విజ్ఞాన్



## గాయత్రి మహావిజ్ఞాన్ జ్ఞాన యజ్ఞం - హైదరాబాద్ 2003

విజయదశమి 5 నుండి 9/09/2003 వరకూ

హైదరాబాద్ (5-10-03) సాయంత్రము -- ప్రారంభోపన్యాసము

అధ్యాత్మికత ఒక విశుద్ధమైనట్టువంటి విజ్ఞానముగా రూపొందించబడింది. నేను చెప్పున్న ఈ మాటలను చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఇవాళ్టి నుండి 3, 4 రోజుల పాటు పొద్దునా, సాయంత్రము జరిగేటటువంటి క్లాసులలో ఒక విధంగా రాబోయేటటువంటి భవిష్యత్ విద్యావిధానానికి బీజారోపణ జరుగుతోంది అన్నది మీరు మనస్సుల్లో గుర్తుంచుకుని ఈ క్లాసులకి హాజరు కండి. ఏమిటా భవిష్యత్ విద్య? ఏ ఒక్కటి తెలిస్తే అన్నీ తెలుస్తాయో ఆ విద్య మనం నేర్చుకోబోతున్నాము. పూర్వకాలంలో భారత దేశానికి ఈనాడు ఉన్నటువంటి రవాణావ్యవస్థలు, కమ్యూనికేషన్ సౌకర్యాలు కానీ లేనప్పుడు కూడా భారతదేశానికి రావాలి అని మనుష్యులు కోరుకునే వారు. కొలంబస్ అమెరికాని డిస్కవర్ చేయడానికి బయలుదేరలేదు. ఇండియాకి వద్దామని ప్రయత్నం చేసి ఇండియా అనుకుని అక్కడ స్థిరపడిపోయాడు. నేను చాలాసార్లు చెప్తూ ఉంటాను, ఇండియా అనుకుని స్థిరపడిపోయిన దానికే ఇంత గౌరవం లభిస్తే, అసలు ఇండియాకి ఎంత గౌరవం ఉంటుంది అని.

భారతదేశంలో ఈనాటి విషయాన్ని తెలిపేటటువంటి న్యూస్ పేపర్లు కానీ రేడియోలు కానీ, టి.విలు కానీ, ఒక చోట నుండి ఇంకో చోటకి వెళ్లడానికి కావలసిన రవాణాసౌకర్యాలు కానీ లేనటువంటి కాలంలో భారతదేశం ఇంత గొప్పది అని ఎలా తెలిసింది? తెలిస్తే చుట్టూరా 3 వైపులా సముద్రము, ఇంకొక వైపు హిమాలయాలు. దీనిని దాటి ఛేదించుకుని భారతదేశాన్ని చూసి వెళదాము అని వచ్చేటటువంటి వ్యక్తులు ఏమి ఆశించుకుని వచ్చారు? ఏమి పొందారు? అన్న ప్రశ్న మనం వేసుకోము. రత్నగర్భ - భారతీయ సంస్కృతి దేశవిదేశాలలో ఎన్ని రకాలుగా ఉందో మనం కొన్త మ్యాప్‌లు చూస్తే తెలుస్తుంది. ప్రతీచోటా రాముడు, కృష్ణుడు, వినాయకుడు. మాయన్ సివిలైజేషన్ దగ్గర నుండి ఈజిప్షియన్ సివిలైజేషన్ దగ్గర నుండి, ఇంకా ఇంకా ప్రాచీన సివిలైజేషన్స్‌కి వెళ్లిపోయినా కూడా భారతదేశము కాకుండా ప్రతీ చోట కూడా మనకి భారతీయ సంస్కృతి యొక్క చిహ్నాలు కనిపిస్తాయి. ఇదంతా ఎందుకు చెప్పున్నాను అంటే అసలు ఈ భారతీయ సంస్కృతి దేశవిదేశాలకి ఎలా వెళ్లగలిగినది? ఎవరు తీసుకుని వెళ్లారు? అనేది మనం ఆలోచించము ఎప్పుడూ కూడా. మన దేశం యొక్క ఆ గౌరవాన్ని గమనించుకోము మనం. ఇంకో గొప్పదనం ఉంది మన దేశంలో. కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ పండుగలన్నీ ఒకేసారి జరుపుకుంటాము, ఒకే కథలు చెప్పుకుంటాము. దీపావళి వస్తే నరకాసురుడు, సత్యభామ కథ చెప్పుకుంటాము. విజయదశమి వస్తే రావణాసురిడి వధ, రాముడి గురించి చెప్పుకుంటాము, దుర్గాసప్తశతి గురించి చెప్పుకుంటాము. వినాయకచవితి వస్తే చంద్రుడి కథ తప్పకుండా చెప్పుకుంటాము. రామాయణ, మహాభారత కథలు తెలియనటువంటి వాడు ఎవడూ ఉండడు. ప్రతీ ఒక్కడికీ తెలుసు. కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ వివిధ బాషలు ఉన్నటువంటి ఈ దేశములో ఒకే కథ, ఒకేలాగ ఎలా ప్రచారం జరిగింది? ఇప్పుడున్న సౌకర్యాలు ఏవీ ఆనాడు లేవు కదా, కానీ అప్పుడు అందరికి తెలుసు. ఇంకా చెప్పాలంటే ఈనాడే అందరికి తెలియకుండా పోయాయి ఇన్ని సౌకర్యాలు ఉన్నా. ఇప్పుడు కథలు తెలియడం లేదు. నా ప్రశ్న ఏమిటంటే ఈ రామాయణ, భాగవత కథలు ఎలా అంత విశుద్ధ ప్రచారం పొందాయి? ఎలా తెలును అందరికి? మనం సిలబస్ ప్రిపేర్ చేసి, ఇంత మాత్రమే చదవండి అని చెప్పి దాన్ని చదవడానికి టీచర్స్‌ని నియమిస్తే ఆ టీచర్స్ దాన్ని చెప్పడానికి బి.ఇడి., ఎమ్.ఇ.డిలు చేస్తే చివరికి మళ్లా మొదటికి వస్తాము. మాస్టారు మీరు చెప్పిందేమిటో మాకు అర్థం కాలేదండి అంటాము. టీచర్‌గా నా అనుభవం చెప్పున్నాను నేను. కానీ రామాయణ, మహభారత, భాగవత కథలలో ఎవరికి అనుమానం లేదు. ఏది మంచో అందరికి తెలుసు, ఏది మంచిదికాదో కూడా అందరికి తెలుసు. ఆ విద్యావిధానం ఎలా జరిగింది, ఏ విధంగా జరిగింది? అని ఈ రాబోయేటటువంటి రోజులలో తెలుసుకోబోతున్నాము. ద నేచర్ అఫ్ ఎడ్యుకేషన్.

ఏమిటి నేచర్ ఆఫ్ ఎడ్యుకేషన్? దీనిలో మనం మొట్టమొదట భారతీయ జీవిత విధానంలో గుర్తుంచుకోవలసినది. భారతీయ జీవిత విధానంలో మనం ఎలా జీవించాలో, బతకాలో నేర్చుకుంటాము. అది మర్చిపోయాము మనం. బతకడం మర్చిపోయాము మనం. నిద్ర లేచిన దగ్గర నుంచి మళ్లీ నిద్రపోయేంతవరకూ చాలా విచిత్రమైనటువంటి స్థితిలో జీవిస్తాము మనం. నేను చెప్పేటటువంటి ఈ ఉదాహరణని చాలా సీరియస్‌గా గమనించుకోండి.

ఇవి విని వెళ్లిపోయేటటువంటి క్లాసులు కావు. విని, అర్థం చేసుకుని, జీర్ణం చేసుకునేటటువంటి తరగతులు. ఇప్పుడే పుట్టిన శిశువు దగ్గర నుంచి, ఇంకొక సెకండులో చనిపోతాడు అనేటటువంటి వాడు కూడా ఈ విద్యను నేర్చుకోవచ్చు. ఈ విద్య యొక్క సర్వవ్యాపకత్వాన్ని అర్థం చేసుకోండి. ఈ విద్య ఎవరికి నేర్పాలి, ఎవరికి నేర్చుకోవడానికి అర్హత ఉన్నది? అంటే తల్లి గర్భంలో ఉన్నటువంటి శిశువు దగ్గర నుంచి ఎవరైనా నేర్చుకోచ్చు. ఈ ఎడ్యుకేషన్‌ని, ఈ జీవిత విధానాన్ని తల్లిగర్భంలో ఉండగానే ప్రారంభిస్తాము మనం.

చనిపోయిన తరువాత ఆ శరీరాన్ని ఒక యజ్ఞముగా అంత్యేష్టి సంస్కారముగా జరుపుతాము. మన జీవితం శరీరం నశించడముతో, చావుతో పరిసమాప్తి కాదు. శరీరము పరిసమాప్తి అవుతుంది కానీ మీ చేతనత్వము పరిసమాప్తి కాదు అనేటటువంటి ఒక అద్భుతమైన సత్యాన్ని భారతీయులు మనకి అందించారు, మన ఋషులు అందించారు. ఈ జీవించడం ఎలా అనేది ఇంకో విధంగా మీరు చెప్పదలచుకుంటే చేతనత్వ విజ్ఞానము అని అనవచ్చు. ద సైన్స్ ఆఫ్ హౌ టు లివ్. దాన్నే ద సైన్స్ ఆఫ్ కాన్షస్‌నెస్ అని కూడా అంటారు.

ఇది మన సబ్జెక్ట్ మాటర్. గాయత్రి కాదు మన మాటర్, జీవించే విధానము మన సబ్జెక్ట్ మాటర్. ఆ చేతనత్వ విజ్ఞానాన్ని తెలపడానికి ఏడు స్థాయిలలో చెప్పేవారు. ఓం భూర్, ఓం భువః, ఓం స్వః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓం సత్యం. - ఏడు తలాలు ఇవి.

చేతనత్వము మారాలి. ఇది కొన్త జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

నిద్ర లేచిన దగ్గర నుండి నిద్ర పోయేంతవరకూ మన జీవిత విధానము ఈనాడు ఎలా ఉందో ఆలోచించుకుందాము. ఉదయం 8గంటలకి లేస్తాము. లేచిన తరువాత ఆఫీసుకి సుమారుగా 10 గంటలకి వెళ్లాలి. అంటే దూరాభారం వల్ల మీరు లేచిన దగ్గర నుంచి పరుగోపరుగు. ఆఫీసుకి వెళ్లడానికి బయటకి వచ్చారు. జాగ్రత్తగా మీరు జీవితాన్ని గమనించుకోండి. రేపటి నుండి జరగపోయే క్లాసులలో ఈ ఉదాహరణ మనం మళ్లీ మళ్లీ ఉపయోగించుకోవాల్సి వస్తుంది. నిద్ర లేచాము, నిద్ర లేచిన దగ్గర నుంచి ఆఫీసుకి వెళ్లాల్సిన తొందర. బయలు దేరిన తరవాత ఆఫీసుకి, మీ మానసిక స్థితి ఎలా ఉంటుందో కొస్త ఆలోచించుకోండి. మీరు ఏదైనా లాగింగ్ బిహైండ్ ఉంటే వర్కులో ఆఫీసరో ఎవడో తిడతాడేమోనని భయం. లేదూ మీరు చేయవలసిన పనిని ఎలా చేయాలో తెలీక దాన్ని ఎలా చేయాలో తెలియని ఆలోచనలతో సతమతమవుతూ మీరు బయలు దేరతారు. అతికష్టము మీద గంటాగంటన్నర ప్రయాణం చేసి ఆఫీసుకి చేరుకుంటారు.

సరే 9 నుంచి 5 వరకూ ఆఫీసులో ఉండి అలసిపోయి ఇంటికి వచ్చారు. ఇంటికి వచ్చిన తరువాత ఏం చేస్తారు? అంటే మీ జీవితములో ఆఫీసు వర్క్ తప్ప మిగితా దేనికీ ప్రాముఖ్యత లేదు. మీరు మీ మిగతా సమయాన్ని వృధా చేస్తారు. ఆఫీసు 8 గంటలు పోగా, మిగితా 16 గంటలూ కూడా మీరు వృధా చేస్తారు. నిజానికి అది మీకు ఉన్నటువంటి ఫ్రీటైమ్. మీ అంతట మీరు ఉపయోగించుకోగలిగేటటువంటి కాలము. మీరు దేనికి కావాలంటే దానికి ఉపయోగించుకోగలిగిన ఆ కాలాన్ని దేనికీ మనం ఉపయోగించుకోము. అ కాలాన్ని మనం ఎలా ఉపయోగించుకోవాలో చెప్తుంది ఈ చేతనత్వ విజ్ఞానము.

మనం వృధా చేసుకునే ఈ కాలము, మన బాధకి, మన అన్ఈజీనెస్‌కి కారణం. మనకి తెలుసు వృధా చేస్తున్నాము అని, కానీ అందరూ అలాగే వృధా చేసుకుంటున్నారు కనుక అది కరెక్ట్ అనిపిస్తోంది. దీన్నే ప్రజాభిప్రాయం అంటాము. అంచేత ఏది మంచిదో, ఏది చెడుదో తెలిసినప్పటికీ కూడా ప్రజాభిప్రాయం దానికి విరుద్ధముగా ఉంటే మంచిదైనా మీరు దానిని చేయడానికి సాహసించలేక పోతున్నారు. ఈ విషయాన్ని కొస్త జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మీరు బస్సులలో, రైళ్లలో ట్రావెల్ చేయడానికి రోజూ ఉపయోగించే 2, 3 గంటల కాలాన్ని హాయిగా కూర్చుని ఎనీ కన్‌స్ట్రక్టివ్ పనులకి ఉపయోగించుకోవచ్చు.

కానీ అది చెయ్యాలి అని అనిపించదు మనకి. ఎందుకు అంటే ప్రజాభిప్రాయం. అలా ఉపయోగించుకునే వాడిని ముందు అందరూ వెక్కిరిస్తారు. ఈ మహాత్ములందరినీ కూడా మొదట పిచ్చి వాళ్లనే అన్నారు. రామకృష్ణ పరమహంసని ఈనాటికి కూడా పగలాఠాగూర్ అంటారు బెంగాల్‌లో. వెంకయ్యస్వామిని కూడా పిచ్చి వెంకయ్య అనేవారు. దాని తరువాత ఆయన తన జీవితాన్ని ఒక నిర్దిష్టమైన మార్గములో నడుపుకున్న తరువాత ఆయన భగవాన్ అయ్యాడు.

కాలాన్ని కనుక మీరు ఉపయోగించుకోగలిగితే, మీ జీవితాలు ధన్యము అయిపోతాయి. అంచేత మూడో పాయింట్ ఏమిటంటే కాలాన్ని ఉపయోగించుకునే విజ్ఞానము ఇది. మూడు విధాలుగా చెప్పాను. జీవితాన్ని ఎలా జీవించాలో తెలిపే విద్య, చేతనత్వ విజ్ఞానాన్ని తెలిపే విద్య, కాలం అంటే ఏమిటి, కాలాన్ని ఉపయోగించుకునే విద్యని మనం నేర్చుకోబోతున్నాము. దీనినే గాయత్రి యొక్క 3 పాదాలు అంటాము మనం. ఈ క్లాసులు అయిపోయేసరికి, ఈ 3 రోజులు అయిపోయిన తరువాత మీకు ఈ మూడు విద్యలూ రావాలి.

అంచేత గాయత్రి మహావిజ్ఞాన్ అనేటటువంటి దాంట్లో మనం ఇది నేర్చుకోబోతున్నాము. గాయత్రి మంత్రము గురించి మనం నేర్చుకోవడం లేదు. "ఓం భూర్ భువఃస్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్" గురించి నేను ఏమీ చెప్పబోవడం లేదు.

నేను ఏం చెప్పబోతున్నాను అంటే ఈ కాంపాక్ట్ అక్షరసముదాయము, దాన్నే మనం మంత్రము అంటాము. మననం చేసుకుంటే మనకి రక్షించేది మంత్రము. "మననాత్ త్రాయతి ఇతి మంత్రః" - మననం చేసుకుంటున్న కొద్దీ మీకు రక్షణ వస్తుంది. ఈ అక్షర సముదాయము గురించి చెప్పబోతున్నాను మీకు.

నేను కాశీలో హిందీ వ్యాకరణము నేర్చుకుంటున్న రోజులలో ఒక మంత్రము నాకు చెప్పారు. "యమాతరాజనభానలుగా". ఇక్కడకి హైదరాబాద్ వచ్చాక అడిగాను నేను. ఇక్కడ కూడా అదే చెప్తాను సార్ అన్నాడు. ఆ వ్యాకరణములో ఛందస్సు చెప్పబడింది. అది ఎలా ఉపయోగించాలో తెలిస్తే వ్యాకరణంలో మీకు చాలా మార్పులు లభిస్తాయి. ఉత్తినే మంత్రము అంటే అది ఉపయోగపడదు. అదే మంత్రముని అర్థం చేసుకుని చేస్తే అది ఉపయోగపడుతుంది. అంచేత అది, లేక మంత్రము తెలియాల్సిందే. కానీ ఆ మంత్రము మీకు ఎలా ఉపయోగపడుతుందో తెలియకపోవడం వల్ల ఇది చేస్తే మనకి ఏం లాభం వస్తుంది అనేటటువంటి ప్రశ్నలు మనకి వస్తూ ఉంటాయి.

ఆధ్యాత్మిక జగత్తులో ఇంకో విచిత్రమైన సిట్యువేషన్ మనకి తగులుతూ ఉంటుంది. కామన్‌సెన్స్ ఉండదు. కోపం తెచ్చుకోకండి. ఆధ్యాత్మిక జగత్తులో ఎందుకో మనం కామన్‌సెన్స్‌ని పక్కన పెట్టేస్తాము. ఒక వ్యక్తి ఇంజనీరు అవ్వాలి అనుకుంటే ముందు 10 క్లాసు వరకూ చదవాలి, దాంతరువాత ఇంటర్‌మీడియట్ చదవాలి, ఎమ్‌సెట్ రాయాలి, అందులో సెలక్ట్ అవ్వాలి, సెలక్ట్ అయ్యాక చాలా చాలా పరీక్షలు రాయాలి, అప్పటికీ వాడికి డిగ్రీ బి.టెక్ అని వస్తుంది, దాంతరవాత ఎమ్.టెక్ కి ఇంకో రెండేళ్లు.

ఈ స్టూడెంట్ 1వ తరగతి నుంచి ఎమ్.టెక్ అయ్యేంతవరకూ నిజంగా చదువ మీద శ్రద్ధ ఉన్న వ్యక్తి అయితే నిద్ర లేచినప్పటి నుంచి వాడు మెలుకువగా ఉన్నంత సేపూ కూడా వాడి చేతనత్వము మొత్తము కూడా సబ్జెక్ట్ మీదే ఉంటుంది. కానీ గాయత్రి మంత్రము చేసుకుంటాము, ఆధ్యాత్మికత గురించి చెప్పుకుంటాము, భగవద్గీతలు చదువుతాము. భగవద్గీత చదువుతున్నప్పుడు కూడా మన మనస్సు దాని మీద ఉండదు. మంత్రజపము చేస్తున్నప్పుడు కూడా మన మనస్సు మంత్రజపము మీద ఉండదు.

గాయత్రి మహావిజ్ఞాన్



# గాయత్రి మహావిజ్ఞాన్ జ్ఞాన యజ్ఞం - హైదరాబాద్ 2003

విజయదశమి 5 నుండి 9/09/2003 వరకూ

హైదరాబాద్ (5-10-03) సాయంత్రము -- ప్రారంభోపన్యాసము

ఆధ్యాత్మికత ఒక విశుద్ధమైనటువంటి విజ్ఞానముగా రూపొందించబడింది. నేను చెప్తున్న ఈ మాటలను చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఇవాళ్టి నుండి 3, 4 రోజుల పాటు పొద్దునా, సాయంత్రము జరిగేటటువంటి క్లాసులలో ఒక విధంగా రాబోయేటటువంటి భవిష్యత్ విద్యావిధానానికి బీజారోపణ జరుగుతోంది అన్నది మీరు మనస్సులో గుర్తుంచుకుని ఈ క్లాసులకి హాజరు కండి. ఏమిటా భవిష్యత్ విద్య? ఏ ఒక్కటి తెలిస్తే అన్నీ తెలుస్తాయో ఆ విద్య మనం నేర్చుకోబోతున్నాము. పూర్వకాలంలో భారత దేశానికి ఈనాడు ఉన్నటువంటి రవాణావ్యవస్థలు, కమ్యూనికేషన్ సౌకర్యాలు కానీ లేనప్పుడు కూడా భారతదేశానికి రావాలి అని మనుష్యులు కోరుకునే వారు. కొలంబస్ అమెరికాని డిస్కవర్ చేయడానికి బయలుదేరలేదు. ఇండియాకి వద్దామని ప్రయత్నం చేసి ఇండియా అనుకుని అక్కడ స్థిరపడిపోయాడు. నేను చాలాసార్లు చెప్తూ ఉంటాను, ఇండియా అనుకుని స్థిరపడిపోయిన దానికే ఇంత గౌరవం లభిస్తే, అసలు ఇండియాకి ఎంత గౌరవం ఉంటుంది అని.

భారతదేశంలో ఈనాటి విషయాన్ని తెలిపేటటువంటి న్యూస్‌పేపర్లు కానీ రేడియోలు కానీ, టి.విలు కానీ, ఒక చోట నుండి ఇంకో చోటకి వెళ్లడానికి కావలసిన రవాణాసౌకర్యాలు కానీ లేనటువంటి కాలంలో భారతదేశం ఇంత గొప్పది అని ఎలా తెలిసింది? తెలిస్తే చుట్టూరా 3 వైపులా సముద్రము, ఇంకొక వైపు హిమాలయాలు. దీనిని దాటి ఛేదించుకుని భారతదేశాన్ని చూసి వెళదాము అని వచ్చేటటువంటి వ్యక్తులు ఏమి ఆశించుకుని వచ్చారు? ఏమి పొందారు? అన్న ప్రశ్న మనం వేసుకోము. రత్నగర్భ - భారతీయ సంస్కృతి దేశవిదేశాలలో ఎన్ని రకాలుగా ఉందో మనం కొన్ని మాప్‌లు చూస్తే తెలుస్తుంది. ప్రతీచోటా రాముడు, కృష్ణుడు, వినాయకుడు. మాయన్ సివిలైజేషన్ దగ్గర నుండి ఈజిప్షియన్ సివిలైజేషన్ దగ్గర నుండి, ఇంకా ఇంకా ప్రాచీన సివిలైజేషన్స్‌కి వెళ్లిపోయినా కూడా భారతదేశము కాకుండా ప్రతీ చోట కూడా మనకి భారతీయ సంస్కృతి యొక్క చిహ్నాలు కనిపిస్తాయి. ఇదంతా ఎందుకు చెప్తున్నాను అంటే అసలు ఈ భారతీయ సంస్కృతి దేశవిదేశాలకి ఎలా వెళ్లగలిగినది? ఎవరు తీసుకుని వెళ్లారు? అనేది మనం ఆలోచించము ఎప్పుడూ కూడా. మన దేశం యొక్క ఆ గౌరవాన్ని గమనించుకోము మనం. ఇంకో గొప్పదనం ఉంది మన దేశంలో. కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ పండుగలన్నీ ఒకేసారి జరుపుకుంటాము, ఒకే కథలు చెప్పుకుంటాము. దీపావళి వస్తే నరకాసురుడు, సత్యభామ కథ చెప్పుకుంటాము. విజయదశమి వస్తే రావణాసురిడి వధ, రాముడి గురించి చెప్పుకుంటాము, దుర్గాసప్తశతి గురించి చెప్పుకుంటాము. వినాయకచవితి వస్తే చంద్రుడి కథ తప్పకుండా చెప్పుకుంటాము. రామాయణ, మహాభారత కథలు తెలియనటువంటి వాడు ఎవడూ ఉండడు. ప్రతీ ఒక్కడికీ తెలుసు. కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ వివిధ భాషలు ఉన్నటువంటి ఈ దేశములో ఒకే కథ, ఒకేలాగ ఎలా ప్రచారం జరిగింది? ఇప్పుడున్న సౌకర్యాలు ఏవీ ఆనాడు లేవు కదా, కానీ అప్పుడు అందరికి తెలుసు. ఇంకా చెప్పాలంటే ఈనాడే అందరికి తెలియకుండా పోయాయి ఇన్ని సౌకర్యాలు ఉన్నా. ఇప్పుడు కథలు తెలియడం లేదు. నా ప్రశ్న ఏమిటంటే ఈ రామాయణ, భాగవత కథలు ఎలా అంత విశుద్ధ ప్రచారం పొందాయి? ఎలా తెలుసు అందరికి? మనం సిలబస్ ప్రిపేర్ చేసి, ఇంత మాత్రమే చదవండి అని చెప్పి దాన్ని చదవడానికి టీచర్స్‌ని నియమిస్తే ఆ టీచర్స్ దాన్ని చెప్పడానికి బి.ఇడి., ఎమ్.ఇ.డిలు చేస్తే చివరికి మళ్లా మొదటికి వస్తాము. మాస్టారు మీరు చెప్పిందేమిటో మాకు అర్థం కాలేదండి అంటాము. టీచర్‌గా నా అనుభవం చెప్తున్నాను నేను. కానీ రామాయణ, మహాభారత, భాగవత కథలలో ఎవరికి అనుమానం లేదు. ఏది మంచో అందరికి తెలుసు, ఏది మంచిదికాదో కూడా అందరికి తెలుసు. ఆ విద్యావిధానం ఎలా జరిగింది, ఏ విధంగా జరిగింది? అని ఈ రాబోయేటటువంటి రోజులలో తెలుసుకోబోతున్నాము. ద నేచర్ ఆఫ్ ఎడ్యుకేషన్.

ఏమిటి నేచర్ ఆఫ్ ఎడ్యుకేషన్? దీనిలో మనం మొట్టమొదట భారతీయ జీవిత విధానంలో గుర్తుంచుకోవలసినది. భారతీయ జీవిత విధానంలో మనం ఎలా జీవించాలో, బతకాలో నేర్చుకుంటాము. అది మర్చిపోయాము మనం. బతకడం మర్చిపోయాము మనం. నిద్ర లేచిన దగ్గర నుంచి మళ్లీ నిద్రపోయేంతవరకూ చాలా విచిత్రమైనటువంటి స్థితిలో జీవిస్తాము మనం. నేను చెప్పేటటువంటి ఈ ఉదాహరణని చాలా సీరియస్‌గా గమనించుకోండి.

ఇవి విని వెళ్లిపోయేటటువంటి క్లాసులు కావు. విని, అర్థం చేసుకుని, జీర్ణం చేసుకునేటటువంటి తరగతులు. ఇప్పుడే పుట్టిన శిశువు దగ్గర నుంచి, ఇంకొక సెకండులో చనిపోతాడు అనేటటువంటి వాడు కూడా ఈ విద్యను నేర్చుకోవచ్చు. ఈ విద్య యొక్క సర్వవ్యాపకత్వాన్ని అర్థం చేసుకోండి. ఈ విద్య ఎవరికి నేర్పాలి, ఎవరికి నేర్చుకోవడానికి అర్హత ఉన్నది? అంటే తల్లి గర్భంలో ఉన్నటువంటి శిశువు దగ్గర నుంచి ఎవరైనా నేర్చుకోచ్చు. ఈ ఎడ్యుకేషన్‌ని, ఈ జీవిత విధానాన్ని తల్లిగర్భంలో ఉండగానే ప్రారంభిస్తాము మనం.

చనిపోయిన తరువాత ఆ శరీరాన్ని ఒక యజ్ఞముగా అంత్యేష్టి సంస్కారముగా జరుపుతాము. మన జీవితం శరీరం నశించడముతో, దానితో పరిసమాప్తి కాదు. శరీరము పరిసమాప్తి అవుతుంది కానీ మీ చేతనత్వము పరిసమాప్తి కాదు అనేటటువంటి ఒక అద్భుతమైన సత్యాన్ని భారతీయులు మనకి అందించారు, మన ఋషులు అందించారు. ఈ జీవించడం ఎలా అనేది ఇంకో విధంగా మీరు చెప్పదలచుకుంటే చేతనత్వ విజ్ఞానము అని అనవచ్చు. ద సైన్స్ ఆఫ్ హౌ టు లివ్. దాన్నే ద సైన్స్ ఆఫ్ కాన్షస్‌నెస్ అని కూడా అంటారు.

ఇది మన సబ్జెక్ట్ మాటర్. గాయత్రి కాదు మన మాటర్, జీవించే విధానము మన సబ్జెక్ట్ మాటర్. ఆ చేతనత్వ విజ్ఞానాన్ని తెలపడానికి ఏడు స్థాయిలలో చెప్పేవారు. ఓం భూర్, ఓం భువః, ఓం స్వః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓం సత్యం. - ఏడు తలాలు ఇవి.

చేతనత్వము మారాలి. ఇది కొన్త జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

నిద్ర లేచిన దగ్గర నుండి నిద్ర పోయేంతవరకూ మన జీవిత విధానము ఈనాడు ఎలా ఉందో ఆలోచించుకుందాము. ఉదయం 8గంటలకి లేస్తాము. లేచిన తరువాత ఆఫీసుకి సుమారుగా 10 గంటలకి వెళ్లాలి. అంటే దూరాభారం వల్ల మీరు లేచిన దగ్గర నుంచి పరుగోపరుగు. ఆఫీసుకి వెళ్లడానికి బయటకి వచ్చారు. జాగ్రత్తగా మీరు జీవితాన్ని గమనించుకోండి. రేపటి నుండి జరగపోయే క్లాసులలో ఈ ఉదాహరణ మనం మళ్లీ మళ్లీ ఉపయోగించుకోవాల్సి వస్తుంది. నిద్ర లేచాము, నిద్ర లేచిన దగ్గర నుంచి ఆఫీసుకి వెళ్లాల్సిన తొందర. బయలు దేరిన తరవాత ఆఫీసుకి, మీ మానసిక స్థితి ఎలా ఉంటుందో కొన్త ఆలోచించుకోండి. మీరు ఏదైనా లాగింగ్ బిహైండ్ ఉంటే నర్కులో ఆఫీసరో ఎవడో తిడతాడేమోనని భయం. లేదూ మీరు చేయవలసిన పనిని ఎలా చేయాలో తెలీక దాన్ని ఎలా చేయాలో తెలియని ఆలోచనలతో సతమతమవుతూ మీరు బయలు దేరతారు. అతికష్టము మీద గంటాగంటన్నర ప్రయాణం చేసి ఆఫీసుకి చేరుకుంటారు.

సరే 9 నుంచి 5 వరకూ ఆఫీసులోఉండి అలసిపోయి ఇంటికి వచ్చారు. ఇంటికి వచ్చిన తరువాత ఏం చేస్తారు? అంటే మీ జీవితములో ఆఫీసు వర్క్ తప్ప మిగితా దేనికీ ప్రాముఖ్యత లేదు. మీరు మీ మిగతా సమయాన్ని వృధా చేస్తారు. ఆఫీసు 8 గంటలు పోగా, మిగితా 16 గంటలూ కూడా మీరు వృధా చేస్తారు. నిజానికి అది మీకు ఉన్నటువంటి ఫ్రీటైమ్. మీ అంతట మీరు ఉపయోగించుకోగలిగేటటువంటి కాలము. మీరు దేనికి కావాలంటే దానికి ఉపయోగించుకోగలిగిన ఆ కాలాన్ని దేనికీ మనం ఉపయోగించుకోము. ఆ కాలాన్ని మనం ఎలా ఉపయోగించుకోవాలో చెప్తుంది ఈ చేతనత్వ విజ్ఞానము.

మనం వృధా చేసుకునే ఈ కాలము, మన బాధకి, మన అన్‌ఈజీనెస్‌కి కారణం. మనకి తెలుసు వృధా చేస్తున్నాము అని, కానీ అందరూ అలాగే వృధా చేసుకుంటున్నారు కనుక అది కరెక్ట్ అనిపిస్తోంది. దీన్నే ప్రజాభిప్రాయం అంటాము. అంచేత ఏది మంచిదో, ఏది చెడుదో తెలిసినప్పటికీ కూడా ప్రజాభిప్రాయం దానికి విరుద్ధముగా ఉంటే మంచిదైనా మీరు దానిని చేయడానికి సాహసించలేక పోతున్నారు. ఈ విషయాన్ని కొన్త జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మీరు బస్సులలో, రైళ్లలో ట్రావెల్ చేయడానికి రోజూ ఉపయోగించే 2, 3 గంటల కాలాన్ని హాయిగా కూర్చుని ఎనీ కన్‌స్ట్రక్టివ్ పనులకి ఉపయోగించుకోవచ్చు.

కానీ అది చెయ్యాలి అని అనిపించదు మనకి. ఎందుకు అంటే ప్రజాభిప్రాయం. అలా ఉపయోగించుకునే వాడిని ముందు అందరూ వెక్కిరిస్తారు. ఈ మహాత్ములందరినీ కూడా మొదట పిచ్చి వాళ్లనే అన్నారు. రామకృష్ణ పరమహంసని ఈనాటికి కూడా పగలాఠాగూర్ అంటారు బెంగాల్‌లో. వెంకయ్యస్వామిని కూడా పిచ్చి వెంకయ్య అనేవారు. దాని తరువాత అయన తన జీవితాన్ని ఒక నిర్దిష్టమైన మార్గములో నడుపుకున్న తరువాత అయన భగవాన్ అయ్యాడు.

కాలాన్ని కనుక మీరు ఉపయోగించుకోగలిగితే, మీ జీవితాలు ధన్యము అయిపోతాయి. అంచేత మూడో పాయింట్ ఏమిటంటే కాలాన్ని ఉపయోగించుకునే విజ్ఞానము ఇది. మూడు విధాలుగా చెప్పాను. జీవితాన్ని ఎలా జీవించాలో తెలిపే విద్య, చేతనత్వ విజ్ఞానాన్ని తెలిపే విద్య, కాలం అంటే ఏమిటి, కాలాన్ని ఉపయోగించుకునే విద్యని మనం నేర్చుకోబోతున్నాము. దీనినే గాయత్రి యొక్క 3 పాదాలు అంటాము మనం. ఈ క్లాసులు అయిపోయేసరికి, ఈ 3 రోజులు అయిపోయిన తరువాత మీకు ఈ మూడు విద్యలూ రావాలి.

అంచేత గాయత్రి మహావిజ్ఞాన్ అనేటటువంటి దాంట్లో మనం ఇది నేర్చుకోబోతున్నాము. గాయత్రి మంత్రము గురించి మనం నేర్చుకోవడం లేదు. "ఓం భూర్ భువఃస్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్" గురించి నేను ఏమీ చెప్పబోవడం లేదు.

నేను ఏం చెప్పబోతున్నాను అంటే ఈ కాంపాక్ట్ అక్షరసముదాయము, దాన్నే మనం మంత్రము అంటాము. మననం చేసుకుంటే మనకి రక్షించేది మంత్రము. "మననాత్ త్రాయతి ఇతి మంత్రః" - మననం చేసుకుంటున్న కొద్దీ మీకు రక్షణ వస్తుంది. ఈ అక్షర సముదాయము గురించి చెప్పబోతున్నాను మీకు.

నేను కాశీలో హిందీ వ్యాకరణము నేర్చుకుంటున్న రోజులలో ఒక మంత్రము నాకు చెప్పారు. "యమాతరాజభానసలగా". ఇక్కడికి హైదరాబాద్ వచ్చాక అడిగాను నేను. ఇక్కడ కూడా అదే చెప్తాను సార్ అన్నాడు. అ వ్యాకరణములో చంధస్సు చెప్పబడింది. అది ఎలా ఉపయోగించాలో తెలిస్తే వ్యాకరణంలో మీకు చాలా మార్పులు లభిస్తాయి. ఉత్తినే మంత్రము అంటే అది ఉపయోగపడదు. అదే మంత్రమును అర్థం చేసుకని చేస్తే అది ఉపయోగపడుతుంది. అంచేత అది, లేక మంత్రము తెలియాల్సిందే. కానీ ఆ మంత్రము మీకు ఎలా ఉపయోగపడుతుందో తెలియకపోవడం వల్ల ఇది చేస్తే మనకి ఏం లాభం వస్తుంది అనేటటువంటి ప్రశ్నలు మనకి వస్తూ ఉంటాయి.

ఆధ్యాత్మిక జగత్తులో ఇంకో విచిత్రమైన సిట్యువేషన్ మనకి తగులుతూ ఉంటుంది. కామన్‌సెన్స్ ఉండదు. కోపం తెచ్చుకోకండి. ఆధ్యాత్మిక జగత్తులో ఎందుకో మనం కామన్‌సెన్స్‌ని పక్కన పెట్టేస్తాము. ఒక వ్యక్తి ఇంజనీరు అవ్వాలి అనుకుంటే ముందు 10 క్లాసు వరకూ చదవాలి, దాంతరువాత ఇంటర్‌మీడియట్ చదవాలి, ఎమ్‌సెట్ రాయాలి, అందులో సెలక్ట్ అవ్వాలి, సెలక్ట్ అయ్యాక చాలా చాలా పరీక్షలు రాయాలి, అప్పటికీ వాడికి డిగ్రీ బి.టెక్ అని వస్తుంది, దాంతరవాత ఎమ్.టెక్ కి ఇంకో రెండేళ్లు.

ఈ స్టూడెంట్ 1వ తరగతి నుంచి ఎమ్.టెక్ అయ్యేంతవరకూ నిజంగా చదువు మీద శ్రద్ధ ఉన్న వ్యక్తి అయితే నిద్ర లేచినప్పటి నుంచి వాడు మెలుకువగా ఉన్నంత సేపూ కూడా వాడి చేతనత్వము మొత్తము కూడా సబ్జెక్ట్ మీదే ఉంటుంది. కానీ గాయత్రి మంత్రము చేసుకుంటాము, ఆధ్యాత్మికత గురించి చెప్పుకుంటాము, భగవద్గీతలు చదవుతాము. భగవద్గీత చదువుతున్నప్పుడు కూడా మన మనస్సు దాని మీద ఉండదు. మంత్రజపము చేస్తున్నప్పుడు కూడా మన మనస్సు మంత్రజపము మీద ఉండదు.

కాశీలో మా. కౌలీగ్, ఇంత గొప్పది గాయత్రి మంత్రము, అయితే నేను కూడా చేస్తాను అన్నాడు. చాలా ఆనందించాను నేను. సరే గాయత్రి మంత్రము ఎలా చేయాలో చెప్పాను నేను. రోజుకి మూడు మాలలు చేస్తే మంచిది అన్నాను. అతని ఉత్సాహం చూసి రోజుకి మూడు మాలలు చాలు అన్నాను నేను. అబ్బా అంతనా, 3 మాలలు చేయలేను. పోనీ 1 మాల చేసుకో అన్నాను. చేయలేను అన్నాడు. పోనీ 24 సార్లు చేసుకో రోజుకి అన్నాను. ఇది చాలా బాగుంది అన్నాడు. సరే రోజుకి 24 సార్లు చేసుకోవడం మొదలు పెడతాను అన్నాడు. 5 రోజుల తరువాత అతన్ని అడిగాను, ఎన్ని చేస్తున్నావు అని. ఎక్కడ చేసుకుంటానయ్యా 24 సార్లు, మేజోడు వేసుకుంటున్నప్పుడు ఓ మూడు సార్లు గాయత్రి మంత్రము అనుకుంటున్నాను. సరిపోదా అన్నాడు.

ఎంత దౌర్భాగ్యమైన, నీచమైన, దురదృష్టకరమైన ఆలోచనా విధానమో ఆధ్యాత్మికత పేరుతో ఉన్నాయో చూడండి. ఒక అగరుబత్తి వెలిగించేసి, ఒక దీపం వెలిగించేసి ఓ రెండు సార్లు స్వాహా, స్వాహా అనేస్తే, అయిపోయింది అనుకుంటే ఎట్లా? ఇది ప్రారంభ దశ మాత్రమే. నేర్చుకోవడం అలాగే నేర్చుకుంటాము ఎవ్వైనా. ఎల్.కే.జి వాటిలో అలానే ఏ,బి,సి,డి, లు అలానే నేర్చుకుంటాము. నేర్చుకున్న తరువాత సంవత్సరాల తరబడి మీరు దాని మీద కృషి చేయాలి. కృషి చేయడం లేదు మీరు. మంత్రాన్ని ఉచ్ఛారణ చేస్తున్నారు తప్ప అసలు ఆ మంత్రార్థము గురించి పట్టించుకోరు.

సైన్సులో ఒక సూత్రమైన ఇ=ఎమ్.సి$^2$ ఉంది. అది తెలిసిన వాడు దాన్ని జపం చేసుకుంటూ కూర్చుంటే ఏమొస్తుంది? న్యూక్లియర్ పవర్ రాదుగా. కానీ ఆ ఫార్ములా తెలియక పోతే న్యూక్లియర్ ఎనర్జీని మీరు కంటిన్యూ చేయలేరు. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

ఈ మానసిక స్థితితో మీరు రేపటి నుండి రావలసి ఉంది. ఇవి నేర్చుకోవడానికి మీరు సమయం ఇవ్వాలి. అప్పుడే నీళ్లు వస్తాయండి రాలేనండి అంటారా, అదే మీ ఆఫీసరు వస్తానంటే నీళ్లు వస్తాయండి, రాను అని అనండి చూస్తాను దమ్ముంటే. వాట్ ఈజ్ దిస్ నాన్సెన్స్. ఆధ్యాత్మిక జగత్తులో ప్రవేశించినటువంటి ఈ బలహీనతను ముందు మీరు పోగొట్టుకోండి.

కాలేజీలలో క్లాసులు జరుగుతున్నప్పుడు, ఆ సమయానికి మీరు రావలసినదే తప్ప మీకు వీలయినప్పుడు క్లాసులు పెట్టండి అనే మాట మనం ఎప్పుడూ అనం. పొద్దున నన్ను ఎవరో అడుగుతున్నారు. మాస్టారు పొద్దున చెప్పింది మళ్లా సాయంత్రం చెప్తారా అని. ఖచ్చితంగా చెప్పను. సిలబస్ చెప్తున్నప్పుడు రిపిటీషన్ రాదు కదా. ఎందుకు అసలు అలాంటి ప్రశ్నలు వస్తున్నాయి అనేది చూస్తే నాకు చాలా బాధ వేస్తుంది. మీరు నేర్చుకోండి, ఇది ఒక సైన్స్. భౌతిక విజ్ఞానాన్ని మీరు ఎలా నేర్చుకోదల్చుకున్నారో, అంత సీరియస్‌గా ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని కూడా నేర్చుకోండి. అప్పుడే మీకు ఖచ్చితంగా లాభాలు వస్తాయి.

గాయత్రి ద్వారా మనం ఏం నేర్చుకోబోతున్నామో అర్థం చేసుకోండి. జీవన దేవతా కీ సాధన అనేవారు గురువుగారు. ఎలా జీవించాలి? కాలాన్నిఎలా ఉపయోగించుకోవాలి? చేతనత్వాన్ని ఎలా ఉపయోగించుకోవాలి? అనే మూడు అద్భుతమైన విద్యలు కలిసి గాయత్రి అవుతుంది. ఈ మూడూ తెలిస్తే మీరు జీవితంలో దేనికైనా ఉపయోగించుకోవచ్చు. అందుకే దీన్ని ఏ ఒక్కటీ తెలిస్తే అన్నీ తెలుస్తాయో అంటారు. జీవితం అంటే ఏమిటో మీకు తెలిసినప్పుడు మీ జీవితాన్ని ఎలా ఉపయోగించుకోవాలో మీకు తెలుస్తుంది. కాలము అంటే ఏమిటో తెలిసినప్పుడు కాలాన్ని ఎలా ఉపయోగించుకోవాలో తెలుస్తుంది. చేతనత్వము అంటే ఏమిటో తెలిసినప్పుడు చేతనత్వాన్ని ఎలా మార్చుకోవాలో తెలుస్తుంది.

దేనికి మీ సబ్జెక్ట్ ఏమిటి అన్నది ముఖ్యమైంది కాదు. మీరు ఏమైనా నేర్చుకోవచ్చు. ఓ పొలిటీషన్‌గా ఉపయోగించవచ్చు, ఓ బిజినెస్‌మాన్‌గా ఉపయోగించుకోవచ్చు, ఓ ఆర్టిస్ట్‌గా ఉపయోగించుకోవచ్చు. అదీ ఈ విద్య యొక్క గొప్పదనం. ప్రతీ ఒక్కడికీ ఉపయోగపడుతుంది. అప్పుడే పుట్టిన పిల్లవాడి దగ్గర నుంచి ఇంకో క్షణంలో చనిపోబోతున్న వ్యక్తికి ఇది ఎలా ఉపయోగపడుతుందో రేపటి నుంచి మనం నేర్చుకోబోతున్నాము.

కానీ ఇది నేర్చుకునే ముందు కొన్ని కండీషన్స్ ఉన్నాయి. ఆ కండీషన్స్‌ని కూడా మీరు చాలా జాగ్రత్తగా మనస్సులో పెట్టుకోండి.

1) సాధ్యమైనంత వరకూ పసుపు రంగు బట్టలే వేసుకురండి. ఒకవేళ ఇమ్మీడియెట్‌గా మీ దగ్గర లేకపోతే కనీసం ఏదైనా పసుపు రంగు బట్టని మీద శాలువాలాగా వేసుకోవడానికి తెచ్చుకోండి. ఖచ్చితంగా అది ఉండాలి. పసుపురంగుకి, గాయత్రి మంత్రానికి ఉన్న లింకు మీకు తరువాత అర్థం అవుతుంది.

2) ఖచ్చితంగా క్లాసు చెప్పిన సమయానికే మొదలవ్వాలి. ముగింపు కూడా అంతే ఖచ్చితంగా అయిపోతుంది చెప్పిన సమయానుసారం. అందుచేత మీరు కూడా ఖచ్చితమైన సమయపాలన పాటించాలి. మీరు 10 నిమిషాల ముందు రావాలి. ఏకస్వరంగా గాయత్రి మంత్రాన్ని సామూహికంగా ఆ 10 నిమిషాల పాటు చేస్తాము. గాయత్రి మంత్రము చాలా గొప్పది అని ఎన్ని సార్లు విన్నా లాభం లేదు ఆచరణలో పెట్టకపోతే. అంచేత ఆచరించడం మొదలు పెట్టండి.

కొంచెం సీరియస్‌గా తీసుకుని చేద్దాము. అలా కనుక మీరు చేయగలిగితే సర్వత్రా వ్యాపించిన పూజ్యగురుదేవుల చేతనత్వము మీకు అందుతుంది. తరువాత తెలుస్తుంది ఆ చేతనత్వము ఎంతగా వెంపర్లాడుతోందో. 1971 జూన్ 18న ఆయన ఇంక హిమాలయాలకి వెళ్లిపోతున్నాను అని చెప్పి "నా చివరి వీడ్కోలు సందేశము" అని ఆయన ఒక కోరిక చెప్పుకున్నారు ఆయన. రేపు దాని గురించి కూడా చెప్తాను నేను. ఆ చేతనత్వ శక్తి ఇప్పటికీ కూడా యాక్టివ్‌గా ఉంది. ఆ పవర్ మనకి ఉపయోగపడాలి అంటే గాయత్రి మంత్రజపము చాలా ఎక్కువగా చేసుకోవాల్సి వస్తుంది.

24 వేల గాయత్రి మంత్రజపము పూర్తి అయితే దాన్ని ఒక అనుష్ఠానము అంటాము. మనము ఓ 100 మంది 10 నిమిషాల పాటు యత్రి మంత్రజపము చేస్తే అది అయిపోతుంది. సామూహికతలో ఉన్నటువంటి శక్తిని మనం ఉపయోగించుకుందాము.

ప్రతీరోజు కూడా క్లాసు అయిపోయిన తరువాత 15 నిమిషాల పాటు దీపయజ్ఞము చేస్తాము. గాయత్రి జపానికి, గాయత్రి యజ్ఞానికి అవినాభావ సంబంధం ఉంది. నార్త్ పోల్-సౌత్‌పోల్, పాజిటివ్-నెగిటివ్ అనేవి ఎలాగయితే కలిసి ఉంటాయో అలాగే ఇవి కూడా వేరుచేయలేనివి, యుగ్మాలు, జంటలు ఇవి.

ఈ రోజు దుర్గా నవరాత్రుల పూర్ణాహుతిగా గాయత్రి దీప యజ్ఞము గాయత్రి పరివార్ సభ్యులు చేయిస్తారు. దానిని ఇప్పుడు చేసుకుందాము. నేను చెప్పినటువంటి మాటలు గుర్తుంచుకోండి.

పూజ్యగురుదేవులు పండిత శ్రీరామశర్మఆచార్య అనేటటువంటి అద్భుత చేతనత్వము, గాయత్రి మంత్రాన్ని మనకి అందచేసారు. ఆ గాయత్రి మంత్రజపము మనకి మూడు రకాలైనటువంటి విద్యలు ప్రసాదిస్తుంది. జీవితం అంటే ఏమిటి? సమయం అంటే ఏమిటి? చేతనత్వము అంటే ఏమిటి? వాటిని ఎలా ఉపయోగించాలి అనే విద్యలు నేర్పిస్తుంది. ఇది ఎప్పుడైతే మనం నేర్చుకుంటామో మనం ఎక్కడున్నామో అక్కడే మన జీవితాలలో చాలా అద్భుతమైనటువంటి మార్పులు వస్తాయి.

- - - స్వస్తి - - -

## <u>గాయత్రి మహావిజ్ఞాన్ - ఒకటవ క్లాసు</u>

6-9-03 -- ఉదయం 6 నుండి 7.30 వరకూ

ఇప్పుడు గాయత్రి జపము చేసుకుందాము. ఒక కాలేజీలో శ్రద్ధ ఉన్న స్టూడెంట్ ఎలాగయితే క్లాసు వింటాడో అంత శ్రద్ధగా మనం ఈ గాయత్రి మంత్ర జపం చేసుకోవాలి.

మీ లోపల ఉన్నటువంటి అద్భుతమైన శక్తికి, మీకూ ఈ గాయత్రి మంత్రమ లింక్ పెడుతుంది ఈ గాయత్రి మంత్రము. ఆ మానసిక స్థితిలో చేసుకోండి ఈ గాయత్రి జపమును. గురువుగారు గాయత్రి మహావిజ్ఞాన్ మొదటి పేజీలోనే ఇచ్చారు అక్షరన్యాస్ అనే బొమ్మని. గాయత్రిలోని ప్రతీ అక్షరమూ కూడా మన శరీరంలో ఎక్కడ ఉన్నాయి అనేది ఈ అక్షరన్యాస్ బొమ్మలో క్లియర్‌గా ఇచ్చారు. మనం గాయత్రి చేస్తున్నప్పుడు ఆయా ప్లేసులలో కదలిక వస్తోంది అనుకుని చేస్తే ఫలితాలు తక్షణమే వస్తాయి. ఈ చిత్రాన్ని మనస్సులో ఉంచుకుని ప్రాక్టీస్ చేస్తే ఫలితాలు బాగా వస్తాయి.

గాయత్రి మంత్రజపము చేసారు సామూహికముగా. . . .10 నిమిషాల పాటు.

జపం చేసిన తరువాత కదలకుండా కూర్చోవాలి. సిమెంటు వేసాక సెట్ కాకుండా కదిపితే వేసినా వృధా అయిపోతుంది. అంచేత రెండో కండీషన్ జపము తరువాత ధ్యానము. కనీసం 5 నిమిషాల పాటు మౌనంగా కదలకుండా కూర్చోవాలి. వైబ్రేషన్ థియరీ. మన శరీరాన్ని ఒక విశేషమైన పద్ధతిలో కంపనం మనం చేసుకున్నాము. మన మంత్రజపానికి ఫలితాలు రాకపోవడంలో మొదటి కారణం ఇదే. మీరు మంత్రజపము చేసిన తరువాత కనీసం 5 నిమిషాల పాటు కదలకుండా కూర్చోవాలి. కనుగుడ్లు కూడా కదలకూడదు. దానికి శాంభవి ముద్ర అని ఒక టెక్నిక్ ఉంది.

మంత్రజపానికి ఎట్టి పరిస్థితులలోనూ మిస్ అవద్దు. మెయిన్ అదే. ఉత్తిగా స్పీచ్ వింటే మంత్రజపం చేయాలనే కోరిక కలుగుతుంది కానీ మనస్సు లొంగదు. ఏ కారణం చేతయినా సరే దీన్ని మాత్రం మానవద్దు. క్లాసు ముందు జపం ఉంటుంది. తరువాత ధ్యాన స్థితిలో క్లాసు జరుగుతుంది. క్లాసు అయిపోయాక యజ్ఞం చేస్తాము. <u>గాయత్రి మంత్రము</u> మరియు <u>యజ్ఞము ఒక జంట</u>, ఒక <u>యుగ్మము</u>. అవి రెండు <u>ధృవాలు. అవి రెండూ కలుపుకోవాలి మీరు. అవి కలుపుకోక పోవడం</u> వల్ల ఋషులు <u>వాళ్లు చెప్పిన ఫలితాలు మనకి రావడం లేదు.</u> ధ్యానము అంటే ఒకే విషయం మీద నిరంతరం ఆలోచించడమే, మననం చేయడమే.

ఆధ్యాత్మికత అనేది ఒక మహావిజ్ఞానము. ఆ సైన్స్‌ని సైంటిఫిక్‌గా ఉపయోగించుకుంటే మీకు ఫలితాలు వస్తాయి. అదే నేను చెప్పదలచుకున్నది. జపానికి వచ్చే వాళ్లు ఖచ్చితంగా పసుపు రంగు బట్టలు వేసుకోవాలి. లేకపోతే జపం యొక్క 99 శాతం లాభాలు పొందలేరు. 1వ క్లాసు చదివే కుర్రాడికి డ్రస్ లేకుండా స్కూలుకి పంపిస్తే రానివ్వరు. అక్కడ ఉన్న డిసిప్లిన్ మీరు ఇక్కడ తెచ్చుకోలేకపోతున్నారు. అంచేత ఆధ్యాత్మికత సైన్స్‌గా డెవలెప్ కావడం లేదు.

ఒకసారి నేను విజయవాడలో ఉన్నప్పుడు తెలిసిన వాళ్లు మెడిసెన్‌లో సీట్ కోసమని బెంగుళూరు వెళ్లారు. రైళ్లు ఏదో కారణాల వల్ల ఆ సమయంలో నడవడం లేదు. టాక్సీలు వేసుకుని వెళ్లారు. తీరా అక్కడకి వెళ్లాక హోటల్లో రూములు లేకపోతే చెట్ల కింద ఉండి ఆ ఇంటర్వ్యూలో అటెండ్ అయ్యారు. ఆధ్యాత్మికత విజ్ఞానంతో పోల్చి చూసుకుంటే అతి సాధారణమైన మెడికల్ కోర్సుకి మీరు అంత కష్టపడగలిగితే ఆధ్యాత్మిక విద్యకి మీరు కష్టపడలేకపోతే చేయగలిగేది ఏమీ లేదు. సీరియస్‌గా నేర్చుకోవాలి మీరు.

గాయత్రి మహావిజ్ఞాన్ పుస్తకాలు ఉన్నాయా అందరి దగ్గరా? నేను చెప్పాను కదా. ఇది ఒక క్లాసు. చిన్న పిల్లలకి మీరు ఇన్ని పుస్తకాలు మీద వేసి స్కూలుకి పంపిస్తారు కదా. నేర్చుకోండి. ఆధ్యాత్మికత అంటే ఏదో చేతులు ఊపుకుంటూ వెళ్లి కాసేపు లెక్చర్ వినడం అనుకోకండి. అది కూడా ఒక విజ్ఞానమే. ఇది నేర్చుకోవడానికి కూడా పుస్తకాలు అవసరం అన్నది మనకి అర్థం కావడం లేదు. పాయింట్స్ నోట్ చేసుకోవడానికి తెల్ల కాగితాలు, పెన్నులు అవీ కూడా మీరు తెచ్చుకోవాలి. ఆ క్లాస్ ఎట్మాస్ఫియర్, సీరియస్‌నెస్ రావాలి మీకు ఇది నేర్చుకోవాలి అంటే.

భారత దేశం చాలా గొప్పది అనే మాట అందరూ వింటూనే ఉంటారు. కానీ దాని వెనకాతల ఉన్నటువంటి సైన్స్ తెలియదు మనకి. టి.బి. పేషెంట్‌ని చెమ్మగా, చీకటిగా, అననుకూలమైనటువంటి పరిస్థితులలో ఉంచము. కొండ ప్రదేశంలో, పరిశుభ్రమైన ప్రదేశాలలో,

పవిత్రమైన ప్రదేశాలలో ఉంచుతాము. ఎందుకు? అలాంటి వాతావరణం ఉంటే తప్ప, మీరు ఎంత మంచి మందులు వేసినా కూడా లాభం ఉండదు. మన ఆధ్యాత్మిక విజ్ఞానం పనికి రాకపోవడానికి కారణం ఏమిటంటే మనము మన తీర్థక్షేత్రాలని ఉపయోగించుకోవడం లేదు. గాయత్రి మంత్రశక్తి యొక్క లింక్ మీరు పెట్టుకోవాలి అంటే ఆ మంత్రశక్తి ఎక్కడ ఆవిర్భవించిందో అక్కడికి వెళ్ళి చేసుకోవాలి. ఆ శక్తి సప్తఋషులు ఉన్నటువంటి క్షేత్రములో ఆవిర్భవించింది. యుగయుగాలుగా. ఆ టైమ్ కాన్సెప్ట్ అర్థం అవ్వాలి మీకు నేను ఏం చెప్తున్నానో. గాయత్రీ మంత్రము యొక్క వైబ్రేషన్స్, స్పందనలు ఒక్క భారతదేశంలోనే ఉన్నాయి. ఇంక ఎక్కడా లేవు. ఆ స్పందనలు సప్తఋషుల సాధనాస్థలములలో ఎక్కువగా ఉన్నాయి. ఆ స్పందనలు పట్టుకొచ్చి, కొన్ని కోట్ల కోట్ల గాయత్రి మంత్ర స్పందనలు ఈనాటికి జరిగేటటువంటి ఒక క్షేత్రము ఉన్నది హరిద్వార్‌లో. దాన్ని శాంతికుంజ్ అంటాము. ఆ స్పందనలకి మీరు ట్యూన్ అవ్వాలి మీకు ఫలితాలు రావాలంటే.

మీరు ఇంజనీరింగ్ చేయాలంటే 20, 30 కిలోమీటర్లు దూరం రోజూ ప్రయాణం చేసి చదువుకుంటారు. కానీ దీనికి మాకు దూరం సార్, మా ఇంటి పక్కన పెట్టండి మాస్టారు అంటారు.

ఒకే రకమైనటువంటి మనుష్యులు ఒక చోట చేరితేనే ఫలితాలు ఉంటాయి. "సజాతీయతత్వాలు పరస్పరం ఆకర్షించుకుంటాయి." ప్రపంచము యొక్క నియమం ఇది. రైల్లో ప్రయాణించేటప్పుడు ఒకో వర్గం వారు ఒక గ్రూపుగా మారతారు. పేకాట ఆడేవాళ్ళందరూ ఒక చోట చేరతారు. పాలిటిక్స్ మాట్లాడేవారందరూ ఒకమూల చేరతారు. కానీ మేము ఇంట్లోనే కూర్చుని గాయత్రి జపం చేసుకుంటామండి, ఇంట్లోనే కూర్చుని అంతా చేసుకుంటామండి అంటే ఎంత నాన్సెన్స్ అది. మీకు అర్థం అవుతోందా ఎక్కడ తప్పు చేస్తున్నామో. పిల్లలు చదువుకోవాలి అంటే వేలకి వేలు డబ్బు కట్టి స్కూలుకి పంపిస్తాము మనం. వెళ్లను అంటే చావగొట్టి పంపిస్తాము. కానీ గాయత్రి మంత్రము చేయాలంటే మా ఇంట్లో కూర్చుని చేస్తామండి అంటాము. కుదరదు. ఒక విద్య నేర్చుకోవాలి అంటే స్కూలు ఎలా ఉందో గాయత్రి విద్య నేర్చుకోవాలంటే గాయత్రి మంత్ర విద్యాలయాలు స్థాపించాలి, స్టార్ట్ అవ్వాలి. నా కోరిక అది. అది చేసి చూపిస్తే కానీ మీకు తెలియదు. అంచేత మనం పాయింట్స్. ఏ విధంగా అయితే భౌతిక విజ్ఞానాన్ని ఒక చోటకి వెళ్ళి, అది ఎంత దూరమైనా వెళ్ళి నేర్చుకుంటున్నామో, అలాగే ఆధ్యాత్మిక విద్య నేర్చుకోవడానికి కూడా లైక్ మైండెడ్ పీపుల్ అందరూ ఒకచోట కలవాలి. ఇది మొదటి కండీషన్ విద్య నేర్చుకోవడానికి.

రెసిడెన్షియల్ కాలేజి అంటే ఏమిటి? ఒకే రకమైన విద్య నేర్చుకోవడానికి అందరూ ఒక చోట కలిసి ఉంటారు. భోజనం అక్కడే చేస్తారు, నిద్ర అక్కడే పోతారు, చదవడమూ అక్కడే చదువుతారు. మనం వేలకి వేలు ఖర్చు పెట్టి మన పిల్లలని రెసిడెన్షియల్ కాలేజిలలో చేర్పించడానికి రెడీ అవుతాము. కానీ గాయత్రి మహావిద్య నేర్చుకోవడానికి మాత్రం ఒక చోట చేరడం లేదు. ఈ క్షేత్రాలు ఆ దృష్టికోణంతో పెట్టబడ్డాయి. కానీ ఈ విద్య నేర్చుకోవడంలో ఒక విచిత్రమైన కాన్సెప్ట్ ఉంది. హిట్లర్ దాన్ని కనిపెట్టాడు, ఉపయోగించాడు. దాన్ని జియోపాలిటిక్స్ అంటారు.

జియోపాలిటిక్స్ అన్నా, తీర్థక్షేత్రాలన్నా ఒక్కటే. మనం ఏమనుకుంటాము అంటే ఫలానా పార్టీ అధికారంలోకి వచ్చేసింది. ఫలానా వ్యక్తి చాలా అద్భుతమైన లీడర్ అని. వాడు ఉంటేనే ఓట్లు పడతాయి. తెరవెనకాతల కథ వేరు. భారతదేశము ఆ తెర వెనకాతల ఉన్న కథని పట్టుకుంది. ఆ తెర వెనకాతల ఉన్నదాన్ని తీర్థక్షేత్రము అంటాము. "తీర్థీ కుర్వంతి తీర్థాని". ఆ తీర్థక్షేత్రాలను తీర్థముగా మార్చేటటువంటి మహావ్యక్తులని మనము గురువులు అంటాము. వాళ్లు ఎక్కడ ఉంటే అది తీర్థక్షేత్రము అయిపోతుంది. సాయిబాబా సర్వాంతర్యామి, అన్ని చోట్లా ఉన్నాడు అంటారు, కానీ మళ్లీ షిరిడికి వెళతాము. ఎందుకు? ఆ సాయి తత్వము యొక్క పవర్ షిరిడిలో కేంద్రీకృతమై ఉంది. అలాగే గాయత్రి తత్వము యొక్క పవర్ హరిద్వార్‌లోనూ, మధురలోనూ కేంద్రీకృతమై ఉంది. అది అర్థం అవ్వాలి, ఆ సైన్స్. సైట్ సీయింగ్‌లాగా వెళ్ళిపోయి తీర్థాలని దర్శిస్తే ఏ లాభమూ మీరు పొందలేరు.

మా స్నేహితుడు ఒకతను ఒకసారి హిమాలయాలకి వెళ్తున్నాను అంటే బదరీనాథ్‌కి కూడా వెళ్ళి వీలయితే 3 రాత్రులు అక్కడ ఉండిరా అన్నాను నేను. సరే వెళ్లి వచ్చాడు. వెళ్లావా నువ్వు, సరే అయితే ఏమి అర్థం అయ్యింది నీకు అని అడిగాను నేను. నాకు ఒకటి బాగా అర్థం అయ్యింది, బదరీనాథ్‌లో కూడా ఇడ్లీసాంబార్ దొరుకుతోంది ఇప్పుడు అని అన్నాడు ఆ స్నేహితుడు. బదరీనాథ్‌కి వెళ్ళి మనం చూసింది ఏమిటంటే ఇడ్లీసాంబార్ దొరుకుతుందని. మన భారతదేశములో ఎంత అద్భుతమైనటువంటి క్షేత్రాలు ఉన్నాయో. దాన్ని మనం ఉపయోగించుకోవడం రాలేదు. దాన్ని ఉపయోగించుకోవాలి అంటే గాయత్రి మంత్రము తప్ప ఇంకో విధానము లేదు. మీరు అర్థం చేసుకోండి. ఏ జబ్బు ఉంటే ఆ జబ్బుకి తగిన మందు వేయాలి తప్ప నాకు దాని మీద రుచి లేదండి, నేను ఇంకో ఉపాసన చేస్తానండి అంటే కుదరదు. మీరు ఆధ్యాత్మిక విద్యను నేర్చుకోవాలి అంటే కనీసం మీ జీవితంలో 24 ఏళ్లపాటు గాయత్రి మంత్రజపము జరిగి ఉండాలి. అది అక్కడ చెప్పబడింది. జన్మనా జాయతే శూద్రః - తల్లితండ్రుల నుంచి జన్మించినప్పుడు నువ్వు శూద్రుడుగా ఉంటావు. సంస్కారాత్ ద్విజ ఉచ్యతే - సంస్కారాల వల్ల ద్విజుడు అనిపించుకుంటాడు.

ఈ కాలంలో ఉన్నటువంటి ఈ కాస్ట్ ఫీలింగ్ మన భారతదేశము యొక్క సంస్కృతి కాదు. ఆ మానసిక స్థితి మీరు తెచ్చుకోండి. నువ్వు పుట్టినప్పుడే బ్రాహ్మణుడివి కాలేవు. పుట్టగానే క్షత్రియుడిగా, వైశ్యుడిగా ఉండలేవు. అసాధ్యం అది. నువ్వు పుట్టగానే శూద్రస్థితిలో ఉంటావు. ఇది చెప్తే ఒళ్లు మండిపోతుంది మనుష్యులకి. కానీ మనం చేయగలిగేది ఏమీ లేదు. కొన్ని విజ్ఞానాలని మనం అర్థం చేసుకునేటప్పుడు కొన్ని పదాల వెనకాతల ఉన్నటువంటి భావాలు మీకు స్పష్టంగా తెలియాలి. ఆ భావాలు స్పష్టంగా తెలియక పోతే మీరు ఎంత గాయత్రి మంత్రజపములు చేసుకున్నా, మీరు ఎంత పెద్ద గురువు దగ్గరకి వెళ్లినా కూడా మీకు ఏ లాభము రాదు.

నా భారతదేశము చాలా గొప్పది అనేది ఎందుకు అంటే ఈ పద్ధవ్యవస్థ భారతదేశంలో తప్ప ఇంక ఎక్కడా లేదు. ఏమిటా

వర్ణవ్యవస్థ చెప్పునది? నువ్వు డాక్టర్లు చదువుతూ ఉంటే నువ్వు డాక్టరువి అవుతావు, ఆ విద్య చదివిన వాళ్లు అందరూ డాక్టర్లే. వాడు ఎవడికి పుట్టాడు, ఎక్కడ పుట్టాడు, వాడి బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి అనేది ఆలోచించము మనం. మనకి రోగం వస్తే డాక్టర్ అనే బోర్డు కనిపిస్తే వెళ్లిపోతాము అక్కడకి. ఎందుకు? డాక్టర్ కనుక వాడికి ఆ రోగాన్ని నివారించే శక్తి ఉన్నది అని మనకి తెలుసు కనుక. అంచేత డాక్టర్ అనేది ఒక కాస్ట్ కాదు. ఒక వర్గము, ఒక వర్ణము, ఒక కలర్, వాడు ఎవడైనా కావచ్చు, ఎక్కడైనా పుట్టి ఉండవచ్చు, ఏ దేశంలో అయినా పుట్టి ఉండవచ్చు.

అలాగే చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణకర్మ విభాగశః - గుణాన్ని బట్టి కర్మని బట్టి, స్వభావాన్ని బట్టి నాలుగు రకాలైనటువంటి మనుష్యులు మాత్రమే ఉంటారు. అది సైన్స్. ఈ కాస్ట్ సిస్టమ్ మస్ట్ గో డౌన్. భారతదేశంలో ఇప్పుడున్నటువంటి వర్ణవ్యవస్థ ఎప్పుడూ లేదు. నువ్వు ఫలానా వాడికి పుట్టావు కనుక నీ కాస్ట్ అనేది నాన్సెన్స్. అంచేత మొట్టమొదట జాతి, కుల, లింగ విభేదాలు మనం మర్చిపోయాలి. కానీ ఆ సైంటిఫిక్ బెర్లిన్‌వాల్లని మనం మళ్లా బయటకి తీసుకురావాలి. అప్పుడు కానీ మన భారతదేశము యొక్క గొప్పదనం అర్థం కాదు. అది చెప్పాలి మనం. గాయత్రి మంత్రము చేసుకోండి, యజ్ఞాలు చేసుకోండి కామన్. కానీ అసలు భారతదేశము యొక్క గొప్పదనము ఏమిటి? ఆ వర్ణాశ్రమ వ్యవస్థ ఏమిటి? ఇంజనీరు, డాక్టరు, సైంటిస్ట్, బిజినెస్‌మాన్ లాగానే బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య స్థితులు ఉంటాయి. ఇవి రాని వాడు శూద్రుడు అని అర్థం.

ఎమ్మెస్సీ ఫిజిక్స్‌లో మీరు జాయిన్ అవ్వాలి అంటే మీరు బి.యస్.సి.లో ఫిజిక్స్ మెయిన్‌గా చదివిన డిగ్రీ పాసయి ఉండాలి అంటే మీకు కోపం వచ్చి లేదు విద్య అనేది అందరికీ కదా, నేను ఎమ్.ఎస్.సిలో జాయిన్ అవుతాను అని ఎవడూ అనడం లేదు. ఒకవేళ జాయిన్ అయినా వాడికి ఏమీ అర్థం కాదు. ఎందుకు? బ్యాక్‌గ్రౌండ్ లేదు. ఆ బ్యాక్‌గ్రౌండ్‌ని సంస్కారాలు అంటాము. మన భాష అది, అంటే ఫిజిక్స్ సంస్కారాలు ఉన్నవాడు ఫిజిక్స్ చదవవచ్చు, కెమిస్ట్రీ సంస్కారాలు ఉన్నవాడు కెమిస్ట్రీ చదువుతాడు. సంస్కారాలు అంటే అర్థం అవుతోందా.

ఏ సంస్కారము లేదు, ఏమీ చదువుకోలేదు అనే వాడు ఉంటే వాడు శూద్రుడు అన్నమాట. అది ఒక కాస్ట్ కాదు. "జన్మనా జాయతే శూద్రః, సంస్కారాత్ ద్విజ ఉచ్యతే" - నువ్వు ఇంకో బర్త్ తీసుకో. మెడికల్ కాలేజీలో చేరినప్పుడు ఏ విధమైనటువంటి మెడికల్ జ్ఞానము లేకుండా జాయిన్ అవుతాడు, 5, 6 ఏళ్లు మెడికల్ కాలేజిలో చదివిన తరువాత వాడు డాక్టర్‌గా బయటకి వస్తాడు. డాక్టరు అనే సంస్కారము వచ్చింది వాడికి. డాక్టరుగా వాడు మళ్లీ పుట్టాడు. అదీ ద్విజత్వము అంటే. నువ్వు రీబార్న్ అంటే అది. నువ్వు పూర్తిగా మారిపోయావు. ఇంక ఆ సంస్కారాలు ఈ జన్మకి పోవు మీకు. మామూలు వ్యక్తిగా చనిపోయి, డాక్టరుగా రెండో జన్మ పొందుతాడు వాడు. అదీ ద్విజత్వము అంటే.

ఇవన్నీ చూస్తే ఎంత పిచ్చి అర్థరహితమైనటువంటి మానసిక స్థితిలో మనం జీవిస్తున్నామో అర్థం అయ్యింది కదా. అంచేత ముందు మీ మనస్సులు మారాలి. కాస్ట్ అనగా ఒక రకమైన ఎడ్యుకేషన్ ఉంది అని అర్థం. సంస్కారాలు ఉన్నటువంటి ఎడ్యుకేషన్. సంస్కారము అంటే జీవితాన్ని జీవించే కళ తెలిసినటువంటి వాడు, కాలాన్ని ఉపయోగించుకునేటటువంటి కళ తెలిసి ఉన్నవాడు, చేతనత్వాన్ని ఉపయోగించుకునే శక్తి ఉన్న వ్యక్తి సంస్కారవంతుడు.

సంస్కారవంతుడిని గాయత్రి యొక్క 3 పాదాలు అంటాము మనం. కాలాన్ని ఎలా ఉపయోగించుకోవాలో తెలిసి ఉన్నటువంటి వ్యక్తి గాయత్రీ ఉపాసకుడు. నేను తర్వాత ఈ క్లాసులలోనే కొన్ని వెబ్‌సైట్స్ చూపిస్తాను నేను. 200, 300 వెబ్‌సైట్స్ ఉన్నాయి దీని మీద. కాలాన్ని ఉపయోగించుకోవడం నేర్చుకున్నటువంటి వాడు ద్విజుడు. సంస్కారవంతుడు. వాడు మళ్లీ పుట్టినవాడు.

చేతనత్వాన్ని ఉపయోగించుకునే వాడు ద్విజుడు. చేతనత్వము 3 రకాలుగా పనిచేస్తూ ఉంటుంది. మెలుకువగా అయినా ఉంటాము, లేదా నిద్ర పతూ అయినా ఉంటాము, లేదా స్వప్నమైనా కంటూ ఉంటాము. చేతనత్వాన్ని బ్రాడ్‌గా 3 రకాలుగా డివైడ్ చేస్తాము. జాగృత, స్వప్న, సుషుప్తి. మెలుకువగా అయినా ఉంటాము, కలలైనా కంటూ ఉంటాము, లేదా నిద్రలోనయినా ఉంటాము. నిద్ర పోవడం అంటే ఇంట్లో రాత్రి పడుకునేది కాదు. చుట్టుపక్కల ఏమి జరుగుతోందో నీకు తెలియకపోతే నువ్వు నిద్రలో ఉన్నట్టే లెక్క. అంచేత ఈ మూడు స్థితులూ నిరంతరం జరుగుతూనే ఉంటాయి. మీరు మెలుకువగా అయినా ఉంటారు, లేదా కలలైనా కంటూ ఉంటారు. ఇక్కడ కూర్చుని ఉంటారు, కలలు కంటూ ఉంటారు. అసలు నేను క్లాసుకి వస్తే కదా, చాలా రోజులు అయ్యింది ఈ పక్కనే ఉన్న స్నేహితుడి దగ్గరకి వెళ్లాలి, అంచేత ఆ స్నేహితుడి దగ్గరకి వెళ్లడానికే క్లాసుకి వచ్చాను నేను అని అనుకుంటూ ఉండవచ్చు. అలాంటిదే ఏదో ఒకటి. జరుగుతున్నది మీకు పట్టకుండా మీ మనస్సు ఇంకో చేతనత్వములో ఉంది. అది స్వప్నము. ఈ విద్య నేర్చుకోవాలి మీరు గాయత్రిలో. జాగ్రత్తావస్థని ఎలా ఉపయోగించుకోవాలి, స్వప్నావస్థని ఎలా ఉపయోగించుకోవాలి, నిద్రావస్థని ఎలా ఉపయోగించుకోవాలి, ఈ మూడింటినీ కలిపి ఉపయోగించుకునేదే సమాధి స్థితి. అది మర్చిపోయాము మనం. సమాధి అంటే కళ్లు మూసుకుని ఎక్కడో కూర్చోవడం అనుకుంటాము. కాదు. సహజమైన సమాధి ఏమిటి అంటే ఈ 3 స్థితులనూ, జాగృత, స్వప్న, నిద్రా స్థితులనూ కాలంలో మీరు ఉపయోగించుకోగలగాలి. ఆ విజ్ఞానం ఈ 3 రోజుల్లో మనం నేర్చుకోబోతున్నాము.

కాలాన్ని ఎలా ఉపయోగించుకోవాలి, చేతనత్వాన్ని ఎలా ఉపయోగించుకోవాలి, జీవితాన్ని ఎలా ఉపయోగించుకోవాలి అన్నది తెలుసుకోవడము జరగాలి. మీ జీవితాల్లో మూడు రకాలైనటువంటివి సమన్వయాలు జరగాలి.

1) జీవితం అంటే ఏమిటి? - మనం జీవించి ఉన్నాము అని అనుకుంటున్నాము. కానీ మనలో చాలా మందికి తెలుసు, మన జీవితం ఎందుకు జీవిస్తున్నామో, ఎందుకు సంపాదించుకుంటున్నామో, ఎందుకీ గందరగోళాలన్నీ చేసుకుంటున్నామో మనకి తెలియదు. మరి ఎందుకు చేస్తున్నావు అంటే అందరూ చేస్తున్నారు కనుక. అదీ ఆన్సర్ మనది. అందరూ ఉద్యోగాలు చేస్తున్నారు కనుక మేం ఉద్యోగాలు చేస్తున్నాము. అందరూ వాళ్ల పిల్లలని చదివిస్తున్నారు కనుక మా పిల్లలని చదివిస్తాము. అందరూ వాళ్ల వాళ్ల పిల్లలకి పెళ్లిళ్లు చేస్తున్నారు

కనుక మనమూ పెళ్లిళ్లు చేయ్యాలి. చాలా మంది నా దగ్గరకి వచ్చి అడుగుతారు. చుట్టుపక్కాలు అడుగుతున్నారండి, మీ అమ్మాయికి పెళ్లి ఎప్పుడు చేస్తారు అని. నువ్వు అడగడం లేదా అనిపిస్తుంది నాకు. వాళ్లనేమీ అనను నేను. ఆ ప్రశ్నలో ఉన్నటువంటి రాంగ్ యాటిట్యూడ్ మీకు అర్థం అవుతోందా? పక్కవాళ్లు అడగకపోతే మీరు పెళ్లి కూడా చేయరేమో మీ అమ్మాయికి.

పబ్లిక్ ఒపీనియన్ ఈజ్ రూలింగ్ అజ్. ప్రజాభిప్రాయం మనల్ని ఈనాడు కంట్రోల్ చేస్తోంది. మన అభిప్రాయాలు మనని కంట్రోల్ చేయడం అనేది స్వీడమ్, ముక్తి. ఇతరులు ఏమనుకుంటున్నారో మాకు అనవసరం. నేను నా జీవితాన్ని నాకు కావలసినటువంటి ధోరణిలో మార్చుకుంటాను అనేటటువంటి స్థాయి రావడం ద్విజత్వము. ప్రజాభిప్రాయానికి నేను విలువ ఇవ్వను. నా జీవితం అంటే ఏమిటో నాకు తెలుసు. ఈ కాలంలో ఎంత గొప్ప సైంటిస్టు అయినా, ఎంత గొప్ప లీడర్ అయినా ఎవడికీ జీవితం అంటే ఏమిటో తెలియదు. మొదట అది నేర్చుకోబోతున్నాము. రెండోది ఏమిటి? జీవితం అనేది కాలములో నియంత్రించబడుతోంది. జీవితం అంటేనే కాలము. కాలోస్మిలోకక్షయకృత్ ప్రవృద్ధో. ఆ కాలము ప్రవహిస్తూనే ఉంటుంది. టైమ్ ఈజ్ మనీ అంటారు చాలా మంది. టైమ్ ఈజ్ నాట్ మనీ. ఇట్ ఈజ్ సమ్‌థింగ్ మోర్. డబ్బుని అప్పుగా అయినా తెచ్చుకోవచ్చు. రేపటి మనీని ఈ రోజే సంపాదించవచ్చు. క్రెడిట్ తెచ్చుకోవచ్చు. కానీ కాలాన్ని మీరు క్రెడిట్ తెచ్చుకోలేరు. రేపు ఇవాళే జీవిస్తాను అనలేవు నువ్వు. ఇంకోటి రాబోయే క్షణాన్ని ఈ క్షణంలో జీవిస్తాను అనలేవు నువ్వు. అందరికి కూడా ప్రతి దినం పొద్దున నిద్ర లేచిన దగ్గర నుంచి 24 గంటలూ మీకు లభిస్తూ ఉంటాయి. ఒకడికి ఎక్కువ, ఇంకోడికి తక్కువ లభించదు. అందరికీ యూనిఫామ్‌గా లభించేది కాలం ఒక్కటే. గ్రేటెస్ట్ కమ్యూనిజమ్. నీకు ఇష్టం ఉన్నా లేకపోయినా లభిస్తుంది అది. నువ్వు బతికి ఉన్నావు అంటే ఆ రోజులో నీకు 24 గంటలు ఉంటాయి. దాన్ని ఎలా ఉపయోగించుకుంటావు అన్నది నేర్చుకోవాలి మనం. అది రెండవది. జీవితాన్ని ఎలా జీవించాలో నేర్చుకుంటాము మొదట. రెండవది కాలం అంటే ఏమిటి, దాన్ని ఎలా ఉపయోగించుకోవాలి అన్నది నేర్చుకుంటాము మనం.

ఇదంతా కాకుండా మూడోది ఏమిటంటే, చేతనత్వమును ఎలా మార్చుకోవాలో నేర్చుకుంటాము. ఈ మూడూ ఎవరయితే చేసుకోగలుగుతారో అంటే జీవితం మీద ఆధారపడేటటువంటి వాడు బ్రాహ్మడు. వాడికి తెలుసు జీవితం అంటే ఏమిటో. మందులు ఇచ్చేవాడు డాక్టరు, బిల్డింగులు కట్టేవాడు ఇంజనీరు, విద్యుత్‌ని కరెక్ట్ చేసేవాడు ఎలక్ట్రీషియన్ లాగే బ్రాహ్మణుడు అంటే ఏమిటి అంటే జీవితం తెలిసి ఉన్నవాడు అని. హి నోస్ వాట్ ఈజ్ లైఫ్ అని అర్థం. అందుకని వాడికి అంత విలువ. చేతనత్వాన్ని మార్చేవాడు క్షత్రియుడు. కాలాన్ని ఉపయోగించుకునే వాడు వైశ్యుడు. ఇది గుర్తుంచుకోండి. జియోపాలిటిక్స్ గురించి చెప్పా ఇదంతా చెప్తాను నేను.

జియోపాలిటిక్స్ అంటే ప్రపంచము యొక్క భౌతిక, భౌగోళిక రూపురేఖలని బట్టి దానికి తగినటువంటి రూలర్స్ వస్తారు. రాబోయేటటువంటి రోజులలో జియోపొలిటిక్స్ పబ్లిక్ కూడా అవవచ్చు. యాల్విన్ టాఫ్లర్ అనేటటువంటి మహామేధావి మూడు పుస్తకాలు రాసాడు. 1)ఫ్యూచర్ షాక్ 2)థర్డ్ వేవ్ 3)పవర్‌షిఫ్ట్. ఆ పుస్తకాలు చదివినటువంటి వాళ్లు అద్భుతమైనటువంటి పొలిటీషిన్స్‌గా మారారు. వాళ్ల పేర్లు ఎందుకు నేను చెప్పను అంటే వాళ్లు ఇష్టపడరు. ఈ పుస్తకాలు చదివి మేము సక్సెస్‌ఫుల్ పొలిటీషియన్స్ అయ్యాము అని చాలా మంది చెప్పారు నాకు. అందులో ఇద్దరు చీఫ్ మినిస్టర్స్ కూడా.

అంచేత చదివిన పుస్తకాన్ని ఉపయోగించుకుంటే మీకు లాభం తప్ప చదివామండి అంటే ఏం లాభం. ఆ పుస్తకాలలో ఆఫ్రికాలో ఇదీఅమీన్ అనే రాజు డౌన్‌ఫాల్‌కి, బ్రాంటెల్లో జరిగినటువంటి ఒక కారణం లేని స్టూడెంట్ స్ట్రైక్‌కి సంబంధం ఉందని ప్రూఫ్ చేస్తాడు. హరికథలు కావు అవి. ఫాక్ట్స్ అఫ్ లైఫ్. జియోపాలిటిక్స్ అవి.

జియోపాలిటిక్స్ అంటే మీరు ఉన్న భౌగోళిక క్షేత్రానికి అనుగుణ్యంగానే మీ లీడర్ షిప్ ఉంటుంది. అది ఎంత ఇంపార్టెంట్ పాయింటో మీరు అర్థం చేసుకోండి. అంటే భౌగోళికమైన మార్పులు వస్తే లీడర్‌షిప్ మారిపోతుంది అని అర్థం. ఆ రహస్యం తెలిసి ఉన్నవాడు ఏం చేయగలడో ఊహించండి. అదే హిట్లర్ చేద్దామనుకున్నది. కానీ అతడికంటే ఎక్కువ ఈ విద్య తెలిసి ఉన్న వాళ్లు హిమాలయాలలో ఉన్నారు. వాళ్లు అసలు ఉండకపోతే హిట్లర్‌ని ఎవ్వరూ ఆపలేకపోయేవారు ఆ సైన్స్ తెలిసింది కనుక వాడికి. అంచేత మీ జీవితాలలో మార్పు రావాలి అంటే ఏం చేయాలి మీరు మీ భౌగోళికమైన వాతావరణాన్ని మార్చుకోవాలి. సింపుల్ లాజిక్. అందుకనే ఓ దేవాలయం పెట్టుకోండి. దేవాలయంలో కలవండి మీరు. దేవాలయానికి వెళ్లం మనం. వెళితే ఏం లాభం అండి అంటారు. సైన్స్ లాబరేటరీకి వెళితే ఏం లాభం అని ఒక్కడూ అడగడు. కానీ దేవాలయాలకి వెళితే ఏం లాభం అని ఎందుకు అడుగుతున్నాము అంటే ఈ సైన్స్ తెలియదు కనుక. టోపోగ్రఫీ, స్పేస్, దేవాలయాలలో ఉండేటటువంటి స్పేస్ ఒక విశిష్టమైనటువంటి పవర్‌ని, మానసిక స్థితిని మార్చేటటువంటి పవర్‌ని కలిగి ఉంటుంది. భారతదేశము మొత్తం ప్రపంచములో ఆధ్యాత్మిక విద్య నేర్చుకోవడానికి తగిన జియోపాలిటిక్స్ వైబ్రేషన్స్ కలిగి ఉంది. అందువల్ల భారతదేశం చాలా గొప్పది. భారతదేశంలో పుట్టినటువంటి వాడు చాలా గొప్పవాడు. యువార్ నాచురల్లీ ఏ స్పిరుట్యలిస్ట్. కానీ మనకి ఆధ్యాత్మికత మీద శ్రద్ధ లేదు కనుక ఆ నాచురల్‌గా ఉన్న టాలెంట్ కూడా వృథా అయిపోతోంది.

నేను ఇంటర్‌మీడియట్‌లో ఉన్నరోజులలో అమరనాథ్‌కుండూ అని ఒక స్నేహితుడు ఉండేవాడు. నేను డిగ్రీ మొదటి సంవత్సరంలోకి వచ్చాను కానీ అతను ఫెయిల్ అవుతూ వచ్చి నేను డిగ్రీ ఫైనల్ ఇయర్‌కి వచ్చాక అతను ఇంటర్ పాస్ అయ్యాడు. 3 ఏళ్లు ఫెయిల్ అయ్యాడు. అతనికి ఆర్టిస్ట్ అవుదాము అని ఉంది. వాళ్ల నాన్న డాక్టర్. వాళ్ల అబ్బాయిని కూడా డాక్టర్‌ని చేయాలి అనుకున్నాడు. వాడు నాకు చెప్పుకుంటూ ఉండేవాడు, నాకు విసుగు వేస్తోంది, నాకు బొమ్మలు వేసుకోవడం చాలా ఇష్టం అని. వాళ్ల నాన్న బొమ్మలు వేసుకుంటే ఏం వస్తుంది, డాక్టర్ అయితే నా ప్రాక్టీస్ అంతా నీకు ఇస్తాను అనేవాడు. అదే వాడు ఇవ్వగలిగినట్టు, మూర్ఖత్వం అలా ఉంటుంది. సరే ఒక రోజు కలకత్తా నుంచి కాశీకి వాళ్ల తాతగారు వచ్చారు. మా స్నేహితుడు అన్నాడు కనీసం మా నాన్నకి చెప్పమని మా తాతగారికి నువ్వే చెప్పాలి

భారతీయులకి పుట్టుకతోనే ఆధ్యాత్మిక వాతావరణం ఉంటుంది, ఇది
[illegible]

రామకృష్ణ అని. నేను వాళ్ల తాతగారికి చెప్పే, ఆయన వాళ్ల అబ్బాయికి చెప్పి బెనారస్ యూనివర్శిటీలో ఫైన్‌ఆర్ట్స్‌లో చేర్పించారు. ఆతను ఇప్పుడు బొమ్మలు వేస్తూ 80 వేలు సంపాదిస్తున్నాడు నెలకి.

ఎందుకు చెప్తున్నాను ఇది. మనకి సహజ స్వభావమైనటువంటి దాన్ని ఉపయోగించుకోగలిగితే మీరు ఆనందంగా, శాంతిమయంగా ఉండడమే కాకుండా ప్రపంచములో ఉన్న అన్ని సుఖాలు పొందవచ్చు. భారతదేశంలో పుట్టి ఆధ్యాత్మికతన్ వదిలేసి విదేశాలకు మనం పరిగెట్టి పోతుంటే మనకి సుఖాలు రావు. అది మీకు అర్థం కావాలి. మీకు నచ్చుతుందా లేదా అన్నది కావలసినది. నిజం అది. భారతదేశంలో పుట్టినటువంటి వాళ్ల నియతి ఏమిటంటే అతను ఆధ్యాత్మికుడు అయి ఉండాలి. తెలిసినా తెలియకపోయినా మన మానసిక స్థితి దానికి అనుగుణంగానే ఉంది. మీరు ఆలోచించండి. భారతీయుడిగా పుట్టినటువంటివాడికి ప్రారబ్దం గురించి చెప్పక్కరలేదు, కర్మసిద్ధాంతం గురించి చెప్పక్కరలేదు, పునర్జన్మల గురించి చెప్పక్కరలేదు. ఇది బేసిక్ ఆధ్యాత్మిక విద్యకి.

నెక్స్ట్ స్లైడ్. ఈ క్లాసులకి మీరు అటెండ్ అయిన తరువాత ఇప్పుడు ఉన్న కాస్ట్ సిస్టమ్ అర్థరహితమైనది అని మీకు అర్థం అవ్వాలి. ఈనాడు ఉన్న జాతిలింగమత విభేదాలు అనవసరమైనటువంటివి. మీరు దాన్ని చెత్తబుట్టలోకి తోసేయండి. మొదట ఆ ఆలోచన మీరు కడిగేసుకోవాలి. రెండవది ఆధ్యాత్మికత అంటే మంత్రజపము కాదు, గురువు కాళ్లు పట్టుకోవడం కాదు, ఒక దేవత యొక్క అనుగ్రహాన్ని అడుక్కోవడం కాదు. మూడు విశేషమైనటువంటి విషయాలు మీకు అర్థం అవ్వాలి. జీవితం అంటే ఏమిటి? ద సైన్స్ ఆఫ్ లైఫ్, జీవ విజ్ఞానము. ఈనాడు బయోకెమిస్ట్రీ అటువైపే వెళుతోంది. జెనిటిక్ ఇంజనీరింగ్ అటువైపే వెళుతోంది. అది జీవితం అంటే అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. చేతనత్వము గురించి మీకు తెలియాలి. అంటే మెలుకువగా ఉన్నప్పుడు ఎలా చేయాలి? స్వప్నావస్థని ఎలా ఉపయోగించుకోవాలి? నిద్రావస్థని ఎలా ఉపయోగించుకోవాలి? అనేది మనకి తెలియాలి.

జాగృతావస్థని ఉపయోగించుకునేవాడు బ్రాహ్మడు. స్వప్నావస్థని ఉపయోగించుకునే వాడు క్షత్రియుడు. నిద్రావస్థని ఉపయోగించుకునే వాడు వైశ్యుడు. ఏమీ ఉపయోగించుకోలేని వాడు శూద్రుడు. ఈ లిటరేచర్ మీకు తెలియాలి. కొత్తగా సైన్స్ మనం డెవలెప్ చేయనక్కరలేదు. మన ఋషులు వాడినటువంటి పదాలకి సవ్యమైన అవగాహన మనకి ఉంటే చాలు. అంచేత ఎవరు బ్రాహ్మణ అంటే జాగృతావస్థలో ఎలా జీవించాలో బతికి చూపించేవాడు బ్రాహ్మడు. స్వప్నావస్థని ఉపయోగించుకునేవాడు వరల్డ్‌ని కాంకర్ చేసేయాలి అని అనుకునేవాడు. హిట్లర్ అదే చేసాడు. క్షత్రియుడు అంటే కదా. రాజ్యం గెలవాలి అని ఉన్నవాడు. డ్రీమ్‌వరల్డ్. డ్రీమ్‌వరల్డ్‌ని కంట్రోల్ చేసేవాడు క్షత్రియుడు. నిద్రాస్థితి. ఎక్కడ ఉన్నవాడిని అక్కడ బానే ఉన్నాను నేను. నేను ఉన్న చోటికే తమరు రావాలి, తీసుకోవాలి, వాడు వెళ్లిపోవాలి. నేను ఎక్కడికి కదలను. వైశ్యులు. ఇది జన్మతః కాదు. స్వభావాన్ని బట్టి ఉంటుంది.

నెక్స్ట్ స్లైడ్ : ఇది అర్థం అయితే గాయత్రి మహా విజ్ఞాన్ యొక్క మొదటి భాగం మీకు అర్థం అయిపోయినట్లే. ఇదంతా పోవాలి. కాని ఇది అంత ఈజీగా పోదు. అవగాహన చేసుకుని, మన మనస్సులని శుభ్రపరచుకుని, ఈ వ్యవస్థని అర్థం చేసుకుని, ఇవి ఎలా ఉపయోగపడతాయో మనం తెలుసుకుంటే చాలా మార్పులు వస్తాయి. ఇది అర్థం చేసుకుంటున్నారంటే మీకు ఇంకో విషయం తెలిసింది. ఏంటది?

బ్రాహ్మణ్ కాస్ట్ అంటే మిగితా రెండూ ఉండవని కాదు. క్షత్రియుడు అంటే మిగితా రెండూ ఉండవని కాదు. వైశ్యుడు అంటే అంటే మిగితా రెండూ ఉండవని కాదు. అందరూ అన్నీనూ. మీ యొక్క గుణకర్మస్వభావాలని బట్టి అప్పుడు మీరు ఆ కాస్ట్‌లో ఉంటారు. ఆ జాతిలో ఆ వర్ణములో ఉంటారు. ఆ ఆశ్రమములో ఉంటారు. కాలేజిలో లెక్చరర్ ఆశ్రమములో ఉంటావు. ఇంటిలో పేరెంట్ ఆశ్రమములో ఉంటావు. స్నేహితుడితో ఉన్నప్పుడు స్నేహితుడి ఆశ్రమములో ఉంటావు. అంచేత ఒక డివైడింగ్ లైన్ మీరు గీయలేరు కాస్ట్‌కి. సర్వనాశనం మనం ఎందుకు చేసుకున్నాము అంటే జన్మ యొక్క ప్రాముఖ్యత మనకి తెలియదు. జన్మ-పునర్జన్మ -కర్మసిద్ధాంతము ఉన్నటువంటి వ్యవస్థలోనే ఈ విషయాలు అర్థం అవుతాయి.

జియోపాలిటిక్స్ - మీరు ఉన్నటువంటి భౌతిక వాతావరణాన్ని మార్చుకుంటే మీ మనస్సులు మారిపోతాయి. ఇవి ప్రిన్సిపల్స్. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మన భారతదేశాన్ని సర్వనాశనం చేసింది వర్ణవ్యవస్థ. అర్థరహితమైనటువంటి వర్ణవ్యవస్థ. మీ జన్మతో ఇచ్చేటటువంటి వర్ణవ్యవస్థ. నువ్వు అది కాదు. జన్మనా జాయతే శూద్రః - పుట్టగానే ప్రతివాడు శూద్రుడే. శూద్ర అంటే అన్‌ఎడ్యుకేటెడ్ అని అర్థం అంతే. మీరు బాధపడేందుకు ఏమి లేదు దానిలో. శూద్రుడు అనేవాడు ఎందులో అన్‌ఎడ్యుకేటెడ్? జీవితం విషయంలో, చేతనత్వం విషయంలో, కాలం విషయంలో వాడు జ్ఞానము లేని వాడు అని అర్థం అంతే. ఈ మూడు విషయాలు తెలియని వాడు శూద్రుడు. అది డెఫినేషన్. జీవితం అంటే ఏమిటో తెలియనటువంటి వాడు, కాలము అంటే తెలియని వాడు, చేతనత్వము అంటే తెలియనటువంటి వాడు శూద్రుడు అంతే. ఆ విధంగా ఆలోచించుకుంటే ఈనాడు ఉన్న మానవశరీరధారులంతా శూద్రులే. అదే చెప్పాడు వీరబ్రహ్మంగారు. రాబోయేటటువంటి రోజులలో వీళ్లే రాజ్యం ఏలుతారు అని. అంటే కాస్ట్ గురించి చెప్పలేదు ఆయన. ఈ మూడు విషయాలు (జీవితం, చేతనత్వం, కాలం) తెలియనటువంటి వారు రాజ్యం ఏలతారు అని చెప్పాడు. ఇవి మూడు గాయత్రి యొక్క 3 పాదాలు. దీన్ని భక్తియోగము, కర్మయోగము, జ్ఞానయోగము అంటాము. జ్ఞానయోగము చేసేటటువంటి వాడు బ్రాహ్మడు. కర్మయోగం చేసేటటువంటి వాడు క్షత్రియుడు. భక్తియోగం చేసేవాడు వైశ్యుడు అని అర్థం. ఇప్పుడున్న కాన్సెప్ట్ ఏవీ బుర్రలోకి తెచ్చుకోకండి. తెచ్చుకున్నారో ఇక్కడ నేను చెప్పేది ఏమీ అర్థం కాదు. కర్మయోగి క్షత్రియుడు. వాడు చేస్తాడు అంతే. భక్తియోగి వైశ్యుడు. జ్ఞానయోగి బ్రాహ్మడు. ఈ డెఫినిషన్ అర్థం చేసుకోండి.

దాని తరువాత చాలా చాలా ముఖ్యమైనది నేను చెప్పింది మళ్లీ మళ్లీ చెప్తున్నాను గుర్తుంచుకోండి. జియోపాలిటిక్స్. స్కూల్ అనే దానిలో చదువు నేర్చుకుంటాము. అది జియోపాలిటిక్స్ అంటే. యూనివర్సిటీ హాస్పటల్స్, అదే జియోపాలిటిక్స్ అంటే. ఒకచోట ఒకే

రకమైనటువంటి సేవలు మాత్రమే అందించే క్షేత్రాలని జియోపాలిటిక్స్ అంటాము. అంటే నేను రాజకీయాల గురించి మాట్లాడడం లేదు. మానసిక స్థితి గురించి మాట్లాడుతున్నాను. ఇంజనీరింగ్ నేర్చుకోవాలి అంటే సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్‌కి వెళ్లవు. భోజనం చేయాలి అంటే ఇంజనీరింగ్ కాలేజీకి వెళ్లము, హోటల్‌కి వెళతాము. ఇది జియోపాలిటిక్స్ అంటే. అర్థం చేసుకోండి. ఒకొక్క ప్లేస్ మీకు ఒక టైప్ ఆఫ్ సేవలు అందిస్తుంది. నేచర్‌కి తనదైన ఒక మెకానిజమ్ ఉంది. భారతదేశములో ఆధ్యాత్మిక విద్య నేర్చుకునేటటువంటి వాతావరణము అద్భుతముగా ఉంది. అది మనం నేర్చుకోవడం లేదు కనుక ఇలా దుస్థితిలో ఉంది. మళ్లీ ఆధ్యాత్మిక జ్ఞానం కనుక బయటకి వస్తే మళ్లీ భారతదేశం ప్రపంచానికి ఒక అద్భుతమైనటువంటి విజ్ఞానాన్ని అందచేయగలదు. అదీ మనం ప్రయత్నిస్తున్నాము. దానికి ప్రకృతి సహకరిస్తుంది. కాలము సహకరిస్తుంది, ఫ్రీ లైఫ్ కూడా సహకరిస్తుంది. ఈ మూడూ సహకరిస్తాయి కనుకే ఈ మూడింటిని ఉపయోగించుకునే విజ్ఞానాన్ని గాయత్రి మనోవిజ్ఞానముగా మనం నేర్చుకుంటున్నాము. అది అర్థం చేసుకోండి. ఏమవుతుంది గాయత్రి మంత్రాన్ని నేర్చుకుంటే? మీరు ప్రపంచ లీడర్స్ అవుతారు. జగద్గురువు అవుతారు. భారతదేశంలో పుట్టినటువంటి వ్యక్తులకే వరల్డ్ టీచర్స్ అవేటటువంటి పేరు ఉంది, ఇంక ఎక్కడా లేదు.

ప్రపంచానికి ఎందుకు మార్గదర్శనం చేయగలరు అంటే ఎవడు ఎక్కడ పుట్టినా, ఎవడు ఎక్కడ జీవిస్తున్నా కూడా ఈ మూడు రకాలుగానే జీవించాలి, జీవితం గురించి అయినా నేర్చుకుంటూ ఉండాలి వాడు, చేతనత్వం గురించి అయినా నేర్చుకుంటూ ఉండాలి వాడు, కాలం ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకుంటూ ఉంటాడు. అంచేత గాయత్రి మహావిజ్ఞానము అంటే అందరికి పనికి వచ్చేటటువంటి విజ్ఞానము. ఏ ఒక్కటి తెలిస్తే అన్నీ తెలుస్తాయో ఆ విజ్ఞానము.

ఉపనిషత్తులలో ఒక కథ వస్తుంది. ఉద్దాలక మహర్షి శ్వేతకేతువుని అడుగుతాడు. నువ్వు తపస్సు చేసుకోవాలి అని వెళ్లావు కదా, ఏం నేర్చుకొచ్చావు అని. ఆ శాస్త్రం నేర్చుకున్నాను, ఈ శాస్త్రం నేర్చుకున్నాను అని చెప్తాడు. ఏ ఒక్కటి నేర్చుకుంటే అన్నీ తెలుస్తాయో అది నేర్చుకున్నావా అని అడుగుతాడు. లేదంటాడు. ఆ సైన్స్ మనం ఇక్కడ నేర్చుకోబోతున్నాము.

స్లైడ్ నెం2 : ఆధ్యాత్మికత ఒక సైన్స్. మూలకారణము వెతికి పట్టుకునే విజ్ఞానమే సైన్స్. మనం ఫండమెంటల్స్‌కి వెళతాము సైన్స్‌లో. ఏ విజ్ఞానమైనా కూడా దానికి మూలమైనటువంటి వెతుక్కునే విద్యని సైన్స్ అంటాము. కెమిస్ట్రీ ఉంది. వాట్ ఈజ్ మేటర్ అని మొదలు పెడతాము. ఈ పదార్థము ఆ పదార్థము కలిస్తే ఇలా అవుతుంది అన్నది నేర్చుకుంటూ చివరకి మూడు ఫండమెంటల్ పార్టికల్స్‌లోకి వెళ్లాము. ప్రోటాన్స్, న్యూట్రాన్స్, ఎలక్ట్రాన్. దాంతో మొత్తం కెమిస్ట్రీ డెవలప్ చేసాము మనం. అలాగే మొత్తం ఆధ్యాత్మిక విద్య మూడు మూలకారణాల మీద ఆధారపడి ఉంటుంది. ఏంటవి? లైఫ్, కాన్షస్‌నెస్, టైమ్. జీవితము, చేతనత్వము, కాలము. ఈ మూడింటిమీదా ఆధారపడినట్టువంటి విజ్ఞానము సైన్స్.

భారతీయులు జీవించడానికి మూడు మూలకారణాలు ఉన్నాయని పట్టుకున్నారు. ఒకటి నువ్వు జీవించి ఉండాలి. రెండు నువ్వు చేతనత్వములో ఉండాలి, మూడోది నీకు కాలం దొరకాలి.

నువ్వు జీవించి ఉండకపోతే ఏమీ చేయలేవు. నీకు చేతనత్వము లేకపోతే ఏమీ చేయలేవు. చేతనత్వము ఉంది, జీవించి ఉన్నావు, కానీ నీకు కాలం దొరకలేదు, ఏమీ చేయలేవు. రావణాసురుడు ప్రపంచాన్ని గడగడలాడించేస్తున్నాడు అంటే విష్ణుమూర్తి టైమ్ రావాలి అంత వరకూ నేను ఏం చేయలేను అన్నాడు. టైమ్ రాగానే వాడే సర్వనాశనం అయిపోతాడు అన్నాడు.

జీవితం, చేతనత్వం, కాలము. ఈ మూడింటినీ ఉపయోగించుకునే దిశగా నేను ఈ మూడు రోజులలో కావలసిన పుస్తకాలు ఇవ్వగలను, డైరెక్షన్ ఇవ్వగలను. అవి మీరు చదవాలి. ఎన్నాళ్లు చదవాలి? 10వ క్లాసు పాస్ అవ్వడానికి 10 ఏళ్లు చదువుతారు. తరువాత ఇంటర్‌మీడియట్ రెండేళ్లు చదువుతారు, డిగ్రీ మూడేళ్లు చదువుతాము. తరువాత రెండేళ్లు పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతారు. తరువాత పి.హెచ్.డి చేయడానికి ఓ 3 ఏళ్లు పడుతుంది యావరేజ్‌గా. అంటే 10+2+3+2+3=20 సంవత్సరాలు చదువుతారు మీరు. ఓ 20 ఏళ్లు మీ జీవితంలో జాగృతావస్థలో ఎక్కువ సమయం దీనికే ఉపయోగిస్తారు. ఇంతా చేస్తే వాడికో డిగ్రీ వస్తుంది. ఆధ్యాత్మికత విద్యను రెండు నిమిషాల పాటు గంట వాయించేసి, దీపం వెలిగించేసి, అగరుబత్తులు 2 వెలిగించేసి, మేము కూడా భక్తులమే, ఆధ్యాత్మికులమే అనుకునేటటువంటి హీనమైన మానసిక స్థితి నుంచి మనం బయట పడాలి. మనమందరం కూడా ప్రచ్ఛన్న నాస్తికులమే అంటారు గురుదేవులు. మనం అందరం నాస్తికులమే. ఎందుకంటే మనకి తెలియదు అది అంటే ఏమిటో. దీపం వెలిగించేస్తే, ఊదొత్తి వెలిగించేస్తే భక్తి కాదు. ఆ భక్తులకున్నటువంటి పవర్ మీరు తెచ్చుకోగలిగినప్పుడు దాన్ని భక్తి అంటారు. అది ఒక్క రోజులో రాదు.

అంచేత మీరు ఏం సంకల్పం తీసుకోవాలి అంటే కనీసం ఒక సంవత్సరం పాటు రోజుకి కొంతకాలం నేను ఈ విద్యను నేర్చుకోవడానికి ఉపయోగిస్తాను అని అనుకోండి. దాన్నే సమయదానం అని చెప్తాం మనం. ముందు మీరు ఈ విద్య నేర్చుకుంటే కదా, ఇతరులకి చెప్పేది. ఒక సేల్స్‌మెన్‌గా చేరాలంటే వాడు నీకు అది తెలుసా, ఇది తెలుసా అని 100 కండీషన్స్ పెడతాడు. కానీ గాయత్రి గురించి ప్రచారం చేయాలంటే మాత్రం నీకు గాయత్రి గురించి ఏమీ తెలియక్కరలేదు అంటే ఎలా కుదురుతుంది. యజ్ఞం గురించి ఏం తెలియదు, యజ్ఞాలు చేయించేస్తూ ఉంటారు. తప్పేంటంలేదు. అవి ఉన్నాయి కనుక మనం ఇప్పుడు ఇది నేర్చుకుంటున్నాము. కానీ సీరియస్‌గా ఆధ్యాత్మికతను ఒక విజ్ఞానంగా నేర్చుకోవాలి అంటే ఒక సంవత్సరం పాటు రోజుకి 4 గంటలు ఇవ్వండి మీరు. ఒక సంవత్సరం ఓపిక పట్టండి మీరు. మీ జీవితాలు మారిపోతాయి. మొదట ఆ కండీషన్ దీక్షగా తీసుకోండి. అది మీరు తీసుకోవాల్సిన దీక్ష. నేను ఇవ్వబోయేది ఏమీ లేదు దీక్షగా. ఆధ్యాత్మికత అంటేనే స్వతంత్ర్యమైన విజ్ఞానము అని. ముక్తి, స్వేచ్ఛ, చాలా మంది అడుగుతారు, గురువులు కర్ర పట్టుకుని నేర్పించేయవచ్చు కదా అని. ఎడ్యుకేషన్ కర్ర పట్టుకుని నేర్పించేయగలరా మీరు? సాధ్యమా అది. మీకు నేర్చుకోవాలి అని ఉంటే

[illegible] దాని మీద శ్రద్ధతో నేర్చుకోవాలి [illegible]

నేర్చుకుంటారు తప్ప, బలవంతంగా నేర్పలేము.

అంచేత గురువులు ఏం చేయలేరు. చేయి తిప్పి ఏం చేయరు. అది జరగదు. ఒక వేళ జరిగినా కూడా మీకు ఉపయోగపడదు అది. ఇంకోడి ప్రభావం ఉన్నంతవరకే మీరు అలా ప్రవర్తిస్తే, వాడి వెళ్లిపోయిన తరువాత మీరు మళ్లీ మామూలుగా అయిపోతే ఏం లాభం.

అంచేత ఒక సంవత్సరం పాటు రోజుకి నాలుగు గంటలు నేను ఈ విద్యని నేర్చుకోవడానికి ఉపయోగిస్తాను అనే మీరు దీక్ష తీసుకుని నా దగ్గరకి వస్తే నేను చూస్తాను మీకు ఎందుకు ఈ విద్య రాదో. ఆ రెస్పాన్సిబిలిటి నాది. మన భారతదేశంలో వినాయక చవితి నుండి మొదలు పెట్టడం అలవాటు మనకి. వినాయకపూజ నుంచి అన్నీ మనం మొదలు పెడతాము. అంచేత వినాయక నవరాత్రులు పూర్తి అయిన తరువాత అంటే 9 రోజులు పూర్తి అయ్యాక, 10వ రోజు అంటే చతుర్దశి నాడు అనంతపద్మనాభ వ్రతం అని చేస్తాము మనం. అక్కడ 14 ఏళ్ల దీక్ష ఇవ్వబడుతుంది. ఆ దీక్ష అంటే ఏమిటి ఈ కాలంలో. ఏదో 14 ముడులు ఉన్న తాడు కట్టేసుకుంటాము, మళ్లీ అనంత పద్మనాభవ్రతంనాడే మనకి గుర్తు వస్తుంది. మధ్యలో కాలంలో మర్చిపోతాము.

మెడికల్ కాలేజిలో చేరాను, 5 ఏళ్ల తరువాత వస్తాను, నాకు డిగ్రీ ఇచ్చేయండి అంటే ఇస్తారా ఎవరయినా? జాయిన్ అయ్యావు అంటేనే ఆ రోజు నుంచి విశేషమైన అధ్యయనం ఆ సబ్జెక్ట్‌లో చేయబోతున్నారు అని. అంచేత మన భారతీయ ఆధ్యాత్మిక విద్య వినాయక చవితి నుంచి మొదలు అవుతుంది. ఆ వినాయక చవితిని ఉపయోగించుకునే, జియోపాలిటిక్స్‌ని ఉపయోగించుకునే గోఖలే భారతదేశానికి స్వాతంత్ర్యం తెప్పించగలిగాడు.

ఈ క్లాసులు నేర్చుకోవడానికి మీరు రెండు విశేషమైన పనిముట్లు కావాలి. వాటినే 1) సజల శ్రద్ధ, 2) ప్రఖర ప్రజ్ఞ అంటాము. వాటి గురించి సాయంత్రం క్లాసులో నేర్చుకుందాము మనం.

ఇప్పటి వరకూ రెండు విషయాలు చెప్పుకున్నాము మనం. ఒకటి ఈనాడు ఉన్న వర్ణవ్యవస్థ తప్పు. గుణకర్మస్వభావాల మీద మాత్రమే జాతి నిర్మించాలి తప్ప, పుట్టుకతో జాతి వ్యవస్థ అనేది ఉండకూడదు అసలు. ఆ కాన్సెప్ట్ ఉండకూడదు.

రెండవది ఏం చెప్పుకున్నాము అంటే ఆధ్యాత్మికత అంటే జీవితము, చేతనత్వము, కాలాన్ని ఉపయోగించుకునేటటువంటి విద్య. చేతనత్వ విజ్ఞానము, జీవ విజ్ఞానము, కాల విజ్ఞానము. ఇవి మనం గాయత్రి యొక్క 3 పాదాలలో నేర్చుకోబోతున్నాము. ఈ మూడింటి విజ్ఞానము మనలో దానంతట అదే ఆవిర్భవించడానికి ఉపయోగపడేటటువంటి అద్భుతమైన మంత్రము గాయత్రి మంత్రము. ఆటోమాటిగ్గా మీలో దీనికి సంబంధించిన విజ్ఞానము రూపుదాలుస్తుంది. ఇన్‌ట్యూషన్. బయట ట్యూషన్ పెట్టించుకోవక్కరలేదు. లోపలే ఈ ట్యూషన్ వస్తుంది. దీన్ని ఇన్‌ట్యూషన్ అంటారు.

ఎలాగోలా వీలు చేసుకుని ఈ 3 రోజులు క్రమంతప్పకుండా అటెండ్ అవ్వండి. మీ జీవితాలు మారిపోతాయి. రాబోయే రోజులలో ఈ విద్య తెలిసి ఉన్నవాడికే ప్రాముఖ్యత ఉంటుంది. కానీ ఒక్క రోజులో రాదు. ఎలా అనేది మీరు తెలుసుకుందురుగాని. పసుపు బట్టకి గాయత్రికీ ఉన్న లింక్ చాలా గట్టిది. అందుచేత వీలయినంతవరకూ పసుపురంగు బట్టలలో రండి. అప్పుడు కానీ వచ్చేది ఏదో అది మీకు పూర్తిగా రాదు. చేసేది ఏదో సిన్సియర్‌గా చేద్దాము.

ఇప్పుడు యజ్ఞం చేసుకుందాము మనం. యజ్ఞములో రెండు పనిముట్లు ఉంటాయి. ఒకటి యజ్ఞం చేసేవాడు, రెండవది యజ్ఞం చేయడానికి కావలసిన పదార్థములు. మనం చేసే యజ్ఞము 5 నిమిషాలలో అయిపోతుంది.

లలితా సహస్రనామాలలో వస్తుంది, అంతర్యాగము, బహిర్యాగము అని. మనం బహిర్యాగము చేయబోవడం లేదు, అంతర్యాగము చేస్తున్నాము. కళ్లు మూసుకుని గాయత్రి మంత్ర ఆహుతులు నాతో కలిసి చెప్పి వేయండి.

మీ మొత్తం చేతనత్వాన్ని మీ ఆజ్ఞాచక్రము వద్దకు (భృకుటి వద్దకు) తెచ్చుకోండి. జ్యోతి వెలుగుతోంది అక్కడ అనే భావన చేసుకోండి. బ్రాహ్మార్పణం బ్రహ్మహావిసం. మీది ఎంత క్లియర్ దర్శనం ఉంటే అంత బాగా పని చేస్తుంది. మొదటి సారే జ్యోతి కనిపించకపోవచ్చు. ఓ 3 రోజులు చేస్తే మెల్లమెల్లగా వచ్చేస్తుంది మీకు. ఇతర ఆలోచనలు రానివ్వకండి. ఆ జ్యోతిలో మిమ్మల్ని మీరు కలిపేసుకోండి.

ఇప్పుడు 5 గాయత్రి ఆహుతులు ఉచ్చారణ చేస్తాము. వేయము. ఆ జ్యోతిని చూస్తూ దానిలో లీనం అయిపోండి. అనుభూతి చెందండి. కలిసిపోండి ఆ జ్ఞానంలో, ఆ ప్రకాశంలో, ఆ వెలుతురులో, ఆ జ్యోతిలో. ఇప్పుడు నాతో పాటు 5 సార్లు గాయత్రి మంత్రాన్ని ఆహుతిగా ఉచ్చారణ చేయండి.

ఓం. . . . . . . . . . . . ఓం. . . . . . . . . . . . . . ఓం. . . . . . . . . . . . .

ఓం. . . . . . . . . . . . ఓం. . . . . . . . . . . .

గాయత్రి చేసిన తరువాత కొన్ని నిమిషాల పాటు కదలకుండా కూర్చుంటే ఆ శక్తి, ఆ తరంగాలు మనలోకి సెట్ అవుతాయి. దిగుతాయి. అందుచేత కదలకుండా ధ్యానస్థితిలోనే ఓ 5 నిమిషాలు పాటు కూర్చోండి. చేతనత్వం మారడానికి అది చాలా అవసరం.

--- స్వస్తి ---

## గాయత్రి మహావిజ్ఞానము - రెండవ క్లాసు.

6-10-03 --- 6.30 నుండి 8.30 పి.ఎమ్ వరకూ

గాయత్రి మహావిజ్ఞాన్ అనే మాట వినగానే సాధారణంగా మనందరికి వచ్చేభావన ఏమిటంటే హిందూ ధర్మంలో బ్రాహ్మణులు మాత్రమే ఉపయోగించుకునేటటువంటి ఒక విశేషమైనటువంటి మంత్రం గురించి చెప్తున్నారు అని. మొట్టమొదట ఆ భావనని మీరు తుడిచేసుకోవాలి పూర్తిగా. గాయత్రి అనేది ఒక మంత్రము కాదు. అది ఒక ఛందస్సు. ఛందస్సు అంటే ఒక లయబద్ధత. మన జీవితాలలో సుఖం ఎందుకు లేదు అంటే లయబద్ధత లేదు కనుక. సంగీతము లేదు. సంగీతీకరణము లేదు. ఈ క్లాసులలో మనం అది నేర్చుకోబోతున్నాము.

గాయత్రి అంటే మంత్రము గురించి మనం మాట్లాడడం లేదు. ఒక జీవిత విధానం గురించి మాట్లాడుతున్నాము. ఏ విధమైన జీవిత విధానం గురించి మనం మాట్లాడుతున్నాము? ప్రాణశక్తి గురించి, లైఫ్ ఫోర్స్ గురించి, చేతనత్వం గురించి మనం మాట్లాడుతున్నాము. కాలము గురించి మనం మాట్లాడుతున్నాము. ఈ త్రిపుటి గురించి మనం మాట్లాడుతున్నాము. త్రి డైమెన్షనల్ వరల్డ్‌లో 3 ఉంటాయి ఎప్పుడూ కూడా. త్రిగుణాత్మకమైనటువంటి ఈ ప్రపంచములో సత్వ,రజ,తమ గుణాలు కలిగినటువంటి ఈ ప్రపంచముని భౌతికశాస్త్రవేత్తలు కూడా 3 డైమెన్షనల్ వరల్డ్ అని చెప్తారు.

కాలం గురించి మనం చెప్పుకుంటే దానికి మూడు ఆయామాలు ఉన్నాయి. పాస్ట్, ప్రజెంట్, ఫ్యూచర్. జరిగిపోయినది, జరుగుతున్నది, జరగబోయేది. చేతనత్వములో దాన్ని జాగ్రతావస్థ, స్వప్నావస్థ, సుషుప్తావస్థ అని చెప్తాము. జీవితం గురించి అర్థం చేసుకోవడానికి చేసుకునే ప్రయత్నంలో ఆ త్రిపుటిలో ఖనిజాలు, వృక్షాలు, జంతువులు అనే మూడు జీవితాలు వస్తాయి మనకి.

అంచేత ఈ త్రిపుటి అనేది ప్రతీ చోటా తగులుతూ ఉంటుంది. అలాగే బ్రెయిన్, మైండ్ మరియు సోల్. ఇది ఒక త్రిపుటి. మన శరీరానికి సంబంధించినటువంటి త్రిపుటి ఇది. భౌతిక శరీరములో మస్తిష్కమును (బ్రెయిన్) ప్రభావితం చేసేటటువంటిది మనస్సు (మైండ్). ఈ రెండూ కూడా ఆత్మ లేనిదే లేవు. అంటే ఆత్మ యొక్క రెండు ఔట్‌లెట్స్ అవి. అంచేత ఈ త్రిపుటిలో మనము అర్థం చేసుకునేటటువంటి గాయత్రి మంత్రాన్ని మూడు రకాలుగా అర్థం చేసుకోవచ్చు. వాట్ ఈజ్ లైఫ్ - దాని గురించి చెప్పే పూర్తి వివరణ గాయత్రి. చేతనత్వం అంటే ఏమిటో పూర్తిగా చెప్పేది గాయత్రి, కాలము అంటే ఏమిటో పూర్తిగా చెప్పేది గాయత్రి. ఆ గాయత్రి గురించి మనం ఈ క్లాసులలో నేర్చుకోబోతున్నాము.

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ అనే గాయత్రి మంత్రములో మూడు పాదములు ఉన్నాయి.

1) తత్సవితుర్వరేణ్యం 2) భర్గోదేవస్య ధీమహి 3) ధియోయోనః ప్రచోదయాత్. ఫార్ములా ఇది.

ఎలక్ట్రిసిటీలో మూడు ఉన్నాయి. అవి వోల్టేజ్, కరెంట్, రెసిస్టెన్స్. ఓమ్స్ లా అంటాము అక్కడ. ఆటామిక్ థియరీలో ఇ=ఎమ్.సి² అని ఫార్ములా ఉంది. అది కూడా మూడే. ప్రపంచములో ఏది తీసుకున్నా మూడుగా, త్రిపుటిగా ఉంటాయి. ఏమిటా మూడు? స్టాటిక్, యాక్టివ్, బాలెన్స్. ఏది చేసినా మీ జీవితం ఈ మూడింటి మీదే తిరుగుతూ ఉంటుంది అనేటటువంటి విద్య గాయత్రి. కానీ ఇప్పుడు మనం ఒన్ సైడెడ్ జీవితాలతో తలపాటు పడుతున్నాము. మీరు ఏమి చేసినా, ఏది ఆలోచించినా మెలకువగా ఉన్నటువంటి మీ యొక్క ఫలానా పేరు, ఫలానా గుణాలు కలిగిన వ్యక్తి యొక్క ఆలోచనే మీకు వస్తుంది తప్ప ఇంకోటి రాదు. మీ జీవితాలలో ఉన్న రెండు విషయాల గురించి మీరు అసలు ఆలోచించరు.

స్వప్నాల గురించి, నిద్ర గురించి ఆలోచించరు మీరు అసలు. అంటే అక్కడే అర్థం అవుతోంది మీరు 1/3 లైఫ్ జీవిస్తున్నారు అని. నేడు కుటుంబాలలో ఉన్న కలహాలతో సహా కలిపి మనకి ఉన్న బాధలన్నింటికీ, పొల్యూషన్ కంట్రోల్‌తో సహా కలిపి, టెర్రరిజమ్‌తో కలుపుకుని ప్రపంచములో నేడు ఉన్న బాధలన్నింటికీ, స్నేహితుల మధ్య వచ్చేటటువంటి మతభేదాలు, భార్యభర్తల మధ్య వచ్చేటటువంటి తగవులు, ఇంటర్ నేషనల్ లెవల్లో దేశాల మధ్య వచ్చేటటువంటి భేదాలు, ఇవంతా కూడా ఎందుకు వస్తున్నాయి అంటే మన ఎడ్యుకేషన్, విద్య కేవలం శరీరగతముగానే ఉన్నది. శరీరం తప్ప ఇంకో విధంగా ఆలోచించలేము. ఆత్మ, పరమాత్మ, మనస్సు అని ఏవేవో మనం మాట్లాడతాము తప్ప మీరు ఏం మాట్లాడినా మీ గురించి అవగాహన వచ్చేసరికల్లా మీ పేరు తప్ప ఇంకేం మిగలదు మీకు. మనకి అనంత చేతనత్వములో జీవించడం చాతకాదు. చేతనత్వములోకి వెళ్ళగానే నిద్రాస్థితిలోకి వెళ్ళి పోతాము మనం. యాక్టివ్‌గా ఉండలేము మనం. ఆ విద్య నేర్చుకోబోతున్నాము మనం. కానీ ఆ విద్య సమాధి అని చెప్పబడుతోంది. జన్మరాహిత్యము అని చెప్పబడుతోంది. రెండూ ఒకటే. మహామహులు, గొప్పగొప్పవారు జన్మరాహిత్యము కోసం ప్రయత్నిస్తున్నారు. అది చాలా దురదృష్టకరం. ఎంచేతంటే మనం ఆల్‌రెడీ ఫ్రీ. ఏ చేతనత్వము అయితే మీ శరీరంలో ఉన్నదో దానికి జన్మ అనేదే లేదు.

"అజోపిసన్ అవ్యయాత్మా భూతానాం ఈశ్వరోపి సన్ ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామి ఆత్మ మాయయా" -

"పుట్టుకలేని వాడిని అయినప్పటికీ, నాశనము లేనటువంటి వాడిని అయినప్పటికీ, ఈ పంచభూతాలకి ఈశ్వరుడిని అయినప్పటికీ, ప్రకృతి యొక్క అధిష్ఠాతనై ఉండి కూడా నా యొక్క మాయ చేతనే నేను మళ్ళీ పుడుతూ ఉంటాను."

ఈ పుట్టడం అనేది ఒక భ్రమ. సద్గురువుకే కాదు మీకు కూడా భ్రమే అది. సద్గురువుకి అది తెలుసు, మీకు అది తెలియదు. అంతే తేడా.

సైన్స్‌లో ఒక ప్రయోగం మీకు ఇంకా అవగాహన తెస్తుంది ఈ విషయంలో. నీటిలో ఒక రాడ్‌ని పెట్టి చూస్తే అది వంకరగా

కనిపిస్తుంది. సైన్స్ తెలియని వాడికి రాడ్ వంకరగా కనిపిస్తుంది. సైన్స్ తెలిసిన వాడికి కూడా రాడ్ వంకరగానే కనిపిస్తుంది. కానీ వాడికి అది వంకరగా లేదు అని తెలుసు. సైన్స్ తెలియని వాడికి అది వంకరగా లేదు, అలా కనిపిస్తోంది అని తెలియదు. అంచేత జన్మ అనేటటువంటి వంకర మనకి ఉంది అనుకుంటున్నాము. సద్గురువుకి లేదు అని తెలుసు. అంచేత మనమూ పుట్టలేదు, సద్గురువూ పుట్టలేదు. ఇక్కడ ఒక ప్రశ్న వేస్తాను. మరి సద్గురువు మళ్లీ పుడతాడా పుటడా? చాలా విచిత్రమైనటువంటి ప్రశ్న ఇది. దానికి భగవద్గీతలోనే సమాధానం ఉంది.

"పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే " - అధర్మము పెరిగి పోతున్నప్పుడు, ఇంక ఈ పరిస్థితులు మనం కంట్రోల్ చేయలేము అన్నప్పుడు, ఆ దివ్యచేతనత్వము ఇంటర్‌ఫియర్ అవుతుంది. అంతవరకూ అది మధ్యలోకి రాదు. ఇది కూడా గాయత్రి యొక్క సమాధి స్థితిలో మనం నేర్చుకుంటాము. అంటే లాస్ట్ క్లాసులో.

ఈ క్లాసులని హరికథా కాలక్షేపంలాగా వినకండి. నేను చూస్తూ ఉంటాను. టి.విలో అక్కడా అద్భుతమైనటువంటి విషయాలు చెప్పబడుతూ ఉంటాయి. లక్షలాది మంది వింటూ ఉంటారు. కానీ ఎవడూ నోట్ చేసుకోడు, చెప్పింది ఆచరించరు. చెప్పింది ఆచరించడానికి ప్రయత్నించడు. వింటాడు, వెళ్లిపోతాడు. అలా జరగకుండా ఉండడానికే మొట్టమొదటి సారి ఈ ప్రయోగం చేస్తున్నాను నేను. రాబోయేటటువంటి విద్య, ఫ్యూచర్‌ని యాంటిసిపేట్ చేస్తూ, మనకి ఉన్న సమస్యలకు, ప్రపంచానికి ఉన్న సమస్యలకు ఒక పరిష్కార మార్గంగా ఈ క్లాసులు కొనసాగిస్తున్నాను. మొదటి సారి చెప్తున్నాను ఇలాంటి క్లాసు. అంచేత చెప్పింది గుర్తుంచుకోండి, అర్థం చేసుకోండి. అర్థం చేసుకున్న దానిని ఆచరించడానికి మనం ప్రయత్నం చేద్దాం. ఈ మూడూ చేయాలి. అంచేత గాయత్రి మహావిజ్ఞాన్ అనేటటువంటి మాటలో ఉన్న "మహా" విజ్ఞాన్ అంటే మహత్ అనే స్టేజ్‌కి సంబంధించినటువంటి సైన్స్ అని అర్థం. ద గ్రేట్ సైన్స్ అని అర్థం. భూః భువః స్వః అనే మూడు తలాలు ఉన్నాయి. జాగృత, స్వప్న, సుషుప్తి స్థితులు మూడు. లేదా భూత, వర్తమాన, భవిష్యత్ కాలాలు అనబడే తలాలు. లేదా ఖనిజ, వృక్ష, జంతు తలాలు. ఇవి మూడు తలాలు దాటి, ఈ మూడింటినీ సమన్వయం చేసేటటువంటి ఒక తలం ఉంది. దాన్ని మాండూక్యోపనిషత్తులో తురీయాస్థితి అని చెప్తాము. దాన్నే యోగభాషలో సమాధి స్థితి అని చెప్తాము. చేతనత్వ భాషలో ఋతుంబరా ప్రజ్ఞ అంటాము. పేరు ఏదయినా ఈ మూడింటిని కలిపి సమన్వయం చేసుకునేటటువంటి ఒక చేతనత్వము గురించి మనం మాట్లాడుకోబోతున్నాము.

పొద్దున నేను ఏం చెప్పాను అంటే కాస్ట్ సిస్టమ్ మస్ట్ బి టవర్ త్రోన్. ఈనాడు ఉన్న వర్ణవ్యవస్థ కానీ, జాతి వ్యవస్థ కానీ అర్థరహితమైన వ్యవస్థ. ఋషులు, మహనీయులు ఏర్పరిచినటువంటి వర్ణవ్యవస్థ గుణకర్మస్వభావాల మీద మాత్రమే ఆధారపడి ఉన్నటువంటి వ్యవస్థ. మీరు ఎక్కడ పుట్టారు అన్నది ఇంపార్టెంట్ కాదు. జన్మనా జాయతే శూద్రః - పుట్టుకతో అందరూ అన్‌ఎడ్యుకేటెడే, అవిజ్ఞానులే. శూద్రా అనేటటువంటి పదము ఎడ్యుకేషన్‌కి సంబంధించినటువంటి పదము. పూర్వకాలంలో విద్య రానటువంటి వాడిని శూద్రుడు అని అనేవాళ్లు.

ఈనాడు ఇంజనీరు, లాయర్, డాక్టర్ అని ఎలాగయితే మనం గుణకర్మస్వభావాలబట్టి వాళ్లకి పేర్లు పెడుతున్నామో అలాగే మన వాళ్లు కూడా మూడు రకాలైనటువంటి పేర్లు పెట్టారు. సర్వ జ్ఞానోపార్జన మీద గుణకర్మస్వభావాలు ఉపయోగించుకుంటూ, జ్ఞానము మీద మాత్రమే శ్రద్ధ ఉన్న వాళ్లని బ్రాహ్మణులు అన్నారు. కర్మ మీద మాత్రమే శ్రద్ధ ఉన్నవాళ్లని క్షత్రియులు అన్నారు. శక్తి మీద మాత్రమే శ్రద్ధ ఉన్నవాళ్లని వైశ్యులు అన్నారు. అది మర్చిపోయాము మనం. కొటేషన్స్ మీద కొటేషన్స్ ఇస్తాను తప్పులేదు. మనుష్యులలోకి ధూర్చుకోము. అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేయండి. ఒక సైన్స్ మనం అవగాహన చేసుకుంటున్నప్పుడు, మహావిజ్ఞానము అని మనం చెప్పుకుంటున్నప్పుడు, మామూలుగా వాడుక భాషలో వాడేటటువంటి పదాలు ఒక చాలా విశిష్టమైన పదాలు విశిష్టమైనటువంటి అర్థాలు సంతరించుకుంటాయి. ప్రెషర్ అంటే ఇంగ్లీషులో వత్తిడి అని అర్థం. కానీ ఫిజిక్స్‌లో ప్రెషర్ అనేపదంతోపాటు పర్ ఏరియా అనే విశేషమైనటువంటి పదము కూడా చేరుస్తాము. పదము మళ్లా ప్రెషరే. కానీ ఫిజిక్స్‌లో వాడే ప్రెషర్, మామూలుగా వాడే ప్రెషర్‌కి ఒకటి కాదు, స్పష్టమైన అర్థాలు వస్తాయి. మనం వాడేటటువంటి సంధర్భాన్ని బట్టి కూడా పదాలకి అర్థం ఊహించుకోవడం నేర్చుకోవాలి.

ఒక వ్యక్తి రాజమహిషిని దర్శించి తన పని చేసుకోవడం మొదలు పెట్టాడు అని ఒకచోట ఉంది. మహిషము అంటే గేదె అని కూడా అర్థము ఉంది. అంచేత రాజుగారు పెంచుతున్న గేదెను చూసి దాన్ని దర్శించుకుని వెళ్లాడు అని అర్థం కాదు అక్కడ. రాజమహిషి అంటే రాజుగారి భార్యని దర్శించుకుని వెళ్లాడు అని అర్థం. సంధర్భాన్ని బట్టి కూడా మీరు మాటలకి విలువ ఇవ్వడం నేర్చుకుంటే అది సైన్స్ అవుతుంది. ఆ సైన్స్‌ని పూర్వకాలంలో వేదం అనేవారు. మనం ఈనాడు దేన్నయితే సైన్స్ అని పిలుస్తున్నామో పూర్వకాలంలో దాన్నే వేదం అనేవారు. వేదము అంటే తెలుసుకొనుట లేదా టు నో అని అర్థం. ఆ వేదజ్ఞానాన్ని నాలుగు భాగాలుగా విభజించారు.

స్లైడ్ : వేదమాత గాయత్రి :

వేద - జ్ఞానం 4 భాగాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | రిక్ | - | శుభము | - | బ్రహ్మణులు | - | తూర్పు |
| 2. | యజుర్ | - | ధైర్యము | - | క్షత్రియులు | - | దక్షిణ |
| 3. | సామ | - | వినోదము | - | శూద్రులు | - | పశ్చిమ |
| 4. | అధర్వ | - | సంపద | - | వైశ్యులు | - | ఉత్తర |

ఋగ్వేదము - మేలు కోరేటటువంటిది,- మంచి కోరేటటువంటిది-ప్యూరిఫై చేసేటటువంటిది, శుభ్రపరిచేటటువంటిది. ఇది మన జీవితంలో తూర్పుదిశని ప్రభావితం చేస్తుంది.

ఈ సైన్స్ జాగ్రత్తగా అర్థం చేసుకోండి. దీనిలో వాస్తు వస్తుంది, జ్యోతిష్యం వస్తుంది, ఆయుర్వేదా కూడా వస్తుంది. ఈ మూడు కలిస్తే తప్ప సరియైన సమన్వయమును చెందినటువంటి విజ్ఞానము రాదు. ఈ మూడింటిని కలిపినటువంటి విజ్ఞానాన్ని మనం గాయత్రి మహావిజ్ఞానము అంటాము. అందుకని గాయత్రిని వేదమాత అంటాము. ద మదర్ ఆఫ్ ఆల్ సైన్సెస్. భారతీయ ఋషి సాంప్రదాయంలో జ్ఞానమును నాలుగు భాగములుగా విభజించారు. అవి 1)ఋగ్వేదము, 2) యజుర్వేదము, 3)సామవేదము, 4)అధర్వ వేదము. ఈ నాలుగు వేదాలు మన యొక్క నాలుగు దిశలను కంట్రోల్ చేస్తాయి.

శుభము కలగాలి అంటే తూర్పు దిశని ఫేస్ చేయాలి. ధైర్యము కావాలి అంటే దక్షిణ దిశను, వినోదము కావాలి అంటే పశ్చిమ దిశను, సంపద కావాలి అంటే ఉత్తర దిశను ఫేస్ చేయాలి. మీ యొక్క జ్ఞానము, మీ యొక్క జీవించే విధానము ఈ నాలుగు భాగాలుగా విభజింపబడి ఉంటుంది.

మంచి పని చేయ్యడం అంటే ఋగ్వేదము. మీరు ఏ మంచి పని చేయాలన్నా కొంచెం సాహసం, పౌరుషం చూపించాలి మీరు. కొంత యాక్టివిటీ కావాలి మీకు. అది యజుర్వేదము. ఆ పని చేయడానికి మీకు వనరులు కావాలి. అది అధర్వణ వేదము. ఇదంతా ఉన్నా మీ జీవితంలో రిలాక్సేషన్, ఆనందము, వినోదం, శాంతి లేకపోతే వృధా. అది సామవేదము.

అంచేత రిలాక్స్ లైఫ్‌ని నేను అంటాడు కృష్ణుడు. "వేదానాం సామవేదోస్మి" జీవితాన్ని ఒక ఆటలాగా ఆడగలగాలి అంటాడు, అదే గొప్ప అంటాడు శ్రీకృష్ణుడు భగవద్గీతలో. అంచేత జీవితంలో మీకు ఏమి కావాలి ఆ దిశవైపు ఫేవ్ చేసి కూర్చోండి. అదే వాస్తు విజ్ఞానం. అది మర్చిపోయాము. శక్తి యొక్క ప్రవాహము ఉంటుంది ప్రకృతిలో. మీరు పృథ్విగ్రహం మీద ఉన్నారు. పృథ్విగ్రహం యొక్క భూమ్యాకర్షణశక్తి ఎందువల్ల వస్తుంది అంటే అంతరిక్షంలో ఉండేటటువంటి ఒక కాస్మిక్ ఎనర్జీ దానికి మీరు ఏదయినా పేరు పెట్టండి పరవాలేదు. ఆ కాస్మిక్ ఎనర్జీ ఉత్తరధృవం నుంచి ప్రవేశించి దక్షిణధృవం నుండి బయటకి వెళ్ళిపోతుంది. మీకు భూమి మీద ఉన్నారు కనుక మీకు నచ్చినా నచ్చకపోయినా ఆ ప్రవాహానికి అనుగుణ్యంగానే ఆడాలి మీరు చచ్చినట్టు. విద్యుదయిస్కాంతశక్తి అది. అయిస్కాంతము యొక్క శక్తులు నార్త్‌పోల్, సౌత్‌పోల్, అదే విద్యుత్ యొక్క శక్తులు నెగటివ్ ఫోర్స్, పాజిటివ్ ఫోర్స్. పేర్లు ఏదయినా శక్తి మాత్రం ఒక్కటే. హీట్ ఎనర్జీ అన్నాము అనుకోండి, వేడి అనేది రకల్లా పాజిటివ్ నెగెటివ్ అవము. వేడిగా ఉంది, చల్లగా ఉంది అంటాము అక్కడ ఆ రెండు శక్తులని. ఎంత అద్భుతమైన సైన్స్ మన ఋషులు కనిపెట్టారో మీరు అర్థం చేసుకోండి. దాన్ని రివైవ్ చేసుకుని, ఉపయోగించుకోండి. మీరు సుఖంగా ఉండాలి అంటే ఆ ఫోర్స్‌కి వ్యతిరేకంగా వెళ్ళకండి. ఆ ప్రకృతిలో ఉన్నటువంటి శక్తిధారలకి అనుగుణ్యంగా మీ శరీరాలని ఉపయోగించుకోండి. ఆ ఫోర్స్ నాలుగు రకాలుగా పని చేస్తుంది అని చెప్పారు.

తూర్పు దిశలోంచి వచ్చే శక్తిధార మీకు శుభాన్ని కలుగచేస్తుంది. దక్షిణ దిశలోంచి వచ్చే శక్తిధార మీకు శక్తిని ఇస్తుంది. పశ్చిమ దిశలోంచి వచ్చే శక్తిధార వినోదాన్ని కలుగచేస్తుంది. వినోదం అంటే నో వర్రీస్. సుఖము అంటేనే ఏమిటి అంటే ఏ బాధ్యతా లేకుండా ఉండడం అన్నమాట. ఈనాడు చాలా మంది అలాగే ఉన్నారు. ఆ దౌర్భాగ్యం ఎందుకు వచ్చిందంటే మనము పశ్చిమదిశలో మన జ్ఞానాన్ని సంపాదించడానికి ప్రయత్నిస్తున్నాము. వెస్ట్రన్ ఎడ్యుకేషన్. ఈ వెస్ట్రన్ ఎడ్యుకేషన్ మిగితా మూడు మనకి ఇవ్వలేదు. అది అర్థం అవ్వడం లేదు మనకి. నేను క్రిటిసైజ్ చెయ్యడం లేదు వెస్ట్రన్ ఎడ్యుకేషన్‌ని. అది అవసరమే. మీరు బాగా కష్టపడిన తరువాత మీకు వినోదం లేకపోతే పిచ్చెక్కుతుంది. కానీ వినోదం మాత్రమే ఉంటే కూడా పిచ్చెక్కుతుంది మళ్ళా. సమత్వంతో ఉండాలి. ఆ సమత్వం కలిగినటువంటి జ్ఞానాన్ని మనం నాలుగు వేదాలుగా చెప్పుకుంటాము. అంచేత ఈ నాలుగు జీవించే విధానాలు గాయత్రి మహావిజ్ఞాన్ యొక్క నాలుగు భాగాలు. అంచేత గాయత్రి గురించి మాట్లాడుకుంటున్నప్పుడు మంగళకరమైన పనులు ఎలా చేయాలో నేర్చుకుంటాము, దానికి కావలసినటువంటి పరాక్రమము, పౌరుషము, దానికి కావలసినటువంటి సంకల్పము యజుర్వేదములో నేర్చుకుంటాము. దానికి కావలసినటువంటి వనరులు సమీకరించుకోవడానికి మనం అధర్వ వేదాన్ని ఉపయోగించుకుంటాము. ఇదంతా చేసిన తరువాత అలసిపోయినప్పుడు సామవేదాన్ని ఉపయోగించుకుంటాము. ఇవి నాలుగు శక్తులు అని గుర్తుంచుకోండి. అసలు ప్రతిదీ శక్తే కానీ మనం మర్చిపోతాము అదే మన దౌర్భాగ్యము. ఒక చిన్న అణువు కూడా శక్తే. దాన్ని ఆటమిక్ ఎనర్జీ అంటాము. మొత్తం ప్రపంచము అంతా శక్తిమయమే. దాన్ని మనం నాలుగు రకాలుగా ఉపయోగించుకోవడానికి ప్రయత్నం చేస్తాము. ప్రపంచములో ఉన్న ప్రతిదీ అవసరమే. మీకు మంచి పని చేయాలని ఉండాలి, పరాక్రమము ఉండాలి, సంపదా ఉండాలి, రిలాక్సేషన్ కూడా ఉండాలి, ఇది గాయత్రి మహావిజ్ఞానము యొక్క ఆధారము. మీ శక్తి ఈ నాలుగు దిశలలో పని చేస్తూ ఉంటుంది. బాల్యావస్థలో ఒకలాగా, యవ్వనావస్థలో ఒకలాగా, మధ్యావస్థలో ఒకలాగా, వార్ధక్యావస్థలో ఒకలాగా పనిచేస్తూ ఉంటుంది. దాన్నే నాలుగు ఆశ్రమాలుగా పని చేస్తూ ఉంటుంది. బ్రహ్మచర్యము, గృహస్థ, వానప్రస్థ, సన్యాసాశ్రమము. కానీ దురదృష్టకరముగా ఇప్పుడు కేవలం గృహస్థ ఆశ్రమము మాత్రమే ఉన్నది. భగవంతుడికి తెలియాలి అది ఆశ్రమము అవునో కాదో. ఆశ్రమము అంటే శ్రమ లేకుండా జీవించడం అని అర్థం, శ్రమ - ఆశ్రమ. మీరు ఏదయితే శ్రమ లేకుండా చేయగలుగుతారో అది ఆశ్రమము.

అంచేత ఈ నాలుగు వేదాలు మీ జీవితాలలో కూడా ఉంటాయి. బ్రహ్మచర్య ఆశ్రమములో ఋగ్వేదము(జ్ఞానసముపార్జన), గృహస్థ ఆశ్రమములో పరాక్రమము(అటుపోట్లు తట్టుకోవడానికి, సంసారమును ఈదడానికి), వానప్రస్థాశ్రమములో మీకు ఉన్న సంపద నదిమందికి సంపాదించి పెట్టే మొబిలిటీ మీరు తెచ్చుకోవాల్సి వస్తుంది. సన్యాస ఆశ్రమములో మీరు జీవితాన్ని ఎంజాయ్ చేస్తారు. ఆనందమయ జీవితము జీవిస్తారు. ఈ నాలుగు ఆశ్రమాల గురించి చెప్పేటటువంటి విద్య గాయత్రి విద్య.

<u>స్లైడ్ 4 : వాస్తు, జ్యోతిష్య - తాళం చెవి -1</u>

తూర్పు - బ్రాహ్మణుడు - శుక్రుడు - దైవత్వము - ప్రకృతి సూత్రాలు- అగ్ని యొక్క వెలుగును ఉపయోగించుకొనుట - ఋగ్వేదము.

దక్షిణము - క్షత్రియులు - కుజుడు - ధైర్యము, నాయకత్వము - అగ్నిలో ఉండే గుణం ఉపయోగించుకొనుట - యజుర్వేదము.

ఆగ్నేయము - తూర్పు+దక్షిణ = బ్రాహ్మణులు+క్షత్రియులు - చంద్రుడు : దైవత్వాన్ని పెంపొందించుకునే ధైర్యము మొ: అగ్నిలో ఉన్న వెలుగు+కాల్చే గుణం వినియోగించుకొనుట.

ఋగ్వేద + యజుర్వేద.

గాయత్రి విద్య మూడు బేసిక్ విషయాల గురించి మాట్లాడుతుంది.

1) వాస్తు (మెటీరియల్ సైన్స్). ఒక పదార్థము ఎక్కడ ఉండాలి, ఏ దిశలో ఉండాలి, ఎలా ఉండాలి, ఎక్కడ ఉంటే బాగుంటుంది, ఎక్కడ ఉంటే బాగుండదు అనేది వాస్తు శాస్త్రం చెప్తుంది.

2) జ్యోతిష్యశాస్త్రం గ్రహాల నుండి వచ్చే శక్తి గురించి చెప్తుంది. పృథ్వి మీద 7 రకాలైనటువంటి శక్తిధారలు మానవజీవితాన్ని ప్రభావితం చేస్తాయి. నేను మానవశరీరధారుల గురించి మాత్రమే మాట్లాడుతున్నాను. మిగితా ప్రాణులకి ఏ రకమైన శక్తులు ప్రభావితం చేస్తాయో మనకి తెలియదు. ఆ 7 రకాలైనటువంటి శక్తులు జ్ఞానమే గాయత్రి మహావిజ్ఞానము. సప్తాశ్వరథమారూఢం - అని సూర్యుడి గురించి మనం చెప్పుకుంటాము. 7 అశ్వాల మీద అరూఢుడై వస్తూ ఉంటాడు అని అంటాము. కొద్ది మనం కళ్ళు తెరుచుకుని చూస్తే గాయత్రి మహావిజ్ఞాన్ మనకి నిత్యజీవితంలోనే కనిపిస్తుంది. ప్రపంచములో ఎక్కడ, ఏ దేశంలోనైనా, ఏ ప్రాంతములోనైనా సరే 7 రోజులుంటాయి. బాష మారుతుంది తప్ప ఎక్కడైనా ఉన్నవి 7 రోజులే. ఆస్తికులకి 7 రోజులే, నాస్తికులకి 7 రోజులే ఉంటాయి. పేర్లు కూడా మారవు. కేవలం ఆ బాషలో ఆ పేర్లు చెప్తాము అంతే. ఆదివారముని భానువారము అని తెలుగులో అంటాము. ఇంగ్లీషులో సన్‌డే అంటాము. అలాగే ప్రాంతాన్ని బట్టి బాష మారుతుంది తప్ప 7 రోజులు మారవు.

ఈ 7 రోజుల మీదే మాత్రమే మన జీవిత వ్యవస్థ నడుస్తోంది అని మనం గమనించం. ఏ వారం ఈ రోజు అంటే ఫలానా బుధవారము అంటాము. కానీ ఆ రోజుని బుధవారము అని ఎందుకు అంటున్నాము అని మనం ఆలోచించము. ఈ 7 రోజుల వ్యవస్థకి బాగా అలవాటు పడిపోయాము కనుక దాన్ని మర్చిపోయామేమో అనిపిస్తుంది మనకి. అంతేకాక గురుచరిత్ర పారాయణ చేస్తున్నప్పుడు ఒక వారంలో పూర్తి చేయమంటాము. సప్తాహపారాయణ. గురువు అనేవాడు అజ్ఞానానికి సూర్యుడులాంటి వాడు కనుక ఈ 7 శక్తులని తను ఉపయోగించుకుంటాడు కనుక ఈ 7 శక్తులని 7 రోజులలో ఉపయోగించడం అలవాటు చేసుకోవాలి. అది మర్చిపోయాము మనం. భాగవత సప్తాహము అంటాము. దాని అర్థం ఏమిటంటే ప్రకృతిలో ఉన్న ఈ 7 శక్తులని మనం అర్థం చేసుకోవాలి అని. అది జ్యోతిష్యశాస్త్రం. సూర్యుడు మన మీద ఎలా ప్రభావితం చూపుతాడు? చంద్రుడు, బుధుడు, శుక్రుడు, శని, కుజుడు మనమీద ఎలా ప్రభావం చూపిస్తున్నారు అని చెప్తుంది. దాని ఫలితాలు ఏమిటి మన మీద అనేది చెప్తుంది గాయత్రి మహావిజ్ఞాన్. చాలా ఉపయోగపడే విజ్ఞానము ఇది. ప్రతివాడికి అవసరమే. పేర్లు అయితే చెప్తాము కానీ ఆ శక్తిని ఎలా ఉపయోగించుకోవాలి అన్నది మర్చిపోతాము. కానీ నిత్యజీవితం ఈ శక్తుల మీదే ఆధారపడి ఉంది.

జ్ఞానము సంపాదించడానికి నువ్వు ఒక దిశలో నీ పరాక్రమము చూపించాలి. అందుచేత (స్లైడ్ చూడండి) బ్రాహ్మణులు+క్షత్రియులు = ఆగ్నేయము. అగ్ని లేకుండా ఏ శుభకార్యము మనం చేయము. అందుచేత. ప్రతిదానికి కూడా దీపప్రజ్వలన అయినా చేసి ప్రారంభిస్తాము. అది ఆగ్నేయదిశ. ఆ అగ్నిని నిరంతరము షిరిడిసాయి చూస్తూ ఉండేవాడు. ఆ అగ్నిని, ఆ దిశని ఉపయోగించుకోవడం మనకి రాదు. అది నేర్చుకునేటటువంటి విద్య గాయత్రి. అగ్నితో సిగరెట్ వెలిగించుకోవచ్చు మన ఆరోగ్యం పాడుచేసుకోవడానికి, ఇంకొకరికి నిప్పు అంటించడానికి ఉపయోగించవచ్చు, లేదూ మన సుఖానికి నీళ్ళు కాచుకోవడానికి కూడా ఉపయోగించుకోవచ్చు. సైన్సులో నువ్వు దాన్ని ఎందుకు ఉపయోగించుకుంటావు అని అడగదు సైన్స్. ఇది కండీషన్స్, ఇది లక్షణాలు. ఆ లక్షణాలు మీరు ఎలా ఉపయోగించుకున్నా అది పని చేస్తుంది అంతే.

గాయత్రి గురించి చెప్పేటప్పుడు నాలుగు దిశల నుంచి, నాలుగు విదిశల(దిశకి దిశకి మధ్యన ఉన్నదానిని విదిశ అంటారు) నుంచి వచ్చే శక్తిని గురించి మీకు తెలియడానికి చెప్పాను ఇదంతా. 8 దిశలు వస్తాయి మనకి.

ఈ దిశల యొక్క శక్తుల గురించి నేను చెప్పబోవడం లేదు. కానీ ఇక్కడ చెప్పిన దానిని గురించి కొంచెం ఆలోచించగలిగితే మీరే సృష్టి చేసుకోగలరు.

స్లైడ్ 6 : వాస్తు, జ్యోతిష్య - తాళం చెవి -2

పడమర - శూద్రులు - శని - వినోదము - చీకటి - పాపకృత్యాలకు అనుకూలమైన పరిస్థితి - సామవేదము.

నైఋతి - క్షత్రియులు + శూద్రులు - రాహువు - పేరు, హోదా, విజయము (దక్షిణము యొక్క గుణములు) + ఆటలు, వాటి సూత్రాలు (పడమర గుణాలు) - యజుర్ + సామ.

ఉత్తరం - వైశ్యులు - బృహస్పతి - సైన్స్, మెడిసెన్, వాహనాలు, సుఖసాధనాలు. వెలుగు యొక్క పవిత్రీకరించు లేక పరిణామమునిచ్చే గుణములు ఉపయోగించుకొనుట - అధర్వవేదము.

పశ్చిమ దిశ మీకు పాపకృత్యాలకి, వినోదాలకి ఉపయోగపడుతుంది [illegible]

స్లైడ్ 6 : వాస్తు, జ్యోతిష్య శాస్త్రం చెప్పిన - 3

ఉత్తరమ్ము+పడమర్య - వాయువ్య దిశ - వైశ్య + శూద్ర - కేతువు - సంపద, ఆటలు, చీకటి+ వెలుగు యొక్క మార్పు పొందే గుణము, భౌతిక ఉన్నతికి సంపద వినియోగము, అశాశ్వతమైనది - అధర్వ+ సామవేదము.

ఉత్తర+తూర్పు - ఈశాన్యమ్ము - వైశ్య+బ్రాహ్మణ - మెర్క్యూరీ - ఆత్మోన్నతికి సంపద వినియోగం - అగ్ని యొక్క వెలుగునిచ్చు, పవిత్రం చేసే గుణాలు ఉపయోగింపుట, అధర్వ + ఋగ్వేదము.

ప్రదక్షిణ - ఇన్‌వెల్యూషన్ మరియు ఇవల్యూషన్‌ను బోధపరచును. తద్వారా పవిత్రీకరించును. అష్టదిక్కులలో ప్రవహించు విశ్వవ్యాప్త శక్తుల ప్రవాహంలో ఉండుట వలన అది జరుగును.

ఈ ప్రదక్షిణ అనేది చాలా సైంటిఫిక్ ప్రాసెస్. పిల్లలు పుట్టకపోతే రోజు అశ్వత్థ వృక్షానికి 108 ప్రదక్షిణలు చేస్తే ఒక సంవత్సరం లోపలు గ్యారెంటీగా పిల్లలు పుడతారు, చేసి చూడండి. సంతాన సాఫల్య కేంద్రాలకి పోతాము మనం, ఇది మాత్రం చేయము. ప్రదక్షిణ యొక్క ముఖ్యతను గురించి చెప్తున్నాను నేను.

ప్రదక్షిణ కుడివైపుకి నుండి గుండ్రముగా తిరుగుతాము. అంటే ఆ 8 దిశలకి వచ్చే శక్తిధారలు మీ మీద యూనిఫామ్‌గా పడతాయి. మీ యొక్క హార్మోన్స్ లైన్‌లో పడతాయి, అందుచేత ప్రదక్షిణలు చేస్తే పాపాలు నశిస్తాయి అని చెప్పారు. దానికి ఒక శ్లోకం కూడా చదువుతాము కదా. "యానికానిచ పాపాని జ్ఞాతాజ్ఞాత కృతానిచ, తాని సర్వాణి నశ్యంతి ప్రదక్షిణియాం పదే పదే" - మీరు సుంచున్న తిరగలేని చోట ఉన్నచోటనే ఆత్మప్రదక్షిణ అని మీ చుట్టూ మీరే గిరగిరా తిరుగుతారు మీరు. తిరగాలి. ప్రదక్షిణ చేసుకోవాలి. మర్చిపోయాము అది. ఎందుచేతంటే మనం ఒక విశాలమైన శక్తికేంద్రము మీద ఉన్నాము అన్నది మర్చిపోతాము ఎన్ని సార్లు చెప్పినా. పృథ్వి మీద ఈ 8 దిశల నుండి 8 రకాలైనటువంటి శక్తిధారలు వస్తున్నాయి. మీలో, మీ శరీరంలో ఏ విధమైనటువంటి దోషం ఉన్నాకూడా ఆ ప్రదక్షిణ మీకు కరెక్ట్ చేసేస్తుంది.

షిరిడి సాయి ఒకచోట చెప్తారు, ఇతరుల ఇంటికి వెళితే (పదే పదే) పదాలు వేసుకుంటూ, మీకు మేలు జరగవచ్చు, జరగకపోవచ్చు కానీ దేవాలయాలకి వెళ్ళి ప్రదక్షిణలు చేస్తే ఖచ్చితంగా మీకు మంచే జరుగుతుంది. పూర్వకాలంలో పొద్దునా, సాయంత్రం అందుకు వెళ్లేవారు. ఈ హెల్త్ క్లబ్‌కి, మార్నింగ్‌వాక్‌కి వెళ్లేవాళ్లు వాళ్లకి దగ్గరగా ఉన్నటువంటి ఒక దేవాలయాన్ని ఎంచుకుని, ఆ దేవాలయం చుట్టూ కనుక వాళ్లు వాక్ చేస్తే ఇటు భౌతిక వ్యాయామము యొక్క లాభమూ వస్తుంది, ఆధ్యాత్మికమైనటువంటి లాభాలు వస్తాయి. అది గుర్తుంచుకోండి. నువ్వు అలా తిరుగుతూ ఉంటే నీ శరీరం 8 దిక్కుల నుండి వచ్చే శక్తిధారలకి అనుకూలం అవుతుంది కనుక ఆ మేలు జరుగుతుంది.

అలా గుడి చుట్టూ తిరిగేటప్పుడు ఎంత తక్కువ బట్టలు ఉంటే అంత మంచిది. బట్టలు ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి, కనుక. శక్తి ప్రవాహాన్ని నిరోధిస్తాయి కనుక. సిల్కు బట్టలు ఇంకా పెద్ద ఇన్సులేటర్లుగా పని చేస్తాయి. అందుకని ఋషులు ఏం చెప్పారు అంటే ప్రదక్షిణలు చేస్తున్నప్పుడు మీకు ఇంకా మంచి ఫలితాలు రావాలి అంటే తడిబట్టలతో తిరగండి అని చెప్పారు. తడిగా ఉన్నచోట శక్తి ఎక్కువగా ప్రవహిస్తుంది. ఎందుచేతంటే వాటర్ మంచి కండక్టర్, శక్తివాహకం కనుక. పెద్ద విజ్ఞానం అది. నిత్యజీవితానికి ఉపయోగపడేటువంటి ఆ సైన్స్‌ని మనం మర్చిపోయాము, అందుచేత ఇది వింటే లాభం లేదు, ఆచరించాలి. రేపు పొద్దునే ఒక గుడికి వెళ్లి వీలయినన్ని ప్రదక్షిణలు చేసి రండి. లేకపోతే ఆత్మ ప్రదక్షిణ చేసుకోండి మీరు ఉన్నచోటనే ఉండి.

స్లైడ్ : 6 :

ప్రకృతిలో ఉన్నటువంటి శక్తులని ఉపయోగించుకునేటటువంటి విద్య గాయత్రి మహావిజ్ఞాన్. ఆ ప్రకృతిలో ఉన్నటువంటి విద్యను వాస్తు, జ్యోతిష్య శాస్త్రము, ఆయుర్వేదముగా ఋషులు మనకి అందించారు. వేదాలలో ఋగ్వేదము చాలా ముఖ్యమైనది, ఆధారభూతమైనటువంటి వేదము, అన్నింటికంటే ప్రాచీనమైన వేదము. ఈ విషయాన్ని ఈనాటి సైంటిస్టులు కూడా ఒప్పుకుంటున్నారు. కానీ వేదాలు అన్నవి ప్రాచీనమైనవే కాదు, నిత్యనూతనాలు కూడా. మానవజాతి ఉన్నా లేకపోయినా తూర్పుదిశ, పశ్చిమదిశ, ఉత్తర, దక్షిణ దిశలు ఉంటాయి. నువ్వు ఉన్నావు కనుక దిశలు లేవు. దిశలు ఉన్నాయి కనుక నువ్వు ఉన్నావు. ప్రకృతి శక్తులు ఎప్పుడూ ఉన్నాయి. న్యూటన్ కనుక్కోకముందు కూడా గురుత్వాకర్షణ శక్తి ఉంది. రేపు కొన్ని విశేషమైన కారణాల వల్ల 3వ ప్రపంచయుద్ధము వస్తే ఏమవుతుంది అని ఐన్‌స్టీన్‌ని అడిగారు, దాని తరువాత ఏమవుతుందో నాకు తెలియదు కానీ, 4వ ప్రపంచ యుద్ధములో మాత్రము రాళ్లతోనూ, కర్రలతోనూ కొట్టుకుంటారు అని అన్నారట, మొత్తం సైన్స్ మొత్తము ఎగిరిపోతుంది అన్నాడు. అంటే అప్పుడు ఆటమిక్ ఎనర్జీ లేదనా? ఉంటుంది, కానీ అప్పటి మానవులకి తెలియదు అని అర్థం. అలాగే వేదము అనేది ఎప్పుడూ ఉంది. వేదము అంటే నాలెడ్జ్, సైన్స్. అది శాశ్వతమైనది. సనాతనమైనది, నిత్యనూతనమైనది, మళ్లీ ఇక్కడ త్రిపుటి వస్తుంది. సైన్స్ ఎప్పుడూ కూడా ఈ మూడు లక్షణాలను కలిగి ఉంటుంది, అది గుర్తుంచుకోండి. అది ఎప్పుడూ శాశ్వతమైన, సనాతనమైన, నిత్యనూతనమైన సత్యాల గురించి మాట్లాడుతుంది.

సూర్యుడు ఎప్పటినుంచి తూర్పున ఉదయిస్తున్నాడు. భగవంతుడికి తెలియాలి, సనాతనంగా అదే దిక్కున ఉదయిస్తున్నాడు. కానీ ఎన్ని సార్లు ఉదయాన్ని చూసినా యు నెవర్ ఫీల్ బోర్డ్. నిత్యనూతనం అంటే అది. అది లేకపోతే బోర్ కొడుతుంది.

భారతీయ ఆధ్యాత్మికత అగ్నియొక్క లక్షణాలను నేర్చుకోమని చెప్పింది. ఇది అర్థం చేసుకోవాలి అంటే మన బాడీ గురించి కొంత అర్థం చేసుకోవాల్సి వస్తుంది. ఇది అర్థం చేసుకోవడానికి జ్వాలాకూల్ మహర్షి ఒక పుస్తకం రాసాడు. "సోల్ అండ్ ఇట్స్ మెకానిజమ్" అని.

ఏదయినా చదువు రావాలి అంటే టెక్స్ట్‌బుక్స్ ఉండాలి. అవి కొనడానికి వెనుకాడవద్దు. చదవండి వాటిని. వినోదానికి పెట్టే ఖర్చులో పావుభాగం దీనికి ఖర్చు చేయగలిగితే చాలా మంచి పుస్తకాలు వస్తాయి. ఈ పుస్తకాలన్నీ కూడా అగ్ని యొక్క ప్రతిరూపాలే. ఏ పుస్తకమైనా అగ్నే. అగ్ని రెండు విధాలుగా ఉపయోగపడుతుంది. మంచీ చేయవచ్చు, చెడూ చేయవచ్చు. ఎందుకూ పనికిరానటువంటి, కోరికలను ఉద్రేకపరిచే పుస్తకాలు చదివితే గంగలో దిగిపోతాము. సామవేదములోకి వెళ్లిపోతాము, వినోదములోకి వెళ్లిపోతాము. లేదా సవ్యమైన మార్గంలో మన జీవితాలు ఎలా ఉండాలో చెప్పే పుస్తకాలు చదివితే మంచికి ఉపయోగపడతాయి. ఇవి ఋగ్వేదముగా చేస్తాము మనం. మీకు ఇన్స్పిరేషన్ ఇచ్చే పుస్తకాలు చదివితే యజుర్వేదములోకి వెళతాము. పరిస్థితులను ఎలా మానేజ్ చేయాలి అనే దాటి మీద చదివితే అధర్వణ వేదంలోకి వెళతాము. ఆ బాష ఉపయోగించుకోవడం నేర్చుకోండి. కానీ ఇదంతా అగ్ని మీద ఆధారపడి ఉంటోంది. అగ్నికి నాలుగు లక్షణాలు ఉంటాయి.

1) పావక అగ్ని – రాపిడి ద్వారా వచ్చే అగ్ని, వేడి. ఇది యజుర్వేదము.ద ఫైర్ ఆఫ్ ఎంథ్యూజియాజమ్. అగ్నిని ఎందుకు ఉపయోగిస్తాము? మన భారతీయ సంస్కృతిలో ఒక మంచి పని ఎప్పుడు జరిగినా దీపప్రజ్వలన ఉంటుంది. ఎందుకంటే నాలుగు లక్షణాలు అగ్నిలో ఉన్నాయి. వేడి, ఉత్సాహం ఉంటుంది అగ్నిలో. ఈ ఉత్సాహానికి నెగిటివ్ క్వాలిటీ కూడా ఉంది. దాన్నే మహాభారతంలో రెండు సారధ్యాలుగా చెప్పారు. ఒకటి కృష్ణ సారధ్యము, రెండు శల్యసారధ్యము. నేను యుద్ధం చేయను, నాకు నిరాశ వచ్చేసింది, నేను ఈ పెత్తుడి కూడు తినలేను అని పారిపోతోన్న అర్జునుడి చేత యుద్ధం చేయించగలిగాడు కృష్ణుడు. అర్జునుడిని మాత్రమే చంపడానికి విశేషమైన శక్తి కలిగినటువంటి కర్ణుడు శల్యసారధ్యం వల్ల ఓడిపోతాడు. అగ్ని పాజిటివ్‌గానూ, నెగిటివ్‌గానూ ఉపయోగపడుతుంది. అందువల్లే యజుర్వేదములో కృష్ణయజుర్వేదము, శుక్ల యజుర్వేదము అని ఉంటుంది. కానీ రెండూ అవసరమే. ఫైర్ బాగా వచ్చేస్తే దాన్ని చల్లబరచడానికి నీరు కూడా అవసరమే. అందువల్లే ఆధ్యాత్మిక సాధన చేస్తున్నప్పుడు కలశ స్థాపన చేసుకుంటాము, దీపాన్ని కూడా వెలిగిస్తాము.

మీకు ఆత్మ దాని యొక్క పరికరాలు తెలియాలి. భారతీయ ఆధ్యాత్మికతలో కొన్ని విషయాలు ప్రస్తుతానికి మనం నమ్మేద్దాం. తరువాత దాన్ని ప్రూవ్ చేసుకుందాము. మొట్టమొదటి ఐపొథసిస్ ఏమిటంటే మనం ఆత్మలము. ఈ ఆత్మ పంచతత్వాలతో తన శరీరాన్ని నిర్మించుకుంది. అంచేత ఏ విధంగా అయితే నాలుగు దిశలలో ఉన్నటువంటి ఋగ్, యజు, సామ, అధర్వ వేద శక్తులతో మన జీవితం ముడిపడి ఉందో, అదే విధంగా మన శరీరాలు పంచతత్వాలతో ముడిపడి ఉన్నాయి. మన చేతనత్వము నాలుగు దిశలతో లింక్ అయి ఉంది. మన శరీరాలు పంచతత్వాలతో లింక్‌అప్ అయిఉన్నాయి. పంచతత్వాలు అంటే పృథ్వి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము. జ్వాలాకుల్ మహర్షి రాసినటువంటి 'సోల్ అండ్ ఇట్స్ మెకానిజమ్' పుస్తకములో దీని విషయాలు వివరంగా ఉన్నాయి. ఇంట్రస్ట్ ఉన్నవాళ్లు అది చదువుకోండి.

అజోపిసన్, అవ్యయాత్మా భూతానం ఈశ్వరోపిసన్ అనే ఐదు తత్వాలకి నువ్వు కూడా ఈశ్వరుడివే. నువ్వు తయారు చేసుకున్నటువంటి శరీరమే ఇది. కనుక ఆ నమ్మకాన్ని, ఆ ఐపొథసిస్‌ని ఒప్పుకోవాలి. ఈ శరీరము మనమే నిర్మించుకున్నాము తప్ప మన తల్లితండ్రుల వల్ల నిర్మించబడలేదు. ఇదే ఆధ్యాత్మికత చెప్పేటటువంటి ఒక డ్రాస్టిక్ జంప్ ఇన్ సైన్స్. జెనిటిక్ ఇంజనీరింగ్ ఎక్కడ ఎండ్ అవుతోందో అక్కడ స్పిరిట్యువల్ సైన్స్ స్టార్ట్ అవుతుంది. గాయిత్రి మహావిజ్ఞానము ప్రారంభము అవుతుంది. ఇప్పుడున్న సైన్స్ మొత్తం ఏం చెప్పింది అంటే తల్లితండ్రుల యొక్క జీన్స్ వల్ల ఈ శరీరము నిర్మించబడుతోంది అది. స్పిరిట్యువల్ సైన్స్ ఏం చెప్తోంది అంటే అది తప్పు. ఈ శరీరము, ఈ జీన్స్ నువ్వు నిర్మించుకున్నావు. నువ్వు ఎన్నుకున్నావు నీ తల్లితండ్రులని. ఫలానా వాడు నా తండ్రి అవ్వాలి, ఫలానా ఆమె నా తల్లి అవ్వాలి అని నువ్వు నిర్ణయించుకున్నావు. మాకు ఇలాంటి తల్లితండ్రులు లభించారు అని చాలా మంది కంప్లైంట్‌లాగా చేస్తుంటారు నా దగ్గర. మాకు నచ్చడం లేదు అని. కానీ ఆ తల్లితండ్రులని ఎంచుకున్నది నీవే, నీ యొక్క నిర్ణయముతోనే అది జరిగింది. చాలా మందికి హార్రర్ సినిమాలు అంటే భయం కానీ చూడటం మాత్రం మానలేరు. అలాగే నీకు ఇప్పుడు నచ్చినా, నచ్చకపోయినా, నీ తల్లితండ్రులని నువ్వు ఎంచుకునే వచ్చావు.

గాయత్రి మహావిజ్ఞాన్ ఏం చెప్తుంది అంటే నువ్వు ఈ పరిస్థితులను ఎంచుకుని వచ్చావు కనుక నీవే ఈ పరిస్థితులను మార్చుకోవాలి అని నిర్ణయించుకుంటే నువ్వు తక్షణం మార్చేసుకోవచ్చు.

ఉద్ధరేత్ ఆత్మానాత్మానం ఆత్మానం అవసాదయేత్ - అది ఆధ్యాత్మిక సైన్స్. ఈ జీవితాలని మీ ఇష్టం వచ్చినట్లు మార్చుకోవచ్చు. ఈ గాయత్రి మహావిజ్ఞాన్‌లో గాయత్రి శక్తితో ఎలా ధనాన్ని సంపాదించాలి? సంపదని ఎలా సంపాదించుకోవాలి? కష్టాల నుండి ఎలా నివారణ పొందాలి? పిల్లలు లేని వాళ్లు పిల్లలు ఎలా లభిస్తారు? అనేవి చాలా చదువుకుంటాము. కానీ ఇందులో గురువులు చేసేది ఏమీ లేదు, గాయత్రి మాత అనేటటువంటి దేవత చేసేది ఏమీ లేదు. ప్రకృతిలో గాయత్రి అనేటటువంటి శక్తిని ఉపయోగించుకోవడం జరుగుతుంది. అది ఉపయోగించుకునే శక్తి నీదే. నువ్వు ఆ విజ్ఞానాన్ని నేర్చుకుంటే నువ్వు అనుకున్నది లభిస్తుంది.

"అజోపిసన్, అవ్యయాత్మా భూతానం ఈశ్వరోపిసన్ ప్రకృతిం స్వామధిష్టాయ సంభవామి ఆత్మమాయయా" - ఈ మాట కృష్ణుడు కాదు, రేపు మీరు కూడా అనాలి. కానీ ఆ స్థితికి మీరు రావడానికి మీరు చాలా కష్టపడాలి. బాబూ నువ్వు డాక్టరవి అయితే రోగులకి నువ్వు మందు ఇవ్వగలవు అని నేను ప్రేరణ ఇవ్వగలను కానీ డాక్టరు అయి మీరు రోగాలని కుదర్చగలగాలి అంటే ౬, ౭ ఏళ్లు కష్టపడాలి. చాలా తపనతో ఆ విద్య నేర్చుకోవాలి. ఇది గుర్తుంచుకోండి.

ఇవాళ చెప్పినటువంటి పాయింట్స్ మీరు గుర్తుంచుకోండి. నేను ఇవాళ ఏం చెప్పాను అంటే గాయత్రి మహావిజ్ఞాన్ నిత్యజీవితంలో, ప్రకృతిలో ఉండేటటువంటి అనేక శక్తుల యొక్క జ్ఞానము, అది ఒక సైన్స్. ద సైన్స్ ఆఫ్ డైరెక్షన్స్. ద సైన్స్ ఆఫ్ ప్లానిటరీ ఎనర్జీస్. ద సైన్స్ ఆఫ్ లైఫ్. వాస్తు విజ్ఞానము, గ్రహవిజ్ఞానము, ఆయుర్వేదము.

గాయత్రి మహావిజ్ఞాన్ మళ్ళీ అమరత్వాన్ని ఇస్తుంది. చావుని జయించవచ్చు. జీవితాన్ని గెలవవచ్చు. అంటే ఇప్పుడున్న పరిస్థితులని మీరు మార్చుకోవచ్చు. మీరు ఎప్పటికీ చావరు. కానీ సైన్సులో డెత్ అంటే ఏ యాంగిల్లో చెప్తున్నామో మీకు అర్థం కావాలి. అంచేత పుట్టినది ఖచ్చితంగా చస్తుంది. భౌతిక శరీరం ఖచ్చితంగా పోతుంది. కానీ భౌతిక శరీరములో ఉన్నటువంటి నేను అనే ఈ చేతనత్వము గుర్తుంచుకోవచ్చు. కిందటి జన్మలల్లో మీరు ఏం చేసారో తెలుసుకోవచ్చు. ఇప్పుడు మీరు ఏం చేయడానికి ఈ శరీరం ధరించి మరిచిపోయారో తెలుసుకోవచ్చు. రాబోయేటటువంటి జన్మలల్లో మీరు ఏం చేయబోతున్నారో మీరు తెలుసుకోవచ్చు. బుద్ధుడు బుద్ధత్వం పొందిన తరువాత చేసినటువంటి ఒక పని చెప్తాను.

బుద్ధుడు అనేక సాధనలు చేసారు. చాలా కష్టపడ్డాడు. క్షీణించిపోయాడు. తరువాత ఒక చెట్టు కింద స్పృహ కోల్పోయి పడిపోతే సుజాత అనేటటువంటి ఒక అమ్మాయి ఆయనని లేపి ఆయనకి ఆహారం పెడుతుంది. దాని తరువాత బుద్ధుడు బుద్ధత్వాన్ని పొందుతాడు. పొందగానే ఆయన ఒక నమస్కారం చేస్తాడు. ఎందుకు చేసారు అని అడుగుతారు. నాకంటే ముందు బుద్ధత్వాన్ని పొందిన వారందరికి నమస్కారం చేస్తున్నాను అన్నాడు. ముందు ఉన్న వాళ్ళందరూ మార్గం చూపించబట్టే కదా ఇక్కడి వరకూ వచ్చావు సరే గుడ్ అన్నారు. మళ్ళీ నమస్కారం పెట్టాడు. ఇది ఎందుకు పెట్టావు అని అడిగారు. రాబోయేటటువంటి బుద్ధులకి నమస్కారం పెట్టాను అన్నాడు. ఇది ఒక శృంఖల, మధ్యలో బ్రేక్ ఉండదు. అందుకే గురుపరంపర అంటాము మనం. ఎక్కడా ఆగదు. మీ జీవితాలు కూడా అంతే. "సూత్రే మణిగణాయివ" అని చెప్తారు.

ఇవాళ నన్ను కొంతమంది ప్రశ్నలు అడిగారు.

ప్రశ్న : పూజ అదీ అయిపోయిన తరువాత చేతులు రుద్దుకుని కళ్ళకి మీదా అక్కడ ఉంచుకుంటాము కదా, అది ఎందుకు?

స: అది ఎందుకంటే ప్రాణాగ్ని అనే అగ్ని ద్వారా వచ్చే వేడి మన శరీరాలలో 5 రకాలుగా పని చేస్తుంది. మన చేతికున్న 5 వేళ్ళు ఆ 5 ప్రాణాలకి సంకేతాలు. ఆ 5 ప్రాణాలను మనం కావలసినటువంటి చోటకి తీసుకుని వెళ్ళి ఉపయోగించాలి. కానీ దానికి మనం మన దృష్టికోణం మార్చుకోవాలి. ఓ సైంటిస్ట్ కి, మామూలు మనిషికి తేడా ఏమిటి అంటే దృష్టికోణంలో మార్పు. ఆ దృష్టికోణం రావాలి అని కోరుకుంటూ కంటి మీద మీద పెట్టుకుంటాము. అది అనుకోకుండా పెట్టుకుంటే ఏం లాభం లేదు.

ప్రశ్న : జన్మతః శూద్రులు అయినప్పుడు వర్ణవ్యవస్థ లేదా గుణకర్మ విభాగము ఎలా జరుగుతుంది?

స : నువ్వు ఇంజనీరువి ఎలా అవుతున్నావు? నువ్వు ఇంజనీరు గుణం ఆపాదించుకుంటున్నావు. ఇంజనీరు స్వభావాన్ని ఆపాదించుకుని, ఇంజనీరులాగే కర్మ చేస్తావు. అవునా. డాక్టర్ అయినప్పుడు రోగాలని గురించి ఆలోచించే గుణాన్ని అభివృద్ధి చేసుకుంటావు. ఆ స్వభావాన్ని వృద్ధి చేసుకుంటావు, డాక్టరు చేయవలసినటువంటి కర్మలు చేస్తావు. అంచేత నువ్వు ఎప్పుడు ఏం చేసినా కూడా గుణకర్మస్వభావాలే చేస్తుకుంటూ ఉంటావు. కానీ మూడు రకాలైనటువంటి గుణకర్మస్వభావాలు చాలా ప్రముఖపాత్ర వహిస్తాయి అని చెప్పాను.

జ్ఞానము గురించి ఆవేదన ఎక్కువగా ఉంటే బ్రాహ్మణుడు, కర్మ గురించి ఆవేదన ఎక్కువగా ఉంటే క్షత్రియుడు, సంపాదన గురించి ఎక్కువగా ఆవేదన ఉంటే వైశ్యుడు.

అంచేత ఈ కాస్ట్ సిస్టమ్ అర్థం చేసుకోండి. గాయత్రి మహావిజ్ఞాన్‌లో చెప్పబడినటువంటి కాస్ట్ సిస్టమ్, గాయత్రి కొంత మందే చేసుకోవాలి, మిగితావాళ్ళు చేసుకోకూడదు అనడంలో ఉద్దేశ్యం ఏమిటంటే ఈ మూడు రకాలైనటువంటి లక్ష్యాలు మీకు లేకపోతే గాయత్రి కాన్నా ఒక్కటి లేకపోయినా ఒకటే మీకు. మీరు వినోదం కోసం, టైమ్‌పాస్ కోసం గాయత్రి చేస్తాను అంటే కుదరదు. గాయత్రిని క్షత్రియుడిలాగా అయినా ఉపయోగించుకోండి, బ్రాహ్మణులాగా అయినా ఉపయోగించుకోండి, లేకపోతే వైశ్యుడిలాగా అయినా ఉపయోగించుకోండి. అందుకని ఈ ముగ్గురికి అధికారం ఉందని చెప్పారు. అధికారం ఉంది అని చెప్పారు అంటే ఆ కుటుంబములో పుట్టినటువంటి వారు అని కాదు. గాయత్రిమంత్రద్రష్ట అయినటువంటి విశ్వామిత్రుడు బ్రాహ్మణుడు కాదు. అయన పుట్టిన దాని ప్రకారము చూస్తే క్షత్రియుడు.

ఇంజనీరింగ్ చదువుతున్నవాడు మధ్యలో మానేసి డాక్టర్‌గా వెళ్ళిపోతే డాక్టర్ అవుతాడు. డాక్టర్‌గా చదువుతున్నవాడు నాకు ఈ చదువు వద్దు, లాయర్‌ని అవుతాను అంటే లాయర్ అయిపోవచ్చు. అంచేత ఈ బూజు పట్టి ఉండే మన బుర్రలో, ఈ జాతి వ్యవస్థ, ఈ వర్ణవ్యవస్థను మర్చిపోండి. అసలు అవేం లేవు అసలు. మనమందరం శూద్రులమే. ఎందుకంటే మనకి జ్ఞానం అక్కరలేదు, ఒక పౌరుషము లేదు, ఒక సాహసం లేదు, ఒక పరాక్రమము లేదు, ఒక మంచి పని చేయడానికి ధైర్యం లేదు, ఒక లక్ష్యము లేదు, ఇది సాధిద్దాము అనే తపనా లేదు.

నేను లెక్చరర్‌గా ఉన్నప్పుడు ప్రతీ సంవత్సరం కొత్తగా జాయిన్ అయిన వాళ్ళని నేను మొదటి రోజు ఒక క్వశ్చన్ వేసేవాడిని. ఏమయ్యా నువ్వు బి.ఫార్మసీలో ఎందుకు చేరావు అని. అందరూ జవాబు ఇచ్చేదేంటంటే నేను ఎమ్.సెట్ పరీక్ష రాసానండి. నాకు ర్యాంకు రాలేదు కనుక దీనిలో జాయిన్ అయ్యాను. సిగ్గు పడాలయ్యా అనేవాడిని. నువ్వు డాక్టర్ అవ్వాలి అనుకుంటే, ఇంజనీరువి కావాలి అనుకుంటే అవ్వాలి. అంతే. పేరెంట్స్ కూడా అలాంటి వాళ్ళే. ఏ ఎటెంప్ట్ చేయి చూద్దాం అంటారు. వాట్ నాన్సెన్స్ ఈజ్ దిస్. ఎటెంప్ట్ చేయడం ఏమిటి? నువ్వు కావాలి అనుకుంటే ఔ లేకపోతే మానేయి. అర్థం అవుతోందా, ఆధ్యాత్మిక దృష్టికోణం అంటే ఏమిటో. నువ్వు

ఏదయినా కావాలి అనుకుంటే దాన్ని సాధించేవరకూ కష్టపడు. ఆ కర్మ చేసేవాడు క్షత్రియుడు. అంతే తప్ప నేను క్షత్రియ వంశములో పుట్టాను. నా తల్లితండ్రులు క్షత్రియులు కనుక నేను క్షత్రియుడిని అనవద్దు. వీళ్ల క్షత్రియులు కారు, వాళ్లు క్షత్రియులు కారు. ఈనాడు ప్రపంచములో ఉన్నవాళ్లందరూ కూడా శూద్రులే ఎకార్డింగ్ టు గాయత్రి మహావిజ్ఞాన్. ఆ డెఫినిషన్ అర్థం చేసుకోండి. ఇప్పుడున్న కాస్ట్ సిస్టమ్‌ని నేను చెప్పినదాంట్లో పెట్టి గందరగోళం పడిపోకండి. మీరు గందరగోళం చేసుకోకండి. జ్ఞానం కోసం అవస్థ పడే ప్రతివాడు కూడా బ్రాహ్మడే. ఆ యాంగిల్లో ఆల్ సైంటిస్ట్స్ ఆర్ బ్రాహ్మిన్స్. జ్ఞానం కోసం పాటుపడుతున్నాడు. కానీ బయోకెమిస్ట్రీ చదివితే మంచి ఉద్యోగం వస్తుందా? ఎలక్ట్రానిక్స్ చదివితే మంచి ఉద్యోగం వస్తుందా అనేటటువంటి వాడు బ్రాహ్మడు కాదు. ఎందుకు చదువుతున్నాడు వాడు? సంపద కోసం చదువుతున్నవాడు అవుతాడు వాడు అప్పుడు. వాడు వైశ్యుడు అవుతాడు తప్ప బ్రాహ్మడు కాలేడు. బ్రాహ్మడు జ్ఞానం కోసం చదువుతాడు. పొలిటీషియన్స్ అందరూ కూడా క్షత్రియులే ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ దైర్ కాస్ట్. నేను లీడర్‌గా ఉంటాను అని లీడర్ అయ్యే వరకూ కష్టపడతాడు లీడర్. ప్రపంచము అంతా తిట్టచ్చు గాక. ఎవడు ఏదయినా చేయచ్చు గాక. కానీ నేను లీడర్‌నే. వాడు క్షత్రియుడు. కాదు నాకు ఈ గొడవా వద్దు, ఆ గొడవా వద్దు, నీకు కావలసింది నీకు ఇస్తాను, వాడికి కావలసినది వాడికి ఇస్తాను, వాడి దగ్గర ఉన్నది తీసుకుంటాను, నీకు కావలసింది నీకు ఇస్తాను అనేవాడు వైశ్యుడు. బిజినెస్‌మాన్. ఈ డెఫినిషన్ అర్థం చేసుకోండి. మర్చిపోండి ఇప్పుడున్న కాస్ట్ సిస్టమ్‌ని. అసలు ఇప్పుడు ఏ కాస్ట్ లేదు. ఎందుకంటే కాస్ట్ మీన్స్ ఏ పర్పస్. ఏం లక్ష్యం ఉంది ఇక్కడ. జంతువులలాగా మనం జీవిస్తున్నాము తప్ప.

"ఆహార నిద్రా భయ మైథునంచ సామాన్య మేతత్ పశుభిర్ నరాణాం ధర్మో ఇతేశాం" - ధర్మం అంటే ఏమిటో మనకి తెలియదు. హిందూ ధర్మం అంటాము, ముస్లీం ధర్మం అంటాం, క్రిష్టియన్ ధర్మం అంటాము. కానీ ఆ ధర్మాలు ఏమిటో మనకి తెలియవు. దాన్ని ఎందుకు ఉపయోగించుకుంటున్నాము అంటే చావగొట్టుకోవడానికి ఉపయోగించుకుంటున్నాము. అది కూడా మనం ఉపయోగించుకోవడం లేదు. ఎవడో వాడికి కావలసినటువంటి స్వార్థపరమైన ఆలోచనలకోసం ఎవడైనా ఏదైనా రెచ్చగొడితే ఎవరో కొంతమంది వాళ్ల స్వభావం కోసం రెచ్చగొట్టుకుంటూ ఉంటే మనం మధ్యన ఇరుక్కుని చావకాని దద్దమ్మలలాగా చూస్తున్నాము. ఇది వర్ణ వ్యవస్థ కాదు. ఇది అర్థం చేసుకోండి. గాయత్రి మహావిజ్ఞానంలో చెప్పేటటువంటి బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య కాస్ట్స్ మీకు గుణకర్మస్వభావాల మీద ఆధారపడి వచ్చేటివి తప్ప మీ పుట్టుక వల్లకాదు. జన్మనా జాయితే శూద్రః - పుట్టుకతో అందరూ శూద్రులే. ఏ లక్ష్యమూ లేదు. వాళ్లకి ఉన్న ఎడ్యుకేషన్, వాళ్లకున్న యాంబిషన్‌ని బట్టి వాళ్ల కాస్ట్ డిసైడ్ అవుతుంది తప్ప నాట్ బికాజ్ ఆఫ్ యువర్ బర్త్. ఫండమెంటల్‌గా ఈ మారాల్సిన యాటిట్యూడ్ మనం తెచ్చుకుని, ఈ ఆలోచనా విధానం కనుక మనం ప్రపంచానికి చెప్పగలిగితే ఇన్ని మతాలు అక్కరలేదు, ఇన్ని ధర్మాలు అక్కరలేదు. కానీ ధర్మం అంటే ఏమిటి? గాయత్రి మనల్ని ఏ ధర్మం వైపుకి తీసుకుని వెళ్తుంది? మన ఆత్మ ఈ శరీరాన్ని ఎలా దాల్చింది? అనేది ఈ గాయత్రి మహావిజ్ఞాన్ క్లాసులలో రేపు తెలుసుకుందాము.

ఇంకోటి చాలా బాగా గుర్తుంచుకోండి. ఈ తరగతులు మనల్ని మనం మార్చుకోవడానికి పెట్టుకున్నాము. మన చేతనత్వాన్ని మార్చుకోవాలి, మనం ఆలోచించే విధానాన్ని మార్చుకోవాలి. ఇది విన్న, చదివిన తరువాత కూడా మీరు ఇది వరకూ లాగానే ఆలోచిస్తూ ఉంటే ఫలితాలు రావు. అది మాత్రం బాగా గుర్తుంచుకోండి. అందరూ సుఖంగా ఉండాలని ప్రార్థన చేస్తూ ఈ గాయత్రి శక్తిని ఉపయోగించుకోవడానికి యజ్ఞం చాలా అవసరం కనుక మనం 5 నిమిషాల పాటు ఇప్పుడు యజ్ఞం చేయబోతున్నాము. దానిలో గాయత్రి మంత్రశక్తి యొక్క ఆహుతులు వేయబోతున్నాము. అందరూ కళ్లు మూసుకోండి. నిటారుగా కూర్చోండి. చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. ప్రవచనం కంటే కూడా ముఖ్యం ఏమిటంటే లెక్చర్ కంటే ముందు చేసే సామూహిక గాయత్రి మంత్రజపము, లెక్చర్ అయిపోయిన తరువాత చేసే యజ్ఞము.

ముందు గాయత్రి మంత్రజపము చేసుకున్నాము. ఈ గంట సేపూ గాయత్రి గురించి చర్చించుకున్నాము, మననం చేసుకున్నాము, తెలుసుకోవడానికి ప్రయత్నం చేసాము. ఇప్పుడు మనం గాయత్రి యజ్ఞము చేసుకోబోతున్నాము.

నేను మీరు మంచి పనులే చేయాలని ఏమి చెప్పడం లేదు. ఆధ్యాత్మిక సాధన చేసుకుని, హిరణ్యకశిపుడు, రావణాసురుడున్నాడు, ఋషులూ ఉన్నారు. మీరు ఎక్కడికి వెళ్తారు అన్నది నేను జడ్జ్ చేయడం లేదు, డిసైడ్ చేయడం లేదు. కానీ ఆధ్యాత్మికత అనేది ఒక విజ్ఞానము, సైన్స్ ఎలా చదువుకుంటామో, దీనిని అలాగే చదువుకుంటే ఇప్పుడు మనం పడుతున్నటువంటి మానసిక కష్టాల నుంచి, భౌతిక కష్టాల నుంచి మనము విముక్తులం కావచ్చు. దమ్ము ఉండి ప్రయత్నం చేయగలుగుతే ఈ పృథ్విని మనము స్వర్గంగా మార్చివేయవచ్చు. మనము మృత్యువుని కూడా దాటవచ్చు. "నం మృత్యుం కరతే, నం మృత్యుం కరతే" అని ఉపనిషత్తు వాక్యాలు. అవి మనము మర్చిపోతాము. సద్గురువు మళ్లీ పుడతాడా, పుట్టడా? సద్గురువే కాదు నువ్వు పుట్టవు. అది అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేద్దాము మనము. అది ప్రయత్నం చేయడంలో ఈ నాలుగు గుర్తుంచుకోండి అగ్ని ద్వారా వచ్చేటటువంటి వేడి, అగ్ని ద్వారా వచ్చేటటువంటి వెలుగు, అగ్ని ద్వారా ట్రాన్స్‌ఫరమేషన్ (రూపాంతరం) చెందేటటువంటి క్వాలిటీ, అగ్ని యొక్క ఊర్ధ్వము వెళ్లేటటువంటి శక్తి ఈ నాలుగు శక్తులని మనము ఉపయోగించుకోబోతున్నాము ఇప్పుడు. యజ్ఞము ద్వారా. ఈ నాలుగు శక్తులని మీరు ఎప్పుడైతే ఉపయోగించుకోగలుగుతారో, బాహ్య పరిస్థితులని మీరు మార్చేసుకోగలుగుతారు. నేను ఇంటర్‌నెట్‌లో కనీసం 200 మంది వెబ్‌సైట్లను చూసి ఉన్నాను దీనిని ఉపయోగించుకునేటటువంటి వాళ్లను. అందులో భారతీయుడు ఒక్కడు లేడు.

మనకి సంబంధించినటువంటి ఈ జ్ఞానము మనము సంపాదించుకున్నటువంటి ఈ జ్ఞానము మనము పూర్తిగా మర్చిపోయాము. నిషేధించాము. కానీ అది ఉపయోగించుకునేటటువంటి వారు చాలెంజ్ చేసువారు. మీరు వెబ్‌సైట్ లోకి వెళ్తే తెలుస్తుంది మీరు బాధలో

ఉన్నారా? వాళ్ళు ఉత్తరం రాస్తుండి ఇ విల్ మేకిట్ ఫర్ యు మీకు రోగం పోతుంది అని. నాకు నా జీవితంలో జరిగినటువంటి ఒక సంఘటన చెప్తాను ఈ మెడిటేషన్ సెంటర్‌లో. ఎడ్గర్‌కేసీ మెడిటేషన్ సెంటర్ అని ఒక సెంటర్ ఉంది. నా స్నేహితుడు, ఎల్డర్ బ్రదర్ ఇంగ్లాండ్‌లో హార్ట్ స్పెషలిస్ట్, హార్ట్ స్పెషలిస్ట్‌కి హార్ట్ పాడయింది. ఇప్పుడు ఆయనకి ఒక యంగ్ హార్ట్ కావలసి వచ్చింది, నా దగ్గరికి వాళ్ళ బ్రదర్ వచ్చినప్పుడు, రామకృష్ణ మా బ్రదర్‌కి హార్ట్ కావాలి, యంగ్ హార్ట్ దానికి సరిపోయే హార్ట్ దొరకడం లేదు. ఏం చేద్దాం అన్నాడు. నేనేం చేయలేను. కానీ ఎడ్గర్‌కేసీ మెడిటేషన్ సెంటర్ అని ఒకటి ఉంది, వెబ్ సైట్స్‌లో వెతుక్కోవచ్చు దాన్ని. వాళ్ళకి నీ రిక్వెస్ట్ పెట్టు. ఏం అవుతుంది అన్నాడు. ఏం అవుతుందో నాకు తెలియదు, పెట్టి చూడు అన్నాను. పెట్టాడు. మూడవ రోజు హార్ట్ దొరికింది. హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ అయ్యింది. తర్వాత ఆయన 15 ఏళ్ళు బతికాడు. ఈ మెడిటేషన్ వల్ల మీరు మీ పరిస్థితిని మీరు మార్చుకోవచ్చు. ఖచ్చితంగా మార్చుకోవచ్చు. కానీ ఒకటి గుర్తుంచుకోండి. మీరు కోరుకున్నది జరగదు. మీకు దేనికి అర్హత ఉందో అది జరుగుతుంది.

మీరు పాత్రత తెచ్చుకోవడం నేర్చుకోవాలి. ఉత్తినే కోరికలు కరుకుని నాకు ఈ కోరికలు తీరలేదు అంటే కుదరదు. నేను ఇంజనీరుని అవ్వాలి అంటే ఇంజనీరింగ్ పాత్రత తెచ్చుకోవాల్సిందే, డాక్టరు అవ్వాలంటే డాక్టరు పాత్రత తెచ్చుకోవాల్సిందే, మీరు ఏ కోరిక కోరుతున్నారో, ఆ కోరిక తగిన పాత్రత మీరు తెచ్చుకోవాలి. ఆ పాత్రత శ్రద్ధ, విశ్వాసం వల్ల వస్తాయి. ఫెయిత్ కెన్ మూవ్ మౌంటైన్స్, ఒక ఆవగింజ అంత నమ్మకం ఉంటే చాలు కొండలు ఎత్తేయవచ్చు. చాలా మంది అది చేసి చూపించారు. వెబ్‌సైట్స్‌లో మీకు కావాల్సినంత డీటైల్స్ దొరుకుతాయి. అది ఇప్పుడు మీరు ప్రాక్టీస్ చేయబోతున్నారు. అది గుర్తుంచుకుని మీరు ప్రాక్టీస్ చేయండి; యువార్ లర్నింగ్ సంథింగ్ వెరీ యూజ్‌ఫుల్. మీ కష్టాలు కానీ, మీ బాధలు కాని, మీరు ఏది కోరుకోగలుగుతే ఏది కావాలనుకుంటున్నారో, ఖచ్చితంగా దానిని పొందగలరు. దిసీజ్ సైన్స్. ఆ సైన్స్‌ని మీరు నేర్చుకోబోతున్నారు అప్పుడి అర్థం చేసుకొని చేయండి తప్ప ఏదో యజ్ఞం చేస్తున్నాము అని అనకండి.

భగవద్గీత యొక్క అథారిటీ ఇది. "సహ యజ్ఞా ప్రజా సృష్ట్వా, పురో వాచః ప్రజా పతిః అనేన ప్రసవిష్యధ్వం ఏష వోఽస్త్విష్ట కామధుక్" మీ కోరికలు తీరాలంటే మీరు యజ్ఞం చేయాలంటాడు వాడక్కడ. కాని యజ్ఞాల గురించి తరువాత క్లాసులలో మనము మాట్లాడుకుందాము. ఇప్పుడు మాత్రము మనము యజ్ఞము మొదలుపెడదాము కళ్ళు మూసుకోండి. మీ భృకుటి మధ్య ఒక జ్యోతి వెలుగుతోంది అనే భావన చేసుకోండి. మీకు ఎదురుగుండా జ్యోతులు వెలుగుతున్నాయి. ఆ జ్యోతిని చూసుకుని, కళ్ళు మూసుకుని మీరు ఆ జ్యోతిని చూసుకోండి. దిసీజ్ ఫస్ట్ స్టెప్ ఆఫ్ ఆర్ట్. మొదటి స్టేజిలో ఈ విజువలైజేషన్ మీకు చాలా క్లియర్‌గా ఉండాలి. అందుకే ఎదురుగుండా ఆ దీపాలు వెలిగించి ఉన్నాయి. ఒక్కసారి కళ్ళు తెరచి చూడండి, ఆ జ్యోతిని వెలిగించుకోండి. ఒక జ్యోతి కావచ్చు అన్నీ జ్యోతులు కావచ్చు ఎన్నైనా ఫరవాలేదు. కావల్సింది ఏమిటంటే ఆ వెలుగు. సీరియస్‌గా ప్రయత్నించండి. ఉత్తినే కూర్చుని చేస్తే లాభం లేదు. యు మస్ట్ ఎటెంప్ట్ ఇట్. ఆ జ్యోతులు కనిపించకపోతే మళ్ళీ కళ్ళు తెరచి ఆ జ్యోతిని ఒకసారి చూసుకోండి. ఆ మొత్తము ఆ జ్యోతి యొక్క కాంతి, మీ శరీరము అంతా ఆవహిస్తోంది, ప్రసరిస్తోంది అనే భావన చేసుకోండి. చాలా రిలాక్స్‌డ్‌గా చేసుకోండి

మీరు ఏం యుద్ధం ప్రకటించట్లేదు. మీరు ఏమీ కష్టపడడం లేదు హాయిగా కూర్చుని ఉన్నారు. రిలాక్స్‌డ్‌గా కూర్చుని ఉన్నారు. కనుబొమ్మల మధ్య ఆ లైట్‌ని చూడండి. ఆ కాంతిని చూడండి. ఆ కాంతి యొక్క ధర్మాలని అర్థం చేసుకోండి. ఆ కాంతి మీలో ఉత్సాహాన్ని పెంచుతోంది. వేడిని పెంచుతోంది. యు మస్ట్ సీస్ ఇట్. ఎప్పుడు కూడా మానవ జీవితంలో ఉన్నటువంటి గొప్ప ఏమిటంటే వాక్ శక్తి ద్వారా అనుభూతి చెందడం. జంతువులు, మిగతా ప్రాణులు అవి చేయలేవు. దేవతలు కూడా అది చేయలేరు. వాక్‌శక్తి ద్వారా అనుభూతి చెందడం, అందుకు నర జన్మకి అంత వాల్యూ. అంచేత ఆ జ్యోతి మీ శరీరాన్ని మొత్తము వేడితో నింపుతోంది, ఉత్సాహంతో నింపుతోంది. యువార్ బబ్లింగ్ విత్ ఎంతూజియాజమ్. ఉత్సాహంతో జీవిస్తున్నారు మీరు. ఆ వెలుగు మీ జీవితాన్ని చాలా ఆనందదాయకమైన మార్గంలో నడుపుతోంది. ఆ వెలుగులో మీ సమస్యలకి పరిష్కారం లభిస్తోంది. మీరు అన్నా అనకపోయినా మీకు లభిస్తుంది ఎందుకంటే ఆ వెలుగు యొక్క లక్షణం అది. మీకు ఏ సమస్యలున్నా నివారించబడతాయి. ఆ వెలుగుని ఊహించుకోండి. ఆ వేడిని ఊహించుకోండి, ఆ ఉత్సాహాన్ని ఊహించుకోండి. ఈ వెలుగే మీలో మార్పు తీసుకువస్తుంది. ట్రాన్స్‌ఫర్మేషన్ తీసుకువస్తుంది. మామూలుగా పరిస్థితులకి దాసులుగా, బానిసలుగా జీవిస్తున్నటువంటి మన జీవితాలు మార్పు చెంది, పరిస్థితులని కంట్రోల్ చేసేటటువంటి స్థితికి మనము మారుతున్నాము.

"ఐ యామ్ ద మాస్టర్ ఆఫ్ మై ఫేట్." నా జీవితాన్ని నేను మార్చుకుంటున్నాను. మీరు చాలా జాగ్రత్తగా మీకున్నటువంటి సమస్యలని ఆ వెలుతురులో పెట్టండి, ఆ వేడిలో పెట్టండి, ఖచ్చితంగా మీ జీవితాలలో ఆ మార్పు రేపటి నుండే రావడం మొదలుపెడుతుంది. కుటుంబ సమస్యలుండచ్చు, పిల్లల సమస్యలుండచ్చు, ఆఫీసులో సమస్యలుండవచ్చు. మీరు ఏదో కోరుకుంటున్నారు అది జరగడం లేదు. ఇవన్నీ కూడా ఆ కాంతి వలయంలో పెట్టుకోగలగాలి మీరు. ఇతటకి ఈజ్ ఏ ట్రిక్. ఈ సైక్లింగ్, ఈత కొట్టడం లానే మీరు రోజు ప్రాక్టీసు చేస్తే వచ్చేస్తుంది మీకు. రూపాంతరణ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ ఈవెంట్స్. మీరు ఎలాంటి పరిస్థితులు కావాలనుకుంటున్నారో మీరు అలాంటి పరిస్థితులన్నీ ఊహించుకోండి. ఇక్కడ కొంతమంది కొన్ని తప్పులని చేస్తారు. ఇతరులని మార్చడానికి ప్రయత్నం చేస్తారు. అది జరగదు. మీరు మారండి తప్ప ఇతరులు మారిపోవాలి, ఈ రోజునుంచి మా అత్త నేను చెప్పిందే చేయాలి, ఈ రోజు నుంచి నా బాస్ నా ఇంటికి వచ్చి బూట్స్ పాలిష్ చేయాలి, మా ప్రిన్సిపాల్ నా క్లాసులు తీసుకోవాలి నేను ఇంట్లోనే కూర్చోవాలి, అటెండెన్స్ రిజిష్టరులో కూడా సంతకం పెట్టను అంటే కుదరదు. అలాంటి వేవి జరగవు. డోంట్ ఎక్స్‌పెక్ట సిల్లీ థింగ్స్. మీరు ట్రాన్స్‌ఫామ్ అవ్వగలరు. మీరు మారగలరు తప్ప మీరు ఇతరులన్ని మార్చలేరు. కానీ మీకు కావల్సిన పరిస్థితులకి అనుగుణ్యంగా మారుతున్నాను అనే భావన చేసుకోండి. దీని గురించి లాస్ట్ డే 10వ తారీఖున పొద్దున 4:30 కి ఇది ఇస్తాను నేను. అప్పుడు దీని గురించి నేను ఎక్కువ చెప్పగలను. కానీ మీరు ఏం ఆలోచించుకోవాలి

నేను ఎలాంటి పరిస్థితులు కావాలనుకుంటున్నానో దానికి అనుగుణ్యంగా నేను మారుతున్నాను. టౌన్ మారడం లేదు, అత్తమారడం లేదు. నేను మారుతున్నాను. అని అనుకోండి.

దాని తరువాత అన్నిటికంటే ముఖ్యమైన లక్షణం ఏమిటంటే అగ్నిది, ఉన్నతి మార్గం వైపు వెళ్లడం నేను ఉన్నతి మార్గం వైపు వెళ్తాను, అదృష్టవంతమైన మార్గం వైపు వెళ్తాను. అనేటటువంటి భావన చేసుకుంటూ, ఐదు సార్లు మనము గాయత్రీ మంత్రాన్ని మనము ఉచ్చారణ చేస్తాము ఆహుతులుగా. ఆ జ్యోతిలో మనది మనము ఆహుతులుగా వేసుకుంటాము. మనము మారతాము. గాయత్రీ మంత్ర ఉచ్చారణ 5 సార్లు. కదలకుండా సైలెంట్‌గా కూర్చోండి. అది అలవాటు చేసుకోండి ఎప్పుడూ కూడా. ఓం శాంతి, శాంతి శాంతిః

ఒక చిన్న సూచన. గమనించుకోండి. 10వ తారీఖున దీక్ష తీసుకునే వారికి ఒక కిట్ ఇవ్వబడుతుంది. అది ముందే తీసుకుని దాన్ని చదివి అర్థం చేసుకుని, నేను చెప్పేటటువంటి క్లాసులో దానికి సంబంధించిన విషయాలు గమనించుకుంటే చాలా మంచిది. కానీ దీక్ష తెల్లవారుఝామున 4:30, 5:00 కి ఇవ్వబడుతుంది. ఆ టైంకి మీరు రావాలి. ముందు ఆ దీక్ష గురించి రెండు గంటలు చెప్పాలి ఆ దీక్షను ఎలా ఉపయోగించుకోవాలో. కానీ ఈ కిట్ అందరికి కాదు. నేను చెప్పేటటువంటి ఈ విషయాలను దీక్షగా అర్థం చేసుకుని, నేను ఒక విజ్ఞానముగా నేర్చుకుంటాను అనేటటువంటి వారు మాత్రమే తీసుకోండి. దాంట్లో ఉన్న విషయాలు దాన్ని ఎలా ఉపయోగించుకోవాలి అనే విషయాలు చెప్తారు. టైం హైదరాబాదులో చాలా ఇంపార్టెంట్. అంచేత ఆఫీసుకి గానీ, ఇంటికి వెళ్లడానికి టైం లేట్ అయిపోయింది అనుకునేటటువంటి వారు లేచి వెళ్లిపోవచ్చు. నేను చెప్పదల్చుకున్న విషయం అయిపోయింది. ఇది అందరూ వినొచ్చు. ఇందులో రహస్యం ఏమీ లేదు.

- - - స్వస్తి - - -

<u>గాయత్రీ మహావిజ్ఞాన్ 3వ క్లాసు (7 అక్టోబర్ 2003)</u>

ఉదయం 7 నుండి 8 గంటల వరకూ

వేద మాత గాయత్రి ఉత్పత్తి, 1వ అధ్యాయము. అంటే మనము ఎక్కడికి వెళ్తున్నాము అంటే సృష్టి ఆదిలోకి వెళ్తున్నాము మనము. మీకు తెలియాల్సినటువంటి విషయము ఏమిటంటే మన మనసులో ఉన్నటువంటి కోరికలు, దానికి తగినటువంటి వనరులు లేకపోయినా వాటిని మనము క్రియేట్ చేసుకోగలుగుతాము. బ్రహ్మ సృష్టి ఆదిలో ఎలా సృష్టించాలో తనకి అర్థం కాలేదుట. ఎంచేతంటే వనరులేమీ లేవు. ముడి సరుకులేవీ లేవు సృష్టి ఆదిలో. అప్పుడు కొన్ని వేల సంవత్సరాలు గాయత్రీ మంత్రాన్ని ఉపాసన చేస్తే ఈ సృష్టించడానికి కావల్సినటువంటి పనిముట్లు దొరికినాయి. అంతవరకు మనము ఒక హైపోతసిస్‌గా ఒప్పుకున్నాము. అది ఒక సంవత్సరమో, రెండు సంవత్సరాలో మనము ఈ గాయత్రీ మంత్ర సాధన చేస్తే అర్థం అవుతుంది. ఏమిటి గాయత్రీ మంత్ర సాధన చేయడం అంటే? రోజుకి మీరు కనీసం అరగంట సేపు గాయత్రీ మంత్ర జపం, ఇప్పుడు మనము పొద్దున 15 నిమిషాలు చేస్తున్నాము సామూహికముగా, అదే విధముగా మీరు మీ మీ ఏరియాస్‌లో సెంటర్స్‌గా ఏర్పడి గాయత్రీ మంత్ర జపం చేసుకోవాలి. దాని తరువాత రాత్రి పడుకునే ముందు గాయత్రి యజ్ఞం చేసుకోవాలి. పొద్దున స్నానం అది చేసిన తరువాత గాయత్రి మంత్ర జపం చేసుకోవాలి. అది చేసుకుంటూ ఇప్పుడు నేను చెప్తున్నటువంటి ఈ విషయాలను మీరు వారానికో లేక ప్రతిరోజో మీ వీలుని బట్టి చర్చించుకోవాలి. నక్స్ట్ డెవలప్ చేసుకోవాలి. దానికి ఆధారభూతమైనటువంటి ఫ్యాక్టర్స్‌ని మనము డిస్కస్ చేసుకోబోతున్నాము.

మైండ్ : మనస్సు దాని నాలుగు స్థాయిలు.

ఇది చాలా ముఖ్యము. ఈ నాలుగు స్థాయిలనే నాలుగు వేదాలు అంటాము. ఇందులో మనస్సు, బుద్ధి మనము ఇప్పుడు వాడుకుంటున్నాము. ఇప్పుడున్నటువంటి మానవజాతి మనస్సుని, బుద్ధిని ఉపయోగించుకుంటోంది. చిత్తము అహంకారాన్ని ఉపయోగించుకునే టెక్నాలజి గాయత్రీ మంత్రము. అంటే మనస్సు ,బుద్ధిని కాన్షియస్ మైండ్. జాగ్రతావస్థలో మనము ఉపయోగించుకునే మనస్సు, అనుకుంటే చిత్తము అహంకారము స్వప్న స్థితిలో, సుషుప్తి స్థితిలో మనము ఉపయోగించుకునేటటువంటి మనస్సు యొక్క స్థాయిలు. అన్నీ మనస్సులే అది గుర్తుంచుకోండి. మనస్సు అంటే చేతనత్వము. కాని మనము మనస్సు అంటే సంకల్ప, వికల్పాలను చేసుకునేటటువంటిది మనస్సు. అంటే ఇవాళ పొద్దున లేచావు, టీ.వీ.లో మంచి కార్యక్రమం వస్తోంది. ఫోన్ వచ్చింది ఇంటికి బంధువులు వస్తున్నారని. చిరకాల మిత్రుడు ఒకడు వస్తున్నాడని ఫోన్ వచ్చింది. ఈ లోపల ఇక్కడ నుంచి ఫోన్ వచ్చింది క్లాసుకి వచ్చే టైం అయిపోయిందని వచ్చేయండి అని. అంటే ఇప్పుడు మీ మనస్సులో మూడు ఆల్టర్నేటివ్స్ వచ్చాయి కదా. నిద్రలేచారు, టీ.వీ. చూడాలనిపిస్తే చూస్తారు. బంధువులొస్తున్నారు కనుక వాళ్లని రిసీవ్ చేసుకోవాలనుకుంటే మీరు ఇంట్లోనే ఉండిపోతారు. లేదు క్లాసుకి రావాలి అనుకుంటే టీ.వీ. చూడరు, బంధువులని పలకరించరు, తిన్నగా ఇక్కడికి వచ్చేస్తారు. అంచేత ఆల్టర్నేటివ్స్ మనస్సు ఇస్తుంది మీకు. ఇది కాకపోతే, ఇది అని. సంకల్పము, వికల్పము. అనేటటువంటి స్థితి మనస్సు. మనము ఈ సంకల్ప వికల్ప స్థాయిలోనే జీవిస్తున్నాము. ఇదే సాకు చాలా స్పష్టంగా ఎక్కడ కనిపిస్తుందంటే మనము ఎవరింటికైనా వెళ్లినప్పుడు టీ, కాఫీ, రెండిటిలో ఏది తాగుతారు అని ఆ ఇంటి వాళ్లు అడిగితే 99% ఇచ్చే జవాబు ఏమిటంటే మీరు ఏదిస్తే అది. ఏదైనా ఫరవాలేదు. ఎంత సిల్లీగా మన ప్రవర్తన ఉంటుందో ఆలోచించుకోండి. ఆధ్యాత్మికత అంటే ఎక్కడో భగవంతుడ్ని గురించి నేను మాట్లాడడం లేదు. మన నిత్య జీవితాలలో మీరు చేసేటటువంటి తప్పులు. ఏదిచ్చినా ఫరవాలేదు అంటే వాడు నిన్ను అడగడు. వాడు అడిగాడంటే అర్థం ఏమిటంటే నువ్వు ఏది కావాలంటే అది ఇస్తాననే కదా, మన జీవితాలలో మీరు

అనుకున్నటువంటివి జరగకపోవడానికి కారణం ఏమిటంటే ఈ మానసిక స్థితి. ఏదైనా ఫరవాలేదు అనుకున్నపుడు ఏదైనా ఫరవాలేదు. చాలా సార్లు స్నేహితులతో కలిసి హోటలుకి వెళ్తాము. ఎవడూ ఆర్డరు చేయడు. నువ్వు ఆర్డరు చేయి అంటే నువ్వు చేయి అని. ఇది చేద్దామా ఏదైనా ఫరవాలేదు. ఏరకే బలహీనమైనటువంటి మానసిక స్థితో అది మీరు అర్థం చేసుకోండి దాన్ని మీరు పోగొట్టుకోండి. అది మనము నేర్చుకోబోతున్నాము. ఎలా జీవించాలి? ప్రతి చోటా మీరు డెసిషన్ తీసుకోవాల్సి వస్తుంది. కుడి కాలు ముందు వేయాలా ఎడం కాలు ముందు వేయాలా?

ఒక విచిత్రమైన కథ విన్నాను నేను. కొన్ని వేల సంవత్సరాల కిందట జెర్రి చాలా ఎక్కువ కాళ్లు ఉంటాయి దానికి, అది నడుచుకుంటూ వెళ్తోంది. ఒక కొంటె కుర్రాడు దాన్ని అడిగాడట మాకు రెండు కాళ్లు ఉంటేనే కిందపడి అవస్థపడి చిన్నప్పుడు నేర్చుకున్నాము. నువ్వు వంద కాళ్లతో ఎలా నేర్చుకున్నావు ఎలా నడవగలుగుతున్నావు అన్నాడట. వంద కాళ్లు ఉన్నపుడు ఏ అడుగు ముందు వేయాలి. అది ఆలోచనలో పడిందిట. కొన్ని వేల సంవత్సరాలు అయ్యిందిట అయినా అది ఇంకా ఆలోచిస్తోందట ఎలా నేర్చుకున్నానని. ఇంక అడుగు ముందుకి పడలేదుట దానికి. ఉదాహరణ అర్థం అయ్యిందా? మీకు అనేక కోరికలుండి, అనేక సంకల్పాలుండి ఎటువెళ్లాలో నిర్ణయించుకోలేనపుడు, మీకు ఈ దుస్థితి ఏర్పడుతోంది. తాగుబోతుగాడికి ఏ దుస్థితి లేదు. వాడు తాగాలనుకుంటే తాగేస్తున్నాడు. నీకు నచ్చిందా లేదా, కుటుంబం నాశనం అయిపోతోందా ఏమీ బాధపడడు వాడు. ఒక మంచి వాడు ఆలోచిస్తాడు పక్కవాడు ఏమనుకుంటాడోనని. ఈ అనిర్ణయాత్మకమైనటువంటి మానసిక స్థితి. ఇన్‌డెసిషన్. ఈనాడు మానవ జాతిని సర్వనాశనం చేస్తోంది. ఏవిషయంలోను ఏమి డిసైడ్ చేసుకోలేడు వాడు. ఆఖరుకి ముగ్గురు స్నేహితులు బట్టల షాపుకి వెళ్లి బట్టలు కొనుక్కోవాలంటే వాళ్లు తాన్ల మీద తాన్లు వేసేస్తుంటే మీరు డిసైడ్ చేసుకోలేకపోయిఉంటారు. అన్నీ మీకు బాగానే ఉంటాయి. కానీ గాయత్రీ పరివార్ వాళ్లకి ఆ ప్రాబ్లమ్ రాదు వాళ్లకి ఒక్క ఎల్లో కలరే కావాలి వాడికి ఆ తాన్ వచ్చేవరకు అలాగే వాయిస్తూ ఉంటాడు. ఆ కలరు వచ్చేసరికల్లా అది కావాలి అంటాడు. మీకు గాయత్రీ పరివార్ గురించి చెప్పడం లేదు కాని మీకు భావం అర్థం అయ్యింది కదా. నిర్ణయం తీసుకోగలగడం బుద్ధి. మనము కానీ, మన పిల్లలు కానీ నిర్ణయము తీసుకోగలిగే స్థితిలో లేము. చిన్న చిన్న విషయాలలోనే మీరు నిర్ణయము తీసుకోలేకపోతే పెద్ద విషయాల్లో ఏమి తీసుకుంటాము? కాని ఈ నిర్ణయాలు, సంకల్పాల స్థాయిలోనే ఈనాడు మొత్తము మానవ జాతి ఉంది. నేను ఈ విషయము నేర్చుకుంటాను. నేను ఇంజనీరుని అవుతాను. నేను డాక్టరుని అవుతాను అని ఒక నిర్ణయం తీసేసుకున్న తరువాత ఆ కోర్సులో జాయిన్ అయినతరువాత బోరు కొడుతుంది రోజు కాలేజీకి వెళ్లాలంటే, ఆ సబ్జెక్ట్ మీ బుర్రలకి అర్థం కాక చాలా కష్ట పడతాము. కాని మనము నిర్ణయము తీసుకున్నాము ఈ చదువు చదువుకుంటాను, ఇది నేర్చుకుంటాను అని. ఇంక దాని తరువాత నువ్వు ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని నష్టాలు వచ్చినా ఆ నిర్ణయము మాత్రము మార్చుకోవు. ఈ రెండు ప్రస్తుతము మానవ జీవితంలో అనేక అద్భుతాలు క్రియేట్ చేస్తున్నాయి. ఒక సైంటిస్ట్ ఉన్నాడు ప్రకృతిలో ఉన్న రహస్యాలు ఏమిటి? ప్రకృతిలో ఉన్న రహస్యాలు ఎప్పుడూ మన కళ్ల ముందరే ఉన్నాయి. ఎలక్ట్రిసిటీ సృష్టి ఆది నుంచి కూడా ఆకాశంలో మెరుస్తూనే ఉంది. కాని ఈ మధ్య కాలంలో మనము దాన్ని గురించి తెలుసుకున్నాము. తెలుసుకున్నాక ఇన్ని అద్భుతాలు జరుగుతున్నాయి.

ఈ సైంటిఫిక్ డిస్కవరీస్ చేసిన వాళ్లల్లో అనేక మందికి చదువు రాదు. అనేక మంది సైంటిఫిక్ బ్రెయిన్స్ కాదు. ఫారడే ఒక బుక్ బైండరు. డాల్టన్ (డాల్టన్ థియరీ) కలర్ బ్లైండ్. ఆయన ఇంగ్లీషు గ్రామరు టీచర్. ఆయన సైంటిఫిక్ మ్యాన్ కాదు. ఎడిసన్ న్యూస్ పేపర్లు అమ్ముకుని బతికేవాడు. 999 పేటెంట్సు రైట్స్ ఉన్న అతను ఈ కాలం వాడే. పేటెంట్స్ అంటే ఒక ఖచ్చితమైన, ఇది వరకు ఇంకొకళ్లు కనిపెట్టని విషయాన్ని కనిపెడితే పేటెంట్ ఇస్తారు. ఇంకొడిది కాపీ కొడితే ఇవ్వరు. అతను ట్రైన్‌లో న్యూస్ పేపర్లు అమ్ముకునే వాడు. ట్రైన్ ఆగినపుడు న్యూస్ పేపర్లు అమ్ముకునేవాడు ట్రైన్ కదిలినపుడు సైంటిఫిక్ ఎక్స్పరిమెంట్లు చేసుకునే వాడు. తనంతట తాను. ఆ రైల్వే గార్డు తన కంపార్టుమెంటులో చేసుకోనిచ్చేవాడు పాపం. అతని ఇంటరెస్టు చూసి. ఎంత వయసు అతనికి 14,15. ఐ.ఐ.టి.లో రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో అతను ఏం ట్రైనింగ్ పొందలేదు అతను. ఒక రోజు ప్రయోగం చేస్తుంటే బ్లాస్ట్ అయ్యింది. రెండు చెవులు పోయినాయి. 16వ యేట. అటువంటి వ్యక్తి 999 సైంటిఫిక్ డిస్కవరీస్ చేయగలిగాడు. ఈనాడు రీసెర్చి ఇన్స్టిట్యూట్స్ ఉన్నాయి, గైడ్ చేసే గొప్ప గొప్ప ప్రొఫెసర్లు ఉన్నారు, పనికి వచ్చేటటువంటి ఒక్క సైంటిఫిక్ డిస్కవరీ కూడా ఐన్స్టీన్ తరువాత జరగలేదు. ఏం జరుగుతోంది అంటే టెక్నాలజీ డెవలప్ అవుతోంది. అది వేరే విషయం. తేడా అర్థం అవుతోందా నేను చెప్పేంది. ఎందుకంటే బుద్ధిహీనులం గనుక. అది మనకి అర్థం అవ్వాలి. మన ఫోర్త్ మనకి తెలిస్తే మనం డెవలప్ కావచ్చు. అసలు సైన్స్‌లో కూడా డెవలప్‌మెంట్ లేదు. ఒక సైన్స్ లెక్చరరుగా నేను ఎంతమంది ముందైనా ఈ మాట చెప్పగలను. నోబెల్ ప్రైజ్‌లు వస్తున్నాయి. ఎవరికి ఎందుకు నోబెల్ ప్రైజ్ వచ్చిందో ఇచ్చిన వాడికి తెలియదు, పుచ్చుకున్నవాడికి తెలియదు. ఫారడే కనిపెట్టిన ఎలక్ట్రిసిటీ, ఆ బేసిక్ నాలెడ్జ్ ఇప్పటికి కూడా ఎలక్ట్రానిక్స్‌లో అవే, టూ లాస్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ. ఓమ్స్ లా ఆధారమది. కాని వీళ్లెవరికి కూడా సైంటిఫిక్ ట్రైనింగ్ లేదు. ఈనాడు మనము సైంటిఫిక్ ట్రైనింగ్ ఇస్తున్నాము అనే భ్రమలో జీవిస్తున్నాము. కనీసము గాయత్రీ మహా విజ్ఞానము మిమ్మల్ని ఈ భ్రమలో నుంచి బయట పడేయగలుగుతే ప్రపంచము ఉద్ధరించబడిపోతుంది. ఏమి జరగట్లేదు అన్నీ వేషాలే. మనసులో ఉన్నటువంటి వేషాలు. ప్రపంచాన్ని షేక్ చేసేటటువంటిది, ప్రపంచాన్ని కుదిపేసేటటువంటి డిస్కవరీస్ ఏమీ లేవు.

కానీ గాయత్రీ మహా విజ్ఞాన్ ఓ అద్భుతమైనటువంటి డిస్కవరీ మీరు చేయవచ్చును అని చెప్తోంది. మీలో దమ్మున్నవాళ్లు ఎవరైనా ఉంటే, నేను చెప్పేంది అర్థం చేసుకోగలిగే వాళ్లు ఎవరైనా ఉంటే, మనందరము కలిసి ఆ సైంటిఫిక్ డిస్కవరీ కోసం ప్రయత్నం చేద్దాము. ఏమిటా సైంటిఫిక్ డిస్కవరీ? మూడు రకాలైనటువంటి శక్తులు ప్రపంచాన్ని కంట్రోల్ చేస్తున్నాయి. వేడి, కాంతి (లైట్), శబ్దము. మూడే

శక్తులు పనిచేస్తున్నాయి. ఈ మూడు శక్తులలో కూడా ఫండమెంటల్ శక్తి ఏమిటి అంటే శబ్దము. శబ్దమునుంచే ఇటు వేడి వస్తోంది, ఇటు వెలుతురు వస్తోంది. నేను వాడిన మాటలు జాగ్రత్తగా అర్థం చేసుకోండి నేను వాడిన మాటలు వేడి, వెలుతురు, శబ్దము. పదాలు అవే అయినా అవి మీరు భౌతికంగా అనుకుంటున్నటువంటి పదాలు కావు. స్టీమ్ అంటే ఆవిరి. కాని ఆ ఆవిరిని స్టీమ్ ఎనర్జీగా ఒక వ్యక్తి ఒక చిన్న దర్శనముతో చేయగలిగాడు. జేమ్స్‌వాట్. తెలుసా కథ. బాయిల్ అవుతోంది నీరు. దాని పైన పెట్టిన మూత ఎగురుతోంది అది అందరూ చూస్తారు. కాని ఆ స్టీమ్‌ని, ఎనర్జీగా మార్చవచ్చు అని జేమ్స్‌వాట్‌కి తట్టింది. స్టీమ్ ఇంజను డెవలప్ అయ్యింది. అది డెవలప్ అవుతే ఏమయింది కొద్దిపాటి నీరు, కొన్ని కిలోల నీరు హీట్ చేసి ఆవిరిగా మారుస్తే కొన్ని టన్నుల బరువున్నీ మనము నడపవచ్చు. సైంటిఫిక్ డిస్కవరీస్ అన్నీ న్యాచురల్ థింగ్స్. ప్రకృతిలోజరిగేటటువంటి అతి చిన్న చిన్న విషయాలు శక్తికి కేంద్రాలు అవుతాయి.

గాయత్రీ మంత్రములో ఉన్న మూడు భాగాలు ఏం చెప్తుంది అంటే వేడి, వెలుతురు, శబ్దము. ఈ మూడింటినీ మీరు మూడు అద్భుతమైన శక్తులుగా వాడుకోవచ్చు. వేడి అంటే ఏమిటి? ఉత్సాహము అని అర్థము ఇక్కడ. అదే అంటారు వేడి ఉండాలి మీలో. (బి) అందువల్ల మీ జీవితాలలో ఆనందము లేదు. వెలుతురు లేదు. ప్రతీ చోట మనము ఇదే తప్పు చేస్తున్నాము. దేన్ని నిర్ణయించుకోలేము మనము. పక్కవాళ్లని అడుగుతాము మనము. ఆ అడగడము కూడా ఎవరిని అడుగుతాము అర్హత లేని వారిని అడుగుతాము. నాకు చాలా ఆశ్చర్యము ఒకసారి ఏమయిందో తెలుసా? నాకు తెలుసున్న వారికి ఒకళ్లకి క్యాన్సరు వచ్చింది అని భయపెట్టారు. ఒక క్యాన్సరు స్పెషలిస్టు దగ్గరికి వెళ్లాడు. వాళ్లు టెస్టులు అవీ రాసారు. చేసాక రిక్షా ఎక్కాడు. ఎక్కాక రిక్షావాడు చెప్పాడు అట్నే ఈ డాక్టరు మంచివాడు కాదు, ఈ డాక్టరుకి ఏమీ రాదండి, మనిషి ఆ డాక్టరు దగ్గరికి వెళ్లడు. ఎవరివ్వాలి ఒపీనియన్ డాక్టర్ల గురించి రిక్షావాడా? మీరు కూడా మీ పిల్లలని ఏం చదివించాలి అని ఎవరిని అడుగుతారు? మీరు మీ ఫ్రెండ్స్‌ని అడుగుతారు. ఆ ఫ్రెండ్‌కి ఆ సబ్జెక్ట్ రాదు. వాడు సలహా ఇస్తాడు. వాడి సలహా మీకు చాలా ఇంపార్టెంట్ అయిపోతుంది. యు ఆల్వేస్ గోటు ఎన్ ఎక్స్‌పర్ట్. ఎక్స్‌పర్ట్ ఒపీనియన్ మనము తీసుకోము. ప్రతి దానికి మనము చాలా ఎక్స్‌పర్ట్‌లానే డిస్కస్ చేస్తాము. అది చేయద్దు మనము. న్యూస్ పేపరుల్లో ఏదో వస్తుంటుంది. వాజ్‌పేయి ఇలా అన్నాడు, బుష్‌గారు అలా అన్నారు, వీళ్లిద్దరి గురించి ఇక్కడ డిస్కస్ చేసేసుకుంటారు వాళ్లిద్దరు ఏం చేయాలో. ఇంటర్నేషనల్ పాలిటిక్స్. మీకేం తెలుసు అసలు ప్రాబ్లం ఏమిటో? ఇది మానసిక స్థితిలో జీవించడం అన్నమాట. మానసిక స్థితిలో జీవిస్తున్నాము అంటే అర్థం ఏమిటన్నమాట మనకి ఏ జ్ఞానము లేకపోయినా దాన్ని గురించి చర్చించుకోవడము. ఆ విధముగా దుర్వినియోగము చేయబడేటటువంటి వాక్కుని మీరు సంయమనం చేయగలుగుతారో గాయత్రీమంత్రము మీకు ఫలించడం మొదలుపెడుతుంది. అంతవరకు అది ఫలించదు ఎందుకంటే మీరు మీ శక్తిని దురుపయోగం చేస్తున్నారు. నేను క్రిటిసైజ్ చేయడానికి చెప్పడం లేదు. మన బలహీనత గురించి మాట్లాడుతున్నాను. ఏ విషయము గురించి మనకి స్పష్టమైన అవగాహన లేదో, ఏ విషయము గురించి మనకి మాట్లాడే అర్హత లేదో, ఆ విషయాల గురించి చర్చించుకుని మనము బుర్రలు బద్దలు కొట్టుకుంటాము. మాట్లాడద్దు అది. ఎందుకిది చెప్తున్నాను అంటే ఇప్పటికిన్నా దగ్గరికి వచ్చి ఏమడుగుతారంటే మాస్టారు గాయత్రీ మంత్రము ఆడవాళ్లు చేయవచ్చా? ఎవరు చెప్పాలి అది? ఎక్స్‌పర్ట్ చెప్పాలి.

12వేల కోట్ల గాయత్రీ మంత్ర జపము చేసి, గయత్రీమంత్ర సిద్ధిపొందినటువంటి వ్యక్తి ఇది అందరూ చేయవచ్చు అని చెప్తే కేవలు గాయత్రీమంత్ర అనుష్ఠానము చేయనివాడు, ఒక్కసారి కూడా ఉచ్చారణ చేయనివాడు, మీరు చేయకూడదు అని చెప్తే వాడు చెప్పాడు గనుక మీరు మానేస్తే మీరు మానసిక స్థితిలో జీవిస్తున్నారు., మీరు బుద్ధిహీనులు, మీకు మీ ఇంటలెక్ట్‌ని ఎలా ఉపయోగించుకోవాలో తెలియదు మీకు. ఒక సైంటిస్ట్ నువ్వు ఆకాశంలో ఎగిరిపోవచ్చుచ అని ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడనుకోండి ఎవరూ దాన్ని క్రిటిసైజ్ చేయరు. సైంటిస్ట్ చెప్పాడు కదా. ఎంచేత మనకి బుద్ధి ఉంది. సైంటిస్ట్ ఏదైనా చెప్తే చాలా ప్రయోగాలు చేసి అది సరైనదే అన్నాకనే, సంభవము అవుతుంది అనుకుంటేనే చెప్తాడు. ఋషులకి డెఫినిషన్ ఏమిటంటే సత్య వాక్ సంధత. వాళ్లు ఏం చెప్పినా ట్రూత్ అది. వాళ్లు చెప్పింది మనం నమ్మము. ఆ బుద్ధి మనము తెచ్చుకోవాలి. అధ్యాత్మిక జగత్తులో ఋషులు చెప్పింది పరమసైంటిఫిక్ నిజాలు. మనస్సు దాని గురించి ఏమీ ఆలోచించక్కరలేదు, డిస్కస్ చేయక్కరలేదు, ఆచరించాలి వాళ్లు చెప్పినట్లు మనము. అది ఆచరించడానికి మనకి రెండు స్థాయిలలో అడ్డంకులు వస్తాయి.

చిత్తము యొక్క స్థాయిలో, అహంకారం యొక్క స్థాయిలో అడ్డంకులు వస్తాయి మనకి. అంచేత మొత్తము గాయత్రీ మంత్రము అధ్యాత్మిక విజ్ఞానము కానీ, మనస్సు బుద్ధి తలాన్ని దాటి చిత్తము అహంకారము తలానికి వస్తుంది. చిత్తము అంటే అలవాట్లు. సిగరెట్లు తాగడము ఆరోగ్యానికి హాని అని అందరికి తెలును. కాని వాడికి ఆ అలవాటు ఉంది మానడు. తెలుసు వాడికి అది మంచిది కాదని. ప్రపంచములో ఉన్న వారందరికి తెలును అది మంచిది కాదని. నువ్వు ఇంట్లో కూర్చుని సిగరెట్ తాగుతుంటే నీ భార్య, పిల్లలు, నీ కుటుంబ సభ్యుల యొక్క ఆరోగ్యమే నాశనం అవుతోంది. అని కూడా తెలును నీకు. అయినా దానిని మానలేకపోతున్నావు. చిత్తము, అలవాట్లు మన కంట్రోల్‌లో లేవు అంచేత నువ్వు మానలేకపోతున్నావు. మొత్తము గాయత్రీ మహావిజ్ఞానము మీ అలవాట్లను ఎలా మార్చుకోవాలో చెప్తుంది. మీకు తెలుసా అఅలవాట్లను మార్చుకోవడం ఎంత కష్టమో. మనస్సు యొక్క ఆ స్థాయికి మనము వెళ్లలేక పోతున్నాము. గాయత్రీమంత్రము ఉచ్చారణ మిమ్మల్ని ఆ స్థాయికి తీసుకువెళుతుంది.

ఎండవది అహంకారము. ఇది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. ఇది రోగనివారణకి చాలా బాగా పని చేస్తుంది. తక్షణమే. ఆస్థాయి ఆ అహంకార స్థితి. నేను అనేటటువంటి చేతనత్వము మీద, మీరు ఏది సూచరింపోజ్ చేస్తారో మీరు అలాగే మారిపోతారు. ఈ నాలుగు స్టేజిలను బాగా అర్థం చేసుకోండి. 1. ఇన్‌డెసిషన్- మనస్సు, 2. బుద్ధి- నిర్ణయం చేసుకునేటటువంటి శక్తినిస్తుంది, 3. చిత్తము - అంటే అలవాట్లు ఇవి ప్రజాభిప్రాయాల మీద ఆధారపడి ఉంటాయి. 4. అహంకారము - ఫెయిత్ 'ఐ యామ్ దట్ ఐ యామ్'. మేము

ఉన్నాము అనే దాని మీద మీకు ఎప్పుడు అవనమ్మకం లేదు. నువ్వు పక్కవాడిని అడిగావు "ఏమయ్యా నేను బతికి ఉన్నానా చచ్చానా"? అని. మీకు తెలుసు సెల్ఫ్ ఎవిడెంట్ ఇ యాన్స్. మొత్తము ఆధ్యాత్మిక విద్య, గాయత్రీ విజ్ఞానము ఏమీ చెప్పుందంటే ఈ 'నేను' అనే చేతనత్వాన్ని గనక నువ్వు మార్చుకోగలిగితే, (నేను అనే దాని మీద చాలా నూపరింపొజిషన్స్ ఉన్నాయి. నేను ఫలానా వ్యక్తిని, నేను ఫలానా ఉద్యోగము చేస్తాను ఇల్లా వాటి ప్రకారమే నువ్వు ప్రవర్తిస్తావు.) నేను ఒక వ్యక్తికి భర్తగా ప్రవర్తించగలను, ఒకరికి తండ్రిగా, మరో వ్యక్తికి అన్నగా మరొకరికి స్నేహితుడిగా ప్రవర్తించగలను నేనే, నేను అనే అహంకారము ఏమిటో ఇప్పుడు అర్థం అవుతోందా? ప్రకృతిలో మీరు ఎన్ని రకాలుగా స్పందిస్తారో అదంతా నేనే. నేను అనేది ఉంటే మిగతా స్పందనలు అన్నీ ఉంటాయి. అయ్యో నిన్న మాట్లాడావే అంటాము కాని ఇప్పుడు ఏమయ్యాడో తెలియదు మనము చనిపోయాడు అంటాము, మనకి చనిపోయాడు, మనకి కనిపించడం లేదతను. అతడు ఏమయ్యాడో మనకి తెలియదు అతని దగ్గర నుంచి మనకి ఏ సమాచారము లేదు. మన దృష్టిలో ఏమిటంటే అతను ఇక లేడు. అంటే ఏమిటి నేను అనే అస్తిత్వంగా స్పందించగలిగే చేతనత్వము మన మధ్యన లేదు. నేను అనే పదము ఉనార్ యునిక్. నువ్వు నువ్వే. నువ్వు లేకపోతే ఆ విధమైనటువంటి స్పందన ప్రపంచములో లేదు. కాని ఈ నేను ఆర్టిఫిషియల్ నేను. నువ్వు పుట్టగానే నీ పేరు పెట్టి పిలిస్తే పలకవు. నువ్వు పుట్టిన తరువాత నీకు ఒక పేరు పెడుతున్నది ప్రజలు. పేరు పెట్టి పిలిచాక ఇక నువ్వు రియాక్ట్ అయిపోతావు. ఆ పేరు కాక నీకు మరో పేరు పెట్టినా కూడా నువ్వు ఆ పేరుకి రియాక్ట్ అవుతావు. మనము ఇప్పుడు రియాక్ట్ అవుతున్నటువంటి నేను ప్రజాభిప్రాయం మాత్రమే. ఆ ప్రజాభిప్రాయాన్ని నువ్వు తీసివేసినా నువ్వు ఉంటావు. అది అహంకారమంటే. "ఎన్నేతి నేతి వచనే నిగమా వోచు" నిజంగా అహంకారమంటే ఏమీ చెప్పలేకున్నాము, ఎందుకంటే మరొకటి ఉంటే తప్ప నువ్వు లేవు. ప్రజాభిప్రాయం ఉంటే తప్ప నువ్వు లేవు. నువ్వు ఫలానా వాడికి అన్న ఎప్పుడవుతావు? వాడు ఉంటే. వాళ్లు ఎవరూ లేరు అప్పుడు నువ్వు ఏమవుతావు? అప్పుడు నువ్వు ఏమవుతావు అన్నదే అహంకారము.

మొత్తము ఆధ్యాత్మికత ఒక విచిత్రమైనటువంటి మ్యాజిక్ చెప్పుంది. ఆ చేతనత్వములోకి గనక నువ్వు వెళ్లగలిగితే, నువ్వు ఏమనుకుంటే అది జరుగుతుంది. ఇనుక తీసి వాడు చేతిలో ఇది బంగారం అవుతుంది అంటే బంగారమయిపోతుంది; అలా చేసే వాళ్లు కూడా ఉన్నారు. నాకు తెలిసి అలాంటి వారు ఇద్దరు ఉన్నారు, సత్యసాయి లాంటివారు; ధునివాలాబాబా లాంటివారు, . ఈ అహంకార స్థితిలో. అందుకే "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ, అహంత్వా సర్వ పాపేభ్యో మోక్షయిషామి మాశుచః" మమొత్తము ఆధ్యాత్మికత ఆ మ్యాజిక్ చెప్పుంది తత్క్షణము మారిపోవచ్చు మీరు. కాని ఒక్కరోజులనో అది జరగదు. ఎందుకంటే ఈ చిత్తాన్ని మీరు పోగొట్టుకోవాలి. మొత్తము యోగానికి మనం ఏం చెప్తాం అంటే " యోగాన్ చిత్త వృత్తి నిరోధః" నువ్వు ప్రజాభిప్రాయాన్ని గనక నిరోధించగలిగితే నువ్వు అత్మవే. నువ్వు సర్వ వ్యాపకుడివే. సర్వాంతర్యామి సమర్థుడవే కానీ ప్రజాభిప్రాయము నిన్ను నిరోధిస్తుంది. నువ్వు ఇంతే ఈ శరీరానివి అది చిత్తము స్థితి. ఆ శుద్ధ స్థితికి నువ్వు ఎలా రావాలో చెప్పేదే గాయత్రీ మహావిద్య.

సృష్టి ఆదికి విష్ణువు నాభి నుంచి ఒక కమలము ఉద్భవించుట, నాలుగు ముఖలు కలిగినటువంటి బ్రహ్మ, జ్ఞానము నాలుగు రకాలుగా మాత్రమే ఉంటుంది. నాలుగు దిశలలోనే ఈ జ్ఞానము పనిచేస్తుంటుంది. నాలుగురకాలు 1. వేడి, 2.వెలుతురు, 3.ధ్వని, 4.అదర్శము. మొత్తము ఆధ్యాత్మిక విద్య మనిషి యొక్క నాభిచక్రము మీద ఆధారపడి ఉంది, మణిపూరక చక్రము మీద ఆధారపడి ఉంది. మణిపూరక చక్రము అంటే మన శరీరములో ఉన్నటువంటి అగ్ని తత్వము. మన శరీరములో ఐదు తత్వాలున్నాయి. ఈ సృష్టి కూడా ఐదు తత్వాలతోనే నిర్మించబడింది కనుక ప్రాపంచము అంటాము. ఈ ఐదు తత్వాలలో అగ్నికి చాలా విచిత్రమైనటువంటి తత్వము ఉంది. ఈ అగ్ని తత్వానికి సంబంధించిన అవయవాలు మన దగ్గర లేకపోతే ము జీవితము ఉండదు. ఆ అవయవాలు ఏమిటంటే కళ్లు, కాళ్లు. ఇవి మణిపూరక చక్రానికి సంబంధించిన అవయవాలు కూడా. కళ్లు కాళ్లు లేకపోతే వాడి జీవితము ఎలా ఉంటుందో ఊహించండి. ఈ మణిపూరక చక్రము అధర్మ దృశ్యాలను అనుసరించిలి. గురుచరణాలు, రామపాదుకలు, బుద్ధుడు.

మీరు ఒక్కొక్క చక్రాన్ని మాస్టరు చేస్తూ వెళ్తే ఆధ్యాత్మిక జగత్తులో దాన్ని దీక్ష అంటాము. మొదటి దీక్ష మీకు పృథ్వీ తత్వము మీద కమాండ్ ఇస్తుంది; రెండవది జలతత్వము మీద కమాండ్ ఇస్తుంది. మూడవది అగ్ని తత్వము మీద కమాండ్ ఇస్తుంది. నాల్గవ దీక్ష వాయుతత్వము మీద కమాండ్ ఇస్తుంది ఐదవ దీక్ష ఆకాశతత్వము మీద కమాండ్ ఇస్తుంది. ఈ ఆకాశములో నుంచే అన్నీ ఉద్భవించాయి. ఈ ఆకాశములోకే అన్నీ లీనమవుతాయి అని అర్థము. ఈ ఆకాశానికి ఉన్నటువంటి గుణాన్ని మనము శబ్దము అంటాము. శబ్దాన్ని ఉపయోగించుకుని మీరు ఏ మ్యాజిక్కులైనా చేసేయవచ్చు. అన్ని రకాలైన మ్యాజిక్కులని చేయడానికి అనుగుణ్యమైన శబ్ద కల్పనను మంత్రము అంటాము.

గాయత్రీ మంత్రములో అన్ని రకాలైనటువంటి శబ్దాలతో చేయగలిగేటటువంటి శక్తి ఉంది. గాయత్రీ మహావిజ్ఞాన్‌లో రెండవ పేజిలో బ్రహ్మదేవుని స్మరణ మాత్రముచే గాయత్రీ మంత్ర ప్రాదుర్భావము. హెడింగ్. 3వ పేజలో కిందనుంచి రెండవ పారాగ్రాఫ్. జన సృష్టి కొనము, బ్రహ్మ పంచ భూతాలను నిర్మించారు. పృథ్వి, జలము, వాయువు, అగ్ని, ఆకాశముల ద్వారా సృష్టిలో పరమాణువరమైన పదార్థము నిర్మించబడింది; పరమాణు ప్రకృతి ఘన, ద్రవ, వాయు రూపాలలో తన గతి విధానాన్ని పరిపాలిస్తోంది. నదులు, పర్వతాలు, భూమి మొ, పంచ భౌతిక క్రీడలు, ప్రాణులు ఈ స్థూల శరీరాన్ని ఈ పంచభూతములచే తయారయినవే. భగవద్గీతలో ఒక శ్లోకము " అజోపిసన్ అవ్యయాత్మ భూతానాం ఈశ్వరోపిసన్ ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామి ఆత్మ మాయయా" ఈ విజ్ఞానాన్ని మీరు అర్థం చేసుకున్నపుడు, ఈ పంచభూతాలను మీరు ఖచ్చితంగా కంట్రోల్ చేయగలరు. పంచభూతాలను కంట్రోల్ చేసేటటువంటి విద్యను మనము నేర్చుకుంటున్నాము. వెంకయ్యస్వామి ఒక అవధూత. నెల్లూరు దగ్గర ఉండేవాడు. అయన దగ్గరకి కొందరు వచ్చి వర్షం కురవడం

లేదు, చాలా బాధగా ఉంది మాకు, అని మొత్తుకున్నారు ప్రజలు. ఈ మధ్యకాలంలోనే 1984 వరకు ఉన్నాడాయన. చీటీ రాయమన్నాడాయన. ఆయన అలవాటేంటే ఆయన ఏం చెప్పినా ఇంకోరితో రాయిస్తాడు. వర్షం కురవాలి అని రాయించాడు. తను అది తొడ కింద పెట్టుకున్నాడు. మూడు రోజులు నిద్ర, ఆహారము ఏమీ తీసుకోకుండా అలా కూర్చుండిపోయాడు. మూడవ రోజు రాత్రి వర్షం కురిసింది. భయంకరమైన వర్షం కురిసింది. ఆ ప్రదేశంలో ఉన్న చెరువులన్నీ నిండిపోయాయి. ఆ కంట్రోల్ గురించి మాట్లాడుతున్నాను. భగవంతుడు, జీవన్ముక్తి నేను అసలు దాని గురించి మాట్లాడడం లేదు. ప్రపంచములో ఉన్న ఈ ఐదు శక్తులను ఉపయోగించుకోవడం గురించి మాట్లాడుతున్నాను. ఇది సైన్స్. అలా ఉపయోగించుకునే శక్తి మనకి గాయత్రీ మంత్రముతో వస్తుంది. ఆ శక్తి ఉన్నవాడు ఇప్పుడు వర్షం కురిపించవచ్చు. నన్ను చాలామంది అడుగుతారు మాస్టారు మరి ఇంత మంది గురువులు ఉన్నారు కదా, మరి వాళ్లు వర్షం కురిపించవచ్చు కదా; కురిపించలేరు. ఎందువల్ల ప్రజాభిప్రాయము అడ్డు తగులుతుంది. చిత్తము అడ్డు తగులుతుంది. "యోగం చిత్తవృత్తి నిరోధః" మీకు నమ్మకం లేదు వర్షం కురుస్తుందని. అందుకని మొత్తం ఆధ్యాత్మికత విశ్వాసము మీద ఆధారపడి ఉంది. భగవద్గీత యొక్క 17వ అధ్యాయములో శ్రద్ధ గురించి చెపుతాడు " శ్రద్ధా మయోయం పురుషః యోయచ్ఛ్రద్ధః స ఏవ సః" - నేను దాత కాని వాణ్ని, నేను బలహీనుణ్ణి, నేను నిర్బలుణ్ని, నేనేం చేయలేను, అనుకునే ఆలోచన ఉన్నవాడు వర్షం కురిపించలేడు.

శ్రద్ధని డెవలప్ చేయడమే ఆధ్యాత్మికత యొక్క గొప్పతనము. అందుకే శిర్డీ సాయి రెండు మాటలలో చెప్పాడు వాటిని. శ్రద్ధ, సబూరీ. విశ్వాసము అనేది కొండలని కూడా కదపగలదు అంటాడు వివేకానంద. ఎంత నమ్మకం ఉండాలి అవగింజంత. ఇంగ్లాండ్‌లో వివేకానంద విశ్వాసము గురించి ఒక లెక్చర్ ఇచ్చాడు ఒక రోజు. అది ఒక ఆవిడ వింది. ఆ రోజు ఆవిడ ఇంటికి వెళ్లి ఇది వివేకానంద లైఫ్ హిస్టరీలో రికార్డు అయ్యింది. ఆవిడ వివేకానంద ఫెయిత్ క్యాన్ మూవ్ మౌంటేన్స్ అన్నాడే ఒక భారతీయ యోగి అబద్ధం చెప్పడు అందుకని ఏంచేసింది తన అపార్టుమెంటుకి ఎదురుగుండా కిటికీ ఉంటే ఆ కిటికీకి సూర్యుడికి మధ్య ఒక చిన్న కొండ లాంటిది ఉంది. ఈవిడ రాత్రి కూర్చుంది ఆ కొండని ఇట్ ఈజ్ మూవింగ్ అవే, అని రాత్రంతా చేసింది. ఇదే తప్పు మనము చేస్తాము నాకు గురువు పలకడం లేదు. నాకు అమ్మవారు పలకడం లేదు. జాగ్రత్తగా ఈ సంఘటనని అర్థం చేసుకోండి మనందరము ఇదే తప్పు చేస్తున్నాము. విశ్వాసము ఉంటే చాలు కొండలే ఎత్తేయచ్చు అన్నాడు వివేకానంద, అంచేత కిటికీ దగ్గర ఆవిడ కూర్చుని కొండ కదిలిపోయింది, అడ్డుతొలగిపోయింది, గయత్రీ మంత్రము చెపుతు నా కోరికలు తీరిపోయాయి. ఇది అంటూ ఉంటేనే మీరు నవ్వు తున్నారు అంటే మీకు నమ్మకం లేదు అని నమ్మంది. అందుకని ఏమంటాడంటే అంటిల్ యు బికమ్ ఏ చైల్డ్ పిల్లల లవాంటి మనస్తత్వము ఉండాలి పిల్లలకి రేపొద్దున సీకు ఇచ్చేస్తానురా అని తండ్రి అన్నాడనుకోండి అసలు వాడే, ఆలోచించడు ఎలా ఇస్తాడు నాన్న అసలు ఇస్తాడా ఇవ్వడా? ఒప్పుకుంటాడు హాయిగా పడుకుంటాడు. ఆవిడ కొండ వెళ్లిపోతోంది అనుకుంటూ ఉంది. పొద్దున కిటికీ తలుపులు తెరచి చూస్తే ఏమయింది కొండ అక్కడే ఉంది. నాకు తెలుసు అది అక్కడే ఉంటుందని అందిట ఆవిడ. అంటే ఇదంతా నటనే. అది కదులుతోంది వెళ్లిపోతోంది అనే విశ్వాసము ఏమీ లేదు. నేను అనవసరంగా కష్టపడ్డాను. ముందు మీరు ఈ మానసిక స్థితి నుంచి ముక్తి పొందాలి. ఏ రోగమైనా తక్షణము నివారించవచ్చు. మళ్లా మీరు ఎప్పుడో అనకండి. నేను ఇలా అనుకుంటూ ఉంటే ఎప్పటికి నయం అవుతుంది అని అడక్కండి. ఇప్పుడే నయం అయిపోతుంది మీకు నమ్మకం ఉంటే. కాని నమ్మకం అనేది అంధ విశ్వాసము కాకూడదు. మీకు ఆ తేడా అర్థం అవ్వాలి. ఆ తేడా అర్థం అవ్వడానికి గాయత్రీ మంత్రము తప్ప మరో మార్గము లేదు.

సృష్టి గురించి చెప్తూ మీరు ఫండమెంటల్‌గా ఒక విషయాన్ని అర్థం చేసుకోండి. ఇప్పుడు ఉన్నటువంటి మీ ఈ శరీరాలు మీరు నిర్మించుకున్నవే. మీ యొక్క చేతనత్వము నిర్మించుకుందే తప్ప మీ తల్లి, తండ్రుల ద్వారా నిర్మించబడలేదు. ఇటుకలు, సిమెంటు, సున్నము, అది ఎవరైనా ఇచ్చేయగలరు. ఎటువంటి ఇల్లు నువ్వు కట్టుకుంటావు అనేది నీ ఇష్టము మీద ఆధారపడి ఉంది. అంచేత నీ శరీరములో ఉన్నటువంటి బలహీనతలు, మీ శరీరములో ఉన్నటువంటి వాటికి మీ తల్లి, తండ్రులమీద పడకండి. మొట్ట మొదట ఆధ్యాత్మిక శక్తి అది నేర్పుతుంది, నేను , అహం నువ్వు చేసుకున్నావు ఇదంతా కూడా నువ్వే ఇరుక్కుపోయావు ఇందులో అంతా కూడా. రాబోయే రోజులలో సైన్స్ దీన్ని నిరూపించబోతోంది. మీరు నిర్మించుకున్న ఈ శరీరాన్ని మీరు మార్చుకోవాలి తప్ప ప్రపంచములోని ఏ గురువు, ఏశక్తి కూడా మార్చలేదు. "ఉద్ధరే ఆత్మానం, ఆత్మన, అవసారే" నాయనా! నువ్వు నీ అంతట నువ్వే కష్టాలు తెచ్చుకుంటున్నావు. ఎవరు నీకు కష్టాలు తేలేరు. ఉద్ధరింపబడాలి అంటే నువ్వే ఉద్ధరించుకో. నువ్వు బాధలో ఉన్నావు అంటే కారణం ఎవరు? ఇతరుల మీద పడవద్దు. నా కుటుంబపరిస్థితులు బాలేవు, దానికి నువ్వే కారణము. ముందు ఈ అహం మీదకి మీరు రానంత వరకూ కూడా ఆధ్యాత్మిక సైన్స్‌లో మీరు ముందుకి వెళ్లలేరు. అహం అంటే అది అహంకారము గురించి మాట్లాడడం లేదు. నేనే అన్నింటికి కారణము. నా ఆలోచనలే. నా సంకల్పమే కారణము నాకష్టాలకి.

ఒక చిన్న సంఘటన చెప్తాను, గోరఖ్‌పూర్‌లో ఒక గ్రామములో అందరికి బయట పడుకునే అలవాటు. వల్లెటూరు, ఒక వ్యక్తికి రాత్రి ఏదో కుట్టింది. దులుపుకున్నాడు పడుకున్నాడు. రెండవ రోజు పొద్దున లేచాడు. లేచి చాప దగ్గరికి వెళ్తే పాము కనిపించింది. నాకు పాము కుట్టింది అనుకున్నాడు. వెంటనే చచ్చాడు. ఇది నిజంగా జరిగిన సంఘటన. రాత్రంతా బతికే ఉన్నాడు వాడు. మీ యొక్క సంకల్పమే మిమ్మల్ని పుట్టిస్తుంది మిమ్మల్ని చంపుతుంది. మన ఎడ్యుకేషనల్ విధానము, మన జీవిత విధానము ఎలా ఉంటది అంటే 1 ఇయర్ ఓల్డ్ అంటాము. కుర్రవాడి పుట్టిన రోజు వస్తుంది. ఎన్ని సంవత్సరాలు అంటే ఐ యామ్ 1 ఇయర్ ఓల్డ్ అంటాడు. అంటే ఇప్పుడే నేను ఒక సంవత్సరము ముసలి తనము వైపు వెళ్లాను. నేను 2 ఇయర్స్ ఓల్డ్ అంటే అర్థము ఏమిటి? అంటే 1వ సంవత్సరము నుంచే నువ్వు చెప్తున్నావు వాడికి, నువ్వు ముసలాడివి అయిపోయావని మరి అప్పక ఏం చేస్తావు. మనము ఏదో ఫలానా వింటాము చనిపోయాడని.

మొట్టమొదటి మన రియాక్షన్ ఏమిటి? వయసు ఎంత అంటాము. 60 యేళ్ళు అయ్యో పాపం అని కూడా అనము. అంటే ఏమిటి మనము ఒక విధానమైనటువంటి ఆలోచనా విధానానికి, ప్రజాభిప్రాయానికి లొంగిపోయాము మనము. 35 ఏళ్ళు వచ్చాయి అంటే జుట్టు తెల్లబడిపోవాలి. పళ్ళు ఊడడం మొదలుపెట్టాలి. నేను చెప్పేది గ్యారంటీగా మరో డికేడ్‌లో మొట్టమొదటగా పలకరింపులు ఎలా ఉంటాయంటే నీ డయాబిటీస్ ఎలా ఉంది? నీ బి.పి. ఎలా ఉంది? నీ క్యాన్సర్ ఎలా ఉంది? ఎందుకీ మాటలని నేను చెప్తున్నానో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మనిషి చావడానికి తనే ద్వారాలను తెరుచుకుంటున్నాడు. పూర్వకాలంలో మనిషి చచ్చిపోవలంటే సినిమాల్లో ఏ రోగం వచ్చేది? టి.బి. వచ్చేది. ఇప్పుడు సినిమాల్లో ఒక క్యారెక్టర్‌ని తీసేయాలంటే ఏ రోగం వస్తోంది? క్యాన్సరు. అంటే రోగాలు ఎందుకు వస్తున్నాయో మీరు ఒక్క సారయినా ఆలోచించారా? ఎందుకంటే మీరు చచ్చిపోవాలి. మందు కనిపెట్టి ఒక రోగాన్ని మీరు తీసేసుకోగలిగితే, మరి నువ్వు చావాలి కదా. అందుకని నువ్వు చావడానికి నువ్వే ఒక కొత్త రోగాన్ని తయారు చేసుకుంటున్నావు. ప్రజాభిప్రాయాన్ని తయారు చేస్తోంది. ఆ సైన్స్‌ని అర్థం చేసుకోండి. అది అర్థమయిపోతే రనాడే మీరు ఆరోగ్యవంతులుగా బతకవచ్చు. మీరు సరిగ్గా అర్థం చేసుకుని ప్రజాభిప్రాన్ని దాటగలిగితే మీరు అమరులు అయిపోవచ్చు. గాయత్రీ మంత్రము చేసినటువంటి వ్యక్తులు భూసురులు. అమరులైపోతారు వాళ్ళు. భూమిపై స్వర్గావతరణ అనే మాట భూమి చాలా సుఖంగా, సౌభాగ్యంగా ఉంటుందని కాదు. భూమిలో చావులేనటువంటి వారు జీవిస్తారు. అమరులు నివసించేది స్వర్గము. స్వర్గములో చావు లేనటువంటి వారుంటారు. అందుచేత భూమిపై స్వర్గావతరణ ఎప్పుడు జరుగుతుందంటే, భూమిపై మృత్యువు ఉండకూడదు. అలాంటి రోజు ఖచ్చితంగా రాబోతోంది. మీరు అది అర్థం చేసుకోండి. ఈ ప్రానిక్ హీలింగ్స్, రేకీలు ఇవన్నీ కూడా అటువంటి రోజు రాబోతోంది అనడానికి చాలా పెద్ద ప్రూఫ్. మీరు దాన్ని ఆ దృష్టి కోణంతో చూడగలిగితే. ఆల్టర్నేటివ్ మెడిసిన్ అంటాము దాన్ని. అసలు మెడిసిన్ మాటనే మాట్లాడము. ఆయుర్వేదము అంటాము. సైన్స్ ఆఫ్ లైఫ్. రోగ నివారణ అసలు అనవసరము. స్వర్గములో రోగాలుండవు. లైఫుంటుంది. ఆ ఆయుర్వేదాన్ని రోగ నివారణకి ఉపయోగించుకునే అతి నీచమైన మానసిక స్థితికి దిగజారము మనము. అసలు రోగం ఉండదు. ఆ కాన్సెప్ట్ రావాలి మీకు దాని దగ్గరికి మిమ్మల్ని గాయత్రీ మంత్రము తీసుకువెళుతుంది. ఇవంతా ఎందుకు చెప్పానంటే ఇవంతా మన ఆలోచనలు. మీ ఆలోచనా విధానము. ఈ రోగము నయము కాదు అని ఒక ఆలోచనకి వచ్చేస్తాము. క్యాన్సరు వచ్చిందా అని ఆలోచన వచ్చిందా? అయిపోయింది. చచ్చిపోతాడు. ఈ ఆలోచనా విధానములో మార్పు రావాలి. ఆ మార్పుని మనలో గాయత్రి మంత్రము తీసుకువస్తుంది. నువ్వు చచ్చిపోవాలి అనుకుంటే తప్ప చావు రాదు.

భారతదేశము యొక్క అద్భుతమైన సైకలాజికల్ ఎనాలసిస్‌లో అందజేసినటువంటి విచిత్రము ఏమిటంటే మూర్తిని పూజించడము. దేవాలయాలలో ఉన్నటువంటి మూర్తి ఐడియల్ కంటే గొప్పది,. దానిని ఉపయోగించుకోవడం రాదు మనకి అందుకే దేవాలయాలకి వెళ్ళడం మానేసాము మనము. ఆ దేవాలయాలలో, విద్యాలయాలలో విద్య ఎలాగయితే నేర్చుకుంటామో, వైద్యాలయాలలో వైద్యము ఎలాగయితే చేయించుకుంటామో, గ్రంధాలయాలలో ఎలాగయితే మనము గ్రంధముల గురించి మొదలుపెడతామో అలాగే దేవాలయాలలో మనము దేవత్వము గురించి తెలుసుకోవాలి. దేవాలయాలకి మనము ఎందుకు వెళ్తున్నాము అడుక్కోవడానికి అంతే. భగవంతుడు, దేవతలు, దేవతాశక్తులని ఎలా పొందాలో నేర్చుకోవడానికి వెళ్ళడం లేదు, అడుక్కోవడానికి వెళ్తున్నాము. దేవాలయాలలో బయట కూర్చున్న బెగ్గర్స్ ఎలాంటివారో మనము అలాంటి వారమే. వాళ్ళు అక్కడ కూర్చుని మనల్ని అడుక్కుంటూ ఉంటే మనము భగవంతుడ్ని అడుక్కుంటున్నాము. నువ్వు శక్తిని అడుక్కోవక్కరలేదు. శక్తిని కమాండ్ చేయాలి నువ్వు. ఎలక్ట్రిసిటీకి దండం పెట్టి ఓ ఎలక్ట్రిసిటీ నువ్వు ఫలానా వారి ఇంట్లో గాలిలా వీస్తున్నావట, ఫలానా వారింట్లో నువ్వు ఫ్రిజ్‌లా ఉన్నావట, నాఇంట్లోకి కూడా నువ్వు వచ్చేయి అని దండం పెట్టము. ఏం చేస్తాము ఆ సైన్స్ తెలుసుకుని, ఆ విజ్ఞానానికి అనుగుణ్యంగా నీ జీవితాన్ని మార్చుకుంటే ఆ శక్తి వస్తుంది. అంచేత ఆ దేవాలయాలల్లో ఆ దేవత యొక్క మూర్తి ఏ ఉద్దేశానికి, ఏ ఆలోచనకు ప్రతీకో మనకి తెలియాలి. అది మర్చిపోయాము మనము. ఆ విద్యను మనము మర్చిపోయాము. దాన్ని మనము ఉపయోగించము. వెళ్ళి అడుక్కుంటే చాలు అనిపిస్తుంది. భావము చార్జ్‌డ్ ఎమోషన్స్. మూర్తి మీద ఆ దేవతాశక్తి ఎందుకు ఆపాదించబడుతుంది అంటే దాని మీద మీకు భావనాత్మకమైనటువంటి అనుసంధానము జరుగుతుంది. అది మనము చేయడం లేదు.

ఈ రోజు నుంచి మీరు గాయత్రీ పూజ చేసినపుడు, చార్జ్‌డ్ ఎమోషన్స్. రామకృష్ణపరమహంస జీవితము మీకు ఒక మూర్తి మీద దేవతా శక్తి ఎలా సూపరింపోజ్ అవుతుందో తెలుపుతుంది. అది లేదు మనకి. అది అలవాటు చేసుకుందాము మనము. ఒక దేవతా శక్తి మీకు పలకాలి అంటే అది ఒక విగ్రహము అనుకోకూడదు మీరు. అది ఒక బొమ్మ అనుకోకూడదు మీరు. ఇమోషనల్ లింక్. ఒక తల్లిగానో, "త్వమేవ మాతాచ పితా త్వమేవ, త్వమేవ బంధుశ్చ, సఖా త్వమేవ" . నోటితో శ్లోకము చదవడం కాదు. మీకు ఆ ఫీలింగ్ రావాలి. మీకు అది వచ్చేస్తే ఆ మూర్తి మీకు చేయగలిగినటువంటి శక్తి, సహాయము ప్రపంచములోని ఏ శక్తి మీకు చేయలేదని, అనేక మంది భక్తుల జీవితాలు తెలుపుతున్నాయి. ఈ కాలం వాళ్ళే ఈ నామదేవుడు, జ్ఞానదేవుడు, సక్కుబాయి, మీరాబాయి. సూపర్‌ఇంపొజిషన్ ఆఫ్ చార్జ్‌డ్ ఎమోషన్స్. ఈ జగత్తు యొక్క ప్రాణమయ కోశము దీనిచే నిర్మించబడుతుంది. దీంట్లో విశ్వాసము నమ్మకము ప్రముఖ పాత్ర వహిస్తాయి.

సృష్టిలో రెండు రకాలైనటువంటి శక్తులు పని చేస్తుంటాయి. ఒకటి సంకల్పము, రెండవది పదార్థము. రెండే శక్తులువున్నాయి. ఒక చిన్న ఉదాహరణతో దీనిని అర్థం చేసుకుందాము మనము. వంకాయ కూర చేద్దాము అనుకున్నావు. సంకల్పము వచ్చింది వంకాయ కూర. బజారుకెళ్ళావు తమాషా ఏమిటంటే మనము ఏం అనుకుంటామో అది దొరకదు కదా. అది మన ఫెయిల్. అదేమిటో నేను ఏం అనుకుంటానో అది జరగదు. మనము మన మాటలన్నీ చాలా జాగ్రత్తగా వాడుకోవాలి. గాయత్రీమంత్రము అది చెప్తుంది. "ధియో యోనః ప్రచోదయాత్" నువ్వు ఏది ధారణ చేస్తావో అది నిన్ను రక్షిస్తుంది. మనము ఏం ధారణ చేస్తాము నేను వెళ్తానా అప్పుడే బస్సు వెళ్ళిపోతుంది. ఇది ఎన్ని సార్లు

చెప్తావు నువ్వు అదో మంత్ర జపం అన్నమాట. అందరితో చెప్తావు, జీవితాంతము చెప్తూనే ఉంటావు. నువ్వు వెళ్లగానే జబ్బు వెళ్లిపోతుంది. నువ్వు ఏది జపం చేస్తావో అదే జరుగుతుంది. సరే వంకాయలు దొరికినాయి. తెచ్చాము. గత మూడు రోజులుగా మీరు చెప్తుంటారు మీ పనివాడికి కాస్త కత్తి పీటకి సాన పెట్టమని. మీరు చేయరు, మరొక్కళ్లు చేయాలది. ఎలా? ఇప్పుడు తరగాలి కదా. అదో పెద్ద యుద్ధం మళ్లా. నేను వాడికి చెప్పాను వాడు చేయలేదనే తప్పా నువ్వు చేసుకొవచ్చు కదా. ఎంతసేపు పడుతుంది లేకపోతే ఒక కొత్తది తెచ్చుకోవచ్చు కదా.

నీ సంకాల్పాన్ని కార్యరూపం దాల్చడంలో మీరే అడ్డుతగులుతున్నారు అని చెప్పడానికి చెప్పుతున్నాను. బయట వాళ్లు అడ్డు తగలడం లేదు. మీరు ఇదంతా రెడిచేసుకోవచ్చు. సరే అంతా చేసారు ఉప్పు అయిపోయింది. నిన్ననే నేను చెప్పాను ఉప్పు అయిపోయిందని, వాడు తేలేదు. సరే అంతా చేసి కుంపటి మీద పెట్టారు ఈ లోపల ఫోన్ కాల్ వచ్చింది. ఫోన్‌లో ఏం మాట్లాడుతున్నారంటే అమితాబచ్చన్ హేమామాలిని సినిమా రిలీజ్ అయింది, అందులో ఎవరు బాగా నటించారు? అది ఇప్పుడు పెద్ద డిస్కషను. మీరు మాట్లాడుతున్నారు, కూర మాడిపోయింది. ఇప్పుడు ఏం చేయాలి? మీ సంకల్పము వెనకాతల, పదార్థశక్తిని మీరు సరిగ్గా వినియోగించడం లేదు. అది చెప్పడానికి చెప్పుతున్నాను నేను. పదార్థశక్తిని మీరు సరిగ్గా ఉపయోగించుకుంటే, మీ అన్ని సంకల్పాలు జరిగిపోతాయి, అది చెప్పేది.

దానికి మూడు రకాలైనటువంటి శక్తులు పని చేస్తాయి. ఇది అధ్యాత్మిక శక్తిలోనే కాదు, మన నిత్య జీవితంలో కూడా ఉపయోగపడేటటువంటి బీజాలు. ప్రపంచములో మూడు శక్తి ధారలున్నాయి. ఆ మూడు 1. హ్రీం, 2. శ్రీం, 3. క్లీం అని చెప్పుకుంటాము మనము. నిజంగా ప్రపంచములో రెండే శక్తి ధారలున్నాయి. హ్రీం, క్లీం. హ్రీం అనేటటువంటి దాన్ని మహాసరస్వతి అంటాము. క్లీం అనేటటువంటి దానిని మహాకాళి అంటాము. నేను సరస్వతి, కాళి అనడం లేదు మహాసరస్వతి, మహాకాళి అంటున్నాను అది జాగ్రత్తగా అర్థం చేసుకోండి. దీనికి లింక్ అరవిందో యొక్క పుస్తకము సావిత్రిలో ఈ మహా అనే విశేషము ఎందుకు కలపబడిందో చెపుతుంది. "ద హోమోజీనియస్ కాన్షియస్‌నెస్ డివైడ్స్ ఇట్‌సెల్ఫ్ ఇంటు టూ ఫ్లేమ్స్" ఒకే చేతనత్వము రెండు ధారలుగా మారుతుంది. హ్రీం అనేటటువంటి ధార, క్లీం అనేటటువంటి ధార. హ్రీం అనేటటువంటిది లైఫ్‌కి సంబంధించినటువంటిది. క్లీం అనేటటువంటిది పదార్థానికి సంబంధించినటువంటిది. ఈ రెండు ఎప్పుడు కలుస్తాయో అప్పుడు శ్రీం అనే శక్తి ధార బయలుదేరుతుంది. ఇది గాయత్రి మహావిజ్ఞాన్ యొక్క ఋషులు ఇచ్చిన పర్యాయ పదాలు. దాన్ని మనము మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో ఆలోచించుకుందాము. నేను పుట్టాను. నేను అనేటటువంటి ఒక చేతనత్వము ఉంది నాలో. ఈ నేను అనేటటువంటిది మనలో ఉన్నటువంటి హ్రీం శక్తి. ఐ యామ్, నేనున్నాను. ఈ హ్రీం శక్తి ఏం చేసుకుంటోంది? ఈ శరీరాన్ని తయారు చేసుకుంది. "అజోపిసన్, అవ్యయాత్మ భూతానాం ఈశ్వరోపిసన్" ఈ శరీరాన్ని తయారు చేసుకున్న తరువాత ఈ శరీరానికి అనుగుణ్యముగానే అది జీవించగలదు కాని, ఈ శరీరానికి పరిధి దాటి అది జీవించలేదు. అంచేత నేను ఉన్నాను, పంచపరమాణువులతో తయారయిన ఈ శరీరము ఉంది, ఈ రెండు ఎప్పుడు కలుస్తాయో అప్పుడు శ్రీం అనే చేతనత్వము ఏర్పడుతుంది. పదార్థము ఎటర్నల్. ఆత్మ ఎటర్నల్. ఆత్మ అంటే ఎనర్జీ. ఇవి రెండు శాశ్వతమే. ద లా ఆఫ్ కన్సర్వేషన్ ఆఫ్ మాస్, ద లా ఆఫ్ కన్సర్వేషన్ ఆఫ్ ఎనర్జీ ఈ రెండు సైన్స్ పూర్తిగా కన్ఫర్మ్ చేసింది. పదార్థము సృష్టింపబడదు, నశింపబడదు. ప్రపంచములో ఎన్ని హైడ్రోజన్ ఆటమ్స్ ఉన్నాయో అన్నే ఉంటాయి తప్ప, కొత్తవి రావు, పాతవి పోవు. నియమిత పరిమాణంలో ఉన్నాయి. కాల్షియమ్ ఆటమ్స్, యురేనియం ఆటమ్స్, ఇవన్నీ కూడా ఫిక్సడ్ క్వాంటిటీలోనే ఉన్నాయి. ఎటమ్ కెనాట్ బి డెస్ట్రాయిడ్. నార్ క్యాన్ బి క్రియేటెడ్. ఎనర్జీ సృష్టింబడదు, నశింపబడదు. కానీ ఈ ఎనర్జీ, మ్యాటర్ ఎప్పుడు కలుస్తాయో, చేతనత్వము ఏర్పడుతుంది. ఎనర్జీకి చేతనత్వము లేదు, దానికి ఏ విధమైనటువంటి నియమాలు ఉన్నాయో ఆ నియమాల ప్రకారమే పని చేయగలదు తప్ప ఆ నియమాలు దాటి ఆ ఎనర్జీ పని చేయలేదు. ఎలక్ట్రిసిటీకి ఎలక్ట్రిక్ లాస్ ఉన్నాయి. మ్యాగ్నటిజమ్‌కి దాని లాస్ ఉన్నాయి. ప్రతి ఎనర్జీకి దాని స్వంత లాస్ ఉన్నాయి. ఆధ్యాత్మిక ఎనర్జీకి కూడా దాని సెపరేట్ లాస్ ఉన్నాయి. ఏమిటా రెండు నియమాలు? అవే శ్రద్ధ, విశ్వాసము.

ప్రకృతిలో రెండు ధారలున్నాయి. ప్రకృతి, శక్తి. "శివ శక్త్యాయుక్తో" - సౌందర్యలహరిలో 1వ శ్లోకము. ఈ రెండు ఎప్పుడయితే కలుస్తాయో ఈ శివుడు, శక్తి, ప్రకృతి, పురుషుడు, చేతనత్వము ఆవిర్భవిస్తుంది. ఈ చేతనత్వము ఇవాల్వ్ అవుతోంది. భగవంతుడు, శక్తి, పదార్థము ఇవాల్వ్ అవ్వవు. ప్రకృతిలో పరిణామ క్రమము అనేది మానవుడికి ఉంది తప్ప, ఇంక దేనికి లేదు. బొగ్గు బొగ్గుగానే ఉంటుంది. కార్బను డైమండ్‌గా రూపాంతరము చెందుతుంది కాని అది కార్బనే. బొగ్గే అది. మీరు దానికి విలువ ఎక్కువ ఇచ్చుకున్నారు అది వేరే విషయము. ప్రకృతిలో పదార్థాలన్ని అలాగే ఉంటాయి. శక్తి అలాగే ఉంటాయి, కాని ఈ శివుడు, శక్తి కలిసినపుడు కలిగే స్పందనలున్నాయే, ఆ స్పందనలు మీరు మార్చుకోవచ్చు. అది మార్చుకోవచ్చు కనుక ఈ మొత్తము అధ్యాత్మికత అంతా స్పందనల యొక్క శక్తి. ప్రకంపనాల యొక్క శక్తి. ఈ ప్రకంపనాలను మనము శబ్దముతో కంట్రోల్ చేయగలము. కదలకుండా కూర్చుని యజ్ఞము చేద్దాము. ఈ సృష్టిలో అహంకారము అనేటటువంటి శక్తి చాలా అధారభూతమైనటువంటి శక్తి అని చెప్పాను. ఈ అహంకారము మీద నువ్వు ఏది సూపరింపోజ్ వేస్తే నువ్వు అలా మారిపోతావు. నేను రాముడ్ని అంటే రాముడిలా మారుతావు, శివుడ్ని అనుకుంటే శివుడిలా మారుతవు. మృత్యువు వచ్చేటటువంటి వ్యక్తిని అనుకుంటే ఇప్పుడు ఉన్న స్థాయిలో ఉంటావు. అహంకారము మీద సూపరింపోజ్ చేసుకునే విద్యే విజ్ఞానము. అధ్యాత్మిక విజ్ఞానము. పంచ భౌతికమైన శరీరము పేరెంట్స్ నించి వచ్చింది కాని, పేరెంట్సు తయారు చేయలేదు. నువ్వు తయారు చేసుకున్నావు. జన్మ జన్మాంతరాల నుంచి వచ్చే నీ సంస్కారాలతో నీకు కావాల్సిన విధంగా నిర్మించుకున్నావు. ఈ శరీరాన్ని నిర్మించుకోడానికి రెండు శక్తి ధారలని నువ్వు ఉపయోగించుకుంటావు. ప్రకృతిలో ఉన్నటువంటి పురుష శక్తి, ప్రకృతి శక్తి. దీనిని అధ్యాత్మిక, తాంత్రిక భాషలో హ్రీం శక్తి, క్లీం శక్తి అంటము. చాలా సింపుల్‌గా ఏం చెప్పుకోవచ్చు అంటే జీవితము, పదార్థము. లైఫ్, మ్యాటరు. ఇవి రెండు ఎప్పుడు ఇంటరాక్ట్ అవుతాయో చేతనత్వము ఏర్పడుతుంది.

ఈ చేతనత్వము మెల్లి మెల్లిగా పదార్థము యొక్క క్రచెన్ నుంచి బయటికి లాగబడి, హైలీ అడ్రసివ్ ఫీల్డ్‌లోకి వెళ్లబడే విద్యే అధ్యాత్మికత. ఈ రెండిటికి కలిసిన శక్తి ధారని మనము శ్రీం శక్తిధార అంటాము. ఇది మనము నేర్చుకున్నది. నత్యైక్ట్ సైన్స్ కనుక సహజంగానే కొంచెము కష్టంగా ఉంటుంది. మీరు ఆ విధముగా నేర్చుకుంటేనే మీరు ప్రపంచానికి ఉపయోగపడగలరు తప్ప, ఊరికేనే దేవాలయాలకి వెళ్లి దండం పెట్టేసుకుంటే ఏమీ అవ్వదు. దీన్ని చాలా సీరియస్‌గా నేర్చుకోండి.

ఇప్పుడు కళ్లు మూసుకోండి, ఇప్పుడు యజ్ఞము చేయడము నేర్చుకోండి. కదలకుండా కూర్చోండి. ఆ జ్యోతిని ఒకసారి చూడండి. మళ్లీ కళ్లు మూసుకుని ఆ జ్యోతిని మీ ఆజ్ఞా చక్రము దగ్గర వెలిగించుకోండి. ఊరికే కూర్చోకుండా ప్రయత్నించండి ధర్శించడానికి. మీరు ఆ జ్యోతిని దర్శించగలగాలి. అది మీలో వెలగాలి. ఆ వేడిని అనుభూతి చెందండి. ఆ వేడిని మీరు మీ హృదయము దగ్గర ఫీల్ అవ్వండి. దాన్ని హృదయము వైపు పంపించుకోండి. ఆ వెలుతురిని మీ లివర్ వైపు పంపించుకోండి. అంటే హృదయము ఎక్కడ ఉందో దానికి కుడి వైపు. ఈ వేడి మీ రక్తాన్ని శుద్ధి చేస్తుంది. ఆ వెలుతురు మీ నరాలను శుద్ధి చేస్తుంది. ఆ భవన చేసుకోండి. ఆజ్ఞా చక్రము దగ్గర జ్యోతి వెలుగుతోంది. ఆ జ్యోతి యొక్క వేడి, మీ రక్తాన్ని శుద్ధి చేస్తోంది, హృదయము వైపు వెళుతోంది. ఆజ్ఞా చక్రము దగ్గర ఉన్నటువంటి ఆ జ్యోతి యొక్క వెలుతురు, మీ లివరు వైపు వస్తోంది, దాన్ని వెలుతురుతో నింపుతోంది. రక్తము ఎలాగయితే మన శరీరమంతా సర్క్యులేట్ అవుతోందో ఈ వెలుతురు కూడా నాడీమండలము ద్వారా సర్క్యులేట్ అవుతోంది. మీరు ప్రకాశవంతులవుతున్నారు. ప్రకాశవంతమైన శరీరము కలిగిన వాడినే దేవతా అంటాము. మీరు జ్యోతితో దేవతలుగా మారుతున్నారు, అమురులుగా మారుతున్నారు. దర్శనము చాలా సరిగ్గా ఉండాలి. మీరు జ్యోతిర్మయులు అవుతున్నారు. మిమ్మల్ని మీరు జ్యోతి స్వరూపులుగా భావించుకోండి. మీరు అలాగే కూర్చుని ఉన్నారు. కాంతివంతులుగా మారిపోయారు. మీ శరీరములో వేడి ఉంది రక్తము ద్వారా, నాడీ సముదాయము ద్వారా వెలుతురుంది. ఈ రెండు కలిసి జ్యోతిలాగా మీ ఆజ్ఞా చక్రము దగ్గర వెలుగుతున్నాయి. అక్కడ మనము ఐదు ఆహుతులు వేసుకుందాము. దర్శనాన్ని మాత్రము వదలకండి. మొత్తము చెప్పకపోయినా ఈ దర్శనమే చాలా ముఖ్యము, దానికోసమే ఇదంతా. ఆ వెలుతురు గాయత్రీ మంత్రము యొక్క హ్రీం శక్తి. హృదయము గాయత్రీ మంత్రము యొక్క క్లీం శక్తి. ఆజ్ఞా చక్రము దగ్గర వెలుగుతున్నటువంటి ఆ వెలుతురు ఈ రెండింటి కలయిక. వేడి వెలుతురు యొక్క కలయిక. అది గాయత్రీ మంత్రము యొక్క శ్రీం శక్తి. షోడశీ మంత్రములో చిట్ట చివర మీక ఇవ్వబడేటటువంటి మంత్రము శ్రీం. అది ఆజ్ఞా చక్రము దగ్గర వెలుగుతుంది. అంచేత మీరు లివరు వద్ద హ్రీం, హృదయము వద్ద క్లీం, కనుబొమ్మల వద్ద శ్రీం. ఈ మూడు శబ్ద తరంగాలు కలిసినపుడు ఏర్పడే శబ్దము ఓం. హ్రీం, క్లీం శ్రీం అనేటటువంటి త్రిభుజము శ్రీ చక్రములో మధ్యలో ఉండేటటువంటి సమన్వయ కేంద్రము ఓంకారముగా మారుతుంది. "చిద్ అగ్ని కుండ సంభూత, దేవకార్య సముద్యత" మనము మనలో ఉండేటటువంటి అగ్ని శక్తి బలహీనులమైన మనుష్యులుగా కాకుండా దేవతల వలె మనము జీవిస్తూ మన జీవితాలను ధన్యము చేసుకుంటూ ఇతరుల జీవితాలలో కూడా ఆనందము, ఉత్సాహము నింపుతాము అనే భావనతో ఐదు గాయత్రీ మంత్ర ఆహుతులు ఆ జ్యోతిలో వేయండి. ఆజ్ఞా చక్రములో ఉన్నటువంటి జ్యోతికి మిమ్మల్ని మీరు సమర్పణ చేసుకోండి. మిమ్మల్ని మీరు ట్రాన్స్‌ఫామ్ చేసుకోండి. మీరేం చేయక్కరలేదు ఆ జ్యోతి చేస్తుంది ఆ ట్రాన్స్‌ఫరమేషన్ ప్రాసెస్ అంతా కూడా. మీరు దానికి ఒప్పుకుంటే చాలు. ఇక్కడ ఐదు ఆహుతులు గాయత్రీ మంత్రముతో. కదలకుండా కూర్చోండి.

ఇప్పుడు రెండు ప్రాక్టికల్ టిప్స్ గురించి చర్చించుకుంటాము ఒకటి కల్పవృక్షము, ఒకటి అక్షర న్యాసము. స్టెప్స్ ప్రకారము. ఇంత వరకు థియరీ చదువుకున్నాము మనము. ఇప్పుడు ప్రాక్టికల్స్ నేర్చుకుందాము. ఈ జ్ఞానాన్ని మనము నిత్య జీవితంలో ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకుందాము. పుస్తకాలలో ఉన్నాయి. కల్పవృక్షము అంటే ఏమిటి? కోరికలు తీర్చేటటువంటి చెట్టు. రెండవది అక్షర న్యాసము ప్రాక్టికల్స్. కల్పవృక్షమేమో క్లీం శక్తి, పదార్థవిజ్ఞానము, ఇదేమో హ్రీం శక్తి, మహాసరస్వతి. అక్షరన్యాసము. ఇవి రెండు చాలా ముఖ్యము ఇవి రెండు ఉంటే గాయత్రీ మంత్రము యొక్క శ్రద్ధా, విశ్వాసము మీకు వచ్చేస్తాయి.

---- స్వస్తి ----

<u>గాయత్రి మహావిజ్ఞాన్ 4వ క్లాసు</u>

7-10-2003 సాయంత్రము 6.30 - 8.30

పొద్దున మనం ప్రపంచ నిర్మాణం గురించి చర్చించుకుంటున్నాము. కానీ ఇదంతా చర్చించుకునే ముందు ఒక విశేషమైనటువంటి విషయాన్ని మీరు ఎప్పుడూ మనస్సులో గుర్తుంచుకోండి. ఇప్పుడు మనం చెప్పుకుంటున్న ఈ విషయాలు రాబోయేటటువంటి రోజులలో యూనివర్సిటీ సిలబస్‌లుగా మారతాయి. రాబోయేటటువంటి రోజులలో పిల్లలు ఈ విద్యనే చదువుకోబోతున్నారు. ఈ విద్య బయోకెమిస్ట్రీగా ఈనాడు చెప్పబడుతోంది. బయో అంటే లైఫ్. బయోటెక్నాలజీ అంటే జీవిత విజ్ఞానముగా చెప్పబడుతోంది. ఈ బయోటెక్నాలజీ, జెనెటిక్ ఇంజనీరింగు విద్యగా ఆల్రెడీ ఈ విద్య ప్రపంచములో విశ్వవిద్యాలయాలలో వచ్చేసింది.

రాబోయే పరిస్థితులని ఊహించుకుని, తెలివైన వాళ్లు దానికి అనుగుణ్యంగా తమ జీవితాలని మార్చేసుకుంటారు. ఈ గాయత్రి మహావిజ్ఞాన్ అనే విద్యను జీవన విద్యగా కూడా మీరు అనుకోవచ్చు. జీవించడం ఎలాగా అనేది నేర్పించే విద్య. ఈనాడు మనకి ఉన్న అనేక

పమావ్యలు ఎందుకు వస్తున్నాయి అంటే జీవితం అంటే ఏమిటో మనకి తెలియదు కనుక. రకరకాలైనటువంటి శక్తులు ఉన్నాయి. గెలాక్సీలలోకి వెళ్ళే శక్తి సంపాదించుకుంటున్నారు. అంతర్‌గ్రహ యాత్రకి కావలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పృథ్విని గెలిచారు. నీటిని గెలిచారు. అగ్నిని ఉపయోగించుకోవడం నేర్చుకున్నారు. వాయువుని ఉపయోగించుకోవడం నేర్చుకున్నారు. ఇప్పుడు ఆకాశాన్ని ఉపయోగించుకోవడం లేదు కానీ ఆకాశంలోకి ఎగురుతున్నారు. నేడు పృథ్విని, జలాన్ని, వాయువుని, అగ్నిని ఎలా ఉపయోగించుకుంటున్నామో రాబోయే రోజులలో ఆకాశాన్ని అలా ఉపయోగించుకోబోతున్నాము. అది అర్థం చేసుకోండి.

ఇక్కడ మీరు నేర్చుకుంటున్నది ఆధ్యాత్మికత కాదు. ధర్మము కాదు. మతము కాదు; చాలా స్పష్టంగా మీరది గుర్తుంచుకోవాలి. రాబోయేటటువంటి విద్యను మీరు ముందే నేర్చుకుంటున్నారు. ఏ విద్యని మీరు నేర్చుకుంటున్నారుఅంటే ఆకాశాన్ని ఉపయోగించుకునేటటువంటి విద్య. ఆకాశాన్ని యోగశాస్త్రము "శబ్దము", "ధ్వని" అని చెప్తుంది. ఆకాశము యొక్క తన్మాత్ర, ఆకాశముని మనం ధ్వనితో కొలుస్తాము. ఇంకా కొలవడం చాతకాలేదు. శబ్దముని, ధ్వనిని మీరు అర్థం చేసుకోగలిగితే ఆకాశాన్ని కొలవడమే కాదు, ఆకాశాన్ని మీరు ఉపయోగించుకోగలుగుతారు.

ఈథర్ అనే మాటని న్యూటన్ వాడాడు ఆకాశానికి బదులుగా. సూర్యకిరణాలు, కాంతి యొక్క తరంగాలు ఈథర్ ద్వారా ప్రయాణించి మన దగ్గరకి వస్తాయి అని చెప్పాడు. ఫిజిక్స్ చెప్తుంది ప్రతీ మనిషి నెత్తి మీద ఎన్నో వేల టన్నుల గాలి బరువు ఉంది. మనమది తెలియకుండానే మోస్తూ ఉన్నావు. ఈ ఆకాశంలో ఉన్నటువంటి ఈ బరువుని సంస్కృతములో గురుత్వము, గురువు అని అంటాము. గురువు అంటే బరువు అయినది. "గురుఃబ్రహ్మ గురు విష్ణుః గురుదేవో మహేశ్వర" అనే పదము ఆకాశానికి సంబంధించినటువంటి పదము. ఆకాశాన్ని ఉపయోగించుకునేటటువంటి పదము. ఆకాశము యొక్క లక్షణము సర్వవ్యాపకము. సృష్టి ఉన్నా లేకపోయినా, ఆకాశము ఉంటుంది. మీ లోపలా ఆకాశము ఉంది, మీ బయటా ఆకాశం ఉంది. మీరు కట్టుకునే ఇళ్ళు ఆకాశములో ఉన్నాయి. గురువుని మనం సర్వవ్యాపకుడు అంటాము. ఆ లక్షణము ఆకాశమునకు సరిగ్గా సరిపోతుంది. గురువు సర్వసమర్థుడు అని చెప్పుకుంటాము. ఆకాశము నుంచి మీకు తీసుకోవడం చాతవుతే ఆకాశము నుండి దేన్నయినా మీరు సృష్టించుకోవచ్చు. అన్ని రకాలైనటువంటి శక్తులు ఆకాశంలో ఉన్నాయి. రష్యన్స్ 1972, 73 ప్రాంతాలలో ఒక ప్రయోగం చేసారు. భూమికి ఉండే ఉర్వరా శక్తి ఆకాశం నుండి దిగుతుంది. ఉత్పాదన శక్తి ఏదయితే భూమిలో ఉందో అది ఆకాశమునుండే దిగుతోంది అని వాళ్ళు ప్రూవ్ చేసారు. మీరు భూమిలో విత్తనం నాటి అగ్ని యొక్క మార్గం వల్ల మీరు మీకు కావలసిన ఆహారం పండించుకుంటుంటే, వాటికి కావలసిన నైట్రోజన్‌లాంటి పదార్థాలు ఆకాశము నుంచి భూమి మీదకి దిగుతాయి అని సైన్స్ ఈనాడు ఒప్పుకుంటోంది, ప్రయోగాత్మకంగా చూసిన తరువాత. సైన్స్ ఏం చెప్తుందంటే పృథ్వికి ఉన్న గురుత్వాకర్షణ శక్తిగానీ, భూమిలో ఉన్న ప్రతీ పదార్థము భూమి యొక్క ఉత్తర ధృవం నుంచి వస్తున్నాయి అని. ఉత్తరధృవానికి అంతరిక్షములో వస్తున్నాయి. మనం ఏ విధంగానైతే నోటి ద్వారా ఆహారం స్వీకరించిన తరువాత శరీరం మనకి కావలసిన పదార్థాలు విటమిన్స్, ఎంజైమ్స్, ప్రొటీన్లు లాంటివి, మన శరీరానికి కావలసిన వాటిని లోపలికి తీసుకుని,, అనవసరమైనది ఎలా వదిలేస్తుందో, పృథ్వి కూడా అంతరిక్షములో ఉన్నటువంటి తనకి కావలసినటువంటి పదార్థాలను ఆకర్షించుకుని అనవసరమైనటువంటి పదార్థాలన్నీ దక్షిణ ధృవం నుంచి పంపించేస్తుంది. గురువుకి చెప్పబడిన సర్వసమర్థత అనే లక్షణం ఆకాశానికి వర్తిస్తుంది. అలానే గురువుకి సర్వజ్ఞత్వము ఉంది అంటాము. ఇప్పుడిప్పుడే సైంటిస్టులు ఓ విచిత్రమైనటువంటి ప్రయోగం చేస్తున్నారు. నేను బెనారస్ యూనివర్శిటీలో 1988, 1989 ప్రాంతాలలో రీసెర్చ్ చేస్తున్నప్పుడు ఒక రష్యన్ సైంటిస్ట్ వచ్చాడు. అతను ఒక మాట చెప్పాడు. మనం మాట్లాడిన ప్రతీమాట ఆకాశంలో నిక్షిప్తమై ఉంటుంది. మనం ఉచ్చారణ చేసినటువంటి ఏ మాట కూడా నాశనం కాదు. అందుకే వాక్కుకి ఉపయోగించే దాన్ని అక్షరము అంటాము. అంటే క్షరము కానిది అని. ఆకాశంలో ఉన్న ఆ శబ్దాలను పట్టుకోవడానికి వాళ్ళు టేప్‌రికార్డర్లు పెట్టి ప్రయత్నిస్తున్నారట. అల్లా చేస్తున్నప్పుడు, ఎప్పుడో చనిపోయినటువంటి వాళ్ళ రష్యన్ లీడర్ యొక్క లెక్చర్ వాళ్ళకి వినిపించడం మొదలు పెట్టింది. యాక్సిడెంటల్‌గా వాళ్ళు ఓ క్యాసెట్ పెట్టి రికార్డ్ చేస్తున్నప్పుడు ఇది రికార్డ్ అయ్యింది. మీరు కూడా ఈ ప్రయోగం చేసి చూడవచ్చు. మీలో చాలా మంది ఈ అశరీరవాణిని పట్టుకోవచ్చు. ఒక రోజులో జరగకపోవచ్చు కానీ ఖచ్చితంగా కొంతకాలం పాటు ఈ ప్రయోగం చేస్తే, ఆకాశంలో ఉన్న ఏదో ఒక వాయిస్‌ని పట్టుకుంటారు. అది మీకు ఉపయోగపడుతుందో లేదో నేను చెప్పలేను కానీ, పట్టుకోగలగడం మాత్రం జరుగుతుంది. రాత్రి 11.30 గంటలకి ఖాళీ క్యాసెట్ పెట్టి ఆకాశంలో ఉన్న నిశ్శబ్దాన్ని రికార్డ్ చేయడం మొదలు పెట్టండి. 12.30 గంటలకి ఆపేయండి. మీరేం మాట్లాడవద్దు. ఖచ్చితంగా ఓ 15, 30 రోజులు చేస్తే ఏదో ఒక వాయిస్ దాని మీద రికార్డ్ అవుతుంది. ఈ సైంటిఫిక్ ప్రయోగం గురించి జర్నల్స్‌లో కూడా పడింది. ఇప్పుడు వాళ్ళేమన్నారంటే ఈ ప్రయోగం కనుక సక్సెస్ అయితే శ్రీకృష్ణుడు అర్జునుడికి చెప్పిన భగవద్గీతను కూడా మనం రికార్డ్ చేసుకోవచ్చు అని. ఎప్పుడో మనం మాట్లాడిన మాటలు వినిపిస్తున్నాయి అంటే రేపు మనంమాట్లాడే మాటలు కూడా మనకి వినిపించవచ్చు. అంటే ఆకాశంలో సర్వజ్ఞత్వము కూడా ఉంది అని. ఏదయితే మనం గురుతత్వము అనుకుంటున్నామో అది ఆకాశము యొక్క లక్షణములు, తత్వాలు. అందుకే ఈశ్వరుడిని దిగంబరుడు అంటాము. దిక్కులే బట్టలుగా కలవాడు అని అంటాము, ఆకాశతత్వము.

ఈ ఆకాశతత్వాన్ని ఉపయోగించుకోగలిగే విద్య గాయత్రి మంత్ర విద్య. ఆకాశములో ఉన్నటువంటి సర్వసమర్థత, సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత మీరు ఉపయోగించుకోవాలంటే గాయత్రి మంత్రము కంటే మించినది లేదు. త్రిపదా గాయత్రీ మూడు లోకాలలోనూ ఉన్న గాయత్రి ఈ మూడు లక్షణాలను కలిగి ఉంటుంది.

ప్రకృతిలో మహాసరస్వతి శక్తి అని ఒక శక్తి ఉంది. దానినే జ్ఞానశక్తి అని మనం అంటాము. అదే ఆకాశములో పదార్థము యొక్క శక్తి కూడా ఉంది. దాన్ని మహాకాళీ శక్తి అని చెప్తాము. ఒకవైపు జీవితంఉంది, ఇంకోవైపు పదార్థము ఉంది. జీవితాన్నే మనం శక్తి అని కూడా

అంటాము. లైఫ్ ఈజ్ నథింగ్ బట్ ఎనర్జీ అంటాము. ఈ రెండూ ఎప్పుడైతే కలుస్తాయో మహాలక్ష్మి శక్తి అవుతుంది. జీవితము పదార్థముతో కలిసి ఒక లక్ష్యము వైపుకి వెళుతూ ఉంటుంది. లక్ష్మి అంటే లక్షణములు కలది, లక్ష్యము కలది అని. ఎప్పుడైతే శక్తి పదార్థముతో కలుస్తుందో దాన్ని మీరు ఒక నియమిత దిశ వైపు పంపించగలుగుతారు. దీనినే మనం గాయత్రి యొక్క 3 పాదాలు అంటాము.

తరువాత సైడ్ అంటేత ఈ మూడు శక్తిధారలు ప్రకృతిలో ఉన్నాయి. లైఫ్ - హ్రీం, పదార్థము-క్లీం, ఈ రెండింటి యొక్క కలయిక శ్రీం. ఈ మూడింటిని కలిపి ఉపయోగించుకునే మనుష్యులనే మనం గురువు అంటాము. బిజినెస్‌మెన్స్ ప్రకృతిలో ఉన్న శ్రీం శక్తిని ఉపయోగించుకుంటున్నారు. సైంటిస్టులు క్లీం, పదార్థము యొక్క శక్తిని ఉపయోగించుకుంటున్నారు. జ్ఞానము గురించి మాట్లాడుకునే వాళ్ళు హ్రీం శక్తిని ఉపయోగించుకుంటున్నారు. నేను అధ్యాత్మికత గురించి చెప్పడంలేదు. మన ప్రపంచములో ఉన్నటువంటి ఎడ్యుకేషనలిస్ట్స్, సైంటిస్టులు, బిజినెస్ పీపుల్ గురించి మాట్లాడుతున్నాను. మన జీవితాల మొత్తము కూడా వీటి మీదే కదా ఆధారపడేది. శక్తి గురించి ఎప్పుడైతే మీకు తెలుస్తుంది, అప్పుడే అది ఉపయోగపడుతుంది. విద్యుత్ గురించి తెలుసు కనుక ఉపయోగించుకోగలుగుతున్నారు. ఇది కూడా అంతే.

చైతన్యము మూడు రకాలుగా పని చేస్తూ ఉంటుంది, చైతన్యము అంటే లక్ష్మి, అవి ఇచ్ఛాశక్తిగా, జ్ఞానశక్తిగా, క్రియాశక్తిగా పని చేస్తూ ఉంటాయి. ఈ మూడు శక్తులు కూడా 7 తలాలలో పని చేస్తూఉంటాయి. ఖనిజాలు, వృక్షములు, జంతువులు అనే వాటి గురించి మనకి చాలా స్పష్టమైన అవగాహన ఉంది. ఖనిజ జగత్తులో ఈనాడు పృథ్వీ గ్రహంలో ఉన్న అన్ని ఖనిజాలు సైంటిస్టులకి తెలుసు. 92 రకాలైన మూల మినరల్స్ ఉన్నాయి అన్నారు. ఇంక అవి అయిపోయాయి. అంతకంటే కనుక్కోలేరు. మిగతావి చెప్పేవి అన్నీ కూడా మాన్‌మేడ్ మినరల్స్ తప్ప అంటే వాటి సంయోగం వల్ల వచ్చినవే తప్ప ప్రకృతిలో దొరికే మినరల్స్ ఇంక లేవు. ఇది గాయత్రి మంత్రములోని భూర్. వృక్షజగత్తులో చాలా రకాలైనటువంటి వృక్షాలను ట్రేస్ చేసారు. వాటి యొక్క లక్షణాలను కనుగొన్నారు. వృక్షములను ఉపయోగించుకోవడం ఎలా అనేది ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారు. ఈనాడు వస్తున్నవన్నీ కూడా హెర్బల్ బేస్డ్‌వే. సబ్బుల దగ్గర నుండి మందుల వరకూ కూడా ప్రతిది హెర్బుల యొక్క కలయికే. చేతనత్వములో వస్తున్న మార్పు గురించి చెప్తున్నాను. మన చేతనత్వము ఈనాడు చెట్ల వైపు మళ్లింది. అది మీరు అర్థం చేసుకుంటే భారతీయ చేతనత్వ విజ్ఞానము యొక్క, ఈ గాయత్రి మహావిజ్ఞాన్ యొక్క సైన్స్ మీద మీకు చాలా అవగాహన వస్తుంది కనుక సైంటిఫిక్‌గా గాయత్రిని ఉపయోగించుకోగలరు.

మానవ చేతనత్వము మెల్లి మెల్లిగా ఖనిజ జగత్తునుంచి వృక్షజగత్తు వైపు మళ్లుతోంది అనేది మీకు అర్థం అయితే మీకు ఇంకో విషయం కూడా అర్థం అవుతుంది. చెట్లు ఎప్పుడూ కూడా సూర్యుని వైపే చూస్తాయి అని. ఒక చెట్టు మీద వెలుతురు దూరని ఒక షీట్ వేసి, దానికి కింద వైపున కనుక ఒక చిల్లు పెడితే ఆ చెట్టు ఆ వెలుతురు వచ్చిన వైపే వంగి పెరుగుతుంది. అంటే మీకు తెలిసినా తెలియకపోయినా మీరు సోలార్ ఎనర్జీ వైపే ఆకర్షితులు అవుతున్నారు. తెలిసి ఆకర్షితులు అయితే సైన్స్ అంటాము, తెలియకుండా ఆకర్షితులు అయితే ఏమీ లేదు. ఈ వనమూలికల మీద ఒక విచిత్రమైన ప్రయోగం నేను స్వయంగా చేసాను. 3 ఏళ్ల క్రిందట నాకు డయాబెటిస్ ఉండేది. 75 యూనిట్స్ ఇన్సులిన్, 4 డయానిల్ టాబ్లెట్స్ వేసుకుంటే నాకు ఫాస్టింగ్ సుగర్ 200లో ఉండేది. బెంగుళూరులో ఒక నేచర్‌క్యూర్ హాస్పటల్ ఉంది అంటే వెళ్లాను. అక్కడి డాక్టర్‌కి నేను వాడుతున్నది అదీ అంతా చెప్పాను అదరగొడదామని. అవన్నీ విన్న తరువాత ముందు అవన్నీ తీసి బయట పడేయండి అన్నాడు. సరే చేరిన తరువాత చేసేది ఏముంది, అన్నీ బయట పడేశాను. ఆరోజు నుంచి ఈ రోజు వరకూ నాకు డయాబెటిస్ లేదు. ఏంటి అంటే ఆహారంలో మార్పు. మీరు వండినవి కాకుండా కాయగూరలు తింటే ఆ క్షణము నుంచి మీకు డయాబెటిస్ ఉండదు అని నా స్వీయఅనుభవం. నా స్నేహితుల యొక్క అనుభవం కూడా. కాయగూరలు తింటే మీకు డయాబెటిస్ ఉండదు. కానీ మేము తినలేము మాస్టారు, నేనేం చేయలేను. మీకు డయాబెటిస్ కావాలి అంటే ఉంచుకోండి, పోవాలి అంటే సూర్యుని శక్తిని డైరెక్ట్‌గా ఉపయోగించుకోండి.

హరిద్వార్‌లో గాయత్రి మంత్రము చేసి డయాబెటిస్‌ని తగ్గించుకున్న కొన్ని కేసులని వాళ్లు రికార్డ్ చేసారు. గాయత్రి మంత్రానికి సూర్యుడికి చాలా దగ్గర సంబంధం ఉంది. మీరు ఆకుకూరలు, పండ్లు, అన్‌కుక్డ్ ఫుడ్ తింటున్నారు అంటే డైరెక్ట్‌గా సూర్యశక్తి యొక్క క్యాప్సూల్స్ తింటున్నట్లే. అదీ అర్థం చేసుకోండి. అంచేత ఋషులు కందమూలాలు తినేవారు, ఆకుకూరలు తినేవాళ్లు అంటే గతిలేక కాదు, తినలేక కాదు. అది తింటేనే మీరు సోలార్ ఎనర్జీని ఉపయోగించుకోగలరు. వృక్షములను ఉపయోగించుకోగలిగిన వ్యక్తి ఈ సూర్యశక్తిని ఉపయోగించుకోగలడు. ఋషులు గాయత్రి మంత్రము ద్వారా అడవులలో ఉండి ఆ పనే చేసేవారు. వాళ్లు అడవులలో ఎందుకు ఉన్నారు అంటే చెట్లు ఉంటాయి కనుక. సైన్స్ ఏం చెప్తుందంటే మీరు కనుక ఒక చెట్టుని పెంచగలిగితే సుమారు 60లక్షల ఖరీదు చేసే ఆక్సీజన్‌ని మీరు తయారు చేసుకున్నట్లే సంవత్సరానికి అని చెప్తుంది. ఇది సైంటిఫిక్ డాటా. మామూలు వృక్షాలు కాదు, అశ్వర్థ వృక్షాలు లాంటి పెద్దవి నేను చెప్పేది.

"గయాన్ త్రాయిత్రి ఇతి గాయత్రి" - గాయత్రి అంటే అర్థము ఏమిటంటే ప్రాణములను రక్షించేది అని. ప్రాణాలు ఆక్సీజన్ వల్ల రక్షింపబడతాయి. మన ఋషులు చెప్పిన ఆ సైన్స్ అర్థం చేసుకోండి. మీరు కొంచెం మత్తు వదిలించుకుని, మీరు గాయత్రిని ఈ దృష్టికోణములో చూడగలిగితే, ఉపయోగించుకోగలిగితే మీ కుటుంబము యొక్క జీవితము బాగుపడుతుంది, మీ జీవితమూ బాగుపడుతుంది. దానితో పాటు ప్రపంచము యొక్క భవితవ్యత కూడా బాగుపడుతుంది. కొంచెం మీరు గాయత్రి మీద ఈ విధమైన దృష్టి పెట్టుకోవాలి. "గయాన్ త్రాయిత్రి ఇతి గాయత్రి" - ప్రాణాలను రక్షించేది గాయత్రి. గాయత్రి అంటే మనం చదివే ఓం భూర్భువఃస్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్ అనే మంత్రమే గాయత్రి కాదు. ఇంకా చాలా రకాల గాయత్రిలు ఉన్నాయి. ఇంకా చెప్పుకోదలచుకుంటే

ప్రతి దేవతకి ఓ గాయత్రి మంత్రము ఉంది. కానీ మనం చదివే ఆ గాయత్రి మంత్రానికి సూర్యునితో డైరెక్ట్ లింక్ ఉంది. చాలా దగ్గర సంబంధం ఉంది.

ఇంకో విషయం తెలుసా. మనం సూర్యుడిని సూర్యుడు అనం, సూర్యనారాయణుడు అంటాము. నారాయణ అనే శబ్దములో నారము అంటే నీళ్లు, అయనము అంటే ఇల్లు కలవాడు అని అర్థం. సూర్యశక్తితో పాటు ఎప్పుడైతే జలము కలుస్తుందో లైఫ్ ఆవిర్భవిస్తుంది అని ఈనాటి సైన్స్ చెప్తోంది. సూర్యనారాయణ అనే పేరుతో, సూర్యుడికి అర్ఘ్యం ఇచ్చే పేరుతో, ఈ సైన్స్‌నే మనవాళ్లు ఉపయోగించుకునే వాళ్లము ఒకప్పుడు సంధ్యావందనము అనే ఒక కర్మకాండ ద్వారా. ఇప్పుడు కర్మకాండ మాత్రమే మిగిలిపోయింది తప్ప, దాని వెనకాతల ఉన్న సైన్స్ పోయింది. ఆ సైన్స్ మళ్లీ మనం రివైవ్ చేసుకోవాలి.

అంటే ఎప్పుడైతే సూర్యశక్తి, జలము కలుస్తాయో ప్రాణశక్తి ఉద్భవిస్తుంది అని అర్థం చేసుకోండి. అందువల్లే మనం ఏ ఫంక్షన్స్ జరుపుకున్నా కలశస్థాపన చేస్తాము, దీపం వెలిగించుకుంటాము. ఈ రెండూ ఉండాలి ఏ ఆధ్యాత్మిక ఫంక్షన్ అయినా.

మానవజాతి చేతనత్వము వృక్షజగత్తుకి వచ్చాక తరువాత జంతుజగత్తు. జంతువులలో చాలా గొప్ప జంతువు మనిషి. మాన్ ఈజ్ ఏ సోషల్ యానిమల్. "జంతూనాం నరజన్మ దుర్లభం" అన్నారు. మానవులకి, జంతువులకి తేడా ఏమిటంటే వాక్‌శక్తి. మాటల ద్వారా తన భావాన్ని, జ్ఞానాన్ని ఎదుటి వాళ్లు ఏమీ కష్టపడకుండా అందచేయగలిగే శక్తి ఒక్క మానవుడికే ఉంది. ఒకడు మాట్లాడుతూ ఉంటాడు, మిగిలా వాళ్లు విని వాడు రకరకాల ప్రయోగాలు చేసి తెలుసుకున్న జ్ఞానాన్ని మాటల ద్వారా వీళ్లందరూ నేర్చేసుకుంటారు. కాలేజీలలో జరిగేది అదే కదా. మనకి అది చాలా సులభంగా జరిగిపోతోంది కనుక, అందరమూ అదే స్థితిలో ఉన్నాము కనుక అది అద్భుతమైనది కాకుండా పోయింది మనకి, లేకపోతే అది మానవజాతికి ఉన్న ఎంతో గొప్పదైన శక్తి.

ఆ శక్తి మనకి దేని ద్వారా వస్తోంది అంటే ఆకాశము ద్వారా వస్తోంది. ఆకాశము యొక్క లక్షణము వాక్కు. అంచేత మన ఋగ్వేదము ఏం చెప్తుంది అంటే "ఋచో అక్షరే పరమేవ్యోమన్ యస్మిన్ దేవా అధి విశ్వే నిషేదుః యస్తన్న వేదా కిం ఋచా కరిష్యతి య ఇత్తద్విదుః త ఇమే సమాసతే" - "ఈ ఆకాశంలో నాశరహితమైనటువంటి అనేక దివ్య శక్తులు ఉన్నాయి. ఈ దేవతాశక్తులన్నీ కూడా ఆకాశములోనే ఉన్నాయి." ఇక్కడ దేవతా శక్తులు అంటే ఈ ప్రాకృతిక శక్తులు అని అర్థం చేసుకోండి. వాయుదేవుడు, వరుణ దేవుడు, అగ్నిదేవుడు అలా అన్నమాట. దేవుడు అంటే ప్రకృతి యొక్క ప్రాకృతిక శక్తి. " ఆ ఆకాశంలో అనేకానేక దేవతాశక్తులు, ప్రాకృతిక శక్తులూ ఉన్నాయి. "యస్తన్న వేదా కిం ఋచా కరిష్యతి య యేవం విదుః సయితే సమాసతే" - నీకది తెలియకపోతే నన్నేం చేయమంటావు.

విద్యుత్ శక్తి ఎప్పుడూ ఉంది. నీకు తెలియకపోతే నన్ను ఏం చేయమంటావు. మెరుపులు మెరిసినప్పుడు వచ్చేది విద్యుత్తే కదా. అది భూమి ఉన్నప్పటి నుంచి ఉంది, కానీ అది మనం ఈ మధ్యే ఓ 100 ఏళ్ల క్రితం పట్టుకున్నాము. దాంతో ఎన్ని మాజిక్‌లు జరుగుతున్నాయో మీకు తెలును కదా. అంటే ఇది పట్టుకోనప్పుడు కూడా ఆకాశంలో విద్యుత్ లేదా. ఉంది కానీ మనం పట్టుకోలేదు. "య యేవం విదుః సయితే సమాసతే" -ఎవడికయితే ఇది తెలుస్తుందో వాడు దాన్ని ఉపయోగించుకోగలుగుతాడు.

అంచేత ఈ గాయత్రి మంత్రము మన శరీరంలో ఉన్నటువంటి 24 శక్తులని యాక్టివేట్ చేస్తుంది. దాన్నే అక్షరన్యాసము అంటాము. ఓం భూర్ భువః స్వ అనే అక్షరాలు శిరస్సు పై భాగంలో ఉంటాయి. తత్ - కనుబొమ్మల మధ్య, స-ఎడమ కన్ను, వి-కుడి కన్ను, తుః-ఎడమ చెవి, స-కుడి చెవి, రె-నాసిక, ణ్యం - పెదవులు. తత్సవితుర్వరేణ్యం అనే మాట మీరు ఎప్పుడైతే అంటారో మొత్తం మీ ఫేస్‌లో ఉన్నటువంటి అన్ని రకాల సెంటర్స్ యాక్టివేట్ అవుతాయి.

భర్గో - గొంతు, దే - కుడి భుజము, వ - ఎడమ భుజము, స్య - హార్ట్ సెంటర్, ధీ - లివర్, మ-స్ప్లీన్, హి - బొడ్డు, అలానే మిగితావి మీ శరీరంలో మిగితా భాగాలలో ఉంటాయి. అక్షరన్యాసము అనే ఈ బొమ్మలో అవన్నీ చూపించారు.

కానీ ఆ శక్తి మీ శరీరంలో ప్రవేశించాలి అంటే ఆ శక్తి ప్రకంపనానికి అనుకూలమైన బిందువు మీ శరీరంలో ఉండాలి. లేకపోతే ఆ శక్తిని మీరు పట్టుకోలేరు. ప్రకృతిలో ఉన్నటువంటి 24 శక్తులు, ఈ బొమ్మలో సూచించిన విధంగా ఆయా పార్టులలో మన శరీరానికి అనుగుణ్యంగా స్పందిస్తూ ఉంటాయి.

టోనీనాడర్ అనేటటువంటి ఒకాయన జర్మన్‌లో న్యూరాలజిస్ట్, పెద్ద డాక్టర్. ఆయన హాలీవుడ్ పీపుల్ చాలా మందికి డాక్టర్ కూడా. ఆయన మహర్షి మహేశ్ యోగి శిష్యులు. ట్రాన్స్‌డెంటల్ మెడిటేషన్ గత 20 ఏళ్లుగా చేస్తున్నాడాయన. ఆయన ఒక విచిత్రమైన డిస్కవరీ చేసాడు మానవ శరీరం గురించి 4 ఏళ్ల క్రిందట. ఆ చేసిన డిస్కవరీకి ఆయనని జర్మన్ గవర్నమెంట్ బంగారంతో తూచింది.

ఆయన కనిపెట్టినది ఏమిటంటే మానవ శరీరము ఋగ్వేద మంత్రాలతో కంట్రోల్ చేయబడుతుంది అని ఆయన ప్రూవ్ చేసాడు సైంటిఫిక్‌గా. అంత గొప్ప విషయము ఒక విదేశీయుడు, విదేశాలలో కనిపెట్టి, అది కనిపెట్టినందుకు ఆయనని ఆ గవర్నమెంటు బంగారంతో తూస్తే, మనమేమో అంత అద్భుతమైన వేదాల గురించి పట్టించుకోము. దురదృష్టవశాత్తు మనం కళ్లు మూసుకున్నాము. కానీ మనం కళ్లు మూసుకున్నంత మాత్రానా ప్రపంచములో ప్రగతి ఆగదు. గాయత్రిని వేదమాత అంటాము. వేదాలతో నిర్మించినటువంటి ఈ శరీరానికి తల్లి ఎవరు అంటే గాయత్రి. అందుకని గాయత్రి మాత అంటాము. దాని వెనకాతల ఉన్న సైన్స్ అది. ఋగ్వేదములో ఉన్నటువంటి 191 మండలాలలో మన శిరస్సు నుంచి, పాదాల వరకూ ఏ పార్టు ఎలా వైబ్రేట్ అవుతున్నాయో ఆయన సైంటిఫిక్‌గా ప్రూఫ్ చేసి ఒక పుస్తకం పబ్లిష్ చేసాడు. "హ్యూమన్ ఫిజియాలజీ" దాని పేరు. అందులో చిత్రాలతో సహా ఇచ్చారు. మన శరీరాన్ని ఆపరేషన్ చేస్తే అన్ని దేవతా స్వరూపాలు అలాగే కనిపిస్తాయి. మీ శరీరాన్ని కోసి ఆయా దేవతా స్వరూపాలు మీ శరీరంలో ఎక్కడ ఉన్నాయో చూపిస్తాడు ఆయన. దాని గురించి నేను ఇప్పుడు చెప్పుకోవడానికి సమయం లేదు కానీ, మీకు ఇంట్రస్ట్ ఉండి, గాయత్రిని రెగ్యులర్‌గా చేస్తూ, దాని మీద

చెప్పండి అని నన్ను పిలిస్తే ఎగిరి గంతేసి మరీ వస్తాను నేను. ఎంచేతంటే మీకు వినాలనే ఇంట్రస్టు లేకపోతే నేను చెప్పలేను.

కానీ "అక్షరన్యాసము"ని మాత్రము చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. ఎక్కడెక్కడ ఈ శబ్ద ఉచ్చారణ జరుగుతోందో, అప్పుడు మీ శరీరంలో ఒక విశిష్టమైన భాగము స్పందిస్తుంది. దాన్ని గమనించాలి మీరు.

మానవ శరీరం యొక్క పరాకాష్ఠ ఏమిటంటే దేవతలందరూ అందులో ఉన్నారు. అది సైంటిఫిక్‌గా టానీనాదర్ అనే డాక్టర్ నిరూపించాడు. గాయత్రి మంత్రాన్ని కనుక మీ పిల్లల చేత చేయించగలిగితే ఈనాడు సైంటిఫిక్ వరల్డ్‌లో హైయ్యస్ట్ స్థాయికి ఎదుగుతారు. అది మనం వదిలేసుకుని ఈ పిచ్చి ఎడ్యుకేషన్‌ని పట్టుకుని వేలాడుతున్నాము. చదవండి ఇది కూడా, అది లేకపోతే మనం బతకడమే కష్టం అయిపోతుంది. కానీ ఇది చదువుకుంటూ రోజుకి 2, 3 గంటలు అయినా మీరు కష్టపడగలుగుతే ప్రపంచమే మారిపోతుంది.

దీని తరువాత భువర్లోకం యొక్క స్థలం వస్తుంది. ఎక్కడ వస్తుంది? మీ చేతనత్వములో ఒక స్థలం వస్తుంది. కొంచెం సూర్యుడికి దానికి స్పందించి, ఆహారంలో మార్పులు చేసుకోగలిగితే భువర్లోకానికి స్పందిస్తాము. వాక్‌శక్తిని ఉపయోగించుకోగలిగితే స్వః శక్తిని ఉపయోగించుకోగలము. వాక్‌శక్తి అంటే నువ్వు ఏదంటే అది జరిగిపోవాలి. షిరిడి సాయి వర్షం కురవాలి అంటే వర్షం కురుస్తుంది. వద్దు అంటే ఆగిపోతుంది. వాళ్ళు వాక్‌శక్తిని ఉపయోగించుకుని చేసారు. దీని తరువాత వచ్చే శక్తి మహాఃశక్తి. అందుకే మహానుభావులు అంటాము. ఈ మహః అనేటటువంటిది సమత్వము యొక్క పాయింట్. ఒకవైపు ఖనిజ, వృక్ష, జంతు, (భూః భువః స్వః) ఉంటే రెండవ వైపు సూపర్‌మాన్1, సూపర్‌మాన్ స్టేజి2, సూపర్‌మాన్ స్టేజి3 ఉంటాయి. దాన్నే మనం జనః, తపః సత్యం అంటాము. రెండింటికీ మధ్యలో మహః ఉంటుంది. దాన్ని సమాధి అన్నారు. సమాధి స్థితిలో మహాత్ములు ఉంటారు. సమత్వస్థితి అంటే అటు నువ్వు వ్యక్తివి కాదు, అటు దేవుడివి కాదు. రెండింటికి మధ్యనుంటావు. ఎటు కాలు పెడితే అటు వెళతావు, అవసరాన్ని బట్టి ఎప్పుడు, ఎటు కావాలి అంటే అప్పుడు అటు వెళ్లగలవు. ఈ సమాధి స్థితికి వెళ్లడమే గాయత్రి యొక్క ఉద్దేశ్యము. అటువైపు మొదటిది జనః అంటే మనుష్యులు. వాళ్ల వాక్‌శక్తి ద్వారా మనుష్యులని కంట్రోల్ చేస్తారు. పొలిటీషియన్స్, మాస్‌ని కంట్రోల్ చేసేవాళ్లు జనః స్టేట్‌లోకి వెళుతున్నవాళ్లు. మీరు అధ్యాత్మికతలో ఆలోచించకుండా, భౌతికతలంలో ఆలోచించుకుంటే ఈ పొలిటీషిన్స్ వెనకాతలే జనాలందరూ ఉన్నారు.

దాని తరువాత తపః. మనుష్యులని డబ్బు ఇంకా బాగా కంట్రోల్ చేయగలదు. అది ఇంకా హైయ్యర్ ప్లేన్. అంచేత సంపద గలిగిన వారంతా తపః తలంలో ఉంటారు. అంచేత ఈ లోకాలన్నీ ఎక్కడో ఉన్నాయి అనుకోకండి. ఇక్కడే మన మధ్యలోనే ఈ శక్తులు ఉపయోగించుకునే వారు ఉన్నారు. వాళ్లకి మనం వేరే పేరు పెడతాము. ఈనాటి కాలంలో వాళ్లని పొలిటీషిన్స్ అంటాము, సక్సెస్ బిజినెస్ పీపుల్ అంటాము. దీని తరువాత లాస్ట్ స్టేజ్ అయిన సత్యం అనేటటువంటిది ప్రపంచములో ఇంకా అవతరించ లేదు. ఇప్పుడు నేను చెప్పినదంతా కూడా గాయత్రి మహావిజ్ఞాన్ పేజి నెం. 13లో ఉన్నాయి.

తరువాతి సైడ్ :

పుస్తకంలో చూడండి, తీయండి పుస్తకాలు బయటకి. అంత గొప్పదైన విషయాలు మీరు చదివి అర్థం చేసుకుంటే మీ జీవితాలు మారిపోతాయి. హ్రీం, శ్రీం, క్లీం అనే మూడు సత్వరజస్తమములైన మూడు పాయలుగా పారుతుంది. తరువాత అది అనేక ప్రవాహములుగా మారి బీజమంత్రాలు అనే పేరుతో పిలవబడతాయి. ఆ బీజ మంత్రాలే ఈ అక్షరన్యాసము. ప్రతీ అక్షరమూ కూడా ఒక సీడ్, విత్తనము. ఆ విత్తనము ఏమి చేస్తుందంటే మీ శరీరములో ఉన్నటువంటి అనేక శక్తులని బయటకి తీసుకువస్తుంది. దాం తరువాత పేజి 15 చూడండి. ఒక టేబిల్ ఉంది అక్కడ. ఈ టేబిల్‌లో అక్షరము అంటే గుర్తుంచుకోండి, ప్రకృతిలో ఉన్నటువంటి నిరంతరముగా, శాశ్వతముగా సనాతనముగా, నిత్యనూతనంగా ఉండేటటువంటి శక్తి. అది ఎప్పుడూ ఉంటుంది అక్కడ. క్షరము కానిది, నాశనము కానటువంటి శక్తి. ధానికి స్పందించేటటువంటి ఒక బాడీ పార్టు ఉంది. దాన్ని గ్రంధులు అంటాము మనం. ప్రకృతిలోని శక్తి దానికి అనుగుణ్యముగా మన శరీరములో ఉన్నటువంటి గ్రంధి స్పందించగలిగితే, మీలో ఆవిర్భవించబోయే శక్తి తరువాతి కాలమ్‌లో ఇచ్చారు. గాయత్రి మంత్రములోని 21, 22, 23, 24వ అక్షరాలు - ప్రచోదయాత్ అని ఎప్పుడైతే మీరు అంటారో మీలో ఉత్పత్తి అయ్యేటటువంటి గుణములు చూడండి. ధర్మము, సాహసము, వివేకము, సేవ. ఈ నాలుగు ఉంటే మీలో అద్భుతమైన వ్యక్తులుగా మారతారు మీరు. కేవలం వాక్కు యొక్క ఉచ్చారణతో మీరు మారుతారు అంటే నమ్మరు కానీ మీరు క్లాసురూములో ఇంజనీరింగ్ గురించి వింటే ఇంజనీరు అయిపోతారు అంటే మీరు ఒప్పుకుంటున్నారుగా. అవడం లేదా మీరు. వాక్కే కదా అక్కడ ఉన్నది కూడా. అది మీరు, ఆ మానసిక స్థితి రావాలి మీకు. అప్పుడు ఈ మంత్రాలు మీకు పలకడం మొదలు పెడతాయి. మీరు ఉత్తినే నోటితో గాయత్రి మంత్రము అంటే మీ శరీరంలోని ఆ సెంటర్స్ స్పందిస్తాయి కానీ ఫలితాలు రావు. ఎలా? కాలేజిలో లెక్చరర్ పాఠం చెప్తున్నాడు. స్టూడెంట్‌కి వినిపిస్తూనే ఉంటుంది, చెవిటివాడు కాదు కాబట్టి, కానీ వాడి మనస్సు అక్కడ లేకపోతే ఆ పాఠం వాడికి వినబడుతున్నా, మనస్సు ఎప్పుడైతే లెక్చరర్ యొక్క వాక్కుతో సంయోజన చెందలేదో విషయం అవగాహనకి రాదు.

మనం చేసే తప్పు అది. గాయత్రి మంత్రాన్ని ఉచ్చారణ చేస్తున్నప్పుడు ఇన్ని రకాలైనటువంటి శక్తి మీలో ఆవిర్భవిస్తోంది అనేటటువంటి చేతనత్వము మీలో ఉంటే ఖచ్చితంగా మీలో ఆ శక్తి ఆవిర్భవిస్తుంది. నా జీవితంలో నేను చూసాను, అసంభవమైనటువంటి మిరకిల్స్ ఎన్నో చూసాను నేను. పిల్లలు లేని వాళ్లకి పిల్లలు పుట్టారు, అతి ప్రమాదకరమైన రోగాల నుండి బయట పడ్డవాళ్లు ఉన్నారు. ఇంక జీవితం సర్వనాశనం అయిపోయింది అన్నవాళ్లు కూడా బయటపడ్డారు. ఇది ఎందుకు చెప్తున్నానంటే నేను చేయగలిగాను ఈ మంత్రముతో. మరి నేను చేయగలిగితే మీరెందుకు చేయలేరు? కానీ ఒక రోజులో వస్తుందని మాత్రం అనుకోకండి. ఒక సంవత్సరం పాటు రోజుకి 2 గంటలు మీరు ఇచ్చి చూడండి. 2 ఏళ్ల తరువాత ఇందులో చెప్పబడిన సత్ఫలితాలు మీకు లభించకపోతే ఈ పుస్తకాలు అన్నీ గంగలో పారేద్దాము.

కావలసినంత టైమ్ వృధా చేసుకుంటాము కదా. న్యూస్‌పేపర్, టి.వి. చూడడం మానేస్తే 2 గంటల కంటే ఎక్కువ సమయం మిగులుతుంది మీకు. ఆ శక్తి సంపాదించుకున్న వాళ్లు చెప్తున్నారు, మేము ఇలా చేయడం వల్ల ఈ స్థితికి వచ్చాము అని. కాదండి మేము చెయ్యము అంటే మీకా శక్తి అక్కరలేదు అని అర్థం. అక్కర్లేదు అన్నవాడికి ఎవడూ ఏమీ చేయలేడు. గుర్రాన్ని నది వరకూ తీసుకుని వెళ్లగలం కానీ దాని చేత నీళ్లు మనం తాగించలేము. ఎందుకు ఇది చెప్తున్నాను? పరాక్రమము, సఫలత, రక్షణ, పోషణ, కళ్యాణము, యోగము, ప్రేమ, ధనము, తేజస్సు, రక్షాబుద్ధి, ఆత్మనిగ్రహము, ఇంద్రియ నిగ్రహము, నిష్ఠ, జ్ఞాపకశక్తి, సంకల్పక శక్తి, ప్రాణము, సంయమనము, తపస్సు, దూరదర్శనము , జాగృతి, ఉత్పాదన శక్తి, రసయుక్తమగుట, శోభ, ఆదర్శము, సాహసము, వివేకము, సేవ - ఈ శక్తులన్నీ కూడా గాయత్రి మంత్ర ఉచ్ఛారణతో జరుగుతాయి. అందుకని ఈ క్లాసు మొదలు పెట్టే ముందు ఖచ్చితంగా గాయత్రి చేసుకోండి. మీరు దానికి స్పందించడం మొదలు పెడతారు మెల్లి మెల్లిగా. ఎంత తొందరగా వస్తుంది ఫలితం? "తీవ్రసంవేగానాం ఆసన్నః" అంటాడు పతంజలి. మీకు తీవ్రమైన ఆ యావ ఉంటే ఈ క్షణంలోనే ఆ ఫలితం మీకు వస్తుంది. ఎప్పుడో కాదు. మరి మాకు వస్తుందా? సంవత్సరాల బట్టీ చేస్తున్న వాళ్లు ఉన్నారు, ఒక సంవత్సరంలోనే పరీక్ష పాస్ అయిన వాళ్లూ ఉన్నారు. మహారాజపోషకులు ఉన్నారు. మహారాజపోషకులు ఉన్నారు కనుక ఒక సంవత్సరంలో పూర్తవదు అనలేము, ఒక సంవత్సరములో పూర్తి చేసుకున్నారు కనుక మహారాజపోషకులు లేరు అనలేము. గాయత్రి విద్యకి అదే వర్తిస్తుంది, "సైన్స్ గాట్ ఇట్స్ ఓన్ లిమిటేషన్స్". దేని మీద? మన యొక్క ఆర్తి మీద. మనకి ఆర్తి ఎక్కువగా ఉండి ఎక్కువ కష్టపడగలిగితే తొందరగా ఫలితాలు వస్తాయి. ఆర్తి లేదు మెల్లిగా ఫలితాలు వస్తాయి.

తరువాతి స్లైడ్ : నేడు విజ్ఞానము పదార్థ శక్తిని ఉపయోగించుకోవడానికి అన్ని రకాలైనటువంటి ప్రయత్నాలు చేసి ఓ విచిత్రమైనటువంటి నిర్ణయానికి వచ్చింది. ఏంటి ఆ నిర్ణయము? అసలు పదార్థమన్నదే లేదు అనే నిర్ణయానికి వచ్చింది. ఎలా? కొంచెం సైన్స్ తెలిసి ఉన్నవాళ్లకి, ఆటమ్ గురించి తెలిసి ఉన్న వాళ్లకి ఏం తెలుస్తుంది అంటే పరమాణువు అంటే ఖాళీ ప్రదేశము. ఎలక్ట్రాన్స్ ఎక్కడో తిరుగుతూ ఉంటాయి, న్యూక్లియస్ ఎక్కడో ఉంటుంది, మధ్య అంతా ఖాళీ ప్రదేశమే. ఎంత ఖాళీ ప్రదేశము పరమాణువులో ఉంటుంది అంటే పరమాణువు యొక్క న్యూక్లియస్ ఒక సెంటీమీటర్ అనుకుంటే ఎలక్ట్రాన్ 10 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఈ మధ్యన అంతా ఖాళీయే. మన శరీరం పరమాణు నిర్మితం కనుక మన శరీరాన్ని కనుక ఆ ఖాళీ అంతా తీసేసి కంప్రెస్ చేసేయగలుగుతే సైంటిస్టులు ఏం చెప్తున్నారు అంటే ఒక అగ్గిపుల్ల మీద ఉండే మందు సైజులో 20వేల శరీరాలు పడతాయి. మన శరీరంలో అంత ఖాళీ ఉంది. చూడడానికి ఇంత శరీరం కనపడుతుంది కానీ నిజానికి పరమాణు నిర్మితము అయిన మన శరీరాలన్నీ శూన్యమే.

అంచేత సైంటిస్టులు ఏం చెప్తున్నారు అంటే ఈ ఖాళీగా ఉన్నటువంటి ప్రదేశములో పరమాణుశక్తి ఉంది అని చెప్తున్నారు. అదే అటామిక్ ఎనర్జీ అంటే. దీన్ని కొంచెం రివర్స్ చేసి చూడండి ఏమవుతుందో. పరమాణువులలో ఉన్న శక్తి పరమాణువులో లేదు, పరమాణువు మధ్యలో ఉన్నటువంటి శూన్యములో ఉంది. సర్వసమర్థత, ఆధ్యాత్మికత అది చెప్తోంది. చూసే దృష్టికోణమే. అటామిక్ ఎనర్జీ అని సైంటిస్టులు ఏం చెప్తున్నారో యాక్చువల్‌గా అది అటామిక్ ఎనర్జీ కాదు, శూన్య ప్రదేశము యొక్క శక్తి. ఈ విషయాన్ని మన ఆధ్యాత్మికవేత్తలు చెప్పారు.

ఇక్కడ ఖాళీ ప్రదేశము అంటే ఆకాశమే కదా. ఆకాశము యొక్క లక్షణము ఏమిటి? శబ్దము కదా. అంచేత సృష్టి అంతా కూడా శబ్దము ద్వారా ఉత్పత్తి అయ్యింది, శబ్దబ్రహ్మ అని అంటారు. అది మన భారతీయ ఆధ్యాత్మికవేత్తల యొక్క రహస్యము. విద్యుత్ శక్తి గొప్పది కాదు, కాంతి శక్తి గొప్పది కాదు, అయిస్కాంతశక్తి గొప్పది కాదు, వేడి శక్తి గొప్పది కాదు, ఈ శక్తులన్నింటికీ మూలమైన శక్తి శబ్దము యొక్క శక్తి. ఆ శబ్దము 3 రకాలుగా పని చేస్తుంది అని చెప్పారు. గాయత్రిని 3లక్షణాలు కలిగియుంటుంది అంటాము. సరస్వతి, కాళి, లక్ష్మి. దాన్నే మనం హ్రీం, క్లీం, శ్రీం అని చెప్పుకున్నాము ఇందాక. ఈ శబ్దము యొక్క ఈ శక్తిని మనం ఎలా ఉపయోగించుకోవాలో కనుక మనం అర్థం చేసుకోగలిగితే అటామిక్ ఎనర్జీ కంటే కూడా చాలా అద్భుతమైనటువంటి శక్తి మన చేతిలోకి వస్తుంది అని గాయత్రి మహామంత్రము చెప్తోంది మనకి.

తరువాతి స్లైడ్ : ఇది కొంచెం జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మొత్తము ఆధ్యాత్మికవిజ్ఞానము ఈ ఒక్క ట్రాన్స్‌పరెన్సీలో ఉంది. నాలిక మూడు రకాలుగా పని చేస్తుంది. 1)భౌతికంగా రుచి గురించి తెలుపుతుంది. - మనం తీసుకునే ఆహారం ఏ రుచిలో ఉందో, ఎలా ఉందో మనకి తెలుపుతుంది. 2)సూక్ష్మ జగత్తులోకి కనుక వెళ్లగలిగితే మాటలను వాక్కుద్వారా మనం ఉచ్ఛారణ చేయగలుగుతాము. కానీ ఈ వాక్కుకి ఇంకొక శక్తి ఉంది. 3) అది ఋషులు పట్టుకున్నారు. మనకి ఇంకా అర్థం కాలేదు. అది ఏమిటి అంటే చేతనత్వాన్ని మారుస్తుంది. అది అజ్ఞానిని, జ్ఞానిని చేయగలదు. శక్తిలేని వాళ్లకి శక్తిని ఇవ్వగలదు. లేమి ఉన్నవాడికి ధనము ఇవ్వగలదు. కారణజగత్తు అంటాము దాన్ని. ఆధ్యాత్మిక జగత్తులో 3 లెవల్స్ ఉన్నాయి. స్థూల, సూక్ష్మ, కారణ తలాలు అంటాము వాటిని. వాక్‌శక్తి యొక్క స్థూలస్వరూపము ఏమిటంటే నాలిక యొక్క స్థూలస్వరూపం ఏమిటి అంటే దాంతో రుచి తెలుస్తుంది మనకి. నాలిక యొక్క సూక్ష్మ రూపం ఏమిటి అంటే వాక్కు, మాటలు. కానీ ఈ నాలిక వాక్కే కాదు, మీ చేతనత్వాన్ని మార్చగలదు. రామా, రామా, రామా అనుకుంటూ ఉంటే ఒక క్రూరుడైనటువంటి, అజ్ఞాని అయినటువంటి ఒకడు వాల్మీకిగా మారిపోయాడు. ఇది కారణశరీరము యొక్క ఎఫెక్ట్. కాజల్ ప్లేన్. అంత కాజ్. మీ జీవితాలను మార్చేస్తుంది ఈ మంత్రోచ్ఛారణ. అంచేత రామ, కృష్ణ లాంటి అనేక భగవన్నామాలు మీ చేతనత్వములో అద్భుతమైనటువంటి శాంతిని, ధనాన్ని, సంపదని తెస్తుంది. మరి మేం అంటున్నాం మాస్టారు, రామా, కృష్ణా అని కానీ మాకేం రావడం లేదు. ఓ చిన్న ధారగా నీళ్లు పడుతున్నాము ఒక కుండలో. కానీ దాని కిందన పెద్ద రంధ్రము చేసాము మనం. ఏమవుతుంది? పాత్ర ఎప్పుడైనా నిండుతుందా అసలు. ఎప్పుడో ఒకసారి రామా, కృష్ణా అంటాము నోటితో. తరువాత ఏమంటాము? రాదు ఫలితం. ఎవడేం చేస్తాడు. శుద్ధము లేదు, ప్యూరిటీ లేదు.

నేను పి.హెచ్.డి. చేస్తున్నప్పుడు ఉప్పు, నీరు ఉపయోగించుకున్నాను. అప్పుడు కిలో అర్ధరూపాయి ఉండేది నేను రీసెర్చి చేస్తున్న కాలంలో. సైంటిఫిక్ రీసెర్చికి నేను ఉపయోగించేటటువంటి ఉప్పు ఆ రోజులలో కిలో రెండు రూపాయలు. ప్యూరిఫైడ్ ఉప్పు. అది కూడా 100 శాతం ప్యూరిఫైడ్ ఉప్పు కాదు. 99.8 శాతం ప్యూర్ అంతే. ఎందుకు ఇది చెప్తున్నాను అంటే మీ వాక్కు ఫలించాలి అంటే మీ మంత్రాలు ఫలించాలి అంటే మీ నాలిక ప్యూరిఫై అవ్వాలి. అది ఎందుకో మనకి తెలియదు. మీరు వాక్కు ఉపయోగిస్తున్నప్పుడు మీరు ఏ విధమైనటువంటి మాటలు వాడుతున్నారో ఆ విధమైనటువంటి సంస్కారాలు మీ మనస్సులలో ఖచ్చితంగా పడతాయి. మర్చిపోయాం మనం అది. అనవసరమైనటువంటి మాటలు మాట్లాడతాము. జోక్స్‌లాగా వేసుకునేటటువంటి మాటలు ఖచ్చితంగా చాలా అనవ్యాకరంగా ఉంటాయి. అదేమి ఆనందమో తెలియదు. ఉదాహరణ ఇవ్వను నేను, ఎందుకంటే ఏదయితే వద్దని నేను చెప్తున్నానో అదే ఉదాహరణకోసం అవి నేను అంటే ఎట్లా? వాక్కుని తప్పుగా ఉపయోగించుకుంటాము మనం.

పైథాగరస్ అనేటటువంటి ఒక యోగి భారతదేశములో ఆధ్యాత్మికతను నేర్చుకుని గ్రీకులో ఓ సైంటిఫిక్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ స్పిరిట్యువలిజమ్ పెట్టాడు. దానిని పైథాగరస్ ఎకాడమీ అంటాము. అందులో జాయిన్ అవడానికి ఆయన ఒక కండీషన్ పెట్టాడు. పైథాగరస్ పెట్టిన కండీషన్ మీకు వర్తింపచేస్తే, లేకపోతే నాకు నేను వర్తింపచేసుకుంటే అసలు మనం ఇది చదువుకోలేమేమో అనిపిస్తుంది. "ఆధ్యాత్మికతను నేర్చుకోవడానికి నా దగ్గరకి వచ్చే వాళ్లు 12 ఏళ్ల పాటు మౌనంగా ఉండాలి. దాని తరువాతే నా ఎకాడమీలోకి రండి." అదీ కండీషన్ ఆయన పెట్టింది. ప్యూరిఫై కాకుండా శక్తి మీకు ఎక్కడ నుండి వస్తుందని మీ ఉద్దేశ్యం. నాలుకని మనం చాలా దురుపయోగం చేస్తున్నాం, భౌతికంగా కూడా. సూక్ష్మజగత్తు వదిలేయండి. భౌతికంగా కూడా మనం తినకూడని పదార్థాలు మనం తింటున్నాము. అనారోగ్యకరమైనటువంటి పదార్థాలు తింటున్నాము. వాక్ ఉచ్చారణ చాలా ప్రమాదకరంగా వాడుతున్నాము. ఇంక కారణ జగత్తులో మీరు చేసిన ఉచ్చారణలు ఏం చేస్తాయి?

ఇంటర్‌నెట్‌లో శ్వాలాకూల్ అనేటటువంటి మహర్షి రాసినటువంటి 24 పుస్తకాలు ఉన్నాయి. అందులో సోల్ అండ్ ఇట్స్ మెకానిజమ్ అనేది ఒకటి క్లుప్తంగా మీకు అందించాను. రెండవది ఎక్స్‌టర్నలైజేషన్ ఆఫ్ హైరార్కి అనే పుస్తకాన్ని ఇవాళే ఫైనలైజ్ చేసాను నేను. అందులో ఓ అద్భుతమైనటువంటి మాట వాడతాడు. మొదటి ప్రపంచయుద్ధములో కానీ, రెండవ ప్రపంచయుద్ధములో కానీ ఈనాడు ప్రపంచములో జరుగుతున్నటువంటి యుద్ధాలన్నింటికీ కారణం ఏమిటి అంటే వాక్‌శక్తి యొక్క దురుపయోగమే తప్ప ప్రారబ్ధము కాదు. నిరూపిస్తాడు అందులో ఆయన. అర్థం చేసుకోండి. ఇంకా మాట్లాడితే మహాభారతం కూడా అందువల్లే జరిగిందిగా. ద్రౌపది యొక్క ఆపృతమైన వాక్కుతోనే కదా మహాభారతం ప్రారంభం అయ్యింది అంటాము. అంచేత ఈ మహామహా యుద్ధాలుకూడా వాక్‌శక్తి ఫలితాలే. అంచేత మనకి పాజిటివ్‌గా వాక్‌శక్తిని ఉపయోగించుకోవడం రాకపోతే కనీసం వాక్‌శక్తిని వాడకండి. అందుచేత ఆధ్యాత్మిక జగత్తులో మొట్టమొదటి అడుగువేసేవారందరూ కూడా మౌనముగా, మౌనులుగా, మునులుగా ఉండాలి. ఎంత తక్కువ మాట్లాడగలిగితే అంత మంచిది, అంత మంచివాళ్లుగా గుర్తింపు పొందుతారు. నా అనుభవం అది.

ఎందుకు ఇదంతా చెప్తున్నాను అంటే బడబడమని మాట్లాడడమే తప్ప, లక్ష్యరహితంగా, ఉద్దేశ్యరహితంగా, సృష్టికి ప్రతిసృష్టి చేయగలిగేటటువంటి వాక్‌శక్తిని మనం దురుపయోగం చేసుకుంటున్నాము. చాలా గొప్పదైనటువంటి శక్తి వాక్‌శక్తి. అలాంటి దాన్ని ఎందుకూ పనికి రానటువంటి వాటికి వాడుతున్నాము. అంచేత ఈ వాక్‌శక్తి యొక్క సదుపయోగం ఎప్పుడు అవుతుంది? గాయత్రిమంత్రము లాంటి మంత్రాన్ని మీరు ఉచ్చారణ చేస్తే వాక్‌శక్తి యొక్క అద్భుతమైన ఉపయోగం అది. దీనివల్ల మనకి ఏం తెలిసింది? మౌనంగా ఉండే బదులు గంటలు గంటలు గాయత్రి మంత్రము చేస్తే మంచిది. అదే ఆలోచిస్తున్నాను మాస్టారు అంటే నేనేం చేస్తాను. లాజికల్‌గా, సైంటిఫిక్‌గా ఇది మంచిది అని విషయం చెప్పగలను గానీ, ఆ మంచిని నువ్వు చేస్తావా చేయవా అన్నది కృష్ణుడు కూడా హెల్ప్‌లెస్. నేను, నువ్వు నా స్నేహితుడివి కనుక నాకు చాలా ఇష్టుడివి కనుక నేను నీకు చెప్తున్నాను. ఇది చెయ్యి నాయనా. చెయ్యకపోతే యథేచ్ఛసి తథాకురు. నీ ఇష్టం అది. ఈ గాయత్రి మంత్రము యొక్క అద్భుతమైన శక్తి వల్లనే పూర్వకాలంలో భారతదేశం రత్నగర్భగా ఉన్నది. దాన్ని వినియోగించుకోవడం మానేసాం మనం. రకరకాలైనటువంటి ఆంక్షలు, రకరకాలైనటువంటి మాటలతో అద్భుతమైన వాక్‌శక్తిని పాడుచేసుకుంటూ ఈనాడు ఎలాంటి పరిస్థితులలో ఉన్నాము అంటే ఒకడు మనకి ఉద్యోగం ఇవ్వకపోతే మన జీవితం ఏమవుతుంది అనేటటువంటి బాధలో ఉన్నాము మనం. గాయత్రి మంత్రసాధన చేసినటువంటి వ్యక్తులకు లేమి ఉండదు. అజ్ఞానము ఉండదు, అసమర్థత ఉండదు. అంచేత ఇక్కడికి వచ్చినప్పుడు మాత్రమే గాయత్రి మంత్రజపము చేసుకోవడమే కాకుండా కనీసం ఈ రోజునుంచైనా ప్రతీరోజు 108 సార్లు గాయత్రి మంత్రము చేసుకుంటూ ఉంటే ఒక సంవత్సరం లోపల ఏ విధమైన మార్పులు వస్తాయో మనం చూసుకుందాం.

పృథ్వి మీద వాక్‌శక్తి రెండు రకాలుగా ఉపయోగించుకోవచ్చు. నేను ఎక్స్‌ట్రీమ్స్ గురించి చెప్తున్నాను. మధ్యన అనేక లెవల్స్ ఉంటాయి. వాక్‌శక్తిలో ఒకటి కృష్ణసారథ్యం ఉంది. ఇంకోటి శల్యసారథ్యం ఉంది. ఇది నిన్న చెప్పాను మీకు. కృష్ణ సారథ్యము అంటే నిరాశ చెందిపోయి, నేను యుద్ధము చేయలేను అనే వ్యక్తి చేత యుద్ధము చేయించాడు. అర్జునుడి బాధ తన బంధువుల మీద బాణాలు వేయాలని కాదు, అతనికి తెలుసు యుద్ధం జరిగితే బంధువులతోనే యుద్ధం చేయాలని. తెలియని వాడు కాదు. కానీ అర్జునుడు ఏమనుకున్నాడు అంటే నిజంగా యుద్ధం జరిగితే కృష్ణుడు నావైపు ఉన్నప్పుడు చాలా మంది యుద్ధములో పాల్గొనరు అనుకున్నాడు. ముఖ్యంగా అర్జునుడికి ఎవరి మీద బెంగ? భీష్మంచ,ద్రోణంచ జయద్రథంచ కర్ణంతథాన్యాపి యోధవీరాన్ - వీళ్లందరిని కూడా నేను ముందే చంపేసాను అంటాడు శ్రీకృష్ణుడు. అర్జునుడికి ప్రాబ్లమ్ ఏమిటంటే భీష్ముడికి ఇచ్ఛామరణం ఉంది. యుద్ధం చేయడానికి వచ్చేవాడు చావడానికి రాడు కదా. తాత కదా, నేనంటే చాలా ప్రేమకదా, నిజంగా యుద్ధం వస్తే భీష్ముడు యుద్ధం చేయడు, బలరాముడిలాగే పక్కకి

వెళ్లిపోతాడు అనుకున్నాడు. కానీ ఆయన కమాండర్ ఇన్ చీఫ్‌లా నుంచుని ఉన్నాడు, పటుకు.

పక్కనే ద్రోణాచార్యుడు ఉన్నాడు. ఈ ద్రోణాచార్యుల వారికి తనంతట తను అస్త్రం క్రిందపెడితే తప్ప ఆయనని ఎవరూ చంపలేరు. యుద్ధం చేయడానికి వచ్చినవాడు అస్త్రసన్యాసం ఎందుకు చేస్తాడు? అంటే భీష్ముడిని, ద్రోణాచార్యుడిని గెలవలేడు అర్జునుడు. కర్ణుడు మూడవవాడు. అందరికి తెలుసు, ఒక బాణం కర్ణుడి దగ్గర ఉంది, అది అర్జునుడి మీదే ఉపయోగిస్తాడు, అందువల్ల అర్జునుడు చావటం గ్యారెంటీ. ఇంకోడు జయద్రధుడు ఉన్నాడు. వాడికి సూర్యుడు ఇచ్చిన ఒక వరదానము ఉంది. అర్జునుడిని తప్ప మిగితావారిని నువ్వు ఒకరోజు యుద్ధములో ఓడించగలవు. వీళ్లు నలుగురు కలిస్తే అర్జునుడు ఔటే కదా. ఇంక నేనేం గెలుస్తాను అనుకున్నాడు. 100 శాతం ఓటమి ష్యూర్ అర్జునుడికి. కానీ కృష్ణుడి యొక్క వాక్‌శక్తి అసంభవం అయిన కార్యాన్ని సంభవం చేసింది. అది మీరు అర్థం చేసుకోవాలి గీతలో. ఆ గీతకి పెరిసిన్ ఎవరు అంటే గాయత్రి మంత్రమే. ఎలా? భగవద్గీతలో మంత్రాలలో గాయత్రి మంత్రాన్ని నేనే అని 10వ అధ్యాయంలో చెప్తాడు. యజ్ఞాలలో జపయజ్ఞాన్ని నేనే అని భగవద్గీతలోనే చెప్తాడు. అంచేత గాయత్రి మంత్రం మిమ్మల్ని ఎవరి దగ్గరకి తీసుకెళ్తుంది? కృష్ణ చేతనత్వానికి తీసుకుని వెళ్తుంది. అంటే అసంభవమైన కార్యక్రమాలని చేసే శక్తి ఇస్తుంది. అదీ కృష్ణ సారథ్యం అంటే.-

రెండోది శల్యసారథ్యం. కృష్ణుడితో ధీటుగా అప్పుడు గుర్రాలను నడపగలిగేటటువంటి సామర్థ్యము శల్యుడికి మాత్రమే ఉంది. అంచేత అర్జునుడితో యుద్ధం చేయాలి అంటే సారథి కూడా కృష్ణుడి లెవల్లో ఉండాలి కనుక శల్యుడిని కూర్చోబెట్టుకున్నాడు. ఇంక వాడు విసిగించేసాడు కర్ణుడిని, ఉన్న ఉత్సాహం పోయింది వాడికి.

గాయత్రి మంత్రములో ఆ శక్తి ఉంది. అసంభవాన్ని సంభవం చేస్తుంది. ఇక్కడ కూర్చున్న వాళ్లలోనే అలాంటి పర్సనల్ అనుభూతులు ఉన్నాయి అని నాకు తెలుసు. నా జీవితంలో చాలా ఉన్నాయి. ఇదంతా ఎందుకు చెప్తున్నాను? మీరు గాయత్రి మంత్రము మొదలెడతారనే కోరికతో.

తరువాతి స్లైడ్: ఇది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మంత్రశక్తి మీలో ఆవిర్భవించాలి అంటే మంత్రము మీకు పలకాలి అంటే శ్రద్ధా, విశ్వాసము అనే రెండూ ఉండాలి. ఈనాడు భౌతికజగత్తులో ఒక డిగ్రీ సంపాదించుకోవాలంటే మీకేం ఉండాలి? ఆ విద్య చదువుకోవాలి అనే మనస్సు ఉండాలి, దాంతరువాత ఆ సబ్జెక్ట్ అర్థం చేసుకునే బుద్ధి ఉండాలి. అంచేత నేడు ఉన్న విద్యావిధానంలో మనస్సు, బుద్ధి ఉంటే చాలు. కానీ ఆధ్యాత్మిక విద్యలో మనస్సు, బుద్ధి అక్కరలేదు, మీకు శ్రద్ధా, విశ్వాసము ఉండాలి. అంచేత శ్రద్ధ, విశ్వాసము అనేటటువంటివి మానవజాతికి ఉపయోగపడే అద్భుతమైన శక్తులు. సబ్‌కాన్షస్, సూపర్ కాన్షస్ మైండ్‌లో ఉండేటటువంటి శక్తి. సబ్‌కాన్షస్ మైండ్‌లో బిలీఫ్స్ ఉంటాయి, సూపర్ కాన్షస్ మైండ్‌లో ఫెయిత్ ఉంటుంది. ఆ సబ్‌కాన్షస్ మైండ్‌కి మీ అంతట మీరు వెళ్లలేరు. మంత్రాల యొక్క కూర్పు ఎలా జరిగింది అంటే మీరు మనస్సుని, బుద్ధిని పక్కకి పడేస్తారు ఆటోమాటిగ్గా. జపం చేయడానికి మనస్సు, బుద్ధి ఎందుకు? అక్కరలేదు. ఎప్పుడైతే మీరు మనస్సు, బుద్ధి పక్కకి పడేస్తారో ఆటోమాటిగ్గా మిగితా రెండు బయటకి వస్తాయి. మీరేం ప్రయత్నం చేయక్కరలేదు. స్విచ్ అటుకాకుండా ఇటు పెట్టారనుకోండి, కరెంట్ ఆ డైరెక్షన్‌లో వెళ్లిపోతుంది. భవానిశంకరం వందే శ్రద్ధావిశ్వాస రూపిణౌం - తులసీదాసు రామచరితమానస్ రాస్తున్నప్పుడు చెప్తాడు. ఈ శ్రద్ధ, ఈ విశ్వాసమే ఆధ్యాత్మిక జగత్తుకి ఆధారభూతమైనటువంటి శక్తులు. భగవద్గీత 17వ అధ్యాయంలో కృష్ణుడు చాలా స్పష్టంగా చెప్తాడు. నీ శ్రద్ధ ఎలా ఉన్నదో నువ్వు అలాంటి వాడివే. యోయచ్ఛ్రద్ధసయోపసః శ్రద్ధామయోయం పురుషః యోయచ్ఛ్రద్ధయోయపసః - అంచేత ఈ శ్రద్ధను బయటకి తీసుకువచ్చి, మీకు కావలసిన శ్రద్ధగా మార్చడానికి కూడా గాయత్రి మంత్రము చాలా ఉపయోగపడుతుంది అని ఋషులు చెప్తూ ఉంటారు.

తరువాతి స్లైడ్ : ఆ రిఫరెన్స్‌ని మీరు రిఫర్ చేసుకోండి. గీతా అధ్యాయం 19 నుంచి 46వ శ్లోకం వరకూ 17వ అధ్యాయంలో 1 నుండి 6వ శ్లోకం వరకూ. గాయత్రిలో ఓం అనేది ప్రణవము. భూర్భువస్స్వః అనేది వ్యాహృతి. తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ అనేది గాయత్రి. అంచేత గాయత్రి నిజానికి మూడింటి కూర్పు. ఆ మూడింటి లక్షణాలని తెలుసుకోమని చెప్తాడు. చేతనత్వము యొక్క వెలుగు గాయత్రి రూపంలో హృదయంలో 5 ద్వారపాలకులుగా స్థాపించబడినది. ఇది కొద్ది జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మన శరీరంలో 5 ప్రాణాలున్నాయి. వాయువు ప్రాణశక్తికి ప్రతీక. ప్రాణాయామము ద్వారా ఈ 5 ప్రాణాలను మీరు లొంగదీసుకోవచ్చు. కొంచెం మీరు జాగ్రత్తగా దీని తరువాత నేను చెప్పబోయే మాట అర్థం చేసుకుంటే మీకే తెలుస్తుంది ఎలా ఉపయోగించుకోవచ్చో.

గాలి మన శరీరంలోకి వెళ్లాక 5 ఊపిరితిత్తులలోకి వెళుతుంది. మన ఊపిరితిత్తులు ఎడమవైపు రెండు భాగాలు ఉన్నాయి, కుడివైపు 3 భాగాలు ఉంటాయి. 3+2=5. ఎడమవైపు ఉన్న లేయర్స్‌లో ఉన్నవాటిని ప్రాణ, అపాన అంటాము. కుడివైపు ఉన్నదానిని వ్యాన, ఉదాన, సమాన వాయువులు అంటాము. ప్రాణాయామములో ఆ శక్తిని గమనించుకోవాలి మనం. గాలి పీల్చుకుని వదిలితే లాభం ఏమిటి? గాలి మీరు ఇప్పుడూ పీల్చుకుని వదులుతూనే ఉన్నారు. ఎడమవైపు ఉన్న 2 భాగాలు, కుడివైపు ఉన్న 3 భాగాలు నిండుతున్నాయి. కాని ప్రాణాయామము చేయడంలో మీ ముఖ్య ఉద్దేశ్యము ఏమిటంటే ఈ ఊపిరితిత్తులలోకి ఎలా వాయువు వెళుతుందో తెలుసుకోవడమే. దాని గురించి ఈ శ్లోకము చెప్తుంది. చేతనత్వము యొక్క వెలుగు గాయత్రి రూపంలో హృదయంలో 5 ద్వారపాలకులుగా స్థాపించబడి ఉంటుంది.

తరువాతి స్లైడ్ : ఇదంతా మీరు కొంచెం ఆలోచించుకుంటే చేసేయవచ్చు. మీలో ప్రాణాయామం తెలిసిఉన్న వాళ్లు, ఆసనాలు తెలిసిఉన్నవాళ్లు చాలా మంది ఉన్నారు. కొంచెం ఈ హింట్ పట్టుకుని మీరు ముందుకు వెళ్లగలిగితే ఆ ముందుకు వెళుతున్నటువంటి సాధనే మిమ్మల్ని ముందుకు నడిపిస్తుంది. ఇది కూడా అర్థం చేసుకోండి. గాయత్రి మంత్రము మొదట మీకు భూమి మీద, వృత్తి మీద

కమాండ్ ఇస్తుంది. దాంతరువాత అంతరిక్షము మీద కమాండ్ ఇస్తుంది. మూడవది ఆకాశము మీద కమాండ్ ఇస్తుంది. అంతరిక్షము, ఆకాశము మధ్య తేడా ఏంటి అనేది ఒక క్వశ్చన్ మార్కు వేసి వదిలేస్తున్నాను నేను, ఆలోచించుకోండి.

తరువాతి స్లైడ్ : ఈ స్లైడ్స్ అన్నీ కూడా గాయత్రి మహావిజ్ఞాన్‌లోని విషయాలే తీసి తయారు చేసాను నేను. గాయత్రి యొక్క 5 ముఖాలు, గయాన్ త్రాయతే ఇతి గాయత్రి - ప్రాణాలను రక్షించే గాయత్రి ఎక్కడ నుండి వస్తుంది అంటే మనశరీరాలలో ఉన్నటువంటి ప్రాణ, అపాన, ఉదాన, సమాన, వ్యానవాయువులు అనేవి గాయత్రి యొక్క 5 ముఖాలుగా చెప్పబడ్డాయి. పంచప్రాణములు వాని శారీరక కార్యక్రమాలు - ఇది వెబ్‌సైట్ నుండి తెచ్చాను నేను. మీరు ఇంటర్‌నెట్‌కి వెళ్లి పంచప్రాణాన్ అని టైప్ చేస్తే ఇక్కడ చెప్పినటువంటి నేచర్ అంతామీకు వచ్చేస్తుంది. 5 ప్రాణాలు ఎలా పని చేస్తాయి? మన శరీరంలో అవి ఏం చేస్తాయి? అనేదంతా కూడా గాయత్రి మంత్రము ద్వారా మనకి వస్తాయి. అవి ఎలా పని చేస్తాయి అన్నది మాత్రం మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఓం - ఒక ప్రాణము. భూర్భువః స్వః - రెండవ ప్రాణము, తత్సవితుర్వరేణ్యం-మూడవ ప్రాణము, భర్గోదేవస్య ధీమహి-నాలుగవ ప్రాణము, ధియోయోనః ప్రచోదయాత్ - ఐదవ ప్రాణము.

తరువాతి స్లైడ్ : దీంట్లో నేను రకరకాల వెబ్‌సైట్స్ ఇచ్చాను. ద పవర్ ఆఫ్ థాట్ - ఆలోచనల యొక్క శక్తి - న్యూథాట్‌బుక్స్.కామ్. ఈ వెబ్‌సైట్‌లో నేను ఇక్కడ ఇచ్చినవి అన్నీ దొరుకుతాయి. వీళ్లలో నేను మన భారతీయుడి పేరు కావాలని ఎక్కడా రానీయలేదు. మన ఋషులందరూ ఇంతకంటే గొప్పవని చేసారు. కానీ ఇదంతా కూడా విదేశీయుల పేర్లే. ఇందులో ఫీనియాస్ పార్కస్ క్వింబే అనే పేరుని చూడండి.

క్వింబే - 1802 నుండి 1866 - ఫాదర్ ఆఫ్ న్యూ థాట్. ఈయన ఈ ప్రాణశక్తిని ఉపయోగించుకుని గుడ్డివాళ్లకి చూపు ఇచ్చాడు, కుంటి వాళ్లకి నడక ఇచ్చాడు. ఇంక రెండు; మూడు రోజులలో చచ్చిపోతాడు అన్నవాళ్లకి నడక ఇచ్చాడు. మూగవాళ్లకి మాట ఇచ్చాడు. 5 సంవత్సరాలలో సుమారు 12వేల మంది అసంభవము అనుకున్న రోగులకి ప్రాణదానం చేసాడు. కేవలము మాటలతో చేసాడు,వాక్‌శక్తితో చేసాడు. అది మీరు చదువుకోండి, ఏం చేసాడో, ఎలా చేసాడో. చాలా డీటైల్స్‌గా ఉన్నాయి నేను చెప్పిన వెబ్‌సైట్‌లో. ఆయన థియరీ, ప్రాక్టికల్స్ ఫ్రీ డౌన్‌లోడ్స్. మీరు డౌన్‌లోడ్ చేసుకుని దానిని ప్రాక్టీస్ చేసుకోవచ్చు. ఆయన చెప్పినటువంటి దాన్ని సంస్కృతములో మనం చెప్పదలచుకుంటే ఏమని చెప్తాం? ఓంభూర్భువఃస్వఃతత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ అని చెప్తాం.

దీంతరువాత మేరీ బేకరఎడ్డీ - క్రిస్టియన్ సైన్స్ - ఇవన్నీ ఆ సైంటిస్టుల పేర్లే.

కేవలము ఆలోచనా శక్తితో అసంభవాన్ని సంభవం చేసారు వాళ్లు. ఇందాక చెప్పిన క్వింబే అనేటటువంటి ఆయన ఊతకర్రలతో వచ్చినటువంటి వాళ్లు ఆయన దగ్గరికి వెళ్లిన తరువాత అవి పారేసేవారు, నడుచుకుంటూ వెళ్లిపోయేవారు. అలాంటి పారేసిన ఊతకర్రలతో 3 హాల్సు నిండిపోయాయిట.

మూకం కరోతి వాచాలం పంగుంలంఘయతేగిరిం యత్కృతం కృపానందం గతే పరమానందమాధో" - మన ఆలోచనా శక్తి గురించి మనం అసలు ఏమీ పట్టించుకోము. కానీ విత్ ద ఎనర్జీ ఆఫ్ థాట్ - ధియోయోనః ప్రచోదయాత్ - నా యొక్క ఆలోచన, నా యొక్క బుద్ధి నన్ను సన్మార్గము వైపు ప్రేరేపించుగాక అనేటటువంటి అద్భుతమైనటువంటి మంత్రశక్తి మన ఆలోచనల ద్వారా మన పరిస్థితులని ఎలా మారుస్తుంది అని రేపు పొద్దున చెప్తాను నేను.

- - - - స్వస్తి - - - -

## <u>గాయత్రి మహావిజ్ఞాన్ 6వ క్లాసు</u>

8-10-03 ఉదయం 6.30 నుండి 7.30వరకూ --- థాట్ పవర్ - ఆలోచనల శక్తి

మన భారతీయ ఋషులు ఏవిద్యనైతే బోధించారో అదే ది పవర్ ఆఫ్ థాట్. మనస్సు యొక్క శక్తిగా నేడు సైకాలజిస్టులు మెల్లిగా అర్థం చేసుకుంటున్నారు. మనో విజ్ఞాన శాస్త్రములో మన మనస్సుని మూడు రకాలుగా విభజిస్తారు. 1. కాన్షియస్, 2. సబ్‌కాన్షియస్, 3. సూపర్‌కాన్షియస్. అంటే చేతన, అచేతన, దివ్యచేతన. ప్రస్తుతము మానవ జీవితములో మనకి కనిపిస్తున్నటువంటి మ్యాజిక్కులన్నీ కూడా కాన్షియస్ మైండ్ యొక్క మ్యాజిక్కులు. ఇది కాకుండా ఇంకా రెండు రకాలైన మనస్సులున్నాయి అని సైన్స్ సైకాలజీ చెప్తోంది. సబ్‌కాన్షియస్, సూపర్‌కాన్షియస్. సబ్‌కాన్షియస్‌ని- భారతీయ ఋషులు చిత్తము అన్నారు. సూపర్‌కాన్షియస్‌ని- అహంకారము అన్నారు. కేవలము మాటల యొక్క అటే తప్ప చెప్పబడిన విషయాలు ఒకటే. సబ్‌కాన్షియస్- అచేతన (యోగభాషలో దానిని చిత్తము అన్నారు) సూపర్‌కాన్షియస్‌నెస్- అచేతన (అహంకారము). ఆ దివ్య చేతనకు సమర్పణ చేసుకునే విద్య ఆధ్యాత్మిక విద్య. "అహంత్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః" అనేటటువంటి పదము అహం అనే మాట అక్కడ అహంకార పూరితమైన పదము కాదు. మన మనస్సులో ఉన్న దివ్య చేతనకి ప్రతీక. ఏ దివ్య చేతనత్వమైతే "అఖండమండలాకారం వ్యాప్తం యేన చరాచరం యత్పదం దర్శితం యేన తస్మైశ్రీ గురవే నమః" గా జన చేతనత్వాలలో ఉంటుందో ఆ దివ్య చేతనత్వానికి యోగ పరిభాషలో అహం అని పేరు. ఇది ఒక వ్యక్తికి సంబంధించినటువంటి మాట కాదు. జన చేతనత్వాలలో అఖండ మండలాకారముగా సర్వత్రా వ్యాపించిబడి ఉన్నటువంటి చేతనత్వానికి ప్రతీక. ఆ దివ్య చేతనత్వమే మనకి ఆకాశముగా కనిపిస్తుంది.

ఇందుగలడందు లేడని సందేహము వలదు ఎందెందు వెదకినా అందందే గలడు, అద్ది అహం అంటే. ఆ చేతనత్వాన్ని మీరు అర్థం చేసుకోండి దాని కోసము మీరు ఎక్కడా వెదకక్కరలేదు. ఏ గురువుని మీరు వరించక్కరలేదు. ఫల్లానా-వ్యక్తి మీ గురువని చెప్పుకోవక్కరలేదు. మీ దివ్య చేతనత్వమే నిరంతరము నీకు మార్గదర్శనము చేస్తూ ఉంటుంది. స్థిల్లో ఉన్నటువంటి ఆ దివ్యచేతనత్వము లేదా అహంకారము ద్వారా దిశా నిర్దేశన లేదా మార్గము పొందుటయే "అనన్యాశ్చింతయాంతోమ్మాంయే జనా పర్యుపాసతే తేషాం నిత్యాభి యుక్తానాం యోగక్షేమం వహామ్యహం". అహం అనేది నీ యొక్క యోగక్షేమాలని భరిస్తుంది. నువ్వు ఉన్నా లేకపోయినా అహంకారము ఉంటుంది. ఈ శరీరము ఉన్నపుడు ఈ శరీరధారి నేను అంటాడు. ఇది లేనపుడు నేను లేదు. శరీరములో లేదు అది అర్థం చేసుకోవాలి. వహామ్యహం అన్నపుడు, అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిషామి మాశుచ అన్నపుడు మనకి ఆ కోఆర్డినేషన్ ఆ పదాల-యొక్క భావం ఎలా వస్తుంది అంటే 5000 సంవత్సరాల కిందట అర్జునుడికి ఉపదేశము చేసినటువంటి కృష్ణుడు మాత్రమే ఆ అహం అనేటటువంటి ఒక లిమిటెడ్ నాలెడ్జ్ మిమ్మల్ని కన్ఫ్యూజ్ చేస్తోంది కృష్ణుడు కాదు అక్కడ చెప్పేది, అయన ఏం చెప్పాడు అంటే "గీతా జ్ఞాన ముపాశ్రిత్య త్రింలోకాన్ పాలయానామ్" ఈ మూడు లోకాలు కూడా గీత యొక్క జ్ఞానాన్ని ఉపయోగించుకుని పరిపాలిస్తున్నాను నేను. ఆ నేను ఎవరిని ఛందస్సులో గాయత్రిని, యజ్ఞములలో జపయజ్ఞాన్ని నేనే అంటాడు. అందుచేత గాయత్రీ-మంత్ర జపముతో వచ్చిన శక్తితో భూర్భువస్వః అనేటటువంటి మూడు లోకాలను పరిపాలించగలిగే సామర్థ్యము వస్తుంది. దీనినే థాట్ పవర్ అని 1802-నుంచి డెవలప్ అయినటువంటి ఆ విదేశీ అధ్యాత్మిక వేత్తలు, సైకాలజిస్టులు చెప్తున్నారు. ఇది మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకుంటే ఈ మూడు లోకాలే గాయత్రి యొక్క మూడు పదాలు. తత్సవితుర్వరేణ్యం, భర్గోదేవస్యధీమహి, ధియోయోనః ప్రచోదయాత్. ఇది అహంకారం అంటే. ఇది మీకు నిరంతరము గుర్తు ఉండాలి గాయత్రీ మంత్రము అనేసరికి మీరు గబుక్కిన మన బ్రైన్ కంప్యూటర్‌లో డిఫాల్ట్ సిస్టమ్ ఎలా ఉంటుంది అంటే గాయత్రీ మంత్రము అనగానే మంత్రము చదవడము గాయత్రి కాదు. అది కేవలము ఒక ఇండికేషను. ఆ సూచిక లోపలికి వెళితే నీ వెబ్ సైట్ యొక్క పాస్ వర్డ్ అన్నమాట అది. ఆ వెబ్‌సైట్‌లోకి వెళితే లింకుల్లో లింకులు. అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం యత్పదం దర్శితం యేన తస్మైశ్రీ గురవే నమః. గురు తత్వాన్ని అర్థం చేసుకోవాలి. అన్నింటి కంటే చాలా స్పష్టంగా అర్థం చేసుకోవాల్సింది ఏమిటి అంటే దైవ దర్శనము కోసము మీరు ఏ ప్రయత్నము చేయక్కరలేదు. ఏ సాధనలు చేయక్కరలేదు. మీరు అర్థం చేసుకుంటే చాలు.

ప్రహ్లాదుడికి హిరణ్యకశిపుడి మీద చాలా జాలి ఉండేది పాపం. తండ్రి గనుక జాలి చూపించలేదు ఎప్పుడు. ఎంతంటే హిరణ్యకశిపుడి పెద్ద కోరిక హరి ఎక్కడ ఉన్నాడు/ విష్ణువు ఎక్కడ ఉన్నాడు అని పాపము వెదుకుతూ ఉన్నాడు. విష్ణువుని చంపడానికి. కాని ప్రహ్లాదుడికి తెలిసిన పాటి ఆ మహా తపస్వికి తెలియలేదు. సర్వత్రా వ్యాపించి ఉన్న ఆ హరిని వెదకడం ఏమిటి ఫూలిష్‌నెస్. ఒక పక్క మీరు భగవంతుడు సర్వవ్యాపకుడు అని చెప్తున్నారు. ఎలాంటి వాడంటే మీరు ఏది కోరితే అది తీర్చేవాడు. ఆయన సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడు అని చెప్తాము. సర్వవ్యాపకుడైన భగవంతుడిన్ని వెదకడానికి మీరు తపస్సు చేస్తున్నారు అంటే అంతకంటే పెద్ద మూర్ఖత్వము ఉండదని నా ఉద్దేశ్యము. వెదకి వెదకి అఖరికి ప్రహ్లాదుడ్ని అడిగాడు ఈ స్థంభములో ఉన్నాడా అని. ఉంటాడు అన్నాడు. మరి మనము ఉంటాడు అంటే. మరి కనిపించడము లేదు కదా. ఎందుకు కనిపించడము లేదు అంటే శ్రద్ధ లోపించింది కనుక. "శ్రద్ధామయోయం పురుషః యోయచ్ఛ్రద్ధస్య యేవన" అందుచేత ఈ తపస్సు, సాధనలు ఉన్నాయే ఇవి భగవంతుడ్ని చూడగలిగే శక్తిని పొందడానికే తప్ప భగవంతుడు ఎప్పుడు మీ ముందే ఉన్నాడు. ఆయన మీలో ఉన్నాడు మీ వెలుపలా ఉన్నాడు. ఆ భావాన్ని గాయత్రీ మహావిజ్ఞాన్ చెప్తుంది మీకు. వెబ్ సైట్స్‌లో చాలా పుస్తకాలు మీరు డౌన్‌లోడ్ చేసుకుని చదువుకోండి. మీ యొక్క శ్రద్ధ మీ యొక్క ఆచరణ మీద ఆధారపడి ఉంటుంది అది గుర్తుంచుకోండి. మీకు నమ్మకము రావాలి. నమ్మకము, విశ్వాసము ,శ్రద్ధ ఎలా వస్తాయి మీకు? కారు డ్రైవింగు రాదు మీకు. కనుక మిమ్మల్ని కారు తీసుకోమంటే మీరు తీసుకోరు. డ్రైవరు ఉండాలి. కాని డ్రైవింగు మీరు నేర్చుకోవాలి అంటే మీరు డ్రైవింగు సీటులోనే కూర్చోవాలి. అందుచేత ఆధ్యాత్మిక సాధన యొక్క రహస్యము ఏమిటంటే మీరు అదే అనేల్లా బిహేవ్ చేయాలి. డ్రైవింగు వచ్చిన వాడు ఎలా కుర్చుంటాడో నువ్వు అలానే కూర్చుంటావు. డ్రైవరు ఏవిధమైన క్రియా కలాపాలు చేస్తాడో నువ్వు వాటిని ఇమిటేట్ చేస్తావు. ఎలా ఇమిటేట్ చేస్తావు జ్ఞానముతో. తెలుసుకుని ఇమిటేట్ చేస్తావు ఇది బ్రేక్, ఇది క్లచ్, ఇది యాక్సిలేటరు అని. డ్రైవరు చెప్పినట్లు మీరు అభ్యసిస్తారు. అలాగే గురువు ఏమీ చేయడు. గురువు కేవలము చెప్తాడు. మీకు నాలెడ్జ్ ఇస్తాడు ఇలా ఉపయోగించుకో అని. ఉపయోగించుకోవాల్సింది నువ్వే. డ్రైవింగు వచ్చినట్లు మీరు ఎలా ఉపయోగించుకుంటారో, మీరే గురునైపోయినట్లు మీరు ప్రవర్తించాలి. ఇప్పుడున్నటువంటి దేవాలయాలలో మనము చేసేటటువంటి సాధనలో థాట్‌లేదు, ఆలోచన లేదు కర్మకాండ ఉంది తప్ప దాని వెనకాతల ఉన్న జ్ఞానము లేదు. మొత్తము ఆధ్యాత్మిక విద్య ఏం చెప్తుందంటే మీకు నమ్మకము ఉండాలి మీరు దానిని చేయగలరని. మీకు నమ్మకమే లేకపోతే మీకు వచ్చినా డ్రైవింగు రాదు. అది నమ్మకము అంటే.

మీరు ఆధ్యాత్మిక జీవితాన్ని ఎలా మొదలుపెట్టాలి అంటే మీరు గురువయిపోయినట్లు మొదలుపెట్టాలి. మీరు ఆత్మజ్ఞానను వచ్చేసినట్లు మీరు బిహేవ్ చేయడం మొదలుపెట్టాలి. అది విశ్వాసము అంటే. అది ఎప్పుడు మీరు చేయడం మొదలుపెడతారో మీరు ఆత్మజ్ఞానులు అయిపోతారు. జ్ఞానము అయితే ఉండచ్చు కాని జ్ఞానానికి తగినటువంటి క్రియాశక్తి మనలో లేదు.

ఇది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి, నేను థాట్ పవర్ గురించి చెప్తున్నాను. జ్ఞానం ఉంది మనకి. ఏమిటది? నియంత్రణలో ఉన్న అలవాట్లు, ఆహారం ఉంటే రోగాలు మనల్ని ఏమీ చేయలేవు. అవి ఉన్నా పోతాయి. ఈ జ్ఞానం ఉంది మనకి. కానీ భోజనం దగ్గర కూచోగానే అన్నీ మరచిపోతాము.

నన్ను సిగరెట్లు మానలేకపోతున్నాను అని ఎంతమంది అడిగారో. మీరు బ్లెస్ చేయండి మానేస్తాము అని. జరగదు అది. "అనన్యాశ్చింతయంతో మాం యే జనా పర్యుపాసతే, తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్" - నీ చిత్తములో, సబ్‌కాన్షస్‌మైండలో, నీ అచేతన మనస్సులో ఉన్న అలవాట్లు ఎప్పుడూ కూడా డామినేట్ చేస్తాయి నిన్ను. ఇవి తప్పు అని నీకు ఎంత జ్ఞానము ఉన్నా, ఇవి చేయకు అని చెప్పబడుతున్నా, నీకు నీ చిత్తము మీద నియంత్రణ లేదు. ఏమీ చేయలేవు. "అవశం ప్రకృతేర్వశాత్" - వశం అయిపోతాము. ఆ చిత్తములోకి వెళ్లి దాంట్లో ఉన్నటువంటి అలవాట్లను మార్చగలిగేటటువంటి శక్తి గాయత్రి మంత్రాక్షరాలలో ఉంది. అంచేత మీరు మెకానికల్‌గా రోజుకి ఒక గంట సేపు గాయత్రి మంత్ర జపం చేసుకుంటూ ఉంటే మెల్లి మెల్లిగా మీరు శ్రద్ధా, విశ్వాసము అనే శక్తికి దగ్గర అవుతారు. దాన్నే చిత్తము, అహంకారము లేదా సబ్‌కాన్షస్ మైండ్, సూపర్ కాన్షస్‌మైండ్ అంటాము. రియల్ పవర్ అలవాట్లలో ఉంది, అభ్యాసములో ఉంది.

మీరు దేనికి అయితే ప్రాక్టీస్ చేసి అలవాటు పడతారో, అది మీ కాన్షస్‌మైండ్ ప్రమేయము లేకుండా చేయగలుగుతారు. నేను సైకిల్ నేర్చుకుంటున్న కొత్తలో ఒక కిలోమీటర్ దూరంలో లారీ కనిపిస్తే నేను ఇక్కడ దిగిపోయేవాడిని. దాంతరువాత, సైక్లింగ్ బాగా వచ్చిన తరువాత నేను, నా స్నేహితుడు బ్రేకులేని సైకిల్స్‌తో మూడు సినిమా హాల్స్ వదిలే టైములో అప్ నుండి కిందకి వచ్చేవాళ్లము ఎటువంటి యాక్సిడెంట్ చేయకుండా. ఎక్కడో లారీ కనిపిస్తే దిగిపోయే వ్యక్తి, బ్రేకులేని సైకిల్స్‌తో హెవీరెష్‌లో ఎలా నడపగలిగాడు. కాన్షస్ మైండ్ పని చేయలేదు కనుక. చేతన మనస్సు పని చేయలేదు కనుక. మీకు అది అర్థం అవ్వాలి. చేతనమనస్సు పని చేస్తే మీరు అసలు ఏమీ చేయలేరు.

నేను ఊపిరి తీసుకోవాలి అని మీ చేతన మనస్సులో ఉంటే మీరు ఎప్పుడో చచ్చి ఉండే వాళ్లు. అది మీ నియంత్రణలో లేకుండా మీ అచేతన మనస్సులో పని చేస్తోంది కనుక ఇన్‌వలంటరీ యాక్షన్ కనుక మీరు ఆపుదాము అన్నా ఆగదు అది. దాని ఇష్టం వచ్చినప్పుడు ఆగిపోతుంది అది, అప్పుడు మీరు ఏం చేయలేరు. అదే మీ చేతన మనస్సులో ఉంటే మీకు మూడ్ బాగా లేదు అన్నప్పుడు నేను చచ్చిపోవాలి అనుకుంటే చచ్చిపోతారు.

యోగః చిత్తవృత్తి నిరోధః - అందులో కనుక మీరు పట్టుకోగలిగితే చనిపోయిన వాడు బతుకుతాడు. ఎప్పుడైనా వీలుంటే మధ్యప్రదేశ్‌లో ఉన్న ఆ ధునీవాలా బాబా సమాధికి వెళ్లండి. ఆయనకి విచిత్రమైన అలవాటు ఉండేది. చచ్చిపోవడం, బతకడం అనే అలవాటు ఆయనకి ఉండేది. అలా మూడు సార్లు చచ్చి బతికాడు ఆయన. మూడు సార్లు ఆ బతికిన ఆయనని సమాధి చేసారు మధ్యప్రదేశ్‌లో, 1925 వరకూ కూడా ఉన్నాడు ఆయన. అంచేత చనిపోవడం అనేది కూడా అలవాటే. మీరు సిగరెట్‌ని ఎలా వదులుకోలేకపోతున్నారో, చావడం కూడా వదులుకోలేకపోతున్నారు. అది అలవాటుగా మారిపోయింది. చిన్న సిగరెట్ అలవాటుని మానలేని వాడివి, అనేక జన్మల నుండి చచ్చిపోయే అలవాటు ఉన్న నువ్వు మానుకోలేకపోతున్నావు అంటే నువ్వు ఆలోడీ అమరుడవే అని గాయత్రి మంత్రము చెప్తుంది. నిన్ను అక్కడి వరకూ తీసుకుని వెళుతుంది అది. అంత అద్భుతమైన మంత్రాన్ని మీరు కేవలం ఒక గంట జపం చేసుకుంటే చాలు అంటే మనం చేయలేకపోతున్నాము అంటేనే మన సబ్‌కాన్షస్ మైండ్ ఎంత ఘోరంగా ఉందో ఆలోచించుకోండి. ఒక గంట గాయత్రి చేయలేము కానీ గంటలు గంటలు టీ.వి.లు చూడగలుతాము మనం. గంటలు, గంటలు ఇంకోళ్లని క్రిటిసైజ్ చేస్తూ బతకగలము.

అంచేత ఈ క్లాసులలో గాయత్రి మంత్రశక్తితో మీరు మృత్యువుని దాటగలరు అనేది నేను మిమ్మల్ని కన్విన్స్ చేయగలిగితే చాలు అనుకుంటున్నాను నేను. భూసురులు అనేటటువంటి మాట అందుకు వాడబడింది. పృథ్విపై అమరులు మీరు అని చెప్పబడింది. అందువల్ల ఈ గాయత్రి మంత్రాన్ని ఉపయోగించుకునేటటువంటి ఎక్కువ మంది మానవులు ఉన్న ఈ భారతదేశం రత్నగర్భగా, జగద్గురు పీఠముగా ప్రసిద్ధి చెందింది. ఆ జగద్గురు చేతనత్వాన్ని మర్చిపోయి మనం చివరికి ఎలాంటి పరిస్థితులలో ఉన్నామంటే మనం, దీనంగా, బలహీనంగా, ఎంకోడెవడో మనకి ఉద్యోగం ఇస్తే తప్ప జీవించలేనటువంటి స్థితిలో ఉన్నాము. దీన్ని మనమే బ్రేక్ చేయాలి.

దీన్ని బ్రేక్ చేయడానికి నిరంతరము ఈనాటికీ కూడా మన ఋషులు గాయత్రి మంత్రము యొక్క ఎఫెక్ట్‌ని చెబుతూనే ఉన్నారు. నా కోరిక ఏమిటంటే మీలో కొంతమంది అయినా దీనికి స్పందించగలిగి, ఇతరులకి చెప్పే ముందు మీరు మొదలు పెట్టండి చేయడం. బలవంతంగా చేయండి. మీ పిల్లలు స్కూలుకి వెళ్లను అంటే కొట్టి, తిట్టి పంపించడం లేదూ. అలానే మిమ్మల్ని మీరు సవరించుకోలేరా? ఇది ఎంత గొప్పదో మీకు అర్థం అవుతోంది కదా. అది చేసి చూపిస్తున్నారు కదా గురువులు. అంచేత ఎప్పటి నుంచో కాదు, తక్షణం ప్రారంభించాలి ఆ గాయత్రి మంత్రజపము. అది మీ యొక్క శ్రద్ధని, విశ్వాసాన్ని పెంచుతుంది.

ఈ పి.పి.క్వింబై అనేటటువంటి వాడు నేనే క్రైస్ట్‌ని అన్నాడు. క్రైస్ట్ ఏ విధంగా హీలింగ్ పవర్‌ని ఉపయోగించి అనేక మిరకిల్స్ చేసాడో, అదే విధానాన్ని ఉపయోగించి నేను ఈ కుంటి వాళ్లకి, గుడ్డి వాళ్లకి అన్నీ ఇస్తున్నాను అని అన్నాడు ఈ క్వింబై. 5 సంవత్సరాలలో 12 వేల ఇన్‌క్యూరబుల్ డిసీజెస్‌ని క్యూర్ చేసాడు. గుడ్డివాళ్లకి చూపునిచ్చాడు, కుంటి వాళ్లకి కాళ్లని ఇచ్చాడు. హి ఈజ్ ఏ ఫాదర్ ఆఫ్ క్రిస్టియన్ సైన్స్ అయిన మేరీబేకరెడ్డి అనే ఆయన శిష్యుడు. ఎలా వచ్చింది ఆయన దగ్గరకి ఆ హీలింగ్ పవర్.

ఒకామె 12 సంవత్సరాల బట్టి ఏమీ తినలేకపోయేది. రక్తపు వాంతులు అయ్యేవి ఆమెకి. ఈయన దగ్గరకి వచ్చింది. వచ్చాక ఆయన పక్కన కూర్చుని నీకు ఏ రోగమూ లేదు అన్నాడు. లేచి కూర్చుంది, ఆ రోగం పూర్తిగా పోయింది ఆవిడకి. ఆ తరువాత ఆమె ప్రచారం చేసింది ఈ సైన్స్‌ని. మరి మనం ఎందుకు చేయలేక పోతున్నాము? మనకి ఇంట్రస్ట్ లేదు, శ్రద్ధ లేదు కనుక. ఇది వినగానే రాదు, అభ్యాసం కావాలి.

వాళ్లకి ఆధ్యాత్మికత యొక్క సైన్స్ లేదు, గాయత్రి మంత్రము లేదు. వాళ్లు ఇవి సాధించాలంటే ఇంకా ఎక్కువగా కష్టపడాలి. వీళ్ల

జీవిత చరిత్రలు చదివితే వాళ్లు ఎంత కష్టపడ్డారో తెలుస్తుంది. కానీ మనం ఏమీ కష్టపడనవసరం లేదు. కేవలం గాయత్రి మంత్రము నిరంతరమూ రోజూ, ఒక గంట సేపు చేసుకుంటూ ఉంటే మీ జీవితాలు మారిపోతాయి. మినిమమ్ మీకు జరిగేది ఏమిటంటే రోగరహితమైనటువంటి, సంపత్తితో కూడినటువంటి జీవితం మీకు పర్సనల్‌గా లభిస్తుంది. మీరు చాలా గొప్పగా సాధన చేయగలిగారు అనుకోండి, అమరులు అయిపోతారు. ఇంక మీ సాధనని బట్టి ఈ మధ్యన ఎక్కడైనా ఉండవచ్చు మీరు. అంత గొప్పలాభము వస్తుంది అనేటటువంటిది ఈ పవర్ ఆఫ్ మంత్ర. మంత్రము అంటే మననము చేయడం అని. దీనినే ఇంగ్లీషులో ద పవర్ ఆఫ్ థాట్ అంటాము. ఈ థాట్ ఎక్కడకి వెళ్లాలి? మీ చిత్తము, అహంకారములలోకి దూరాలి. అది గుర్తుంచుకోండి. కనిపించేటటువంటి ఈ దృశ్యమాన జగత్తులో మీ కోరికలు ఉంటే సరిపోదు. ఆ కోరిక మీ చిత్తములో ప్రవేశించాలి, మీ అహంకారములో ప్రవేశించాలి.

పానీయంబుల్ త్రాగుచున్ కుడుచుచున్ భాషించుచున్ హాసలీలా నిద్రాదుల్ చేయుచున్ తిరుగుతున్ లక్షించుచున్ సంతత శ్రీనారాయణ పాదపద్మయుగళీ చింతామృతా స్వాద సంధానుడై మరిచెన్ ఈ విశ్వమున్" - ఇక్కడ చిరంత అంటే వర్రీ అవి కాదు, చిత్తములో ప్రవేశించడము అని అర్థము. ఎవడు మరిచిన వాడు? 5 ఏళ్ల బాలుడైన ప్రహ్లాదుడు. ఆ స్థితిలో ఉండడం వల్ల ఏం జరిగింది? ఏనుగులు చేత తొక్కించినా చావలేదు, అతని మేనత్త నిప్పుల మీద కూర్చొబెట్టి, ఆవిడకో స్పెషల్ సిద్ధి ఉంది, ఆ వస్త్రం కప్పుకుని కూర్చుంటే ఆవిడ కాలదు. కానీ ఆవిడ కాలిపోయింది కానీ వీడికి ఏమీ అవలేదు. మీకూ అదే జరుగుతుంది. కానీ కండీషన్ ఏమిటంటే శ్రద్ధ, విశ్వాసము. మీ చిత్తము, అహంకారములలోకి మీరు ప్రవేశించగలగాలి. అది సైంటిఫిక్‌గా అవగాహన చేసుకునైనా మీరు ప్రవేశింపవచ్చు మీరు కష్టపడి, లేదా గాయత్రి మంత్రాన్ని నిరంతరము జపం చేస్తుంటే అది వేలు పట్టుకుని మిమ్మల్ని మీ చిత్తము, అహంకారములలోకి ప్రవేశింపచేస్తుంది. ఏది సులభం?

ఎన్నో చదివి, అర్థం చేసుకుని ఆ పవర్ ఆఫ్ థాట్‌ని డెవలెప్ చేసుకుంటారో, లేక గాయత్రి మంత్రము ద్వారా సులభంగా ఆ పవర్ ఆఫ్ థాట్‌ని డెవలెప్ చేసుకుంటారో, అది మీ మీద ఆధారపడి ఉంది.

తరువాత స్లైడ్ : ఈ స్లైడ్‌లో అనేక పేర్లు కనిపిస్తున్నాయి కదా, అందులో దీపక్ చోప్రా అనే ఆయన అమెరికాలో ఆయుర్వేదా డాక్టర్. కానీ ఆయుర్వేదా వదిలేసి ఈ మైండ్ పవర్ వాటి గురించి ఆయన అనేక సెషన్స్ తీసుకుంటాడు.

ఇలాంటి వాళ్లు ఇండియన్స్, ప్రపంచములో వేలాది మంది ఉన్నారు. మన ముందే ఉన్న సత్యసాయి బాబా ఒక ఉదాహరణ. మన ముందే ఉన్న గణపతి సచ్చిదానంద స్వామి ఒక ఉదాహరణ. కానీ మనం వీళ్లందరిని యోగి, భగవంతుడు అంటామే తప్ప మనస్సు, చిత్తము, అహంకారముని ఉపయోగించుకునే ఈ స్థితికి వచ్చాము అని వాళ్లు చెప్తున్నా మనం వినము. ఈ విద్య ప్రపంచములో 1750 నుండి అంటే 200 సంవత్సరాల నుండి వ్యాపకంగా ఉంది. సర్వత్రా వ్యాపించి ఉంది. మనం కళ్లు మూసుకుని చూడడం లేదు కనుక అంతా మనకి అర్థం అవడం లేదు కానీ, అతి త్వరలో ఈ విద్య మానవజాతి నేర్చుకోకపోతే సర్వనాశనం అయిపోతుంది. కానీ 200 ఏళ్ల బట్టి బీజారోపణతో జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక విద్య, మానసిక శక్తి ప్రపంచాన్ని సర్వనాశనం కానివ్వదు. కానీ నేను కోరుకునేది ఏమిటంటే మన వారసత్వము ఇది. దీన్ని మనం చెప్పగలిగే స్థితిలో ఉండాలి. మనకి వాళ్లకంటే ఎక్కువ జ్ఞానం ఉంది. వాళ్లు మన దగ్గర నుంచి ఈ జ్ఞానాన్ని తీసుకుని పుస్తకం రాస్తే మళ్లీ మనం దాన్ని చదువుకోవడం ఏమిటి? మనకి ఉన్న ఈ ఒక్క గాయత్రి మహావిజ్ఞాన్ పుస్తకం చాలు. వీళ్లందరినీ పక్కకి తోసేసి మనం వాళ్లకి నేర్పవచ్చు. వీళ్లు చేసే మిరకిల్స్ అన్నీ మీరు కేవలం దీనితో చేయవచ్చు చాలా సులభంగా. నా జీవితంలో అలాంటి మిరకిల్స్ చాలా చేసాను. ఆధ్యాత్మిక వేత్తల జీవితాలలో అన్ని మిరకిల్స్ అలా జరుగుతూనే ఉంటాయి. సైంటిస్ట్ స్విచ్ వేసి లైట్ వెలిగించాడు అంటే అది మీకు మిరకిల్‌లాగా కనిపించవచ్చు. కానీ అది మిరకిల్ కాదు కదా. వాడికి ఆ విద్య తెలుసు అందువల్ల చేయగలిగాడు అంతే. అందువల్ల ఈ విద్యను మీరు నేర్చుకోండి మీ సుఖం కోసం, మీ పిల్లల భవిష్యత్తు కోసం, భారతజాతి గొప్పదనం కోసం, మీరు ఏ కారణమైనా పెట్టుకోండి. ఇది మీరు చెయ్యలేదు అంటే మీరే ఊహించుకోండి మీరు ఎంత బలహీనమైన మానసిక స్థితిలో జీవిస్తున్నారో. ఆ బలహీనత పోగొట్టుకోండి. "ఉత్తిష్ఠ జాగ్రత ప్రాప్యవరాన్ నిబోధత". మీరు లేవాల్సింది, కష్టపడాల్సింది. ఏ గురువు ఎంత బాగా చెప్పినా మీరు ఆచరించకపోతే ఫలితాలు రావు.

తరువాతి స్లైడ్ : ప్రిన్సిపల్స్ ఏమిటో అర్థం చేసుకోండి. లైక్ ఎట్రాక్ట్స్ లైక్. సజాతీయ పదార్థాలు ఒకచోట చేరుతాయి అన్నది ఈ ఆధ్యాత్మిక శక్తి యొక్క ఫండమెంటల్ ప్రిన్సిపుల్. ఇది ఒక్కటి మీకు అర్థం అయితే చాలు. ఇది మనిషికే కాదు ప్రకృతికి కూడా అంతే. ఇనుము ఒక ఖనిజము. ఇనప ఖనిజము అంతా ఒకచోట ఉంటుంది. ఇంకెక్కడో కాపర్ ఓర్ ఉంటుంది. అక్కడ ఎంత తవ్వినా కాపరే దొరుకుతుంది మీకు, ఇంకోటి దొరకదు.

మీరు గాయత్రి చేస్తున్నారు మీ ఇంట్లో కూర్చుని. ఈ సిద్ధాంతము ప్రకారము గాయత్రి చేసే వాళ్లు మీ దగ్గరకి రావడం మొదలు పెట్టాలి. ఇది వరకూ గాయత్రి చేసినటువంటి వాళ్ల ఆలోచనలు మీకు రావడం మొదలు పెట్టాలి. ఇది ఆలోచనా సముద్రము కదా. గాయత్రి చేయమనేది ఎందుకు? ఇది నాలుగు ప్లేన్స్ ఆఫ్ మైండ్‌ని పట్టుకుంటుంది. 1)మనస్సు, 2)బుద్ధి, 3)చిత్తము, 4)అహంకారము అనే ఈ నాలుగింటినీ పట్టుకోగలుగుతుంది.

యుగయుగాలుగా ఏన్నో కోట్ల సంవత్సరాల నుండి ఈ గాయత్రి శక్తి ఉంది. అందుచేత నాచురల్‌గా ఈ మంత్రశక్తి ఆ సజాతీయ పదార్థాలని అన్నీ కూడా మీ దగ్గరకి లాక్కొస్తుంది. ఇక్కడ ఎన్ని స్తంభాలు ఉన్నాయి అనేది మీరు తల తిప్పకుండా చెప్పండి ఇప్పుడు. మీకు తెలియదు. ఇప్పుడు లెక్కపెట్టండి. మొత్తం 11 ఉన్నాయి కదా. ఈ స్తంభాలు ఇక్కడ ఎన్నో ఏళ్ల నుంచి ఉన్నాయి. కానీ మీ దృష్టి దాని మీద పెట్టినప్పుడు కాని మీరు వాటిని గమనించలేదు. అలాగే మీరు గాయత్రి మంత్ర జపం చేసుకుంటూ, నాకేం ఫలితాలు రాలేదు అంటే

రావు. మీకు ఈ దృష్టి ఉండాలి. మీరు గాయత్రి మంత్రము చేస్తున్నప్పుడు ఆ సజాతీయ తత్వాలు అన్నీ నా వైపుకి వస్తున్నాయి, వాటిని మీరు గమనించే దృష్టిలో ఉంటే అవి మీ గమనంలో ఉంటాయి తప్ప, లేకపోతే పక్కనుంచి వెళ్లిపోతాయి. తప్పు అదీ మనం చేసేది. దానికి ఏకాగ్రత అఖ్ఖరలేదు. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. చాలా మంది ఆధ్యాత్మిక జగత్తులో ఏకాగ్రత కొనం ప్రయత్నిస్తారు. వద్దు అలా చేయవద్దు. మీకు కావలసిందల్లా తన్మయత్వము. ఆ అనుభూతిలో మీరు కరిగిపోవడం కావాలి అంతే. కానీ గాయత్రితో మీకు తన్మయత్వం ఎందుకురావడం లేదు అంటే మీకు దాని మీద నిజమైన ఇంట్రస్టు లేదు. మరి ఇంట్రస్టు ఎలా వస్తుంది? దాని గొప్పతనం మీకు తెలియడం వల్ల వస్తుంది. ఇది మీ అన్ని సమస్యలను తీర్చి మీకు అమరత్వాన్ని ప్రసాదిస్తుంది అని మీరు రియలైజ్ అవడం వల్ల వస్తుంది. ఇవి కట్టుకథలు కావు, అందరి సాధకుల యొక్క అనుభవం అన్నది మీరు నిరంతరము స్వాధ్యాయము చేసుకుంటూ ఉండాలి. అప్పుడు మెల్లిమెల్లిగా మీరు గాయత్రి మంత్రములో తన్మయత్వము చెందుతారు.

ఈ మంత్రాన్నే ఉపయోగించుకునే సృష్టికి ప్రతిసృష్టి చేసాడు. పిల్లలు లేని వాళ్లకి పుత్రకామేష్టి యజ్ఞము ద్వారా పిల్లలని పుట్టించాడు. అంత గొప్ప మంత్రాన్ని చేయడానికి విసుగు వస్తే ఎలా. శ్రద్ధ, విశ్వాసము లేదు అందువల్ల అలా జరుగుతోంది.

కానీ ఈ మంత్రము చేసుకోవడం వల్ల మీ జీవితాలలో సుఖము, సమృద్ధి అనవరతంగా వస్తుంది కనుక జాగ్రత్తగా చేసుకోండి. ఇంత తెలిసినా కూడా ఎందుకు చేసుకోలేకపోతున్నాము అంటే శ్రద్ధ, విశ్వాసము లేదు కనుక. మన ఎడ్యుకేషన్ సిస్టమ్ ఈ శ్రద్ధని, విశ్వాసాన్ని నాశనం చేసింది. చివరకి తల్లితండ్రుల మీద కూడా నమ్మకం లేదు మనకి. అంతెందుకు ఆఖరికి మన మీద మనకే నమ్మకం లేదు చాలా మందికి. మేం చేయగలమా మాస్టారు అని నన్ను అడుగుతారు. చేయగలను అని మీకే నమ్మకం లేకపోతే ఎలా? అంతలా మన ఎడ్యుకేషన్ సిస్టమ్ భ్రష్టు పట్టింది. మన ఆలోచనా సామర్థ్యము అంత బలహీనమై పోయింది. ఒక మంచి పని రోజుకి ఒక గంట సేపు ఒక సంవత్సరము పాటు చేయగలమా అనేది మీకు అపనమ్మకం. అది మన దౌర్భాగ్యం. మీ అపనమ్మకం వల్లే మీరు చేయలేరు. "భవానీ శంకరౌ వందే శ్రద్ధా విశ్వాస రూపిణౌ" - నేను చేయగలను అని, నాకా నమ్మకం ఉంది అనుకుంటే చేసేయగలుగుతారు. అదీ ఈ పవర్ ఆఫ్ అంటే.

గాయత్రి శక్తిని ఈనాటి దేశకాల పరిస్థితులకి తగ్గట్టుగా మౌల్డ్ చేసారు ఇద్దరు వ్యక్తులు. దయానంద సరస్వతి ఒకరు, శ్రీరామశర్మ ఆచార్య అనే మా గురుదేవులు రెండవ వారు. గాయత్రి మంత్రము అదే, సైన్స్ అదే, విధానము అదే. గాయత్రి మంత్రాన్ని మార్చలేదు, దాని శక్తిని మార్చలేదు కానీ గాయత్రి మంత్రశక్తిని ఉపయోగించుకునే విధానాన్ని ఈనాటి దేశకాల పరిస్థితులకు తగ్గట్టుగా మౌల్డ్ చేసారు ఆయన. అందుచేత ఆ కృతజ్ఞతతో మనం ఆయనని గురువుగా స్వీకరిస్తాము.

మనం ఏదైనా తప్పు చేస్తే ఆపుతాడు అని మనకి ఉంటే మనలో శ్రద్ధ వస్తుంది. మరి ఇప్పుడు ఈయన భౌతికంగా లేడు కదా అని అనుమానం వస్తుంది మీకు. కానీ గురుచేతనత్వానికి మనం ఒక డెఫినేషన్ చెప్పుకుంటాము. "అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరం తత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవే నమః" సర్వత్రా వ్యాపించి ఉన్న అలాంటి గురువు ఒక శరీరంలోనే ఉంటాడు అన్న మూర్ఖత్వం నుంచి మనం ఎందుకో బయట పడలేకపోతున్నాము. అలాంటి ఆయన ఈ శరీరంలో కూడా ఉన్నాడు అంతే తప్ప ఈ శరీరంలో మాత్రమే లేడు అది అర్థం చేసుకోండి. అందుచేత మీరు గురువు యొక్క ఏ రూపాన్ని అయినా ఎన్నుకోవచ్చు. కానీ మీరు నేర్చుకోవాల్సింది ఏమిటంటే ఈ గురువులందరూ కూడా ఒకే చేతనత్వం చూపిస్తున్నారు తప్ప, ఈ గురువులు అందరూ వేరు వేరు కాదు అనేవి గుర్తుంటే మనకి ఈ దెబ్బలాటలు ఉండవు. కానీ నోటితో అనేది ఆచరణలో మనకి రావడం లేదు.

తరువాతి సైడ్: గాయత్రి చేసేస్తూ ఉంటే ఖచ్చితంగా మీ జీవితాలలో చాలా పాజిటివ్ రిజల్ట్స్ వస్తాయి అన్నది కొన్ని కోట్ల మంది యొక్క అనుభవం. కానీ మీకు మరింత తొందరగా ఫలితాలు రావాలి అంటే మొదటి నియమం ఏమిటంటే ఆహారంలో మార్పు రావాలి.

ఎందుకు మార్పు రావాలి? ఎందుకంటే ఆహారం వల్లే మనస్సు ఏర్పడుతుంది కనుక. నేను మనస్సు అన్నప్పుడల్లా కేవలం చేతన మనస్సు గురించే మాట్లాడడం లేదు, నాలుగు భాగాలు గల మనస్సుని గురించి అంటే మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారముల గురించి మాట్లాడుతున్నాను. ఈ నాలుగు భాగాలని మీ ఆహారం తయారు చేస్తుంది.

మీ పిల్లలు మీ మాట వినడం లేదా, వాడి ఆహారంలో సరియైన మార్పులు తెస్తే వాడే వింటాడు. మనస్సు మార్చడం కష్టం, కానీ ఆహారం మార్చడం చాలా సులభం. ఏ విధమైన ఆహారం తింటే ఏ విధమైన మనస్సు వస్తుంది అనేది భగవద్గీత 17వ అధ్యాయంలో 7, 14, 15, 16, 17, 18,19 శ్లోకాలలో చెప్పబడ్డాయి. ఆహారం ఎలా ఉండాలి, మీ శారీరక నియమాలు ఎలా ఉండాలి? మీరు వాడే భాష ఎలా ఉండాలి? మీ మనస్సు ఎలా ఓరియంటెడ్ అయి ఉండాలి? మీరు మీ జీవితంలో తపస్సు ఎలా చేయాలి?

మూడు రకాలైనటువంటి తపస్సులు అక్కడ చెప్పబడుతున్నాయి. తపస్సు అంటే ఎలా చేసుకోవాలి? తెలుసా మీలో ఎవరికైనా? హిమాలయాలలో ఋషులు తపస్సులు ఇప్పటికీ చేస్తున్నారు నందనవనం అనే స్థలంలో. అందులో ఉన్న అతి చిన్న బాలుడి వయస్సు 20,000 సంవత్సరాలు. ఇంకా పెద్దవాళ్లు చాలా మంది ఉన్నారు సశరీరము నందనవనములో ఈనాటికీ కూడా.

తపస్సు అంటే ఇంద్రియ నిగ్రహం. సమయాన్ని నిగ్రహించుకోవడం తపస్సు. వాక్కుని నిగ్రహించుకోవడమే తపస్సు. అర్థ సంయమనమే తపస్సు. అందుచేత మీరు తపస్సు చేసుకోవాలి అనుకుంటే హిమాలయాలకే పోనక్కరలేదు. నాలుగు రకాలు తపస్సులు ఉన్నాయి మొత్తము. శివా అంటాము. ఎస్.ఐ.వి.ఏ.

ఎస్=సమయము, ఐ=ఇంద్రియము, వ=వాక్కు, ఏ=అర్థ సంయమనము లేదా వనరులు. ఈ నాలుగు మీరు కంట్రోల్ చేసుకోవడం నేర్చుకోవడమే తపస్సు. అది మూడు రకాలైనటువంటి తపస్సులుగా సాత్విక, రాజసిక, తామసిక తపస్సులుగా ఉన్నాయి అని

17వ అధ్యాయంలో 17, 18, 19 శ్లోకాలలో చెప్పాడు. గాయత్రి మంత్రముతో పాటు వీటిని కూడా మీ జీవితాలలో పెట్టుకోండి.

ఏడు పాయింట్ ఉన్నాయి ఇక్కడ. 1) ఆహారంలో మార్పు, 2) భౌతిక జీవితంలో మార్పు, 3) వాక్కుని ఉపయోగించుకోవడంలో మార్పు, 4) మనస్సు ఎలా ఓరియంట్ అవ్వాలో మార్పు, 5) మీకు కావల్సిన నీడ్ బట్టి ఈ మూడు తపస్సులలో ఏదో ఒకటి చేసుకోవచ్చు. ఎడ్యుకేషన్ గురించి చేస్తున్నప్పుడు సాత్విక తపస్సు అని, ధనానికి సంబందించినది వచ్చినప్పుడు రాజసిక తపస్సు అని, భౌతిక జగత్తుకి సంబంధించినవి కావలసి వచ్చినప్పుడు తామసిక తపస్సు అని చేస్తారు.

ఈ మూడూ అవసరమే. హ్రీం , శ్రీం, క్లీం, అనే మూడూ కావాలి. తామసికమైనది వద్దు అనుకోవద్దు. అంచేత ఆ గందరగోళంలో పడకండి. ఎక్కడో తప్పు పడిపోయింది, అన్నీ అవసరమే అది గుర్తుంచుకోండి.

తరువాతి స్లైడ్ : ఈ మధ్య కాలంలో ఈ గాయత్రి మంత్రశక్తిని సంపాదించి లాభాలను పొందిన చాలా మంది గురించి గాయత్రి మహావిజ్ఞాన్ పుస్తకంలో ఇచ్చారు. వీటిలో ఒకటి నేనుఎన్నుకున్నాను. మాధవాచారి అని ఒక ఆయుర్వేదిక్ యోగి. అతను "మాధవనిధానము" అనే ఒక ఆయుర్వేద పుస్తకం రాసాడు. ఇంక దానిలో అంతకంటే మంచి పుస్తకం ఇంకోటి లేదు అన్నంత గొప్ప పుస్తకంఅది.

అయన బృందావనంలో 13 సంవత్సరాల పాటు సంవత్సరానికి 24 లక్షల చొప్పున గాయత్రి చేసాడు. గాయత్రి మంత్రము గురించి ఏం చెప్పబడుతుంది అంటే, 24 లక్షలసార్లు మంత్రజపం చేస్తే అది సిద్ధిస్తుంది అని చెప్తారు. దాం తరువాత ఆ మంత్రాన్ని ఉపయోగించుకుని ఏదయినా చేయవచ్చు. పాపం ఈయన చేసాడు, కానీ ఎక్కడున్న వాడు అక్కడే ఉన్నాడు. ఏమీ లాభం రాలేదు. వినుగు ఎత్తిపోతే ఎవడో చెప్పాడు, గాయత్రి మంత్రసాధన అంత తొందరగా ఫలించదయ్యా, భైరవ సాధన చేయి అన్నాడు. ఆ భైరవ సాధన కాశీలో చేసాడు. నేను ఎందుకు ఈ ఉదాహరణ చెప్పున్నానో అర్థం చేసుకోండి. ఏ సాధన ఎక్కడ చేయాలో అక్కడ చేయాలి తప్ప, మీ ఇష్టం వచ్చినట్టుగా చేస్తాము అంటే కూడా ఫలితాలు రావు, దాన్ని నేను జియోపాలిటిక్స్ అనే పేరుతో మీకు ఇంట్రడ్యూస్ చేసాను. మీరు చేసే సాధనా స్థలము కూడా ఆ సాధనకి అనుకూలమైనది అయి ఉండాలి. మీరు పరీక్షకి చదవాలి అంటే ఏ నైట్‌క్లబ్‌కో వెళ్లి చదవరు కదా. దానికి తగిన వాతావరణములో ఉండి చదువుతారు. అలాగే గాయిత్రి మంత్రసాధన బృందావనములో చేయాలి. బృందావనములో అంటే బృందములో అంటే సామూహికముగా చేయాలి. వంటరిగా చేయకూడదు. ఈనాడు గాయత్రి మంత్రము యొక్క ఫలితాలు మానవులకి రాకపోవడానికి మెయిన్ కారణం అది. పూర్వకాలంలో ఋషులు ఆశ్రమాలలో బ్రహ్మచర్య దీక్ష తీసుకుని అందరూ కలిసి చేస్తూ ఉండేవారు. ఆ మంత్రము ఫలించేది.

సరే అతను మహాస్మశానం కనుక భైరవసాధన కాశీలో చేసాడు. 6 నెలలలో ఫలితం వచ్చేసింది. భైరవుడు ప్రత్యక్షం అయ్యాడు, ఎందుకు నాయనా నన్ను పిలిచావు అని అడిగాడట. ఎవరు పలకరిస్తున్నది, నాకెవరూ కనిపించడం లేదు అన్నాడు ఈయన. నేను నీ ముందుకు రాలేను, నేను నీ వెనకాతల ఉన్నాను. అడుగు ఏం కావాలో అన్నాడు భైరవుడు.

13 సంవత్సరాల పాటు గాయత్రి చేసిన వ్యక్తి కదా, సాత్వికమైన ఆలోచనలే ఉన్నాయి మనస్సులో ఇంకా. అసలు నువ్వు నా ముందుకు ఎందుకు రావడం లేదు అని అడిగాడు. గాయత్రి మంత్రసాధన చేసిన వాడి ముందుకి ఏ దేవతా రాలేదు, గాయత్రి దేవత తప్ప. అదే మెజస్టీ అన్నమాట. మరయితే నేను 13 సంవత్సరాల నుండి 13 మహాపురశ్చరణలు చేసాను కదా, నా కెందుకు లాభాలు రాలేదు అని అడిగాడు. నువ్వు పాత 13 జన్మలలో చేసిన కొన్ని ఘనకార్యాలు ఉన్నాయి. ఒకొక్క పురశ్చరణతో ఒకొక్క ఘనకార్యం కాన్సిల్ అయ్యింది. ఇప్పుడు నువ్వు చేస్తే సక్సెస్ అవుతావు అని చెప్పాడు. చాలా థాంక్యూ అని చెప్పి మళ్లీ బృందావనానికి వెళ్లాడు. బృందావనానికి వెళ్లి మళ్లీ ఓ అనుష్టానం చేసాడు. అతను చాలా గొప్ప ఆయుర్వేదా డాక్టర్ అయ్యాడు, అపర ధన్వంతరి అని పేరు తెచ్చుకున్నాడు. అంచేత ఆ సాత్వికమైన లక్షణాలు అంటే ఇతరులకి సహాయపడే లక్షణాలు చాలా అభివృద్ధి చెందుతాయి.

ఇంకో ఉదాహరణ ఏమిటంటే భారత్ మాతా మందిర్ అని కాశీలో ఉంది. హిమాలయాలు, కాంచన,గంగ, ఎవరెస్ట్ అలాంటివి అన్నీ కూడా అదే ప్రొపోర్షన్‌లో అక్కడ స్థాపించారు. దాని శిలాన్యాసం జరిగినప్పుడు, రెండు వందల రోజుల పాటు 24 లక్షల గాయత్రిమంత్రజపం అయ్యేటట్టు చేసారు కొంత మంది కలిసి. పూర్ణాహుతి చేసారు. ఎండి పోయినటువంటి చెట్టు చిగురించింది. దీన్ని మదన్‌మోహన్ మాలవ్యా, మోతిలాల్ నెహ్రూ వీళ్లందరూ కూడా ప్రత్యక్షంగా చూసారు. చచ్చిపోయినటువంటి,ఎండిపోయినటువంటి చెట్టు చిగురించింది. ఇది పాజిటివ్ యాస్పెక్ట్స్ గాయత్రి మంత్ర సాధనతో వచ్చేవి.

తరువాతి స్లైడ్ : స్త్రీలు-గాయత్రి :

ఇది ఒక పెద్ద విషయం. ఇప్పటికీ నన్ను అడుగుతూనే ఉంటారు ఆడవాళ్లు గాయత్రి చేయచ్చా, చేయకూడదా అని. శ్రీరామశర్మ ఆచార్యలాంటి వ్యక్తి అనేకసార్లు సంవత్సరాల తరబడి అందరూ గాయత్రి చేయచ్చు, స్త్రీ, పురుష భేదం లేకుండా అని చెప్పినా కూడా ఎగ్గొట్టడానికి అడుగుతారు అని అనిపిస్తుంది నాకు. వేషాలు వద్దు. స్త్రీలు ఖచ్చితంగా గాయత్రి చేయచ్చు. ఈ గాయత్రి ఉపాసన నారదుడు చెప్పినట్టుగా చేయడం వలననే సావిత్రి సత్యవంతుడిని రక్షించుకోగలిగింది. అమరత్వాన్ని సాధిస్తుంది అని చెప్పినటువంటి ఆ కథ అరవిందో యొక్క సావిత్రి యొక్క కథ మొత్తము కూడా స్త్రీల గాయత్రి గురించే చెప్పబడింది. గాంధారి మహాభారతంలో, శారదామాత, రామకృష్ణపరమహంస భార్య, మదర్ మీరా, అరవిందో శిష్యురాలు, పూజ్య గురుదేవుల భార్య భగవతీదేవి మాతాజీ, వీళ్లందరూ కూడా గాయత్రి ఉపాసన చేసి వాళ్లే చాలా ఆనందంగా జీవించడం కాకుండా, చాలా మంది జీవితాలలో ఆనందాన్ని సృష్టించగలిగారు.

స్త్రీలు సంధ్యావందనము కూడా చేసేవారు అని మనకి తెలుసు. రామాయణంలో హనుమంతుడు లంకలో సీత కోసం అన్ని చోటా వెతికి, కనపడక పోయేసరికి చివరకి సరోవరం దగ్గర కూర్చుంటాడు. ఎందుకు అంటే ఖచ్చితంగా సీత సంధ్యావందనము చేసుకోవడానికి

వస్తుంది అని. జైల్లో ఉన్నా, ఎక్కడ ఉన్నా సంధ్యావందనము, గాయత్రి మంత్రజపము ఎంత ముఖ్యమైనదంటే పూర్వకాలంలో ఆ ఫెసిలిటీ ఇచ్చేవారు.

కైకేయి, కౌసల్యా కూడా కొన్ని విశేష పరిస్థితులలో గాయత్రి మంత్రాన్ని ఎలా ఉపయోగించుకున్నారో రామాయణంలో చెప్పబడి ఉంది. ఋగ్వేదములో చెప్పబడి ఇల్లా ఉంది. స్త్రీలకు గాయత్రి మంత్రము నిషిద్ధము అయితే కొంతమంది వారు మంత్రద్రష్టలు, ఋషికలు ఎలా అయ్యారు? ఋగ్వేదములో సుమారు 38 మంది ఋషి కన్యల పేర్లు వస్తాయి. ఋషి భార్యల యొక్క పేర్లు వస్తాయి. వాళ్ళు వేద మంత్రాలని దర్శించారు అని అందులో ఉంటే, వాళ్ళకి వేదమే చదువుకోవడానికి అధికారము లేకపోతే వాళ్ళ మంత్రద్రష్టలు ఎలా అయ్యారు? స్త్రీలు యజ్ఞము, సంస్కారములలో, పూజలలో ఏ విధముగా పాల్గొనగలరు? అసలు స్త్రీ లేకపోతే నువ్వు అసలు యజ్ఞమే చేయలేవు. రాముడు అసలు సీత లేకపోతే బొమ్మ సీతని పెట్టుకుని యజ్ఞము చేయడం మనకి తెలుసుకదా.

స్త్రీలను వివాహములలో, ఇతర ఉత్సవములలో వేదమంత్రములు ఉచ్చరించమంటారు కదా, వేదమంత్రములు లేకుండా సంధ్యాహోమము వారెట్లు చేయగలరు? అనసూయ, అహల్య, అరుంధతి, మదాలస మరియు అనేకులు వేదశాస్త్రములలో ప్రావీణ్యులు ఎలా అయ్యారు? శంకరాచార్యుల వారు మండనమిశ్రుడు పోటీ చేసుకుంటూ ఉంటే మండనమిశ్రుడి భార్య జడ్జి.

అవిడకి నలెడ్జ్ రాకుండా జడ్జి ఎలా అవుతుంది. శంకరాచార్యుల వారు అవిడ జడ్జిమెంటుని ఒప్పుకుంటాను అన్నాడు. శంకరాచార్యుల వారు మామూలు మేధావి కాదు కదా. అర్థాంగి అని పిలుస్తూ జ్ఞానసముపార్జనలో, మతములో వారి పట్ల వివక్షత ఎలా చూపగలము? స్త్రీలకి పుట్టిన పిల్లలకి ఉన్న అర్హత స్త్రీలకి లేకపోవడమేమిటి అని ఇలా గురువు ఓ సీరిస్ ఆఫ్ ప్రశ్నలు ఇచ్చారు. ఇవంతా నేనెందుకు చెప్తున్నాను అంటే మిమ్మల్ని కూడా చాలా మంది అడుగుతారు. వాళ్లలా అడిగారు అని చెప్పి మీరు మానేస్తారు. శ్రీరామశర్మ ఆచార్య అనేటటువంటి ఒక అద్భుతమైన వ్యక్తి, మహాతపస్వి చెప్పాడు అంటే, ఎక్స్‌పర్ట్ చెప్పాడు అంటే వినరు మీరు. రిక్షావాడు చెప్తే వింటారు మీరు.

అందేత ఎప్పుడైనా ఏదయినా విషయం గురించి నిర్ణయం తీసుకునే ముందు ఈ సింపుల్ కామన్‌సెన్స్ మీరు ఉంచుకోండి. నిపుణుడి అభిప్రాయానికి విలువ ఇవ్వండి. ఏమీ తెలియనిటువంటి, దారిన పోయేవాడి మాటకి విలువ ఇవ్వద్దు.

--- స్వస్తి ---

## గాయత్రి మహావిజ్ఞాన్ 6వ క్లాసు

8-10-03 సాయంత్రము 6.30 నుండి 8.30 వరకూ

ఈనాడు మనకి చాలా ముఖ్యమైనటువంటిది. మానవజాతి ఈ మహావిద్యను నేర్చుకోవడానికి తగినటువంటి స్థాయికి వచ్చింది అని మనం అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈనాడు భౌతిక జగత్తులో కనుక మనం చూసుకుంటే అనేక తత్వాల మీద మనకి పరిపూర్ణమైన అధికారం వచ్చింది అని అర్థం అవుతుంది. పృథ్వీతత్వము మీద, జలతత్వము మీద, అగ్నితత్వము మీద, పూర్తి అధికారం వచ్చింది. ఈ తత్వాలు ప్రపంచము అంతటా వ్యాపించి ఉన్నాయి. ఒక పృథ్వి గ్రహం మీదే లేదు, ప్రపంచం అంతటా వ్యాపించి ఉన్నాయి. ఈ ప్రిన్సిపల్స్, తత్వాలు ఎక్కడెక్కడ ఉన్నాయో, అక్కడక్కడ ఇదే నియమాలు మనం ఉపయోగించుకుంటాము.

తేడా ఎక్కడ వస్తోంది అంటే, పృథ్వి మీద ఉన్న గురుత్వాకర్షణ శక్తికంటే చంద్రుడి మీద ఉన్న గురుత్వాకర్షణ శక్తి 1/6 వంతు తక్కువ. ఇక్కడ 60 కిలోలు ఉన్నవాడు అక్కడ 10 కిలోలే ఉంటాడు. కానీ గ్రావిటేషనల్ నియమం అదే ఉంది. ఇక్కడ 60 కిలోలు ఉన్న అలవాటు కనుక భూమికి అనుకుని నడుస్తాడు, అక్కడ గాలిలో తేలతాడు. ఈ విషయాన్ని అర్థం అయ్యేటట్టు చెప్పే మాటలను గాయత్రి మంత్రములో "వ్యాహృతులు" అంటారు. వ్యాహృతులు అంటే వ్యాపించేది అని అర్థం. భూర్, భువః, స్వః - ఈ వ్యాపన భౌతిక క్షేత్రములోనే కాదు, చేతనత్వములో కూడా ఉంది.

ఇప్పుడు మనం చదువుకుంటున్న విషయము దేనినైతే మనం ఆధ్యాత్మికత అంటున్నామో, నిజానికి అది మన చేతనత్వము యొక్క విజ్ఞానము. ఆధ్యాత్మికత ఎలా ఉపయోగపడుతుంది అని అడుగుతారు నన్ను అందరూ, కానీ ఎలా ఉపయోగపడదు అని అడగాలి అసలు. ఎందుకంటే అది ఉపయోగపడని క్షేత్రము అసలు లేనే లేదు కాబట్టి. అది ఉపయోగపడనటువంటి విజ్ఞానము లేదు. ఎక్కడైనా కూడా ఆ చేతనత్వమే ఉపయోగపడుతుంది. అసలు ఐన్‌స్టీన్స్ థియరీ అదే. థియరీ ఆఫ్ రిలెటివిటీ ఏమిటంటే నువ్వు ప్రయోగం చేస్తున్నప్పుడు, ప్రయోగం చేస్తున్నటువంటి వాడు కూడా ప్రయోగములో భాగమే.

స్టాటిస్టిక్స్ అనే సైన్సు దాన్ని నిరూపిస్తుంది. నీ దృష్టికోణాన్ని బట్టి ఒక విషయం కానీ, ఒక వస్తువుకానీ మంచిదా, చెడ్డదా అనేది ఆధారపడి ఉంటుంది. అది చేతనత్వము అంటే. మీ జీవితాలలో జరిగే సంఘటనలన్నీ కూడా వాటంతట అవే జరిగిపోతున్నాయి అని మీకు అనిపిస్తుంది. స్థూలజగత్తు అంతా కూడా ఒక విశాలమైనటువంటి శక్తి ధారలలో, సూర్యుడి చుట్టూ గ్రహాలు, ఈ సూర్యుడు, గ్రహాలు కలిసి ధ్రువనక్షత్రం చుట్టూ, ఈ ధ్రువనక్షత్రము అది కలిసి ఇంకో మహా సూర్యుడి చుట్టూ, అలాగా ఒక పెద్ద మహాయంత్రము సృష్టిలో తిరుగుతోంది. అందులో మీ పాత్ర ఏమీ లేదు అనుకుంటున్నారు. కానీ ఆధ్యాత్మికత ఏం చెప్తోంది అంటే అసలు ఈ మొత్తం సృష్టిలో మీ పాత్రే చాలా ప్రముఖమైనది అని.

ఎందుకు పనికిరానటువంటి ఈ విశాల ప్రపంచములో నగన్యమైనటువంటి, తుచ్ఛమైనటువంటి, హీనమైనటువంటి, బలహీనమైనటువంటి పాత్రాధారులుగా జీవిస్తున్న మనం, ఆధ్యాత్మిక విద్య ఎప్పుడైతే నేర్చుకుంటామో, మీరే సృష్టికి అధిపతి అవుతారు. ఆ చేతనత్వమార్పు మీలో రావాలి. ఆ పని చేసే ధైర్యం మీలో రావాలి. అదీ విశ్వాసము అంటే.

మనం మన శరీరాల మీద ప్రజాభిప్రాయము అనేటటువంటి ఒక బలహీనతతో జీవిస్తున్నాము మనం. ఈ భౌతిక శరీరం కొన్ని పనులు మాత్రమే చేయగలదు. ఈ రైళ్లు కనిపెట్టిన కొత్తలలో సైంటిస్టులు రైళ్లు కనుక 12 మైళ్ల వేగంకంటే ఎక్కువ స్పీడ్‌తో వెళితే దానిలోని మనిషి చచ్చిపోతాడు అని అనుకునే వారు. అప్పటికి వాళ్లకి తెలిసిన జ్ఞానం అది, వాళ్ల శ్రద్ధ అది, దాన్ని బట్టి వాళ్ల విశ్వాసం అది. అందువల్ల వాడు ప్రెసిడెంట్‌కి ఉత్తరం రాశాడు. "యోయోశ్రద్ధసయేసవాః" మరి ఈనాడు రైళ్లు ఏ వేగంతో వెళుతున్నాయి. ఎలాగయితే ఇంజను యొక్క సామర్థ్యాన్ని మనం తక్కువ అంచనా వేసుకుని, దాని సామర్థ్యాన్ని చాలా రోజులు ఉపయోగించుకోలేకపోయారో, మీరు కూడా మనుష్యుల యొక్క స్పీడ్, సామర్థ్యాలని తెలుసుకోలేకపోతున్నారు. మీ శరీరంలో అనంతమైన శక్తి కేంద్రాలు ఉన్నాయి. ఆ శక్తి కేంద్రాలు అన్నీ కూడా శబ్దము మీద ఆధారపడి పని చేస్తాయి. అంచేత శబ్దము యొక్క శక్తిని, ధ్వని యొక్క శక్తిని, అక్షరాల యొక్క శక్తిని మీరు ఉపయోగించుకోగలిగితే ప్రపంచములో మీ శరీరము చేయలేని ఏ పనీ లేదు. అది వారు చెప్పేటటువంటి ప్రిన్సిపల్. మొత్తము ఆధ్యాత్మికత, గాయత్రి మంత్రము, మొత్తము దుర్గాసప్తశతి, మొత్తము భగవద్గీత, ఆధ్యాత్మికత పేరుతో ఏ స్తోత్రము రాయబడినా, దాని ఉద్దేశ్యము ఇంతే. మానవ శరీరము యొక్క సామర్థ్యము అనంతము. ఆ సామర్థ్యము యొక్క అంతు చూడలేరు. నారదుడు దేవర్షి స్థితికి వెళ్లాడు. ఋషి, తరువాత మహర్షి, తరువాత రాజర్షి, తరువాత బ్రహ్మర్షి తరువాత దేవర్షి. ఎంచేత? ప్రస్తుతం మీకు పది ఇంద్రియాలే ఉన్నాయి కనుక ప్రతీ మానవశరీరధారికి కూడా ఆ దేవర్షి స్థాయికి వెళ్లవచ్చు.

ఈనాడు ఒక ఋషికి, మహర్షికి తేడా తెలియదు మనకి. అందరూ ఒకటి కాదు. రాజర్షి స్థాయి నుండి బ్రహ్మర్షి స్థితికి వెళ్లడానికి విశ్వామిత్రుడనే మంకుపట్టు కలిగిన వాడికి వశిష్ఠుడి 99 మంది పిల్లలని చంపితే కానీ అవలేకపోయాడు. అంటే రాజర్షికి, బ్రహ్మర్షికి తేడా మీరు ఊహించగలుగుతున్నారు కదా. చేతనత్వములలో తేడా. సూక్ష్మ జగత్తులోకి వెళ్తున్నకొద్దీ మన శక్తి పెరిగిపోతుంది. మూడు చేతనత్వ స్థాయిలు మనకే తెలును. మనము జాగృత, స్వప్న, నిద్రావస్థలలో ఉన్నాము అని మనకి తెలును.

భౌతిక జగత్తులో కంటే మనం స్వప్నములలో ఎంతో ఎక్కువ సుఖపడగలము అని అయితే మనకి తెలును, స్వప్నము యొక్క రకాన్ని బట్టి అది ఉంటుంది. భౌతికజగత్తులో మీ కోరికలు తీరడానికి సమయం అనేది అడ్డు తగులుతుంది. స్వప్న సుఖం ఎందుకు చాలా గొప్పది అంటే మీకు నచ్చినటువంటి సీన్స్ మీరు చూడగలరు స్వప్నాలలో. జాగృతావస్థలో కంటే, భౌతిక స్థితిలో ఉన్న మనము కంటే స్వప్నావస్థలో ఉన్న మనము ఇంకా సుఖముగా ఉంటాము అందులో జీవించగలిగితే.

మీరు ఇంకొంచెం సాహసం చేయగలిగితే అంటే కొంచెం మీరు మిగితా వారి కంటే వేరుగా ఆలోచించగలిగితే మీ యొక్క స్వప్నాన్ని భౌతిక జగత్తులో ఉన్న అనేకమందకి అందచేయగలరు.

మీరు కలలలో చూసిన దాన్ని ప్రపంచముకి సాకారముగా అందచేయగలరు. సైంటిస్టులు చేసేది అదే. మనిషి ఆకాశంలోకి ఎగరగలడు అని మొదట వాళ్లు స్వప్నం చూసారు. సుమారు 300 ఏళ్ల కిందట ఆ స్వప్నం చూసినప్పుడు, 1604లో లియోనార్డో విన్సీ అనేటటువంటి ఒక సైంటిస్టు, చాలా మంది ఆయనని మొనాలిసా పెయింటర్‌గానే గుర్తిస్తారు కానీ ఆయన పెద్ద సైంటిస్టు కూడా. అతను దీని గురించి అనేక డ్రాయింగ్స్ గీసాడు. అప్పుడు అతన్ని పిచ్చివాడా, మనిషికి ఎగిరే సామర్థ్యము ఉండవలసి ఉంటే భగవంతుడు చేతులు ఇచ్చేవాడే కాదు, రెక్కలు ఇచ్చేవాడు అన్నారు. లేదు ఎలాగయినా ఇది చేయవలసిందే అనుకుని అనేక ప్రయోగాలు చేసాడు, చనిపోయాడు. అప్పటి నుండి 1902 వరకూ అనేకమంది ఈ స్వప్నాన్ని భౌతిక జగత్తులోకి తేవడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. చివరికి 1902లో ఇద్దరు సోదరులు తమ మొత్తము ఆస్తిని కరిగించేసుకుని మొట్టమొదట సారి ప్రపంచములో 2 నిమిషాల పాటు ఎగిరారు. అంటే కొంత మంది వ్యక్తులు, మానవజాతికి వాళ్ల యొక్క స్వప్నాన్ని అందించడానికి 300 ఏళ్లు పట్టింది. అంటే మీరు మానవజాతికి ఇష్టం లేకపోయినా, నమ్మకపోయినా వాళ్లకు స్వప్నాలను అందించవచ్చు. కానీ మీకు శ్రద్ధ, విశ్వాసము ఉండాలి అది చేయగలము అని. మీరు నమ్మాలి, అది సాధ్యమే అని. కానీ ఈనాడు ఇటువంటి స్వప్నాలను చూసి మానవజాతికి ఆ స్వప్నాలను అందించడానికి ప్రయత్నించిన అనేకమంది మహనీయుల వల్ల ఈనాడు కొన్ని విచిత్రమైన పరిస్థితులను కూడా మానవజాతి ఒప్పుకోవడానికి రెడీ అవుతోంది.

ఉదాహరణకి ఒక వ్యక్తి మీ దగ్గరకి వచ్చాడు. నేను ఒక మందు కనిపెట్ట దలచుకున్నాను అన్నాడు. దేనికి మందు కనిపెట్టదలచుకున్నావు? కాన్సర్‌కి మందు కనుక్కుందాము అనుకుంటున్నాను, దానికి కావలసిన వనరులు మీరు ఇస్తే నేను కనిపెట్టదలచుకున్నాను. ఇప్పుడు రీసెర్చ్ అనే పేరుతో జరిగేది అదే. కానీ ఆ రీసెర్చి సెంటర్‌కి వెళ్లి నువ్వు మందు ఎలా కనిపెడతావు, దానికి ఏదయినా బేసిస్ కానీ, కారణం కానీ ఉందా అంటే ఏమీ లేదు. వాడికి కాన్సర్ అంటే ఏమిటో కూడా తెలియదు అప్పటికి, తెలిస్తే మందు ఉండేదిగా. అంటే అప్పటి వరకూ వాడు గాలిలో మేడలే కడుతున్నాడు మందు కనిపెడతాను అని చెప్పి, అంటే స్వప్నములే దర్శిస్తున్నాడు వాడు. ఆధారం ఏమీ లేదు. కానీ దాన్ని మనం సైన్స్ అంటున్నాము.

కానీ గాయత్రి మంత్రము ద్వారా అనేక యుగాల నుంచి అనేకమంది మేము ఈ ఫలితాలు పొందాము అని చెప్తూ ఉంటే మీరు నమ్మరు. అందుచేత దాన్ని మీరు ఉపయోగించుకోలేకపోతున్నారు. మీ శ్రద్ధ, విశ్వాసము మీకు ఆ శక్తిని కలుగ చేస్తుంది. నేను ఇది చేయగలను అని అనుకుంటే మీరు చేయగలరు. అందుచేత ఆధ్యాత్మికత విశ్వాసానికి అంతు లేదు అని చెప్పింది. నువ్వు ఏది కావాలి అనుకుంటే అది దొరుకుతుంది, నువ్వు ఏది చేయాలనుకుంటే అది జరుగుతుంది. మీకు కావలసినదల్లా మీ మీద మీకు శ్రద్ధ, విశ్వాసము

ఉంటే చాలు. స్టువ్వు నమ్మితే వాళ్లు దాన్ని, ప్రపంచము నమ్మవలసిన పని లేదు.

కాన్సర్‌కి మందు కనిపెట్టడానికి ఈనాడు ప్రపంచములో రకరకాలుగా, అన్నీ చోట్లా డబ్బుని ఖర్చు చేస్తున్నారు రీసెర్చి పేరుతో సైన్సులో. అది తప్పు అని ఎవడూ అనడం లేదు. ఎందుకు అనడం లేదు? దారిన పోయే వాడు దాని గురించి ప్రయత్నించడం లేదు. విశేషమైన సైంటిఫిక్ నియమాలు తెలిసినటువంటి వ్యక్తులు ఒక చోట సమూహముగా ఏర్పడి చేస్తున్నారు. వైజ్ఞానికముగా ఆలోచించి పనులు చేయగలిగేటటువంటి మానవుల సముదాయము ఒక చోట ఏర్పడి మేము ఆ బాధ్యత తీసుకుంటున్నాము అని చెప్తున్నారు కనుక దానికి గ్రాంట్స్ ఇస్తున్నాము. దానికి మిమ్మల్ని మీరు సైంటిస్టులు అని, మీకు తగిన వైజ్ఞానిక విజ్ఞానము ఉన్నదని నిరూపించుకోవాలి. గాలిలో మీరు మేడలు కట్టడం లేదు, మీరు చేసే పనికి ఒక విశేషమైన బాక్‌గ్రౌండ్ ఉంది, విశేషమైన సిలబస్ ఉంది.

మరి ఆధ్యాత్మికతలో ఉన్నటువంటి సిలబస్ ఎవరు పాటిస్తున్నారు. ఆధ్యాత్మికత ఏం చెప్తుంది అంటే మీలో ఎవరైనా ఏ విధంగా అయితే సైంటిస్టులు అవుతున్నారో, ఆధ్యాత్మిక జగత్తులో మీరు ఋషులు కావచ్చు. ఆధ్యాత్మిక జగత్తులో సైంటిస్టులనే ఋషులు అంటాము మనం. భౌతికజగత్తులో విజ్ఞానవేత్తని సైంటిస్టు అంటాము. దానికి మీరు మీ శరీరములో ఉన్నటువంటి 14 స్థలాలని బాగా గమనించుకోవాలి, అవగాహన చేసుకోవాలి. అప్పుడు మీరు అసంభవాన్ని సంభవం చేసుకోవచ్చు, ప్రకృతిని మీరు శాసించవచ్చు. ఎలా? ఏ దృష్టిలో మీరు మీ యొక్క ఈ విజ్ఞానాన్ని ఉపయోగించుకుంటారు అన్నది చెప్తు, దానికి వాళ్ల ఏం చెప్పారు అంటే మీ శరీరములో 6 శక్తి కేంద్రాలు ఉన్నాయి. దాన్నే మనం షట్చక్రాలు అంటాము. మొత్తము ఆధ్యాత్మిక సాధన మీ యొక్క వెన్నుపూస మీద ఆధారపడి ఉంటుంది. ఎలాగైతే సైంటిస్టు తన ఐదు ఇంద్రియాలని ఉపయోగించుకుంటాడో, ఆధ్యాత్మిక శాస్త్రవేత్త ఈ ఐదు ఇంద్రియాలు మన వెన్నుపూసలో ఏ కేంద్రము నుండి పని చేస్తాడో ఆ కేంద్రాన్ని ఉపయోగించుకుంటాడు. ఇంద్రియము నుండి దాని కేంద్రము వద్దకు వెళుతున్న కొద్దీ మీ శక్తి పెరుగుతుంది.

మీ యొక్క పంచేంద్రియాలు కూడా మీ వెన్నుపూస మీదే ఆధారపడి ఉన్నాయి. వీటినే వ్యాహృతులు అంటాము. ఎందుకు వీటిని వ్యాహృతులు అంటామంటే ఇవే అందరి శరీరాలలోనూ ఉన్నాయి కనుక. "అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం, యత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురువే నమః" - ఈ మానవ శరీరములోనే కాదు, ఒక అణువుకి కూడా ఈ ఏడు శక్తి కేంద్రాలు ఉన్నాయి, చెట్లకి ఈ 7 శక్తి కేంద్రాలూ ఉన్నాయి, జంతువులకి ఈ 7 కేంద్రాలు ఉన్నాయి.

ఒక నిజంగా జరిగిన కథ చెప్తాను. ఒక ఊళ్లో ఒక పేకాట పాపారాయుడు ఉండేవాడు. రోజు పేకాటలో అతనే గెలిచేవాడు. కానీ మోసం చేసేవాడు కాదు. చివరికి కొన్ని రోజులు పోయాక వాళ్ల స్నేహితులు అడిగారు, రోజూ నువ్వే ఎలా గెలుస్తున్నావు, దాని వెనుక ఉన్న రహస్యం ఏమిటి అని. రోజూ ఓడిపోకుండా ఆ డబ్బు అడకుండానే ఇస్తాను అనే ఒప్పందం కుదుర్చుకున్న తరువాత చెప్పాడు. అతను ఓ మనీప్లాంట్ ట్రీని ఇంట్లో పెంచుతున్నాడు. ఇతను ఎప్పుడు అక్కడే కూర్చుని, అతను పేకాట ఆడేవాడు. ఆ మనీప్లాంట్ అతనికి చెప్పేది ఎదుటి వాడి చేతుల్లో ఏ పేకలు ఉన్నాయో.

అది సత్యమే. చెట్టుని మనం ఉపయోగించుకోవడం చాతకాక మనం ఏమీ చేయడం లేదు. ఇది రష్యాలో జరిగింది. "ఏ సెర్చ్ బిహైండ్ ది ఐరన్ కర్టెన్" అని రెండు వాల్యూమ్స్‌లో ఈ పుస్తకం వచ్చింది. ఒక చెట్టుని మీరు ఉపయోగించుకోగలిగితే మీరు అనేక మాజిక్కులు చేసుకోవచ్చు.

ఆఫ్రికాలో ఇప్పటికీ కూడా ఒక అనవాయితీ ఉంది. పల్లెటూళ్లలో వాటిలో ఊరికి దగ్గరగా ఉన్నటువంటి సంతలో సామాన్లు అవీ కొనుక్కోవడానికి వెళుతూ ఉంటారు, ఇంట్లో వాళ్లు రాసిన సామాన్లు అవీ కొనుక్కొచ్చేవారు. ఎవరైనా ఒక సామాను చెప్పడం మరిచి పోతే ఊరి మధ్యలో ఒక చెట్టు ఉంది. ఆ చెట్టుకి చెప్పేస్తారు వీళ్లు. వాళ్లు వచ్చేటప్పుడు ఆ వస్తువు కూడా కొనుక్కుని వచ్చేసేవాడు.

అలాగ తులసిని ఉపయోగించుకోండి. తులసిలో ఉన్న అద్భుతమైన శక్తి మీకు తెలియదు. చనిపోయేటటువంటి వ్యక్తికి తులసి నీళ్లు పోస్తే బతుకుతాడు, మీకు ఎలా పోయాలో తెలిస్తే. అందువల్ల లాస్ట్ రిసార్ట్ కింద తులసినీళ్లు పోసేవారు. నువ్వు చచ్చిపో అని చెప్పడానికి కాదు, బతికించడానికి పోస్తారు. అతి సీరియస్ ప్రాబ్లమ్ లేదా చివరి స్టేజి ఆఫ్ డెత్‌కి వెళ్లకపోతే వాడు బతుకుతాడు, బతకాలి. తులసిలో ఆ శక్తి ఉంది. తులసి చుట్టూ ప్రదక్షిణ చేసే స్త్రీ ఏ ఇంట్లో ఉంటుందో ఆ ఇంట్లో రోగాలు రావు అది ఉపయోగించుకోవడం తెలిస్తే, నేర్చుకుంటే. తులసి చెట్టు ఉపయోగించుకోగలిగితే అద్భుతాలు చేయవచ్చు. కనీసం ఉత్తినే ఇంట్లో పెట్టుకుంటే అయినా ఓజోన్ లేయర్స్ పెరుగుతాయి అని సైంటిస్టులు ఈనాడు చెప్తున్నారు.

గాయత్రీ మంత్రములో ఈ తులసీ వాటిని ఉపయోగించుకునే వ్యాహృతి "భువః."

భూర్ - ఖనిజ - స్థావరజగత్తులో, భువః - వృక్షజగత్తులో, స్వః - జంతు జగత్తులో. ఇంకా ఇప్పటికీ జంతువులని ఉపయోగించుకోవడం మనకి చాతకాదు. ఒక దత్తాత్రేయుడు, ఒక కృష్ణుడు వీళ్లు ఆవులని ఉపయోగించుకుని జగద్గురు స్థితికి వెళ్లిపోయారు. ఈనాడు మనం ఆవులని ఉపయోగించుకోకుండా గేదెలని ఉపయోగించుకుని, గేదె యొక్క మానసిక స్థితికి ఎదిగి పోతున్నాము. మహిషాసుర స్థితికి ఎదుగుతున్నాము, దాన్ని మీదే బుద్ధి ఆధారపడి ఉంటుంది కనుక దేవతా శక్తులకి ఒక వాహనం ఉంటుంది. వాహనాన్ని ఉపయోగించుకోగలిగితే. నాకు ఒకసారి ఒకాయన ఒక కారు కీస్ ఇచ్చి మీరు ఈ ఊళ్లో ఉన్నంతకాలము దీన్ని ఉపయోగించుకోండి అని చెప్పాడు. నేను వద్దు, నేను అలా తీసుకోను అని తీసుకోలేదు. కానీ అసలు కారణం ఏమిటంటే నాకు ఆ వాహనం నడపడం రాదు కనుక తీసుకోలేదు. అలాగే వాహనం ఉంటే సరిపోదు, దాన్ని నడపడం కూడా రావాలి. అంచేత ఈ దేవతా శక్తుల యొక్క వాహనాలలో ఈ "స్వః" అనేటటువంటి వ్యాహృతి పని చేస్తుంది.

అంచేత ఒకొక్క దేవతా శక్తి వద్ద నున్న వాహనాన్ని కనుక మీరు ఉపయోగించుకోగలిగితే ఆ శక్తి మీలోకి ఆ వెహికిల్ ద్వారా, ఆ వాహకము గుండా, ఆ మార్గము ద్వారా, ఆ మీడియమ్ ద్వారా వస్తుంది. అంచేత ప్రకృతిలో ఉన్న శక్తులు మీలోకి రావాలంటే, మనము కూడా జంతువులమే కనుక, 84 లక్షల యోనులలో పరిభ్రమించి; అన్ని రకాలైనటువంటి జంతు శరీరాలను ధారణ చేసుకుని, ఆ సంస్కారాలన్నీ మనలో ఉంచుకుని, ఈ అద్భుతమైనటువంటి మానవశరీరాన్ని పొందాము కనుక ప్రతి జంతువు యొక్క సంస్కారాలు మనలో ఉన్నాయి. మీరు ఏ దేవతా శక్తిని దింపుకోదలచుకుంటే మీలో ఉన్న ఆ జంతు సంస్కారాలను మీరు నిద్ర లేపాలి. అది చెప్పడానికి దేవతా శక్తులకి వాహనం చూపిస్తే, వినాయకుడు ఎలుక మీద ఎలా కూర్చుంటాడు అని అడుగుతారు. మీలో ఉన్న ఎలుక సంస్కారాలను కనుక మీరు నిద్రలేప గలగితే వినాయకుడి శక్తి మీలోకి ఆటోమాటిగ్గా దిగుతుంది. ఆవు యొక్క సంస్కారాలు మీలోకి దింపుకోగలిగితే కృష్ణుడు కానీ, దత్తాత్రేయుడు కానీ, వాళ్ల సంస్కారాలు మీలోకి దిగుతాయి.

ఆ విద్య ఇది. దీనిని చేతనత్వము యొక్క విజ్ఞానము అంటాము. ఆ సైన్స్ తెలియకుండా నేను పోటీ పెట్టేసుకున్నాను, చేసుకుంటున్నాను, అయినా వస్తుంది ఫలితం, కానీ చాలా లేట్ అవుతుంది. అంత ఓపిక మనకి లేదు. ఈ టెక్నాలజీ తెలుసుకుని ఈ విధానాలని తెలుసుకుని, మన శరీరములో ఉన్న శక్తి కేంద్రాలని తెలుసుకుంటే ఈ చక్రాలలో ఉన్న వ్యాహృతులే తెలుస్తాయి. అవి ఏమిటి?

భూర్, భువః, స్వః, మహః, జనః, తపః, సత్యం అనేవి వ్యాహృతులు. ఎందుకు వీటిని వ్యాహృతులు అంటామంటే వ్యాపించి ఉంటాయి కనుక. చెట్లులోనూ ఈ ఏడు సెంటర్లు ఉన్నాయి, జంతువులలోనూ ఈ ఏడు సెంటర్లు ఉన్నాయి. ఋషులలో, దేవతలలో కూడా ఈ ఏడు సెంటర్లు ఉన్నాయి. అందువల్ల ఈ మొత్తము ప్రపంచము కూడా 7 శక్తి ధారలలోనే జీవిస్తూ ఉంటుంది కనుక మానవుడిగా మన జీవితము 7గ్రహాలతోనే కవర్ అయ్యింది. అంచేత మన జీవితము ఎప్పుడూ కూడా 7 రోజుల్లోనే కంప్లీట్ అవుతూ ఉంటుంది. మీరు ఎన్ని కోట్ల సంవత్సరాలు, యుగాలు లెక్కపెట్టినా ఫండమెంటల్ యూనిట్ ఏమిటంటే వన్ వీక్, ఒక వారము. ఈ వారాల యొక్క సమూహాన్ని మీరు సంవత్సరాలు, యుగాలు అని పిలుచుకుంటున్నారు, ఏదయినా పిలుచుకోవచ్చు. అంచేత పరీక్షిత్తే కాదు 7 రోజులలో చనిపోయేది. మనం కూడా ఈ వారం రోజులలో ఏదో ఒక 7 రోజులలో చచ్చిపోతాము. పుట్టడం కూడా 7 రోజులలోనే పుడతాము. సోమవారం అయినా, మంగళవారం అయినా, బుధవారము అయినా, గురువారము అయినా, శుక్రవారము అయినా, శనివారము అయినా, లేదా ఆదివారమయినా పుడతాము తప్ప ఇంకో రోజులో పుట్టలేము. చావడం కూడా ఆ 7 రోజులలోనే చావాలి మీరు. దాన్ని సప్తాహం అంటాము. దీని మీద బేస్ అయిఉన్న విజ్ఞానాన్ని పూర్తిగా మనం మర్చిపోయాము.

అందుకని వాస్తు, జ్యోతిష్యం, ఆయుర్వేదం తెలియనటువంటి వాడు ఆధ్యాత్మికవేత్త కాడు. ఎప్పుడైతే మీరు ఆధ్యాత్మికత గురించి నేర్చుకోవడం మొదలు పెడతారో మీకు తెలియకుండా ఈ విజ్ఞానం అంతా వస్తుంది. అన్నింటికంటే మిరకిల్ ఏమిటంటే గాయత్రి మంత్రోచ్చారణ వీటన్నింటినీ యాక్టివేట్ చేయడమే కాకుండా మన శరీరములో వీటిని కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలతో పాటు లింక్ చేసేటటువంటి ఇంకో 7 కేంద్రాలని యాక్టివేట్ చేస్తుంది. అది అక్షరన్యాసము. జ్ఞానేంద్రియాలకి 7 సెంటర్లు ఉంటాయి, కర్మేంద్రియాలకి 7 సెంటర్లు ఉంటాయి. వాటిని ఉపస్థికలు లేక మర్మస్థానాలు అంటాము. గాయత్రి మహావిజ్ఞానములో ఈ పదాలు వాటికి వాడతాము. మన వెన్నుపూస మీద ఉండి ఇవి మన బ్రెయిన్‌కి డైరెక్ట్‌గా లింక్అప్ అయిఉంటాయి. జ్ఞానేంద్రియాలనుండి వచ్చినటువంటి రియాక్షన్స్ దీని ద్వారా పైకి వెళ్లి, అక్కడ నుంచి మీ కర్మేంద్రియాలకి రియాక్షన్ పంపిస్తూ ఉంటాయి. వాటిని మోటార్ నర్వ్స్ అంటారా, ఇంకోటి అంటారా అని వాటి గురించి మనం గాభరా పడవద్దు. ఎంచేతంటే పదజాలం పిలుచుకుంటూ పోయేకొద్దీ మీరు ఇరుక్కుపోతారు. అనేటు సబ్జెక్ట్ పోతుంది. మీకు తెలియాల్సినది ఏమిటంటే ఈ 7 కేంద్రాలు మీ వెన్నుపూసలో ఉన్నాయి. ఈ వెన్నుపూస నుండి అనేక నాడీ సముదాయము బైటకి వస్తూ ఉంటుంది. కొన్ని జ్ఞానేంద్రియాలకి, కొన్ని కర్మేంద్రియాలకి లింక్ అయి ఉంటాయి. అంటే మొత్తం 7 సెంటర్లు ఉంటాయి. జ్ఞానేంద్రియాలకి 7 సెంటర్లు ఉంటాయి, కర్మేంద్రియాలకి 7 సెంటర్లు ఉంటాయి. మొత్తం 7+7+7=21. ఈ 21 సెంటర్లని కలుపుతూ బ్రెయిన్‌లో మరో 3 సెంటర్లు ఉన్నాయి. అంటే మొత్తం 21+3=24 సెంటర్స్ మన శరీరములో ఉన్నాయి. అదే అక్షరన్యాసములో ఉన్న ఆ 24 అక్షరములు.

మీ బాడీలో ఇంతకంటే ఎక్కువ సెంటర్స్ లేవు పని చేయించడానికి. "ఓం భూర్ భువఃస్వఃతత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్" - ఈ అక్షరాల సెంటర్లే మీలో ఉన్నాయి. మీకు తెలిసినా తెలియక పోయినా ఆ అక్షరాలు మీరు ఉచ్చారణ చేస్తుంటే ఆ సెంటర్లు యాక్టివేట్ అవుతాయి మీలో. ఇది పూర్తిగా సైన్స్. సైన్స్‌ని మీరు ఎలా చదువుకుంటారో, అలా మీరు ఈ విద్యని నేర్చుకుంటే ఖచ్చితంగా చెప్పబడినటువంటి ఫలితాలు మీరు 1, 2 సంవత్సరాలలో రావడం మొదలు పెడతాయి. ఇంక మీ ఇష్టం, మీరు ఋషి అవుతారా, మహర్షి, రాజర్షి, బ్రహ్మర్షి, దేవర్షి అవుతారా అన్నది.

మీ సీరియస్‌నెస్ మీద ఆధారపడి ఉంటుంది అది. అవి మీరు ఈ అక్షరాలు చేస్తుంటే ఆ సెంటర్లు ఎందుకు వైబ్రేట్ అవుతాయి అంటే సంస్కృతములో 50 అక్షరాలు ఉన్నాయి. ఈ 50 అక్షరాలు కూడా మన వెన్నుపూసలో ఉన్న ఆ 7 చక్రాలలో ఉన్నాయి. (వివరాలకు చక్రబీజాక్షరాల బొమ్మ చూడండి). అ నుండి అః వరకూ ఉన్న అక్షరాలు ద్వాదశాదిత్యులుగా పని చేస్తాయి మనలో, ప్రతి 12 నెలలలో మీ జీవితాలు మారిపోతూ ఉంటాయి. ఈ స్వరాలను కనుక మీరు ఉపయోగించుకోగలిగితే ఆ నెలకి సంబంధించిన స్వరాన్ని ఉపయోగించుకుంటే మీరు చాలా హాయిగా ఉంటారు.

హల్లులని ఎప్పుడైతే మీరు పలుకుతారో ఆ దళాలు ఉన్న సెంటర్స్ కదులుతాయి. అలాగే హల్లులతో పాటు అచ్చులని కూడా

కలిపి పలికితే ఆ రెండు సెంటర్లు కూడా కదులుతాయి. ఉదాహరణకి 'క' ఒక హల్లు. దానితో పాటు 'ఆ' ని కలిపి "కా" అని పలికితే ఆ రెండు దళాల సెంటర్లు కదులుతాయి.

ఇంకొటి ఏమిటంటే ఈ దళాలు కదిలితేనే మీరు ఆ అక్షరాలని ఉచ్ఛారణ చేయగలరు అసలు. మీరు అన్ని అక్షరాలు ఉచ్ఛారణ చేయగలుగుతున్నారు కనుక ఆల్రెడీ మీలో "షట్చక్రజాగరణ" జరిగిపోయి ఉన్నది. కానీ దాని మీద దృష్టి పెట్టడం లేదు కనుక అది మీ గమనంలోకి రావడం లేదుఅంతే. షట్చక్రజాగరణ అనేదానికి అనవసరంగా ప్రయాసపడకండి. ఈ సైన్స్ బ్యాక్‌గ్రౌండ్ కనుక మీకు ఉంటే మీరు వాటిని గమనంలోకి తెచ్చుకోగలరు, అనవసరంగా సమయం వృధా చేయరు, చెప్పుడు మాటలు విని మోసపోరు.

కుండలినీ జాగరణ చేసుకోనవసరం లేదు అనే ధైర్యం మీకు వచ్చేస్తే ఈ క్లాసులు సఫలం అయినట్టే. కానీ కుండలినీ శక్తి మీలో కనుక తెలిసి జాగృతమైతే, మీ గమనంలో కనుక అది ఉంటే మీకు సర్వజ్ఞత్వం వచ్చేస్తుంది. ఋషులు మీకు అనుభూతిలోకి వస్తారు. "దివ్యందదామితే చక్షు పశ్యమే యోగమైశ్వరం" - ఆ స్థితిలో ఉన్నవాడు అది మీకు అందచేయగలడు. మీరు మార్గంలోనే ఉన్నారు కానీ పక్వములోకి రాలేదు కనుక మీకు గమనంలో అది లేదు. అది గుర్తుంచుకోండి. అందువల్ల మీరు కుండలినీ జాగరణ కొరకు ఎవ్వరి దగ్గరకి వెళ్లనవసరం లేదు. మీరు చేసే సాధనలు అన్నీ కూడా ఈ పక్వస్థితికి రావడానికే.

కొంత మంది చెప్తూ ఉంటారు సార్ నేను ఫలానా గాయత్రి మంత్రము చేయడం వలన నాకు బెడిసి కొట్టింది అని, లలిత చేయడం వలన ఇలా అయిపోయాను అని. అది అసంభవం. మీరు నమ్మవద్దు.

స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్ - ఒక చిన్న మంచి పని చేస్తే పెద్ద పెద్ద బాధలు, భయాలు పోతాయని శ్రీకృష్ణుడు చెప్తే, నేను లలిత చేసాను నాకు బెడిసి కొట్టింది సార్ అంటారు. ఇంక లలితకి ఇదే పని నువ్వు ఎప్పుడు తప్పు చేస్తావ్, నీ నెత్తి మీద పడి నీ పీక పిసికేస్తాను అనుకుంటుందా. మీరు ఆ భ్రమలు పోగొట్టుకొనాలి. మీరు ఆ భయాలు పోగొట్టుకోవాలి. ఏమీ కాదు. ఆ ధైర్యాన్ని గాయత్రి మంత్రము ఇస్తుంది. మరి అయిన వాళ్లు ఉన్నారు కదా. దాని వల్ల అవరు వాళ్లు, ఇంకో దాని వల్ల అయిఉంటారు. ఆ ధైర్యం మీరు కనుక ఈ క్లాసులలో తెచ్చుకోగలిగితే నాకు చాలు. ఒక మంచి పని చెడు ఫలితం ఎప్పుడూ రాదు అది గుర్తుంచుకోండి.

మీరు పంచదార వేస్తే ఉప్పగా ఉంది అంటే రెండే కారణాలు అయిఉండాలి. నువ్వు పంచదార అనుకుని ఉప్పు తిని ఉంటావు. దానికి ఎవడూ ఏం చేయలేడు. ఎప్పుడూ నమ్మకండి. ఆధ్యాత్మికజగత్తులో వస్తే మీకు సుఖాలే వస్తాయి. కరెక్ట్‌గా నాటుకోలేక పోతే రిజల్టు రాదు అంతే కానీ కష్టాలు వచ్చేసి, నష్టం మాత్రం కలుగదు గ్యారెంటీగా. మరి ఎప్పుడూ, ఎక్కడా ఈ దుష్ప్రచారం జరిగిందో నాకు అర్థం కావడం లేదు. రాక్షసుల యొక్క లక్షణం పూజలకి, ఉపాసనలకి అడ్డం తగలడం. అంచేత ఇది వరకూ రావణాసురిడి కాలంలో ఉన్న రాక్షసులందరూ వచ్చి, ఈ కాలంలో పుట్టి మంచి పనులు చేసే వాళ్లని, మీరు చేయకుండా ఉండడానికి రాక్షసులు అడ్డు తగులుతున్నారు అని నా అభిప్రాయము. అది వాళ్ల యొక్క రాక్షసప్రవృత్తిని సూచిస్తోంది, మీ యొక్క ఫాల్ట్ కాదు. ఆధ్యాత్మిక శక్తితోనో, నా గురువు అనుగ్రహంతోనో ఇది నేను చెప్పడం లేదు, సింపుల్ లాజిక్‌తో 'నాటు-కోసుకో' అనే లాజిక్‌తో, నువ్వు ఏది నాటుకుంటావో, అదే కోసుకుంటావు. అంచేత గాయత్రి చేయడం మొదలు పెట్టగానే తలనొప్పి వచ్చింది మాస్టారు. ఉన్న రోగాలు పోతాయి అని చెప్తూ ఉంటే గాయత్రి చెయ్యగానే తలనొప్పి వచ్చింది అంటే అర్థం ఏమిటి? ఇది వరకూ ఉన్న ఏ చెడు సంస్కారాలో పోతున్నాయి అని అర్థం. దానికి ఆనందించండి. హోమియోలో ఏదయినా మందు వేస్తే ముందు ఎగ్రవేషన్ వస్తుంది అంటారు. కానీ అలా వస్తే మంచిది అది. అంటే అర్థం ఏమిటంటే మీలో ఉన్నచెడు పోతోంది అని. ఆ చెడు మందు వల్ల రాలేదు, మీలో ఆల్రెడీ ఉన్న చెడు వల్ల వచ్చింది. ఈ మందు, ఈ మంత్రజపం ఏం చేసిందంటే ఆ చెడు తీసేసింది. అది అర్థం చేసుకోండి తప్ప, ఎప్పుడూ కూడా ఆధ్యాత్మిక జగత్తులోకి ప్రవేశించిన తరువాత దాని వల్ల బాధలు అనేవి రావు, ఉండవు. అసంభవం అది. ప్రతీ చక్రములోనూ కింద నుంచి తీసుకుంటే మొదట 4 అక్షరాలు, తరువాత 6, తరువాత 10, తరువాత 12 అంటే అనాహతం వరకూ వచ్చేస్తారు మీరు. ఇప్పటికి మొత్తం 32 అక్షరాలు అయ్యాయి. ఈ 32 అక్షరాలే మీకు భౌతిక జగత్తులో మీకుచాలా ఉపయోగపడేవి. అందుకని లలితా సహస్రనామంలో ఈ 32 అక్షరాల యొక్క శక్తిధారలని స్పెషల్‌గా ఉపయోగించుకుంటాము. ఆ లలితతో పాటు ఎప్పుడైతే విశుద్ధి చక్రము యొక్క 16 అక్షరాలు కలుస్తాయో అంటే షోడశి కలుస్తుందో గాయత్రి మంత్రము అవుతుంది. అంచేత లలిత గాయత్రి మంత్రము యొక్క స్థూల స్వరూపము. రివర్స్‌లో మనం చెప్పుకుంటే ఆధ్యాత్మిక జగత్తులో గాయత్రి మంత్రము యొక్క సూక్ష్మ శరీరము లలిత. అంచేత గాయత్రి చేస్తే లలిత ఏమవుతుంది, లలిత చేస్తే గాయత్రి ఏమవుతుంది? రెండూ ఒకదానికి ఒకటి బొమ్మబొరుసులాగా లింక్ అయిఉంటాయి. అంచేత గాయత్రి చేస్తూ ఉంటే ఆటోమాటిగ్గా లలిత చేస్తూ ఉంటావు, లలిత చేస్తూ ఉంటే గాయత్రి చేస్తావు. ఏ గాయత్రి, ఏ లలిత చేస్తావు? బయట చెప్పుకునే మంత్రాలే అవి కావు. ఈ చక్రాలలో ఉన్న అక్షరాల గురించి మాట్లాడుతున్నాను. నీ శరీరములో ఉన్నటువంటి సెంటర్స్. దానిని ఉపయోగించుకోవడానికి మన ఋషులు తయారు చేసినటువంటి అక్షరన్యాసము అది. అది ఉన్నా లేకపోయినా కూడా మీరు ఈ శక్తిని ఉపయోగించుకుంటున్నారు.

తరువాతి స్లైడ్ : గాయత్రికి 3 శాపాలు ఉన్నాయి అని చెప్తూ ఉంటారు. బ్రహ్మ శాపము, వశిష్ట శాపము, విశ్వామిత్ర శాపము. ఈ శాపోద్ధరణ జరగకపోతే ఆ మంత్రము ఫలించదు అని అంటారు.

కొంచెం ఆలోచిస్తే మనం అనుకుంటున్నటువంటి శాపాల గురించి ఇక్కడ చెప్పబడడం లేదు అని అర్థం అవుతుంది. ఈ బ్రహ్మ ఈ వశిష్ఠుడు, ఈ విశ్వామిత్రుడు ఆ గాయత్రి మంత్రాన్ని ఉపాసన చేసారు. సృష్టి ఆదిలో బ్రహ్మ చేసాడు. మధ్యకాలంలో వశిష్ఠుడు చేసాడు. వశిష్ఠుడు అనే పదవి పొందాడు. తరువాత విశ్వామిత్రుడు మళ్లీ ఆ విశిష్ఠుడు యొక్క ప్రేరణతోనే ఆ విశేషమైన లక్ష్యముతో ఆ గాయత్రి మంత్రము చేసాడు. వీళ్లందరూ కూడా ఆ గాయత్రి మాత యొక్క అనుగ్రహాన్ని పొందినటువంటి వ్యక్తులు. వాళ్లు ఈ శాపం ఇవ్వడం

ఏమిటి? ఇంతకీ శాపం ఏమిటంటే మా శాపము నుంచి ముక్తి లేకపోతే మంత్రము ఫలించదు అని.

కానీ ఈ సెంటెన్స్ చదవండి మీరు. "పిల్లవాడు స్విమ్మింగ్ పూల్ దగ్గరకి వెళుతూ ఉంటే తల్లి ఇలా చెప్పిందనుకోండి. నాయనా నీకు ఈత రాదు, గబుక్కున దిగబాకు అక్కడ, ఈ కొలనుకి శాపం ఉంది, ఈత రాకుండా దిగితే చనిపోతారు అని ఉంది అని చెప్పేతప్పు ఏముంది. అలానే గాయత్రి గురించి కూడా ఈ ముగ్గురూ చెప్పారు. అదిఎలాగో చూద్దాం.

<u>గాయత్రి సాధకులకి బ్రహ్మ - వశిష్ఠ - విశ్వామిత్ర శాపములు :</u>

మొదటిది అయిన బ్రహ్మశాపం ఏమిటంటే మీరు గాయత్రి ద్వారా సంపాదించిన శక్తిని సృజనాత్మకమైన పనులకు ఉపయోగించకుండా, స్వార్థము కొరకు ఉపయోగిస్తే రావణాసురుడు, హిరణ్యకశిపుడులాగానే నాశనం అయిపోతారు. ఋషి ఏదయినా ఒక మాట అంటే అది జరిగిపోతుంది. అది అసంభవమైనా అది జరిగిపోతుంది. అలాంటిది వాల్మీకి ఋషి రామాయణంలో ఒకమాట రాసాడు. రావణాసురుడు చాలా పెద్ద తపస్వి, నభూతోనభవిష్యతి అని. అలాంటి తపస్వి ఇంక ప్రపంచములో రాడు అని రాస్తాడు వాల్మీకి రామాయణములో.

అత్యద్భుతమైన సాధనలు చేసాడు రావణాసురుడు. కానీ దాన్ని స్వార్థానికి ఉపయోగించుకున్నాడు. కానీ అక్కడ అది తప్పు అనలేదు జాగ్రత్త. కానీ ఎప్పుడో అప్పుడు నువ్వు తప్పుగా ఉపయోగించుకుంటే ఎప్పుడో అప్పుడు నువ్వు నాశనం అయిపోతావు అని మాత్రమే చెప్పబడి ఉంది. చివరి క్షణంలో కూడా సీతని వదిలేయమని చెప్తూనే ఉన్నారు వాడకి.

రావణాసురుడు రాముడి బాణాలతో దెబ్బ తిని చనిపోతున్న సమయంలో లక్ష్మణుడిని పిల్చిది చెప్తాడు రాముడు. అటువంటి అద్భుతమైన జ్ఞాని ప్రపంచములో మరి పుట్టడు. వెళ్లి అతని దగ్గరకి నేర్చుకో అంటాడు. సరే అని వెళుతూ ఉంటే వెనక్కి పిలుస్తాడు రాముడు. వెళ్లి తలవైపు నుంచుంటావేమో, జ్ఞానము అడిగే వ్యక్తి ఎప్పుడూ కూడా పాదాల వైపు నుంచోవాలి అని చెప్తాడు. రావణాసురుడు నవ్వి చెప్తాడు, నాకు తెలుసు నువ్వు వస్తావని, రాముడు చాల గొప్పవాడు, శత్రువు యొక్క గొప్పతనాన్ని కూడా గుర్తిస్తాడు. మంచి పని పోస్ట్‌పోన్ చేసాను నేను, చెడు పని వెంటనే చేసాను. స్వర్గానికి నిచ్చెన వేద్దాము అనుకున్నాను నేను, కానీ వేయలేదు. వేసి ఉంటే చాలా బాగుండేది. నా చెల్లెలికి అవమానం జరిగింది అనే ఆలోచించాను, కానీ ఆ అవమానం ఎందుకు చేయబడింది అని ఆలోచించలేదు. దానివల్లే నేను నాశనం అయిపోయాను అని చెప్పాడు.

మనం కూడా అంతే. గాయత్రి దీక్ష తీసుకోండి, చేసుకోండి అంటే ఏమో మేము దీక్ష తీసుకుంటే చేయగలమో లేదో అని అంటారు నాతో చాలా మంది. మంచి పని చేయడానికి ఎలా వెనక్కి వెళ్లగలము అని ఆలోచిస్తాము తప్ప దీక్ష తీసుకుని చేయగలమో లేదో అని ఆలోచిస్తారు ఎందుకు? తీసుకున్న తరువాత ఎన్ని రోజులు చేయగలిగితే అన్ని రోజులు చేస్తారు కదా. మానేయాల్సి వచ్చినరోజు మానేయచ్చు. మానేస్తే ఏం చచ్చిపోరు కదా. కానీ చేసినన్ని రోజులు చేసిన ఫలం వస్తుంది కదా. అసలు చేయకపోవడం కన్నా కొంతైనా చేయడం ఎప్పుడైనా మంచిదే అవుతుంది. ఎందుకు మీరు ఇలాగ అనవసరమైనటువంటి, పనికిరానటువంటి ఆలోచనల ద్వారా మంచి పనులు చేయడానికి వెనకాడతారు. అదే రాక్షసప్రవృత్తి అంటే.

ఇది బ్రహ్మ శాపము. స్వార్థపరమైనటువంటి వాటికి గాయత్రి మంత్రాన్ని మీరు వాడుకుంటే జరిగేది ఇది. లాభాలు వస్తాయి, లాభాలు రావు అనడం లేదు వాళ్లు. కానీ ఎక్కడో అక్కడ అతిగా వెళ్లిపోతావు, వెళ్లిపోయిన తరువాత నీకు డౌన్‌ఫాల్ తప్పదు కనుక సృజనాత్మకమైన వాటికి గాయత్రి మంత్రాన్ని ఉపయోగించుకునే మానసిక స్థితితో దీన్ని మొదలుపెట్టునాయనా. లేకపోతే గాయత్రి మంత్రము నీకు పనికి రాదు, ప్రమాదకరమైనది అవుతుంది అనేది బ్రహ్మ యొక్క శాపము. అది ఒక లిమిటేషన్ మాత్రమే నిజంగా బ్రహ్మ ఏమీ శపించలేదు. గాయత్రి నువ్వు చేయవు అన్నావంటే నువ్వు స్వార్థపరుడివి అయితేనే చేయడానికి నీకు భయం ఉంటుంది లేకపోతే మనం చేస్తాము. గాయత్రి చేయమన్నా మనం ఎందుకు చేయము అంటే మనం స్వార్థపరులము కనుక. అంటే మనకి బ్రహ్మశాపం ఉంది. గాయత్రి మంత్రానికి లేదు శాపం, అదేదయినా ఉంటే మనకి ఉంది. క్రియేటివ్ శక్తి. భూమిని స్వర్గంగా మారుస్తాము, దేవతలుగా మారుతాము, అద్భుతమైనటువంటి సాధకులుగా మారుతాము అనుకుంటే, అనుకోగలిగితే బ్రహ్మశాపం లేదు మీకు.

రెండో శాపం ఏమిటి? వశిష్ఠుడిది. మీలో గాయత్రి చాలా అద్భుతమైనటువంటి శక్తి నింపుతుంది. మీకు తెలియదు మీ వాక్కుకి ఎంత పవర్ వస్తుందో. మీరు కాజువల్‌గా అన్నటువంటి మంచి మాట జరిగిపోతుంది, చెడు మాట జరగదు. నా అనుభవంతో చెప్తున్నాను. గాయత్రి మంత్రములో ఆ శాపం ఉంది. విశిష్టమైనటువంటి పనులకి మాత్రమే గాయత్రి మంత్రాన్ని మీరు ఉపయోగించుకోగలరు తప్ప, ఇంకోళ్లకి చెడు చేసే విషయంలో మీకు గాయత్రి మంత్ర శక్తి ఉపయోగపడదు. కానీ మీకు ఇంకొకళ్లకి చెడు చేయాలని ఉంది కానీ మీరు గాయత్రి చేస్తున్నారు కాబట్టి మీరు చేయలేరు ఆ పని. అదే వశిష్ఠుడి శాపం అంటే. వశిష్ఠశాపం మీకు ఉంది అంటే మీరు మిస్‌యూజ్ చేయలేరు గాయత్రి మంత్రశక్తిని. మీరు ఎట్టి పరిస్థితులలోనూ ఇతరులకి హాని చేయలేరు గాయత్రి మంత్రము ద్వారా ఎప్పుడైనా, ఎక్కడైనా. మిగితా దేవతల సాధకులు వాళ్ల యొక్క తపశ్శక్తిని ఉపయోగించుకుని చెడు చేసారు. కానీ నా దృష్టిలో ఏ ఋషీ కూడా చెడు చేయలేదు. గాయత్రి మంత్రసాధకుడు విశ్వామిత్రుడు, ఇంకా బ్రహ్మర్షి కానప్పుడు వశిష్ఠుడి యొక్క 99 మంది పిల్లలని చంపినా వశిష్ఠుడు ఏం చేయలేదు. చివరకి ఏం చెప్పాడు? నువ్వు అర్థం చేసుకున్నావు కనుక నువ్వు బ్రహ్మర్షి అయిపోయావు అన్నాడు. క్షమించేటటువంటి గుణము గాయత్రి మంత్రముతో డెవలప్ చెందుతుంది.

మూడవది విశ్వామిత్రుడి శాపం. నా స్వార్థానికి గాయత్రి శక్తిని ఉపయోగించలేదు, శత్రువుని చంపడానికి ఇతరులకి హాని

చేయడానికి ఉపయోగించలేదు నువ్వు గాయత్రి శక్తిని. మరి ఏం చేయగలవు నువ్వు? విశ్వామిత్రం - ప్రపంచానికి చాలా మేలు చేయగలవు. నువ్వు గాయత్రి మంత్రము చేయడం ద్వారా నువ్వు విశ్వానికి మిత్రుడివి తప్ప ఇంకొటి అవ్వలేవు. అదే విశ్వామిత్ర శాపం గాయత్రి సాధకులకి ఇవ్వబడింది. ఇది శాపమా, వరమా అనేది ఆలోచించండి.

భారతదేశము యొక్క గొప్పదనం ఏమిటంటే ఈ గాయత్రి మంత్రములో ఉన్న విశ్వమిత్రత్వం. మొత్తం చరిత్రలో ఎప్పుడూ కూడా పరాయి దేశం మీద ఆక్రమణ చేయలేదు. విన్నారా ఎప్పుడైనా? కానీ భారతీయ ఋషులు తమ జ్ఞానముతో, భారతీయ సంస్కృతిని మాత్రము ప్రపంచము అంతా చుట్టబెట్టారు. ఆ విధంగా గెలుచుకుంది. మాయాసురుడి దేశం ఈజిప్టులో, ఈజిప్షియన్ మాంక్స్ అనే ఈజిప్షియన్ కల్చర్‌లో, అమెరికాలో, ఇంకాన్‌లో, ఇండోనేషియాలో, జపాన్‌లో, చైనాలో అనేక చోట్ల మన భారతీయ సంస్కృతి యొక్క బీజాలు మనకి కనిపిస్తూ ఉంటాయి. వెళ్లాము మనం ఆ దేశాలకి. కానీ ఆ దేశాల యొక్క హృదయాలు గెలుచుకున్నాము తప్ప ఆ దేశాన్ని మనం గెలవ లేదు. అదీ విశ్వామిత్ర స్థితి అంటే. మళ్లీ అదే స్థితి భారతదేశానికి రావాలి అంటే మీరు గాయత్రి మంత్రము యొక్క ఈ మూడు శాపాల నుంచి బయట పడి గాయత్రి మంత్రోపాసన చేయడం మొదలు పెట్టాలి. మేము చేయమండి. అంతవరకూ భారతదేశం ఇలానే ఉంటుంది. ఆ ఆర్తి, గురువుల యొక్క ఆర్తి ఏమిటంటే భారతీయుడైనటువంటి ప్రతీవ్యక్తికి గాయత్రి మంత్రము చేసే అర్హత ఉంది. ఇది ఇంత గొప్పదైనటువంటి మంత్రము. దీని వల్ల మీలో ఉన్న 24 గ్రంధులు జాగృతమవుతాయి. దాని వల్ల మీరు అసంభవము అనిపించేటటువంటి పనులు చేయగలిగే స్థితికి వస్తారు. కానీ ఆ పనుల వల్ల మీరు నాశనం అవ్వరు, మీ ద్వారా ఇంకోళ్లు నాశనం అవ్వరు, కానీ ఏమి జరుగుతుంది మీ వల్ల విశ్వామిత్రత్వం జరుగుతుంది. ప్రపంచము హాయిగా బతుకుతుంది. అంతకంటే మంచి ఆలోచన, అంతకంటే మంచి కోరిక మీరు కోరుకోలేరు.

ఈ గాయత్రి మంత్ర సాధన అనే ఒక్క మంచి చేయడం వలన మీ జీవితాలు మారడమే కాదు ప్రపంచము యొక్క జీవితనే మారిపోతుంది. అది చేసే సాహసం మీరు చేయండి. దీని వల్ల పృథ్వే స్వర్గంగా మారుతుంది అంటున్నారు గురువులు. ఆ అద్భుతమైన కార్యక్రమానికి కేవలం ఒక గంట కాలం మీరు గాయత్రి చేసుకుంటే ముందు మీ జీవితాలు అయితే సుఖంగా మారతాయి, తరువాత పృథ్వి మారుతుంది. అంచేత దీక్ష తీసుకోండి. కానీ దీక్ష తీసుకున్నా మానేయచ్చు అని చెప్పన్నా కదా నేను. అంతేకాదు, దీక్ష తీసుకోకపోయినా గాయత్రి చేయవచ్చు. మంచి పని చేయడానికి పర్మిషన్ కావాలా? ఈనాటి వరకూ కూడా ఎవరూ ఒక జ్యోతిష్యుడి దగ్గరకి వెళ్లి నేను సిగరెట్ కాల్చుకోవడం అనేది నేర్చుకోబోతున్నాను, ఓ మంచి ముహూర్తం, బలమైన ముహూర్తం పెట్టండి అని అడగడం నేను చూడలేదు. అంచేత దయచేసి గాయత్రి మంత్రము చేయడానికి దయచేసి ముహూర్తాలు వెతుక్కోకండి. ఆధ్యాత్మికతలో ఒక్కటే ఉంది, తక్షణం చేయడం అనే ప్రిన్సిపల్ ఉంది. చెడ్డపని చేయడం ఎలాగైతే తక్షణమే చేస్తామో అలానే మంచి పనిని చేయడానికి కూడా వెనకాడకుండా తక్షణమే చేయడం అనేది చేయండి.

హైదరాబాద్ అంతా కరెంట్ ఉండడానికి ఎక్కడో ఒక మెయిన్ స్విచ్ ఉంటుంది. అది వేస్తే అంతా వెలుతురు పరుచుకుంటుంది, అది ఆపేస్తే చీకటి ఉంటుంది. అలాగే మొత్తం ప్రపంచము హాయిగా ఉండడానికి ఉపయోగ పడే గాయత్రి మంత్రాన్ని వదిలేసి మీరు మిగితా సాధనలు చేస్తాను అంటే మీకు అర్థం కాలేదు ఆ సైన్స్ అని అర్థం. రామనామము, కృష్ణనామము అవి కూడా మంచివే. కానీ రామాయణము మొత్తము కూడా గాయత్రి మంత్రము యొక్క వివరణే. అది తెలిసాక కూడా ఇది మనం ఆచరించకపోతే మనంత దౌర్భాగ్యులు ఎవరూ ఉండరు.

ప్రపంచములో మిగితా సాధనలు, మంత్రాలు అన్నీ వదిలేసినా, గాయత్రి మంత్రము ఒక్కటే ఉంటే ఆధ్యాత్మిక విద్య నాశనం అవదు. అంత అద్భుతమైన మంత్రము గాయత్రి మంత్రము. ఈ గాయత్రి మంత్రమన్నా, యజ్ఞోపవీతమన్నా ఒక్కటే. నువ్వు ఒక రిస్ట్రిక్టెడ్ ఏరియాలోకి ప్రవేశించాలి అంటే ఐ.డి.కార్డు ఉండాలి. అలాగే సులభంగా గాయత్రి మంత్రశక్తి మనలోకి ప్రవేశించాలి అంటే యజ్ఞోపవీతము ఉండాలి. అది సహాయం చేస్తుంది, మరి యజ్ఞోపవీతము లేకపోతే గాయత్రి మంత్రము చేసుకోకూడదా? హాయిగా చేసుకోవచ్చు. మీరు యజ్ఞోపవీతము వేసుకున్నా, వేసుకోకపోయినా, మీ శరీరములో ఉన్న 24 గ్రంధుల మీదా గాయత్రి మంత్రము యొక్క శక్తి పడి తీరుతుంది. మీరు తప్పించుకోలేరు, ఫలితాలు కూడా వస్తాయి. మరి ఇక్కడ యజ్ఞోపవీతము ఏం పని చేస్తుంది? ఆ గాయత్రి మంత్రశక్తిని నిరంతరము గమనంలో ఉంచుకోవడానికి కావలసినటువంటి మానసిక స్థితి ఇస్తుంది. నేను గాయత్రి మంత్ర ఉపాసకుడిని అని నిరంతరము నీకు గమనికలో, గుర్తులో ఉండడానికి యజ్ఞోపవీతము అనే దారం వేసారు మన పూర్వీకులు. నిరంతరము ఎందుకు తెలియాలి మీకు మీరు గాయత్రి మంత్రసాధకులని? ఎప్పుడైతే మీరు గాయత్రి ద్వారా ఎక్కువ శక్తి లాగడం మొదలు పెడతారో, మీరు చేసే అతి చిన్న చిన్న పనుల వల్ల ఆ శక్తి వృధా అయిపోవచ్చు ప్రమాదం ఏమీ జరగదు, వృధా అయిపోతుంది అంతే. మీరు ఎంత సంస్కారవంతులు అవుతారో, మీలో గాయత్రి మంత్రము అంత పుష్టిస్తుంది. గాయత్రి మంత్రము బెడిసికొట్టడం అంటూ ఏమీ ఉండదు. కానీ మీరు కష్టపడుతో, మంత్రోచ్చారణ చేసుకుంటూ, ఆ మంత్రోచ్చారణ వల్ల మన శరీరంలో లోపలకి దూరినటువంటి శక్తిని మీరు వృధా చేసుకుంటూ ఉంటే ఎన్నాళ్లు చేసినా మీకు ఫలితాలు కనిపించవు. యజ్ఞోపవీతములో 3 దారాలు ఉంటాయి. గాయత్రి మంత్రానికి మూడు పదాలు. తత్సవితుర్వరేణ్యం - భర్గోదేవస్య ధీమహి - ధియోయోనః ప్రచోదయాత్. ఒకొక్క దారానికి మళ్లా మూడు మూడు దారాల్లో క్లబ్ చేసి ఉంటాయి. అవి గాయత్రి మంత్రము యొక్క ఒకొక్క పాదములోని 3 అక్షరాలు. తత్, సవితుర్, వరేణ్యం, - మూడు పదాలు, భర్గో, దేవస్య, ధీమహి - మూడు పదాలు, ధియో, యోనః ప్రచోదయాత్ అనేవి ఇంకో మూడు పదాలు. అంచేత మూడు దారాలలో, తొమ్మిది పదాలలో గాయత్రి మంత్రము యొక్క మొత్తము శక్తి మన యజ్ఞోపవీతము మీద సూపర్ ఇంపోజ్ చేయబడుతుంది. సూత్రము అంటాము దాన్ని. సూత్రము అంటే

పార్ములా. దీనిని కనుక మనం గుర్తుంచుకోగలిగితే నిరంతరము మనం గాయత్రి సాధకులమని మనకు గుర్తురటుంది.

యజ్ఞోపవీతములో ఉన్న 3 సూత్రాలను కలిపి ఒక బ్రహ్మముడి ఉంటుంది. అది "ఓం" అంటాము. మూడు ముళ్లు కూడా వేస్తాము, అవి భూర్, భువః, స్వహ.

మొదటి దారం తత్సవితుర్వరేణ్యం, రెండో దారము భర్గో దేవస్య ధీమహి - మూడోదారము ధియో యోనః ప్రచోదయాత్ అనేవి గాయత్రి యొక్క మూడు పాదాలు. యజ్ఞోపవీతానికి మొత్తం 9 ముడులు ఉంటాయి. వీటిని నవనిధులు అంటారు. "అష్టసిద్ధి నవనిధికే దాతా" - తత్, సవితుర్, వరేణ్యం, భర్గో, దేవస్య, ధీమహి, ధియో, యోనః ప్రచోదయాత్ అనేవి ఈ నవనిధులు. వాటి యొక్క క్యారెక్టరిస్టిక్స్ చెప్పున్నారు. ఎవ్వరైతే మీరు ఈ యజ్ఞోపవీతం వేసుకుంటారో వారికి

1) జీవన విజ్ఞానం మీకు తెలియాలి, 2) శక్తిని ఎలా సంపాదించాలో మీకు తెలియాలి, 3) ఉన్నవాళ్లలో శ్రేష్టత్వం ఎలా పొందాలో తెలియాలి, 4) మీ లైఫ్‌లో నిర్మలత్వము, ప్యూరిటీ ఎలా తెచ్చుకోవాలో తెలియాలి, 5) దివ్యదృష్టి రావాలి అంటే రోజూ రోజులలో ఏలాంటి మార్పులు వస్తున్నాయో తెలిస్తే దానికనుగుణంగా మీరు ఎలా ఉండాలో తెలుస్తుంది, 6) సద్గుణాలు, 7) వివేకము, 8) సంయమనము, 9) సేవ అనే ఈ 9 లక్షణాలు నిజమైనటువంటి నిధులు.

ఉట్టిగా డబ్బులు మీ దగ్గర ఉంటే అవి నిలవవు. అదే ఈ లక్షణాలు కనుక మీ దగ్గర ఉంటే ధనం, సంపద, సమృద్ధి మీ దగ్గరకి వచ్చి నిలుస్తాయి. ఎలా వస్తాయి అనేది పతంజలి యోగసూత్రాలలో అద్భుతంగా వివరించాడు. అంచేత మీరు గాయత్రిని ముట్టుకున్నారనుకోండి, ఇటు లలితా వస్తుంది, కుండలిని జాగరణా వస్తుంది, పతంజలి యోగసూత్రాలు వస్తాయి.

యజ్ఞోపవీతము అంటే సులభమైన మాటలలో చెప్పాలంటే "యజ్ఞమయ జీవితము మీరు జీవించాలి" అని. యజ్ఞమయ జీవితము అంటే త్యాగమయ జీవితము కాదు. అది ఇంగ్లీషుతో వచ్చిన గొడవ. ఇంగ్లీషులో యజ్ఞముని సాక్రిఫైజ్ అంటాము. సాక్రిఫైజ్ అంటే త్యాగము అని అర్థం. కానీ యజ్ఞమయ జీవితము అంటే త్యాగమయి జీవతము మాత్రము కాదు.

మరి యజ్ఞము అంటే ఏమిటి?

"సహయజ్ఞా ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః అనేన ప్రసవిష్యధ్వం మేసవో ఇష్టకామధుక్" మీతో పాటే యజ్ఞకర్మని కూడా బ్రహ్మ పుట్టించాడు. ఈ యజ్ఞాల ద్వారా మీ కోరికలు తీర్చుకోండి అని చెప్పాడు. అంచేత యజ్ఞోపవీతము అంటే కోరికలు తీర్చుకునేటటువంటి విద్య. అందుకే దీనికి కల్పవృక్షము అని పేరు పెట్టాము. కల్పవృక్షము అంటే కోరికలు తీర్చుకునేటటువంటి విద్య. అంచేత ఆధ్యాత్మిక జగత్తులో కోరికలు కోరుకోవద్దు అని అనడం లేదు. సవ్యమైన, మంచి కోరికలు కోరుకోండి అంటున్నారు అంతే.

అద్దంతో ఇల్లు కట్టుకుంటాను అంటారా కట్టుకోండి. కానీ ఎవడైనా నిరసన అని చెప్పి ఓ రాయి వేస్తే పగిలిపోతుంది అది. కానీ ఎటువంటి దుర్బుద్ధిలేనటువంటి ప్రాంతంలో కనుక మీరు కట్టుకుంటే ఎవడూ దాని మీద రాయి వేయడు, అది బాగా ఉంటుంది. అంటే సద్బుద్ధి దాయకమైన వాతావరణం ఉంటే మీరు ఏ విధమైన కోరిక కోరుకున్నా ఆ కోరిక నెరవేరుతుంది, నిలబడుతుంది.

ఈ యజ్ఞవిధానంలో త్యాగము అనేమాట ఎందుకు వచ్చింది అంటే మీరు ఎప్పుడు ఏ కోరిక తీర్చుకోవాలన్నా ఎంతో కొంత త్యాగము చేయాలి. సినిమాకి వెళ్లాలి. మొట్టమొదట మీరు 3 గంటల కాలాన్ని త్యాగం చేయాలి. అంటే కోరిక ఏది తీరాలన్నా మీరు మొదట కాలాన్ని పెట్టుబడిగా పెట్టాలి. ఇంజనీర్ అవ్వాలి అంటే కనీసం ఓ 5 ఏళ్ల సమయం దానికి కేటాయించాలి. గుడిసె వేసుకోవాలి, ఓ వారంలో అయిపోతుంది. అదే 5 స్టార్ హోటల్ కట్టాలి, దానికి తగ్గ సమయం మీరు ఇచ్చుకోవాలి. అంటే కోరిక తీరడానికి మొదట మీరు సమయాన్ని త్యాగము చేయాలి.

కోరిక తీరాలి అంటే రెండవది డబ్బుని లేదా వనరులని త్యాగం చేయాలి. మీ కోరిక లెవల్‌ని బట్టి అది ఉంటుంది. ఈ రెండూ త్యాగం చేయకుండా మీకు ఏ కోరికైనా తీరేటటువంటి విధానం తెలుసా? ఆలోచించండి.

అంచేత యజ్ఞోపవీతము ఏం చెప్తుంది అంటే సాధన చేసేవాళ్లు ఈ రెండింటిని జాగ్రత్తగా వాడుకోండి అని చెప్తుంది. ఇష్టం వచ్చినట్టుగా గాయత్రి సాధకుడు తన ధనాన్ని కానీ లేదా వనరులని కానీ, సమయాన్ని కానీ వినియోగించకూడదు.

అంచేత ఈ యజ్ఞోపవీతాన్ని ఒక విశేష వాతావరణంలో, ఒక విశేష కర్మకాండతో, ఒక విశేష జనసమూహంలో వేసుకుంటాము. దాన్నే యజ్ఞోపవీత సంస్కారము అంటాము మనం. ఆ సంస్కారం మీరు చేసుకున్నప్పుడు ఆ పవిత్రతో మీరు సమయాన్ని కానీ, మీ వనరులని కానీ దురుపయోగం చేయరు. కానీ సంస్కార ప్రక్రియ కూడా మనం ఈనాడు మర్చిపోయాము. ఒకే ఒక సంస్కారము భారతదేశంలో ఇంకా ఊగుతూ నిలబడి ఉంది. అది వివాహ సంస్కారము.

సంస్కారము అంటే ఏమిటో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఒక మూహూర్తం పెట్టుకుని ఒక విశేషమైన బంధు వర్గాన్ని పిలుచుకుని, వీళ్లిద్దరూ భార్యాభర్తలుగా మారబోతున్నారు అని చెప్పి, అగ్ని సముఖంలో మీరు ఆ బంధానికి ముద్ర వేస్తారు. వేసాక ఏమయ్యింది అనేది మీరు గమనించడం లేదు. వేసిన మరుక్షణం వేసిన రెండు కుటుంబాలు కలిసిపోతాయి. అంతవరకూ ఎవరు ఎవరో తెలియని వాళ్లు ఆ జీవిత పర్యంతమూ బంధువులుగా జీవిస్తారు.

ఏం జరిగింది అక్కడ. కేవలం కొన్ని మంత్రాలతో, అగ్ని ముందు జరిగిన ఆ కార్యక్రమము తరువాత మీలో ఎంత మార్పు వచ్చిందో చూసుకోండి. ఆ మార్పు ఎన్నాళ్లు ఉంటుంది, జీవితాంతము ఉంటుంది. సంస్కారము అంటే అది. అంచేత "సంస్కారాత్ ద్విజ ఉచ్యతే" అది గాయత్రి మంత్రము యొక్క గొప్పదనం. ఏ సంస్కారము చేయించుకున్నా కూడా గాయత్రి మంత్రము ఉంటుంది అక్కడ. ఆ మంత్రాన్ని ఉపయోగించుకోవడం మర్చిపోయాము మనం.

మాస్టారు నేను దీక్ష తీసుకున్న తరువాత గాయత్రి మంత్రము చేయలేనేమో అంటారు నాతో చాలా మంది. యజ్ఞోపవీత సంస్కారము అయిన తరువాత చేయకుండా ఉండలేవు నీవు. సంస్కారముతో ఆ శక్తి వస్తుంది నీకు. రాలేదు అంటే యజ్ఞోపవీత సంస్కారము చేయించేవాడికి చాతకాలేదు లేదా చేస్తుకోవడానికి కావలసినటువంటి మానసిక స్థితి మీలో లేదు. రెండూ ఈనాడు లేవనుకోండి. చేయించేవాడికీ ఆ శక్తి లేదు, తీసుకునే వాడికి ఆ మానసికమైనటువంటి కోరిక లేదు కానీ అగ్నికి ఆ శక్తి ఉంది. అందుకే అగ్ని ముందు, అగ్ని సాక్షిగా ఏమి చేసినా కూడా చాలా అద్భుతమైనటువంటి ఫలితాలు ఇస్తుంది. అందువల్ల గాయత్రి మంత్రము అదీ చేసుకుంటున్నప్పుడు ఒక కలశంలో నీళ్లు తీసుకుని, ఓ దీపం మనం వెలిగిస్తాము. అగ్ని సాక్షిగా మీరు జపము చేస్తున్నారు. ఆ జపము రికార్డ్ అయిపోయి ఉంటుంది నేచర్‌లో. ఎందుకంటే జలము, అగ్ని ప్రకృతి యొక్క శక్తులు. అది గుర్తుంచుకోండి. దీని వెనకాతల ఉన్నటువంటి సైన్స్ ఉపాసనెలా చేయాలి, పూజ ఎలా చేయాలి అనేదాంట్లో మీరు నేర్చుకోవచ్చు. ఆ పూజ చేస్తున్నప్పుడు కావలసినటువంటి మానసిక స్థితి ఎలా ఉండాలి అనేది మనం దీక్ష తీసుకుంటున్నప్పుడు అర్థం చేసుకుందాము.

యజ్ఞోపవీత సంస్కారము అంటే యజ్ఞము ద్వారా, అగ్ని సముఖంలో, ప్రకృతిలోని అనే దేవతా శక్తుల సముఖంలో, ముఖ్యంగా గాయత్రి మంత్రద్రష్ట, యుగద్రష్ట, తపోనిష్ఠ, పండిత శ్రీరామశర్మ ఆచార్య యొక్క సూక్ష్మ సంరక్షణలో తీసుకున్నటువంటి గాయత్రి మంత్రము మీకు ఖచ్చితంగా సత్ఫలితాలను ఇస్తుంది. అది మేము తీసుకున్నాము అని మీకు నిరంతరము గుర్తుండడానికి యజ్ఞోపవీతము ఉపయోగపడుతుంది. కానీ కేవలం గుర్తు చేయడానికే కాదు అది ఉండేది, అందులో చాలా అద్భుతమైన శక్తి నిబిడీకృతమవుతుంది. ఎలా అయితే వివాహ సంస్కారము అయిన తరువాత ఆ బంధాలు జీవితాంతము కొనసాగుతాయో, యజ్ఞోపవీత సంస్కారము అయిన తరువాత గురువుతోనూ, గాయత్రితోనూ జీవితాంతము మీ యొక్క సంబంధము కొనసాగుతుంది.

<u>గాయత్రి సాధన యొక్క ఉద్దేశ్యము :</u>

ఇంత వరకూ గాయత్రి సాధన మీకు కష్టాలు ఏమయినా ఉంటే పోతాయి, సాత్వికమైన కోరికలు ఏమయినా ఉంటే ఖచ్చితంగా తీరుతాయి, దీనివల్ల మీరు ఇతరులకి హాని చేయలేరు కానీ మీ జీవితాలు చాలా సుఖంగా, ఆరోగ్యవంతముగా ఉంచుకోగలరు, మీరు ఇంకొన్త తీవ్ర స్థాయిలో సాధన చేసుకుంటే మీలో కుండలినీ జాగరణ జరుగుతుంది అని తెలుసుకున్నాము.

కానీ అంత మాత్రమే గాయత్రి సాధన యొక్క ఉద్దేశ్యము కాదు. గాయత్రి సాధనకి ఇంకా చాలా లోతైనటువంటి, మనం ఊహించలేనటువంటి, అత్యద్భుతమైనటువంటి లక్ష్యాలు ఉన్నాయి. అందులో "మొదటి లక్ష్యము ఏమిటంటే పరిణామ గతిని పెంచుట."

ఇది మన భారతీయ సంస్కృతి ప్రకారము తల్లిగర్భంలో బిడ్డ ప్రవేశించక ముందు నుంచి ఈ పరిణామక్రమం గురించి చెప్పబడుతుంది. ఈ పరిణామక్రమము యొక్క ఫైనల్ స్టేషన్ అంత్యేష్టి సంస్కారముగా శరీరము వదిలేసిన తరువాత మీకు చెప్పబడతాయి. అంత్యేష్టి సంస్కారములో ఎవడైతే శరీరము వదిలేసాడో వాడికి ఇలా చెప్తాము మనం. నువ్వు ఎటు వెళ్లాలి?, ఎక్కడికి వెళ్లాలి? కానీ దురదృష్టవశాత్తు మర్చిపోయాము మనం అవన్నీ. కనీసం మంత్రాలయినా ఉన్నాయి ఈనాటికీ మన అదృష్టం కొద్దీ.

గాయత్రి మంత్రము మనం పుట్టక ముందూ ఉపయోగపడుతుంది, బతికి ఉన్నంతకాలము ఉపయోగపడుతుంది, చనిపోయిన తరువాత కూడా ఉపయోగపడుతుంది. మనం పుట్టక ముందు, చనిపోయిన తరువాత మన జీవితం ఎన్ని రకాలుగా, ఎన్ని విధాలుగా జరుగుతుంది, అందులో నీ పాత్ర ఏమిటి అని చెప్పే విజ్ఞానాన్ని, సైన్స్‌ని పరిణామక్రమం అంటాము. ఈ పరిణామక్రమం గురించి నేను చదివిన అన్ని పుస్తకాలలోనూ అద్భుతమైన పుస్తకం ఏమిటి అంటే "సీక్రెట్ డాక్ట్రిన్" మేడమ్ బ్లావెట్స్కీ రాసింది. థియోసాఫికల్ సొసైటీ స్థాపించింది ఆవిడ. కొన్ని పుస్తకాలు మన ఇంట్లో ఉండడం చాలా మంచిది మనం చదివినా చదవకపోయినా. వాటిలో ఈ పుస్తకం ఒకటి. సీక్రెట్ డాక్ట్రిన్‌లో రెండు వాల్యూమ్స్ ఉన్నాయి. ఒక వాల్యూమ్ సృష్టి యొక్క పరిణామక్రమాన్ని(కాస్మొజెనిసిస్) చెప్తుంది. రెండవ వాల్యూమ్ మానవుడి యొక్క పరిణామక్రమాన్ని (ఆంత్రోపాలజీ) చెప్తుంది. అసలు ఆ పుస్తకం ఇంట్లో ఉండడమే ఒక పెద్ద స్టెప్.

భగవద్గీత ఎక్కడ ఉందో తత్రతిష్టామి నారదా అంటాడు కృష్ణుడు. రామనామం ఉన్న చోట హనుమంతుడు ఉంటారు అని చెప్పారు. అలాగే సీక్రెట్ డాక్ట్రిన్. పరిణామక్రమాన్ని గురించి ఎక్కడ చెప్పబడి ఉందో అక్కడ గాయత్రి శక్తి ఉంటుంది మీకు తెలిసినా తెలియకపోయినా. పరిణామక్రమం గురించి మనం ఎప్పుడైనా మీరు పిలిస్తే సీక్రెట్‌డాక్ట్రిన్ మీద నేను మాట్లాడుతాను, అప్పుడు తెలుసుకుందాము. కానీ అది అంత సులభం కాదు, ఓ 40, 50 రోజుల పాటు రోజు కనీసం 3 గంటల పాటు కూర్చుని నేర్చుకుంటే కానీ అర్థం కాదు. కానీ అదేమీ లేకుండా మీరు రోజూ, కంటిన్యుయస్‌గా కనుక గాయత్రి మంత్రము చేసుకుంటూ ఉంటే కూడా మీకు పరిణామక్రమం గురించి తెలిసిపోతుంది. అంటే గాయత్రి చేసుకుంటూ ఉంటే ఆ పుస్తకం అర్థం అవడం మొదలు పెడుతుంది. నేను ఎన్నో ఏళ్ల బట్టీ చదవగా అర్థం కాకపోతే, చివరికి కొన్ని ఏళ్లకిందట దాన్ని అర్థం చేసుకునే శక్తిని, అనుగ్రహాన్ని మాస్టర్ ఇ.కె.గారు (ఎక్కిరాల కృష్ణమాచార్య) ఇచ్చారు. ఆ రోజు నుంచి వరసాగ్గా 3 రోజులు చదివాను. బాగా అర్థం అయ్యింది నాకు. ఆ పుస్తకం అసలు మీ జీవితాలనే మార్చేస్తుంది.

ఎందుకంటే, అసలు ఈ గురువులంటే ఎవరు, గురువుల మధ్య ఉన్నటువంటి తేడా ఏమిటి, సి.వి.వి. గారు ఏ లెవల్ మనిషి, ఇ.కె.గారు ఏ లెవల్ మనిషి, సత్యసాయిబాబాగారి స్థాయి ఏమిటి?, శ్రీరామశర్మ ఆచార్య స్థాయి ఏమిటి? వీళ్లందరితో పాటు మనకి ఉన్న లింకు ఏమిటి? మీరు హైదరాబాదులోనే, ఫలానా ఇంట్లోనే ఎందుకు ఉంటున్నారు? మీ ఇంటి పక్కన ఫలానా వాడే ఎందుకు ఉంటున్నాడు? ఎందుకు మన నిత్యజీవితంలో ఇన్ని గందరగోళాలు జరుగుతున్నాయి? ఇవన్నీ అర్థం అవుతాయి. అర్థం అవ్వడం అంటేనే సమస్య పరిష్కృతం అవడం అని అర్థం. అది గాయత్రి సాధనతో ఆటోమాటిగ్గా జరిగిపోతుంది. అది ఎలా జరుగుతుంది, ఏమిటి అనేది గాయత్రి మహావిజ్ఞాన్‌లో

చాలా స్పష్టంగా రాసి ఉంది.

దాని తరువాత గాయత్రి మంత్రము మీకు సోలార్‌లోగాస్‌కి శరణాగతిని నేర్పుతుంది. దాన్ని గాయత్రిలో సవితుః అంటాము. సూర్యుడికి సమర్పణ చేసుకునేటటువంటి శక్తి గాయత్రి మంత్రము ద్వారా వస్తుంది మీకు. సూర్యుడు మన సృష్టి యొక్క సంపూర్ణ నియంత కనుక ఎప్పుడైతే ఆ సూర్యుడికి మీరు సమర్పణ చేసుకుంటారో మీ జీవితాలు రకరకాలుగా మారిపోయి ఉంటుంది.

జిడ్డుకృష్ణమూర్తి, శ్రీరామశర్మ ఆచార్య అనేటటువంటి ఇద్దరు అద్భుతమైనటువంటి వ్యక్తులు భూమి మీద అవతరించాయి. వీళ్లిద్దరికీ ఉన్న లింకు ఏమిటి? ఏ విధంగా వాళ్లు ఈ గాయత్రి మంత్రశక్తిని ప్రపంచానికి అందచేయడానికి పని చేసారు? జిడ్డు కృష్ణమూర్తిగారు ఓ చిన్న పుస్తకం రాసారు. "ఎట్ ద ఫీట్ ఆఫ్ ది మాస్టర్" అని అల్సియోన్ అనేటటువంటి మారుపేరుతో. థియోసాఫికల్ సొసైటీ వారిని ఎవరిని అడిగినా ఇస్తారు. దాన్నే తెలుగులో "గురు చరణ సన్నిధి" అని కూడా ట్రాన్స్‌లేషన్ వచ్చింది. చాలా చిన్న పుస్తకం. అది గాయత్రి మంత్రరహస్యాన్ని తెలుపుతుంది చాలా బాగా. అది మనకి అర్థం అవుతుంది.

కానీ ఇవంతా కూడా రోజూ ఒక గంట సేపు గాయత్రి మంత్రము చేస్తూ ఉంటే మీలో ఆటోమాటిగ్గా వస్తాయి. అది మాత్రము మీరు నమ్మండి. ఆ విశ్వాసం మీకు ఉండాలి. మీరు చేసి చూడండి. మనస్సు పెట్టి చేసినా, పెట్టకుండా చేసినా ఫలితం వస్తుంది. ఆహారం మనస్సు పెట్టి తిన్నా, మనస్సు పెట్టకుండా తిన్నా మీకు ఎంతో కొంత శక్తిని ఇస్తుంది. అలాగే ఇది కూడా. మీరు మనస్సు పెట్టి చేస్తే చాలా మంచిది. లేకపోయినా పరవాలేదు. కానీ ఒక సంవత్సరం పాటు రోజూ ఒక గంట సేపు గాయత్రి చేయండి, కండీషన్ ఇది, ఫలితాలు నేను చెప్పినవన్నీ వస్తాయి.

గాయత్రి చేయడం వలన పాత కోరికలకి బదులుగా కొత్త ఆలోచనలు వస్తాయి మీకు.

గాయత్రి చేయడం వలన మనస్సు, బుద్ధి దాటి మనం చిత్తములోకి ప్రవేశిస్తాము. అక్కడ నుండి అహంకారములోకి ప్రవేశిస్తాము. అంటే మైండ్ లెవల్ నుండి సబ్‌కాన్షస్ మైండ్‌కి, అక్కడ నుండి సూపర్ కాన్షస్‌మైండ్‌కి వెళతాము.

ఇప్పుడు యజ్ఞం చేసుకుందాము. అంటే సమయాన్ని, డబ్బుని ఖర్చు చేయాలి మీరు. సరే ఇప్పుడు మీరు సమయాన్ని ఎలాను ఇస్తున్నారు. డబ్బుని ఏ రూపేణా ఇస్తున్నారు? సరే ఏ రూపేణా అనేది రేపు దీక్షలో చెప్తాను.

ఆధ్యాత్మిక జగత్తులో యజ్ఞానికి రెండు పేర్లు ఉన్నాయి. 1)సోహం సాధన, 2) బిందుసాధన.

యజ్ఞము చేయించారు 5 గాయత్రి మంత్ర ఆహుతులతో.

- - - - స్వస్తి - - - -

## గాయత్రి మహావిజ్ఞాన్ 7వ క్లాసు

9-10-2003 - ఉదయం 6.45 - 7.45 --- పరిణామక్రమము యొక్క విద్య

గాయత్రి మహావిజ్ఞాన్ గురించి మనం మాట్లాడుకుంటున్నాము. క్రమక్రమంగా గాయత్రి సాధన యొక్క ప్రాముఖ్యత, దాని యొక్క అనేక పరిణామాలు, వ్యక్తిగత, సామాజిక జీవితంలో అవగాహన చేసుకుంటూ అసలు గాయత్రి సాధన ఎందుకు చేసుకుంటున్నాము? కేవలం మన కోరికలు తీర్చుకోవడానికేనా, ప్రపంచములో శాంతి కోసమా? వాతావరణంలో ఉన్న కాలుష్యాన్ని తీసివేయడానికా? ఇవన్నీ జరుగుతాయి గాయత్రి సాధనతో.

కానీ గాయత్రి సాధన యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఏమిటి? పరిణామగతిని పెంచుట. ఈ పరిణామగతిని పెంచడానికి ముందు పరిణామక్రమం అంటే ఏమిటో మనం అర్థం చేసుకోవాలి.

పరిణామక్రమంలో హైడ్రోజన్ అటమ్‌లాంటి అతి చిన్న కణము నుండి మనకి తెలియదు హైయ్యర్ చేతనత్వాలలో ఎన్ని అతిమానవీయ చేతనత్వస్థాయిలు ఉన్నాయో. గంధర్వులంటాము, దేవతలంటాము, యక్షులు, కిన్నెరకింపురుషులు అంటాము. అంటే మానవీయ చేతనత్వముకాకుండా ఇంకా అతిమానవీయ చేతనత్వములో కూడా చాలా లెవల్స్ ఆఫ్ చేతనత్వాలు ఉన్నాయి అని మనకి తెలుసు. ఇదంతా కాక ఈ చేతనత్వమంతటికి కేంద్రబిందువుని, మనం భగవాన్ అని, అల్లా అని, క్రైస్ట్ అని రకరకాల పేర్లతో ఈ మొత్తం చేతనత్వాలని నియంత్రించే ఒక సెంట్రల్ పాయింట్ ఉంది, గాడ్ అంటాము ఆయనని.

కానీ మనకి తెలియవలసినటువంటిది, అవగాహనకి రావాల్సిన ఒక హైపొథసిస్ ఏమిటంటే మనం దాన్ని నమ్మద్దు దాన్ని, కానీ ఆలోచిద్దాము దాని మీద. అది ఏమిటంటే గాడ్ ఈజ్ ఆల్సో ఎవాల్వింగ్. భగవంతుడు కూడా పరిణామం చెందుతున్నాడు.

అది మనకి చాలా జాగ్రత్తగా అర్థం అవ్వాలి. మనం 6 ఏళ్లగా ఉన్నప్పుడు అంటే చిన్నగా ఉన్నప్పుడు ఉండే అవగాహన ఇప్పుడు లేదు. మీలో భగవంతుడు కూడా పరిణామక్రమంలో పెరిగాడు కదా. ఒక వంద సంవత్సరాల కిందట భగవంతుడు అంటే అనేక జాతి, మతాలకి ఉన్నటువంటి కాన్సెప్ట్ ఇప్పుడు మారింది. అందుచేత గాడ్ ఈజ్ ఆల్సో ఎవాల్వింగ్. ఆ మాట గుర్తుంటే తప్ప ఈ "పరిణామ గతిని పెంచుట" అనేది మనం గుర్తుంచుకోము.

ఏంటి పరిణామగతిని పెంచడము అంటే. ఈనాడు పుట్టినటువంటి పిల్లలు చాలా స్పీడ్‌గా ఉన్నారు అని మనమే అంటూ ఉంటాము. కానీ వాళ్ల గతిని పెంచింది మీరే. అది మనకి అర్థం కావడం లేదు. ఆ పరిణామగతిని కొంచెం అర్థం చేసుకుందాము. ఈ పరిణామక్రమంలో వచ్చే మార్పు దేని వల్ల వస్తుంది అంటే మీ చేతనత్వములో వచ్చే మార్పు వల్ల వస్తుంది.

కూర్చుని ఉంటాము మనం. మన చుట్టూ మన అమ్మాయి, అబ్బాయి, కోడలు, నాన్నగారు, తాతగారు ఇలా రకరకాలైనటువంటి రిలేషన్స్ మన చుట్టూ కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నాము ఎక్కడో ఫంక్షన్‌లో కూర్చుని. రకరకాలైనటువంటి వాళ్ళ రకరకాలుగా మాట్లాడుతున్నారు వీళ్ళు. వీళ్ళకన్నిటికీ వీళ్ళు వాళ్ళందరికి కూడా రకరకాలుగా రియాక్ట్ అవుతాడు. కొడుకుకి తండ్రిగా, తండ్రికి కొడుకుగా, తల్లికి కొడుకుగా, భార్యకి భర్తగా, అత్తకి అల్లుడిగా, ఆ క్షణంలోనే రకరకాలుగా మారిపోతూ అందరితో మాట్లాడుతున్నాడు. అంటే ఏమవుతోంది మీ చేతనత్వము, ఆ క్షణములోనే భిన్నరూపాలు దాలుస్తోంది. అలాగే భగవంతుడు అనేటటువంటి చేతనత్వము కూడా మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, బలరామ, రామ, కృష్ణ ఇలాంటి రకరకాలైనటువంటి చేతనత్వాలు, కేవలం 10 రకాలే కాదు, భాగవతం 24 రకాలు చేతనత్వాలు చెప్తుంది, విష్ణుపురాణం 48 రకాల చేతనత్వాలు చెప్తుంది భగవంతుడికి. ఆ చేతనత్వాలు ఒక క్రమ పద్ధతిలో వస్తాయి అని అనుకుంటారు మీరు. కానీ మీరనుకున్న క్రమపద్ధతిలో రావు అవి.

కొంచెం జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఇది అర్థం అయిపోతే భారతదేశంలో ఎందుకు అందరూ గాయత్రి చేయాలి అని మన ఋషులు కండీషన్ పెట్టారో అర్థం అయిపోతుంది. పుట్టాడు. పుట్టినప్పుడు వాడికి ఉన్న రిలేషన్‌షిప్స్ మెయిన్‌గా మదర్‌తో, తల్లితో ఉంటాయి. కొన్ని ఎదుగుతాడు, నాన్నతో ఉంటుంది. ఇంకొన్ని ఎదుగుతాడు కటుంబసభ్యులతో ఉంటుంది. ఇంకొన్ని ఎదుగుతాడు సమాజముతో ఉంటుంది. ఎదగడం వీడు మొదలు పెట్టిన తరువాత ఈ సమాజంలో ఉన్న రిలేషన్‌షిప్స్ పెరుగుతూ ఉంటాయి, తగ్గవు ఎప్పుడూ. ఈ రిలేషన్‌షిప్స్ మారుతూ ఉన్నప్పుడు, చిన్నప్పుడు వాడికి తల్లితో ఉన్నటువంటి లింకు పోదు. అమ్మని అమ్మ అంటాడు, నాన్నని నాన్నా అనే అంటాడు. పాత రిలేషన్‌షిప్స్ ఏవీ మారవు, అవి అలాగే ఉంటాయి, కానీ వాటి మీదే కొత్త రిలేషన్‌షిప్స్ వస్తూ ఉంటాయి, మనక్కి నచ్చకపోతే పోతూ ఉంటాయి.

పరిణామక్రమం ఏం చెప్తుంది అంటే చివరికి మీరు ఎంతవరకూ ఎదగగలగాలి అంటే ప్రపంచములో ఉన్నటువంటి ప్రతీ కణముతో కూడా మీరు రిలేషన్‌షిప్ పెట్టుకోగల్గాలి. "అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః" అనేది మీ లక్ష్యము, టార్గెట్, గోల్. అంచేత ఈ యోగులు, వాళ్ళ దగ్గరకి వెళ్ళేసరికల్లా మనకి ఈ మాడిఫైడ్ చేతనత్వము గురించి ఒక అవగాహన వస్తుంది. దివ్యదృష్టి, దివ్యశ్రవణము, దివ్యస్పర్శ రకరకాలైనటువంటి స్పెషల్ క్యారెక్టరిస్టిక్స్ మనకి కనిపిస్తాయి మన ముందు ఉన్న వాళ్ళలో. డాక్టర్స్ అద్భుతమైనటువంటి మాజిక్‌లు చేయగలరు. మన సమాజంలో ఉన్న డాక్టర్లు డాక్టర్స్ ఎలా అయ్యారు? చదువుకోవడం వల్ల. చదువు అంటేనే చేతనత్వము మార్చడము అన్నది మనకి అర్థం అవ్వాలి. మీ చేతనత్వము మామూలు మనిషి స్థాయి నుంచి డాక్టర్ అనబడే చేతనత్వముకి మారుతుంది విద్య ద్వారా.

మనం ఈనాడు ఆధ్యాత్మికత కానీ గాయత్రి మంత్రము కానీ మన కోరికలు తీర్చుకోవడానికి వాడుకుంటున్నాము.

ఆధ్యాత్మికత యొక్క ప్రధాన లక్ష్యము సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, సర్వసమర్థత రావడం. మీ సమస్యలు తీర్చుకోవడానికి, మీ కోరికలు తీరడానికి కాదు మీరు ఆధ్యాత్మికతలోకి వచ్చేది. కానీ అవి తీరతాయి, తీరవని నేను అనడం లేదు. ఆ సాధనా శక్తి వల్ల, మంత్రశక్తి వల్ల అవి ఆటోమాటిగ్గా పోతాయి. అది అర్థం చేసుకోవాలి మీరు. చదువు బాగా రావడం లేదు మాస్టారు, మీరు బ్లెస్ చేసేయండి మా పిల్లవాడిని, బాగా చదువు వచ్చేస్తుంది. మీరు షార్ట్‌కట్స్ వెతుకుతున్నారు మీ ఫిజికల్ నీడ్స్‌కి స్పిరిట్యువలిజమ్‌లో. అది ఆధ్యాత్మికత కాదు. అవి సైడ్ ప్రాడక్ట్స్. అసలు ఆధ్యాత్మికత యొక్క లక్ష్యం ఏమిటి అంటే మీ చేతనత్వములో మార్పు తీసుకురావడం. ఆధ్యాత్మిక ధ్యానం ఎందుకు అంటే సర్వజ్ఞత్వం అవ్వాలి కానీ అమ్మాయికి పెళ్ళి అవ్వాలి అని మన కోరికలు తీరాలి అని కాదు. మనం గురుర్బ్రహ్మ. . . . అని చదివేస్తూ ఉంటాము. పక్కన పాలవాడు వచ్చేడా, లేదా అని పూజ చేస్తూ అడుగుతూ ఉంటావు. కానీ గొప్పగా చెప్పుకుంటాము మేము చాలా చాలా పెద్ద భక్తులమని. ఇలాంటి వాళ్ళు నాస్తికుల కంటే ఘోరమైన వాళ్ళు. వీళ్ళని గురువుగారు ప్రచ్ఛన్ననాస్తికులు అని అంటారు. నువ్వు లక్ష్యం వేపు వెళ్ళకపోతే ఎలా? ఎమ్.బి.బి.ఎస్.కి చేరేక ఆ విద్య తప్ప మిగితావంతా నేర్చుకుంటే ఎంత ఘోరము. గురుర్బ్రహ్మ. . . అంటూ ఉంటాము వెంటనే దేవుడా మా అత్త మనస్సు మార్చేయి, మా ఆఫీసరు మనసు మార్చేయి, తమాషా ఏమిటంటే మారుతాయి. ఎందుకు అంటే మీరు కోరుకున్నారు అని కాదు, ఆ విద్య యొక్క శక్తి అది కనుక మారుతుంది. అందరి మనస్సులో నువ్వే ఉన్నప్పుడు, నువ్వు ఎప్పుడూ చెడు చేసుకోలేవు కనుక నీకు ప్రపంచములో ఎవరూ చెడు చేయరు. మీరు అక్కడికి ఎలా వెళ్ళగలరు? ఆ శ్లోకంలోనే మెథడాలజీ కూడా ఉంది. అందులోనే మార్గం ఉందా? మందు వేసుకున్నావా? అంటే అందులోనే ఆన్సర్ ఉంది. సైంటిస్టులకి వాళ్ళ ప్రశ్నలోనే జవాబు దొరుకుతోంది. వైజ్ఞానికులు ప్రశ్న వేస్తారు. ప్రశ్న వేసుకుంటూ, వేసుకుంటూ పని చేసుకుంటూ ఉంటారు. జవాబు దొరుకుతుంది. ఆధ్యాత్మికతలో కూడా అంతే. జవాబు ముందే ఇచ్చేసి ఉంటుది.

సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, సర్వసమర్థతలే గాయత్రి యొక్క మూడు చరణాలు. తత్సవితుర్వరేణ్యం - సర్వజ్ఞత్వము, భర్గోదేవస్య ధీమహి - సర్వసమర్థత, ధియోయోనః ప్రచోదయాత్ - సర్వవ్యాపకత్వము. మీరు సృష్టిలో నోరు విప్పి ఏది మాట్లాడినా అది గాయత్రి మంత్రముతో లింకు ఉంటుంది. గురుర్బ్రహ్మ . . (. అ.) . . . ., గురువిష్ణుః (.ఉ.) . . . . గురుదేవో (.మ.)హేశ్వరః - అ, ఉ, మ అంటే ఓం. ఓంకారములోనే ఈ సృష్టి అంతా, సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, సర్వసమర్థత ఉన్నాయి. అంచేత మీరు ఓంకారం చేస్తూ సూచున్నంత మాత్రాన అవి వచ్చేయవు. దాని వెనకతాల హార్డ్ వర్క్ ఉండాలి, కొంచెం స్వాధ్యాయము ఉండాలి. ఓంకారము హైయ్యస్ట్. దాని దగ్గరకి వెళ్ళే ముందు మీరు ఆధ్యాత్మికతలో ఉన్న బేసిక్ ఫండమెంటల్స్ స్టడీ చేయాలి. నావలిస్ట్ వాళ్ళ దగ్గరకి వెళ్ళి నేను ఇంటర్ కెమిస్ట్రీ నేర్చుకోవాలి, నేర్పించండి అంటే సరే అనడు. వాడు చెప్పగలడు కానీ ఏమంటాడు ముందు కొంత నేర్చుకుని నా దగ్గరకి వస్తే మెయిన్‌వి చెప్తాను అంటాడు. అలాగే ఇక్కడ కూడా. అలా బేసిక్ ఫండమెంటల్స్ స్టడీ చేయకుండా అందరం పూజ చేసేస్తున్నాము, దేవాలయాలకి

వెళ్లిపోతున్నాము అంటే ఏం ఫలితాలు వస్తాయి. అక్కడికి చాలా మంది వలకరించుకోవడానికి వెళతారు. ఒక ఇన్స్టిట్యూట్‌లో మీరు చేరిన తరువాత ఒక సబ్జెక్ట్‌లో అప్పటి వరకూ ప్రపంచానికి తెలిసినదంతా మీకు నేర్పబడుతుంది. దాన్ని పూర్తిగా అవగాహన చేసుకున్నారు అన్నప్పుడు మాస్టర్స్ డిగ్రీ అని ఇస్తారు. అంటే వాడికి ఆ సబ్జెక్ట్ పూర్తిగా వచ్చు అని కాదు, కానీ ఆ సబ్జెక్ట్‌లో ఏదయినా పుస్తకం ఉంటే వాడికి అర్థం అవుతుంది. తేడా అర్థం అవుతోందా.

స్లైడ్ : ఈ సొలార్ లోగోన్, గురుదేవులకి, జిడ్డుకృష్ణమూర్తికి సంబంధము - పాత కోరికలకి బదులుగా కొత్త ఆలోచనలు రావడం, వీటి గురించి మాట్లాడుతున్నాను నేను. ఈ కాన్సెప్ట్ గురించి. అంటే ఎడ్యుకేషన్ అంటే ఏమిటంటే మీ యొక్క పాత ఆలోచనలు పోయి, కొత్త ఆలోచనలు వస్తాయి. కానీ ఆ కొత్త ఆలోచనలకి ఒక రూపు ఉండాలి, ఒక లక్ష్యం ఉండాలి, ఒక దిశ ఉండాలి. నేను డిగ్రీ చదువుతున్నప్పుడు ఉన్న మాథమెటిక్స్ కంటే ఎక్కువ మాథ్స్ ఇప్పుడు ఇంటర్‌వాళ్లకి ఉంది. ఎడ్యుకేషన్ అంటేనే వరిణామక్రమం. స్థాయి నిరంతరం మారుతూ ఉంటుంది. అదే ఉండదు అక్కడ. ఆ విధంగా ప్రపంచములో ఉన్న ప్రెజెంట్ వరిణామక్రమం మీ ముందు పెట్టబడ్డాక, ఈనాడు సమాజంలో ఉన్న ఆలోచనలు అన్నీ అవగాహన అయిపోయాక మీరు రీసెర్చ్‌కి నెట్టబడతారు. రీసెర్చ్ - ఆ పేరులోనే ఉంది, యు ఆర్ సెర్చింగ్ ఫర్ వాట్ ఆల్రెడీ ఎగ్జిస్టింగ్ అని. లేకపోతే దాన్ని రీసెర్చ్ అని ఎందుకు అంటాము. అంచేత నువ్వు మాస్టర్ అయిపోయిన తరువాత నువ్వు దేనిలోనైనా రీసెర్చ్ చేయి, కానీ నువ్వు ఏదీ కొత్తది కనిపెట్టడం లేదు. నువ్వు ప్రకృతిలో ఉన్నదాన్నే వెతుకుతున్నావు కానీ ప్రపంచానికి ఇంకా అది తెలియదు. ప్రకృతిలో లేనిది నువ్వు వెతకలేవు.

ఒక గ్రేట్ ఫిలాసఫర్ ఫిలాసఫి గురించి ఒకసారి ఇలా చెప్పాడు. "యు ఆర్ సెర్చింగ్ ఏ బ్లాక్‌కాట్ ఇన్ ఏ బ్లాక్‌రూమ్ ఆన్ అమావాస్యా డే." దానికి నేను ఇంకోటి కలపదలచుకున్నాను. "విత్ ఎ క్లోజ్డ్ ఐస్". మన ఆధ్యాత్మికత అలానే ఉంది ఈనాడు. ఎంతో అద్భుతమైన విజ్ఞానమైన ఆధ్యాత్మికత గురించి మనకి నిజంగా ఏమీ తెలియదు. ఏదో కళ్లు మూసుకుని ఒక రిట్యువల్ చేసేస్తాము, మన కోరికలు తీరుతాయి అనుకుంటాము. తీరతాయి తీరవని నేను అనడం లేదు. కానీ విజ్ఞానాన్ని అలా కాదు కదా ఉపయోగించుకోవాల్సినది. కొంచెం జాగ్రత్తగా అర్థం చేసుకుంటే వరిణామక్రమం మీకు అర్థం అవుతుంది. వరిణామక్రమం కొంచెం గందరగోళంగానే ఉంటుంది అర్థం చేసుకోవడానికి.

ఎవల్యూషన్ అంటే "టు డిస్కవర్ యువర్ హిడెన్ టాలెంట్స్". మీలోనే ఉన్న శక్తులని పట్టుకోవడానికి ప్రయత్నించడమే వరిణామక్రమం అంటే. సాధన చేసేటప్పుడు, అనంతమైన శక్తులన్నీ నాలోనే ఉన్నాయి అనే శ్రద్ధ, ధైర్యం, విశ్వాసము మీకు ఉండాలి. అక్షరన్యాసములో చెప్పబడేది అదే. ఏ అద్భుతమైన శక్తుల గురించి మనం మాట్లాడుకుంటున్నామో, అవి బీజరూపంలో మన శరీరంలోనే అక్కడక్కడ ఉన్నాయి. వాటిని మనం ఉపయోగించుకోవడం నేర్చుకోవాలి. అంకురింపచేసుకోవడం నేర్చుకోవాలి మీరు ఆ విత్తనాలని. ఈ అంకురింపచేసుకోవాలి అని కోరుకోవడం కూడా మీ చేతిలో లేదు. చచ్చినట్టు అది నేర్చుకోవాల్సిందే. కానీ ఆ నేర్చుకోవడంలో ప్రకృతి తన స్పీడ్‌లో తను వెళుతూ ఉంటుంది. ఆధ్యాత్మికజగత్తులో ఏం చెప్తారు అంటే ముందు మనం కోట్ల కోట్ల సంవత్సరాల కింద ఖనిజ జగత్తులో ఉన్నాము, మెల్లిమెల్లిగా వరిణామక్రమంలో వృక్షజగత్తుకి వచ్చాము, తరువాత జంతు జగత్తుకి వచ్చాము. జంతు జగత్తులో కూడా మన వరిణామక్రమం దాదాపుగా పూర్తి చేసుకున్నాము. "జంతూనాం నరజన్మ దుర్లభం" - జంతు జగత్తులోనే అన్నింటికంటే అద్భుతమైన శరీరాన్ని మనం తెచ్చుకోగలిగాము. ఇంక ఇప్పుడు చేతనత్వములో మార్పు తెచ్చుకోవాలి, రావాలి. మీరు కష్టపడి మీరు ఆ మార్పు తెచ్చుకోకపోతే మీరు వెనక్కి వెళ్లిపోతారు. షిరిడి సాయి చరిత్ర అందుకే నేను చదవమంటాను. ఆధ్యాత్మిక జగత్తులో ఇంకొక రోగం ఉంది. వాడు ఒక గురువుని పట్టుకున్నాడనుకోండి, మిగితా గురువులందరూ వేధవలన్నమాట వాడికి. పొలిష్‌నెస్ అది. "అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరం, యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః" అని చెప్తూ ఉంటే ఆ గురువు ఎక్కడ ఉన్నాడు అంటే అన్నింటిలోనూ ఉన్నాడు. అన్నింటిలో ఉన్న గురువుని ఇంకో ఉచ్ఛస్థాయిలో ఉన్న గురువులో మీరు చూడలేకపోతున్నారు. ముందు మీరు అది బ్రేక్ చేసుకోగలిగితే వరిణామక్రమంలో చాలా పెద్ద జంప్ వచ్చేసినట్టే మీకు. ఏ ఒక్క వ్యక్తి యొక్క బ్రెయిన్ కూడా మొత్తం జ్ఞానాన్ని తనలో నింపుకోలేదు. ఎందుకంటే బ్రెయిన్ లిమిటేషన్స్ ఉన్నది. అన్‌లిమిటెడ్‌ని లిమిటెడ్ బాడీ తనలో నింపుకోలేదు. అంచేత గురురూపంలో వచ్చేటటువంటి ప్రతీ వ్యక్తి కూడా ఖచ్చితంగా ఆ అనంతమైనటువంటి గురురూపము యొక్క ఒక కోణము, ఒక్క అంశ మాత్రమే. యీ గురువులందరిని కలుపుకుంటే తప్ప ఆ విద్య రాదు మీకు. డాల్టన్ ఒకటి చెప్పాడు, నైల్స్‌బోర్ ఏదో చెప్పాడు. ఇంకో సైంటిస్టు ఏదో చెప్పాడు. ఈ సైంటిస్టులందరూ కలిసి చెప్పేది విద్యని కెమిస్ట్రీ అంటున్నము మనం. ఒక సైంటిస్టు చెప్పిందే మనం చదవడం లేదు. అనేక మంది సైంటిస్టులు చెప్పింది కలుపుకుని ఒక సబ్జెక్ట్‌గా మన దేశకాల వరిస్థితులకి అనుగుణ్యంగా మలుచుకుని, ఇంకా కొత్తది ఏదయినా డిస్కవర్ చేయగలమేమో డిస్కవర్ చేయడానికి ప్రయత్నిస్తున్నాము. మరి ఆధ్యాత్మికతలో మీరు ఆ పని ఎందుకు చేయడం లేదు. ఎందుకు అలా చేయాలని అనిపించడం లేదు. ఎందుకు ఒక శ్రీరామశర్మ ఆచార్యే, ఒక దయానంద సరస్వతే, ఒక షిరడీసాయిబాబాయే, ఒక వివేకానందయే మీకు గురువు ఎందుకు అవ్వాలి. అందరూ కూడా గురువులే, వాళ్లు చెప్పిన జ్ఞానాన్ని కూడా మీరు తీసుకోవాలి. మీ ఆలోచనలలో ఆ మార్పు మీరు తెచ్చుకోండి. గురువుల యొక్క పర్సనాలిటీల జోలికి వెళ్లవద్దు, వాళ్లు చెప్పినదంతా ఒక్కటే. అందరి గురువులకి ఒకే శ్లోకం చదువుతాము మనం. "గురుఃబ్రహ్మ గురువిష్ణుః గురుదేవో మహేశ్వరః గురుసాక్షాత్ వరంబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః" అనే అంటాము. నువ్వు ఒక డాక్టర్ దగ్గరకి వెళ్లి ఒక రోగానికి మందు తెచ్చుకుని ఆ రోగం తగ్గించుకున్నంత మాత్రాన నువ్వు డాక్టర్ అయిపోవడం లేదు. డాక్టర్ అవ్వాలంటే ఆ సబ్జెక్ట్ నువ్వు నేర్చుకోవాలి. అలా నేర్చుకున్న తరువాత వచ్చే మార్పుకి డాక్టర్ అని పేరు.

షిరడీ సాయి చరిత్రని పారాయణ చేయమని ఎందుకు చెప్తానంటే ఈ వరిణామక్రమంలో మానవశరీరం వచ్చిన తరువాత, నువ్వు

అధ్యాత్మిక జగత్తులో కాలు పెట్టాక, అక్కడ చెప్పబడేటటువంటి అధ్యాత్మిక విద్యని నువ్వు నేర్చుకోకపోతే పరిణామక్రమంలో కిందకి వెళ్ళిపోతావు. మళ్ళీ నువ్వు కింది జంతువుల శరీరానికి వెళ్ళిపోతావు అని చెప్తే అర్థం అవ్వడం లేదు మీకు. సాయి చరిత్రలో ఉన్నది చెప్తున్నాను. ఓ కప్ప, పాము కొట్టుకుంటుంటే షిర్డీ సాయి చూసి ఒకప్పుడు వాళ్ళు కూడా మీలాంటి మనుష్యులే. వాళ్ళు దేవాలయాలు కట్టించినవాళ్ళే. అందుకు చేయమంటాను షిరిడిసాయి చరిత్ర పారాయణ. అన్నీ కూడా మీ వల్లే నడుస్తున్నాయి అనుకుంటారు మీరు. సాయియే ఏదయినా రోగం అది నయం చేసిన తరువాత ఫకీర్ భలే చేసారు అంటే లేదు "అల్లా మాలిక్" అనేవాడు. క్రైస్ట్ ఏమనేవాడు? "లార్డ్ థై విల్ బి డన్". మరి ఇక్కడో. ఓ దేవాలయాన్ని కట్టించేసి, దాని ట్రస్టులుగా మారిపోయి, భగవంతుడిని బంధించేసి, ఇక్కడంతా నేను చెప్పినట్టుగానే జరగాలి అంటారు. అధ్యాత్మికతలో ఓనమాలు కూడా రావు వాళ్ళకి. ఆ వెధవ మానసిక స్థితిని మార్చుకోవాలి. మిమ్మల్ని మారమంటున్నాను, ఇంకోళ్ళని క్రిటిసైజ్ చేయమనడం లేదు. వాళ్ళని క్రిటిసైజ్ చేసే దమ్ము కూడా నాకు లేదు. వాళ్ళకి నచ్చిన జీవిత విధానాన్ని వాళ్ళు జీవిస్తున్నారు, నాకు నచ్చిన విధానంలో నేను జీవిస్తున్నాను. ఆ సాయితత్వములో చెప్పబడిన ఈ విషయాన్ని మనం సాయిబాబా గుడులలో చూడడం లేదు ఈనాడు. అసలు ఆయన చెప్పినది ఏదీ ప్రొజెక్ట్ చేయడం లేదు. ఎందుకు అక్కడకి వెళుతున్నాము అంటే మన కోరికలు తీరుతున్నాయి కనుక. అందుకు మాత్రమే మీరు అక్కడకి వెళితే ఏ లాభమూ లేదు.

సాయిబాబా జీవితంలో జరిగినది చెప్తున్నాను. ఒకడు గొనెనంచి దింపాడు. దింపగానే ఓ బల్లి గబా గబా దాని దగ్గరకి పరిగెత్తుకుని వెళ్ళింది. అప్పుడు సాయి ఏం చెప్పాడు? ఔరంగాబాదు నుంచి తన చెల్లెలు వచ్చింది అందుకే ఇక్కడున్న బల్లి అలా పరిగెత్తింది దాన్ని కలుసుకోవడానికి అని చెప్పాడు. అందుకే బల్లి పలికితే అది జరుగుతుంది అంటాం మనం. ఇంకోటి ఏమిటి అంటే గురువుకే విద్య బోధిస్తాము మనం. అర్జునుడే ఆ పని చేసాడు. మనం వాళ్ళు మహాత్ములు, వాళ్ళ కోరికలు తీరుస్తారు అని కూడా తెలుసు. అన్నీ తెలుసు అంటాము కానీ మనమే వాళ్ళ పనులకి అడ్డం తగులుతాము. మన గురువులని మనమే చంపేస్తాము. చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. గురువుల చావుకి బయట వాళ్ళు కాదు కారణం, వాళ్ళ శిష్యులే కారణం. ఏ గురువుల చరిత్ర అయినా చూడండి అదే జరిగింది. గురువు యొక్క ఆ సర్వవ్యాపకత్వాన్ని, ఆ సర్వజ్ఞత్వాన్ని, ఆ సర్వసమర్థతని నువ్వు ఉపయోగించుకోలేక గురువుని దాచేయాలని, నొక్కేయాలని, ఇరికించాలని చూస్తారు. వారేమో మీ మీద ప్రేమతో ఆయన ఇరుక్కుని చచ్చిపోతాడు. మీకు అర్థం అవడం లేదు మీరే మీ గురువు హంతకులని.

సాయి ఒకసారి 32 రూపాయిలు ఇచ్చి రెండు మేకలు కొంటాడు. వాళ్ళ శిష్యులు కారాలు, మిరియాలు నూరేసారు. 2 రూపాయలకి వచ్చేటటువంటి మేకని 32 రూపాయిలు ఇచ్చి కొన్నాడు ఈయన అని. ఇంకో పక్క, ఏం చెప్తారు వాళ్ళే? సాయి సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడు, ఆయన ఏం చేసినా కరెక్ట్ చేస్తాడు అని చెప్తూ ఎంత లాగా ఆయనని విసిగించారంటే వీళ్ళు, ఆయన వెనక్కి ఇచ్చేసాడు ఆ మేకలని. శ్యామా ఉన్నాడు అక్కడే, అడిగాడు అసలు ఎందుకు కొన్నావు? ఎందుకు రిటర్న్ చేసేసావు అని. వాళ్ళు నా గురుభాయిలు. నేనూ అవీ కూడా ఒకే గురువు దగ్గర ఒకేసారి విద్య నేర్చుకున్నాము. వాళ్ళు మేకలు అయిపోయారు, నేను సాయిని అయ్యాను. అయిన వాళ్ళ ఆత్మీయత పోదు, అది మీకు అర్థం కూడా కాదు. అందుకే దాన్ని కరుణ అంటాము. మనకి ఏంటంటే మనకి నచ్చే పనులు చేసేవాడుంటే వాడి మీద అలా ప్రేమ పొంగుకు వచ్చేస్తుంది. ప్రేమగా మాట్లాడుతున్నటువంటి వ్యక్తి, ఒక్కసారి ఫోనులో ప్రేమగా మాట్లాడకపోతే మొహాలు మొటమొటలాడిపోతాయి.

ఆ మేకలు నాతో ఈ షిరడిలోనే ఉండేవి. ఈ షిరిడి 200 సంవత్సరాల కిందట మహానగరంగా ఉండేది. గొప్పగొప్ప వ్యాపారాలు జరుగేచోట మా గురువు ఆశ్రమము ఉండేది. ఆ గురువు ఆశ్రమములోనే నేను, ఈ మేకలు కూడా చదువుకున్నాము. ఇవి ఇప్పుడు మేకలు అయిపోయాయి కదా అని ప్రేమతో వాటిని నాతో ఉంచుకుందాము అనుకున్నాను, కానీ పొసగనీయలేదు మనవాళ్ళు అన్నాడు. మేకలు అని చెప్పి కదా 32 రూపాయిలు చాలా ఎక్కువ అని అన్నారు, బాల్యస్నేహితుల విలువ ఎలా కట్టగలము అని చెప్పి కొనుక్కుని నా దగ్గర ఉంచుకుందాము అనుకున్నాను, వీళ్ళేమో ఏడిపించేసారు, అందుకని వదిలేసాను అన్నాడు.

ఎందుకు ఇది చెప్తున్నాను? మీరు కనుక మానవశరీరం వచ్చిన తరువాత దేని కొరకు అయితే ఆ మానవశరీరం వచ్చినదో, అది తప్ప మిగతావన్నింటికి ఉపయోగించుకుంటారో, ఆ మానవశరీరాన్ని మీరు కోల్పోతారు. అది అసలు మన ఎడ్యుకేషన్ సిస్టమ్‌లోనే లేదు. వెస్టర్న్ ఎడ్యుకేషన్‌కి వెంపర్లాడిపోతున్నాము. ఎంత భయంకరమైన పరిస్థితులలో ఈనాటి మానవజాతి ఉన్నదో మనకి అర్థం కావడం లేదు. ఇలాగే కొనసాగితే మళ్ళీ ఆ డైనోసార్ ఏజెస్‌కి వెళ్ళిపోతాము మనం. ఈ మహా మహా నేతలు మళ్ళీ డైనోసార్స్ అవ్వవలసిందే. మీకు ఆ సైన్స్ అర్థం కావడం లేదు. ఎందుకు అర్థం కావడం లేదు అంటే ఆ సైన్స్ చెప్పగలిగేటటువంటి వ్యక్తులని మనం సమాధి చేసేసాము. సమాధి చేసేసి ఆ సమాధులని పూజించడం మొదలు పెట్టాము. దేనికి? వాళ్ళు బతికి ఉంటే మిమ్మల్ని చావగొడతారు. సమాధి మిమ్మల్ని చావగొట్టదు, మీరు ఏం చేసినా ఓకే. షిరడి సాయి బతికి ఉంటే హారతి ఇవ్వనిస్తాడో తెలియదు, ఇవ్వనివ్వడో తెలియదు. ఎప్పుడు వద్దంటాడో, ఎప్పుడు సరేనంటాడో తెలియదు. చదవండి గురువుల జీవిత చరిత్రలు. పాపం ఆయనని సమాధి చేసేసి, ఒక కుర్చీ వేసేసి, దాని మీద ఆయన విగ్రహాన్ని పెట్టేసి, ఇంక మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోవడమే. అది ఆయనకి నచ్చిందో లేదో కూడా తెలియదు. ఎందుకు మనం ఇన్ని తప్పులు చేస్తున్నాము అని అర్థం కావడం లేదు? ఈ తప్పులన్నింటినీ గాయత్రి మంత్రము సెట్ చేస్తుంది. సద్బుద్ధి దాయకమైనటువంటి మంత్రము ఇది. మీకు అద్భుతమైన వివేచనని ఇస్తుంది ఈ మంత్రము. అందుకే నేను చెప్పాను, మీరు కనుక ఒక సంవత్సరం పాటు రోజుకి గంట సేపు గాయత్రి మంత్రజపం చేసాక మీరు మామూలు మనిషిలాగా ఉండరు అని. మహామనిషిగా మారతారు. తరువాత ఆ సూపర్‌శక్తిని, ఆ సూపర్ బుద్ధిని మీరు ఎలా ఉపయోగించుకున్నా అది పాజిటివ్‌గానే ఉపయోగపడుతుంది.

ఆ వార్నింగ్స్ వినేవాళ్ళకయినా చెప్పండి కనీసం, జాగ్రత్త పడండి. ఇప్పటి కయినా మీ వెంపర్లాటలు ఆపుకోండి. కనీసం రోజుకి

ఒక గంట సేపు ఈ ఆధ్యాత్మిక తరంగాలలో, ఆ గాయత్రి మంత్రములో లీనం అవ్వండి మీరు. గాయత్రి ఎందుకు? నేను ధ్యానం చేసుకుంటాను మాస్టారు? అసలు నీ చుట్టుపక్కల వాతావరణమే సరిగ్గా లేకపోతే నువ్వు అసలు ఏం ధ్యానం చేస్తావు? నువ్వు బ్లాంక్‌గా కూర్చుంటే ఆ చెత్తంతా నీలోకి వచ్చి చేరుతుంది. అది ఇంకా ప్రమాదకరం అని ఎందుకు అర్థం కావడం లేదు ఈ ధ్యానం నేర్పేవాళ్లందరకి? వెనకాతల ఉన్న ఈ విజ్ఞానం తెలియక. నువ్వు ధ్యానం చేసుకోవచ్చు, మెడిటేట్ చేసి నువ్వు ఖాళీగా కూర్చోగానే చుట్టుపక్కల ఉన్న వాతావరణం దిగుతుంది. చుట్టుపక్కల ఉన్న వాతావరణం అత్యంత దుర్గంధభూయిష్టంగా ఉంది. అందుకనే ముందు గాయత్రి చేసి వాతావరణాన్ని శుద్ధి చేసుకున్న తరువాత ధ్యానం చేసుకోండి. అందుచేత అన్నింటికీ బేసిస్ అయిన గాయత్రి మంత్రాన్ని 5వ ఏట నుంచే మొదలు పెట్టేవారు మన భారతీయ సంస్కృతిలో. వాడికి 24 ఏళ్లు వచ్చేవరకల్లా, ఆ గాయత్రి మంత్రం సిద్ధించి ఫలించేది. ఏది తప్పు, ఏది రైట్ అనేది వాడికి తెలిసేది, ప్రపంచము హాయిగా ఉండేది. పరిణామక్రమం అంటే అది. మానవ శరీరం వచ్చిన తరువాత, దాని తరువాత లెవల్‌కి నువ్వు చేరుకోపోతే నువ్వు దిగజారుతావు. ఎంతవరకూ దిగజారుతావు? చెప్పలేము. పుట్టపర్తి సాయి చరిత్రని ఎందుకు శ్రీరామశర్మ ఆచార్య ఆత్మకథ కంటే ముందు చేయమంటానంటే, ఈ ప్రమాదాలు మీకు అర్థం అయితే మీరు దిగజారరు. కానీ మరు ఈ దృష్టికోణంతో చదవరు.

కోరికలు తీరడానికే సాయి చరిత్ర చదవకండి. చదివితే తీరుతుంది అది వేరేవిషయం. కానీ ఇవన్నీ అర్థం చేసుకోవడానికి చదవండి. మానవుడిగా నీ ముందు ఉన్న ప్రమాదాన్ని అర్థం చేసుకోవడానికి చదవండి. ఈ మానవశరీరాన్ని ఎందుకు ధరించావో అందుకు ఉపయోగించకపోవడం వల్ల నువ్వు ఎంత క్రిందకి అయినా దిగజారిపోవచ్చు. అది అర్థం చేసుకోండి. ఈ షిరిడిసాయి, సత్యసాయి వాళ్ల ఆధ్యాత్మిక శక్తిని ఈ పాతకాని దద్దమ్మల పిల్లల పెళ్లిళ్లకి, ఉద్యోగాలకు, తిండి సంపాదించడానికి వచ్చారనా మీ ఉద్దేశ్యం? ఇది కరెక్ట్ చేయడానికి వచ్చారు. ఆ వాళ్లు కేవలం మీ తుచ్ఛమైన కోరికలు తీర్చడానికి రాలేదు. అది అర్థం చేసుకోండి. ఈ విషయాలన్నీ చెప్పి పరిణామక్రమ గతిని పెంచడానికి వచ్చారు వాళ్లు. ఎవల్యూషన్‌ని స్పీడప్ చేయడానికి వచ్చారు వాళ్లు. అసలు ఈ పరిణామక్రమం ఎప్పుడెప్పుడు స్పీడప్ అవుతుందో కూడా అర్థం చేసుకోండి.

ఇయర్ చివరలో పరీక్షలు దగ్గర పడుతున్నాయి అనగానే లెక్చరర్స్ సిలబస్‌ని ప్రత్యేక తరగతులు పెట్టి గబగబా పూర్తి చేసేస్తారు, అంతవరకూ అల్లరి చిల్లరగా తిరిగిన పిల్లలు కూడా స్పీడ్‌గా చదువుకుంటారు, సమయాన్ని వృధా చేయకుండా పరీక్షలకి బాగా ప్రిపేర్ అవుతారు. పరీక్ష పాస్ అయితే వాడు ఎడ్యుకేషన్‌లో ఇంకో మెట్టు ఎక్కుతాడు కాబట్టి ఇదంతా జరుగుతుంది. అలాగే ఈనాడు పరిణామక్రమములో 1750 నుండి 2250 వరకూ అల్టిమేట్ ఎగ్జామినేషన్ సిస్టమే మానవజాతి ఎదుర్కోబోతోంది. దాన్ని యుగసంధి అంటాము మనం. అది మనకి అర్థం అవ్వాలి. ఇది అప్రమత్తం రాదు. 250 సంవత్సరాలు అయిపోయింది, ఇంకో 250 సంవత్సరాలు మాత్రమే ఉంది. అప్పుడు ఈ స్పీడెడ్ ఎడ్యుకేషన్ ఉపయోగపడుతుంది. ఈ క్లాసులు పరిణామక్రమాన్ని వేగవంతం చేయడానికి ఉద్దేశించినవి. ఇవి మిగితా ఆధ్యాత్మిక తరగతులకంటే విభిన్నమైనవి, వేర్వేరు గురువుల సమన్వయాన్ని ఇక్కడ చెప్పడం జరుగుతుంది. కాంబినేషన్ ఆఫ్ ఆల్ మాస్టర్స్. థియోసఫీ, రామకృష్ణమిషన్, అరవిందో మిషన్, గాయత్రి పరివార్, మాస్టర్ సి.వి.వి. వీళ్లందరి యొక్క పుస్తకాల యొక్క ఎసెన్స్ చెప్తున్నాను నేను మీకు. మనం ఆల్రెడీ 250 సంవత్సరాలు పోగొట్టుకున్నాము. కానీ ప్రకృతి మాత్రం 250 సంవత్సరాలు పోగొట్టుకోలేదు. 1750 నుండి ఈనాటి వరకూ వచ్చిన మార్పులు చూడండి. ఆల్ మేజర్ సైంటిఫిక్ డిస్కవరీస్ ఈ పీరియడ్‌లోనే జరిగాయి. ముఖ్యంగా 1875 నుండి 1925 మధ్య కాలంలో అద్భుతమైనటువంటి మాజిక్‌లు జరిగాయి. అంటే ప్రకృతి తన పని తను చేస్తోంది. అది వేగంగా నడుస్తోంది. ఈనాడు అన్నీ ఇన్‌స్టాంట్ నిర్ణయాలు అయిపోయాయి. సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము వచ్చేసింది. మీరు వాటి లాభాలని ఎంజాయ్ చేస్తున్నారు. మీకు ఎందుకు అర్థం కావడం లేదంటే మీరు దానికి తగ్గట్టుగా స్పందించడం లేదు. మీ ఏ విషయం కావాలన్నా అది ఈనాడు వెబ్‌సైట్స్‌లో ఇన్‌స్టెంట్‌గా దొరుకుతుంది.

కానీ ఆ వివరాలన్నీ మన భారతదేశంలో బాగా ఉన్నాయి వాటి కంటే కూడా. మన మాస్టర్స్ ముందు ఆ వెబ్‌సైట్స్ అవీ ఎందుకూ పనికి రావు. కానీ ఈనాడు మనం ఎడ్యుకేషన్ పేరుతో రెసిడెన్షియల్ కాలేజీలు పేరుతో సైన్స్‌ని ఖూనీ చేస్తూ, లెక్చరర్‌గా చెప్తున్నాను నేను. నో ప్రాక్టికల్ ఎడ్యుకేషన్ ఈజ్ దేర్. కరెక్ట్ ఇంజినీరింగ్ ఫెసిలిటీస్ లేనటువంటి కాలేజీలలో మీ పిల్లలని చేర్పించి, మావాడు బాగా చదువుకున్నాడు, సైంటిస్ట్ అయ్యాడు అనే భ్రమలో జీవిస్తే, ఎంతటి రాంగ్ ట్రాక్‌లో మీరు వెళ్లిపోతున్నారో అర్థం చేసుకోండి. మీకు నచ్చినా నచ్చకపోయినా ఎవడో ఒకడు చెప్పాలి ఈ విషయాలు మీకు. చాలా రాంగ్‌ట్రాక్‌లో పోతోంది మన విద్యావ్యవస్థ. అసలు ఏమీ చెప్పడం లేదు. అసలు హ్యూమన్ వాల్యూస్ లేనే లేవు దానిలో. మనం ఎప్పుడూ కూడా ప్రేమ, అనురాగం గురించి చెప్పనే చెప్పము. వాట్ ఈజ్ కంపాషన్, వాట్ ఈజ్ కోఆపరేషన్ అనేది మనం చెప్పనే చెప్పము. నీకు మార్కులురాకపోతే చావరా అని చెప్తాము మన పిల్లలకి. ఈ ఆత్మహత్యలన్నీ కూడా ఈ విద్యావ్యవస్థ నేర్పించినవే. ఆ విద్యావవస్థని మీరు మెచ్చేసుకుని చేర్పించేసుకుంటున్నారు. ఆల్టర్‌నేటివ్ లేదు కనుక చేర్పించుకోండి, కానీ మీ పిల్లలని ఆత్మహత్య చేసుకునే స్థాయికి సాగతీయకండి. మీరు అంతలాగా వాళ్లని వత్తిడి చేయకండి. భయం, అధైర్యం, పిరికితనం ఇవీ వస్తున్నాయి ఈనాడు పిల్లలకి. అసలు విద్య అనేది ధీరత్వాన్ని, ధైర్యాన్ని, అభయాన్ని ఇవ్వాలి. అసలు భయంకరమైన పరిస్థితులు వస్తే ధైర్యంగా నిలబడి నువ్వు ఎలా దాన్ని ఎదుర్కోవాలో నేర్పాల్సింది పోయి నువ్వు బతకడానికే అర్హత లేదు అంటాము మార్కులు రాకపోతే. బుద్ధిహీనత అది. దాన్ని గాయత్రి పోగొడుతుంది. ఎందుకు మనం బుద్ధిహీనులం అంటున్నాను? మనకి ఎందుకు పుట్టామో తెలియదు, మనకి పరిణామక్రమం తెలియదు, ఎందుకు చస్తున్నామో తెలియదు. ఈ కాన్సెప్ట్స్ డెవలప్ చేయడానికి, ప్రతిరోజు ఓ గంట సేపు గాయత్రి మంత్రజపము చేసుకుంటే మీరు నేర్చుకుంటారు. నా అనుభవంతో చెప్తున్నాను. నాకు తెలుసు అందరి

భూత, భవిష్యత్, వర్తమానాలు. మీరేమీ కంగారు పడకండి. అదేదో ఆధ్యాత్మిక శక్తి అనుకోవద్దు. మీకు మలేరియా వచ్చి డాక్టర్ దగ్గరకి వెళితే నీకు 5, 6 రోజుల కిందట ఇలా జరిగిఉంటుందే అని అడిగి, నీకు మధ్య మధ్యన చలి వేస్తూ ఉంటుంది కదా, నీకు జ్వరం వచ్చి తగ్గుతోంది కదా, నువ్వుగాభరా పడకు నేను మందు ఇస్తాను అని చూడు ఏం జరగబోతోందో, ఓ 2,3 రోజులు ఈ జ్వరం ఉంటుంది, కానీ తరువాత తగ్గిపోతుంది, ఓ నాలుగు రోజులు నీరసంగా ఉంటుంది అంతే అని చెప్తాడు కదా డాక్టర్. ఇది ఆధ్యాత్మిక శక్తి కాదు వాడికి ఆ రోగం యొక్క లక్షణాలు తెలుసు. ఆ రోగం యొక్క లక్షణాలు తెలుసు కనుక, నీకు రోగం వచ్చినప్పటి నుంచి కనబడ్డ లక్షణాలు చెప్తాడు, ఇప్పుడున్న స్థితి చెప్తాడు, తరువాత జరగబోయేది కూడా చెప్తాడు. భవరోగం తెలిసినటువంటి గురువు మీ పాస్ట్, ప్రెజెంట్, ఫ్యూచర్ చెప్తే ఎందుకు ఆశ్చర్యపోతారు మీరు, అక్కడ ఏమీ లేదు గొప్ప, కానీ అది తెలిస్తే చెప్పగలరు. ఆ చెప్పగలిగే శక్తి మీకు ఈ పరిణామక్రమంలో, థియోసాఫికల్ సొసైటీ యొక్క సీక్రెట్ డాక్ట్రిన్ పుస్తకం చదివితే మీకు వస్తుంది. మీరు మీ పాస్ట్‌ని, ప్రెజెంట్‌ని, ఫ్యూచర్‌ని తెలుసుకోగలరు. అఫ్యూచర్‌లో ఈ గురుపరంపర ఎలా పనిచేస్తుందో కూడా మీకు తెలుస్తుంది. ఇది సింపుల్ లాజికల్ సైన్స్. కానీ కష్టపడి ఆ పుస్తకం చదవాలి. మాస్టారు మీరు చెప్పేయండి, సారీ నేను చెప్పలేను, నాకు చాతకాదు అది. నా పాస్ట్, ప్రెజెంట్, ఫ్యూచర్ నాకు తెలుసు. నా దగ్గరకి వచ్చిన వాళ్ల పాస్ట్, ప్రెజెంట్, ఫ్యూచర్ నేను చెప్పగలను. బస్సు వస్తుందా? నేను ఏమి తింటాను అలాంటివి కావు. ఇన్ ద లాంగ్ రన్ ఇన్ వాట్ వే యువర్ లైఫ్ విల్ ఛేంజ్, ఐ కెన్ టెల్.

అది కొంచెం ఆలోచిస్తే మీరూ చెప్పగలరు. అదేదో శక్తి అనుకోకండి. ఇదంతా అర్థం అవ్వాలి అంటే మీరు చదవడం మొదలు పెట్టండి. ఇదే ఆధ్యాత్మికతలో మిస్సింగ్ పాయింట్. పుస్తకాలు చదవడం మానేసారు. టీచర్స్ కూడా మానేశారు. కేవల్ నోట్స్. కుర్రవాడు ప్రశ్న చెప్పలేను కనుక ఈ పాయింట్ తీసేయండి. టీచర్‌కి కూడా రాదు. ఇది టీచర్ తప్పు కూడా కాదు, సమాజం యొక్క తప్పు.

పరిణామక్రమం గురించి చెప్పగలిగే ఎడ్యుకేషనే వస్తే అసలు ఒక కుటుంబములో ఎందుకు పుట్టామో నీకూ తెలుస్తుంది. ఆ కుటుంబముతో నీకు ఉన్న లింకులు తెలుస్తాయి. నువ్వు పారిపోవు ఎక్కడికీ. మీరు దాన్ని ఎంజాయ్ చేస్తారు. పరిణామక్రమాన్ని తెలిపే ఎడ్యుకేషన్ ఏమిటంటే మనస్సు బుద్ధికి సంబంధించినది కాదు, చిత్తము అహంకారము ఉపయోగించుకునేటటువంటి ఎడ్యుకేషన్. అది రావాలి. శ్రద్ధ - విశ్వాసము.

స్లైడ్ 32 : చేతనత్వ పరిణామక్రమములో భౌతిక శరీరములో ఉంటూ నువ్వు ఎంత ఎక్కువ స్థితికి ఎదగగలవో దాన్ని పరాకాష్ఠ శ్రీకృష్ణుడు. చేతనత్వము గురించి మాట్లాడుతున్నాను, మనిషి గురించి కాదు, అది మీరు చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. శ్రీకృష్ణ చేతనత్వము భౌతిక శరీరధారి అయినటువంటి వాళ్లకి పరాకాష్ఠ. అది స్త్రీ, పురుషుల ఇద్దరికీ కూడా. స్త్రీ శరీరంలో శ్రీకృష్ణ చేతనత్వాన్ని 'లలిత' అంటాము. ఫ్యూచర్‌లో నారీయుగం వస్తుంది అని అందుకే అన్నారు. అందుకే లలితా పారాయణ చాలా జరుగుతోంది ఈ మధ్య కాలంలో. శ్రీచక్రాన్ని ఉపయోగించుకోండి అని ఈనాడు టెలిబ్రాండ్స్‌లో కూడా వస్తోంది. దానికి సంబంధించిన జ్ఞానం ప్రపంచంలో వ్యాప్తి చెందుతోంది. మీకు ఇష్టం ఉన్నాలేకపోయినా అది జరుగుతుంది. కొత్త జ్ఞానం రావాలంటే ప్రతీ ఒక్కడూ ఎదురు తిరిగేవాడే, ఎందుకంటే వాడికి ఆ జ్ఞానం అంతవరకూ లేదు కనుక, దాన్ని చాలా కష్టపడి నేర్చుకోవాల్సి వస్తుందని ప్రతీవాడి భయం. 1969లో మా విశ్వవిద్యాలయంలో క్వాంటమ్ కెమిస్ట్రీ ఇంటర్‌డ్యూస్ చేస్తే స్టూడెంట్స్ స్ట్రైక్ చేసారు వద్దని. అందులో నేను ఒకడిని. నేను యూనియన్‌కి లీడర్‌ని. మాకు అప్పుడు దానికి టీచర్స్ లేరు. ఎందుకు అంటే 1950లో క్వాంటమ్ కెమిస్ట్రీ లేదు. పేపర్ ఇంట్రడ్యూస్ అయ్యింది కానీ చదివిన లెక్చరర్ లేడు. నేను స్ట్రైక్ చేస్తే మా ప్రిన్సిపాల్, టీచర్స్ సపోర్ట్ చేసారు. ఎందుకు వాళ్లకి వద్దు? ఎందుకని? దాని మీద స్టూడెంట్స్ అడిగే ప్రశ్నలకి సమాధానం చెప్పడానికి మాకు అది రాదు కనుక. మేము చదివే కాలంలో అది లేదు కాబట్టి. కానీ తరువాత తెలిసింది క్వాంటమ్ కెమిస్ట్రీ శ్రీచక్రాన్ని అర్థం చేసుకోవడానికి చాలా ఉపయోగపడుతుంది అని. జరిగేది జరిగిపోతోంది.

భగవంతుడికి తెలుసు ఏవి ఎప్పుడు ఎలా బయటికి తీసుకురావాలో. మనం సాయి గుడి మూసేయడం వల్ల సాయికి ఏమీ అవదు. హి హేజ్ అదర్ మెథడ్స్ టు కమ్ ఔట్. వంటింట్లో నేను సహాయం చేయబోతే మా అమ్మ చెప్పేది నువ్వు పనికి అడ్డం రాకపోతే చాలు అదే పెద్ద సహాయం. అందుకే ఈ సాయి సొసైటీలు, గాయత్రి పరివార్ గురించి గురువులు అనేదేమిటంటే వీళ్లు మాకు అడ్డం తగలకపోతే మేము మా పని చేసుకుంటాము. అందుకు వీళ్లని ఈ సొసైటీలలో వేస్తే వీళ్లు మాకు అడ్డుతగలరు. నేను చేసే పని ఈ ప్రకృతిలో చేసుకోవచ్చు. మనం వద్దన్నా అవి ఆగవు. ఈనాడు దేవాలయాలకి వెళ్లి మనం ఏం నేర్చుకుంటున్నాము. ఏదో ఆధ్యాత్మిక సంస్థల పేర్లు పెట్టేసుకుని మొక్కుబడిగా అక్కడ ఏదో చేయడం తప్ప ఓ అరవిందో సొసైటీకి గానీ, ఓ సాయి టెంపుల్‌కి వెళ్లిగానీ, ఓ గాయత్రి పరివార్‌కి వెళ్లిగానీ, థియోసాఫికల్ సొసైటీకి వెళ్లిగానీ మనం ఏంనేర్చుకుంటున్నాము. ఓ ఇంజనీరింగ్ కాలేజ్‌లో చేరిన వాడు 5 ఏళ్ల తరవాత ఇంజనీరుగా గ్యారెంటీగా బయటకి వస్తాడు. మరి మనం ఈ సంస్థలలో చేరి ఏంఅయి వస్తున్నాము. బయట ఉన్నవాళ్లకన్నా మనం ఏ విధంగా వేరే వాళ్లము అవుతున్నాము?

ఒకాయన నేను థియోసాఫికల్ సొసైటీలో స్టాండింగ్ మెంబర్‌ని అన్నాడు గుంటూరులో నాతో. సీక్రెట్ డాక్ట్రిన్ ఉందా అని అడిగాను. నేను చదవలేదు ఇప్పటివరకూ, నీకేం ఇస్తాను అన్నాడు. మనం భగవద్గీత కూడా చదవము, మనం హిందువులము అని చెప్పుకుంటాము. భగవంతుడికి మనం అర్థం రాకుండా మనల్ని ఈ సొసైటీలలో పడేస్తాడేమో అనిపిస్తుంది నాకు ఒకొక్కప్పుడు.

పరిణామక్రమం తెలియాలి అంటే ఆ భగవద్గీత ప్రతీ ఒక్కడూ చదవాలి. ప్రతీ మహాత్ముడూ కూడా చెప్పాడు, ఆ భగవద్గీత మా జీవితానికి మార్గం చూపించింది అని. కానీ మనం చదవము. శ్రీకృష్ణుడు ఏమంటాడు? గీతాజ్ఞానముపాశ్రిత్య త్రిలోకాన్ పాలయామ్యహమ్ - భూర్, భువః, స్వః అనే ఈ మూడు లోకాలను ఆ భగవద్గీతలో చెప్పబడిన జ్ఞానముతోనే నేను పరిపాలిస్తాను అంటే మీకున్న ఈ చిన్న

ఉన్న సమస్యలు ఎంతవి? సులభంగా తేర్చేస్తుంది అది. అయినా మనం దాన్ని పట్టుకోవడం లేదు. ఆ గీతలోని శ్లోకాల నెంబర్లు ఇచ్చాను చూసుకోండి.

మీకు నచ్చినా నచ్చకపోయినా రాబోయేటటువంటి 5, 6 సంవత్సరాలలో లలితలో ఉన్నటువంటి అత్యద్భుతమైన ఉచ్ఛమానసిక శక్తి, సైకలాజికల్ పవర్ పైకి వస్తుంది. అందులోని మొదటి శ్లోకమే ఇలా చెప్తుంది. "శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్ సింహాసనేశ్వరి చిదగ్నికుండ సంభూతా దేవకార్య సముద్యతా" - మనం చేసినా చేయకపోయినా ఆ డివైన్ ప్రణాళిక రాబోయేటటువంటి 250 సంవత్సరాలలో ఖచ్చితంగా పూర్తేస్తుంది. ఇప్పుడు మీరు జీవిస్తున్న ఈ జీవితవిధానం గ్యారెంటీగా ఉండదు. ఓ 20 ఏళ్ల వెనక్కి చూసుకుంటే మీకే తెలుస్తుంది ఎంత తేడా వచ్చిందో మీ లైఫ్ స్టైల్స్‌లో. ఈ వేగంతోనే ఇంకో 200 ఏళ్లు మారేటటువంటి మీ లైఫ్‌స్టైల్ మిమ్మల్ని ఎక్కడికి తీసుకుని వెళుతుందో మీకు తెలియదు, కానీ రెండే జరుగుతాయి. ఒకటి మీరు బ్రేక్ అయిపోతారు, లేదా మీరు గెలుస్తారు. ఈ జ్ఞానం మీకు ఉంటే మీరు బ్రేక్ కారు, లక్ష్యానికి చేరతారు, లేకపోతే సులభంగా మీరు బ్రేక్ అయిపోతారు. అందుకు ఈ ఆర్తి, ఈ బాధ. నాకు తెలిసి ఉన్నటువంటి ఈ విషయాలు కనీసం మీరు విని మీలో ఎక్కడైనా ఒక చిన్న రెస్పాన్స్ వస్తే చాలు, మిగతాది ప్రకృతి చూసుకుంటుంది. బీజాలు అంకురిస్తే చాలు. కాస్త జాగ్రత్తగా దాన్ని కాపాడుకుంటే అది మహావృక్షము అయిపోతుంది. అంచేత ఆ శరణాగతి తెచ్చుకుని శ్రీచక్రోపాసనకి కావలసినటువంటి దానికి గాయత్రి బేసిస్. ఈ గాయత్రి చేయకుండా మిగితావంతా చేస్తాము అనుకునే వాళ్లకి నేను చెప్పేది ఏమిటంటే 20 ఏళ్ల నా పరిశోధన, ఎంతో మంది ఆధ్యాత్మిక గురువులని పర్సనల్‌గా కలిసిన తరువాత నేను చాలా లేట్‌గా నేను నేర్చుకున్నాను, గాయత్రి మంత్రము చేయకపోవడం వల్లే మన ఆధ్యాత్మికత పని చేయడం లేదు అని. బేసిస్ అది. మనకి భారతదేశంలో అదృష్టం ఏమిటంటే 5వ ఏటే ఇచ్చేవారు, కానీ ఇప్పుడు మనం అది తీసుకోవడం లేదు. తీసుకున్నా ఆ జంధ్యం తీసి ఒంకికి తగిలిస్తున్నాము. కానీ కొంతమంది దాన్ని చాలా పాజిటివ్‌గా, కేపబుల్‌గా, చాలా ఇంటలిజెంట్‌గా ఉపయోగించుకుంటున్నారు, గోక్కోడానికి వాడుతున్నారు.

ఎంత బాధాకరమైన పరిస్థితులలో మనం ఉన్నామో, భారతీయులుగా ఎంత బాధ్యత మనమీద ఉన్నదో, ఎంత వారసత్వం మనకి ఉందో అర్థం చేసుకోండి. ఇంత బ్యాక్‌గ్రౌండ్ ఉన్నా మనంఏమీ పట్టించుకోము మనం. పట్టించుకోవడానికి గాయత్రి మంత్రము ప్రథమమైనది అది అర్థం చేసుకోండి. మీరు ఎంత గొప్ప ధ్యానులైనా, ఎంత గొప్ప సాధకులైనా, ఎంత గొప్ప జ్ఞానులైనా, గాయత్రి లేకపోతే పని చేయదు. మీరు ఈ క్షణం నుండే గాయత్రి చేయడం ప్రారంభించండి. మీరు దీక్ష తీసుకున్నారా లేదా. నాన్సెన్స్ అదంతా ఏమీ లేదు, మీరు మొదలెట్టేయచ్చు, ఏమీ కాదు. మీరు ఇప్పుడు ఉపయోగించుకోకపోతే మళ్లీ చాన్స్ రాదు. భారత స్వాతంత్ర్యం కోసం ఇప్పుడు పోరాడ లేము కదా. ఆ భారతదేశ స్వాతంత్ర్యం వచ్చేసింది, ఇప్పుడు మనం ఆ ఫైట్ చేయలేము. మీరు ఉండి ఉంటే బాగుండేది అనుకోవాలి తప్ప ఇప్పుడు మాత్రం ఆ ఫైట్ చేయలేరు కదా, అలాగే ఈ 200 సంవత్సరాలలో మీరు ఏదయినా గురువులకి చేయగలిగేది చేయాలి. వాళ్లు హిమాలయాలలో నుండి మీ డోర్ స్టెప్‌ల వరకూ వస్తున్నారు ఇప్పుడు. అందరూ ఇప్పుడు హిమాలయాలను వదిలి ప్రపంచములోకి వచ్చేసారు, నాకే కనీసం 100 మంది హిమాలయన్ లెవల్ గురువులు హైదరాబాద్‌లో ఉన్నవాళ్లు తెలుసు. వాళ్లు చెప్పుకోరు బయటకి, నాకు తెలిసినా నేను చెప్పను. ఏం చేతంటే మేము చాలా గొప్పవాళ్లము, హిమాలయన్ మాస్టర్స్ అని చెప్పి మార్కెట్ చేయడం చేయలేదు వాళ్లు. ఎంచేతంటే "యద్భావం తద్భవతి". అర్థం చేసుకోండి. దీని ఇంపార్టెన్స్ అర్థం అయ్యిందా మీకు, ఒక భౌతిక శరీరధారికి మీ ఈ బాధ్యత అర్థం అవుతోందా మీకు? ఈ ప్రపంచానికి, ఈ భూమికి మీరు చేయగలిగే సేవ కేవలం రోజుకి 2 గంటలు మీరు మిగితా పనులన్నీ మానుకుని, ఈ అవగాహనతో జీవిస్తే చాలు. దాని గురించి ఏం చేసుకోవాలి, ఎలా చేసుకోవాలి అనేది తెలుసుకుందాము. అసలు గాయత్రి యొక్క పరాకాష్ఠ జీవన్ముక్త స్థితి. జీవన్ముక్తి అంటే బాధ్యతలు లేని జీవితం కాదు, మొత్తం ఈ ఎర్త్ ప్లానెట్ యొక్క బరువుని బాధ్యతగా తీసుకోవడం అనే స్థితికి మనం ఎలా వెళతాము అన్నది మనం సాయంత్రం తెలుసుకుందాము. అడుగు, అడుగు వేస్తూ ఉంటే ఎంత దూరం అయినా వెళ్లిపోవచ్చు మీరు. ఆధ్యాత్మికతలో గాయత్రి మంత్రజపము, గాయత్రి యజ్ఞము అనే ఈ రెండు అడుగులు పట్టుకుంటే ఎంత దూరమయినా వెళ్లిపోవచ్చు మీరు. అంచేత ఇప్పుడు గాయత్రి యజ్ఞము చేసుకుందాము.

జ్యోతులు వెలిగించండి. అందరూ కళ్లుమూసుకుని, నిటారుగా కూర్చోండి. నేను చెప్పిన భావన చేసుకోండి. "హృదయంలో ఉన్న జ్యోతి నుండి ఆ వేడి మీ హృదయంలోకి వెళుతోంది. బ్లడ్ సర్క్యులేషన్‌లోకి వెళుతోంది, ఆ వెచ్చని ఫీలింగ్ శరీరంలో వ్యాపింపచేసుకోండి. అది మీ యొక్క అన్ని భౌతిక సమస్యలనీ తీరుస్తోంది అనుకోండి. ఎక్కడయినా స్పెషల్ ఆర్గన్‌లో మీకు ప్రాబ్లెమ్ ఉంటే ఆ ఏరియాలో ఆ వేడి బ్లడ్ సర్క్యులేషన్ ఎక్కువ అవుతోంది అనుకోండి. మీ మనస్సు అక్కడ పెట్టుకుంటే చాలు అది జరుగుతుంది ఆటోమాటిగ్గా. ఈ రక్తప్రసరణ మీలో ఉత్సాహము, ఆనందము కలగచేస్తోంది అని భావన చేయండి. అనుభూతి చెందండి. ఆ భావన అనుభూతి చెందండి. "యద్భావం తద్భవతి" ఎమోషన్ కలుపుకోవాలి ఎప్పుడూ కూడా సాధనలో.

ఆజ్ఞా చక్రము వద్దనున్న జ్యోతి యొక్క వెలుగు లీవర్ సెంటర్ వైపు వస్తోంది. అక్కడ నుండి నరాలలోకి, నాడులలోకి, తెల్లని, ధవళమైనటువంటి కాంతి వస్తోంది అనే భావన చేయండి. మనకి జ్ఞానాన్ని ఇస్తూ మొత్తము శరీరము కాంతివంతమవుతోంది. మొత్తం శరీరం కాంతితో కాంతిని ప్రసరిస్తోంది అనే భావన చేయండి. తెల్లని ధవళకాంతితో నిండిపోయింది అని భావించుకోండి. యాక్టివ్‌గా ఉండండి. మత్తులోకి వెళ్లవద్దు. రక్తము కర్మేంద్రియాలని పుష్టి చేస్తుంది, నరాలు, నాడులు జ్ఞానేంద్రియాలని పుష్టి చేస్తాయి. రెండూ సమాన బలంతో ఉండాలి సమత్వ జీవనానికి. మెల్లిగా అజ్ఞాచక్రములోకి వచ్చేయండి. మీ శరీరం అంతా కాంతిమయంగా ఉంది. ఆధ్యాత్మికతలో ప్రపంచములో మూడు శక్తులే పని చేస్తాయి అని చెప్తారు. హీట్, లైట్, సౌండ్ - వేడి, కాంతి, శబ్దము. ఇప్పుడు శబ్ద శక్తిని ఉపయోగించి గాయత్రి మంత్ర ఆహుతులు వేస్తాము గాయత్రి మంత్రము ద్వారా. వేడి ద్వారా ఉత్సాహము, కాంతి ద్వారా జ్ఞానముని

పొందాక, శబ్దము ద్వారా ఈ ఉత్సాహముకి, జ్ఞానముకి ఒక దిశ ఇస్తున్నాము మనం. ఏమని? తత్సవితుర్వరేణ్యం - ఆ శ్రేష్ఠమైనటువంటి సూర్యుడు, భర్గోదేవస్య ధీమహి - నాలోని అజ్ఞానమును తీసివేసి, ధియోయోనః ప్రచోదయాత్ - మమ్ములను సన్మార్గము వైపు ప్రేరేపించుగాక. అంచేత నా యొక్క ఉత్సాహము, నా యొక్క జ్ఞానము పరిణామక్రమమునకు అనుగుణ్యముగా జరుగుగాక అనే శబ్దములతో మనల్ని మనం శరణాగతి చేసుకుంటున్నాము. ఆ కాంతిగా మారిపోతున్నాము. ఈ భావనతో 5 సార్లు ఆహుతులు వేసుకుంటున్నాము గాయత్రి మంత్రముతో.

"ఓం. . . . . గాయత్రి మంత్రము . . . . . . . ".

---- స్వస్తి ----

## గాయత్రి మహావిజ్ఞాన్ 8వ క్లాసు

### 9-10-2003 -- సాయంత్రము 6.30 నుండి 8.30 వరకూ

ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్న ఎక్కడైనా సరే ఓ భజనో, కీర్తనలో, పాటలో, సామూహిక జపములో ఏదో ఒకటి ఖచ్చితంగా ఉంటుంది. అవి చాలా ముఖ్యం. అవంతా ముఖ్యము అని చెప్పడానికే ఈ తరగతులు. నేను గత 20 సంవత్సరాలుగా చెప్తున్నదేమిటి అంటే గాయత్రి మంత్రజపము ముఖ్యము అని. అది తప్ప అన్నీ చేస్తున్నారు అందరూ. ప్రతీ ఒక్కళ్లు నన్ను వచ్చి మాస్టారు నన్ను ఏం చేయమంటారు అని అడుగుతారు. ఒక్కసారి నా క్లాసు విన్న తరువాత అసలు అన్నీ వదిలేసి నిరంతరము గాయత్రి జపము చేసుకుంటూ ఉంటే నువ్వు శ్రీరామశర్మ ఆచార్య కంటే గొప్పవాడివి అయిపోతావు గ్యారెంటీగా. ఎందుకు అవుతావు గ్యారెంటీగా అంటే సైన్సులో ఇప్పుడున్నటువంటి సైంటిస్టు ఐన్‌స్టీన్ కంటే గొప్పవాడు. ఎందుకని? ఎందుకంటే ఐన్‌స్టీన్ చెప్పినటువంటి థియరీ ఇప్పుడు 8వ క్లాసు పిల్లలకి కూడా తెలుసు. శ్రీరామశర్మ ఆచార్య చాలా తపస్సులు, చాలా సాధనలు చేసి ఉండవచ్చు కానీ ఖచ్చితంగా ఆయన మీకంటే తక్కువే అవుతాడు, ఎంచేతంటే ఆయన మీద మీరు నుంచోబోతున్నారు కనుక. ఆయన యొక్క భుజస్కందాల మీద కూర్చుని ఇది మనం మాట్లాడుకుంటున్నాము కనుక ఖచ్చితంగా మనం శ్రీరామశర్మ ఆచార్య కంటే గొప్పవాళ్లమే. అహంకరించడానికి కాదు, న్యూటన్ ఏం చెప్తాడంటే నేను చాలా గొప్పవిద్యని ఎందుకు, ఎలా ప్రపంచానికి అందచేయగలిగానంటే, బికాజ్ ఐ యామ్ సిట్టింగ్ ఆన్ ది షోల్డర్స్ ఆఫ్ జెయింట్స్. మహానుభావుల భుజస్కందాల మీద నేను కూర్చున్నాను కనుక ఈ భౌతిక శాస్త్ర విజ్ఞానంలో ఇంత గొప్పవాడిని అయ్యాను. కూర్చోవాలి వాళ్ల భుజస్కందాల మీద. అంటే ఏమిటి? వాళ్లు ఏ విధంగా సాధన చేసారో, వాళ్లు ఏ విధంగా సాధన చేయమంటున్నారో మీరు ఆ విధంగా సాధనలు చేయండి. సాధన గురించి వినడం కాదు, ఆచరణలోకి రావాలి.

కాశీలో జరిగిన ఒక సంఘటన చెప్తాను. కాశీలో ఆ కాలంలో నేను ఎమ్మెస్సీ చదువుతున్న రోజులలో నేను ఎవరి గురించి చెప్తున్నానో ఆయనకి 60 ఏళ్లు. దశాశ్వమేధ్‌ఘాట్‌లో మా ఇంటి పక్కనే ఉండేవాళ్లు. ఆయన దగ్గర ఈత (స్విమ్మింగ్) మీద పెద్ద లైబ్రరీ ఉండేది. ప్రపంచములో స్విమ్మింగ్ సబ్జెక్ట్ మీద ఎన్ని పుస్తకాలు ఉన్నాయో అన్నీ ఉండేవి ఆయన దగ్గర. ఇంతకీ మీకు స్విమ్మింగ్ వచ్చా అని అడిగాను ఓ రోజున. లేదు ఇంకా రాదు, ఇంకా దాని మీద పుస్తకాలు కొంటున్నాను, చదువుతున్నాను. పూర్తి అవనివ్వండి, ఇంకా నాకు అవగాహన రాలేదు స్విమ్మింగ్ మీద అన్నాడు. గదినిండా ఉన్నాయి హౌటు స్విమ్ అనే పుస్తకాలు వేరు వేరు ఆథర్స్ రాసినవి. ఇప్పుడు నాకు 60 ఏళ్లు. ఆయన ఉండి ఉండడు. మరి ఆయనకి ఆయన జీవితకాలంలో స్విమ్మింగ్ వచ్చిందో లేదో నాకు తెలియదు.

పుస్తకాలు కలెక్ట్ చేసినంత మాత్రానా, లెక్చర్లు, ఉపన్యాసాలు విన్నంత మాత్రాన ఏమీ రాదు. కానీ ఈ ఉపన్యాసాలు మీకు ఆ గాయత్రి మంత్రజపము చేయాలి అనేటటువంటి ప్రేరణ ఇవ్వడానికి పనికి వస్తాయి. ప్రేరణ ఇస్తున్నట్లు నాకు అనిపించడం లేదు. ఎందుకంటే గాయత్రి మంత్రజపం జరుగుతున్నప్పుడు మనుషులు బయట మాట్లాడుకుంటున్నారు. చెప్పింది చేయకపోతే మీరు ఎంత గొప్ప లెక్చర్ విన్నా లాభం లేదు. చెప్పింది ఆచరించగలిగితే మీరు అసలు ఏమీ వినక్కరలేదు. ఒక్కమాట చాలు!

ఒక దొంగ తన కొడుకుకి చెప్పాడు నువ్వు సత్సంగాలు, పురాణాలు వినకు. మన వృత్తికి మంచిది కాదు. కానీ ఒకసారి వాడు దొంగతనము చేయడానికి ఆ మార్గంలో వెళ్లవలసి వచ్చింది. అప్పుడు రెండు, మూడు మాటలు చెవిలో పడ్డాయి. "దెయ్యాలకి కాళ్లు వెనకకి తిరిగి ఉంటాయి. అవి భూమి మీద ఆనుకుని ఉండవు". నాన్న వద్దన్నా విన్నానే అని బాధ పడ్డాడు. మీకు కూడా మీ పేరెంట్స్ అదే చెప్తుకుంటారు. అందుకే నేను ఎంత చెప్పినా మీరు వినడం లేదు. ఆ రోజే పట్టుబడ్డాడు. అంతే కన్‌ఫార్మ్ చేసేసుకున్నాడు, అది సత్సంగం యొక్క ఎఫెక్ట్ అని. అయితే వాడు మొండివాడు. అందుకు దొంగవాడి దగ్గర నుంచి బయట పెట్టడానికి వీళ్లు దెయ్యాల వేషం వేసుకుని వెళ్లారు. ఆ భయంలోనే చూసాడు వాళ్ల కాళ్లు భూమి మీద ఉన్నాయి. అందుకు ఆ దొంగకు వెంటనే తెలిసిపోయింది వాళ్లు దయ్యాలు కాదని. అందుకు వాళ్లకి లొంగలేదు. అప్పుడు వెంటనే ఆయనకి జ్ఞానం వచ్చింది, ఒక్కమాట వినడం వల్ల ఆయన రక్షించబడ్డాడు, ఇంక పూర్తిగా వింటే ఏమవుతుందో అని.

కానీ చెప్పింది ఆచరణలో పెట్టకపోతే ఏ ఫలితాలు రావు. ఎన్ని సార్లు చెప్పిన వినడమే చేస్తున్నారు కానీ ఆచరణలో పెట్టడం లేదు. దీనినే జడత్వం అంటాము మనం. దీనిని ఇంతగా ఎందుకు చెపనాను అంటే మొదట మనకి అర్థం అవాలి. విని మంచి మాటలను

ఆచరణలో పెట్టడం లేదు అని. ఇది ఇతరులకి హితవు చెప్పడానికి చెప్పడం లేదు. మనకి ఇది మంచిది అని తెలిసాక ఆచరించడమే. రెండో తప్పు మనం ఏం చేస్తాం? కొన్ని విషయాలు మాట్లాడుకుంటూ ఉంటాము. గాయత్రి మంత్రములో మానవజీవితంలో జీవితానికి పనికి వచ్చే 3 భాగాల్లు ఉన్నాయి అని చెప్పాను. 1)వాస్తు, 2)జ్యోతిష్యం, 3)ఆయుర్వేదం.

ఇది గాయత్రి మంత్రము యొక్క శక్తిధారలు. నిత్యజీవితానికి పనికి వచ్చేవి. ఇవే కాదు అనంతంగా ఉన్నాయి. దాన్నే మనం సహస్రనామావళి అంటాము. ప్రతి దేవుడికి కూడా సహస్రనామావళి ఉంటుంది. అందులో ఒకొక్క త్రిపుటిని పట్టుకుంటూ ఉంటాము. ముఖ్యంగా ఈనాడు ప్రపంచములో వాస్తు, జ్యోతిష్యము, ఆయుర్వేదము చాలా అద్భుతమైనటువంటి రూపాలలో బయటకి వస్తోంది. కానీ పర్ఫెక్ట్ స్టేజిలో లేదు దాన్ని పట్టుకుని దయచేసి వేళ్లాడకండి. ఎంత గొప్ప వాస్తు ఎక్స్‌పర్ట్ అయినా, వాస్తు అనేది మీ మెంటల్ ఓరియంటేషన్‌కి ఏది మంచిదో చెప్తుంది తప్ప మీ జీవిస్తున్న ఇంటికి ఏది మంచిది అని చెప్పడం లేదు. అది మీకు అర్థం అవడం లేదు. వాస్తు తప్పు అని నేను అనడం లేదు. ఋషులు చెప్పిన వాస్తు ఇప్పుడు ప్రపంచములో ఉన్న వాస్తు ఒకటి కాదు. ఇంకా అది బయటకి రాలేదు. మీరు దిశలని ఉపయోగించుకోవడం నేర్చుకున్నప్పుడు అసలు వాస్తు బయటకి వస్తుంది. మీరు దిశలని ఏం ఉపయోగించుకుంటున్నారు ఇప్పుడు? ప్రపంచములో అమెరికాలో ఓ చాలా పెద్ద సిటీ ఉంది. దాని పేరు నాకు ఇప్పుడు గుర్తుకు రావడం లేదు. ఈనాడులో కూడా పడింది దాని ఫొటో అది. ఆ నగర మేయర్, ఆ నగరంలో 10, 15 కిలోమీటర్ల విస్తారంలో ఉన్న ప్రతి ఇంటినీ కూల్చివేసాడు. వాస్తు ప్రకారం తిరిగి కట్టడానికి. అలా చేయగలిగినప్పుడు మీ వాస్తు పని చేస్తుంది. అంచేత వాస్తు పని చేయాలంటే ఊరికి ఊరే డిమాలిష్ చేయాలి మొదట. మీ ఒక్క ఇంటినీ చేసుకోవద్దా. చేయండి, తప్పంటంలేదు నేను, కానీ అది చెయ్యకపోతే నా జీవితం ఏమయిపోతుందో అనే మూర్ఖత్వం నుంచి బయటపడండి. వాస్తు మానవజీవితాలను శాసించే స్థితికి ఇంకా ఎదగలేదు. ఎంచేతంటే వాస్తు, జ్యోతిష్యము, ఆయుర్వేదము అనే ఈ మూడూ కలవాలి. ప్రస్తుతము మీ ఇంటి వాస్తు, మీ జ్యోతిష్యానికి, మీ హారోస్కోప్‌కి అనుకూలంగా ఉందా లేదా అది చెప్పగలిగే నాథుడు ఒక్కడు లేడు ప్రపంచములో. జాగ్రత్త. చిన్న చిన్నవి, మనం చేసుకోగలిగే మార్పులు ఖచ్చితంగా చేసుకోండి. కానీ దాని కోసం వెంపర్లాడిపోయి, భయపడిపోయి, మా జీవితం అంతా కూడా దీని మీదే ఆధారపడి ఉంది అనే మూర్ఖత్వము నుండి బయట పడాలి మీరు. ఎంచేతంటే కేవలం వాస్తుతోనే మీ జీవితాలు సరిదిద్దుకోగలిగి ఉంటే ఎప్పుడో మీ జీవితాలు మారిపోయి ఉండేవి. అది తప్పు అనడం లేదు. అది సైన్స్. ఆ సైన్స్‌లో ఉన్నటువంటి ఫండమెంటల్స్ చెప్పాను నేను. మీ ఇంటి వాస్తు ఎలా ఉన్నా, మీ చుట్టుపక్కల వాస్తు ఎలా ఉన్నా, మీరు ఉన్న గదిలో వాస్తు కరెక్ట్ చేసుకోగలిగితే చాలు. అది చిన్న చిన్న మార్పులు చేసి చేసుకోవచ్చు.

ఉదాహరణకి ఒకాయిన అడిగాడు పన్ను, మాస్టారు నైఋతి దిశలో బాగా బరువు ఉండాలి అంటారండి, కానీ అక్కడ డోర్ ఉంది, అప్పుడు ఏం చేయాలి? ఒక కొండ బొమ్మ ఉన్న కర్టెన్ తీసుకొచ్చి ఆ డోర్‌కి కర్టెన్‌లాగా వేయి నాయనా అని చెప్పాను. అంతే వాస్తు కరెక్ట్ అయిపోయింది. ఖూసారా ఎంత సింపులో. మీకు వాస్తు అర్థం కాలేదు. అది చెప్పేటటువంటి వాళ్లకి అసలు అర్థం కాలేదు. వాళ్లు కూడా తప్పు చెప్పడం లేదు, కానీ వాళ్లకి తెలిసిన జ్ఞానంతో వాళ్లు చెప్తున్నారు. నాకు తెలిసి అనేక అల్లోపతి డాక్టర్లు ఆపరేషన్ చేస్తే కాని లాభం లేదు అన్న ఎన్నో కేసులు హోమియోపతిలో మందులతో క్యూర్ అయ్యాయి. అంటే వాళ్లకి వైద్యవిద్య రాదని కాదు, వాళ్లకి తెలిసిన అల్లోపతిలో అది ఆపరేషన్ చేస్తే కానీ తగ్గదు అంతే. కానీ వాళ్లకి తెలిసిన వైద్యవిద్యలో హార్ట్‌ని ట్రాన్స్‌ప్లాంట్ చేసేయగలరు, ఎముకలని, ఆర్గాన్స్‌ని ట్రాన్స్‌ప్లాంట్ చేసేయగలరు. మరి హోమియోపతి డాక్టర్ అది చేయలేడు కదా. ఇంతకీ ఎవరు గొప్ప. ఇద్దరూ కరెక్టే. మీకు ఏది అవసరమో దాన్ని ఉపయోగించుకోండి. ఒకదానికి పిచ్చి వాళ్లలాగా అతుక్కుపోయి, గందరగోళం పడిపోకండి. జ్యోతిష్య శాస్త్రములో కూడా మీకు కరెక్ట్‌గా డైరెక్షన్ ఇవ్వగలిగిన వాడు ఈనాడు భూమి మీద లేడు. రాబోయేటటువంటి రోజులలో ఈ వాస్తు, జ్యోతిష్యము, ఆయుర్వేదము ఆనేవి అత్యద్భుతమైన విజ్ఞానముగా మారుతాయి. దానికి మీరు పునాదులు వేసుకోవాలి, నేర్చుకోవాలి. ఈనాడు ప్రపంచములో ఈ పేర్లతో పలానుటి అయ్యేదంతా కూడా ప్రారంభ దశే. దాన్ని పట్టుకుని ఇదే అంతా ఎలా? అది నేను చెప్పేది. ఎంత బుద్ధిహీనతలో మనం జీవిస్తున్నామో ఆలోచించండి. గాయత్రి మంత్రము అంటే ఎనలిటికల్ పవర్, డిస్క్రిమేటింగ్ పవర్, వివేకజ్ఞానము. అది మీరు గాయత్రి మంత్రము చేసుకుంటూ ఉంటే వస్తుంది. కేవలం గాయత్రి మంత్రజపం అనే చిన్న మార్పు మీ జీవితాలని మార్చేయగలదు. అది మాత్రం అర్థం చేసుకోండి. ఒక సంవత్సరం పాటు దాని మీద పడండి. గాయత్రి మంత్రజపం చేస్తున్నప్పుడు పాటించాల్సిన నియమాలలో ఇప్పుడు నేను చెప్పినవన్నీ కూడా ఉన్నాయి. వాస్తు, జ్యోతిష్య, ఆయుర్వేద శాస్త్రాలు బిగినింగ్ స్టేజిలో ఉన్నాయి. రాబోయే కాలంలో ప్రపంచాన్ని అది రూల్ చేస్తుంది బట్ నాట్ నౌ. దానిని నేర్చుకుని, అవగాహన చేసుకుని, ఎలా ఉపయోగించుకోవాలో అలా ఉపయోగించుకోగలిగితే అప్పుడు అది జరుగుతుంది.

<u>సాధనా నియమాలు :</u>

సాధనా నియమాలలో మొదటిది పరిశుభ్రత. దీనిని అనేకమంది గురువులు చెప్పినటువంటి మాటని, ఔట్ ఆఫ్ కాంటెక్స్ట్ ఉపయోగించుకుని చెప్తున్నాను. ఖచ్చితంగా మీ జపములో ఆవిర్భవించే శక్తిని 90 శాతం మీరు కోల్పోతున్నారు పరిశుభ్రత లేకపోవడం వల్ల. స్నానము చేయకుండా, పరిశుభ్రత లేకుండా, కరెక్ట్ బట్టలు వేసుకోకుండా, సరిఅయిన చోట కూచోకుండా మీరు గాయత్రి మంత్రజపము కానీ ఏ సాధన కానీ చేసినా, ఏ భజనలు చేసినా 90శాతం పోతుంది. అది అర్థం చేసుకోండి. మరి గురువులు నాకు ఎక్కడయినా చేసుకోమని మినహాయింపులు ఇచ్చారు. అది ఎప్పుడు ఉపయోగించాలి? రైల్లో ప్రయాణం చేస్తున్నావు, అలాంటప్పుడు మానేయకుండా చేసుకోవడానికి ఇచ్చారు. అంతేకానీ అది ఇంట్లో ఉన్నప్పుడు ఉపయోగించుకోవడానికి కాదు.

సాధారణంగా ఆహారము, కాళ్లు చేతులు కడుక్కుని, పవిత్రమైన స్థలంలో ఇంట్లో తింటాము. కానీ రైల్లో అలాగే చేయలేము కదా. రైల్లో అలా తిన్నాను కనుక ఇంట్లో కూడా అలానే తింటాను అంటే అది తప్పు అవుతుంది. ఆ తప్పు చేయకండి మీరు. ఆ తప్పే ఆధ్యాత్మిక జగత్తులో జరిగి మేము ఇంత చేస్తున్నా, మాకు ఫలితాలు రావడం లేదు అనే ప్రశ్న వస్తొంది. మీరు కూర్చునే స్థలం పర్ఫెక్ట్‌గా ఉండాలి. చాలా మంది చాప ఏదో వేసుకుని, దాని మీద దుప్పటి ఏదో వేసుకుని జపానికి కూర్చుంటారు. కానీ చాప చివరలు చిరిగి ఉంటాయి, దుప్పటి మడతలు పడి ఉంటుంది. 90 శాతం పోయింది. ఉదాహరణ అర్థం చేసుకోండి. మీరు వేసుకునే ఆసనం చాలా పరిశుభ్రంగా ఉండాలి. నేల మీద కూర్చోవద్దు. నేలకీ మీకు మధ్య ఇన్సులేటర్ ఉండాలి. మరి ఇంకోలాగా చేయకూడదా? చేయవచ్చు, ఎప్పుడు? ఎక్స్‌పర్ట్ అయిపోయాక. నేర్చుకుంటున్నప్పుడు కాదు. ట్రైనీ డాక్టర్ పక్కన వాడితో మాట్లాడుతూ ఆపరేషన్ చేస్తే చస్తాడు పేషెంట్. ఎక్స్‌పర్ట్ అయిపోయాక చేసినా పరవాలేదు. పేషెంట్ బతుకుతాడు. ఇక్కడ జపంలో నువ్వే పేషెంట్‌వి. అంటే కష్టానికి తగ్గ ఫలితాలు రావు అంతే గానీ మీరుచచ్చిపోతారు అని కాదు నా ఉద్దేశ్యం. అంతకంటే ప్రమాదం ఏమీ రాదు. ప్రతీదానిని కూడా మీకు అనుగుణ్యంగా మార్చేసుకుని, మాస్టారు గారు చెప్పారు, సరిగ్గా కూర్చోకపోతే ఫలితాలు రావని అంచేత కరెక్ట్‌గా కూర్చోగలిగే వరకూ మానేస్తాను అని అనవద్దు.

మంత్రజపం పూర్తి చేసుకుని అప్పుడు ఆహారం తీసుకోవాలి. ఆహారం తీసుకునే ముందు ఒక ముద్ద బయట పెట్టి రావాలి అందే ఆ నియమం పాటించకుండా తినేస్తున్నారు. మాస్టర్ చెప్పాడని ఈ నియమాలు పాటించరు.

పరిశుభ్రత అంటే మెటిక్యులస్ పర్ఫెక్షన్. మీరు చాప వేశారు అంటే పర్ఫెక్ట్‌గా వేయాలి. "యోగః కర్మసు కౌశలం". మీరు దుప్పట్లు అవీ పరిచినప్పుడు మీరు దుప్పటి పరిచిన విధానాన్ని బట్టి, మీరు కూచునే చోటుని బట్టి జీవితాలు మారతాయి. మీరు కూచున్న ఆసనం ముడతలు పడితే ఫలితం కరెక్ట్‌గా రాదు. పక్కవాళ్లకి చెప్పవద్దు, మీరు మిమ్మల్ని కరెక్ట్ చేసుకోండి. పక్కవాళ్లని కరెక్ట్ చేయడానికి మనం గురువులం కాదు. వాళ్ల జీవితాలు కానీ, వాళ్ల సాధనలు కానీ మన చేతిలో లేదు. మనం కాదు బాధ్యత వహించాల్సింది, వాళ్ల గురువు. మీరు ఎంత పరిశుభ్రముగా ఉండగలరో అంత పరిశుభ్రముగా ఉండండి. నా సజెషన్ ఏమిటంటే యూజ్ ఎల్లోకలర్, పసుపురంగు. దానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఆ కలర్‌కి అనంతమైన సద్బుద్ధిని, సమృద్ధిని, శాంతిని కూడా ఆకర్షిస్తుంది. రంగులని వాడడం నేర్చుకోండి.

గుంటూరులో జరిగిన సంఘటన చెప్తున్నాను. ఒకటో క్లాసు కుర్రాడు. ఎవడో ఒక చిన్న గదిలో కాన్వెంట్ స్కూల్ పెడితే వాడు ఒక యూనిఫామ్ పెట్టాడు. ఆ డ్రస్ కొనడానికి మా ఫ్రెండ్ అవస్థ పడ్డాడు. ఆ కలర్ తమాషాగా ఉంది. చెక్స్ కూడా ఉన్నాయి. (ధ్యానానికి గీతలు ఉన్న డ్రస్ వాడవద్దు.)

మీరు జపం చేసుకునేటప్పుడు, ఎప్పుడూ కూడా చెక్స్, గీతలు, గడులు ఉన్నటువంటి డ్రస్సులని ఎక్కువ ఉపయోగించకండి, వీలయినంతవరకూ ప్లైన్ డ్రస్సు వేసుకుని చేసుకోండి జపం. అలా అని మీ దగ్గర ఉన్న చెక్స్ డ్రస్సులన్నీ పడేయకండి. కామన్‌సెన్స్ ఉపయోగించండి. నేను చెప్పున్నది అంతా కూడా ధ్యానం చేస్తున్నప్పుడు మీరు పాటించాల్సిన నియమాలు. మీ నిత్య జీవితంలో మీరు ఎన్ని వేషాలు వేసినా అది మీ ఇష్టం. రకరకాలు బట్టలు వేసుకోండి పరవాలేదు.

అది కూడా మీకు వీలు కానప్పుడు పరవాలేదు, అంతే గానీ ప్లైన్ డ్రస్ లేదని గాయత్రి చేయడం మానేయకండి. అది మెయిన్. ఇవన్నీ వీలయితే, చేసుకుంటే మంచిది అని చెప్తున్నాను అంతే.

దుర్గాసప్తశతికి చాలా నిష్ఠ కావాలి అని చెప్తారు. కానీ ఆ దుర్గాసప్తశతిలోనే ఎప్పుడు చదువుకోమని చెప్తాడో తెలుసా? "భయార్తా శరణంగతా" - భయంతో ఉన్నటువంటి వాళ్లు, శరణుకోరేటటువంటి వాళ్లు, రాజు బంధించేసిన వాళ్లు, "అగ్నిమధ్యే, చోరమధ్యే రాజభయే" నిన్ను బంధించేసి, కిడ్నాప్ అవబడిన వాళ్లు, ఎలుగెత్తి దుర్గాసప్తశతితో పిలిస్తే కాపాడబడతారు అని ఉంది. అక్కడ మీరేం నిష్ఠలు పాటించగలరు. అక్కడ కూడా సహాయం చేస్తుంది అది మీకు. కానీ అక్కడ చెప్పారు అని చెప్పి, ముఖం కడుక్కోకుండా, డ్రస్ మార్చుకోకుండా ఇంట్లో ఉన్నప్పుడు కూడా చేస్తాను అంటే తప్పు అది. నియమాలకి భయపడమని చెప్పడం లేదు. కానీ నియమాలు ఎంత పాటిస్తే అంత మంచిది అని చెప్తున్నాను. అంచేత పరిశుభ్రంగా ఉండి చేసుకోండి.

రెండవ నియమము నడుము జపసమయంలో నిటారుగా ఉంచుకోండి. మీ కోరికలని తీర్చే నియమము. భగవద్గీత దీనికి ఆధారిటి. మీ అమ్మాయికి పెళ్లి కావడం లేదా నడుము నిటారుగా ఉంచి చేసుకోండి. అయిపోతుంది. చేసి చూడండి. భగవద్గీతలో 6వ అధ్యాయంలో చెప్పబడింది ఈ విషయం.

"సమంకాయ శిరోగ్రీవం ధారయన్ అచలం స్థిరః సంప్రేక్షణాసికాగ్రంస్వం దిశశ్చా నవలోకయన్" - జపం చేసేటప్పుడు ఈ మానసిక స్థితి, ఈ శారీరక స్థితి మీకు ఉండాలి. మనస్సులో ఇతరులని బాధపెట్టాలి, తిట్టాలి, కొట్టాలి అనే ఆలోచన రాకుండా జపం, పూజ, ఆహారం నిటారుగా కూర్చుని చేస్తే మంచిది. "సమంకాయ శిరోగ్రీవం ధారయన్ అచలం స్థిరః" - నిటారుగా, ప్రయత్నంతో స్థిరంగా కూర్చుని చేయాలి. గాయత్రి మంత్రం చేస్తున్నప్పుడు నా మనస్సు లగ్నం కావడం లేదు మాస్టారు అని అంటారు చాలా మంది నాతో. శ్రద్ధ లేదు మీకు, దొంగవేషాలు వేస్తున్నారు అని అర్థం. సినిమాకి లగ్నం అయిన మనస్సు, గాయత్రి మంత్రము మీద కాకపోవడం ఏమిటి? దాని మీద మీకు శ్రద్ధ ఉంది కనుక, దీని మీద ఇష్టం లేదు కనుక. చదువుకోవడం కూడా ఇష్టం ఉండదు. మీరు మీ పిల్లలకి హోమ్‌వర్క్ చేసి పెడతారు. ఎంత తప్పు చేస్తున్నారో తెలుసా మీరు ప్రేమ అనుకుని? సర్వనాశనము చేసేటటువంటి ప్రేమ అది. వాళ్ల పని వాళ్ల హోమ్‌వర్క్ వాళ్లు చేయకుండా! అలాగే మంత్రజపం చేస్తున్నప్పుడు ఈ నిటారుగా కూర్చోవడం అనే ఈ నియమం మీకు జపం అయిపోయిన 6 నిమిషాల వరకూ వర్తిస్తుంది. గబుక్కున లేవకండి ఎప్పుడూ కూడా. 6 నిమిషాలు కూర్చుని ఆ మంత్రశక్తిని మీలో దాగనివ్వండి. ఆహ్వానించండి దాన్ని మీరు.

నిటారుగా కూర్చుంటే ఏమవుతుంది? ఏం లాభం? యంలబ్ధ్వా చావరం మన్యతే నాధికం తథా - ఇలా కూర్చుంటే ఎంత లాభాలు పొందుతావు అంటే నువ్వు పొందే లాభములలో అంత కంటే పెద్దలాభం ప్రపంచములోనే లేదు అని చెప్తాడు శ్రీకృష్ణుడు. మనం ఏమం. అలా చేయడం వల్ల నీకేమి ఏమిటంటే చేసేవాడి సమస్యలే కాదు, ఆ కుటుంబములో ఉన్న ప్రతీఒక్కరి, ఆ కుటుంబము యొక్క అన్ని సమస్యలూ తీరిపోతాయి. ఫలితం అందరూ అనుభవిస్తారు. ఎందుకంటే ప్రతీ మనిషి ఒక అయిస్కాంతమే. వాడి శిరస్సు (పీనియల్ గ్లాండ్) ఉత్తరధృవం, మూలాధారం దక్షిణధృవం. మనకి చాలా ముఖ్యమైన గ్లాండ్ లేదా గ్రంధి అజ్ఞాచక్రము వద్ద నున్న పిట్యూటరీ గ్లాండ్. ఇదంతా కూడా విద్యుదయస్కాంత శక్తులే. మన బాడీలో ఉన్న 5 ఇంద్రియాలు కూడా ఎలక్ట్రికల్ ఇంపల్స్ మీదే నడుస్తాయి. దాన్ని న్యూరాన్స్, సినాప్సెస్ అని రకరకాలుగా పేర్లు చెప్తారు. అన్ని నర్వస్ శక్తి కూడా విద్యుత్ తరంగాల ద్వారా నియంత్రించబడతాయి. అయిస్కాంత క్షేత్రములో ఒక వైర్ పెట్టి తిప్పితే కరెంట్ తయారవుతుంది ఆ వైర్‌లో. మీరు కూడా సెకనుకి 18 కిలోమీటర్ల వేగంతో తిరుగుతున్నారు తెలిసినా తెలియకపోయినా. మన భూమి ఆ వేగంతో తిరుగుతోంది. భూమి మీద ఉన్న నువ్వు కూడా అదే వేగంతో తిరుగుతున్నావు. భూమికి కూడా తన స్వంత అయిస్కాంత క్షేత్రము ఉంది. ఆ అయిస్కాంత క్షేత్రములో మీరు ఉన్నారు. మీరు కనుక మీ మాగ్నెటిక్ ఫీల్డ్‌ని కరెక్ట్‌గా ఉంచుకోగలిగితే ఆటోమాటిగ్గా మీ మాగ్నెట్ చుట్టుపక్కల ఉన్న మాగ్నెట్స్‌ని కరెక్ట్ చేసేస్తుంది.

చెల్లాచెదురుగా పడి ఉన్న ఇసుక రజను కూడా అయిస్కాంత క్షేత్రములోకి రాగానే సరి అయిన దిశ వస్తుంది వాటికి. ఎలైన్‌మెంట్ రకరకాలుగా జరుగుతుంది. ముఖ్యంగా ఈ కాలంలో ఉన్న అనేకరకాల పెయిన్స్‌కి కారణం ఏమిటంటే ఎలైన్‌మెంట్ కరెక్ట్‌గా లేకపోడమే. వెన్నుపూస ఎప్పుడూ కరెక్ట్‌గా ఉండదు మనకి. అది కరెక్ట్‌గా ఉంచుకోగలిగితే మీ సమస్యలన్నీ తీరిపోతాయి. సైన్స్‌లో రెండు చెప్తాడు, ఒక వేళ మీ కోరిక తీరకపోతే ఇలా చేయి. అలాగే శ్రీకృష్ణుడు కూడా రెండు చెప్పాడు. ఒకవేళ ఎందువల్లో మీ సమస్యలు తీరలేదనుకోండి, అయినా దాని వల్ల జరిగేది ఏమిటో ఇంకోటి కూడా చెప్తున్నాడు శ్రీకృష్ణుడు అర్జునిడితో అంటే మీతో. "యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి న విచాల్యతే - ఎంత పెద్ద కష్టము వచ్చినా కూడా వాడు కదలకుండా, స్థిరంగా నిలబడగలడు. సమస్య తీరకపోతే కనీసం ఆ సమస్య మిమ్మల్ని బాధపెట్టలేని మానసిక స్థితి మీకు ఉంటుంది.

మూడవది గురువుకోసం మీరు అన్వేషించవద్దు --

భౌతిక జగత్తులో మీ అంతట మీరు ఒక వ్యక్తి దీక్ష ఇస్తాను అని చెప్పి వాడి దగ్గర దీక్ష తీసుకున్నటువంటి వాడు గురువు కాడు. వాడు ఒక సందేశకుడు మాత్రమే. మీకు అసలయినటువంటి గురువు మీరు ఇది చేయగా, చేయగా, వస్తాడు. ఎప్పుడు వస్తాడు? అతను చెప్పిన పని మీరు చేయగలరు అన్న మానసిక స్థితి వస్తే మీకు గురువు లభిస్తాడు తప్ప, ఈనాడు సశరీరముగా ఉన్నటువంటి ఏ గురువు కూడా ఆధ్యాత్మిక గురువు కాదు మీకు. అతను ఎంత గొప్పవాడు అయినా సరే. ఎందుకు? గాయత్రి మంత్రము చాలా గొప్పది అని మీకు తెలిసి చేసుకోలేకపోతున్నాము. ఇంక గురువు వచ్చి ఏం చేయాలి మీకు? ఏం చెప్పాలి మీకు? గురువు వచ్చాక మీ జీవితాలు ట్రాన్స్‌ఫార్మ్ అయిపోతాయి.

గురువు చెప్పినట్టు మీరు చేయాలి. మీకు కావలసినట్టు వాడు చేయడు. మనం ఆ స్థితిలో ఉన్నాము అని అనుకుంటున్నారా? మీరు ఉన్నారో లేదో నాకు తెలియదు కానీ నేను మాత్రము లేను. ఆయన వచ్చి రామకృష్ణా, ఈ పని చెయ్యి అంటే చెయ్యను, నాకు నచ్చితేనే చేస్తాను. సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు కదా ఆయనకి తెలుసు ఎప్పుడు రావాలో. భౌతిక జగత్తులో మనం అందరం కూడా ఒకడు కొంత ముందు ఉండవచ్చు, ఒకడు కొంత వెనక ఉండవచ్చు. నిజమైనటువంటి గురువు వచ్చినప్పుడు ఎలా ప్రవర్తించాలో నేర్చుకునే విద్య మనం నేర్చుకుంటున్నాము. "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచ" అన్నది అప్పుడు వర్తిస్తుంది. ఎప్పుడు వర్తిస్తుంది? నష్టోమోహః స్మృతిలబ్ధ్వః తత్ ప్రసాదాత్ మయాచ్యుతః స్థితోస్మి గత సందేహః కరిష్యే వచనం తవ" - ఆ మానసిక స్థితి తెచ్చుకోవడానికి ఈ గాయత్రి మంత్రము ఉపయోగపడుతుంది మీకు.

ఆధ్యాత్మికమైనటువంటి గురువు మీ దగ్గరకి వచ్చిన తరువాత మీ మార్పు చెందిపోతారు. నారదుడు వచ్చిన తరువాత హంతకుడైన రత్నాకరుడు వాల్మీకి అయిపోయాడు. నారదుడు వచ్చిన తరువాత 5 ఏళ్ల బాలుడు ధృవుడు అయిపోయాడు. నారదుడు వచ్చిన తరువాత 5 ఏళ్ల బాలుడు ప్రహ్లాదుడు మహా చక్రవర్తి అయిపోయాడు.

గురువు స్పర్శ వస్తే నువ్వు ఇంక ఉండవు అక్కడ. మార్పు చెంది ఉంటావు ఉచ్ఛస్థితికి. అంచేత గురువు కోసం అన్వేషించవద్దు. నా గురువు ఎక్కడ ఉన్నాడు? నువ్వు సెలెక్ట్ చేసుకోలేవు. నువ్వు ఈ సాధనలు చేసుకుంటూ వెళుతూ ఉంటే, ఇంక నాకు భౌతిక జీవితము యొక్క రహస్యము అర్థం అయినది అని ఎప్పుడైతే మీకు స్పష్టంగా అర్థం అవుతుందో, భౌతిక జీవితం యొక్క వెంపర్లాట ఎప్పుడైతే ఆగిపోతుందో, అప్పుడు మీ గురువు మీకు ప్రత్యక్షం అవుతాడు. అంతవరకూ మీ పక్కనే ఉంటాడు కానీ మీ ముందుకు రాడు. మీకు చాలా ఆశ్చర్యం కూడా వేస్తుంది అప్పుడు. కానీ అతడు ఎవడు అని మాత్రం మీరు ఇప్పుడున్న స్థితిలో మాత్రం వెతకడానికి ప్రయత్నించకండి. గురువు మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తాడు. మిమ్మల్ని కొడతాడు, తంతాడు. అది బాహ్య పరిస్థితుల రూపంలో కూడా ఉండవచ్చు. నేను ఏమీ తప్పు చేయలేదండి, మరిమాకెందుకు ఇన్ని కష్టాలు వచ్చాయండి అంటే ఖచ్చితంగా మీ గురువు వల్లే వచ్చి ఉంటాయి. అప్పుడయినా ఆయన దగ్గరకి వెళతావేమో అని వస్తాయి. సుఖంగా ఉన్న వాడు అసలు ఏ గురువు దగ్గరకి వెళ్లడు. ఏదయినా కష్టాలు వస్తే, బాబాలు, గురువులూ గుర్తుకు వస్తారు. కానీ ఈ బాబాలు, గురువులూ కూడా ఆ గురువు యొక్క ప్రతిరూపాలు మాత్రమే.

వాళ్లు చెప్పినవి శ్రద్ధగా చేసుకుంటే వస్తారు వాళ్లే మీ జీవితాలలోకి. ఎందుకు రావడం లేదు? శ్రద్ధ లేదుగా మనకి. గాయత్రి మంత్రము చేసుకుంటే మంచిది అని ఆ గురువులు చెప్పారు. శ్రీరామశర్మ ఆచార్య చెప్పలేదు. దయానంద సరస్వతి చెప్పలేదు. ఆ

గురువులు చెప్పింది మనం పట్టుకుంటున్నాము అంతే. న్యూటన్స్ లా ఎవడు చెప్పాడు నీకు? ఫిజిక్స్ లెక్చరర్ చెప్పలేదు. వీళ్లందరికి ఆ న్యూటన్ చెప్పాడు. ఆ న్యూటన్ చెప్పిన మాట మీద నమ్మకం ఉంది, ఆయన చెప్పింది శ్రద్ధగా చేస్తుంటే మీకా ఫలితాలు వస్తాయి.

ఈ కాలంలో మొత్తం ప్రపంచము అంతా కూడా గురు చేతనత్వము యొక్క నియంత్రణల్లో ఉంది. ఎంత మంది గురువులున్నారో, అందరూ కరెక్టే. మీకు ఏ విధానం నచ్చితే ఆ విధానంలో పర్ఫెక్షన్‌లోకి వెళ్లిపోండి. కానీ నేను ఇచ్చే సలహా, అందరు గురువులు ఇచ్చే సలహా ఏమిటంటే ప్రతీ దాంట్లో గాయత్రి మంత్రము కలుపుకోండి. నాకు తెలిసి అనేక సంస్థలల్లో గాయత్రి మంత్రాన్ని కలుపుతున్నారు, వాడుతున్నారు. శ్రద్ధ గాయత్రి మంత్రము మీద ఉండాలి, గురువు అన్వేషణలో కాదు. అందుచేతే గాయత్రి మంత్రముని మన భారతీయ ఆధ్యాత్మిక సంస్కృతిలో గురుమంత్రము అని కూడా అంటారు. అంటే అదే మిమ్మల్ని గురువు దగ్గరకు తీసుకుని వెళ్తుంది. మీకు డైరెక్షన్ ఇవ్వగలిగే గురువు దగ్గరకి తీసుకుని వెళ్తుంది. అంతే కాక గాయత్రి మంత్రముతో పాటు మీరు ఇంకో మంత్రమేదయినా కూడా చేసుకోవచ్చు.

మేము ఇంకో మంత్రదీక్ష తీసుకున్నాము మాస్టారు. అయినా సరే గాయత్రి మంత్రము చేయడం వలన ఆ మంత్రము యొక్క శక్తిని ఎన్నో రెట్లు పెంచుతుంది. గాయత్రి మంత్రము అది కూడా చేసుకుంటూ చేయవచ్చు. మంత్రవిద్యకి ఆదిమూలము గాయత్రి మంత్రము. అందువల్ల దాని వల్ల అన్ని మంత్రాల యొక్క శక్తి పెరుగుతుందే తప్ప తగ్గదు. దోషం రాదు.

లలితా సహస్రనామంలో అయితే చాలా స్పష్టంగా చెప్తారు. యథాశక్తి గాయత్రి చేసిన తర్వాతే మీరు శ్రీయంత్ర పూజ చేయండి అని. అది అన్నింటికీ వర్తిస్తుంది.

4) ఉపాంశు జపమే చేయండి మీరు :

జపంలో అనేకరకాలు ఉన్నాయి. బయటకి సామూహికంగా చేసే జపం వైఖరి జపం అంటాము. అంటే అందరకి బయటకి వినిపించే విధంగా చేయడం అన్నమాట. నేను ఇంట్లో జపం చేసుకునేటప్పుడే ఉపాంశు జపం చేయమన్నాను తప్ప గాయత్రి బయటకి చేయకూడదా? అని అనవద్దు. మళ్లా ఆ మూర్ఖత్వంలో పడవద్దు. ఖచ్చితంగా చేయవచ్చు. పాంప్లెట్స్‌ల్లో, పుస్తకాలలో అచ్చు గుద్దేసి పంచేస్తూ ఉంటే పైకి చేయవచ్చా, చేయకూడదా అని అడిగితే నేనేం చెప్పేది.

కానీ జపాలలో 10 రకాలైనటువంటి జపాలు ఉన్నాయి. అందులో సాధకుడికి చాలా మంచి ఫలితాలు ఇచ్చేటటువంటిది, చాలా ఉపయోగపడేటటువంటిది ఉపాంశు జపం.

ఉపాంశుజపం అంటే పెదవులు కదులుతూ ఉంటాయి, నాలుక కదులుతూ ఉంటుంది, కానీ మీరు చేస్తున్న మంత్రము పక్కవాడికి వినిపించదు. కానీ పెదవులు, నాలుక, రెండూ కదలాలి.

మాస్టారు అలా చేస్తుంటే దవడలు నెప్పి పుడుతున్నాయి? డాక్టర్ పన్నులు కదులుతున్నాయి అంటే గట్టివి తినద్దు అంటే జంతికలు తింటాము మనం దొంగచాటుగా. ఇది చేయడానికి ఏంటిట?

మనస్సు మహా దొంగ వేషాలు వేస్తుంది జాగ్రత్త. ఎందుకు? మీరు ఏ ఆధ్యాత్మిక విధానంలోకి వెళ్లినా మనస్సు చస్తుంది. ఎవ్వడూ కూడా చావడానికి ఇష్టపడడు కదా. మనస్సుని మళ్లా ఏమీ అనవద్దు పాపం. మనస్సుకూడా ప్రాణాలని కోరుకోదు. ఎప్పుడు మీరు ఆధ్యాత్మికవిషయాలు చేయదలచుకున్నా ఖచ్చితంగా అడ్డు తగులుతుంది మీకు మనస్సు. అది మీరు ఊహించాలి. అవును ఈ డిస్టర్బెన్స్ వచ్చే అవకాశం ఉంది ఊహించాలి మీరు. ఏం చేయాలి దాన్ని? ఓవర్‌కమ్ చేసుకోవాలి దాన్ని అంతే. నిష్ఠ కావాలి దానికి. నువ్వు వేషాలు ఎన్ని వేసినా సరే నేను ఒక గంట సేపు గాయత్రి జపం చేసి తీరుతాను అని మతం వేసుకుని కూర్చోవాలి అంతే.

ఇంకోటి జపం చేయడానికి కూర్చున్నప్పుడు నిటారుగా ఉన్నప్పుడు మెడ కావాలంటే కొంచెం ముందుకి వంగచ్చు పరవాలేదు. చేతులు చిన్ముద్రలో పెట్టుకుని జపం చేసుకోవాలి.

మొత్తము మీ శరీరం అంతా కూడా అక్షరన్యాసములో చెప్పిన విధంగా ఆ తరంగాలు, ఆ వైబ్రేషన్స్ వస్తాయి మీరు ఈ విధంగా చేస్తే. ఈ అక్షరన్యాసాన్ని కనుక అంటే గాయత్రి మంత్రము యొక్క ఏ అక్షరం మీ శరీరములోని ఏ భాగంలో స్థితమై ఉంటుందో ఆ మొత్తం పిక్చరని అక్షరన్యాసం అంటాము. మంత్రములోని ఆయా అక్షరాలు మీరు అనుకుంటున్నప్పుడు, ఆయా మీ శరీరంలోని ఆయా ప్రాంతాలలో వైబ్రేషన్స్ వస్తాయి. వస్తున్నాయి అనే భావనతో చేస్తే ఇంకా అద్భుతంగా జరుగుతుంది. 3, 4, 5 రోజులు సాధన చేసే వచ్చేస్తుంది అది. (అక్షరన్యాసం బొమ్మలో చూడండి వివరాలకి.). ఉపాంశు జప పద్ధతిలో గాయత్రి మంత్రమే కాదు, ఏ మంత్రమయినా చేసుకోండి పరవాలేదు.

5) మీరు చేస్తున్నటువంటి సాధనా పద్ధతులు ఇతరులతో డిస్కస్ చేయరాదు. మీరు చేస్తున్న సాధనా పద్ధతి తెలిసిన వ్యక్తితో అయినా, లేదా అలాంటి సాధన చేస్తున్నటువంటి వ్యక్తితో డిస్కస్ చేయండి కానీ మిగిలా వాళ్లతో డిస్కస్ చేయద్దు.

ఎందుకు డిస్కస్ చేయవద్దామంటే మనకి ఉన్న అద్భుతమైన అలవాటు ఏమిటంటే అనుమానించడమూ, లేని అనుమానాలు క్రియేట్ చేస్తారు. తమాషా ఏమిటంటే ఆధ్యాత్మిక జగత్తులో, చేసేవాడు ఆ అనుమానాలకి ప్రాముఖ్యత ఇస్తాడు, బాగా ఆ విషయం తెలిసి ఉన్నటువంటి వాడు చెప్పిన దానికి మనం అసలు విలువ, ప్రాముఖ్యత ఇవ్వము. అందుచేత ఇతరులకతో వద్దు అన్నాము, కానీ మీలో మీరు డిస్కస్ చేసుకోవచ్చు, దాని మీద అభిరుచి ఉండి, మీరు చేస్తున్నది చెప్పే మేమూ చేస్తాము అన్న వాళ్లతో డిస్కస్ చేయవచ్చు, కానీ ఎవడయినా చెప్పాక దాని మీద అనుమానం కలుగచేసేటటువంటి మాట చెప్పేవాళ్లతో మాత్రము డిస్కస్ చేసుకోవద్దు.

6) ఒక్కరే కూర్చుని తినడం మంచిది కాదు, ఇతరులని గాయత్రి మంత్రం చేయడానికి ప్రోత్సహించండి.

ఆహారం తీసుకునేటప్పుడు వీలయితే కుటుంబసభ్యులందరూ కలిసి తీసుకోండి. సంపన్నత పెరుగుతుంది. మొన్న కలకత్తా వెళ్లినప్పుడు ఒకాయనతో పరిచయం అయ్యింది. ఆయన తాతగారు 5 రూపాయలతో కలకత్తా వచ్చారు. ఇప్పుడు వాళ్ల ఆస్తులు 500 కోట్లు దాటాయి. దానికి కండీషన్స్ వాళ్ల తాతగారు చెప్పారు. భోజనం మాత్రం ఎప్పుడూ కలిసి తినండి. ఆ తాతగారు కొడుకు ఒకసారి ఇంటికి లేటుగా వచ్చాడు. 7 గంటలకి రావలసినది, 7.15కి వచ్చాడు. తాతగారికి తెలును, వాడు చాలా ముఖ్యమైన పని మీద వెళ్లాడని. అయినా అతనిని రాత్రంతా బయట నుంచో పెట్టాడు. ఎందుకు భోజనానికి లేట్ అయ్యాడని. ఇప్పుడో? భోజనానికి పిలిస్తే, ఎన్నో సార్లు పిలిస్తే తప్ప వెళ్లము. మనం భోసే తప్పు ఇది. అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటాము. అన్నమే నీ మనస్సుని ఏర్పరుస్తుంది అని చెప్తారు. అన్నానికి పిలవగానే ఎంత ప్రేమతో తినడానికి వెళ్లాలి మనం. ఈ మధ్య చాలా ఇళ్లలో చూస్తున్నాను నేను ఎంత బతిమాలాడాలో అన్నం తినమని. పెట్టిన గంటకి కానీ రారు. అన్నం దగ్గరకి ఒక సద్గురువు దగ్గరకి వెళుతున్న భావనతో మీరు వెళ్లాలి. మన సిద్ధాంతాలే మారిపోయాయి. కలిసి భోజనం చేయడం అన్నది పూర్తిగా నాశనం అయిపోయింది ఈనాడు.

ఒక కుటుంబం ఢిల్లీలో గవర్నమెంట్ క్వార్టర్స్‌లో ఉంటున్నారు. ఈ విషయం చర్చకు వచ్చింది. ఆ కుటుంబం అడుక్కుతినే పరిస్థితికి వచ్చింది. అప్పుడు ఆ ముసలావిడ అంది, కొంత మంది లేట్‌గా వస్తారు మరి ఎలా? అప్పుడు నేను కొంచెం కఠోరంగా అన్నాను, నీ ఖర్మ అని. అప్పుడు వాళ్ల కోడలు అంది, మేము రాత్రి ఒంటిగంటకి కలిసి తినవచ్చా. సరే అన్నా. ఒక 3 నెలల తర్వాత వాళ్లు పెద్ద ఇంటికి మారారు. కలిసి తిండి. సింపుల్ రూల్స్ ఆఫ్ లివింగ్. సాయంత్రం 7 దాటాక ఇంటి బయటకి వెళ్లకండి. మీరు వేరే వంట చేయక్కరలేదు. ఉన్నదే నలుగురు తినండి, ఏమైందండి ఒక ముద్ద తక్కువ తింటే. ఆహారాన్ని షేర్ చేసుకుని తినడం మీరు నేర్చుకుంటే, ఆహారం అనేది ప్రకృతి మీకు ఇచ్చే వరదానం కనుక ప్రకృతి తన సంపదను మీతో షేర్ చేసుకుంటుంది. కారణం ఇది.

కలిసి భోజనం చేయని వాళ్లు కలిసి ఉండలేరు. విచ్ఛిన్నం అయిపోతున్నాయి కుటుంబాలు అందువల్లే. ఆ కలిసి తినడంతో మీ సమస్యలు ఏమున్నా కూడా సాల్వ్ అయిపోతాయి. ప్రైమ్‌మినిస్టర్‌కి ఏదయినా సమస్య వస్తే అందరిని డిన్నర్‌కి పిలుస్తాడు. ఆ డిన్నర్‌లో ఆసమస్య పరిష్కారమ్ము అయిపోతుంది. సింపుల్ రూల్స్ ఆఫ్ లివింగ్ ఇవి. ఈ రూల్ పాటించండి, మీ జీవితాలు ఎలా మారతాయో చూసుకోండి. అలాగే మీరు ఏం తింటున్నా చుట్టుపక్కల వాళ్లకి కొంత ఇచ్చి తినండి. పాతకాలంలో ఆ అలవాటు ఉండేది. భోజన సమయానికి ఎంత మంది ఉంటే అంతమంది కలిసి ఆ ఉన్న ఆహారాన్ని సమంగా పంచుకుని తినేవారు. అందుకని వాళ్లు ఆర్థికంగా బాగా ఉండేవాళ్లు. ఈనాడు మనం ఇంటికి ఎవరయినా వస్తే, వీడు ఎప్పుడు పోతాడురా, భోజనం చేయాలి, ఆకలి వేస్తోంది అనుకునే మనస్తత్వం పెరిగిపోయింది మనకి. మన కుటుంబాలు ఆర్థికంగా చితికి పోవడానికి మెయిన్ కారణం పక్కవాడికి పెట్టకుండా, వాళ్లు వెళ్లిపోయాక తినడమే. ఒకవేళ ఆర్థికంగా అంతా బాగా ఉన్నా తినలేని స్థితిలో అయినా ఉంటున్నాయి ఇప్పుడు, డయాబెటిస్ లాంటి వ్యాధి ఏదో ఉంటుంది వాడికి.

<u>జాగ్రత - స్వప్న -సుషుప్తి స్థితులు - గాయత్రి మంత్ర ప్రభావము :</u>

సూర్యోదయ, సూర్యాస్తమయ కాలములలో గాయత్రి మంత్రజపము చాలా మంచిది. మీకు మంచిది అని తెలిసాక, ఇతరులకి కూడా ఇది మంచిది అని మాకు తెలిసింది కనుక మీరు కూడా చేయండి అని చెప్పండి. అందరూ గాయత్రి మంత్రము చేయడానికి ప్రోత్సహించండి. ఆహారం కుటుంబ సభ్యులందరూ కలిసి ఒకేసారి తినండి, ఇతరులను కూడా అలా చేయడానికి ప్రోత్సహించండి. ఇది మంచిది అని తెలుసండి, కానీ మేము చేయలేకపోతున్నాము, ఏదో ఒక సమస్య, అడ్డంకి వస్తోంది అనకండి. మంచి వాళ్లలో ఉన్న ఈ బలహీనత వల్లే మంచివాళ్లు నాశనం అవుతున్నారు. అదే ఒక తాగుబోతో, సిగరెట్ తాగేవాడో పక్కన వాడు ఏమనుకుంటాడు అని చూడకుండా వాడికి నచ్చినది అని చెప్పి తాగుతాడు, చేస్తాడు. అదే మీరు గాయత్రి మంత్రము చేయడానికి సిగ్గు పడతారు. మీరు చేయడానికి కూర్చున్నారు, ఎవరో ఈ బంధువులు వచ్చారు ఇంటికి అనగానే మానేసి వాళ్లు వెళ్లిన తరువాత చేసుకుందాములే అని అనుకుంటారు. ఆ సమయానికి వస్తే వాళ్లని కూడా గాయత్రి మంత్రజపములో కూర్చొబెట్టండి నిర్మొహమాటంగా. వాళ్లు కూడా బాగుపడతారు దాని వల్ల. సిగరెట్ తాగేవాడు ఎవడైనా వస్తే సిగరెట్ ఆఫర్ చేసినట్టే చేయండి మీరు కూడా.

<u>నియమము 7 :</u> ఏ గొప్పవాడిని అడిగినా, మహాత్ముడిని అడిగినా గాయత్రి మంత్ర జపము వల్ల నేను ఇలా అయ్యాను అనే చెప్తారు. ఎంత అద్భుతమైన మంత్రము, ఎంత మంది మహనీయులని ఇది తయారు చేసిందో హిస్టరీ చెప్తుంది. గాంధీ అదే చెప్తాడు, వివేకానంద అదే చెప్పాడు, మోతీలాల్ నెహ్రూ లాంటి మహనీయులు ఎంతో మంది అదే చెప్పారు.

సామూహికంగా భోజనం చేయడం ఎంత మంచిదో అర్థం చేసుకోండి. ఇప్పటికీ కూడా ప్రైమ్ మినిస్టరూ వాళ్లకి ఏదయినా తీవ్ర సమస్య వచ్చిందనుకోండి, అందరిని భోజనానికి పిలుస్తాడు. ఆ సమస్య అక్కడ సాల్వ్ అయిపోతుంది. అదే సామూహికంగా ఆహారం తీసుకోవడంలోని లాభం. కలిసి తింటే సమస్యలు పోతాయి అనే లాజిక్ తెలుసుకోండి. మీ కుటుంబములో ఉన్న ఏ సమస్యలైనా సరే ఆ కుటుంబములోని వారందరూ కొంతకాలము కలిసి తింటే పోతాయి. చేసి చూడండి. మీ జీవితాలను పూర్తిగా మారిపోవాలంటే ఒకటి ఎప్పుడు, ఎక్కడ కూర్చున్నా నిటారుగా కూర్చోండి, రెండవది ఆహారం కలిసి తీసుకోండి, మూడవది రోజూ ఒకే సమయానికి ఆహారం తీసుకోండి. పక్వ ఆహారమయితే 4 గంటలు, అపక్వ ఆహారం అయితే 2 గంటలు ఆగి మళ్లీ తీసుకోండి. మధ్యలో ఏమీ తినవద్దు, నీళ్లు తాగండి కావలసినన్ని. ఇంకోటి ఆహారం తీసుకున్న తరువాత అరగంట వరకూ నీళ్లు తాగవద్దు. ఇవన్నీ ఆధ్యాత్మిక నియమాలు చెప్తున్నాను నేను భౌతిక నియమాలు కావు.

సంధ్యావందనములో ఉన్న 5 ప్రక్రియలు ఈ పుస్తకములో చూసి నేర్చుకోండి. సంధ్యావందనం చేయకుండా ఎవ్వరూ గాయత్రి మంత్రజపము మొదలు పెట్టకండి. ఏ విధంగా అయితే మంత్రజపము అయిపోయిన తరవాత ఓ 5 నిమిషాలు కదలకుండా కూర్చోండి అని చెప్తున్నానో, ధ్యానం, జపము మొదలు పెట్టే ముందు 5 ప్రక్రియలు మీరు చేసుకోవాలి. ఆచమనము, శక్తిబంధన, ప్రాణాయామము, ................., న్యాసము.

గాయత్రి మంత్రము అంటే జాగృత, స్వప్న, సుషుప్తి అవస్థల మీద నియంత్రణ. చాలా మంది నన్ను అడుగుతారు, మాస్టారు నేను స్వప్న స్థితిని, గాఢనిద్రా స్థితిని ఎందుకు ఉపయోగించుకోలేకపోతున్నాను, ఎందుకు? అని. అది ఎందుకు అంటే జాగృతావస్థని, మెలుకువ స్టేటుని మనం సరిగ్గా ఉపయోగించుకోవడం లేదు కనుక. ఎవరయితే జాగృతావస్థలో, సుమారుగా ఓ 8 గంటలు అనుకుంటే, ఆ 8 గంటలు కూడా పూర్తి స్థాయిలో పనిచేస్తారో, ఆటోమాటిగ్గా మీరు స్వప్నావస్థని ఉపయోగించుకోగలుగుతారు. సైంటిస్టులు పెద్ద ఉదాహరణ. అన్ని సైంటిఫిక్ డిస్కవరీలు కూడా స్వప్నముల మీదే ఆధారపడి ఉన్నాయి. మేల్‌బోర్న్ డిస్కవర్డ్ ఆటమిక్ స్ట్రక్చర్ ఇన్ డ్రీమ్‌స్టేట్. ఇలా అన్ని డిస్కవరీలు కూడా డ్రీమ్‌స్టేట్‌లోనే కనిపెట్టబడ్డాయి. ఎడిసన్ బల్బులని డ్రీమ్‌లోనే కనిపెట్టాడు. సూయింగ్ మెషన్‌ని కూడా డ్రీమ్‌స్టేట్‌లోనే కనిపెట్టబడింది. మనకి తెలియకుండానే చాలా మంది వైజ్ఞానికుల జీవిత చరిత్రలు ఈ స్వప్నావస్థని పాజిటివ్‌గా జీవితంలో ఎలా ఉపయోగించాలో నేర్పుతాయి. ఈ స్వప్నావస్థలోకి వెళితే లాభాలు ఏమిటి? చాలా అద్భుతమైన లాభాలు ఉన్నాయి. గురువులు మీ జీవితాలలో తెచ్చే మార్పులన్నీ కూడా స్వప్నావస్థ ద్వారానే తీసుకుని వస్తారు.

మీ యొక్క నిజమైన గురువు నీ స్వప్నావస్థలోనే లభిస్తాడు తప్ప భౌతిక జగత్తులో లభించడు. మరి ఇదంతా ఏమిటి? నీ గురువు దగ్గరకి నిన్ను తోయడానికి. ఇది చేయకుండా మాత్రము వాడు రాడు. ఎంచేతంటే ఈ ఆధ్యాత్మిక విజ్ఞానము ద్వారా భౌతిక జగత్తుని మీరు ఉపయోగించుకోవడంలో ఎంత తొందరగా మీరు జీవించగలిగితే మీరు అంత తొందరగా స్వప్నావస్థలోకి ఎదుగుతారు. గాయత్రి మంత్రజపము చేసేవాళ్లకి వచ్చే స్వప్నాలలో మొదటగా దుష్టసంస్కారాలకు చివరి వీడ్కోలు చెప్పడం, తరువాత చివరి స్థాయిలో సుగుణాలను, దైవీ గుణాలను పెంపొందించుకొనుట, మూడవది భవిష్యత్ జ్ఞానము, నాలుగవది దైవ దర్శ అనుభూతి, చివరగా అదృష్టవంతుల సాధకులకు సద్గురువుల దర్శనము అనేవి ఒక దాని తరువాత ఒకటి జరుగుతాయి. చాలా మంది గాయత్రి మంత్రజపము మొదలు పెట్టిన తరువాత, వాళ్లు చనిపోయినట్టో, వాళ్ల దగ్గరి వాళ్లు చనిపోయినట్టో, దుస్వప్నాలు రకరకాలుగా వస్తాయి. అవి చూసి భయపడతారు వీళ్లు. మీరు అర్థం చేసుకోవలసినది ఏమిటంటే "నహి కల్యాణకృత్‌కశ్చిత్ దుర్గతిం తాత గచ్ఛతి" - మంచి పని చేసినవాడికి చెడు ఫలితం రాదు.

ఒక స్టూడెంట్ ఉన్నాడు, అల్లరిచిల్లరగా తిరుగుతూ ఉంటాడు క్లాసుకి రాకుండా. 3, 4 నెలలు అసలు క్లాసులకే రాలేదు. తరువాత ఇలా ఏదో సత్సంగానికి వెళ్లాడు అనుకోకుండా. బాగా చదువుకోవాలి అని గురువుగారు చెప్పారు. క్లాసులకి వెళ్లడం మంచిది అని చెప్పారు. అంచేత వాడు క్లాసుకి వెళ్లాడు. దాదాపుగా ఓ 3 నెలల తరువాత వెళ్లడం అది. కాని టీచర్ చెప్పింది అర్థం కావడం లేదు వాడికి. టీచర్ ఇచ్చిన నోట్సులు అవీ రాసుకోవాలంటే వీడికి 3 నెలల బాక్‌లాగ్ ఉంది. ఇవంతా వాడు ఎక్కువగా కష్టపడి చేసుకోవలసినదేగా. ఇప్పుడు గురువుగారు వాడిని క్లాసులకి వెళ్లమన్నందుకు వాడికి కష్టాలు వచ్చాయా, లేకపోతే ఇదివరకూ చేసినటువంటి ఆ బ్యాక్‌లాగ్ వల్ల కష్టాలు వచ్చాయా? కానీ ఆ పెండింగ్‌లో ఉన్నదంతా నా వల్ల కాదు, కష్టము అని వదిలేసాడు అనుకోండి, ఏమవుతుంది? సర్వనాశనం అంటే పరీక్షలలో ఫెయిల్ అయిపోతాడు. ఈ సంస్కారల నిష్కాసన, చెడు సంస్కారాలన్నీ కూడా చివరి వీడ్కోలు చెప్తాయి. ఒక్కసారి ఆ టైప్ స్వప్నం వచ్చిందంటే ఏదో ఒక చెడు సంస్కారం నాశనం అయిపోతోంది, అది గుర్తుంచుకోండి తప్ప చెడు మాత్రమూ ఎవ్వరికీ జరగదు గాయత్రి చేయడం వల్ల, లేదా ఏదయినా మంచి పని చేయడం వల్ల. అందువల్ల మీరు ఎప్పుడూ కూడా భయపడవద్దు దుస్వప్నాలకి. దుస్వప్న రూపంలో చెడు సంస్కారాలు పోవడం వల్ల వాడు ఇంక మంచి మార్గంలో వచ్చేస్తాడు పూర్తిగా.

రెండవ రకం స్వప్నాలు చిత్తము స్థాయిలో సుగుణాలను, దైవీగుణాలను పెంపొందిచుకొనుట జరుగుతుంది. -- చిత్రవిచిత్రమైనటువంటి కలలు వస్తూ ఉంటాయి. ఎవరో వచ్చి ఏదో మంచి మాట చెప్పినట్టు, మీరు ఎవరికో సహాయం చేస్తున్నట్టు, మీకు ఎవరో సహాయం చేస్తున్నట్టుగానో అంటే పాజిటివ్ స్వప్నాలు వస్తాయి ఈ కేటగిరీలో మన్ను ఉన్నప్పుడు. ఈ స్వప్నాలు ఏం చెప్తాయి అంటే మీ చిత్తములో శ్రద్ధ, విశ్వాసము వృద్ధి చెందుతోంది అని.

తరువాత భవిష్యత్‌జ్ఞానం. ఈ డ్రీమ్స్ చాలా ఇంపార్టెంట్. ఆరునెలలు కనుక మీరు మీ స్వప్నాలని ఎనలైజ్ చేసుకుని, రికార్డు ఉంచుకుంటే ఖచ్చితంగా మీకు మీ డ్రీమ్స్‌లో భవిష్యత్ జ్ఞానం వస్తుంది. గ్యారంటీ అది. మీ ఫ్యూచర్ మీకు తెలిసిపోతుంది. మీకు ఏదయినా సీరియస్ అనారోగ్యం రాబోతోంది అంటే అది ఆరు నెలల ముందు మీ డ్రీమ్ స్టేట్‌లో తెలిసిపోతుంది. అంచేత తెలివిగలవాడు ఏమి చేసుకుంటాడు అక్కడే వాడి రోగాలని నివారణ చేసుకుంటాడు, వాటిని భౌతిక జగత్తులోకి దిగనివ్వడు. కాని ఇక్కడ మళ్లీ నేను చెప్పేది ఏమిటంటే మనిషికి వినడమే తప్ప చేయడం అలవాటు లేదు. ఇది నాకు తెలిసి 20 సంవత్సరాల బట్టి చెపుతున్నాను మనుష్యులకి. మీ యొక్క స్వప్నాల పుస్తకాన్ని ఒకటి పెట్టుకోండి. స్వప్నాలని ఉపయోగించుకోవాలనుకునే వారు పుస్తకాన్ని పెట్టుకోరేది. కలలో మీరు సాధన ఏమి చేస్తారు. సాధన ఏమీ లేదు. వచ్చిన కలలని మీరు డ్రీమ్స్ పుస్తకంలో రాసుకోవాలి. లేవగానే మీరు మీరు రాసుకోకపోతే మీకు మళ్లీ గుర్తుకూడా ఉండదు. అంచేత పెన్సిలు, పుస్తకము పక్కన పెట్టుకుని పడుకోండి. విచిత్రమైన ప్రశ్నలు నన్ను అడుగుతూ ఉంటారు లేడీస్. పీరియడ్స్ టైంలో గాయత్రి చేసుకోవచ్చా? పరబ్రహ్మ స్వరూపమైన అన్నాన్ని పీరియడ్స్ టైంలో తినట్లా లేదా? అన్నం పరబ్రహ్మ స్వరూపం కదా దానిని ముట్టుకోకండి, నాలుక మీద పెట్టుకోకండి. చాలా ప్రమాదం. ఏమిటి ఇదంతా పిచ్చి కాకపోతే. ఫలానా వాళ్లు

[illegible]

నేను చెప్పిందే వినమని నేను బలవంతం పెట్టడం లేదు. ఐ ఫాలో కామన్‌సెన్స్, మై గురు ఫాలో కామన్‌సెన్స్. 1940 నుంచి ఇప్పటి వరకు అంటే 70 సంవత్సరాలు దాదాపు అయిపోయింది. ఈ 70 సంవత్సరాలలో ఇలా చేసినవారికి ఎవరికి ఏ బాధలు రాలేదు అందరూ హాయిగానే ఉన్నారు. మీరు మీ కామన్‌సెన్స్ ఉపయోగించండి. ఎవరో ఏదో అంటే మీరు మీ కామన్‌సెన్స్‌ని విడిచిపెట్టకండి. అందుకే మేడమ్ బ్లావెట్స్కీ, తన సీక్రెట్ డాక్ట్రిన్‌లో రాస్తుంది "ద మోస్ట్ అన్ కామన్ థింగ్ ఈస్ కామన్‌సెన్స్". ఆధ్యాత్మిక జగత్తులో కూడా కామన్‌సెన్స్ ఉంచుకోండి. మన ముత్తాతలు వైతరిణి దాటుతారట, 1 రూపాయి 25 పైసల గోదానంతో. రూ.125తో ఏమి వస్తుంది. ఒక హంతకుడున్నాడు, తప్పించుకోవడానికి ఒక లాయరు దగ్గరికి వచ్చాడు. నువ్వు ఒక పని చేయి బాబు కోర్టులో ఎవరు ఏమడిగినా బెబ్బే అను మిగతాది నేను చూసుకుంటాను అన్నాడు లాయరు. వాడు అలాగే చేసాడు. అప్పుడు అన్నాడు వీడికి మాటలు రావు ఏమీ రావు వీడు మూర్ఖుడండి, పిచ్చివాడండి దేనికైనా బెబ్బే అంటాడు. అంతా అయిన తరువాత ఫీజు అడిగితే బెబ్బే అన్నాడు. ఒక భౌతికమైన విద్య రావడానికి 24 సంవత్సరాలు దానిమీదే కాన్సంట్రేట్ చేసి తల్లి, తండ్రి, గురువులు ఒక పెద్ద ఆర్గనైజేషన్ పెట్టి మీ పిల్లవాడు ఒక ఇంజనీరు అవ్వడానికి అశ్వన్ని ఒక చోటకి తీసుకు వచ్చి పెడితే మీరు రాత్రి పగలు చదివిస్తే వాడు ఇంజనీరు అవుతున్నపుడు ఏమీ ఇవ్వకుండా మీరు ఉన్న రూపాయి పావులాతో మీరు గాయత్రీ మంత్ర ద్రష్టలు అయిపోతామంటే అది రాదు. మీరు కష్టపడాల్సిందే, మీరు సాధన చేయాల్సిందే. సాధన మీరు చేయండి రిజల్టు వచ్చితీరుతుంది. ఈ ఒక్క ఫీల్డులోనే తప్పులకి శిక్ష లేదు. అసలు వైజ్ఞానిక జగత్తులోనే తప్పులకి శిక్షలేదు. ప్రయోగాలలో తప్పు జరగడం వల్ల తరువాతి స్టెప్‌కి వెళతారు. ఆధ్యాత్మిక జగత్తులో కూడా అంతే. మీరు ఒక్కటి గుర్తుంచుకోండి. అధ్యాత్మికజగత్తులో మంత్రసాధన ఫలితాలు ఖచ్చితంగా ఇస్తుంది మంచి కోసం చేస్తే. ఏ ఒక్కడు చేసినా అది అందరికి కూడా చెందుతుంది. ఒక్కడు లైట్ వేసినా ఆ రూములో ఉన్నవారందరికి లైట్ కనబడుతుంది. అలాగే మీరు ఒక్కరే మంత్రసాధన చేసినా అందరికి మంచి ఫలితాలు ఇస్తుంది.

ఆధ్యాత్మిక జగత్తులో నేను ఫలానా సాధన చేసాను, దాని వల్ల నేను ఈ విధంగా నష్టపోయాను అని ఎవడు చెప్పినా నమ్మవద్దు. సాధన వల్ల మంచే తప్ప చెడు ఎట్టి పరిస్థితులలోనూ జరగదు. దాని వల్ల మీరు బాగుపడితే పడతారు, లేకపోతే ఏమీ అవదు, మీరు ఎలా ఉన్నవారు అలా అవుతారు. ఇంకోటి ఒక కుస్తీ పోటీకి చాలా మంది ప్రిపేర్ అవుతున్నారు. పోటీలో ఎవడో ఒకడే గెలుస్తాడు. అంటే మిగతా వాళ్లందరూ ఓడిపోయారని వాళ్లకి నష్టం జరిగిందనా అర్థం, కాదు, వాళ్లకి ఆ వ్యాయామం వల్ల, ఆహార నియమాల వల్ల అద్భుతమైన ఆరోగ్యం వస్తుంది. అంటే వాడు పోటీలో ఓడిపోయినా వాడికి లాభమే ఉంది తప్ప నష్టం రాలేదు. మీరు అనుకున్నది నెరవేరకపోవచ్చు కొన్ని కారణాల వల్ల. ఒకవేళ అలా జరిగినా కూడా ఈ గాయత్రి మంత్రశక్తి మీకు చాలా సామర్థ్యాన్ని ఇస్తుంది. అది గుర్తుంచుకోండి. ఆ జ్ఞానము ఈ భవిష్యత్ స్వప్నాల వల్ల తెలుస్తుంది. మీరు అనుభవిస్తేగానీ అది తెలియదు.

చాలా మందికి స్వప్నాలలో దైవదర్శనానుభూతి కలుగుతుంది. ఇష్టదేవతా సాక్షాత్కారం లభిస్తుంది. అది చాలా మంచిది. గాయత్రి మంత్రము వల్ల సద్గురువు లభిస్తాడు. గాయత్రి మంత్ర సాఫల్యానికి గుర్తులు ఏమిటంటే మీకు మొదట బరువుగా అనిపించవచ్చు. అలసటగా అనిపించవచ్చు, తేలికగా అనిపించవచ్చు. కానీ కొన్నాళ్లు మీరు మొండిగా దాన్ని కంటిన్యూ చేసేస్తే అవి పోతాయి. పెళ్లి కాని వారికి స్పెషల్ ఏమిటంటే స్కిన్ కాంప్లెక్షన్ అద్భుతంగా మారుతుంది గాయత్రి మంత్రము చేసే వారికి. ఆకర్షణ వృద్ధి చెందుతుంది. అందువల్లే గురువులకి అంత ఆకర్షణ. వాళ్లలో ఉన్నటువంటి గాయత్రి తరంగాలు మీకు ఆకర్షణ ఇస్తాయి. కృష్ణుడు నల్లని వాడు అంటారు. కానీ చాలా అందగాడు అంటారు. ఎందువల్లనంటే గాయత్రి చెంధస్సు రూపుదాల్చినటువంటి శరీరం అది.

12 రకాలైనటువంటి తపస్సులు ఉన్నాయి. 1) అస్వాద తపస్సు. నాలికకి ఉప్పు, తీపి తగలనివ్వకపోవడం. ప్రతీ నెల ఒక రోజు ఉప్పు, తీపి తినడం మానేయడం నేర్చుకోండి. 2) తితిక్ష తపస్సు అంటే ఏ.సి. ఉంటుంది కానీ వేసుకోరు, ఫ్యాన్ ఉంది కానీ వేసుకోరు, జోడు ఉంది ఎండాకాలం, కానీ జోడు లేకుండా నడుస్తారు ఎండాకాలం. తితిక్ష అంటే కష్టాలు భరించడం.

ఇవంతా ఎందుకు చేయమంటారు అంటే మన జీవితాలలో ఎప్పుడో అప్పుడు ఏదో తప్పు చేసి ఉంటాము. అవి పరిపాకం అవ్వడానికి చేయమంటారు. ఇష్టపడి భోజనం మానేస్తే దానిని ఉపవాసం అంటాము. తినాలని ఉంది కానీ తినలేక పోతున్నారు అది శిక్ష అంటారు. భోజనం రోజుకి ఏదో ఒక టైమ్ అనుకుని తినండి. ఈ రోజు 7 గంటలకి టిఫిన్ తింటాను అనుకుంటే 7 గంటలకే తినండి. రేపు 10 గంటలకి అనుకుంటే ఆ రేపు 10 గంటలకే తినండి. మీకు వీలున్న సమయం అనుకుని ఆ సమయానికే ఆ పని అయ్యే విధంగా చూడండి. అది కూడా తితిక్ష అవుతుంది. సకాలంలో చేయడం అంటారు దానిని.

3) కర్షణ తపస్సు - ఉపేక్షించ చేసుకోవడం. మీరు చేయగలగిన దానికంటే ఎక్కువ సమయం కష్టపడడం. ఆ కష్టపడడం అనేది ఏదయినా కావచ్చు. మీరు 2 గంటలు హాయిగా చదవగలరు అనుకుందాము. 3 గంటలు చదవండి. అది కర్షణ తపస్సు అంటే. ఇంట్లో పని చేస్తున్నప్పుడు కష్టంగా ఉన్నప్పుడు, వెధవ కర్మ ఇలా కష్టపెడుతోంది అనుకోకుండా చేసుకుంటుంటే అది కర్షణ తపస్సు అవుతుంది. దాని వల్ల కూడా అద్భుతమైన ఫలితాలు వస్తాయి. గురువుగారు ఎప్పుడూ ఒక ఉదాహరణ చెప్పేవారు. ఆధ్యాత్మిక జగత్తులో మీ నిత్యజీవితంలో ఏ మార్పులూ తీసుకుని రావనవసరం లేదు. మీరు ఎలా ఉన్నారో అలానే ఉండండి. కానీ దృష్టి కోణం మారాలి. ఒక దేవాలయం కడుతున్నారు ఒక చోట. రాళ్లు కొడుతున్నారు. ఒకడేమో నేను చదువుకున్నాను, కానీ నాకు ఉద్యోగం ఎక్కడా రాలేదు, నా ఖర్మ కాలింది రాళ్లు కొట్టాల్సి వస్తోంది అని అనుకుంటూ కొడుతున్నాడు. ఇంకోడు నా కుటుంబాన్ని పోషించే బాధ్యత నా మీద ఉంది, దానికి ఈ రూపేణా ఓ అవకాశం దొరికింది అని ఆనందముతో కొడుతున్నాడు. మూడవ వాడు ఇంకా తన్మయత్వముతో కొడుతున్నాడు. నేను చెక్కిన ఈ రాయి రేపు దేవాలయములో ఉంచబడుతోంది. ఈ రాయి మీద ఎంత మంది మహానుభావులు, భక్తులు నడుస్తారో, అంతకంటే నాకేంటి అదృష్టం

అని కొడుతున్నాడు. పని ఒక్కటే ముగ్గురూ చేసేది. రాయిని కొట్టడం. మీరు పనులు ఏమీ మానక్కరలేదు. మీరు ఏం చేస్తున్నారో అదే చేయండి. గాయత్రి మంత్రములో చెప్పేది ఏమిటంటే సద్బుద్ధి, జీవితం పట్ల చిత్తశుద్ధి రావాలి. అన్ని దృష్టికోణం మార్చాలి అని చెప్తుంది. గాయత్రి మహావిజ్ఞాన్ చివరి పేజీలలో జీవితం పట్ల మీ దృక్పథం ఎలా ఉండాలి అనేది చాలా అద్భుతముగా ఇచ్చారు. దాన్ని చదువుకోండి.

మీకు తెలిస్తే ఆచరణలోకి వస్తుందది. రామకృష్ణ పరమహంస ఓ ఉదాహరణ చెప్పేవాడు. ఓ దొంగాడు ఉన్నాడు. పక్కగదిలో ఇంత బంగారు ముద్ద ఉంది అని తెలిసింది వాడికి. ఇంకా వాడు ఊరుకుంటాడా, ఎలాగోలా దాన్ని కాజేయడానికి ప్రయత్నిస్తాడు కదా. ఇది మంచిది అని తెలిసాక కూడా మీరు దాన్ని ఆచరించలేక పోతున్నారు అంటే గాయత్రి చేయడం మంచిది అని మీకు అర్థం కాలేదన్న మాట.

4)ఉపవాస తపస్సు. దీని గురించి నేను ఏమీ చెప్పనవసరం లేదు, అందరికి తెలుసు. ఈనాడు సైంటిస్టులు చెప్పేది ఏమిటంటే మనం ఈనాడు తీసుకుంటున్న ఆహారంలో 80% వృధానే. శరీరానికి అవసరం లేనిది మనం ఎక్కువగా తీసేసుకుంటున్నామన్నమాట. అమెరికాలో ఓ 12 యూనివర్సిటీలు కలిసి ఓ పుస్తకం పబ్లిష్ చేసారు. ఇప్పుడు మీరు తింటున్న తిండిలో 80% తిననవసరం లేదు. జంతువుల మీద వాళ్ల ప్రయోగాలు చేసారు. తీసుకునే ఆహారం తగ్గించేస్తే వాటి ఆయుష్షు రెండు, మూడు రెట్లు పెరిగింది. ఎక్కువకాలం పాటు బతుకుతున్నాయి అవి. అలాగని వాటి యాక్టివిటీలో ఏ మార్పు రాలేదు. కృశించాయి కొంత, అంతే. అంచేత ఋషుల దీర్ఘ ఆయుష్షుకు వాళ్ల చేసే తపస్సులు కారణం కావు, తినకపోవడమే కారణం. వాయుభక్షణం చేయగలిగారా అమరత్వమే వస్తుంది. సైన్స్ ఏం చెప్తుందంటే బ్రెయిన్‌తో పని చేసే వాళ్లకి, ఆఫీసులో కూచుని పని చేసేవాళ్లకి రోజుకి 800 కాలరీస్ చాలు అని. 200 గ్రాముల రైస్‌తో 800 కాలరీస్ వస్తాయి. ఈ లెక్కన మనం ఎంత ఎక్కువగా తింటున్నామో ఆలోచించుకోండి. అంచేత మనం ఈ ఉపవాసం అనేది చాలా ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలి. పౌర్ణమినాడు అమావాస్యనాడు అలా ఏదో ఒక రోజు అనుకోవాలి, ఉపవాసం చేయాలి. దాని వల్ల రోగాలు కూడా రావు, ఉన్నా తగ్గుతాయి.

5)గవ్యకల్ప తపస్సు. ఇది ఇంద్రియాలకి సంబంధించిన ఒక విశేషమైన తపస్సు. ఏదో ఒక ఇంద్రియాన్ని మిగితా ఇంద్రియాలకన్నా చాలా ఎక్కువగా వాడడం. చిన్నప్పటి నుంచి మనకి తెలియకుండానే ఈ తపస్సు చేస్తాము. చదువుకుంటున్న వాళ్లు కళ్లని ఎక్కువగా వాడతారు మిగితావాటికన్నా.

6) ప్రదాతవ్య తపస్సు - మీకు ఉన్నది, మీ అవసరాలను తగ్గించుకుని ఇతరులకి ఇవ్వడం. మీకు ఉన్నది మీకు తగ్గించుకుని ఇతరులకి ఇవ్వడం.

7) నిష్కాసన తపస్సు - మన బాడీలో ఉన్నటువంటి అనేక టాక్సిన్స్ తీసివేయడం. ఇది నిష్ణాతుల వద్ద నేర్చుకుని చేయాలి, లేదా వాళ్ల సమక్షంలో చేయాలి. మనంతట మనం చేయడం కష్టం. ఇది ఒక క్లీనింగ్ ప్రాసెస్ మన శరీరానికి. కానీ ఉత్తమమైన క్లీనింగ్ ప్రాసెస్ ఏమిటంటే పండ్లని తినడం. పండ్లని కనుక ఎక్కువగా మీరు తీసుకుంటే మీ బాడీ ఎప్పుడూ క్లీన్‌గా ఉంటుంది. అందుచేత వారానికి ఒక రోజు కేవలం ఫ్రూట్స్ మాత్రమే తింటాము అని పెట్టుకుంటే మంచిది. ఫలహారము అంటే ఫలం తినమని. కానీ ఫలాహారము అంటే ఇప్పుడు ఏమిటి? రోజు తినేదానికంటే ఎక్కువ నూనెతో చేసిన టిఫెన్లు తినడం. కానీ అది కాదు ఫలహారం అంటే. ఫలాలు తినడం, దోశెలు, ఉప్మాలు తినడం కాదు. ఫలాలకి మించిన డిటాక్సిఫైయింగ్ ఏజెంట్స్ లేవు. అది గుర్తుంచుకోండి. ఫలాలు తింటున్న బాడీకి ఏ వైరస్‌కానీ, బాక్టీరియా కానీ ఎటాక్ చేయలేదు. సైంటిఫికల్లీ నిరూపించారు దీన్ని. రోజూ ఈ నూనె టిఫెన్స్ తినే బదులు కనుక మీరు ఫలాలు తినడం ప్రారంభిస్తే మీ కాంప్లెక్షన్ పెరుగుతుంది, మెమొరి పవర్ పెరుగుతుంది, ఆరోగ్యము బాగుపడుతుంది. అందుకే ఈనాడు ఒంటిపూట భోజనం మానేసి మోడ్రన్ ఫలహారం చేసే వాళ్లకి రిజల్ట్ రావడం లేదు. నిజంగా ఫలాలు తినండి ఫలితాలు అవే వస్తాయి. ఉదాహరణకి జామకాయలు కాన్స్టిపేషన్ ట్రబులకి అద్భుతంగా పని చేస్తుంది. ఏ సీజన్‌లో వచ్చిన ఫలాలను ఆ సీజన్‌లో తినండి చాలు.

8) సాధనా తపస్సు - రోజుకి ఒక గంట నేను గాయత్రి మంత్రము చేస్తాను అనుకోండి. చేయండి. అలా ఏదో ఒక మంత్రము, సాధనకి కొంత సమయం కేటాయించడం సాధనా తపస్సు అనబడుతుంది.

9) బ్రహ్మచర్య తపస్సు - ఆ పేరే చెప్తుంది మీరేం చేయాలో.

10) చాంద్రాయణ తపస్సు - ఇది ఒక అద్భుతమైన తపస్సు. 12 సంవత్సరాల పాటు చాంద్రాయణ తపస్సు చేసిన వాడికి ఏ పాపము అంటదు, వాడిని ముట్టుకున్న వాడికి కూడా పాపాలు నాశనం అయిపోతాయి. గురువులని మనం ఎందుకు స్పృశిస్తాము అంటే ఆ టచ్ చాలు మన పాపాలు పోగొట్టడానికి. చాంద్రాయణ తపస్సులో చంద్రుని స్టేజ్‌లతో పాటు ఆహారం తీసుకుంటాము మనం. పౌర్ణమినాడు మాగ్జిమమ్ ఆహారం తీసుకుంటాము. ఆహారం కొలతలో రోజుకి 1/16 పార్ట్ తగ్గించుకుంటూ వచ్చి అమావాస్యనాడు ఏమీ తీసుకోము. మళ్లీ అమావాస్య నుండి రోజుకి 1/16 పార్ట్ పెంచుకుంటూ పోయి పౌర్ణమినాటికి మళ్లీ ఫుల్‌గా తీసుకుంటాము. ఈ సైక్లిక్ ప్రాసెస్‌లో పళ్లు మాత్రమే తిన్నటువంటి వాళ్లకి జరిగే అద్భుతాలు, లాభాలు మీరు ఊహించలేరు. అమరత్వం దానితోనే వచ్చేస్తుందేమో అని అనుకుంటాను నేను.

11) మౌనతపస్సు - రోజుకి ఓ రెండు గంటల పాటు మౌనంగా ఉండడానికి ప్రయత్నిద్దాం మనమందరం కూడా. అనవసరపు వాగుడు ఆపండి. వీలయినంత సమయం మౌనంగానే ఉండండి రోజులో.

12) అర్జన తపస్సు - అర్జన అంటే సంపాదించుకోవడం. దేనిలోనయినా సరే విశేష జ్ఞానమును ఆర్జిస్తే దాన్ని అర్జన తపస్సు అంటాము.

గురుదేవులు ఈ పుస్తకంలో ఇచ్చిన సలహా ఏమిటంటే సంవత్సరానికి ఉన్న 12 నెలలలో ఒకొక్క నెల ఒకొక్క తపస్సు చేసుకోండి అన్నాడు.

13) అనుష్టానము - ఒక కాలం పెట్టుకుని, ఒక లక్ష్యముతో ఇన్ని వేల మంత్రజపము అని పెట్టుకుని చేసేది అనుష్టానము. అంటే 9 రోజులలో, రోజుకి ఒక నియమిత సంఖ్యలో 24 వేలు గాయత్రి మంత్రజపాన్ని పూర్తి చేయడాన్ని 1 గాయత్రి అనుష్టానము అంటారు. గాయత్రి మంత్రాన్ని విశేషమైన సంఖ్యలో 9 రోజుల పాటు జపం చేస్తూ ఉంటే మీరు విశేషఫలితాలు పొందుతారు. ఈ దీక్షలు ఇచ్చే తేదీలు 10, 20, 30 అని ఎందుకు పెట్టానంటే ప్రతీ నెలా నేను 1-9, 11-19, 21 నుండి 29 వరకూ ఈ అనుష్టానము చేస్తున్నాను. ఈ తొమ్మిది రోజుల సాధన చేస్తున్నాను దాంట్లో వచ్చిన శక్తిని ఆ రోజు మీకు పంచేస్తున్నాను. ఇందులో నా శక్తి తక్కువ. నాది 24,000 గాయత్రి. కానీ నా దానికితో గురువుగారి తపశక్తి కలుస్తుంది.

గురువుగారి తన ఆత్మకథలో చివరి చాప్టర్‌గా "నా వారసత్వము- నా వీలునామా" అని రాసాడు. అందులో మీకందరికి కూడా ఉత్సాహం కలిగించేటటువంటిది ఏమిటంటే " మీలో ప్రతీ ఒక్కరికి కూడా 24 కోట్ల గాయత్రి మంత్రజప శక్తి అంతరిక్షములో నేను సిద్ధముగా, సురక్షితముగా ఉన్నది" అనే మాట. ప్రపంచములో ఉన్న ప్రతీ ఒక్కరికీ కూడా అక్కడ ఉంది. మీకే కాదు రాబోయే రెండు తరాల వారికి కూడా అంటే మీరు, మీ పిల్లలు, మీ పిల్లల పిల్లలకి కూడా సురక్షితముగా ఉన్నది అని బ్లాంక్ చెక్ ఇచ్చాడు ఆయన. అది ఎంత సంఖ్య అవుతుందో చూసుకోండి. అంత మందికి సరిపోయేంత తపస్సు చేసాడు ఆయన.

మరి ఇప్పుడు నేను రోజుకి గంట సేపు గాయత్రి మంత్రము చేయడం ఎందుకు అంటే అది చేస్తే తప్ప అది మీకు రాదు. వీలునామాలో ఉన్న కండీషన్ అదే. మీరు గాయత్ర మంత్రజపము చేస్తూ, మీరు ఆ లైనులో కార్యక్రమాలు చేస్తూ ఉంటే మీకు ఆ వారసత్వము అందుతుంది.

రేపు దీక్షా కార్యక్రమములో ఆ లింక్ మీకు వస్తుంది. దానికి ప్రిపేర్ కండి.

---- స్వస్తి ----

గాయత్రి మహావిజ్ఞాన జ్ఞాన యజ్ఞము -- హైదరాబాదు

దీక్షా కార్యక్రమం - సంస్కార మహోత్సవము -- 10/10/2003 -- ఉదయం 4.30 నుండి మధ్యాహ్నము 12.30 వరకూ

నడుము నిటారుగా ఉంచుకోండి. గురువుగారి వీడ్కోలు సందేశం తీసుకోండి. రిలాక్స్‌గా కూర్చోండి. అందరూ బుగ్గల నిండా గాలి పెట్టి వదలండి కొన్నిసార్లు. ఇది మంచి వ్యాయామం ముఖానికి. మంచి తేజస్సుని ఇస్తుంది ఈ వ్యాయామం మీకు. ముఖాన్ని మంచిగా ఉంచుతుంది.

గురువుగారి ఫొటో తీసుకోండి. ఆయనను శరణువేడండి. ఆయన పాదాలు మీద దృష్టి కేంద్రీకరించండి. అవే మనకి శరణాగతి. ఆధ్యాత్మిక జీవితంలో మాత్రమే కాకుండా భౌతిక జీవితాలలో కూడా మీకు ఏ విధమైనటువంటి మానసికమైనటువంటి, స్వల్పమైనటువంటి బాధ వచ్చినా కూడా ఆ పాదాలను శరణు వేడండి. అద్భుతమైనటువంటి, శక్తిసంపన్నమైనటువంటి ఆ గురుపాదుకలతో ఈ క్షణం నుంచి మీకు సంబంధం ఏర్పడుతోంది. ఆ పాదాలను శరణువేడండి. మీ ఆర్తి బట్టి ఫలితాలు ఉంటాయి. అది ఫొటో మాత్రమే అనుకుంటే ఫొటోగానే ఉంటుంది, అదే అంతా అనుకుంటే అదే అంతా అవుతుంది. గురువుల యొక్క ఫొటోలు కేవలం ఫొటోలు మాత్రమే కాదు.

ఈ క్షణం నుంచి మీరు 24 కోట్ల గాయత్రి మంత్రజపానికి వారసులు అయిపోయారు. కానీ ఈ వారసత్వానికి కొన్ని కండీషన్స్ ఉన్నాయి. ఆ నియమాలు మనం ఇప్పుడు చదువుకోబోతున్నాము. ఈ 24 కోట్ల గాయత్రి మంత్రశక్తిని మీరు దేనికైనా ఉపయోగించుకోవచ్చు. కానీ దేనికి ఉపయోగించాలని గురువుగారు చెప్పారో అదే మనమిప్పుడు చదువుకోబోతున్నాము. ఆ విషయాలు "వీడ్కోలు సందేశము"లో చెప్పబడి ఉన్నది. బోల్డు లెటర్స్‌లో ఉన్నవి ఆయన శబ్దాలు. మామూలుగా ఉన్నది దాని గురించి నేను ఇచ్చినటువంటి వివరణ. దీన్ని మీరు మీ నెత్తురులోకి ఇంకిపోయేలా చదవుకోండి. నాకు వందలమంది గురువులతో పరిచయంఉంది. 46 మంది గురువులతో అతి సన్నిహితమైనటువంటి సంబంధం ఉంది. కానీ ఎవ్వరూ కూడా ఇంత క్లుప్తంగా, ఇంత అద్భుతంగా, ఇంత డైరెక్ట్‌గా ఒక వ్యక్తి స్వయముగా గురువు స్థాయికి ఎదగగలిగేటటువంటి విధానము ఇది తప్ప ఇంకెక్కడా కనిపించలేదు నాకు. దీన్ని చదవుకోండి జాగ్రత్తగా.

కానీ చదువుకోండి అనే మాటని మనం చాలా నాశనం చేసేసాము. చదువుకోండి అంటే అర్థం ఏమిటంటే చదివినది ఆచరణలో పెట్టండి అని. ఆచరణలో పెట్టకపోతే ఎంత గొప్పది అయినా వృధానే.

"మనమీనాడు యుగసంధి సమయములో ఉన్నాము.

దీక్ష తీసుకుంటున్న మీకు మనము యుగసంధి కాలములో ఉన్నాము అనేది అర్థం కావాలి. ఈ యుగసంధి కాలము 1750 నుండి 2250 వరకూ ఉంటుంది. మనం యుగసంధి కాలమునకే సంధి కాలములో ఉన్నాము. అందుకే 2000 సంవత్సరం నుండి ప్రపంచము వెర్రెత్తి పోతోంది. వెర్రి అయితే ఎత్తింది కానీ తుస్సు మన్నట్టు అనిపించింది చాలామందికి. మిలినియమ్ వస్తోంది, ఏదో అయిపోతోంది, యుద్ధం వచ్చేస్తుంది అని అనుకున్నారు. వచ్చింది వెళ్ళిపోయింది మిలినియమ్. అది చేయవలసిన పని జరిగిపోయింది. కానీ చాలా మందికి అర్థం కాలేదు. యుద్ధం వచ్చిందనుకోండి. దేశం మొత్తం టెన్షన్‌లోనే ఉంటుంది, ఏమవుతుంది అని. కానీ నిజానికి

యుద్ధం చేసేవాళ్లు మిలట్రీవాళ్లే. వాళ్లు మనం యుద్ధం గెలిచాము అని చెప్తే గెలిచాము అని తీసుకుంటాము, ఓడిపోయాము అంటే నిరాశనిస్పృహలతో మూల పడిపోతాము. అది జరిగింది 2000 సంవత్సరానికి. మనం మిడిల్‌పాయింట్‌ని క్రాస్ చేసాము. ఇక్కడ మనం అంటే మొత్తం మానవజాతి. మీ చేతనత్వములో నేను అనేటటువంటి మాట, మీరు అనేటటువంటి మాట, మీరు ఈ కాలంలో ఏ ఆధ్యాత్మిక పుస్తకం చదివినా, అది మీ ఒక్కళ్లకి సంబంధించినది కాదు. సంపూర్ణ మానవజాతికి సంబంధించినది అని గుర్తుంచుకోండి. మీరు ఆ లెవల్‌లో ఆలోచించగలగాలి. రెండవది ఈనాడు దీక్ష తీసుకుంటున్న మీరు సైనికులుగా చేరారు. మీరు యుద్ధం చేయబోతున్నారు. ఏ యుద్ధం? దుష్ట ప్రవృత్తుల మీద యుద్ధం చేయబోతున్నారు.

"మనం ప్రతీవారికి వారి దుష్ప్రవృత్తుల, దుర్భావనలతో నిండిన చీకటి యుగము గడిచిపోయినది అనే విశ్వాసాన్ని కలిగించాలి." - అంటే ముందు మీకు కలగాలి. ఆ శ్రద్ధ మీకు రావాలి. వచ్చిందా మీరు ఈ క్షణంలోనే ట్రాన్స్‌ఫార్మ్ అయిపోతారు. ఈ క్షణంలోనే ఆ హిమాలయాలలో ఉన్న ఆ పరమగురువులతో సంబంధం ఏర్పడుతుంది. ఏర్పడుతుంది, ఇలాంటివి జరుగుతున్నాయి అనేదానికి నిదర్శనం మనం కొన్ని కళ్లు విప్పి చూసుకుంటే తెలుస్తుంది. మొన్నీ మధ్య బాబా అనే సినిమాలో హిమాలయాలలో ఉండే ఒక గురువు బాబాజీకి 2,000 సంవత్సరాలు వయస్సు అని చెప్పారు, కానీ 20,000 సంవత్సరాలు వయస్సు అయనది. ఆయన నందనవనంలో ఉన్నటువంటి ఆ ఋషి సమూహంలో ఉన్నటువంటి అతిచిన్న బాలుడు. అయన వయస్సు 20,000 సంవత్సరాలు అంటున్నారు. బాలుడు అంటే ఆయనేం చిన్నవాడు అనుకోవద్దు. అయన ప్రపంచానికి మనకి మధ్య గురువులకి మధ్య వారధిగా పని చేయడానికి ప్రయత్నిస్తున్నాడు.

సినిమాలలాగా దిగిపోతున్నాయి అవి. ఈ విషయం ప్రతీవ్యక్తికీ చెప్పాలి అనే గురువుల అర్తి చూస్తే దట్టి తెలుస్తోంది. హిమాలయాలలో ప్రపంచాన్ని శాసించేటటువంటి ఒక కూటమి ఉన్నది. ఆ కూటమిలో ఉన్నటువంటి వాళ్లు ఇష్టపడితే ప్రపంచములోకి వచ్చి దాని గురించి చెప్పవచ్చు. ఇష్టం లేకపోతే వెనక్కి తిరిగి వెళ్లిపోవచ్చు. అదీ ఆ సినిమా ద్వారా చెప్పబడినటువంటి రహస్యము. రజనీకాంత్‌తో వాళ్ల గురువు అన్నాడట, నువ్వు ఈ సినిమా నాలుగు ఏళ్ల క్రిందటే తీయాల్సింది, లేట్‌గా తీసావు అని. ఎందుకంటే అప్పుడు 2000 సంవత్సరం నడుస్తోంది.

వీటన్నింటిని చూసి మనము యుగసంధి కాలములో ఉన్నాము అనేది బాగా అవగాహన చేసుకోవాలి. అందుకని చెప్తున్నాను ఇదంతా. ఎందుకు చేసుకోవాలి? మీరు యుద్ధంలో పాల్గొనబోతున్నారు కాబట్టి. మీరు ప్రపంచములోని దుర్భావనలతో, దుష్ప్రవృత్తులతో యుద్ధం చేయబోతున్నారు. మిలట్రీలోని వాడు ఎప్పుడైతే యుద్ధం చేయడానికి వెళతాడో, అప్పటి నుంచి వాళ్ల కుటుంబానికి కావలసిన వనరులు, రక్షణ ఇతరత్రా బాధ్యతలు గవర్నమెంట్ తీసుకుంటుంది. యుద్ధం చేసే మీకు ఎవ్వరూ వెళ్లలేని ప్లేసులకి వచ్చి కూడా ఆహారమూ అదీ గవర్నమెంటే ఇస్తుంది. అంచేత "అనన్యాశ్చింతయంతోమాం యే జనాః పర్యుపాసతే, తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్" అన్నది మీ ఇష్టం వచ్చినట్టు, మీ కుటుంబ సమస్యలకి, మీరు కావాలని సమస్యలు కొని తెచ్చుకుంటూ, నాకు రక్షణ కావాలి అంటే వాడు ఇవ్వడు. కానీ మీరు ఎప్పుడు అయితే ధర్మం తరపున ఈ దుష్భావనలతో, దుష్ప్రవృత్తులతో యుద్ధం చేయడం మొదలు పెడతారో ఆటోమాటిగ్గా మీకు ఆ రక్షణకి అర్హత వచ్చేస్తుంది. నా అంతట నేను కుటుంబ బాధ్యతలు వదిలేసి 10,000 అడుగులు ఎత్తులో ఉన్న హిమాలయాలకి వెళ్లిపోతాను అంటే మీకు తిండి పెట్టేవాడు ఉండడు, మీ పైపు చూసే వాడు కూడా ఉండడు. కానీ అదే 10,000 అడుగులు ఎత్తున ఇండియా బోర్డర్ లైన్‌లో ఇండియా మిలట్రీవాడు కాపలా కాస్తుంటే వాడికి అన్నీ సప్లయ్ చేయబడతాయి. వాడికి ఏదయినా క్వాలిటీలో తేడా వచ్చినా ఊరుకోడు వాడు. అర్థం అవుతోందా, మీరు ఆ మానసిక స్థితి తెచ్చుకోవాలి. మీరు ఈ దీక్ష తీసుకుంటున్నప్పుడు మామూలు రక్షణ కాదు, అద్భుతమైన రక్షణ వస్తుంది మీకు. మీకే కాదు మీ కుటుంబానికి కూడా వస్తుంది ఆ రక్షణ. కండీషన్ ఏమిటంటే మీరు యుద్ధం చేస్తున్నారా లేదా అనేది. నేను మిలట్రీలో ఉన్నానండి, కానీ మెడికల్ లీవ్ పెట్టాను, యుద్ధం అయిపోయిన తరువాత వచ్చి జాయిన్ అయిపోతాను అనే మానసిక స్థితి మనలో ఎక్కువ మందికి ఉంది. మనం యుద్ధం చేయడానికి రెడీగా లేము.

ఈ యుగసంధి కాలంలో చేస్తున్న ఈ యుద్ధము, మీకు ఎన్ని వరదానాలు తీసుకుని వస్తుందో ఓ చిన్న ఉదాహరణ ద్వారా అర్థం చేసుకోండి.

భారతదేశం స్వాతంత్ర్యం కోసం దెబ్బలాడినటువంటి వాళ్లకి, ఇప్పటికీ కూడా పెన్షన్స్ ఇవ్వబడుతున్నాయి. ఇప్పుడు స్వాతంత్ర్య యుద్ధంలో నేను కూడా పాలుపంచుకుంటాను అని అన్నా చేయలేరు, అసంభవం అది. ఆ సమయం వెళ్లిపోయింది. అదీ ఆ టైమ్ వెళ్లిపోతోంది అని చెప్తున్నాము తప్ప ఆధ్యాత్మికతకి సమయం వెళ్లిపోతోంది అని చెప్పడం లేదు. మీరు ఎప్పుడైనా దీనిలోకి రావచ్చు. యుద్ధంలో పాలుపంచుకోవడానికి మాత్రము మీరు చివరి స్టేజీలకి వచ్చారు. ఈ యుద్ధం అయిపోయిన తరువాత ఈ మిలట్రీ కార్యక్రమాలలో మీరు పాలు పంచుకోలేరు. కానీ తరువాత కార్యక్రమాలలో పాలుపంచుకోవచ్చు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా చేయాల్సినవి చాలా పనులు ఉన్నట్టే ఆధ్యాత్మికతలో కూడా చాలా పనులు ఉంటాయి. అవి చేసుకోవచ్చు.

కానీ భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి, వచ్చే ముందు లాయర్లు, విద్యార్థులు, అన్ని రకాల వాళ్లు కూడా వాళ్ల వాళ్ల వృత్తులని, సొంత బాధ్యతలని వదిలేసి స్వాతంత్ర్య సంగ్రామంలోకి దూకారు. ఈనాడు బాంబులు వేసిన వాళ్లని నేరస్థులు అంటాము. కానీ ఆనాడు బాంబులు వేసిన భగత్‌సింగ్‌లాంటి వాళ్ల గురించి ఈనాడు కూడా గర్వంగా చెప్పుకుంటాము. ఆ వేసిన కారణానికి, ఆ మానసిక స్థితికి ఆ గౌరవం ఇస్తాము. ఈ దీక్ష తీసుకుంటున్న మీరు ఈ దీక్ష మిమ్మల్ని అమరులని చేసేస్తుంది, మీ జీవితాలని ధన్యం చేసేస్తుంది, ఆ మానసిక స్థితిలో ఉండాలి. అలా ఉంటాము అనే వాళ్లని ఆ డైరెక్షన్‌లో తీసుకుని వెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాను నేను.

ఈ యుద్ధం మీరు ఎక్కడికో వెళ్లి చేయనవసరం లేదు. మీలోనే చేసుకుంటారు. అది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

అంతర్యాగం అంట్టాము ధాన్ని.

ఈ దీక్ష తీసుకునే మనము రెండు విషయాలు గుర్తుంచుకోవాలి. ఒకటి మనం యుగసంధి కాలములో ఉన్నాము. ఈ కార్యక్రమాలు 250 సంవత్సరాల తరువాత అంటే 2,250 తరువాత అవసరం లేదు. మిలట్రీలో యుద్ధం అయిపోయిన తరువాత నిర్మాణక్రమంలో సహాయపడతారు, అప్పుడెవరినీ చంపరు వాళ్ళు. అంచేత మీరు చేస్తున్న గాయత్రి జపము, మీరు చేస్తున్న కుండలినీ సాధన (పంచకోశజాగరణ) మీరు చేయబోయేటటువంటి పంచకోశ అవరణ, మీరు చేయబోయేటటువంటి త్రిగంధి భేదన దీని కొసమే. ఇవంతా కూడా మీ తపన మీద, మీ ఆర్తి మీదా ఆధారపడి ఉంటాయి. దీన్ని మనం ఒక ఎడ్యుకేషనల్‌గా నేర్చుకుని రాబోయే తరాలకి అందచేస్తాము. అది అందచేయడానికి కావలసిన శక్తి, ఫౌండేషన్‌గా గురువుగారు, (పండిత శ్రీరామశర్మఆచార్యగారు) దీనిలో రిసెర్చ్ చేస్తున్న మీకు ఇవ్వడానికి 24 కోట్ల గాయత్రి శక్తి అంతరిక్షంలో పెట్టి ఉంచారు. ఇది మీకు అర్థం అవ్వాలి అంటే గురువుగారి ఆత్మకథ ఖచ్చితంగా చదవాలి. ఆయన ఏం చేసాడు, అయన అన్ని మీకు ఎల్లా వస్తుంది అంతా కూడా దానిలో ఆయన ప్రాక్టికల్స్ టిప్స్‌తో సహా వివరించాడు. తను అ స్థితికి ఎలా వెళ్లాడు అనేది చెప్పాడు. అలాగే వన్దనీయ భగవతిదేవి శర్మ మాతాజీ ఆత్మకథ కూడా చాలా ఇంపార్టెంట్. అవి మీ జీవితాలని గైడ్ చేస్తాయి. మీ జీవితాలు అలా మౌల్డ్ అవ్వాలి.

ఇప్పుడు కనుక మీ జీవితాలను మీరు అలా మార్చుకుంటే 2250 తరువాత మీరు మిగితా వారికి దారి చూపిస్తారు, మీరు లీడర్స్ అప్పుడు. ఆ మానసిక స్థితిలో మీరు ఈ కార్యక్రమాలు చేసుకుంటూ ఉండాలి. దానికి నిరంతర జాగురూకత ఉండాలి. దీక్ష తీసుకున్న తరువాత మానసిక స్థితి మాత్రమే మార్తుతుంది, మిగితావన్నీ మామూలుగానే ఉంటాయి. జీవితం పట్ల మీ ఓరియంటేషన్ మారుతుంది అంతే. దేవాలయ నిర్మాణంలో చేస్తున్న ముగ్గురి ఓరియంటేషన్ వేరు వేరుగా ఉన్నట్లే. ఒకడు గతిలేక చేస్తున్నాను అనుకుంటాడు, రెండవ వాడు కుటుంబాన్ని పోషించడం నా ధర్మం కనుక చేస్తున్నాను అని, మూడవ వాడు ఒక దేవాలయాన్ని నేను నిర్మిస్తున్నాను, ఇక్కడ ఎంతో మంది భక్తులు తరిస్తారు అనే తన్మయత్వముతో చేస్తూ ఉంటాడు. ముగ్గురి యాక్షన్ ఒకటే, కానీ ఓరియంటేషన్ వేరు. మీ జీవితాలలో కూడా బాహ్యంగా చేసే యాక్షన్స్ అలాగే ఉంటాయి మిగితా వాళ్లలాగా, కానీ వెనకాతల ఉన్న ఓరియంటేషన్, భావన వేరుగా ఉంటుంది అంతే. మారాయి అంటే మీకు అవగాహన కాలేదు అని అర్థం నేను చెప్పున్నది. మీరు చేసే ఉద్యోగాలు కానీ, మీ బంధుత్వాలు కానీ అవి ఇంకా అందంగా కనిపించడం మొదలు పెడతాయి. వాటన్నింటినీ భగవంతుడికి మీరు చేస్తున్న సేవగా గుర్తించగలిగుతారు. ఒక వ్యాపారస్తుడు తన కోసం చేసుకుంటున్నాడు అనుకుని, ఎక్కడెక్కడో దొరికే వస్తువులని తీసుకుని వచ్చి, మీకు ఒక షాపులో దొరికేలా చేస్తాడు. అది ప్రజలకి సేవే అవుతుంది. కానీ వాడు అది సేవ అనుకుని చేయడం లేదు, మూర్ఖుడు. తన ధన సంపాదన కోసం చేస్తున్నాను అనుకుంటున్నాడు. కానీ జరిగేది అక్కడ సేవే. ఒక ఉడ్చేవాడు మున్సిపాలిటీలో పని చేస్తున్నాడు. వాడు సంపాదన కోసం చేస్తున్నాను అనుకుని సిటీని క్లీన్‌గా ఉంచుతాడు. కానీ వాడు చేసేది ప్రజలకి సేవే. అలాగే మీరు చేసే ఏ పనులూ మారవు. కానీ అవి చేసేటప్పుడు భావన మారుతుంది అంతే. భార్యభర్తల సంబంధంలో మొత్తము శ్రీ సౌందర్యలహరిలోని మొదటి శ్లోకం నుంచి ఆ 100 శ్లోకాల కార్యక్రమాలు, ఆ 100 శ్లోకాలలో చెప్పినటువంటి సాధనలు హాయిగా చేసుకోవచ్చు. అదొక మానసిక స్థితి. అర్థం కావడం లేదు. అంచేత ఆ విద్య నేర్చుకోవడానికి కావలసిన యుద్ధ మనం చేయబోతున్నాము దుష్ప్రవృత్తులతో, దుర్భావనలతో. ఎక్కడ చేస్తారు? ఇక్కడే మీరు ఉన్న చోటలోనే చేస్తారు. అది ముందు అర్థం చేసుకోవాలి మీరు. అధ్యాత్మికతలోకి వచ్చిన తరువాత నేను సంసారాన్ని వదిలేసి వెళ్లిపోతాను అనే మాట కూడా రాకూడదు. నీవు ఉన్న పరిస్థితుల నుంచి పారిపోయి వెళ్లిపోయేవాడు అధ్యాత్మికతలో లేడు. ఎక్కడికో వెళ్లికాదు సేవ చేయవలసినది, మీరు ఎక్కడ ఉన్నారో అక్కడ సేవ చేయాలి, అది అర్థం చేసుకోండి. మార్పు ఎందులో రావాలి? దుష్భావనలు, దుష్ప్రవృత్తులు ఇంక ఉండవు ప్రపంచములో, దానికి తగిన వాతావరణము వచ్చేసినది అని మీరు నమ్మాలి. ఆ శ్రద్ధ మీకు రావాలి.

2వ పేజీ : జన్మజన్మాంతరాలలో కూడా నేను ఈ సాధన కొనసాగిస్తాను అనే దమ్ము ఉన్నవాళ్లే అధ్యాత్మిక జగత్తులోకి రావాలి. - అధ్యాత్మిక జీవితం అంటే ఏమిటో అర్థం చేసుకోండి. ఆధ్యాత్మిక జీవనం అనేది ఒక కంటిన్యుయస్ చేతనత్వము. ఈ జన్మలోనే అంతము అయ్యేది కాదు, జన్మజన్మాంతరాలకి అది కొనసాగుతూనే ఉంటుంది. అంచేత మీరు ఇప్పుడు చేస్తున్నటువంటి సాధనలు, ఈ జన్మలోనే కాదు అన్ని జన్మలలోనూ కొనసాగిస్తారు. ఇప్పుడు మీరు ఎందుకు ఫలానా చోటే పుట్టారు? మీరు చేయవలసిన సాధనలు ఏమిటో ఒక సంవత్సరం పాటు మీరు రోజుకి గంట సేపు గాయత్రి జపము చేసుకుంటూ, మనం చేసుకుంటున్న ప్రణాళిక ప్రకారం చేసుకుంటూ వెళ్లిపొతే ఖచ్చితంగా మీకు మీ జన్మజన్మల సంబంధం అర్థం అయిపోతుంది. నేను కిందట జన్మలో మహరాజుని కనుక నేను ఇప్పుడు అలానే ప్రవర్తిస్తాను అంటే ఇప్పుడు పిచ్చివాడు అంటారు. మీకు అంతా తెలుస్తుంది అంటే ఏమిటంటే, మీకు కిందటి జన్మలలో మీ పేరు ఫలానా అనేది తెలియదు, ఏ దేశంలో మీరు పుట్టారు అనేది మీకు తెలియదు, అక్కడ మీరు తెలుసుకున్న సంస్కారాలు మీకు అర్థం అవుతాయి. మీలో 5 ఎక్కం అందరికి వచ్చి ఉంటుంది. కానీ అది మీరు ఏ రోజు నేర్చుకున్నారో మీకు గుర్తుందా? అది ఎవరు మీకు నేర్పించారు అనేది కూడా ఇంపార్టెంటు కాదు కనుక అది కూడా గుర్తుండి ఉండదు. కానీ మీకు ఇప్పటికీ మీకు ఆ 5 ఎక్కం నేర్చుకున్నాను అని తెలుసు, అది మీకు వచ్చు. అలానే మీ స్మృతులలో జన్మజన్మాంతరాలలో ఏమున్నాయో అవి బయటకి వస్తాయి. మీ జన్మజన్మాంతర పాజిటివ్, నెగిటివ్ రెండూ బయటకి వస్తాయి. ఈ సాధన చేస్తున్నప్పుడు మీరు కొంచెం కామన్‌సెన్స్ ఉపయోగిస్తే ఆ సంస్కారాలు ఏ ఏరియా నుంచి వచ్చాయో కూడా మీకు అర్థం అవుతుంది. ఆ దుష్ప్రవృత్తులని మనం ప్రతీరోజు ఖండిస్తూ, ప్రతీరోజు మంచివి తీసుకుంటూ ఉంటాము. ఒక సంవత్సరం ఇలా చేస్తే, మీ జీవితం ఎంత స్పీడ్‌గా పరిగెడుతుందంటే, ప్రతీరోజు ఒక జన్మ జీవించారా అన్న ఫీలింగ్ మీకు వస్తుంది. కానీ దీక్ష తీసుకుని మీరు ఇంట్లికి వెళ్లి పడుకుంటే రాదు. ఈ దీక్షలో అనుకున్న కార్యక్రమాలు మీరు చేసుకుంటూ ఉంటే

వస్తుంది. దీని వల్ల పాతజన్మల సంస్కారాలు తెలియడమే కాక, రాబోయే జన్మలు మీవి ఎలా ఉంటాయో కూడా తెలుస్తుంది. దీనికి బేసిన్ అయినటువంటి మెనీమాన్షన్స్ అనే పుస్తకం మల్లాది గారు మేధా పుస్తకంలో తెలుగులో సీరియల్‌గా రాస్తున్నారు. నాకు అన్నీ తెలియాలండి కానీ నేను ఏం చదవను అంటే కుదరదు. ఒక ఇంజనీరు అవ్వడానికి ఎన్ని చదువుతున్నారు అలావే ఇక్కడ కూడా. చాలా మంది అథర్వవి చదవాలి. నేను చదవనండి, మీరు ఆశీర్వాదం ఇవ్వండి, అయిపోతాను అంటే కుదరదు. అలా అవతరణ సాధ్యం కాదు. మీరు చదవాల్సిందే. ఎడ్గర్‌కేసీ అనేటటువంటి ఒక మహనీయుడు చెప్పిన మాటల ఆధారంగా జినా సెర్మినారా అనేటటువంటి ఒక సైకాలజిస్ట్ డాక్టర్ రాసినటువంటి పుస్తకం మెనీమాన్షన్స్. మీరు కిందటి జన్మలలో ఏ విధమైన కర్మలు చేయడంవలన మీ ఈనాటి జీవితం ఉంటుంది అనేది సైంటిఫిక్‌గా రీసెర్చ్ చేసి రాసారు. ఈ మెనీమాన్షన్స్ పుస్తకం మీద ఆధారపడి ఒక నవల కూడా వచ్చింది మనకి. 'జయం' అనేది మల్లాది వెంకటకృష్ణమూర్తి రాసినటువంటిది. అది కూడా చదవండి.

ఇప్పటికీ మూడు పుస్తకాలు చెప్పాను నేను టెక్స్ట్‌బుక్కులలాగా చదవమది. గురువుగారి ఆత్మకథ, మాతాజీ జీవితచరిత్ర, మెనీమాన్షన్స్. కొద్ది రోజులలోనే ఒక వర్క్‌షాప్ పెట్టుకుందాము మెనీమాన్షన్స్ మీద. మొత్తం 7 రకాలైన కర్మలు ఉంటాయి మనకి. ఇక్కడ 7 అని ఎందుకు అన్నాము అంటే మీరు ఏ కార్యక్రమాలు చేసినా కూడా 7 చక్రాల మీద ఆధారపడి లేదా 7 చక్రాల పరిధిలోకి లోబడి చేస్తారు. ఆ వర్క్‌షాప్ తరువాత మీరు మీ జీవితాలని మార్చేసుకోవచ్చు. ఒక పిల్లవాడు చదవకపోతే ఎందుకు చదవడం లేదు అన్నది కూడా మీకు తెలుస్తుంది. ఎందుకు పుట్టారు మీరు అనేది కూడా అర్థం అవుతుంది. ఇదంతా సైన్స్. అతి గొప్పదైన విజ్ఞానము.

మందులతో తగ్గని జబ్బు రోగాలని కూడా కర్మసిద్ధాంతము మీద ఆధారపడి పోగొట్టుకోవచ్చు. అది ఎలా అనేది కూడా ఆ మెనీమాన్షన్స్ చదివితే అర్థం అవుతుంది. ఈ జన్మజన్మాంతర లింకు మనకి తెలియకపోవడం వల్ల గందరగోళం అంతా జరుగుతోంది మన జీవితాలలో. అసలు మనకి వచ్చేటటువంటి మన జీవితాలని ఒక విశేషమైన దిశలో తొయ్యడానికి చేసే ప్రయత్నమే తప్ప ఇంకొటి కాదు అనేది మనకి అర్థం అవడానికి కావలసిన విషయాలు అన్నీ కూడా ఆ పుస్తకంలో ఉన్నాయి.

పేజి నెం.10 : "యధాయధాహి ధర్మస్య గ్లానిర్భవతి భారతః అభ్యుద్ధానం అధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్" - " పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" - ఇది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. మీరు శ్వాస తీసుకునేటప్పుడు ఈ శ్లోకం గుర్తు ఉంటే ఈ శ్లోకము యొక్క ఫలితాలు మీ శరీరాలలో కనిపిస్తాయి.

యుద్ధం ఎక్కడో జరగదు మన శరీరంలోనే జరుగుతుంది. మన శరీరంలో టాక్సిన్స్ చేరిపోయి; వైరస్‌లు చేరిపోయి, రకరకాలైనటువంటి మనశరీరాన్ని ఉపయోగపడని, మన శరీరధర్మానికి అనుకూలమైనటువంటి పదార్థాలు మనలోకి వెళుతూ ఉంటాయి. మీ యొక్క శ్వాస నిరంతరము వాటితో యుద్ధం చేస్తుంది, ఆ పనికి రాని వాటిని తీసివేయడానికి. అది ఈ శ్లోకములో చెప్పబడి ఉన్నది. ఇది శ్వాసవిజ్ఞానము. సంభవామి యుగే యుగే - యుగము అంటే జంట. శ్వాస తీసుకుని, వదలడం జరిగినప్పుడల్లా (జంటక్రియలు) మన శరీరంలో ధర్మసంస్థాపన జరుగుతుంది అని మీరు గుర్తుంచుకోండి. అది మీ గమనంలో ఉండాలి నిరంతరము. మొత్తము ఆధ్యాత్మిక విద్య దృష్టికోణ విద్య. మీ దృష్టి దాని మీద పడితే చాలు అది సెట్ అయిపోతుంది.

పిల్లవాడు అల్లరి చేస్తూ ఉంటాడు. తల్లి దృష్టి తన మీద ఉంది అని అర్థం అవగానే అల్లరి చేయడం తగ్గుతుంది. అలాగే మీకు మీ శ్వాస మీద దృష్టి ఉంటే మీ శరీరములో ధర్మసంస్థాపన చాలా సులభంగా జరిగిపోతుంది. మనం శ్వాస మీద ఎవేర్‌నెస్ పోగొట్టుకున్నాము. అసలు "విశ్వాసము" అంటే ఏమిటో తెలుసా? విశ్వాసము అంటే "విశిష్టమైనటువంటి శ్వాస". మీ శ్వాస కరెక్ట్‌గా ఉంటే ఫలితాలు వచ్చేస్తాయి మీకు. దీన్నే "ప్రాణాయామవిద్య" అంటాము. ఈనాడు ఈ యాంగిల్లో ఎవడూ చెప్పడం లేదు. మీకు విశ్వాసం ఉండాలి ఆధ్యాత్మిక జగత్తులో అంటారు. ఏమిటి అక్కడ? మీరు కనుక విశిష్టమైన శ్వాస తీసుకుంటే ఆ ఫలితాలు వచ్చేస్తాయి అని అర్థం, గుడ్డినమ్మకం కాదు. మీకు శ్వాస ఎలా తీసుకోవాలో తెలియాలి. దానికి మీరు ఏం చేయనవసరం లేదు. సైన్స్ మొత్తం కూడా గమనించడమే. మీరేమి చేయరు కొత్తగా. జరుగుతున్న దానిని అబ్జర్వేషన్ చేస్తారు అంతే. గమనిస్తూ ఉండడమే. సైంటిస్టులు చేసేది గమనిస్తూ ఉండడమే. కావలసిన పరిస్థితులు ఏర్పరుస్తారు, ఏం జరుగుతుందో చూస్తారు అంతే. ఇక్కడ కావలసిన పరిస్థితులు రావడానికి, ఏర్పడడానికి ఏం చేస్తాము మనం?

"సమంకాయ శిరోగ్రీవం ధారయన్ అచలం స్థిరః సంప్రేక్షణాసికాగ్రంస్వం దిశశ్చా నవలోకయన్" - నిటారుగా కూర్చుని ఆ దిశ, ఈ దిశ వైపు వెళ్లకుండా శ్వాస మీద దృష్టి శ్వాసని గమనించండి. శ్వాసే మిమ్మల్ని తీసుకుని వెళుతుంది. అదే విశ్వాసము అంటే. అది మనం గురుపుగారి మాటల ద్వారా ఈ పేరాలో నేర్చుకుంటున్నాము.

"సృష్టి సంతులనాన్ని స్థిరముగా ఉంచు దివ్యసత్తా తను చేసిన ప్రతిజ్ఞానుసారముగా ప్రభాతకాల అరుణోదయ రూపాన ఉదయించుచున్నది మరియు దేవనిలో దేవత్వ అవతరణ పృథ్వీపై స్వర్గావతరణకు సమయం ఆసన్నమయినది."

-- ఎప్పుడైతే మీరు మీ శ్వాసను గమనించడం మొదలు పెడతారో మీ జీవితాలలో దేవత్వ అవతరణ ప్రారంభం అయిపోతుంది. అది చాలా సులభం. మీలో దైవత్వ అవతరణ జరుగుతూ ఉంటే మీ చుట్టుపక్కల దైవీ వాతావరణం ఏర్పడుతుంది. స్వర్గం ఏర్పడుతుంది. ఇలా చాలా మంది ఈ కార్యక్రమం చేసుకుంటూ ఉంటే పృథ్వీపై స్వర్గావతరణ జరుగుతుంది. కానీ ప్రతిరోజు చేసుకోవాలి. రోజుకి ఒక గంట సేపు చేసే గాయత్రి మంత్రమే ఇదంతా ఇస్తుంది మీకు. అది చేస్తున్నప్పుడు ఈ ఓరియంటేషన్, ఈ భావపరంపర మీలో నడవాలి అంతే.

మాతాజీ ఆత్మకథలో ఆహారం మీ మనస్సుని ఎలా మార్చేస్తుందో చెప్పిందావిడ. అది చదవండి. ప్రసాద రూపంలో వారం రోజులుగా

కుళ్ళిపోయి ఉన్న కుక్క మాంసాన్ని తినమంటాడు వీరబ్రహ్మంగారు. మిగితా శిష్యులు ఎవరూ ముందుకు రారు. కానీ ఒక శిష్యుడు తింటాడు. ఆ మాంసం తక్షణమే పంచభక్ష్యపరమాన్నం లాగా మారిపోతుంది. అంచేత ఆహారం కాదు ముఖ్యం. ఆహారం ఏ భావనతో తింటున్నారు అనేది ముఖ్యం. అంచేత ఆహారం తినేటప్పుడు కొన్ని శ్లోకాలు చదువుకుని, కొన్ని యంత్రాలు వేసుకుని తినమని నేను చెప్పాను. అలా చేసుకుని తినండి మీరు. ఈనాడు కేవలం గ్లాసు చుట్టూ నీళ్ళు తిప్పి తినడం అనే కర్మకాండ మాత్రమే మిగిలింది. వెనకాతల ఉండాల్సిన భావాలు, మానసిక స్థితులు పోయాయి. ప్రతిరోజు ఆ రోజుకి సంబంధించినటువంటి గ్రహానికి సంబంధించిన యంత్రం ఉంది. అది ఆహారం వడ్డించుకునే ముందు మీ పళ్లెములో నీటితో గీసుకుని వడ్డించుకోవాలి. అప్పుడు ఆ భోజనాన్ని భగవత్ స్వరూపమైన ప్రసాదముగా స్వీకరించాలి (తినాలి). తిన్న తరువాత ఆ ఆహారాన్ని వజ్రాసనంలో కూర్చుని ప్రపంచములో ఉన్నటువంటి సమస్త మానవజాతికి, ప్రాణికోటికి, అకలిగొన్న ప్రాణులకి ఇచ్చేస్తున్నాను అనే భావన చేసుకోవాలి. అంతకంటే ముందు మొదటి ముద్దని పంచభూతముల కోసమని లేచి బయట పెట్టి రావాలి. అలా చేసుకుంటూ శ్వాసని గమనించుకుంటూ ఉండాలి నిరంతరము.

మీరు శ్వాస తీసుకునే ప్రతిసారి కూడా మీలో ఆ భగవంతుడు ప్రవేశిస్తున్నాడు. ప్రవేశించి నీలో ఉన్న చెడుతో నిరంతరము యుద్ధం చేస్తున్నాడు. మీరు ఏ 80 ఏళ్లో హాయిగా బతికేస్తారు. కానీ అప్పటికీ మీ శరీరం యుద్ధం వల్ల కృశించి పోవడం వల్ల అయన మళ్ళీ రాకుండా వెళ్ళిపోతాడు. అంచేత మీ శ్వాసే భగవత్స్వరూపం. అంచేత భగవంతుడి గురించి ఎక్కడో వెతకవద్దు, మీ శ్వాసలో వెతకండి.

పేజి నెం.11 : ""యదా యదాహి ధర్మస్య" అనే ఈ ప్రతిజ్ఞ పూర్తి చేయుటకు సూర్యభగవానుడు జనజాగృతికి, నవనిర్మాణమునకు కావలసిన ప్రఖర కిరణములతో పాటు ఉదయించుచున్నాడు.

-- సూర్యుడు మనలోని చెడిపోయిన కణాలని తీసివేయడానికే వస్తున్నాడు, కానీ ఆ సూర్యుడిని ఒక్కసారి కూడా మనం చూడం. అదీ దౌర్భాగ్యం మనది. కృతజ్ఞత చూపించాల్సింది పోయి అసలు అతని ఉనికినే మనం గుర్తించము.

"ఇటువంటి యుగసంధి కాలము ఎప్పుడు వచ్చినా విశిష్ట ఆత్మలు ఉదాహరణకి ఈ వీడ్కోలు సందేశములో ఏకకృతమై చేయబడిన మీలాంటి వారు విశిష్ట కర్తవ్యములను నిర్వర్తించారు."

-- మీ కుటుంబ భాధ్యతలు, సమాజ బాధ్యతలే కాకుండా ఈ బాధ్యత కూడా మీ మీద ఉంది. ఏమిటా బాధ్యత? ముందు మీలో ఆ దైవత్వ అవతరణ చేసుకోవడం, అలా మీలో అవతరించబడిన దైవత్వానికి అనుగుణ్యముగా జీవించడం అనే బాధ్యత. ప్రతీ శ్వాసతో ఆ గాయత్రి మంత్ర తరంగాలు మీలోకి వెళుతూ ఉంటాయి. గాయత్రి మంత్రము మీరు చేస్తున్నప్పుడు, మీ శరీరంలో ఉన్న ముఖ్యమైన 24 సెంటర్లు ఆ సూర్యుడితో లింక్అప్ అవుతాయి. ఆ శక్తిని మీరు గ్రహించి, మీరుకూడా ఇంకొక సూర్యుడి వలే ఇతరులకి అంటచేయగలుగుతారు. అదీ """యధాయధాహి ధర్మస్య గ్లానిర్భవతి భారతః అభ్యుద్ధానం అధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్" - "పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" - నీ అంతట నీవే మళ్ళీ మళ్ళీ పుడుతున్నావు. మామూలు వ్యక్తిగా ఉన్న నువ్వు ఒక అద్భుతమైనటువంటి సూర్యుడిగా, ఒక అద్భుతమైనటువంటి తేజ సంపన్నుడిగా వృద్ధి పొందుతాయి.

పేజి నెం.13 : "ఈ మహాపరివర్తనకు అగ్రదూత వలే మేము రావలసి వచ్చినది. మా 24 సంవత్సరముల తపశ్చర్య వెలుగులో ఒక్కడక్కడ పడి ఉన్న ముత్యములను, మణులను వెతికి, ఒక మాల రూపములో గుచ్చితిమి. నేటి వరకూ మా జీవితమునకు ఇదే ప్రముఖమైనటువంటి ఆశయము."

-- ఈ రోజు ఇక్కడ సమావేశమైన మనము కూడా ఆ జాతికి సంబంధించిన వాళ్లమే. లేకపోతే ఇక్కడకి రాము. మీరు ఒకటి గుర్తుంచుకోండి జీవితములో. నథింగ్ ఈజ్ యాక్సిడెంటల్. అసలు యాక్సిడెంట్స్ (అనుకోకుండా జరిగేవి) ప్రకృతిలో లేవు. ప్రమాదకరంగా, మేము అనుకోలేదండి అది అలా జరిగిపోయింది అంటూ ఉంటారు, కానీ అలా కాదు ప్రతీదీ ఒక విశేషమైన కార్యకారణ సంబంధంతో జరుగుతూ ఉంటుంది. కాజ్ అండ్ ఎఫెక్ట్ని మనం తప్పించుకోలేము. అంచేత ఇక్కడ మీరు కూర్చున్నారు అంటే ఎప్పుడో, ఎక్కడో ఆ అద్భుతమైన వ్యక్తి (పండిత శ్రీరామశర్మ అచార్య) యొక్క ప్రేరణ, శక్తితో మీకు పరిచయం ఉంది.

నేను ఒక వ్యక్తి శరీరం గురించి మాట్లాడడం లేదు. అధ్యాత్మికతలో ఒక పెద్ద తప్పు ఏమిటంటే వ్యక్తి పూజ అనేది వచ్చేసింది. నేను అయన భ

భౌతిక శరీరం గురించి చెప్పడం లేదు. ఆ ప్రేరణ గురించి మాట్లాడుతున్నాను. ఆ ప్రేరణ అక్కడ నుంచి వచ్చింది కనుక మనం ఆనందముగా ఆయన చెప్పిన విధానంలో వెళుతున్నాము. ఐన్స్టీన్, డాల్టన్... . మొదలైన వాళ్లు ఎలా ఉన్నారు, వాళ్లు చాలా గొప్పవారు అని అనడం లేదు మనం, కానీ వాళ్లు చెప్పిన సిద్ధాంతం గొప్పది అని చెప్పి డాల్టన్ సిద్ధాంతం, ఐన్స్టీన్ లా అని, న్యూటన్ లా అని చదువుకుంటాము మనం. ఆ సిద్ధాంతాలు గొప్పవి కనుక చదువుతున్నాము. అది అర్థం చేసుకోండి. గురుదేవులు అయిన పూజ్య పండిత శ్రీరామశర్మఅచార్య అనే ఆయన కూడా ఎందుకు వచ్చాడు అంటే ఆయన కూడా గురుపరంపరలో భాగంగా, చెయిన్లో బాగంగా వచ్చాడు. ఎంతో మంది గురువుల కాజ్ అండ్ ఎఫెక్ట్లో భాగంగా అయన వచ్చాడు. అనేక మంది గురువులు ప్రణాళికని ముందుకు తోసుకుంటూ, తోసుకుంటూ రావడం వల్ల, ఈ శరీరంలోకి వచ్చేసరికల్లా వాటన్నింటినీ ఒక చోట చేర్చుకుని, కూలంకషంగా చెప్పడానికి తగిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అందుకనే

"ఈ మహా ప్రణాళికకి అగ్రదూత వలే మేము రావలసి వచ్చినది. మా 24 సంవత్సరముల తపస్సు వెలుగులో అక్కడక్కడ పడి ఉన్న ముత్యములను, మణులను ఏరి ఒక మాల రూపములో గుచ్చితిమి. నేటి వరకూ మా జీవితమునకు ప్రముఖమైన ఆశయము" అని

చెప్పాడు గురువుగారు. ఇక్కడ 24 అనే సంఖ్య చాలా ముఖ్యమైనది. ఈ దీక్ష ద్వారా ఆ గురువుగారి కార్యక్రమవిధానాన్నే మీరు కూడా ఫాలో అవబోతున్నారు.

ఆయనేం చేసాడు? ప్రతీ సంవత్సరము 24 లక్షల గాయత్రి మంత్రజపము చొప్పున 24 సంవత్సరాల పాటు చేసాడు. అంటే రోజుకి 8 గంటల పాటు ఆయన గాయత్రి మంత్రజపము చేసాడు. అలాగా బ్రేక్‌లేకుండా 24 సంవత్సరాలు చేసాడు ఆయన. అలా చేస్తూ ఆయన స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నాడు, అప్పటి కాంగ్రెస్ నేతల ఇళ్లలో బట్టలూ అవీ ఉతికేవాడు, వాళ్లకి వంట చేసి పెట్టేవాడు, ఇవంతా చేస్తూ సైనిక్ అనే పత్రికకి ఎడిటర్‌గా ఉండేవాడు, అన్నింటికీ మించి కాంగ్రెస్ వారికి రహస్య సందేశాలు అందించడం వల్ల చాలా సార్లు తెల్లవారి చేతిలో చావుదెబ్బలు తిన్నాడు, జైళ్లకి వెళ్లాడు. ఇన్ని చేస్తూ కూడా ఆయన రోజుకి నియమం తప్పకుండా 24 సంవత్సరాల పాటు 8 గంటల సేపు గాయత్రి మంత్రజపము చేసేవాడు. ఇవంతా ఎందుకు చెప్తున్నాను అంటే, ఈనాడు ఒక గంట సేపు గాయత్రి మంత్రజపము చేయడానికి సమయం లేదంటున్నారు కదా మీరు. ఆయన ఇవంతా చేస్తూ జపం చేసుకోగలిగాడు. ఇదే కాకుండా పుస్తకాలు కూడా చదివాడు. బొంబాయి యూనివర్సిటీ, కలకత్తా, మద్రాస్, ఢిల్లీ లైబ్రేరీలో ఉన్న ప్రతీ పుస్తకమూ చదివానన్నాడు ఆయన. ఆయనకి ఒకే ఒక బ్యాడ్‌హ్యాబిట్ ఉందన్నాడు, పుస్తకాలు చదివే అలవాటు. ఇంకా ఆయనలో ఉన్న ఒక విశ్లేషత ఏమిటంటే ఇదంతా చేస్తూ కేవలం ఒక గుప్పెడు బార్లీ గింజలు ఆవుకి పెట్టి, ఆ ఆవు పేడలో అరగకుండా బయట పడినటువంటి ఆ బార్లీ గింజలని కడుక్కుని దాన్ని ఎండబెట్టుకుని, పిండి చేసుకుని దానితో రొట్టెలు చేసుకుని తినేవాడు ఆయన. అలాగా ఆయన 24 సంవత్సరాలు చేసాడు. దీన్ని గోసంస్కారిత ఆహారం అంటాము.

ఒక రోజు ఉపవాసం ఉండి ద్రవాహారం తీసుకుని ఉండండి అంటే ఎన్ని వేషాలు వేస్తాయో మన శరీరాలు. తపశ్చర్యల గురించి నేను చెప్పాను కదా. దీన్ని కర్షణ తపస్సు అంటాము. తనని తాను నియంత్రించుకోవడం. మరి ఆయన బాగానే బతికాడు. 3,600 కంటే పైగా పుస్తకాలు రాసాడు. ఇంత అద్భుతమైనటువంటి సంస్థను (గాయత్రి పరివార్, శాంతికుంజ్, హరిద్వార్) స్థాపించాడు. ఇదంతా కూడా ఆయన రోజుకి 8 గంటల జపం చేసుకుంటూనే చేసాడు. ఆయన శరీరం వదిలేసే రోజు కూడా చేసాడు ఆయన ఆ 8 గంటల జపం. జూన్ 2, 1990 అర్ధరాత్రి లేచి కూర్చుని ఇంక నేను శరీరం వదిలేసే సమయం ఆసన్నమయ్యింది అని 8గంటల జపము పూర్తి చేసుకుని, నాది ఈ రోజు జపం పూర్తి అయిపోయింది అని చెప్పి 8 గంటల 2 నిమిషాలకి శరీరం వదిలేశాడు. ఎందుకి ఇదంతా చెప్తున్నాను అంటే అంత కంట్రోల్ రావాలి మన జీవితాల మీద మనకి. ఆ నియంత్రణ ఫలాన్ని తెచ్చుకోవడానికి మీరు అంత కష్టము పడక్కరలేదు. తండ్రి కష్టపడి డబ్బు సంపాదిస్తే మీరు మళ్లీ అంత కష్టపడి సంపాదించనవసరం లేదు. ఉన్నది వృధా చేయకుండా కాపాడుకోగలిగితే చాలు, ఉపయోగించుకోగలిగితే చాలు, సన్మార్గంలో పెడితే ఆనందిస్తాడు.

అంచేత మిమ్మల్ని ఇంత కష్టపడి సాధనలు చేయమనడం లేదు నేను. రోజుకి ఒక 8 మాలలు గాయత్రి చేస్తే నెలకి 24 వేలు అంటే ఒక గాయత్రి అనుష్ఠానము అయిపోతుంది, అది చాలు. ఆ మాత్రమూ చేస్తే చాలు ఇంత అద్భుతమైన గాయత్రి సాధకుడితో మీరు లింక్ అప్ అయిపోతారు. ఆ 24 కోట్ల గాయత్రి మంత్రజపానికి మీరు వారసులు అయిపోతారు. మీకు తెలుస్తుంది అది మీరు ఇది చేస్తుంటే.

మేము గాయత్రి చేయడం మొదలు పెట్టామండి, అప్పటి నుండి కష్టాలు వచ్చాయండి అంటే నేనేం చేయలేను.

తరువాత పేరాగ్రాఫ్ (గురువుగారి మాటలు): "ఈ మహాపరివర్తనకు అగ్రదూతవలె మేము రావలసి వచ్చినది. మీరు మీ ఆత్మ విస్మృతి వలన మిమ్మల్ని మీరు గుర్తించలేకుండా ఉన్నారు."

-- ప్రతీ గురువూ ఇది చెప్తూనే వచ్చాడు. ఎన్ని రకాలుగా వాళ్లు మనల్ని నిద్ర లేపదల్చుకున్నా లేవడంలేదు. నీవు ఆత్మవి, నీలో ఈ శక్తి అంతా ఉంది, నువ్వు చేయవలసిన పనులు చాలా ఉన్నాయి. ఈ కృష్ణుడు, రాముడు వాళ్లు ఎంత గొప్ప పనులు చేసారో అవంతా మీరు కూడా చేయగలరు అని చెప్తూనే ఉంటారు. అంతా విని నేను ఫలానా కదా, నాకీ సమస్యలు ఉన్నాయి కదా అంటారు. లేవు ఆ సమస్యలు మీకు, మీరు వాటిని దాటి రావాలి. నువ్వు నమ్మాలి అంతే. దీనికి మన భారతీయ ఆధ్యాత్మికత ఉపనిషత్ తంత్రములో ఒక కథ వస్తుంది. ఆ కథ అందరికి తెలుసు. కానీ ఆ కథ ఆ చదివే వాడికి సంబంధించినదే అని వాడికి తెలియదు, అదే తమాషా. ఒక సింహం ఒక విచిత్రమైనటువంటి పరిస్థితులలో ఒక గొర్రెల మందలో ఇంకో చిన్న సింహానికి జన్మ నిచ్చింది. ఆ గొర్రెలకాపరి మిగితా గొర్రెలతో కలిపి దాన్ని కూడా పెంచాడు. ఇంక ఆ చిన్న సింహం పడే బాధ ఒకటి కాదు. ఇవన్నీ ఎంత అందముగా ఉన్నాయి, నాకీ జూలు ఏమిటో అసహ్యంగా ఉంది, నా గొంతు ఎంత అసహ్యంగా గాండ్రిస్తోంది అని అనుకుంటూ బాధ పడుతూ ఉండేది. అది సింహం పిల్ల, కానీ గొర్రెలతో పోల్చుకుని ఏడుస్తోంది వెధవ జీవితమని. ఒక సారి ఒక సింహం చూసింది దీన్ని ఈ గుంపులో ఉన్నప్పుడు. దానికి చాలా ఆశ్చర్యం వేసింది. ఆ పెద్ద సింహం గాండ్రించి, ఎగిరింది గుంపు మీదకి. ఈ చిన్న సింహం పిల్ల కూడా అమ్మో సింహం వచ్చింది అని పారిపోతోంది పిరికిగా. గురువులు వచ్చారు అంటే మనం పారిపోయినట్లే పారిపోతోంది. గురువుల జోలికి మన పిల్లలని వెళ్లనివ్వనట్టుగా, వెళ్లకండి వాళ్ల దగ్గరకి పాడయిపోతారు. మీరు కూడా పాడయిపోయారు. ఆధ్యాత్మిక జగత్తులోకి మన పిల్లలని వెళ్లనివ్వము మనం, కానీ ఆ గురువుల దగ్గరకి మాత్రం మీ కోరికలు తీర్చుకోవడానికి వెళ్లడానికి రెడీ. మీ పిల్లవాడు మాత్రం అంత గొప్పవాడు అవకూడదు. మీ మానసిక స్థితి చెప్తున్నాను నేను.

సరే ఆ పెద్ద సింహం, ఈ పారిపోతున్న చిన్న సింహం పిల్లని పట్టుకుంది. ఎందుకు భయపడతావు, నేను నువ్వు ఒకలాంటి వాళమే కదా అంది. ఆ పిల సింహం నమ్మడం లేదు. సరే ఒక పెద సరసు దగరకి వెళి చూపించింది. ఈ రెండింటికీ తేడా ఏం లేదు అని

కూడా సింహం లాగానే ఉంది. సింహానికి ఉండవలసినవన్నీ ఈ చిన్న పిల్లలో కూడా ఉన్నాయి. ఇప్పుడు అది సింహంగా మారిపోవడానికి ఏ సాధనలు చేయాలో మీరు చెప్పండి నాకు. మీరు ఆత్మగా మారడానికి ఏం సాధనలు చేయాలి? అది అర్థం అయిపోతే ఈ క్షణం నుండి మీ జీవితాలు మారిపోతాయి. కానీ ఆత్మవిస్మృతి వల్ల మాకు ఫలానా బాధలు ఉన్నాయండి అంటూ ఉంటాము. మా పిల్లలు సెటిల్ అయ్యాక నేను మారతానండి అని అన్నావంటే నీకు గురువులు చెప్పింది అసలు అర్థం కాలేదన్నమాట. నువ్వు ఆత్మవే అని తెలిసాక నేను ఇప్పుడే ఒప్పుకోనండి, తరువాత ఒప్పుకుంటాను అంటే ఎవడేం చేస్తాడు.

గురువుగారి మాటలు: "ఈ యుగనిర్మాణ సంఘటనలో గుచ్చబడిన మాలలో పరిజనులందరూ కూడా అంగద, హనుమంతాదుల వలె రామదూతలే కానీ సామాన్య బాల్లురు కారు."

-- ఇది కేవలం కొద్ది మందికి మాత్రమే చెప్పబడినది కాదు, మీకందరికి కూడా వర్తిస్తుంది ఇది మీరు నమ్మగలిగితే. అందుకే ఆధ్యాత్మిక జగత్తులో కావలసినది విశ్వాసము, నమ్మకము. ఆ స్థితిలోకి వెళ్లిన ఒక అద్భుతమైన వ్యక్తి గ్యారెంటీ ఇస్తున్నప్పుడు ఎందుకు ఇలాగ మామూలు జీవితాలను జీవించాలి? లేదు నేను మారతాను అనే భావన తెచ్చుకోండి.

పేజి 14 - 2వ పేరాగ్రాఫ్ చూడండి. "సమయము అనన్యమయినది. ఎన్నటికీ తీరని కుటుంబ సమస్యలను ఒక పక్కన పెట్టి ఈశ్వరీయ ప్రయోజనము కొరకు పెంచుతున్న ఈ యుగము యొక్క పిలుపును అందుకుని పని పూర్తి చేయుటకు సిద్ధపడవలెను."

-- ఈ మాటలు వినగానే అందరికి ఎక్కడికో వెళ్లిపోయి పని చేయాలి కాబోలు అనిపిస్తుంది. మళ్లీ మళ్లీ చెప్తున్నాను, మీరు దేన్నీ వదిలి ఎక్కడికీ వెళ్లనవసరం లేదు. మీరు ఎక్కడ ఉన్నారో అక్కడ జ్యోతిగా మారిపోండి చాలు. ఆ వెలుతురు చీకటిని పోగొడుతుంది. మీరు ఆ మానసిక స్థితి తెచ్చుకుని ఆ ధైర్యంతో జీవించడం నేర్చుకోండి. నేను ఆత్మని అనే ధైర్యంతో మీరు నుంచుంటే మీరు ఎక్కడున్నా అక్కడే మీకు భగవంతుడి నుండి ఇవ్వబడిన కార్యక్రమాలు, ఒక కుటుంబములో జీవిస్తున్నారు అంటే, ఒక కుటుంబము యొక్క బాధ్యత మీ నెత్తి మీద ఉన్నది అంటే అది వదిలేసి పారిపోయి రమ్మని కాదు, అక్కడే ఉండి చేయగలిగినది చేయండి, జరుగుతున్నది చూస్తూ, దాని గురించి బాధ పడటం మానేయండి. ఇది ఇలాగే జరగాలి, ఇలా జరిగితే బాగుంటుంది అనుకుని జరగకపోతే బాధపడకండి. అలా జరగడానికి ప్రయత్నించండి, జరిగితే ఓకే, జరగకపోయినా ఓకే అనుకోండి.

పేజి 15 : "దీని కొరకే మీ అందరిని ఇక్కడికి రప్పించి మా సందేశమును అందించుచుంటిమి. మా పరిజనులందరూ హుందా కలిగిన పాత్రధారులుగా తమ పాత్రను పోషించాలి."

-- హుందాగా ఉండండి. పరిస్థితులకు భయపడుతూ కాదు. పరిస్థితులు గందరగోళంగా ఉన్నాయి, రేపు ఏమవుతుందో అనే భయం మీకు ఉండవలసిన పని లేదు. ఆ నమ్మకం ఉండాలి. "అనన్యాశ్చింతయంతో మాం యే జనా పర్యుపాసతే తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్" - అనేటటువంటి ఆ ప్రతిజ్ఞ మామూలు వ్యక్తి ఇచ్చినటువంటి ప్రతిజ్ఞ కాదు. సాక్షాత్తూ విశ్వరూపజగద్గురువు, సర్వాంతర్యామి అయినటువంటి, సర్వసమర్థుడైనటువంటి, సర్వవ్యాపకుడైనటువంటి ఒక చేతనత్వము ఇచ్చినటువంటి ప్రతిజ్ఞ. అది మిమ్మల్ని వదిలేస్తుందని ఎందుకు అనుకుంటున్నారు. మీకు కష్టాలు వచ్చినా, అనుకోని పరిస్థితులు వచ్చినా దానికి ఏదో పరమార్థం ఉందని అనుకోండి, తప్ప అవి కష్టాలు అని అనుకోకండి. ఎప్పుడైతే మీకు ఈ మానసిక స్థితి వచ్చేస్తుందో, ఇంక మీకు ఆ కష్టాలుండవు. కష్టాలు ఇది నేర్పడానికే వచ్చేది మీకు. సబ్జెక్ట్ నేర్చుకుంటున్నప్పుడు మీకు పరీక్షలు ఉంటాయి. అదే సబ్జెక్ట్ మీకు వచ్చేసిన తరువాత మీకు పరీక్షలు పెట్టబడవు. ఒకవేళ పరీక్ష పెట్టబడితే పాస్ అయిపోతారు.

పేజి 35 : "మా పరిజనులకు మా వ్యక్తిత్వము, అస్తిత్వము నిరంతరము పక్కనే ఉన్నట్లుగా గాఢానుభూతిలో ఉంటుంది."

-- ఆ గ్యారెంటీని మీరు అర్థం చేసుకోండి. మీరు ఈ లైనులో అడుగుపెట్టిన మరుక్షణం నుంచి ఈ అనుభవంమీకు కలుగుతుంది. కానీ మీ భావ తీవ్రతను బట్టి, మీ ప్రయత్నం బట్టి ఫలితం ఉంటుంది. ఒకే లెక్చరర్ దగ్గర పాఠం విన్న ఒక స్టూడెంట్‌కి గోల్డ్‌మెడల్ వస్తుంది, ఒకరికి ఫస్ట్ క్లాస్ వస్తుంది, ఇంకొకడు ఫెయిల్ అవుతాడు. ఇక్కడ లెక్చరర్ పాత్ర అతి స్వల్పం. లెక్చరర్ విషయం చెప్పేసాడు మీకు, ఇంక మీరు గోల్డ్‌మెడల్ తెచ్చుకుంటారా, ఫస్ట్‌క్లాస్ తెచ్చుకుంటారా? అనేది మీ మీద ఆధారపడి ఉంటుంది. మీ ప్రయత్నం మీద ఆధారపడి ఉంటుంది. కానీ నేను మాత్రము మీకు ఫస్ట్ క్లాస్‌కంటే తక్కువ వస్తుంది అని అనుకోవడంలేదు. రానివ్వను కూడా. మీ వెంటపడి, మీరేం చేస్తున్నారో అడుగుతూనే ఉంటాను. మీరు పారిపోతే తప్ప లేకపోతే నేను చెప్పినవి చేసుకుంటూ ఉంటే గ్యారెంటీగా ఫస్ట్‌క్లాస్ వస్తుంది మినిమమ్.

నేను చెప్పిన పుస్తకాలు కూడా చదవండి. మీ జీవితాలు ఖచ్చితంగా మారిపోతాయి. అది ఎలాగా అనేది మీరు చూసుకోండి. ఒక సంవత్సరం తరువాత మీరే ఊహించలేరు మీ చేతనత్వము ఎంత గొప్పగా మారుతుందో. నాకంటే గొప్ప వాళ్లు అయిపోవచ్చు మీరు. వెరీ సీరియస్. మా ఇంట్లో వాళ్లు వద్దన్నారు అని అనవద్దు. వాళ్లు వద్దన్నా మనం సినిమాకి వెళ్లడం మానుతున్నామా? ఎలాగోలా వీలుచేసుకుని వెళ్లడంలేదా, వాళ్లు వద్దన్నవి మనం చాలానే చేస్తాము కదా, అలానే ఇవి కూడా చేసుకోండి. వారానికి ఒకసారి ఎక్కడోక్కడ కలుసుకుని ఈ పుస్తకాలు చదువుకోండి. ఈ పీడ్కోలు సందేశాన్ని అప్పుడప్పుడు చదువుకుంటూ ఉండండి. చాలా వేడి ఇస్తుంది అది.

"మా ఈ జన్మ ఒక అగ్రదూత యొక్క భూమిక నిర్వహించడానికి ఇవ్వబడినది. ఇప్పటి వరకూ బొమ్మలని తయారు చేసి నిలబెట్టితిమి. ఇక నాటి యందు ప్రాణశక్తిని నింపెదము. ఈనాడు ఎందుకూ కొరగాని వారు త్వరలో మహామానవులుగా మారెదరు. మేము చేయనున్న తపస్సుకు ప్రధాన కారణము ఈ ప్రయోజనాన్ని పూర్తి చేయుట కొరకే."

నాకు దీక్ష, ప్రేరణ, వేడి పండిత శ్రీరామశర్మ ఆచార్య గారు కొన్ని ఏళ్ల క్రింద ఇచ్చారు. ఆదే వేడిని, ప్రేరణని నేను మీకు కూడా అందచేస్తున్నాను. అది అలా కొనసాగుతూనే ఉంటుంది. రేపు మీరు ఇదే వేడిని, ప్రేరణని ఇంకొకళ్లకి అందచేస్తారు. గురుపరంర అలా కొనసాగుతూనే ఉంటుంది. న్యూటన్స్ లాన్ ఆయనతోనే ఆగిపోలేదు. ప్రపంచము ఉన్నంతవరకూ కొనసాగుతూనే ఉంటుంది. ఇది ఎక్కడా ఆగదు. అలాగే ఈ అధ్యాత్మిక నియమాలు కూడా ప్రపంచము ఉన్నంతకాలం కనసాగుతూనే ఉంటాయి.

(గురుదేవుల పీడ్కోలు సందేశము కాపీలో పేజి 37 చూడండి.) ఇప్పటి వరకూ బొమ్మలని తయారు చేసుకుని నిలబెట్టుకుని ఇంక వాటి యందు ప్రాణశక్తి నింపెదము. -- మనం క్లియర్‌గా ఉంటే చాలు. దింపవలసిన బాధ్యత ఆయనది. ఆఫ్రికాలో ఒక చిన్న పిల్లల స్కూలు ఉంది. దానిలోని మాస్టరుకి ఎందుకో ఒక ప్రశ్న అడగాలి అనిపించింది. పిల్లలూ ఒక పెద్ద పులి మీ ముందుకు వస్తే మీరు ఏం చేస్తారు? అని అడిగాడు. ఎవరూ చాలా సేపటికి వరకూ జవాబు చెప్పలేదు. ఇంతలో ఒక చిన్నపిల్లవాడు చేయి ఎత్తాడు, నేను చెప్తాను సార్ అని. మనం చేసేది ఏముంది సార్, చేసేది ఏదో అదే చేస్తుంది. అంచేత మీరు చేసేది ఏమీ లేదు. ఆ ప్రాణశక్తి నింపేదేదో ఆ గురు చేతనత్వము నింపుతుంది. "అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం యత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవే నమః" - ఆ గురు శక్తి ఎప్పుడూ ఒక్కటే. శ్రీరామశర్మ ఆచార్య కాదు, అఖండముగా సృష్టి అది నుండి సృష్టి అంతము అయ్యే వరకూ ఉండే ఆ చేతనత్వము ఒక్కటే. సూర్యుడి ద్వారా వచ్చేటటువంటి ఆ చేతనత్వము, పొద్దున ఉండేటటువంటి ఆ చేతనత్వముని బ్రహ్మ అంటాము, మధ్యాహ్న సూర్యుడిని విష్ణువు అంటాము. సాయంత్రం అస్తమించే సూర్యుడిని శివుడు అంటాము. రాత్రి మనం నిద్రలో లయం అయిపోతాము కదా. అంచేత ఆ సూర్య చేతనత్వము ప్రాణశక్తిని మనలో నింపుతుంది. అందుకే మనం బతికి ఉన్నాము, అంచేత ఇది అర్థం చేసుకోండి. మన సాధనల వల్ల మనకేదో వచ్చేస్తోంది అనుకోకండి. చేసేది ఏదో ఆ సూర్యుడే చేస్తాడు. ఆయన నింపుతాడు. ఆయన ప్రతిజ్ఞ చేసాడు కనుక, ఆయన చెప్పినట్టు మీరు చేస్తే సులభంగా ప్రాణశక్తి నిండిపోతుంది.

(తరువాత పేరాగ్రాఫ్ చూడండి). సమర్థ గురు రామదాస్ తన తపస్సులోని కొంత భాగాన్ని ఇచ్చి శివాజీ మహారాజ్ చేత పని చేయించెను. రామకృష్ణ పరమహంస నుండి కొంత శక్తిని పొంది వివేకానంద పని చేసెను. చాణుక్యుని అనుగ్రహముతో చంద్రగుప్తుడు కొంత పని చేసెను. ప్రతీ వారు స్వయముగా సాధన చేయవలసిన అవసరము లేదు. -- గొప్ప గొప్ప సాధనలు చేసేయాలి. మేము కూడా గురువుగారి లాగే రోజుకి 8 గంటలు గాయత్రి మంత్రజపము చేసేస్తాను అని అనవద్దు మీరు. ఆ అవసరం లేదు. చేస్తే మీరు సమయం వృధా చేసుకుంటున్నట్టే. నేను చెప్పినటువంటి నియమాలన్నీ కూడా ఆయన చెప్పిన నియమాలే. వాటిలో రోజుకి ఒక గంట మీరు గాయత్రి మంత్ర జపము చేస్తే చాలు. కంటిన్యుయస్‌గా, అనవరతంగా చేయాలి అంతే.

5 క్రియలు చేయాల్సి వస్తుంది మీరు దానికి. పుస్తకంలో ఇచ్చాను చూసి నేర్చుకోండి. ఆచమనం, అభివందన, ప్రాణాయామము లాంటివి. ఈ 5 చేసి కూచున్న తరువాత అనవరతంగా గాయత్రి మంత్రజపము చేసుకోండి. మీరు దానిలో లీనం అయిపోండి. పెదవులు, నాలుక కదులుతాయి, కానీ శబ్దము బయటకి రాకుండా చేసుకుంటే దాన్ని ఉపాంశు జపము అంటాము. ఎవరయినా చేసుకోవచ్చు ఇలా. దీనికి దీక్షతో పని లేదు. ఫలితాలు ఖచ్ఛితంగా వస్తాయి. మళ్లా మేము దీక్ష తీసుకోలేదు కనుక చేయము అనే పిచ్చి భ్రమలో పడకండి.

తరువాతి పేరాగ్రాఫ్ చూడండి. ప్రతీవారు కఠినమైన తపస్సుకు గల శారీరక, మానసిక నియమాలను అనుసరించుట, నిర్వహించుట చాలా కష్టము. శక్తి సముపార్జన ఒకచోటే ఉంటే దానిని అసంఖ్యాక యంత్రాల ద్వారా ఉపయోగించడం జరుగును. అదే విధముగా సాధనకు సంబంధించిన పెద్ద పెద్ద నియమాలను గురించి చింతించ పని లేదు. ప్రపంచానికి మేలు చేయగల వారందరికి అవసరమైన అనుదానాలను మేము నిరంతరము అందిస్తూనే ఉంటాము. -- ప్రపంచానికి మేలు చేయడము అనేది మూడు శాపాలుగా నేను మీకు చెప్పాను. బ్రహ్మ యొక్క శాపము, వశిష్ఠుని శాపము, విశ్వామిత్రుని శాపము.

ఈ శాపాల నుంచి మీరు బయట పడితే ప్రపంచానికి మేలు చేయగలగే ఆలోచన గల వారందరికి అవసరమైన అనుదానాలను మేము నిరంతరము అందిస్తూనే ఉంటాము. ఈ విధముగా గుడ్డివారిని, కుంటివారిని కలిసి ఒక మహా ప్రయోజనాన్ని మేము పూర్తి చేయగలము. పరిజనులలో లోక కళ్యాణము చేయవలెనను భావన కలవారికి కావలసిన సామర్థ్యము, మార్గదర్శనము మేము అందించెదము.

ఇది అర్థం చేసుకోండి. మీరు ఏం చేయాలో నిర్ణయించుకోకండి. మీరు నిర్ణయించుకోగలిగితే ఇంక గురువు అవసరం లేదు.

కానీ మనం ఒక తప్పు చేస్తాము ఎప్పుడూ కూడా. అదేంటంటే మనం ఊహిస్తాము గురువుకి ఏమి కావాలో అని. చాలా మంది గురువుగారికి ఇది నచ్చదు ఇది చేయకండి అంటారు. గురువుగారికి ఏది నచ్చదో నీకు తెలిసిపోతే గురువుగారు మీకు శిష్యులు అవ్వాలి. గురువు ఎంత ఫాస్ట్‌గా జీవిస్తారు అంటే ఆ స్పీడ్ మీరు అందుకోలేనిది. అంచేత గురువుకి ఏం నచ్చుతుందో మీరు చెప్పకండి దయచేసి. గురువు ఏం చెప్పాడో అది చేయండి. గురువు చెప్పింది చేయండి తప్ప, గురువు ఏమనుకుంటున్నాడో అని ఆలోచించి అది చేయకండి మీరు. మీకు తెలియదు ఆయన ఆలోచన ఏమిటి అనేది. మీకు తెలిసిపోతే మీరు అదృష్టవంతులు. మీకు ఇంక గురువు అవసరం లేదు, మీకు మీరే గురువు.

దయ చేసి దీక్ష తీసుకున్న తరువాత మీరు ఏ విధమైన మార్పులు చేసుకోకండి మీరు జీవించే విధానములో. ఒక విశుద్ధమైనటువంటి ప్రణాళికతో తీసుకుని వెళుతున్నాను నేను. ఇది నా ప్రణాళిక కాదు, కానీ నా ప్రణాళిక అని ఎందుకంటున్నాను అంటే ఆయన నాకు ఇదే చెప్పాడు, నేను అదే చెప్తున్నాను కనుక. షట్చక్రజాగరణ, పంచకోశ అనావరణ, త్రిగ్రంధి భేదనకు కావలసినటువంటి మానసిక స్థితి మీలో తయారు చేసుకోండి. 5 ఏళ్ల నుండి 14 ఏళ్ల లోపల అది జరిగిపోతుంది మీలో అందరికి. మనం కలుసుకుంటూ ఉంటాము ఇలాగే

[illegible]

ఆ పరిస్థితుల వల్ల నేను సాధన చేయడం మానేసాను అనే మాట రానివ్వకండి. ప్రపంచము అంతా సర్వనాశనం అయిపోయినా నేను ఈ సాధన మానను. శరీరం కృశించి పోయి; అందం కుళ్లిపోయి పంచకోశసాధన ద్వారా, దుర్వాసన వేస్తున్నటువంటి శరీరము వచ్చింది గురువుగారికి ఆ సాధనల వల్ల. కానీ చివరి రోజు కూడా ఆయన 8 గంటల జపం చేసిన తరువాత, హమ్మయ్య నా జపం పూర్తి అయ్యింది అని చెప్పి శరీరం వదిలాడు. ఆయన చేయాల్సిన అవసరం లేదు కదా. కానీ ఆయన ఎందుకు చేసాడు అంటే మనకి ఉదాహరణగా ఉండడానికి చేసాడు. చనిపోతున్న చివరి క్షణాలలో కూడా ఆయన జపం పూర్తి చేసుకుని శరీరం వదిలాడు. అలాంటిది చిన్న చిన్న కారణాల వల్ల మీరు మీ సాధనని ఆపకండి. కానీ పెద్ద పెద్ద సాధనలు ఏవీ చేయనవసరం లేదు మీకు. తరువాత నియమావళి చెప్తాను నేను మీకు. మొదటి నియమం మాత్రం ఇది, పాటించండి. రోజు ఒక గంట సేపు గాయత్రి మంత్రజపం చేయాలి. మాల చేతిలో ఉంచుకోండి కానీ ఎన్ని మాలలు చేసారు అనేది మీరు లెక్క పెట్టుకోనవసరం లేదు. మీ మనస్సుని మాల మీద ఉంచుకోకండి, ఎన్ని మాలలు చేసాను అనేది ముఖ్యమైనది కాదు, అనవరతంగా, అంతా మర్చిపోయి, లీనమయిపోయి ఒక గంట సేపు పాటు మీరు గాయత్రి మంత్రము చేయగలిగారా లేదా అన్నదే ఇంపార్టెంట్. అది మీ లక్ష్యం అవ్వాలి. మరి మాల ఎందుకండి చేతిలో అంటే మాల చేతిలో ఉంటే మనస్సు చెదరదు. మాల చేతిలో లేకపోతే మీరు మంత్రజపం చేస్తూ ఎక్కడికో వెళ్లిపోతారు. అందుకు మాల సహాయ పడుతుంది.

మాల ఎలా చేయాలో నియమాలు చెప్తాను. మాలలో ఉన్న ముడి వేసి విడిగా ఉన్న పూసను మేరు అంటాము మనం. ఇది సహస్రారాన్ని సూచిస్తుంది మనలో. ఈ 108 పూసలు అన్నీ కూడా అక్షరన్యాసానికి పనికివస్తాయి, దీని గురించి తరువాత చెప్తాను నేను. కుండలినీ జాగరణకి మాల ఎలా ఉపయోగపడుతుందో? తరువాత చెప్తాను నేను.

మేరు పూసనుండి మొదలు పెట్టి 108 సార్లు చేసిన తరువాత తిరిగి మేరు పూసకి వస్తారు మీరు. అక్కడకి రాగానే మీరు మాలని వెనుకకి తిప్పి వచ్చిన దారినే, రివర్స్‌లో మాలలోని పూసలు దాటుకుంటూ వెళతారు. అంటే ఒక మాల గాయత్రి జపంలో ఏ పూస మీద లాస్ట్ మంత్రము అన్నారో, మళ్లా అక్కడ నుండే మొదలు పెట్టి రివర్స్‌లో చేసుకుంటూ వెళతారు. ఇది గాయత్రి మంత్ర తరంగాలు ఒక ఏ.సి. కరెంటు లాగా ప్రవహించడం మొదలు పెడతాయి ఇలా చేయడం వల్ల. తరంగాలు ఏర్పడతాయి, ఫ్రీక్వెన్సీ ఏర్పడుతుంది మీలో. ప్రతీ పూసకి ఒక మంత్రము అవుతోందా లేదా చూసుకోండి తప్ప ఎన్ని మాలలు పూర్తి చేసాము అనేది కౌంట్ చేసుకోవద్దు.

జపం అయిపోగానే లేచిపోకుండా ఓ 5, 10 నిమిషాల పాటు స్థిరంగా కూర్చోండి ఉన్న చోటులోనే. దీని వల్ల మీ జీవితాలలో అనేక అద్భుతాలు జరుగుతాయి. మిరకిల్స్ జరుగుతాయి.

(37వ పేజీలో తరువాతి పేరాగ్రాఫ్ చూడండి) పరిజనులలో లోకకళ్యాణము కలగడానికి మాత్రమే కావలసిన సామర్ధ్యము, మార్గదర్శనము మేము అందించెదము. -- కండీషన్ అది. కానీ లోకకళ్యాణము కొరకు మీరు ఎప్పుడైతే ఈ పనులు చేయడం మొదలు పెడతారో మీ కళ్యాణము ఆటోమాటిగ్గా జరుగుతుంది. అలాగని స్వార్థపూరితమైన ఆలోచనలతో ఇది చేయకండి. ఇదంతా చేస్తున్నది నేను కోటీశ్వరుడుని అవడానికి అనే మానస్థితి తెచ్చుకోకండి. సర్వసమర్థుడు, సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు అయినటువంటి ఆ భగవంతుడికి నువ్వు చెప్పనవసరం లేదు నాకు ఈ బాధలు ఉన్నాయని. కేవలం జపం చేసుకుంటున్నపుడు ఈ బాధలు నా మనస్సుని బాధిస్తున్నాయి. దీన్నించి నివారణోపాయము చెప్పండి అని మాత్రమే అడగండి. సొల్యూషన్ మీరు ఇవ్వద్దు. అది అయితే తప్ప నేను చేయను అనే బిజినెస్ పద్దు భగవంతుడితో.

మొన్నీ మధ్య నా దగ్గరకి ఒకావిడ వచ్చింది. మాస్టారు, మా అయనంటున్నారు, నాకు ఓ మూడు కోరికలు ఉన్నాయి. మా చిన్నబ్బాయి డాక్టర్ అవ్వాలి, పెద్దబ్బాయి ఇంజనీరు అవ్వాలి, వాళ్ల రిలెటివ్ అమ్మాయికి 14 ఏళ్ల నుండి పిల్లలు లేరు, ఆమెకి సంతానం కలగాలి. ఈ మూడు మాస్టారు గారు ఇచ్చేయగానే నేను జపం మొదలు పెడతాను అని అంది. నేనేం మాట్లాడలేదు. ఎంచేతంటే మన యొక్క అహంకారాలు మనకి ఎలా అనిపిస్తాయి అంటే నువ్వు చేసేటటువంటి ఈ మంత్రజపము, నువ్వు చేసేటటువంటి ఇది లేకపోతే గురువుల పని జరగదు అని. ఇది మన కోసం చేసుకుంటున్నాము అది ఎప్పుడూ గుర్తుంచుకోండి. ఇంత చెప్పినా అయనా, మనం చేయకపోయినంత మాత్రానా ఏమీ జరగదు అని అనుకోకండి. అది జరిగిపోతుంది. "తస్మాత్ త్వముత్తిష్ఠ యశో లభస్వ జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్, మయైవైతే నిహతాః పూర్వమేవ నిమిత్తమాత్రం భవసవ్యసాచిన్" -- "ద్రోణంచ భీష్మంచ జయద్రథంచ కర్ణం తథాన్యానపి యోధవీరాన్, మయాహతాంస్త్వం జహిమా వ్యథిష్ఠా యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్" - నేను ముందే చంపేసాను వాళ్లని, నువ్వు నిమిత్త మాత్రుడవి మాత్రమే. కాలచక్రములో కాలమే చంపేస్తుంది వాళ్లని. నువ్వు ఉంటావా ఉండవా అనేది నువ్వు తేల్చుకో అంతే అన్నాడు శ్రీకృష్ణుడు అర్జునుడితో. కాలం వస్తే ఆ పనులు అయిపోతాయి ఆటోమాటిగ్గా. నువ్వు చేసినదాని వల్ల చచ్చిపోయాడు అనే క్రెడిట్ నువ్వు తెచ్చుకోవాలు, అది ఎలాగూ జరిగిపోతుంది. ఆ క్రెడిట్ మీకు రావాలి అని నేను అనుకుంటున్నాను. మీరు చేయవలసినది కూడా ఏమీ లేదు. అది ముందే జరిగిపోయి ఉంది. కేవలం అది మీ ద్వారా అది జరిగింది అనే పేరు మీకు వస్తుందంతే. భారతదేశానికి స్వాతంత్ర్యము రావడము గ్యారెంటీ. పేర్లు ఆ పాల్గొన్న వాళ్లకి వచ్చాయి. వాళ్లు పాల్గొని ఉండకపోతే ఇంకొళ్లు ఎవరో చేస్తారు, చేసిన క్రెడిట్ వాళ్లకి వెళుతుంది. అది అర్థం చేసుకోండి. మళ్లా ఆ అహంకారాలు ప్రదర్శించేసుకోవద్దు. నేనేదో చేసేస్తున్నాను, నా వల్ల ఏదో జరిగిపోతోంది అనే కృతజ్ఞత మీరు ఉంచుకోండి. మీ ద్వారా ఈ పనులు చేయడానికి వీలు వచ్చింది. అందుకు కృతజ్ఞులై ఉండండి ఆ కాలపురుషుడికి.

(లాస్ట్ పేరాగ్రాఫ్ చూడండి.) ఈ యుగసంధి కాలమందు సాధకులు వేరు వేరుగా వంటశాలలో వంటలు మొదలైనవి జంజాటములు వదిలి ఒకే పంక్తిలో భోజనాలు చేయవలెను. - నేను చెప్పానుగా సామూహికంగా భోజనం చేయాలి అని. సాత్వికమైన ఆహారం తీసుకోండి. వీలయితే రావుడ్స్ తీసుకోండి.

ఒకే పంక్తిలో కలిసి భోజనాదులు చేయవలెను. జపధ్యానములు, అనుష్ఠానములు, పురశ్చరణాది కార్యక్రమములు అందరూ కలిసి చేసినప్పుడే ఉన్నతమైన సాధనలకు సాఫల్యము లభించును. -- అంచేత మా ఇళ్లలో మేము చేసుకుంటాము అనేటటువంటి ఆర్తి వదిలేసి, నేను చాలాసార్ల నుండి చెప్పుకుంటూ వస్తున్నాను, ఒక ఏరియా వాళ్లు ఒక చోట చేరిపోయి చేసుకోండి ఇవన్నీ సామూహికంగా. ఇంకా ఉన్నతమైనది ఏమిటంటే మీకు దగ్గరలో ఏదయినా దేవాలయాలలో కలవడం. అ దేవాలయాలని సెంటర్‌గా చేసుకోండి. ఎంచేతంటే రాబోయే రోజులలో ఆ దేవాలయాలే యూనివర్సిటీ సెంటర్స్‌గా మారతాయి ఈ విద్యకి. ఈ జపాలు అవీ వంటరిగా ఎప్పుడూ చేసుకోకండి. మేము ఇంట్లో చేస్తాము అనే రోగం నుండి మీరు బయట పడండి. మినిమమ్ ట్రినిటి, ముగ్గురు కలిస్తే చాలు. ట్రినిటీ అనేది చాలా ప్రముఖపాత్ర వహిస్తుంది ఆధ్యాత్మిక జగత్తులో. నెలకి ఒకసారి ఓ యజ్ఞం పెట్టుకోండి పూర్ణాహుతిగా, అక్కడ ఆ ఊరిలో ఉన్న అందరూ కలవండి.

"తన నావను తానే నిర్మించుకుని, తనే నడుపుకొనుట నేర్చుకుని, తన పురుషార్థముతో నదిని దాటు వ్యవస్థ ఏర్పరచుకొనుట చాలా మంచిదే. కానీ దానికి చాలా ధైర్యము, వ్యయము, చాలా కాలము అవసరము అగును. అదే విధముగా కుటుంబమునకు కావలసిన అన్ని ఏర్పాట్లు మేమే చేయుచున్నాము. ఆంతరిక శక్తిని అభివృద్ధి పరచుకొనుటకు అవసరమైన ఆత్మబలమును మేమే అందించెదము. కానీ దానికి వెలకట్టవలి ఉంటుంది. -- మీరు ఎంతో కొత్త చేస్తే తప్ప ఆయన ఇవ్వలేడు.

మూల్యమును చెల్లించనప్పుడు దానికి ఫలితము ఉండదు. స్వార్థము కొరకు ఇతరుల సంపాదన స్వీకరించడము అనేది అవినీతి. భిక్షావృత్తి కూడా ఆత్మప్రగతికి అడ్డుతగులును. ఏది పొందవలెనన్నా మూల్యము చెల్లించియే పొందవలెను. మా తపశ్చర్య ద్వారా ఆత్మబలము పొందగోరు వారు దానికొరకు మూల్యము చెల్లించవలసియే యుండును. మేము ఈ శరీరాన్ని పొంది అనేక కష్టసాధ్యమైన పనులు నిర్వహించి, సాధించిన శక్తిని అపాత్రులకు ఇవ్వబోము. -- మేము దీక్ష తీసేసుకున్నాము, ఇంకేముంది, అంతా అయనే చేసేసుకుంటాడు అంటే ఆ వేషాలు ఏ గురువు వేయమనడు. మీరూ కూడా మూల్యము చెల్లించండి. మొదటి మూల్యము ఏంటి? రోజుకి ఒక గంట జపము. మీరు అది చేసుకుంటూ ఉంటే ఆ కనెక్షన్ వచ్చేస్తుంది మీకు.

(పేజి 38, తరువాత పేరాగ్రాఫ్) వర్తమానకాలములో మానవుని యందున్న దుర్బుద్ధిని తొలగించుటకు జ్ఞానయజ్ఞమును నేనే ప్రారంభించితిమి. ఈనాటి అనేక ఆపదలకు ఒకే కారణము మానవుని దుర్బుద్ధి. దానిని తొలగించకుండా కొండంత సుఖాన్ని తెచ్చిపెట్టినా ఈ దుఃఖ దారిద్ర్యములు పోవు. ఒక వ్యక్తి గానీ, సమాజము గానీ సుఖసంపన్నులగుటకు సద్బుద్ధి, సద్భావనలు, సత్ ప్రవృత్తులు వ్యాపింపచేయడం ఎంతైనా అవసరము. అన్ని సమస్యలకు ఒకే ఒక పరిష్కారము నూతన యుగనిర్మాణము. దాని మీదనే మా సమస్త ధ్యానము కేంద్రీకృతమై ఉన్నది. దీని కొరకే జ్ఞానయజ్ఞము, విచారక్రాంతి అభియానము ఏర్పాటుచేయబడినది. మా మార్గదర్శకులు (గురువు గారి గురువుగారు) కూడా ఈ ప్రయోజనము పూర్తి చేయుటకే మమ్ము ఇక్కడికి పంపిరి. ఆ దివ్యశక్తి ఆదేశాలను పాటించుటలో మమ్ము మేము పూర్ణముగా సమర్పించుకుంటిమి. ఆ సమర్పణా పుణ్యముగా మాకు అ దివ్యశక్తి నుండి శతాధిక వరదానములు లభించినవి. ఈ వంశ పరంపర ఈ విధముగానే ముందుకు సాగవలెననునదే మా కోరిక. మేము మూల్యము చెల్లించి గురువు అనుగ్రహముతో దైవీ శక్తులను వరముగా పొందితిమి. ఈ పీఢీలు సందేశముగా మా కోరిక ఏమిటంటే ఏ దివ్యశక్తి ప్రేరణతో ఏ అనుదానాలు పొందితిమో మా సహచరులు కూడా అదే మార్గమున నడిచి అవి పొందవలెను."

దానికి నేను మీకు ఇచ్చిన హోమ్‌వర్క్ ఏమిటంటే గురువుగారి ఆత్మకథ ఈ దృష్టికోణంలో చదవండి. ఆయనలాగా జీవించడానికి ప్రయత్నం చేయండి మీరు. అయనని కాపీ చేయకండి మీరు. ఆయన చాలా సార్లు చెప్పాడు. ఆయన చేసిన సాధనలు మీరు చేయడానికి ప్రయత్నించవద్దు. ఆయన ఏం కోరుకుంటున్నాడో అది చేయండి. అయన కోరుకునేది ఏంటి అంటే జ్ఞానయజ్ఞము. ఈ జ్ఞానాన్ని పదిమందికీ చెప్పండి. అందులో మెనీమాన్షన్స్ అనే పుస్తకము మీకు అద్భుతముగా పని చేస్తుంది. అది చదివితే మీకు అర్థం అవుతుంది అసలు, మీరు ఇక్కడ ఎందుకు పుట్టారు, ఆఖరికి మీ పొరుగింట్లో ఫలానా వాడే ఎందుకు ఉన్నాడు అనేది కూడా ఆ పుస్తకం చదివితే అర్థం అవుతుంది. తెలుగులో కూడా వస్తోంది ఇది సీరియల్‌గా మేధా మాగ్జైన్‌లో, మల్లాది గారు ట్రాన్స్‌లేట్ చేసినది. అవగాహన చేసుకోండి ఆ విషయాలని. మీకు వీలున్నప్పుడు మల్లాదిగారిని కలిసి ఈ విషయాలని ఆయనతో చర్చించి డెవలెప్ చేయండి దీనిని ఇంకా. ఈ జ్ఞానయజ్ఞ కార్యకలాపాలలో పాలుపంచుకోండి. అది చేస్తున్నప్పుడు ఆటోమాటిగ్గా సమాజంలో ఉన్నత స్థితికి వెళ్లిపోతారు మీరు. ఆ వెళ్లినప్పుడు అహంకరించకండి. అది మాత్రం గుర్తుంచుకోండి. అహంకారం వచ్చిందో మీరు జారిపోతారు ఆ స్థితి నుంచి. జాగ్రత్త.

మేము అది చేసేస్తాము, ఇది చేద్దామనుకుంటున్నాము అని చాలా మంది నాతో చాలా రోజుల నుంచీ చెప్తున్నారుకానీ జరిగేది మాత్రం శూన్యం. పండిత శ్రీరామశర్మ ఆచార్యలాంటి వ్యక్తి వెనకాతల ఉన్న తరువాత మీరు కొంచెం ప్రయత్నించినా సక్సెస్ గ్యారెంటీ. ఒక జెయింట్ మీ వెనకాల ఉండగా మీరు అడ్డంకులు వస్తున్నాయి అంటున్నారు అంటే అర్థం ఏమిటంటే మీరు ప్రయత్నించడం లేదు అని. దైవశక్తిని ఏదీ అడ్డగించలేదు. ఆధ్యాత్మికశక్తిని ఏదీ ఆపలేదు. మీ చాతకానితనం అవుతుంది, కలవలేనితనం అవుతుంది. వీళ్లతో నేను కలవలేను, వీళ్లుంటే నేను పని చేయలేను, ఫలానా వాళ్లు ఉంటే నేను రాను అనే భావనలు వదిలేయండి. మీరు అలా అనుకుంటూ ఉంటే ఏ గురువూ ఏమీ చేయలేడు.

ఇంకోటి ముఖ్యమైనది ఏమిటంటే ఒక కుటుంబములోని అందరూ కలిసి భోజనం చేయడం. అది పెద్ద ఆధ్యాత్మిక సాధన. కానీ ఎవడూ చేయడం లేదు. కానీ గురువులు మీ కంటే తెలివైన వారు. అందుచేత వాళ్లు హోటల్స్, మెస్‌లు పెట్టారు. అందరూ వచ్చినట్టు కలిసి భోజనం చేయాలి. మీకు తెలిసి చేసినా, తెలియక చేసినా ఫలితాలు వస్తాయి. తెలిసి చేస్తే ఈ హోటల్స్ పెద్ద సాధనా సెంటర్స్ అయిపోతాయి.

అందుచేతే ఏ ఆశ్రమములోనైనా సరే అన్నదానాలు జరుగుతూ ఉంటాయి నిరంతరముగా. అది అర్థం చేసుకుని ముందు మీ కుటుంబములోని వారు అందరూ కలిసి తినడం ప్రాక్టీస్ చేయండి. ఇది మాకు వీలు పడదు అంటే నేనేం చేయలేను, మీరు వీలు చేసుకోవాల్సిందే. కావాల్సింది ఏమిటంటే పరిస్థితులు చేయిదాటి పోయిన తరువాత మీరు చేయడం కంటే చేయి దాటక ముందే మీరు చేసుకుంటే చాలా మంచిది.

(40వ పేజీలో లాస్ట్ పేరాగ్రాఫ్ చూడండి.) "సాధనా మార్గాన నడిచేందుకు కోరిక గలవారు విధివిధానం నేర్చుకోదలచుకున్న వారికి మా సలహా ఒక్కటే. మాపై పూర్తి బాధ్యతను వదిలి ఒకే చోట అందరూ కలిసి వంట చేసుకుని భోజనాలు చేయాలి."

పెళ్లిళ్లలో ఈ ఫార్ములానే ఉపయోగిస్తాము మనం. కానీ ఇప్పుడు ఏం చేస్తున్నామంటే మేం వంట చేయలేమండి, కాటరింగ్‌కి ఆర్డర్ ఇచ్చేస్తాము. ఇటు మగపెళ్లివారికి, అటు ఆడపెళ్లివారికి కూడా బాతకాదు, ఏ గొడవా లేదు. సర్వనాశనం అయిపోతున్నాయి ఆ మ్యారేజెస్. ఆ మ్యారేజెస్ చేసిన తరువాత కూడా ఆ శాంతి ఎందుకు లేదంటే అసలు ఫండమెంటల్ ఫార్ములా నాశనం అయిపోయింది. అసలు ఈనాడు పెళ్లికి వెళ్లి భోజనం చేసి వెళ్లిపోతాము కానీ పెళ్లిని చూడము. ఎంత మూర్ఖమైన పని చేస్తున్నామో అర్థం చేసుకోండి. మనం ఆ పెళ్లిని విట్‌నెస్ చేయ్యాలి. చూడాలి పెళ్లిని పూర్తిగా. మీరు ఆశీర్వదించాలి ఆ పెళ్లిని. మీరు మనస్ఫూర్తిగా కోరుకోవాలి వీళ్లు చాలా సుఖంగా జీవించాలి అని మీరు కోరుకోవాలి. అదీ సంస్కారము అంటే. కానీ ఈనాడు ఆ సంస్కారాలు అన్నీ నాశనం అయిపోయాయి.

అలాగే కలిసి భోజనం చేయండి అంటే సరే అని చెప్పి మేము పాట్‌లాక్ పెట్టుకుంటున్నాము అంటే మీరు మూర్ఖులు. సాధన చేసిన తరువాత మీరు కలిసి భోజనం చేయాలి. అందుకే అనుష్ఠానాలు అవీ వ్యక్తిగతంగా పూర్తి చేసుకున్నా, సామూహికంగా అనుష్ఠాన సంతర్పణ చేస్తారు కలిసి తినడం కోసమని. కలిసి తినడము అనేది అనుష్ఠానము యొక్క పరిసమాప్తి. అంచేత రోజుకి మీరు 8 మాలలు చొప్పున చేసుకుంటూ ఉంటే నెలకి 24వేల గాయత్రి మంత్రజపము పూర్తి అయిపోతుంది. ఒక అనుష్ఠానము పూర్తి అవుతుంది. అప్పుడు మీరు అందరూ కలిసి నెలకి ఒకసారి ఒక్క యజ్ఞము పెట్టుకుని ఆనందంగా, హాయిగా, కలిసి ఆహారం తీసుకోండి. అప్పుడు ఆ అనుష్ఠానము పూర్తి అయినట్టు.

ఈనాడు వనభోజనాలు అని పెట్టుకుంటారు. అడవిలోకి వెళ్లిపోయి వండుకుని తింటారు. వనభోజనాల వెనకాతల ఓ సాధనాత్మకమైన ప్రక్రియ ఉంది. దాన్ని మనం మర్చిపోయాము. దాన్ని గురువుగారు గుర్తు చేస్తున్నారు.

పేజి 41 లో "యుగ సాధనన్నుతన సాధనగా తీసుకుని పని చేయువారికి మా తపశ్శర్యలో కొంత భాగము అందివ్వగలము." -

ఈ కొంత భాగము అనేది మీ తీవ్రత బట్టి అని. మీ తీవ్రత బాగా ఉంటే మొత్తం తీసేసుకోవచ్చు. చేయవలసినదల్లా పూర్తిగా లీనమయి చేయడం.

"విశ్వమానవ శ్రేయస్సు కొరకు పాటుపడువారికి, వారి అవసరాలు తీర్చగలవారికి నవ నిర్మాణ జ్ఞాన యజ్ఞములో తమ వంతు సహకారాన్ని అందించే వారికి మా స్నేహము, వరదానములు అధికముగానే లభించగలవు. ఎవరు పుణ్య ప్రయోజనాలకి ఎంతగా పని చేసారు, ఈ విషయము గమనించిన మేము మా ప్రాణాన్ని కూడా సమర్పించగలము. వ్యక్తిగత రూపములో మాకందరూ సమానులే. విశేష ప్రేమ కొరకు భావుకత పని చేయదు. వీటికి అంతరంగమునందు దృఢత, పరిపక్వతలు కావాలి. వాటి వలన విశేష దివ్య అనుదానాలు లభించును. మనము మన పాత్రత వికసింపచేసుకొనుటకు అంతరిక్షము నుండి నిరంతరము ప్రవహించే దివ్య ప్రకాశము నుంచి పూర్తిగా లాభాన్ని పొందాలి."

గురువుగారి ఫోటోని ఒకసారి చూసి కళ్లు మూసుకోండి. ఆ గురుదేవుని ప్రతిరూపము మీ ఆజ్ఞాచక్రము దగ్గర తెచ్చుకోండి. మీ రెండు చేతులు పిడికిళ్లు బిగించి, మీ రెండు చేతుల బొటన వేళ్లని మాత్రం తెరిచి ఉంచి, పక్క పక్కన వచ్చేలా పెట్టుకోండి. వేలు యొక్క వెనుక భాగము మీ వైపు చూస్తూ ఉంటుంది. దీన్ని శక్తిసందోహన ముద్ర అంటాము. అంటే శక్తిని స్వీకరించే ముద్ర అని. శక్తిని స్వీకరించినా, అది ఉపయోగించుకోవాలంటే తగిన జ్ఞానము కూడా ఉండాలి. అందుచేత మనం ఈ కార్యక్రమాలను జ్ఞానయజ్ఞము అనే పేరుతో పిలుచుకుంటున్నాము.

అంచేత ఒక సంస్థ యొక్క కార్యక్రమాలు కాదు, అందరి సంస్థల కార్యక్రమాలు చేస్తాము మనం. ప్రతీ సంస్థా కూడా ఆధ్యాత్మిక విద్యనే నేర్పుతోంది. అందుకే మనం థియోసాఫికల్ సొసైటీ యొక్క సీక్రెట్‌డాక్ట్రిన్ చదువుతాము మనం, అరవిందో సావిత్రి చదువుతాము, లాహిరి మహాశయ క్రియాయోగ విజ్ఞానాన్ని ఉపయోగిస్తాము, రామకృష్ణ పరమహంస-వివేకానంద వాఙ్మయాన్ని మనం నేర్చుకుంటాము, షిరిడి సాయి-సత్యసాయి యొక్క నిష్ఠ సబూరి అనే చేతనత్వాలని కూడా మనం లాక్కుంటాము, సి.వి.వి. అనేటటువంటి ఒక అద్భుతమైన వ్యక్తి యొక్క నామాలని కూడా మనం ఉపయోగించుకుంటాము. అదీ జ్ఞానయజ్ఞము అంటే, మనం ఒక సంస్థకి మాత్రమే అంకితము కాబోపడం లేదు. ఈ భావనను తీసుకోండి.

మొత్తం ఆధ్యాత్మికత మీ భావనలో ఉంటుంది. ఆ గురువు యొక్క ఆశీర్వాదం మీ మీద వర్షిస్తున్నట్టుగా భావన చేసుకోండి. శక్తిసందోహన ముద్రలోనే ఉండండి. మీకు ఇంకో ఫోటో ఇవ్వబడింది, దాన్ని చూడండి.

పృథ్వి గ్రహం మీద 1760 నుండి 2250 వరకూ పోల్‌షిఫ్ట్ అనే అద్భుతమైనటువంటి పరిణామం జరుగుతోంది. అంటే సౌత్‌పోల్ నార్త్‌పోల్‌గానూ, నార్త్‌పోల్ సౌత్‌పోల్‌గానూ మారుతుంది. కొన్ని వేల పేజీల డీటైల్స్ దీని గురించి వెబ్‌సైట్స్‌లో ఉన్నాయి. పోల్‌షిఫ్ట్ అని కొడితే చాలు వెబ్‌సెర్చ్‌లో. ఆ పోల్‌షిఫ్ట్ ఇక్కడ ఈ ఫోటోలో చిత్రీకరించబడినది.

ఫోటోలో ఎడమ వైపు తిరుమల వెంకటేశ్వర స్వామి యొక్క విమాన గోపురం ఉంది. కుడివైపు హిమాలయాలలో ఉన్న కైలాసం

ఉంది. ఇవన్నీ కూడా ఒరిజనల్ ఫొటోగ్రాఫ్స్ నుండి తయారు చేయబడినవి. ఒరిజనల్ అని ఎందుకు చెప్పానంటే వాటి నుంచి అయితేనే ఆ వైబ్రేషన్స్ మనం పట్టుకోగలము. చిత్రీకరించిన వాటి నుండి రియల్ వైబ్రేషన్స్ రావు కనుక.

కింద మానస సరోవరం ఉంది. పోలిష్డ్ కార్యక్రమానికి మీరు జపం చేసుకోవడానికి ముందు, మీ ఎదురుగా ఈ ఫొటో పెట్టుకుని చేసుకోండి. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ఈ కార్యక్రమములో చాలా ప్రముఖపాత్ర పోషించబోతోంది. ఆధ్యాత్మికతలో ఎవరూ కూడా మిమ్మల్ని బలవంతం చేయరు, స్వేచ్ఛ ఉంటుంది కనుక మీ అంతట మీరు వచ్చి ఈ కార్యక్రమములో పాలుపంచుకుంటే మీకు కూడా ఉన్నతి ఉంటుంది.

ఆధ్యాత్మికత జగత్తులో మీరు తీసుకోవాలి బాధ్యత, మీకు ఎవ్వరూ బొట్టు పెట్టి పిలవరు. మీకు ఉండాలి ఆ చిత్తశుద్ధి, సిన్సియారిటి, శ్రద్ధ.

ఇప్పుడు వెంకటేశ్వరస్వామి గాలిగోపురం మీద కాన్సన్ట్రేట్ చేయండి. మన ఆంధ్రులకి వెంకటేశ్వర స్వామి గురించి చెప్పనవసరం లేదు. కానీ ఒకటి తెలుసుకోండి. వెంకటేశ్వర స్వామి భగవంతుడు కాడు. వెంకటేశ్వర స్వామి కూడా ఒక గురువు. షిరిడి సాయి వాళ్లలాగే ఆయన కూడా ఒక శరీరధారే. ఈ ఆంధ్రప్రదేశ్‌లోనే చిత్తూరులోనూ అక్కడా తిరిగాడు. షిరిడి సాయికి ఏ విధంగా అయితే ఈనాడు టెంపుల్స్ వస్తున్నాయో అయన శరీరానికి కూడా టెంపుల్స్ వస్తున్నాయి. ఆయనది హిందూ టెంపుల్ కాదు అనడానికి పెద్ద నిదర్శనం ఏమిటంటే షిరిడిసాయి టెంపుల్స్‌కి వాటికి ఎలాగయితే అన్ని మతస్థుల వాళ్లు, అన్ని రకాల వాళ్లు వస్తున్నారో అలాగే తిరుమలకి కూడా వస్తున్నారు. మిగితా టెంపుల్స్ అన్నింటికీ అన్ని మతాల వాళ్లు వెళ్లరు. కానీ వెంకటేశ్వరస్వామి దానికి వెళతారు. అది కూడా ఒక సమాధే. ఒక గురువు సమాధే. ఒక దత్తాత్రేయ శక్తి యొక్క సమాధి. అది గుర్తుంచుకోండి.

అంచేత ఈ దత్త పరంపరలో భాగంగా ఆ వెంకటేశ్వరస్వామి యొక్క తత్వము షిరిడిసాయి యొక్క తత్వానికి చాలా దగ్గరగా పోలి ఉంటుంది, మీరు జాగ్రత్తగా గమనిస్తే తెలుస్తుంది. వెంకటేశ్వరస్వామికి రెండు ముడుపులు చెల్లించాలి. కరెక్టుగా ముడుపులు చెల్లించకపోతే మొట్టికాయలు పడతాయి. అలాగే షిరిడిసాయి దగ్గర కూడా మీరు ఎప్పుడైనా మర్చిపోయి ఉంటే మళ్లీ ఆ ముడుపులని ఆయన అడిగి తీసుకుంటాడు. ఇది ఎందుకు చెప్పున్నాను అంటే మీరు నాటు కోనుకో అనేటటువంటిది నేర్చుకోవాలి. ఆధ్యాత్మిక జగత్తులో మీకేమనిపిస్తుంది అంటే మీరు దండం పెట్టేస్తే అన్నీ అయిపోతాయి అని అనిపిస్తుంది. నిజంగా దండం పెడితే అవుతాయి. కానీ దండం పెట్టడం అంటే ఏమిటో మీకు తెలియదు. నా మొత్తం నీకు ఇచ్చేస్తున్నాను అని అర్థం. దండం పెట్టావు అంటే మొత్తం ఇచ్చేసావు. దండం పెట్టేటప్పుడు జాగ్రత్త. దండం పెట్టడం అంటే నా 5 కర్మేంద్రియాలు, నా 5 జ్ఞానేంద్రియాలు నీకు సమర్పణ చేసేసాను, నువ్వు ఎలా కావాలంటే అలా ఉపయోగించుకో అని అర్థం.

అది మర్చిపోయాము మనం. అంచేత మన కార్యక్రమాలు మొదలు పెడుతున్నప్పుడు, పూజ మొదలు పెడుతున్నప్పుడు మీరు ఒక చిన్న పని చేయాల్సి వస్తుంది. రోజుకి ఇంత అని కొంత డబ్బు పక్కన పెట్టాల్సి వస్తుంది. రోజుకి ఎంత అనేది మీరు మీ శక్తిని బట్టి నిర్ణయించుకోండి. 1 రూపాయి నుంచి 1000 రూపాయిలు కూడా పెట్టుకోవచ్చు, అది మీ ఇష్టం, మీ సామర్థ్యాన్ని బట్టి. తక్కువ కంటే తక్కువ కాదు, ఎక్కువ కంటే ఎక్కువగా ఉండాలి అది. చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి అది. ఇంజనీరింగు సీటు కావాలి అనుకున్నప్పుడు ఒక రూపాయితోనో, 5 రూపాయలతోనో సీట్లు రావు. అంచేత ఆధ్యాత్మిక జగత్తులో మీరు మీ యొక్క సంపాదనలో కొంత భాగాన్ని ప్రతిరోజు అక్కడ పెట్టాలి. ఇదే అంశదానము, సమయదానము అనేటటువంటిది.

అంశదానము అక్కడ పెట్టిన తరువాత మీ పూజ, జపము అది చేసేసుకున్న తరువాత మీ మనస్సు ఫొటోలో ఉన్న హిమాలయాల వైపుకి తీసుకురండి. హిమాలయాలలో ప్రపంచాన్ని శాసిస్తున్న గురుసత్తా ఉంది. దాన్ని గురించి సీక్రెట్ డాక్ట్రిన్ చదువుకుంటున్నప్పుడు మీకు బాగా అర్థం అయ్యేలా చెప్తాను. మన అదృష్టం బాగుంటే దాన్ని దర్శనం కూడా ఆ రోజులలో మనం చేసుకోవచ్చు. మన పాత్రత బట్టి, వాళ్ల అనుగ్రహాన్ని బట్టి అది జరుగుతుంది. దానికి సమర్పణ చేసేయండి. మీరు అక్కడ డబ్బుని, పూజ అయిపోయిన తరువాత దీనిని మనస్సులో పెట్టుకుని, ఆ గురుసత్తా ఈ ధనాన్ని ఎలా ఉపయోగించుకోమంటే అలా ఉపయోగిస్తాను అనే భావనతో ఆ డబ్బుని తీసుకుని మీరు ఖర్చు పెట్టేసుకోండి ఆ డబ్బుని. నెలంతా అయిపోయిన తరువాత ఆ మొత్తం డబ్బు వేరేగా తీసి అందరూ కలిసి ఒక చోటకి చేర్చుకుని, ఏ కార్యక్రమాలకి కావాలంటే ఆ కార్యక్రమాలకి ఉపయోగించుకోండి. భోజనాలకి ఉపయోగించుకుంటారో, పుస్తకాలు పబ్లిష్ చేయడానికి ఉపయోగించుకుంటారో, దేనికైనా మీ ఇష్టాన్ని బట్టి ఉపయోగించుకోండి. ఇది చాలా అవసరం. ఇది చేయకపోతే ఈ మొత్తం సాధన వృథా అవుతుంది.

ఒక్కసారి కళ్లు మూసుకోండి. మామూలుగా తిరుమల వెళ్లినప్పుడు ఈ గోపురం మీద ఉన్న విమానాన్ని మామూలుగా చూస్తాము కానీ అది ప్రాణాయామాన్ని ఎలా చేయాలో చెప్పేది, వాయువ్య దిశ అది. కానీ ఆ టెక్నిక్ తరువాత నేర్చుకుందాము. కానీ ఈ భావనతో దాన్ని చూసినా ఆ ఫలితాలు వస్తాయి. కళ్లు మూసుకుని దాన్ని మీ ఆజ్ఞాచక్రము దగ్గరకి తెచ్చుకోండి ఆ విమాన గోపురాన్ని. మీకు ఎడమ వైపు ఉన్న పర్వతాలలో ఆ వెంకటేశ్వరస్వామి గోపురం మీద ఉన్న ఆ విమానాన్ని మీ కళ్ల ముందుకు తెచ్చుకోండి. దేవాలయాలలో గోపురమే చాలా ప్రముఖపాత్ర వహిస్తుంది. అందుచేతే దేవాలయాలలో ప్రదక్షిణలు అంతా పూర్తి చేసుకున్న తరువాత కూర్చుని గోపురాన్ని చూస్తాము. తరువాత కుడివైపు ఉన్న హిమాలయాలు కూడా కలిసి మొత్తం ఫిగర్ మీ కళ్ల ముందుకు తెచ్చుకోండి. ఇది ఉత్తర, దక్షిణ ధృవాల కలయిక.

ఉత్తరంలో ఉన్న హిమాలయాలు, దక్షిణాన ఉన్న వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని ఎప్పుడైతే కలిపి ధ్యానం చేయడం మొదలు

పెడతారో మీ యొక్క ఉత్తరదక్షిణ ధృవాల సంగమము జరుగుతుంది. మీ యొక్క సహస్రారము ఉత్తర ధృవం, మీ యొక్క మూలాధారము దక్షిణధృవము. ఆ పోల్‌షిఫ్ట్ అనేది మీలో జరుగుతుంది. ఆ పోల్‌షిఫ్ట్‌కి తగినటువంటి వాతావరణం అదే ఏర్పడుతుంది. అవగాహన ఉన్నవాళ్లు, ఇంట్రస్ట్ ఉన్నవాళ్లు కంప్యూటర్ నుండి పోల్‌షిఫ్ట్ మీద ఉన్న మెటీరియల్ తీసుకుని అందరికి చెప్పండి. జ్ఞానయజ్ఞము అంటే అది.

దాని తరువాత రెండు కొండల్ని గమనించండి. భారతదేశంలో కొండలకి చాలా ప్రముఖపాత్ర ఉంది. గురువుగారు హిమాలయాలు నా తండ్రి అనేవారు. తండ్రి అంటే బాధ్యత వహించి, మనకి వచ్చే కష్టాలని అపి, కావలసిన వనరులు అందచేసేది తండ్రి. తల్లి శరీరం ఇస్తుంది. తండ్రి పోషిస్తాడు. రమణ మహర్షి అరుణాచలేశ్వరుడిని తన గురువుగా స్వీకరిస్తాడు. నా తండ్రి పిలిచాడు, నేను వచ్చాను అంటాడు. అంచేత కొండలు చాల్లా అద్భుతమైనపాత్ర వహిస్తాయి ఆధ్యాత్మిక జీవితంలో. అంచేత మనకి పితృస్థానంలో తిరుపతి, హిమాలయాల కొండలు ఉంటాయి. అక్కడ నుంచి మనము స్థిరత్వము, శక్తిని, మనకి కావలసిన వనరులన్ని పొందబోతున్నాము. అశ్వమేధ యజ్ఞము గురించి మాట్లాడుకుంటున్నప్పుడు ఒక విశేషమైనటువంటి పాత్రని వింటారు మీరు. ప్రపంచానికి కావలసిన దాని కంటే కొన్ని కోట్ల రెట్లు సంపద హిమాలయాలలో ఉంది అన్ని అది ఎందుకు బయటకి రావడంలేదు అంటే ఇప్పుడు వస్తే ఏం చేస్తాము అంటే కొట్టుకు చస్తాము. అంచేత ఆ ధనశక్తి మీకు ఉపయోగపడుతుంది. అది గురువుగారు ఇచ్చేటటువంటి గ్యారెంటీ. మీరు కనుక ఈ కార్యక్రమాలు నేనుచెప్పినట్టు చేస్తే అక్కడ నుంచి వస్తుంది సంపద. ఎంత వస్తుంది? మీరు చేసే కార్యక్రమాలని బట్టి వస్తుంది ఆ సంపద మీకు. గురువుగారి దగ్గరకి వెళ్లి పేసు పక్కన ఉన్న పల్లెకి వెళుతున్నామ్ అంటే ఓ 2 రూపాయలు ఇస్తారు, అదే నేను అమెరికాకి వెళుతున్నాను అంటే దానికి తగినంత వస్తుంది. అంచేత మీరు చేసే కార్యక్రమాల బట్టి మీకు వచ్చే ధనసంపద ఉంటుంది కానీ ఆ ధనసంపద అంతా నాకే వచ్చేయాలి అంటే మాత్రం రాదు.

కొండకి వెళ్లి ఏదో దర్శనం చేసుకుని రాకుండా ఓ మూడు రాత్రుళ్లు ఉండడం నేర్చుకోండి కొండకి ఎప్పుడు వెళ్లినా. అక్కడ ఉంటే ఆ వాతావరణం చాలు మీ కోరికలన్నీ తీరిపోవడానికి. అది ఆ కొండ యొక్క ప్రభావం. వెంకటేశ్వర స్వామి కొండ మీద ఉన్నాడు అంటేనే ఆయనకి ఆ ప్రభావాన్ని గుర్తించాడు అని కదా. అంచేత హిమాలయాల లాంటి ప్లేసులకి వెళ్లినప్పుడు తొందరపడి వెనక్కి వచ్చేయకండి. ప్యాకేజ్ టూర్లలో 15 రోజులు అట్లా వెళతారు. మీరు ఏం సాధించలేరు దానితో, ఎక్స్‌ప్రెస్ సైట్ సీయింగ్.

మా స్నేహితుడు బదరీనాథ్‌కి వెళ్లాడు ఇలాగే ఓ ప్యాకేజ్ టూర్లో. ఏం చూసావయ్యా అక్కడ అంటే రామకృష్ణా అక్కడ కూడా ఇడ్లీ సాంబారు దొరుకుతోంది, ఎంత బావుందో అన్నాడు ఒకసారి. ఇడ్లీసాంబారు తినడానికా అక్కడకి వెళ్లేది. అంచేత ఈ కొండల వెనకతాల ఉన్నటువంటి ఆ ఆధ్యాత్మిక శక్తి కేంద్రాలను గుర్తించడానికి ప్రయత్నించండి. తిరుపతి కొండలలో 365 ఆధ్యాత్మిక కేంద్రాలు ఉన్నాయి, తీర్థక్షేత్రాలు. ఆ తీర్థక్షేత్రాలన్నీ ఎప్పుడు దర్శిస్తాము మనం. అసలు వెంకటేశ్వరస్వామినే సరిగ్గా చూడం మనం అక్కడకివెళ్లి. వెళ్లాం, గుండు గీయించుకున్నాం, వచ్చేసాము. ఫలితం ఉంటుంది కొద్దిగా, కానీ పూర్తిగా ఆ శక్తిని గ్రహించలేరు అలా వచ్చేయడం వలన, అదీ నేను చెప్పేది.

తరువాత ఫోటోలో కొంచెం కిందకి వెళ్లండి. అక్కడ గురుపరంపర ఉంది. సి.వి.వి.- బ్లావెట్స్కీ, శ్రీరామశర్మఆచార్య-భగవతీదేవిశర్మ, రామకృష్ణ పరమహంస-శారదామాత-లాహిరిమహాశయ-పరమహంస యోగానంద, అరవిందో-మదర్ మిర్రా, షిరిడిసాయి-సత్యసాయి జంటలు. వీళ్లందరూ కలిసి ప్రపంచానికి ఒక అద్భుతమైన జీవిత విధానాన్ని అందచేసారు. సాధనా విధానాన్ని కాదు, జీవిత విధానాన్ని. మీరు కూడా అలా జీవించాలి అని చూపించారు. ఆ జీవిత విధానాన్ని మనం నేర్చుకుంటూ, దాన్ని ప్రపంచానికి అందచేయటానికి కావలసిన పుస్తకాలు, మిగితా మెటీరియల్ తయారు చేయబోతున్నాము. ఈ జ్ఞానయజ్ఞానికి కావలసినటువంటి వాటికి మనం అంశదానముగా వేసుకున్న డబ్బుని కనుక ఉపయోగించుకోగలిగితే చాలా మంచిది. జ్వాలాకూల్ రాసినటువంటి సోల్ అండ్ ఇట్స్ మెకానిజమ్ అనే ఒక పుస్తకము దాదాపు 800 పేజీలు కలదాన్ని 19 పేజీలకి కుదించాను నేను. దాన్ని తెలుగులో వివరించడానికి ప్రయత్నించాను. అది పుస్తక రూపంలో కూడా వచ్చింది "జీవాత్మ-దాని పరికరాలు" అనే పేరుతో. ఎందుకు ఇదంతా చేస్తున్నాను? వేలాది పేజీలు కల అన్ని పుస్తకాలు చదవుకోవడానికి మనకి, ప్రపంచానికి కూడా సమయం లేదు.

సి.వి.వి. - బ్లావెట్స్కీని ఎందుకు ఎన్నుకుంటాము అంటే నమస్కారమ్స్ మాస్టర్ సి.వి.వి., నమస్కారమ్స్ మాస్టర్ సి.వి.వి., నమస్కారమ్స్ మాస్టర్ సి.వి.వి. టు యువర్ లోటస్ ఫీట్ అని కళ్లు మూసుకుని కూర్చుంటే కొన్ని వేలాది మంది అనుభవం వాళ్ల రోగాలు పోయాయి. మీకు ఎప్పుడైనా వీలుంటే మీ ఏరియాలో ఉన్న సి.వి.వి సెంటర్‌కి వెళ్లి కూర్చోండి. కానీ అన్ని సంస్థలలోనూ ఒక అద్భుతమైన మూర్ఖత్వం ఉందిక్కడ. ఆ మూర్ఖత్వాన్ని మీరు పట్టించుకోవద్దు. సి.వి.వి. ప్రేయర్ చేస్తే ఇంకో ప్రేయర్ చేయకూడదు అనే మూర్ఖత్వం ఉంది. అంటే జిలేబీ తిన్నాక పకోడీ తినకూడదు. ఎందుకు అంటే జిలేబీ రుచి పోతుంది అని. కానీ నా అనుభవం ఏమిటంటే జిలేబీ తిన్నాక పకోడీ తింటే మళ్లీ జిలేబీ ఎక్కువగా తినచ్చు అని. అంచేత ఆ కామన్‌సెన్స్ ఉంచుకోండి. సి.వి.వి. పక్కన బ్లావెట్స్కీ ఫోటో ఎందుకు ఉందంటే బ్లావెట్స్కీతో ఒకరోజు రాత్రి ధ్యానంలో కూర్చున్న తరువాత ఆయనకి ఈ జ్ఞానసంపద అంతా వచ్చింది. ఆ స్థాయి వచ్చింది. అంచేత థియోసాఫికల్ బ్యాక్‌గ్రౌండ్‌లోనే సి.వి.వి. అంత గొప్పవాడు అయ్యాడు. థియోసఫీకి ఆధారభూతమైనటువంటి పుస్తకం సీక్రెట్ డాక్ట్రిన్. ఆ పుస్తకం మనం చాలా సార్లు చదువుకోవలసి వస్తుంది. మీరు సాధనలు చేసుకుంటూ ఈ జ్ఞానాన్ని కూడా మీరు తెలుసుకోవలసి ఉంటుంది. లేకపోతే మనం ప్రపంచానికి ఉపయోగపడము. థియరీ మాత్రమే తెలుసుకుని ప్రాక్టికల్స్ లేకపోయినా వేస్ట్, ప్రాక్టికల్ మాత్రమే చేసుకుని, థియరీ చదువుకోకపోయినా వేస్ట్. ఐ.టి.ఐ. వాడికీ, ఐ.ఐ.టి. వాడికీ తేడా అదే. ఐ.టి.ఐ. వాడు డైరెక్ట్‌గా సుత్తి అదీ పట్టుకుని పని చేస్తాడు.

ఐ.ఐ.టి. వాడు చాలా రోజులు చదువుకున్న తరువాత అదే పని చేస్తాడు. అదే తేడా వాళ్ళిద్దరికీ. అదే తేడా మిగితా ఆధ్యాత్మిక సంస్థలన్నీ ఐ.టి.ఐ.లు అయితే మనది ఐ.ఐ.టి. కించపరచడానికి నేను ఇది అనడం లేదు, ఉదాహరణకి చెప్పాను. మిగితా చోట్ల ఆ ఫలితాలు ఎందుకు ఇస్తున్నాయో తెలియకుండా చేస్తారు. కానీ మనం ఎందుకు ఆ ఫలితాలు వస్తున్నాయో కూడా తెలుసుకుని, ఎవరికి ఏది ఉపయోగపడుతుందో దాని ప్రకారం ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నాము.

అంచేత సి.వి.వి. ప్రేయర్ మీరు ఆహారం తీసుకున్న తరువాత వజ్రాసనంలో కూర్చుని నేను తీసుకున్న ఆహారం అందరికి చెందుగాక అనే మానసిక స్థితి తెచ్చుకుని నమస్కారమ్స్ మాస్టర్ సి.వి.వి., నమస్కారమ్స్ మాస్టర్ సి.వి.వి. నమస్కారమ్స్ మాస్టర్ సి.వి.వి. టు యువర్ లోటస్ ఫీట్ అనుకుని కూర్చోండి చాలు రోజుకి ఒకసారి. రాత్రి పూట చేయకండి. అలాగే ఆహారం తీసుకున్న తరువాత కూర్చుని మీరు సి.వి.వి. ప్రేయర్ చేసుకుంటే మీకు రోగాలు రావు, ఉన్న రోగాలు పోతాయి. బ్లావెట్స్కీ రాసిన సీక్రేట్ డాక్ట్రిన్ చదువుకుంటే మీకు మొత్తం పరిణామక్రమం అర్థం అవుతుంది. మీరెందుకు పుట్టారో, ఎక్కడికి వెళుతున్నారో, ఈ గురువులు అందరూ ఏం చేస్తున్నారో మీకు అర్థం అవుతుంది.

లాహారీమహాశయ-పరమహంస యోగానంద అనే పెయిర్ శ్వాస విజ్ఞానం గురించి చెప్పారు. మొత్తం భగవద్గీతలో ఉన్నటువంటి 700 శ్లోకాలు కూడా 700 రకాలైనటువంటి శ్వాస తీసుకునే విధానాలు అని వాళ్ళు ప్రూవ్ చేసారు. లాహారీ మహాశయుడి యొక్క క్రెడిట్ అది. మీరు కనుక సవ్యంగా ఒక శ్వాస కనుక తీసుకుంటే మీలో ఒక సంవత్సరంలో వచ్చే మార్పులు వస్తాయి పరిణామక్రమంలో. అంత స్పీడ్‌వ్ అయిపోతుంది మీ ఎవల్యూషన్. కానీ మీ బాడీ దానికి తగిన రీతిలో లేకుండా అది ప్రాక్టీస్ చేస్తే ఏమవుతుంది. కంట్రోల్ తప్పుతుంది.

కానీ మన శరీరంలో ఒక అద్భుతమైనటువంటి సేఫ్టీ వాల్వ్ ఉంది. మీకు దానికి తగిన శక్తి లేకపోతే ఫిల్టర్ చేసేస్తుంది అక్కడ. అంచేత డేంజర్ లేదు. కానీ దీనికి మీకు నేను ఇచ్చే హింట్ ఏమిటంటే, గాలి పీల్చుకుంటున్నప్పుడు లోపలికి ఆ పరమేశ్వర శక్తి వెళుతోంది,

"యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతు భారతః
అభ్యుధానం మధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్"

ఆ శక్తి మీలోకి వెళుతోంది కనుకే మీరు జీవించి ఉన్నారు. మీ బాడీలో ఉన్న ప్రతీ కణము కూడా మళ్ళీ మళ్ళీ పుడుతూ ఉంటుంది. అందువల్ల ఈ బాడీ బతికి ఉంది. ప్రతీ కణము కూడా ఈ ఊపిరి పీల్చుకోవడం వల్ల రీచార్జ్ అవుతూ ఉంటుంది. ధర్మస్థాపన జరుగుతూ ఉంటుంది శరీరంలోని ప్రతీ కణములో. ఆ ధర్మస్థాపన జరుగుతూ ఉన్నంతవరకూ ఈ శరీరం ఉంటుంది. ధర్మస్థాపన జరగని రోజు శరీరం పోతుంది. ఆ భావనతో సోహం అనే శ్వాస సాధన చేసుకోండి. ఈ విధంగా గమనిస్తూ గాలి పీల్చుకోవడం, వదలడం అనేదాన్ని అజపా గాయత్రి అని కూడా అంటారు. ప్రతీరోజు రాత్రి పడుకునే ముందు ఈ అజపాగాయత్రిని చేస్తూ అంటే గమనికతో శ్వాస తీసుకుంటూ పడుకోండి. ఇక్కడ ఒకటి అర్థం చేసుకోండి జాగ్రత్తగా. నేను దీక్ష అనేది విడిగా ఇవ్వడం లేదు. ఇవి చెప్పి ఈ కార్యక్రమంలోనే ఇచ్చేస్తున్నాను దీక్ష అనేది. మొదటి దీక్ష ఎప్పుడు ఇచ్చాను నేను మీకు? గురువుగారితో లింక్ పెట్టినప్పుడుది మొదటి దీక్ష. గురువుగారి ఫోటో ఎదురుగా పెట్టుకుని, శక్తి ఆకర్షణ ముద్రలో కూర్చుని, ఆ శక్తిని స్వీకరిస్తున్నాను అని అనుకోమన్నాను. అదే మీ మొదటి దీక్ష.

రెండవ దీక్షలో దక్షిణాదిలో ఉన్న వెంకటేశ్వరస్వామితో, ఉత్తరాన ఉన్న హిమాలయాలలో ఉన్న కైలాసంతో, మానససరోవరంతో లింక్ పెట్టాను. ఈ మానససరోవరం అన్నది మన శరీరంలో కూడా ఉంది. మన మెదడు ఒక ద్రవములో తేలుతూ ఉంటుంది అని సైన్స్ చెప్తుంది. ఆ ద్రవమే మనలో ఉన్న మానససరోవరం.

హిమాలయాలలో అద్భుతమైన ధనసంపద ఉంది అని చెప్పాను నేను. కానీ మా అమ్మాయి పెళ్లి చేస్తానండి, ఓ ఐదు కోట్లు ఇవ్వమంటే ఇవ్వడు ఎవ్వరూ కూడా. అది కుదరదు. కానీ ఇలాంటి కార్యక్రమాలకి మీకు ఎన్ని కోట్లు కావలన్నా వస్తుంది, అది నా అనుభవం, నాదే కాదు గురుదేవుల అనుభవం కూడా అదే. ఈ ప్రణాళిక ఊహిస్తే జరగదు. నేను అనుకుంటున్నానండి, కానీ డబ్బు రావడం లేదు అంటారా. తగిన వ్యక్తులని ఎన్నుకోవడం చాతకానటువంటి వాళ్లకి డబ్బు ఇచ్చినా వేస్ట్ అవుతుంది. అంచేత మీకు బాగా తెలియాలి ఒక పనికి ఒక గ్రూపుని ఎలా ఎన్నుకోవాలో. అది చాలా ముఖ్యం, అది గుర్తుంచుకోండి. ఈ మొత్తం కూడా ఆర్గనైజేషనే. ప్రపంచములో బిజినెస్ ఆర్గనైజేషన్ అంటారు, హెల్త్ ఆర్గనైజేషన్ అంటాడు, రెడ్‌క్రాస్ ఆర్గనైజేషన్ అంటారు. అంతా ఆర్గనైజ్డ్ వే లో, ఒక సువ్యవస్థితమైన పద్ధతిలో జీవించడం నేర్చుకోవాలి. మీ శరీరమే ఒక వ్యవస్థ, ఒక ఆర్గనైజేషన్. అందుకే దానిలో ఉన్న ప్రతీ భాగాన్ని ఒక ఆర్గాన్ అంటాము. అంటే ఒక ఆర్గనైజ్ పద్ధతిలో పని చేస్తాయి అవి. చేయి చేయవలసిన పని చేయే చేస్తుంది, కాలు చేయవలసిన పని కాలే చేస్తుంది, గుండె చేయవలసిన పని గుండె చేస్తుంది. కిడ్నీ చేయవలసిన పని కిడ్నీయే చేస్తుంది. కానీ అన్నీ కలిసే ఉంటాయి. మనం నిత్య జీవితంలో అలా కలవలేకపోతున్నాము. ఆ ఆర్గనైజేషన్ కావడానికి కావలసిన శక్తి బ్రీతింగ్, శ్వాస ఇస్తుంది. మన శరీరం అంతా ఇంత ఆర్గనైజ్డ్‌గా ఉండడానికి ఆ శ్వాసే కారణం, అది గుర్తుంచుకోండి.

కళ్లు మూసుకోండి అందరూ. ఇప్పుడు సోహం సాధనకి, శ్వాస విధానములో దీక్ష ఇస్తున్నాను.

"గాలి లోపలికి వెళుతోంది, "సో. . . " అని మనస్సులో అంటూ నిదానంగా, లోతుగా గాలి పీల్చండి. ఆ పరమాత్మ యొక్క ఆత్మ చేతనత్వం ద్వారానే, ఈ గాలి ద్వారానే మనం జీవించి ఉన్నాము. "హం . . . . . " అని మనస్సులో అంటూ నెమ్మదిగా, పూర్తిగా గాలి బయటకి వదలండి, నాలో ఉన్న అహంకారం పోతోంది. ఆ దైవీ తత్వమే నాలో ఉన్నది. ప్రతీ శ్వాసతోనూ ఈ ఫీలింగ్, ఈ భావన ఉండాలి. ఉత్తినే మెకానికల్ బ్రీతింగ్ ముఖ్యం కాదు. ఆ భావన ముఖ్యము అది గుర్తుంచుకోండి.

"సో. . . " "హం . . . . . ", "సో. . . " "హం . . . . . ", "సో. . . " "హం . . . . " అని మనస్సులో [illegible]

పాటు చేసుకోండి ఈ అద్భుతమైన సాధనని. ఆధ్యాత్మిక జగత్తులో, సాధన చేస్తున్నప్పుడు ఆవలింతలు వచ్చినా, మత్తు వచ్చినా ఆపుకోవద్దు. అవి చాలా మంచివి.

ఈ శ్వాస ఏం చేస్తుంది మనలో. "పరిత్రాణాయ సాధూనం వినాశాయచ దుష్కృతాం" - ఈ శరీరంలో ఉన్నటువంటి నెగిటివ్ ఫోర్సుని, డామేజ్ అయినటువంటి కణాలని నాశనం చేస్తుంది. సాధువులని రక్షిస్తుంది. మనలో ఉన్నటువంటి, డామేజ్ కానటువంటి మంచి కణాలని పోషిస్తుంది. ధర్మసంస్థాపనార్థాయ - మన శరీరం యొక్క శరీర ధర్మం ప్రకారం ప్రతీది కరెక్ట్‌గా ఉండడానికి ఇది పని చేస్తుంది. సంభవామి యుగే యుగే - యుగము అంటే శ్వాస అని కూడా అర్థము ఉంది. ఎప్పుడెప్పుడు మీరు శ్వాస చేసుకుంటున్నారో ఈ ప్రాసెస్ అంతా జరుగుతోంది. అది తెలుసుకుని చేస్తారు సోహం సాధనలో. గురువులకి సర్వం తెలియడానికి కారణం ఈ శ్వాస. కానీ శ్వాస మీద కాన్సన్‌ట్రేట్ చేయకండి, భావన మీద కాన్సన్‌ట్రేట్ చేయండి.

తరువాత అరవిందో, మదర్ మిర్రా. సబ్‌కాన్షస్ మైండ్, సూపర్ కాన్షస్‌మైండ్ గురించి రాసాడు ఆయన సావిత్రి అనే గ్రంథములో. అంటే ఫెయిత్ మరియు బిలీవ్ గురించి చెప్పాడు ఆయన. అంటే చిత్తము, అహంకారము గురించి చెప్పాడు ఆయన. సుప్రామెంటల్ డిసెంట్, మనలో ఆ అతిమానవ చేతనత్వము ఎలా దిగుతుందో చెప్పాడు. ఆ సావిత్రి గురించి కూడా మనం చదవబోతున్నాము.

దాని గురించి ఏం చేయాలో చెప్తాను నేను. ఇవంతా దీక్షలే. మళ్లా దీక్షలు అని వేరుగా ఏమీ చెప్పను నేను.

ప్రతీ ఒక్కరూ కూడా నేను చెప్పిన కొన్ని ముఖ్యమైన పుస్తకాలు మీ కాపీలు కొని పెట్టుకోండి. మీ ఇళ్లలో ఉండాల్సిన ఖచ్చితమైన పుస్తకాలు ఒకటి మాడమ్ బ్లావెట్స్కీ రాసిన సీక్రెట్ డాక్ట్రిన్, రెండు పరమహంస యోగానంద రాసిన గాడ్ స్పీక్స్ టు అర్జునా, మూడు అరవిందో రాసిన సావిత్రి.

దీక్షకి వద్దాము. అరవిందో ఇచ్చినటువంటి ధ్యానానికి రెండు పేర్లు ఉన్నాయి. ఆత్మబోధ-తత్వబోధ. ఇవి మీరు నిద్రలేవగానే, నిద్రపోయే ముందుగానూ చేసుకోవలసినవి.

పొద్దునే నిద్ర నుండి మెలుకువ రాగానే, కళ్లు తెరవకుండా, "నేను ఆత్మని, ఈ శరీరాన్ని కాదు, ఈ రోజు అంతా కూడా నేను ఆత్మవలే జీవిస్తాను, ఒక ఆత్మలాగా జీవించడానికి నేను ప్రయత్నం చేస్తాను" అని అనుకుని లేవండి. అంతే అంతకంటే మీరు ఇంకేమీ చేయక్కరలేదు. ఆ సుప్రామెంటల్ డిసెంట్, ఆత్మ డిసెంట్ జరిగిపోతుంది.

రాత్రి పడుకునే ముందు ఆత్మావలోకనం చేసుకోవడం. నేను ఈ రోజు ఆత్మవలే జీవించానా లేదా, జీవించకపోతే ఎక్కడెక్కడ ఫెయిల్ అయ్యాను, ఎక్కడెక్కడ అహంకారపూరితమైన వ్యక్తిలాగా జీవించాను, ఎక్కడ ఆత్మవలే జీవించాను అనేది బేరీజు వేసుకోండి.

ఖచ్చితంగా మనం చాలా రోజులు ఆత్మవలే జీవించము. పరవాలేదు, సాధనతో జీవించగలము. అరవిందో చెప్పిన "సావిత్రి సాధన" ఇంతే.

సత్యవంతుడికి ఒక సంవత్సరములోపల మృత్యువు వస్తుంది అని చెప్తాడు. ఆ మృత్యువు వచ్చేది మనకే, ప్రతీరోజు రాత్రి మనం మృత్యువుకే వెళుతున్నాము. ఆ సావిత్రి సాధన చేస్తున్నాము మనం.

ఆయనకి 49 సంవత్సరాలు పట్టింది ఆ మహాగ్రంథం రాయడానికి. మనకి 7 తలాలు ఉన్నాయి. 7 సబ్ డివిజన్స్ ఉన్నాయి వాటికి. ఏడూ ఇంటూ ఏడు = 49 సబ్ డివిజన్స్. సావిత్రిని మీరు 49 సబ్‌డివిజన్స్‌గా చదవాలి. 49 దృష్టికోణాలలో చదవాలి అది.

మిమ్మల్ని మీరు మోటివేట్ చేసుకుంటే ఫలితాలు వస్తాయి. దాంతరువాత షిరిడి సాయి, సత్యసాయి. శ్రద్ధా-సబూరి. సహనం ఉండాలి మీకు. సాధన చేస్తున్నప్పుడు అనేక రకాలైనటువంటి అడ్డంకులు రావచ్చు. అంచేత అడ్డంకులు వచ్చాయని సాధన మానేస్తే ఎవడేం చేస్తాడు. అంచేత ఆ నిష్ఠ, ఆ విశ్వాసం ఉండాలి. షిరిడి సాయి లాంటి ఓ అద్భుతమైన వ్యక్తి మన వెనకాతల ఉన్నాడు. ఖచ్చితంగా ఆయన భౌతికంగా మీకు ఏం కావాలో అన్నీ ఆయన ఇస్తాడు. ఆయన పర్మిషన్ ఇచ్చాడు దానికి. ఒక వ్యక్తి పర్మిషన్ ఇచ్చాక మీరు అడగవచ్చా అడగకూడదా అనుకోవడం మీ మూర్ఖత్వం. భౌతిక జగత్తులో మీకు ఏది కావాలన్నా కూడా మీరు షిరిడి సాయిని అడగండి. శ్యామా అనేటటువంటి వ్యక్తి సాయిని అడగకండి ఇదంతా మీరు, ఆధ్యాత్మికత గురించి అడగండి అని చెప్తే సాయి నువ్వు నోరు ముయ్యి అన్నాడు. ఇచ్చేవాడిని నేను, తీసుకునే వారు వాళ్లు అయితే నువ్వు ఎవడివయ్యా అన్నాడు. అంచేత మీ బుర్రని కూడా మధ్యలో రానివ్వకండి. మీకు భౌతికమైనటువంటిది ఏమి ఉన్నా నిస్సంకోచంగా అడగండి సాయిని. ఇస్తానంటే అడగకపోతే తప్పు ఎవడిది. మీరు అడిగి చూడండి. ఏమవుతుందో చూడండి. కానీ ఒక్క కండీషన్ ఉంది దానికి. సాయి పారాయణ మీరు చేస్తూ ఉండాలి. వీలయితే రోజూ సాయిపారాయణ వారంలో పూర్తయేటట్టుగా చేసుకోండి. లేదూ రోజుకి ఒక అధ్యాయం చదువుకోండి. దేనికి? మీ భౌతిక కోరికలు తీరడానికి. లేదు, మాకు భౌతిక కోరికల మీద మాకు ఆసక్తి లేదు అంటే రోజూ సాయికి నమస్కారం పెట్టుకోండి చాలు, అడగక్కరలేదు.

ఈ ఫోటోలన్నీ ఇందులోనే ఉన్నాయి. ప్రతీరోజు మీరు వాటికి నమస్కారం పెట్టుకుంటారు. "గురుర్బ్రహ్మ గురువిష్ణుః గురుదేవో మహేశ్వర గురుసాక్షాత్ పరంబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః" "అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరం యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః" అన్నప్పుడు మీ మనస్సుని తిప్పుకోండి వాళ్లమీద. నేను చెప్పిన సాధనని గుర్తు చేసుకోండి. వాళ్ల అనుగ్రహం మీకు నిరంతరం లభిస్తూనే ఉంటుంది. షిరిడిసాయి, సత్యసాయి తరువాత రామకృష్ణ పరమహంస. చాలా అద్భుతమైనటువంటి చేతనత్వము అది. ఈ గురుపరంపర ఎన్నుకోవడానికి కూడా ఒక కారణం ఏమిటి అంటే రామకృష్ణపరమహంసకి విసుగు వచ్చింది. బాబోయ్ నా దగ్గరకి వచ్చేవాళ్లందరూ కూడా భౌతికమైన లాలనతోనే వస్తున్నారు, నేను తట్టుకోలేను అని. నేను శరీరం వదిలేయబోతున్నాను అని. అప్పుడు షిరిడి సాయి ఆయన దగ్గరకి వెళ్లి మూడు రోజుల పాటు ఆయనని బతిమాలికున్నాడు. బాబూ మనిమిద్దరము కూడా ఈ పని చేయడానికి

వచ్చాము. నువ్వు పోతానంటే ఎట్లా ఇవ్వుడు. అంచేత నీ బాధ్యత నేను తీసుకుంటాను. ఆ భౌతికమైనటువంటి కోరికలు తీర్చే బాధ్యత నేను తీసుకుంటాను, వాళ్ల అధ్యాత్మికమైనటువంటి బాధ్యత నువ్వు తీసుకో అని వాళ్లిద్దరికి సంబంధం వచ్చాక ఈయన తిరిగి వచ్చాడు. రామకృష్ణ పరమహంస ఆ కట్టుబడికి లొంగి ఉండకపోతే షిరిడిసాయి శరీరం వదిలేసి ఉండేవాడు.

నేను షిరిడి సాయి చరిత్ర మీద చెప్పేటప్పుడు చెప్తాను నేను ఇవంతా. ఇదంతా ఇంటర్‌లింక్. ఒక గురువు శిష్యులము కాము మనం. అందరి గురువుల శిష్యులము మనం. గురుసత్తా యొక్క శిష్యులము మనం. ఒక లెక్చరరే కాదు కదా మనకి పాఠం చెప్పేది. చాలా మంది చెప్తారు ఒక సబ్జెక్ట్ మనం పూర్తిగా నేర్చుకోవడానికి. వేరు వేరు వాళ్లు చెప్పిందంతా కలిపి మనం అవగాహన చేసుకుంటున్నప్పుడు ఈ గురువుల యొక్క జ్ఞానాన్ని ఉపయోగించుకుని ఒక అందమైనటువంటి మంచి కుటుంబాన్ని, ప్రపంచాన్ని తయారు చేయడానికి బాట వేసుకుంటున్నాము.

అంచేత ఈ రామకృష్ణ పరమహంస గొప్పతనాన్ని మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అతను ఏం చేసాడో చాలా మందికి తెలియదు. ప్రపంచములో దేవతా శక్తులు చాలా ఉన్నాయి. కానీ దేవతా శక్తులు యజ్ఞము చేయకపోవడం వలన కృశించి పోయాయి. అంచేత మానవజాతికి రామకృష్ణ పరమహంస చేసినటువంటి అద్భుతమైనటువంటి వరదానం ఏమిటి అంటే ఆ దేవతా శక్తులన్నింటిని కూడా నిద్రలేపాడు. ప్రతీ సాధనా చేసాడు. ప్రతీ దేవతనూ సాక్షాత్కరింప చేసుకున్నాడు. ఏ మనిషి చేయలేదు దానిని ఇంతవరకూ. కానీ అది అయన యొక్క గొప్పదనం కాదు. మిగితా గురువులందరూ కూడా దానికి తగిన వాతావరణం తయారు చేశారు కనుక అయన చేసాడు. అది ఎప్పుడూ గుర్తుంచుకోండి. అంచేత అయన ఒక్కడే గొప్పవాడు అనే మానసిక స్థితి మనం తెచ్చుకోకూడదు.

దేవతలందరిని తీసి అక్కడ పెట్టాక వివేకానందకి ఆ విషయాలు చెప్పి ప్రపంచానికి అంతా చెప్తాము అని చెప్పిన తరువాత అయన ఓ అద్భుతమైనటువంటి నిరాశకి లొంగాడు. నేను వాడిని అద్భుతమైన అనే పదాన్ని అర్థం చేసుకోండి. అద్భుతమైనటువంటి నిరాశ, మనం పొందే మామూలు నిరాశ కాదు. అది ఏమిటంటే దేవతాశక్తులని అయితే నేను అంతరిక్షంలో స్థాపించేశాను, మరి ఈ దేవతా శక్తులకి ఆహారం ఎలా? దేవతా శక్తులకి ఆహారం లేకపోతే మళ్లీ కృశించి పోతాయి. దేవతలకి ఆహారం ఏమిటో తెలుసా. యజ్ఞాలు. యజ్ఞవిధానం ద్వారా ఆహారం వెళుతుంది దేవతలకి. అందుచేత తరువాతి జన్మలో శ్రీరామశర్మ ఆచార్యగా యజ్ఞవిధానం ద్వారా ఆహారం అందచేసాడు దేవతలకి. వాళ్లందరూ ఇంటర్‌లింక్.

నేను చెప్పేటటువంటి ఈ గురువులందరూ కూడా ఒకళ్లకి ఒకళ్లు సహాయం చేసుకున్నవాళ్లే. ఆ సహాయం అర్థం చేసుకోవాలి. దానికి తగినట్టు మన జీవిత విధానాన్ని మార్చుకోవాలి. అంచేత రామకృష్ణ పరమహంసగా దేవతలన్నింటినీ కూడా అంతరిక్షంలో స్థాపించి మనకి అందుబాటులోకి తెచ్చినటువంటి ఆ చేతనత్వానికి, ఆ చేతనత్వానికి సహాయంగా శ్రీరామశర్మ ఆచార్య యజ్ఞ విద్యను పంపించాడు.

"సహ యజ్ఞా ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః అనేన ప్రసమిష్యధ్వం ఏష వో௨స్త్విష్ట కామధుక్" - ఈ యజ్ఞవిద్యను అందించినటువంటి వ్యక్తి శ్రీరామశర్మ ఆచార్య. అక్కడ మనం పట్టుకుందాము. అంచేత ఇందులో (గురుసత్తా ఫొటోలో) ఉన్న ప్రతీ గురువు కూడా ఒకళ్లకి ఒకళ్లు సహకరించుకుంటూ చేసారే తప్ప ఈ గురువు వేరు, ఆ గురవు వేరు, ఈ గురువు ప్రణాళిక ఎందుకు చేస్తాము అంటే మీరు పార్షల్ గ్రోత్ మాత్రమే ఉంటుంది, పూర్ణత్వమైన అభివృద్ధి ఉండదు. అంచేత దీన్ని ఎదురుగుండా పెట్టుకోండి. ఇప్పుడు నేను చెప్పేటటువంటి మెడిటేషన్ మీరు గాయత్రి మంత్ర జపము మొదలు పెట్టే ముందు 5 నిమిషాల పాటు చేసుకోండి. మీకు బాగా అలవాటు అయిపోతే ఒక్క నిమిషంలో కూడా చేసేసుకోవచ్చు ఈ మెడిటేషన్‌ని.

హిమాలయాల నుంచి స్టార్ట్ చేయండి. (హిమాలయ గురుసత్తా ఫొటోని చూపిస్తూ చెప్పారు.) అక్కడ నుంచి నెమ్మదిగా క్రిందకి రండి. రామకృష్ణ పరమహంస-శారదామాత అక్కడ నమస్కారం పెట్టుకోండి. మనస్ఫూర్తిగా పెట్టుకోండి, మీరు ఎప్పుడూ గుర్తుంచుకోండి, మెకానికల్ యాక్షన్‌కి ఏ అర్థమూ లేదు ఆధ్యాత్మిక జగత్తులో. అక్కడ నుండి షిరిడిసాయి-సత్యసాయి, నమస్కారం పెట్టుకోండి. దండం పెట్టుకోవడం అంటే ఏమిటి అంటే ఆ గురుసత్తాని ప్రార్థన చేస్తున్నారు. మీ శక్తి మాకు ఇవ్వండి. మా జీవితాన్ని మార్చండి. దాంతరువాత అరవిందో-మదర్ మిర్రా, దాని తరువాత లాహరి మహాశయ-పరమహంస యోగానందా, దాని తరువాత సి.వి.వి.-బ్లావెట్స్కీ, దాని తరువాత మన ఆంధ్రప్రదేశ్‌కి ఆరాధ్య దైవమైనటువంటి వెంకటేశ్వర స్వామికి నమస్కారం పెట్టుకోండి. ఆ సీక్వెన్స్‌లో రండి. వచ్చిన తరువాత శ్రీకృష్ణుడు. కృష్ణం వందే జగద్గురుం. ఈ గురువులందరూ కూడా అక్కడ నుంచి వచ్చినటువంటి చేతనత్వాలే. మళ్లా కృష్ణుడు వేరు అనుకోవద్దు. కృష్ణుడే వీళ్లంతా కూడా. ఆ కృష్ణుడికి నమస్కారం చేసుకోండి.

కళ్లు మూసుకుని ఆ కృష్ణ రూపాన్ని మీ కనుబొమ్మల మధ్యకి తెచ్చుకోండి. ఆ కిరీటము, ఆ పింఛము, ఆ వర్ణమాల, ఆ మురళి, ఆ పాదాల భంగిమ కంటి ముందుకి తెచ్చుకోండి. మెల్లిగా మీకు కుడివైపునున్న జగజ్జనని మహాయోగేశ్వరి దగ్గరకి వెళ్లండి.

ఈ జగజ్జనని మహాయోగేశ్వరి దేవి గాయత్రి+లలితా స్వరూపం. గాయత్రికి 10 చేతులు ఉంటాయి, లలితా దేవికి నాలుగు చేతులుంటాయి. జగజ్జనని మహాయోగేశ్వరి దేవికి రెండూ కలిపి 14 చేతులు ఉంటాయి. కృష్ణుడు-లలితా కలిపిన రూపం. ఆ చేతులలో ఉన్న ఆయుధాలని జాగ్రత్తగా కింద నుంచి పైకి, పై నుండి క్రిందకి చూసుకోండి. చూసుకోవడం ఎందుకు అంటే మొత్తంగా మీరు చూడగలగాలి మీరు కళ్లు మూసుకున్నప్పుడు. హిమాలయాలు. తిరుపతి కొండలు, మానససరోవరము, ఈ గురువులు, శ్రీకృష్ణుడు, మహాయోగేశ్వరి దేవితో సహా మొత్తంగా మీ కంటి ముందు కనిపించాలి. ఇది అతి ముఖ్యమైనది.

దీం తరువాత మీకు కిట్‌లో ఒక యంత్రము ఇవ్వబడింది. దీనిని మహాకాల చక్రవర్తి యంత్రము అంటాము. ఈ యంత్రాన్ని మీ సుంచోబెట్టిన గురుసత్తా ఫొటో క్రిందన నేలకి సమాంతరంగా ఉండే విధంగా పెట్టుకోండి. దీని అర్థం ఏమిటంటే హిమాలయ గురుసత్తా

బొమ్మ యొక్క జియోగ్రాఫిక్ పాటర్న్ ఈ మహాకాల చక్రవర్తి యంత్రము. గురువుల శక్తి ఈ యంత్రము ద్వారా బహిర్గతము అవుతుంది. మీ ఇంట్లో ఇది యంత్ర స్థాపన ఫలితాన్ని ఇస్తుంది. ఈ యంత్రములో ఉన్న 5 లోయర్ త్రికోణాలు మీ వైపుకి రావాలి, అది గుర్తుంచుకోండి. అంటే దాని మీద ఉన్న అంకెలు మీకు కరెక్ట్‌గా కనపడేటట్లు పెట్టుకుంటే మీకు సరియైన యాంగిల్ వచ్చేస్తుంది.

ఇది శ్రీయంత్రము యొక్క మాడిఫైడ్ రూపం. శ్రీయంత్రము కంటే పవర్‌ఫుల్ ఈ మహాకాలచక్రవర్తి యంత్రము. దీనిలో ఉన్న తేడా ఏమిటంటే, శ్రీచక్రములో పెద్దది 16 దళముల చక్రము ఉంటుంది. దాంతరువాత 8 దళాల చక్రము ఉంటుంది. ఫొటోని జాగ్రత్తగా చూస్తే దానిలో మీకు నలుపు, తెలుపులో ఉన్న సర్కిల్స్ కనిపిస్తాయి. ఈ సర్కిల్స్ షోడశీవిద్య. చంద్రుడి యొక్క కళలు. అమావాస్య నుంచి పూర్ణిమ వరకూ. తెల్లని సర్కిల్ పూర్ణిమ, నల్లని సర్కిల్ అమావాస్య. మిగతా 14 వృత్తాలు. అవి షోడశదళ పద్మము. దాని కిందన ద్వాదశ దళ పద్మము ఉంది. దానిలో కొన్ని సైన్స్ ఉన్నాయి. అవి జ్యోతిష్య శాస్త్రానికి చెందినవి. మేష, వృషభ, మిథున, కర్కాటక, సింహ, కన్యా, తులా, వృశ్చిక, ధనూ, మకర, కుంభ, మీన రాశులు. ఇవి 12. ఈ పన్నెండూ కూడా భాగవతానికి ప్రతీకలు. 12 స్కంధాలున్నాయి భాగవతంలో. అంటే ఇది చేస్తున్నప్పుడు మీరు భాగవతం చదువుకోవాలి. మీ సిలబస్ ఎంత ఉందో చూసుకోండి. మీరు ఎప్పుడు పూర్తి చేస్తారో ఈ పుస్తకాలన్నీ చూసుకోండి. కానీ భాగవతం చదివే ముందు ఒక సలహా ఏమిటంటే భాగవతం పూర్తిగా చదివే ముందు భాగవతంలోని ఏకాదశ స్కంధం చదవండి మీరు. ఇదంతా ఒకే రోజు చేయనవసరం లేదు. ఒకదాని తరువాత ఒకటి చేస్తే సరిపోతుంది. తరువాత షోడశీ విద్య కోసము మహాభారతం చదవాలి. ఎందుచేతంటే షోడశకళా ప్రపూర్ణుడు శ్రీకృష్ణభగవానుడు కనుక.

దాని కిందనే అష్టదళ పద్మము ఉంది చూడండి. ఇది రామాయణానికి సంబంధించినది. యంత్రము అనేది ఇందుకే ఇంత గొప్పది. చాలా సూక్ష్మంగా మొత్తం ఆధ్యాత్మికత యొక్క డీటైల్స్ దీనిలో వస్తాయి. ఈ యంత్రాన్ని ప్రతీరోజు తుడిచి ఒక పుష్పం సెంటర్‌లో పెట్టుకోండి. ఆ యంత్రము చూస్తే చాలు ఆ జియోమెట్రిక్ పాటర్న్ మీ చేతనత్వాన్ని మార్చేస్తుంది. యంత్రవిద్య యొక్క గొప్పతనమే అది.

ప్రతీరోజు కూడా ఈ గురువుల ఫొటో ఒకసారి చూసుకుని నమస్కారం చేసుకున్న తరువాత, యంత్రము మీద ఒక పుష్పం పెట్టిన తరువాత గాయత్రి మంత్రము ప్రారంభించండి. నేను చెప్పడానికి ఇంత సమయం పట్టింది కానీ మీరు చేసేటప్పుడు ఇంత సమయం పట్టదు. హిమాలయాలు, తిరుపతి కొండల నుండి శక్తి, రామకృష్ణపరమహంస నుండి దేవతా శక్తులు, షిరిడి సాయి-సత్యసాయి దగ్గర నుండి నమ్మకము, విశ్వాసము, అరవిందో దగ్గర నుండి 49 రకాల మానసిక స్థితులు, లాహిరిమహాశయ దగ్గర నుండి శ్వాసలు (సోహం-సాధన చేస్తున్నప్పుడు ఎవేర్‌నెస్‌తో లోతుగా పీల్చుకుని, లోతుగా వదలాలి), సి.వి.వి. నుండి పంచగల శక్తి (ఆహారం తిన్న తరువాత నేను తిన్న ఈ ఆహారము ప్రపంచములో ఆకలిగా ఉన్న ప్రతీ వ్యక్తికీ వెళ్ళుగాక అని అనుకుంటాము). ఇది శ్రీకృష్ణుడు చేసిన సాధనే. దూర్వాసుడు వాళ్ళు వచ్చినప్పుడు ఆహారం లేకపోతే ఒక చిన్న మెతుకుని తినేసి అందరికి క్షుద్బాధ సంతృప్తి చెందుగాక అంటే అందరికి తృప్తి వచ్చింది. ఈ కాలంలో చాలా మంది క్షుద్బాతులు ఉన్నారు. మీరు ఈ కార్యక్రమం చేస్తే ఎంత మందికి ఆకలి తీరుతుందో మీరు ఊహించలేరు. ఈ భావనతో చేస్తే చాలు. శ్రీకృష్ణుడు చేస్తే ఎంతోమందికి ఆకలి తీరింది, మీరు చేస్తే 10 మందికే తీరినా పరవాలేదు, మనకి నిజంగా తెలియదు ఎంతమందికి నిండుతుందో.

మధ్యప్రదేశ్‌లో భూకంపం వచ్చినప్పుడు, పేపర్‌లో ఒక విచిత్రమైనటువంటి న్యూస్ పడింది. ఈ సాధన సప్తర్షి ఆశ్రమములో, గుంటూరులో మొదలు పెట్టినప్పుడు జరిగింది ఇది. ఒక ఫ్యామిలీ వాళ్ళ ఆ శిథిలాలలో 8 రోజుల పాటు ఇరుక్కుపోయారు. వాళ్ళు బయటకి వచ్చిన తరువాత వాళ్ళు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఏమిటంటే ఆ ఎనిమిది రోజులలో ప్రతీరోజు మేము ఏమీ తినకుండానే కడుపు నిండిపోయింది అని. అంచేత మీరు తినేసిన తరువాత నేను తిన్న ఈ ఆహారము ఆకలిగా ప్రపంచములో ఉన్నవాళ్ళకి చెందుగాక అనే భావన చేసుకోండి. దీని వల్ల ఎంత అద్భుతమైన కార్మిక్ లాభాలు ఉంటాయో. మీ కుటుంబములో ఎవరికి ఆకలితో ఉండాల్సిన అవసరం రాదు. గ్యాస్ట్రిక్ ట్రబుల్స్ ఎవరికీ రావు. మీకున్న గ్యాస్ట్రిక్ ట్రబుల్స్ పోతాయి. ఒబేసిటీ ఉండదు. వజ్రాసనంలో కూర్చుని నమస్కారమ్స్ మాస్టర్ సి.వి.వి., నమస్కారమ్స్ మాస్టర్ సి.వి.వి., నమస్కారమ్స్ మాస్టర్ సి.వి.వి. టు యువర్ లోటస్ ఫీట్ అని అనుకుని మనస్ఫూర్తిగా "నేను తిన్న ఈ ఆహారము ఆకలిగా ప్రపంచములో ఉన్నవాళ్ళకి చెందుగాక" అని అనుకుని ఓ 5 లేక 10 నిమిషాలు కూర్చుని లేచిపొండి.

తరువాత శ్రీరామశర్మ ఆచార్య దగ్గర నుండి యజ్ఞవిద్య వస్తోంది, ఆయన దగ్గరే మనం ఈ దీక్ష తీసుకున్నాము కనుక ఆయనది, మాతాజీ ఫొటో వేరుగా పెట్టుకుని దానికి నమస్కారము చేసుకోండి. ఈ యంత్రాన్ని మీ ఎదురుగా పెట్టుకోండి.

దీని తరువాత గురుసత్తా+యంత్రము.కలిపి ఉన్న ఫొటో చూడండి. దీనిలో యంత్రము యొక్క మంత్రము కూడా ఉంది. ఇది గాయత్రి, షోడశీ కలిపినటువంటి మంత్రము. ఈ ఫొటోని మీ డ్రాయింగ్‌రూములోనో, ఎప్పుడూ మీకు కూర్చునే చోట పైన గోడకి తగిలించుకోండి చాలు. దాని కింద మీరు కూర్చోవడం అలవాటు చేసుకోండి.

మీకు కిట్‌లో ఇవ్వబడిన మిగితా ఫొటోలన్నీ మాత్రము మీరు పూజ చేసుకునేటప్పుడు, జపం చేసుకునేటప్పుడు మాత్రమే తెరిచి ఉండాలి, మిగితా సమయాలలో మూసేసి లేదా వాటి మీద ఓ గుడ్డ కప్పేసి ఉంచుకోండి.

<u>నియమావళి వివరణ :</u>

1) గురుపూజ చేసి గురునామము రోజుకి 12 మాలలు చేయాలి. ఏ గురువు నామమైనా పరవాలేదు. శ్రీరామశర్మ ఆచార్య అనుకోవచ్చు, ఓం నమో భగవతే రామకృష్ణాయ అనుకోవచ్చు, మదర్ మీరా అనుకోవచ్చు. ఇది నడుస్తూ కానీ, కూచుని కానీ చేసుకోవచ్చు. రోజుకి 12 మాలలు చేయాలి.

దీని తరువాత గురువుగారి అష్టోత్తరశతనామావళి ఉంది. దీన్ని మీకు వీలున్నప్పుడు రోజులో ఒకసారి ఎప్పుడైనా చదవాలి. దీంతరువాత దత్తాత్రేయ షట్చక్రస్తోత్రము చూడండి. భారతదేశంలో అక్షరాభ్యాసంలో ఇది నేర్పేవారు. మీ శరీరంలో ఉన్నటువంటి అక్షరాలను పట్టుకోవడమే నిజమైన అక్షరాభ్యాసం. ఇది రాబోయేటటువంటి రోజులలో కుండలినీ జాగరణకి ఉపయోగించుకుంటాము. ఈ దత్తాత్రేయ షట్చక్రస్తోత్రము చదివేటప్పుడు మనస్సుని ఆ చక్రాల మీద పెట్టుకుని చదవడం అలవాటు చేసుకోండి. ఇది ఆహారం తినక ముందు మాత్రమే చదవాలి.

కళ్లు మూసుకోండి. దీక్షాకార్యక్రమం పూర్తి అయ్యింది. మీరు ఏవేమి చేయాలో చెప్పాను. అవి చేసుకోండి. ఇవి రోజూ చేసుకుంటూ ఉంటే మీరు ఆధ్యాత్మికతను ఒక సైన్స్‌లాగా డెవలెప్ చేసుకోగలుగుతారు. మీరు ఒకటి ఖచ్చితంగా రోజు చేసుకోవాల్సింది ఉంది. అది ఏమిటంటే ఏది జరిగినా జరగకపోయినా గాయత్రి మంత్ర జపము మాత్రము రోజుకి ఓ గంట సేపు చేయాలి, మానకూడదు. అది ఫండమెంటల్ నియమము. రెండోది రోజుకి 15 నిమిషాలు పాటు సోహం అని శ్వాసని దీర్ఘంగా తీసుకుని, దీర్ఘంగా, నెమ్మదిగా వదలడం ఖచ్చితంగా చేయాలి.

కళ్లు మూసుకుని, హృదయం మీద చేయి పెట్టుకోండి. ఆ పరమగురువులతో, గురుచక్రాలతో లింక్ పెట్టుకోవడానికి సమాయుత్తం కండి. పరిపూర్ణముగా ఆర్తి తెచ్చుకోండి. ఓ అద్భుతమైన ప్రణాళిక ఇది. దీన్ని చేయగలిగే సామర్థ్యము ఇవ్వు తండ్రి అని ప్రార్థించండి. మేము చాలా బలహీనులము. మాకు చాలా చాలా చేయాలని ఉంది కానీ మా మానసిక స్థితి, శారీరక స్థితి దానికి అనుగుణ్యంగా లేదు. దానికి తగిన సామర్థ్యము మాకు ఇవ్వు. కర్మకాండ మేము ఖచ్చితంగా చేస్తాము. కానీ దానికి తగిన మానసిక సామర్థ్యము నువ్వు ఇవ్వు. మీరు కూడా కర్మకాండ మాత్రము ఖచ్చితంగా జరిగేటట్టుగా చూసుకోండి.

సమర్పణ చేసేసుకోండి ఆ గురువులకి. చేయి కిందకి పెట్టేసుకోండి. ఎడమ చేయి మీద కుడి చేయి రావాలి. ఒళ్లో పెట్టేసుకోండి. ఆ గురువుల యొక్క శక్తి మీలోకి వస్తోంది అని భావన చేసుకుని రిలాక్స్‌డ్‌గా ధ్యానముద్రలో కూచుని ధ్యానంలోకి వెళ్లండి. చేసేది ఏదో గురువే చేసుకుంటాడు. తరువాత ఓంకారము చేయించారు.

- - - - స్వస్తి - - - -

<u>సంస్కారము మహోత్సవము (యజ్ఞ విధానముతో)</u>

10-10-2003 ఉదయం 9.30 గంటల నుండి 12.30 వరకూ

<u>జన్మదిన సంస్కారము :</u>

మీకు అసలైన జన్మదినము అంటే ఏమిటో తెలుసా? నిజమైన జన్మదినము అంటే మీలో ఉన్న శ్వాసని పట్టుకోవడమే. మీలో శ్వాస ఎందుకు ఆడుతోందో తెలుసుకున్న రోజు అసలైన జన్మదినము. శ్వాస మీలోకి నిరంతరము వెళుతూ ఉంటుంది. దాని యొక్క కంట్రోల్ మీకు లేదు. ఏ ముక్కులోంచి ఎప్పుడు ఏ రకమైన శ్వాస వెళుతోందో కూడా మనకి తెలియదు. ఇప్పుడున్న విజ్ఞానము అంతా కూడా శ్వాస మనిషిలోంచి వెళ్లిపోయిన తరువాత తిరిగి తెప్పించలేదు. అది అర్థం అవ్వడం లేదు. అది పట్టుకోండి జన్మదినము అంటే అది.

మీరు ఊపిరి ఎందుకు పీల్చుకుంటున్నారో తెలుసుకున్న రోజున నిజమైన పుట్టిన రోజు అవుతుంది. నిజంగా జన్మదిన దీక్ష తీసుకున్న వాళ్లు అందరూ, మిగతా వాళ్లందరూ కూడా శ్వాస లోపలికి వెళుతోంది, శ్వాస బయటకి వస్తోంది. లోపలికి వెళుతున్న శ్వాసతో సత్ ప్రవృత్తులు మాత్రమే లోపలికి వెళుతున్నాయి అనే భావన, బయటకి వెళుతున్న శ్వాసతో మీలో ఉన్న దుష్ప్రవృత్తులు బయటకి వెళుతున్నాయి అనే భావన చేసుకోండి. శ్వాసతో పాటు నాలోని అహంకారము పోతోంది అనుకోండి. నేను చేస్తున్నాను అనేటటువంటి భావన అన్ని అరిష్టాలకి మూలకారణం. అదే పోగొట్టుకోమని చెప్తాడు భగవద్గీతలో. "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ - అహంత్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః" అని చెప్తాడు శ్రీకృష్ణుడు. ఏ విధంగా అయితే "అవశం ప్రకృతేవశాత్" ఊపిరి పీల్చుకోకుండా నువ్వు ఆగలేవు. అలాగే నీతో జరిగేవన్నీ కూడా తప్పనిసరిగా నీతో ఆ ప్రకృతి చేయిస్తుంది. 2 నిమిషాలు గాలి పీల్చకుండా ఆపితే బలవంతముగా గాలి లోపలికి వెళిపోతుంది. అలాగని లోపల కూడా ఆపలేరు. అసలు మనం ఎంత హెల్ప్‌లెస్ అనేది అర్థం చేసుకోండి. ఏదీ మన చేతిలో లేదు. కానీ ఆ వాయుశక్తి మీ జీవితాలకి ఒక అర్థం కల్పిస్తోంది. మీ జీవితాలకి ఒక పరమార్థం కలిపిస్తోంది.

అందరూ కళ్లు మూసుకుని ఆ శ్వాసని గమనించుకోండి అందరూ 3 నిమిషాల పాటు. నేను మిమ్మల్ని లోతుగా గానీ, దీర్ఘంగా గానీ పీల్చమనడంలేదు. ఊపిరి బిగపట్టకండి. లోపలికి వెళుతున్న, బయటకి వస్తున్న శ్వాసని గమనించండి. శ్వాసని మార్చవద్దు. ఆ ఛంధస్సుని ఫీలవ్వండి. ఆ శ్వాస ఛంధస్సు యొక్క తరంగాలలో ఊగండి. పీల్చుకోవడానికి కానీ, వదలడానికి కానీ ప్రయత్నించవద్దు. గమనించండి అంతే చాలు. ఆ రిథమ్, మీ శ్వాస యొక్క లయలో ప్రవహించండి. మీరు చేసేది ఏమీ లేదు, చేసేది ఏదో అదే చేస్తుంది. అది నాచురల్ ప్రాసెస్ అది. మీరు ఏమీ చేయడం లేదు. శ్వాసని గమనించడం నేర్చుకుంటున్నారు అంతే ఇప్పుడు.

దానికి సమర్పణ చేసుకోండి. దానికి లొంగిపోండి. ఏదయితే మీ శరీరాలను ధారణ చేస్తోందో, ఏదయితే మిమ్మల్ని మీరుగా నిలబెడుతోందో ఆ శక్తిని అజపాగాయత్రి అంటాము మనం. మనం జపం చేయకుండా జరిగే ఆ శక్తికి సమర్పణ చేసుకోండి.

ఇప్పుడు అందరూ అక్షింతలు తీసుకోండి. ఆ ప్రాణశక్తికి నమస్కారం చేస్తున్నామనే భావనతో యజ్ఞకుండం మీద వేసేయండి. మీ జీవితాన్ని నిలబెడుతున్నటువంటి వాయుదేవుడికి నమస్కారం చేసుకున్నారు ఇప్పుడు మీరు. ఆ వాయుశక్తిని గుర్తించారు మీరు.

ఇప్పుడు మనం మన శరీరంలో ఉన్న అగ్ని దేవతకి నమస్కారం చేసుకుంటాము. అక్షింతలు, కుంకుమ కలిపి తీసుకోండి చేతిలోకి. కుండం దగ్గరగా లేని వాళ్లు భావన చేయండి చాలు. భావన మాత్రంతో చేస్తే అంతర్ యాగం అంటాము. బాహ్యంగా చేస్తే బహిర్‌యాగం అంటాము. రెండూ కూడా ముఖ్యమే. ఈ అగ్ని తత్వానికి సంబంధించినటువంటి రెండు ఇంద్రియాలు మన దగ్గర ఉన్నాయి. ఒకటి జ్ఞానేంద్రియము, రెండు కర్మేంద్రియము. అక్షింతలు చేతిలోకి తీసుకున్న తరువాత కళ్లు మూసేసుకోండి. ఇదంతా కూడా మెంటల్ ఎడ్యుకేషన్. మీ మానసిక స్థితి మార్చే ఎడ్యుకేషన్ ఇది. మీ మనస్సు మారాలి. మొదట ఊపిరి ఎంత అద్భుతమైనదో, ఎంత చమత్కారకరమైనదో నేర్చుకున్నారు. దానికి కృతజ్ఞతలు చెప్పుకున్నారు. మూలాధారానికి కృతజ్ఞతలు చెప్పుకున్నారు. మీ యొక్క అపానవాయువుకి, ఎక్స్రేటరీ ఆర్గాన్స్‌కి కృతజ్ఞతలు చెప్పుకున్నారు. తిన్నది తింటూ పోయి, అది బయటకి వెళ్లకపోతే మహారోగాలు వస్తాయి.

ఇప్పుడు అగ్నికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాము. అగ్నికి జ్ఞానేంద్రియము కళ్లు. కర్మేంద్రియము కాళ్లు. మొత్తం సివిలైజేషన్ కానీ, ఆధ్యాత్మిక కానీ, ఏ విద్య అయినా సరే కళ్లు, కాళ్ల మీదే ఆధారపడి ఉంటుంది. కంటితో చదువుతాము, చూస్తాము. కాళ్లతో ఎక్కడకి వెళ్లదలచుకుంటారో అక్కడకి వెళతారు. మొత్తం సివిలైజేషన్‌కి బేసిస్ ఈ అగ్ని. అందుకే యజ్ఞములో కూడా అగ్నినే మనం ఉపయోగించుకుంటాము. కళ్లతో నేను మంచినే చూస్తాను అనే భావన చేసుకోండి. మంచినే చూస్తాను అంటే చెడును చూడను అని కాదు. చెడులో ఉన్నటువంటి మంచిని చూస్తాను అని అర్థం. అసలు చెడు ఉండదు వాడికి కళ్లలో. అసలు చెడు అనేది ఏదీ లేదు ప్రపంచములో. కేవలము మన దృష్టికోణమే మంచీ, చెడుగా మారుస్తుంది. మన పరిస్థితులే మంచీ, చెడుగా మారుస్తుంది. పెరుగు చాలా మంచిది. కానీ టైఫాయిడ్ వచ్చినవాడికి మీరు పెరుగు అన్నం పెట్టారు అనుకోండి, వాడు చస్తాడు. అంచేత పెరుగు మంచిదా, కాదా అన్నది కాదు ముఖ్యం. మీ దృష్టి మంచిది అవునా కాదా అనేది ఇంపార్టెంటు. మంచి వాడికి లోకం అంతా మంచిగానే కనిపిస్తుంది. చెడ్డవాడికి లోకం అంతా చెడుగానే కనిపిస్తుంది. అంచేత మీరు ఈ రోజు ఆ నిర్ణయం తీసుకోండి. నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్. ఎటువంటి సంఘటన జరుగుతున్నా, మంచి జరుగుతున్నా, చెడు జరుగుతున్నా, జరిగేది మాత్రము ఖచ్చితంగా మంచిదే. అది ఎందుకు మంచిదో ఆ క్షణంలో మనకి తెలియక పోవచ్చు, అనేటటువంటి దృఢమైన విశ్వాసంతో నేను జీవిస్తాను. ఏమి జరిగినా, ఏమి జరుగుతున్నా, నేను ఏది చూస్తున్నా అది మంచిదే. నాకు తెలిసినంతవరకూ మంచినే చూడడానికి ప్రయత్నిస్తాను. రెండో నిర్ణయం ఏమిటంటే నేను ఎప్పుడూ మంచి పనులకే నా కాలాన్ని ఉపయోగిస్తాను. మంచి చోట్లకే వెళతాను. ఈ రెండు లక్షణాలు, దృష్టి, కాళ్లు ఈ రెండూ కూడా ఎప్పుడూ మంచికే వినియోగిస్తాను అనేటటువంటి నిర్ణయం జన్మదిన నిర్ణయము అన్నమాట. సంవత్సరానికి ఒకసారి కాదు, ప్రతిరోజు నిర్ణయించుకోవాలి ఇది నిద్రలేవగానే. ఇది నోటితో అనడం కాదు. మీ ఆచరణలో దాన్ని దింపుకోవాలి. ఒక్కరోజులో దిగదు. అందుకే అభ్యాసం అంటాము. రోజూ మీరు ఇలా అనుకుంటూ ఉంటే మెల్లి మెల్లిగా మీ దృష్టి మారుతుంది. దృష్టి మారుతున్నప్పుడల్లా మీ అడుగులు మారతాయి, మీ ఆచరణ మారుతుంది. అంతేకానీ అందరిని విమర్శిస్తూ మేము చాలా మంచి పనులు చేస్తున్నాము అనేటటువంటిది చాలా దయనీయమైన పరిస్థితి. న్యూస్ పేపర్లు దానికి కారణం. అంతా క్రిటిసిజమే వాటిలో లేకపోతే భయంకరమైన న్యూసులే తప్ప ఒక మంచి న్యూస్ అనేది ఎక్కడా ఉండదు మనకి. అంచేత ఆధ్యాత్మిక జగుత్తులో ఒక మంచి నిర్ణయం ఏమిటంటే నేను న్యూస్‌పేపర్ చదవను అనుకోవడం. మీకు కావలసినది, ఉపయోగపడేది ఎలాగైనా మీ చెవిలో పడుతుంది.

నింద, విమర్శ వద్దు. నువ్వు ఎప్పుడు విమర్శ చేయగలవు అంటే ఎదుటివాడిలోని తప్పులు వెతకగలిగితే, తప్పు నీకు కనిపిస్తే. ప్రేమమయమైన హృదయంలో తప్పులు కనిపించవు. మన పిల్లవాడు ఎంత తప్పు చేసినా మనం దాన్ని కవర్ చేయడానికి ప్రయత్నిస్తారు. తప్పులు పట్టుకోవడం వల్ల వాళ్లు ఎదుగుతారు అని నాతో చాలా మంది అంటూ ఉంటారు. తప్పులు పట్టుకోవడం వల్ల ఎవరూ ఎదగరు. శిక్షింపబడడం వలన ఎవడూ ఎదగలేదు ఈనాటివరకూ. దాని వల్లే ఎదిగేడట్టయితే ఈ జైలు నుండి వచ్చే వాళ్లందరూ కూడా అద్భుతమైనటువంటి మానవులుగా మారిపోవాలి. అలా మారినట్టుగా ఈనాటి వరకూ మనకి నిదర్శనాలు లేవు. కానీ ఒక గురువు దగ్గరకి వెళ్లి ఆయన ప్రేమలో స్నానం చేసినటువంటి వ్యక్తి, హంతకుడు కూడా మహామానవుడిగా మారినటువంటి అనేక ఉదాహరణలు మనకి తెలుసు. ఆ ప్రేమమయ దృష్టి మీకు రావాలి. నింద అనేదే వద్దు అసలు. ఆ నిర్ణయం తీసుకోండి. అందుచేత నా కళ్లను, నా కాళ్లను సవ్యంగా వినియోగించుకుంటున్నాను ఇప్పటి నుండి అనే నిర్ణయం తీసుకోండి. నా దృష్టి ఎప్పుడూ ప్రేమమయంగా ఉంటుంది. మనం ఎవరిని ప్రేమిస్తామో వాళ్లలో దోషాలు కనిపించవు. కనిపించాయి అంటేనే మీలో ప్రేమ తగ్గింది అని అర్థం. దోషాలు చూసేవాడు రాముడిలోనూ, కృష్ణుడిలోనూ కూడా దోషాలు చూస్తారు. అంచేత ఆ యాంగిల్ ఆఫ్ విజన్ మార్చుకోండి. పుట్టిన రోజు మీరు తీసుకోవాల్సిన రెండో నిర్ణయం ఇది. అద్భుతమైనటువంటి అగ్నిశక్తి నా జీవితాన్ని నియామకం చేస్తోంది. అంచేత ఇప్పుడు అగ్ని దేవుడికి నమస్కారం చేసుకోండి. మీ చేతిలో ఉన్న అక్షింతలు యజ్ఞకుండం మీద వేసేయండి.

మూడో తత్వము ఆకాశతత్వము. వాక్ శక్తి. మన అందరికి వాక్‌శక్తి ఉంది. దత్తాత్రేయ షట్చక్రస్తోత్రము ద్వారా అక్షర జ్ఞానము కలిగించబడింది. మొట్టమొదటి సారి మన శరీరములో ఉన్నటువంటి అక్షరాల గురించి మనకి అవగాహన వచ్చింది. ఎంతలా మీకు అవగాహన పెరగాలి అంటే ఏవిధంగా అయితే డి.టి.పి. అది చేస్తున్న వారు అక్షరాలను చూస్తూ కీ బోర్డు మీద వేళ్లు కదిపేస్తారో, మీరు నోటితో అక్షరాలను ఉచ్చారణ చేస్తూ, మీ వెన్నుపూసలో ఉన్నటువంటి షట్చక్రాలలో దాన్ని కలపడం నేర్చుకోవాలి. కా అన్నామనుకోండి అనాహత చక్రములో ఉన్నటువంటి క అనే అక్షరము, విశుద్ధిలోని ఆకారము ఈ రెండు కలిస్తే కా అవుతుంది. వి అనాలనుకోండి మూలాధారములోని వ అనే అక్షరము, విశుద్ధి చక్రములోని ఇ అనే అక్షరము ఈ రెండు కలవాలి. అంచేత ఈ ఫీలింగ్ మీకు తెలియాలి లోపల. అది ఎప్పుడైతే మీరు కరెక్ట్‌గా చేయగలుగుతారో, మీరు కళ్లుమూసుకుని భస్మము అన్నారనుకోండి మీ చేతిలోకి భస్మము వస్తుంది.

మీరు కళ్లు మూసుకుని యాపిల్ అంటే మీ చేతిలోకి అది వస్తుంది. ప్రాక్టీస్ అంతే. వాక్‌శక్తిని నేను అలా ఉపయోగించుకోబోతున్నాను. నా శరీరములో ఉన్నటువంటి అక్షరాలను నేర్చుకుని, నా శరీరములో కింద ఉన్నటువంటి మూలాధారము, స్వాధిష్ఠానము,మణిపూరకము, అనాహతము ఉన్నటువంటి హల్లులను, విశుద్ధి చక్రములో ఉన్నటువంటి స్వరములో కలుపుకునేటటువంటి విద్యను నేను నేర్చుకుంటాను. ఆ వాక్‌శక్తి ద్వారా అప్పుడు మీరు ఏం అంటే అది జరుగుతుంది.

గురువులంటే ఎందుకు జరుగుతుంది? మనమంటే ఎందుకు జరగడం లేదు అంటే కారణం ఇదే. దే నో ఇట్స్ కాంబినేషన్. లోపల మన చక్రాల మీద మీట ఎలా నొక్కాలో వాళ్లకి తెలుసు. మీరు అలాగే నొక్కుతున్నారు లేకపోతే ఆ మార్పు బయటికి రాదు. మీరు కొన్ని మాటలు మాట్లాడగలుగుతున్నారు కదా. అంటే అర్థం ఏమిటి ఖచ్చితడంగా ఆ చక్రాల మీద ఉన్నటువంటి అక్షరాలు నొక్కబడుతున్నాయి. కాని డిఫాల్ట్ సిస్టమ్‌లో ఏం జరుగుతోందంటే వైఖరి మాత్రమే బయటికి వస్తోంది మిగతా మూడు మనము పట్టుకోలేకపోతున్నాము. పరా, మధ్యమ, పశ్యంతి. ఈ మూడు పట్టుకునేదే త్రిపదా గాయత్రి. అందుకు ఒక్క గంట గాయత్రి మంత్రము చేసుకోమనేది. మీకు తెలిసినా తెలియకపోయినా, ఆ గాయత్రి మంత్రము మీరు అలా చేసుకుంటూ ఉంటే ఒక సంవత్సరము లోపల మీరు ఆ మిగతా మూడు సిస్టమ్స్ మీకు ఆన్ అయిపోతాయి. పరాశక్తిలో నొక్కగలిగితే ఆ వైబ్రేషన్‌న మీరు ఆ వస్తువు మీ చేతిలోకి వస్తుంది. అందుకే యజ్ఞము చేస్తున్నప్పుడు ఆ మంత్రజపము చేసుకుని పూర్ణాహుతిలో ఆ మంత్ర జపము చేస్తే సశరీరముగా మనుష్యులు బయటికి వస్తారు. అసంభవము కాదది. కథలు అనుకుంటాము మనము అవి. ద్రుపదుడికి ద్రోణాచార్యుడి మీద కోపం వచ్చింది. ద్రోణాచార్యుణ్ణి నాశనం చేసేటటువంటి వ్యక్తులని నేను సంపాదించుకోవాలని ప్రార్థన చేస్తే యజ్ఞము పూర్తయ్యాక యజ్ఞకుండములోంచే దృష్టద్యుమ్నుడు, ద్రౌపది బయటికి వచ్చారు. సశరీరముగా. మీరూ అది చేయవచ్చు. అది ఆధ్యాత్మిక విద్య యొక్క పరాకాష్ఠ. కానీప్పుడు మీరు ఈ చిన్న చిన్న మంత్రజపాలతో ఏం చేయగలుగుతారంటే తక్షణం దాన్ని క్రియేట్ చేయలేకపోయినా, ఈ వాతావరణంలో ఆ తరంగాలు ఏర్పడి దానికి తగినటువంటి వాతావరణము మీకు రావడం మొదలుపెడుతుంది. అది ఆకర్షిస్తుంది. వక్‌శక్తి యొక్క ఆకర్షణశక్తి.

వాక్‌శక్తి రెండు రకాలుగా పని చేస్తుంది. వికర్షణగా, ఆకర్షణగా పని చేస్తుంది. వాక్‌శక్తి యొక్క వికర్షణశక్తి ఎలక్ట్రిసిటీకి కారణం అయ్యింది. తరువాత మీరు ఈ సైన్స్ అంతా అర్థం చేసుకుందురుకాని. ఇప్పుడు నేను చెప్పేటటువంటి ఈ సైన్స్ అంతా కూడా నెట్ స్క్యాన్ డాట్ ఆర్గ్‌లో జ్వాలాకూల్ అనేటటువంటి ఒక మహర్షి యొక్క రచనలున్నాయి. ఫ్రీ డౌన్‌లోడ్. మీకు ఇష్టం ఉంటే ఆ 24 పుస్తకాలు డౌన్‌లోడ్ చేసుకుని చదువుకోండి. అందులో 1200 పేజీల తెరవని పుస్తకం ఉంది. అది "ట్రీటిస్ ఆన్ కాస్మిక్ ఫైర్" అందులోంచి చెప్తున్నాను నేను. కేవలము పూజలు చేయడం వల్ల మాత్రమే, కర్మకాండ చేయడం వల్ల మాత్రమే మీకు ఈ జ్ఞానము రాదు. మీరు చదవాలి. ఇండికేషన్స్ ఇస్తున్నాను ఎక్కడ దొరుకుతున్నాయో చెప్తున్నాను. రాబోయేటటువంటి రోజులలో ఈ పుస్తకాలన్నీ మీ ద్వారా ప్రపంచములో ఏ ఒక్కడి ద్వారా అయినా ప్రాక్టికల్‌గా అందచేయబడితే, ఇది సఫలం అయినట్లే. ఆ పుస్తకములో ఏం చెప్తాడంటే, ఇప్పుడు మనము ఉపయోగిస్తున్నటువంటి వాక్ శక్తి డివిజన్ విఖండము అవడానికి. ఎనాలసిస్ విశ్లేషణ. మనము ఏం పట్టుకోవాలన్నా అఖండంగా పట్టుకోలేము, విఖండముగా పట్టుకోగలము. టి.వి.లో మీకు కనిపించే బొమ్మ కూడా విఖండమైనదే. ఒకొక్క చుక్క, ఒకొక్క చుక్క ఏర్పడుతుంది. ఆ చుక్కలన్నీ మీరు కలుపుకుంటారు. అక్కడన్నీ చుక్కలే ఉన్నాయి. దానిని క్రిస్టల్స్ అంటాము ఇంగ్లీషులో. అక్కడ నిజానికి బొమ్మ ఏమీ లేదు. బిందువులు మాత్రమే ఉన్నాయి. కాని వాక్‌శక్తికి ఆకర్షించే గుణము కూడా ఉంది. కర్షయతి కృష్ణ. ఆకర్షించేటటువంటి శక్తి కృష్ణ. ఈ విద్యుత్‌శక్తి. ఇప్పుడు మనం విశ్లేషణాత్మకమైన దానికి ఉపయోగించుకుంటున్నాము దానిని. రాబోయేటటువంటి రోజులలో ఇదే విద్యుత్ శక్తిని మనం కలిపేటటువంటి శక్తికి వాడతాము. ఆ కలిపే శక్తిని సూర్యశక్తి అంటాము. అది మనం ఇక్కడ ఉపయోగించుకోబోతున్నాము. ఈ అగ్నిని సూర్యుడి యొక్క గాయత్రి మంత్రముతో కలుపుకుని ఆకర్షించుకునే పరిస్థితి ఏర్పరుస్తాము. మన మనస్సులో ఏ విధమైనటువంటి కోరికలు ఉన్నాయో ఆ కోరికలని మనం ఆకర్షించుకుంటాము. అంచేత వాక్‌శక్తి ద్వారా పరిస్థితులను నిర్మించే, ఆకర్షించే స్వభావాన్ని నేను వృద్ధి చేసుకుంటున్నాను అనే భావాన్ని చేసుకోండి. మీ వాక్‌శక్తి వల్లనే జరిగేటటువంటి పనులు జరగడం లేదు. ఎందుకు పరిస్థితులు ఆగిపోతున్నాయి అంటే మీకే అపనమ్మకం. అబ్బే జరగదండి అది అంటాము. మీకు ఇప్పుడు కోటి రూపాయలు వస్తాయి అన్నామనుకోండి. ఎక్కడండీ, నాకు కోటి రూపాయలు ఎక్కడ నుండి వస్తాయండి, రావు అంటారు. మీరు నోటితో అనక్కరలేదు. మీ మనస్సులో ఆ భావన ఉంటుంది. అందుకని రాదు. ఆ శ్రద్ధ, ఆ విశ్వాసం. మెల్లిమెల్లిగా వృద్ధి చెందుతాయి అవి మీకు ఈనాటి నుండి. అది ఈ అగ్నిశక్తి ద్వారా, యజ్ఞము ద్వారా, వాక్‌శక్తి ద్వారా, విశుద్ధి చక్రము ద్వారా మీరు నేర్చుకోబోతున్నారు.

వాక్కు ద్వారా పరిస్థితులను ఆకర్షించే లక్షణాలను నేర్చుకుంటున్నాను అనుకొని అక్షింతలు వేసేయండి యజ్ఞకుండము మీద. అక్షింతలు ఉన్నా లేకపోయినా పరవాలేదు. అవి కేవలం ఒక మీడియమ్‌గా పని చేస్తాయి మీకు మనస్సు అటూ ఇటూ వెళ్లకుండా. మనస్సు ద్వారా పైన చెప్పిన లక్షణాన్ని సంపాదించుకుంటున్నాను అనే దానికి అక్షింతలు ఉంటే మంచిదే కానీ లేకపోయినా కంగారు పడవద్దు. ఆ థాట్, భావన ఇంపార్టెంటు ఇక్కడ.

అంచేత జన్మదినము నాడు మనం మూడు శక్తులని ఉపయోగించుకోవడం నేర్చుకున్నాము. వాయువు ద్వారా నెగ్ ప్రవృత్తులని దించుకోవడం, అగ్ని ద్వారా మంచి దృష్టిని, ఆకాశము ద్వారా మంచి వాక్కుని దింపుకోవడం నేర్చుకున్నాము.

దీని తరువాత జలతత్వము. నీళ్లు మీ దగ్గర ఉంటే చేతిలోకి తీసుకుని దాన్ని కవర్ చేసేసుకోండి. తమాషా ఏమిటంటే, ప్రతీ పూర్ణత్వముపొందినటువంటి శరీరములోనూ 75 శాతం కంటే ఎక్కువ నీరు ఉంటుంది. మన శరీరములో 75 శాతం కంటే ఎక్కువ నీరు ఉంది. పృథ్విలో 75 శాతం కంటే ఎక్కువ నీరు ఉంది. పండులో కూడా 75 శాతం కంటే ఎక్కువగా వాటర్ ఉంది. అలాంటి కాయగూరలనీ

వాటిని వాటిలోని వాటర్‌ని మనం ఉడికించి ఎగరగొట్టేసి తినడం వల్ల జలతత్వము యొక్క సరసత, సజలత మనం పోగొట్టుకుంటున్నాము. అటువంటి ఆహారం తింటున్నాము కనుక మన జీవితాలలో కూడా సరసత, సరస్వతి పోయింది. జీవితాలలో అనవసరమైనటువంటి ఆవేశాలు, కుచ్ఛితమైనటువంటి మనోభావనలు ఎందుకు చేరుకుంటున్నాయి అంటే సవ్యమైన జలతత్వము లేదు. సజలశ్రద్ధ అంటాము. ఇందాక చెప్పాను కదా ద ఫెయిత్ విల్ మూవ్ మౌంటెన్స్. ఆ ఫెయిత్ తెచ్చుకోవడానికే ఈ సాధనలన్నీ కూడా. నేను ఇంత మంత్రజపము చేసాను కనుక ఇది జరుగుతుంది అనుకుంటావు, జరిగిపోతుంది. మంత్రజపం చేయకుండా కూడా ఇది జరుగుతుంది అంటే జరుగుతుంది. కానీ నీకు అనుమానం వస్తుంది, అది జరుగుతుందో లేదో అని. కానీ మంత్రజపం చేయడం వలన విశ్వాసం పెరుగుతుంది. అందుకని మంత్రజపం చేస్తున్నప్పుడు ఎప్పుడూ కూడా కలశస్థాపన చేస్తాము. నీళ్లు స్థాపిస్తాము. జలతత్వము యొక్క ఆ రుచి, మన జీవితాలలో ఆ రుచి లేదు. ఎంత సుఖాలు ఉన్నా కూడా ఏదో అసంతృప్తి. అందరూ అంతే కదా. నువ్వు ప్రెసిడెంట్ దగ్గరకి వెళ్లినా వాడికీ అసంతృప్తే, ఏమీ లేని వాడి దగ్గరకి వెళ్లు వాడికి కూడా అసంతృప్తే. కానీ యోగుల దగ్గరకి వెళ్లండి, అంతా తృప్తే వాళ్లకి. జలతత్వము యొక్క పూర్ణత అది. జలతత్వానికి సంబంధించినటువంటి రెండు ఇంద్రియాలు మన దగ్గర ఉన్నాయి. ఒకటి నాలిక, రెండోది ఉపస్థేంద్రియము (యూరినరీ ట్రాక్). ఈ రెండూ కూడా చాలా ప్రముఖపాత్ర వహిస్తాయి మన జీవితాలలో. నాలుక రుచి, రెండోది రిప్రొడక్టివ్ ఆర్గాన్స్, క్రియేటివ్ శక్తిని ఇస్తుంది. ఈ రెండూ కూడా ఈనాడు మిస్యూజ్ అవుతున్నాయి. ఈ రెండింటిని కూడా మనం సవ్యంగా ఉపయోగిస్తాము అని దీక్ష తీసుకుంటాము మనం. నాలుకని ఉపయోగించడమే రాదు మనకి. నాలుక భౌతికజగత్తులో రుచి చూపిస్తుంది, సూక్ష్మ జగుత్తులో వాక్‌శక్తిని సూచిస్తుంది. మనం ఇప్పుడు మాట్లాడుకుంటున్నది ఆ వాక్‌శక్తి వల్లే. ఇది కాకుండా నాలుకకి కారణజగత్తులో ఇంకో శక్తి ఉంది. ఆ శక్తిని పరిస్థితులు మార్చే శక్తి అంటాము. చేతనత్వాన్ని మార్చే శక్తి అంటాము. అద్భుతమైనటువంటి ఆరేటర్స్ ఉంటారు. బాగా మాట్లాడగలరు. కానీ క్యాసెట్ వింటే అన్నీ అపభ్రంశపు మాటలే వాళ్లవి. గాంధీ గారు అయితే 'శ' స గా పలుకుతాడు. వత్తులు పలకలేడు ఆయన. కానీ ఆయన హిందీలో ఇచ్చిన స్పీచ్ వినడానికి స్టేషన్స్ నిండిపోయేవి. విజయవాడకి ఆయన వచ్చినప్పుడు బ్రిటిషర్స్ కాలంలో ఆయన మాట్లాడితే తప్ప రైలు కదలనివ్వలేదు. ఏంటా శక్తి. ఆయన యొక్క భౌతిక వాక్కు కాదు పని చేసేది, చేతనత్వాన్ని మార్చేసేటటువంటి వాక్కు పని చేస్తుంది. ఎక్కడ నుంచి వచ్చింది మీకు ఈ శక్తి అని అడిగితే గాయత్రి మంత్రముతో వచ్చింది ఈ శక్తి నాకు అని ఆయన రాసుకున్నాడు.

అంటే గాయత్రి మంత్రము చేతనత్వాన్ని మారుస్తుంది. పాజిటివ్‌గా మారుస్తుంది. ఇతరులకి హాని కలిగించే విధంగా అది మార్చదు. అంచేత ఈ వాక్కుని ఇతరుల చేతనత్వాన్ని మార్చడానికి నేను ఉపయోగిస్తాను అని గట్టిగా సంకల్పం తీసుకోండి. ఇప్పుడు మనం చేసేటటువంటి ఈ కార్యక్రమాలన్నింటిలో వాడే వాక్కుని స్థూల వాక్కు అనము, పరావాక్కు అంటాము దీన్ని. ఈ వాక్కు మీ శ్రద్ధని మారుస్తుంది. మీ నమ్మకాన్ని మారుస్తుంది. అంచేత చేతనత్వాన్ని మార్చేటటువంటి, శ్రద్ధను పెంచేటటువంటి వాక్కు నా ద్వారా బహిర్గతమవుతోంది. నాతో పాటు ఈ మాటలు అనండి. మీరు లోపల అనుకుంటే జరగదు. బయటకి అనండి. రావణాసురుడు చనిపోవాలని విశ్వామిత్రుడు, వశిష్ఠుడు కూడా అనుకున్నారు లోపల. కానీ చావలేదు. అంచేత ఋషులు అనుకుంటేనే జరగదు అది. మనం లోపల అనుకుంటే ఎలా జరుగుతుంది. రాముడు వచ్చి బహిర్గతంగా యాక్షన్ చేస్తే చచ్చాడు రావణాసురుడు. అంచేత బయటకి అనండి.

"నేను ఈ రోజు నుంచి వాక్కు యొక్క కారణ ధర్మమైనటువంటి చేతనత్వాన్ని మార్చే శక్తిని పొందుచున్నాను" అక్షింతలు మీ ముందు వదిలేయండి.

దీని తరువాత ప్రముఖమైనది పృథ్వి తత్వము. కళ్లు మూసుకుని మీ యొక్క శరీరాన్ని భావన చేసుకోండి. మొత్తం శరీరాన్ని కంటి ముందు ఊహించుకోండి. ఆజ్ఞాచక్రము వద్ద జ్యోతి వెలిగించుకుని ఆ జ్యోతిలో ఉండేటటువంటి వేడి హృదయంలోకి, ఆ జ్యోతిలో ఉన్న వెలుతురు లివర్ (కాలెయము)లోకి వెళుతున్న భావన చేసుకోండి. హృదయం వైపు, ఎడమవైపు వేడి, కుడివైపు వెలుతురు, ఈ వేడి+వెలుతురు యొక్క సమన్వయము ఆజ్ఞా చక్రం దగ్గర ఉంది అనే భావన చేయండి.

నాతో పాటు అనండి. "పంచతత్వాలతో నిర్మితమైన ఈ కాయమును దానిని నా యొక్క ఆత్మ ఎందుకు సృష్టించుకుందో, దానికి మాత్రమే ఉపయోగపడుగాక".

ఈ నిర్ణయాలు మీరు మీ నిర్ణయాలుగా తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే మీకు అవి ఉపయోగపడతాయి.

మీలో ఎవరికైనా అసలు ఆత్మ ఎందుకు మీ శరీరాన్ని సృష్టించుకుందో తెలుసా? మీకే కాదు, అసలు ఆత్మ ఎందుకీ ఈ శరీరాన్ని సృష్టించుకుందో ఎవరికీ తెలియదు ఈనాడు. పెద్ద పొలిటీషియన్స్‌కి తెలియదు, రౌడీలకి తెలియదు, ఈనాడు సక్సెస్ బిజినెస్‌పీపుల్ అనిపించుకున్న వాళ్లకి కూడా తెలియదు. ఎవరికీ తెలియదు.

ఈ జీవితం ఇప్పటి వరకూ వృధా అయిపోయింది. కానీ ఈనాటి నుండి మీ దృష్టికోణం ఎలా ఉండాలి అంటే కనీసం రోజుకి ఒక గంట సేపు ఎందుకు నేను జీవిస్తున్నాను అనేది తెలుసుకోవడానికి కేటాయిస్తాను అనే నిర్ణయం తీసుకోండి. మనకి తెలియదు మనం ఎందుకు జీవిస్తున్నాము సశరీరంతో, ప్రాణంతో. ఎంత అద్భుతమైనటువంటి అంధకారములో మనం జీవిస్తున్నామో. ఆఖరికి పూజలు ఎందుకు చేస్తున్నామో కూడా తెలియదు. అది మంచిది అంటున్నారు కనుక చేస్తాము, వచ్చేసాము అంతే. కానీ అది మన సంస్కారము. అనేక జన్మల పాజిటివ్ సంస్కారలతో ఈ గురుపరంపరతో మనం లింక్ అవుతున్నాము. అంతవరకూ ఆత్మ యొక్క సృష్టి కరెక్టే. దీన్ని వదలకండి ఇంక నేను చెప్పినటువంటి ఆ నియమాలని పాటిస్తూ ఉండండి.

అంచేత పంచతత్వాలతో నిర్మితమైనటువంటి ఈ భౌతిక శరీరాన్ని సదుపయోగము చేసుకొనుటే జన్మదినము యొక్క ఉద్దేశ్యము.

అది సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే కాదు. పూజ్య గురుదేవులు ఏం చెప్పారంటే ప్రతీరోజా కొత్త జన్మేనని. ప్రతీరోజా మీరు ఈ నిర్ణయాలు తీసుకోండి.

<u>ప్రతీ జన్మదినమునాడు తీసుకోవాల్సిన నిర్ణయాలు :</u>

పంచతత్వాలతో నిర్మితమైనటువంటి ఈ శరీరము, నీటి యొక్క సజలత్వము, అగ్ని యొక్క ప్రఖరత్వము, వాయువు యొక్క స్పర్శ, ఆకాశము యొక్క ప్రేమ ఇదంతా కూడా నా జీవితములో నేను ప్రొది చేసుకుంటాను అనేటటువంటి సఫలమైనటువంటి నిర్ణయం మీరు తీసుకున్నాక, ఆహుతులు వేస్తున్నప్పుడు ఈ వాక్యాలు ఇక్కడ తిరుగుతున్నాయి మన నిర్ణయాలుగా, అవి అగ్ని ద్వారా ఆహుతులు వేస్తున్నప్పుడు దానికి తగిన వాతావరణం వస్తుంది. ఇది జన్మదిన సంస్కారానికి చేయవలసినటువంటి కర్మకాండ.

<u>పుంసవన సంస్కారము :</u>

ఇందాక నేను చెప్పాను. అసలు ఆత్మ ఎందుకు ఈ శరీరాన్ని ధారణ చేస్తోందో మనకి తెలియదు అని. తల్లి యొక్క గర్భంలో ఉన్నప్పుడు కనుక ఆ బీజాలు ఆత్మకి అందచేస్తే దానికి అప్పటి నుండి తెలుస్తుంది అది ఎందుకు వస్తోందో. ప్రహ్లాదుడు అంత గొప్పవాడు ఎందుకు అయ్యాడు అంటే నారదుడి యొక్క సంస్కారము. ఇలాంటి ఒక దివ్య యజ్ఞీయవాతావరణంలో ఈ మంచి పని జరగడం ఒక అదృష్టం. అందరూ చేయించుకోవచ్చు. మీ శరీరాలలో పెరుగుతున్న ఆత్మల అదృష్టం అది. పూజ్య గురుదేవుల లాంటి ఒక అద్భుతమైనటువంటి గురువు ఆశీర్వచనాలలో, ఆ గురువు యొక్క శిష్యుల యొక్క సమక్షములో మీ యొక్క ఆత్మలకి ఈ సంస్కారము జరుగుతోంది. ఈ సంస్కారములో మీ పాత్ర ఏమిటో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి ముందు. కుటుంబములో ఉన్నటువంటి వాళ్ళ, ముఖ్యంగా కుటుంబములో ఉండే పెద్దలు, కుటుంబము అంటే భారతీయ ఋషుల యొక్క ఊహలో తల్లితండ్రీ వాళ్లు మాత్రమే కాదు. సమాజం మొత్తం ఒక కుటుంబమే. వసుధైక కుటుంబకం - అసలు ఈ విశ్వమే ఒక కుటుంబము అని. అంచేత తల్లి గర్భంలో పెరుగుతున్న ఆ పిండానికి, తల్లి గర్భంలో పెరుగుతున్న ఆ ఆత్మకు ఇప్పుడు మనం చెప్పుకునేటటువంటి విషయాలు అన్నీ కూడా బోధింపబడుతున్నాయి. బోధింపబడ్డాయి.

అంచేత కళ్లు మూసుకుని గురుదేవులని ప్రార్థన చేయండి. (అక్కడకి విచ్చేసిన అందరితో చేయించారు).

"రాబోయేటటువంటి ఆ దివ్య ఆత్మలకు, వాటి జీవిత లక్ష్యము స్పష్టముగా తెలియుచున్నది. వాటి జీవితములో ప్రతి అడుగు వారి లక్ష్యసాధనకు తగిన వాతావరణము ఏర్పడుచున్నది.

ఆ వాతావరణము ఏర్పడడానికి, సమాజంలో పెద్దలైనటువంటి మేము, కుటుంబ సభ్యులము పరిపూర్ణముగా సహకరిస్తాము."

ఇది మీరు వాగ్దానం చేస్తున్నారు. ఉత్తినే కబుర్లు చెప్పడం కాదు. అర్థం అయ్యిందా. ముఖ్యంగా కుటుంబములో ఉన్న పెద్దలు. భర్త, అత్త, మామ మొదలగు వారు ఆ బాధ్యత తీసుకోవాలి. అంచేత ఈ సంస్కారము చేయించుకుంటున్న తాలూకా వాళ్లు ఉంటే ఇక్కడకి వచ్చేయండి, దగ్గరగా.

(ఇంకోటి నేను చెప్తున్నాను, ఈ సంస్కార మహోత్సవాలకి, యజ్ఞాలకి ఫాంట్లు, షర్టులు పనికి రావు. ఈసారికి ఒప్పుకుంటున్నాను. కానీ ఈసారి ఎవరైనా యజ్ఞాలకి ఫాంట్లు, షర్టులతో వస్తే లోపలికి రానివ్వను. యజ్ఞాలని ఒక ఫార్స్‌గా చేయకండి.)

ఆ కుటుంబ సభ్యులకి అక్షింతలు అందచేయండి. ఎదురుగా నుంచోండి. ఆశీర్వదించడం అంటే నేను ఇందాక చెప్పిన బాధ్యత తీసుకోవడమే, గుర్తుంచుకోండి.

గాయత్రి మంత్రము చదివించారు ఆశీర్వచనము సమయములో. అక్కడ ఉన్నవారందరూ కూడా ఆ ఆశీర్వచన కార్యక్రమములో పాల్గొన్నారు.

ఒక చిన్న విషయం గుర్తుంచుకోండి. తల్లి గర్భంలో పెరుగుతున్న ఆ 9 నెలలలో బాహ్య జగత్తులో 90 సంవత్సరాలలో వాడు ఏం చేయాలో ఆ విద్యని నేర్చుకుని వస్తాడు. దాని తరువాత దానికి అనుకూలమైన పరిస్థితులు లేకపోవడం వలన విస్మృతి గర్భంలో పడిపోతుంది. చివరకి కేవలం తినడం, పడుకోవడం మాత్రమే అలవాటు చేసుకుంటాడు. పనికి రానటువంటి జీవచ్ఛవాలలాగానే జీవిస్తున్నారు. అంచేత మీరు గుర్తుంచుకోవలసినది ఏమిటంటే ఈ కాబోయేటటువంటి తల్లులకు ఆధ్యాత్మిక విద్యను తెలిపేటటువంటి పుస్తకాలు, జీవిత పరమార్థం తెలిపేటటువంటి పుస్తకాలను లేకపోతే అవి తెలిసే వాతావరణంలో ఉంచడం చాలా ముఖ్యం. ఇదంతా చేయలేకపోతే కనీసం వాళ్ల మనస్సులు బాధ పడకుండా మీరు చూడగలిగితే ఋషులు ఇచ్చే గ్యారెంటీ ఏమిటంటే ఆ పిల్లవాడు జీవితంలో ఎప్పుడూ బాధపడడు. అసంభవం అది. తల్లి గర్భంలో ఉండగా, తల్లికి బాధ అంటే ఏమిటో తెలియకుండా ఉంచగలిగితే బయటకి వచ్చినటువంటి శిశువులకి బాధ అంటే ఏమిటో తెలియదు. వాడికి అసంతృప్తి పరిస్థితులు కూడా ఎప్పుడూ రావు. కానీ ఇప్పుడు తల్లిగర్భంలోకి వచ్చినప్పటి నుంచి అసంతృప్తే. ప్రతీదానికీ టెన్షన్సే. అటువంటి వ్యక్తులు బయటకి వస్తున్నారు. ప్రపంచానికే టెన్షన్ కలగ చేస్తున్నారు. ఆ సైన్స్ మీకు అర్థం అవ్వాలి. ఈ పుంసవన సంస్కారములో తల్లికి ఎట్టి పరిస్థితులలోనూ కూడా ఏ విధమైనటువంటి టెన్షన్స్ కలుగకుండా చూసుకోండి. అంచేత తల్లులూ, వాళ్ళ టెన్షన్ పెడితే నేనేం చేసేది అని మీరు ఫోజ్ కొట్టకండి.

తల్లులూ, మీరు కూడా జాగ్రత్తగా వినండి. వాళ్ళ ఎంత టెన్షన్ కలుగ చేసినా మీరు టెన్షన్ పడకుండా ఉండడం నేర్చుకోండి. అది ఒక పెద్ద తపస్సు. మీరు మీ పిల్లల కోసం చేయవలసినది. ఒక వేళ ఏ టెన్షన్ అయినా ఉన్నాకూడా మీరు ఆ టెన్షన్‌ని వదిలించుకోండి.
[illegible]

జీవించగలుగుతారు. ఆ ప్రిన్సిపల్ అర్ధం చేసుకోండి. పుంసవన సంస్కారములో ఆ ప్రిన్సిపల్సనే వేదమంత్రాల ద్వారా చెప్పబడుతుంది. కానీ వేదమంత్రాల ద్వార చెప్తే మీకు ఏమీ అర్ధం కాక, అటూ ఇటూ చూస్తారు కనుక ఆ మంత్రాలలో ఉన్నటువంటి అంతరార్థం మీకు చెప్పున్నాను.

ఐదు సార్లు పుట్టబోయేటటువంటి ఆ శిశువు చాలా ఆనందకరమైన పరిస్థితులలో జీవిస్తాడు అనేటటువంటి భావన చేస్తూ మీరు గాయత్రి మంత్రము చేయండి. మొత్తము మీ మానసిక స్థితి వీళ్ల మీదకి ప్రవహింపచేయండి. అది అద్భుతమైన ఫలితాలను ఇస్తుంది. 5 సార్లు అంటే చాలు. వీళ్ల పిల్లలు సుఖంగా ఉండాలి, వాళ్ల యొక్క ఆత్మ లక్ష్యాన్ని నెరవేర్చుకోగలగాలి అనేటటువంటి భావన మనస్సులో చేసుకుంటూ 5 సార్లు గాయత్రి మంత్రము చేద్దాము. ఓం. . . (5 సార్లు గాయత్రి మంత్రము చేసారు అందరూ మాస్టరుగారితో కలిసి.) కదలకుండా 2 నిమిషాలు అలాగే కూర్చోండి.

తల్లులు తమ బాధ్యతని గుర్తించి, సమాజం తన బాధ్యతను గుర్తించి ఆరోగ్యకరమైన, శక్తికరమైనటువంటి, శక్తివంతులైనటువంటి సంతానము వస్తోంది అనే భావనతో అక్కడ పెట్టినటువంటి హవన సామాగ్రి సువాసనను ముక్కుతో గట్టిగా పీల్చుకోండి. ఇందాక చెప్పాను వృద్ధితత్వము సుగంధము ద్వారా వెళుతుంది కనుక, శరీరపోషణకు, నూతన శరీర నిర్మాణానికి కావలసినటువంటి వన మూలికలతో తయారు చేసినటువంటి ఆ వనమూలికలను మీకు ఇవ్వబడింది. మీ ఆశీర్వాదము, గాయత్రి మంత్రము యొక్క శక్తి, వాళ్ల యొక్క సంకల్పశక్తి ఈ వనమూలికల ద్వారా గర్భస్థ శిశువుకి చేరి, ఒక అద్భుతమైన వ్యక్తిత్వ నిర్మాణం జరుగుతోంది.

- - - - - -

<u>యజ్ఞోపవీత సంస్కారము :</u>

ఈ సంస్కారమును చాలా జాగ్రత్తగా అర్ధం చేసుకోండి. ఇది ఏమిటి అంటే ఏ యజ్ఞము మీరు ఇప్పుడు చేయబోతున్నారో, దాన్ని మేము నిరంతరము గుర్తుంచుకుంటాము. ఈ యజ్ఞవిద్యను మేము నిరంతరము గుర్తుంచుకుంటాము. ఆ గుర్తుంచుకోవడానికి కావలసిన ఫార్ములా ఆ సూత్రములలో ఇవ్వబడ్డాయి. యజ్ఞోపవీత సూత్రముల రూపంలో ఇవ్వబడతాయి.

(అందరికి యజ్ఞోపవీతములు ఇవ్వబడ్డాయి.) యజ్ఞోపవీత సంస్కారము చేయించుకుంటున్న వాళ్లు డయాస్ మీదకి వచ్చేయండి. అందరూ కూర్చోండి. ఒక్కళ్లు నా ఎదురుగా రండి. యజ్ఞోపవీతాన్ని రెండు చేతులతో పట్టుకుని ఆ రెండు చేతులు పైకి ఎత్తండి. అంటే పరిపూర్ణంగా సమర్పణ. అంటే ఒక రింగ్‌లాగా ఫామ్ అవుతుంది అది ఆకాశానికి, పృథ్వికి పారలల్‌గా.

కళ్లు మూసుకుని ఆర్తి తెచ్చుకోండి. ప్రపంచములో ఉన్నటువంటి ఐదు శక్తులని మీరు ఇప్పుడు ధరించబోతున్నారు. ఆ 5 శక్తులే మీకు ఎప్పుడూ కావలసినటువంటి శక్తి, కావలసినటువంటి మార్గదర్శనము చేస్తాయి అనే భావన చేసుకోండి. నాతో పాటు అనండి.

ఓం బ్రాహ్మీం శక్తిం ఆవాహయామి, స్థాపయామి - నా యొక్క ఈ యజ్ఞోపవీతములో బ్రహ్మ యొక్క సృజనాత్మక శక్తిని స్థాపిస్తున్నాను.

ఓం వైష్ణవీం శక్తిం ఆవాహయామి, స్థాపయామి. - ప్రకృతిలో ఉన్న పరిపాలనా శక్తిని ఈ యజ్ఞోపవీతములోకి ఆహ్వానిస్తున్నాను. స్థాపిస్తున్నాను.

ఓం రౌద్రీం శక్తిం ఆవాహయామి, స్థాపయామి - ప్రకృతిలో ఉన్న అవాంఛనీయతను తీసివేసేటటువంటి రుద్రశక్తిని ఆహ్వానిస్తున్నాను. ఈ యజ్ఞోపవీతములో దానిని ధారణ చేస్తున్నాను.

ఓం గురు శక్తిం ఆవాహయామి, స్థాపయామి. - ఈ బ్రహ్మ, విష్ణు, రుద్రశక్తుల సమన్వయమైనటువంటి గురుశక్తిని నా యజ్ఞోపవీతములోకి ఆహ్వానిస్తున్నాను. స్థాపిస్తున్నాను.

గురు బ్రహ్మః గురుర్ విష్ణుః గురుదేవో మహేశ్వరః గురుసాక్షాత్ పరంబ్రహ్మః తస్మై శ్రీగురువే నమః

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః

ఓం మహాకాల శక్తిం ఆవాహయామి, స్థాపయామి. - ఈ యజ్ఞోపవీతములో మహాకాలుడి యొక్క శక్తిని ఆహ్వానిస్తున్నాను. స్థాపిస్తున్నాను. నా జీవితము కాలానుగుణ్యముగా, బ్రహ్మవిష్ణుమహేశ్వర స్వరూపమైన గురుశక్తి యొక్క నిర్దేశానుసారమే ఇప్పటి నుండి నడుస్తుంది అనే ప్రతిజ్ఞ చేస్తున్నాను.

మెల్లిగా మీ కుడి చేతిని పైకెత్తి, యజ్ఞోపవీతాన్ని కుడి చేతి కిందుగా నడుము మీదకి వచ్చేలాగా జార్చి, మీ ఎడమవైపు భుజం మీద వేసుకోండి. ఆడవాళ్లు దాన్ని కంఠాభరణంలాగా వేసుకోండి. పొడుగు ఎక్కువగా ఉంటుంది కనుక రెండు పేటలుగా దాన్ని చేసుకుని కంఠంలో మాలలాగా ధరించండి.

ఇది వరకూ ఉన్న యజ్ఞోపవీతం ఎవరికైనా ఉంటే దాన్ని తీసేయండి. దాన్ని ఒక ప్లేట్‌లో నీళ్లు తీసుకుని ఆ నీళ్లలో వడేయండి. యజ్ఞోపవీతం మొత్తం ఆ నీళ్లలో మునగాలి. ఆ జాగ్రత్త తీసుకోండి.

ఇవంతా మీరు నేర్చుకుని చాలా మందికి చెప్పవలసినటువంటి సమయం ఆసన్నమయ్యింది. మీ అందరికి ఈ ప్రక్రియ అర్థం అయిపోయి ఉంటుంది. యజ్ఞోపవీత సంస్కారం అంటే ప్రకృతిలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తితో తాదాత్మ్యము, పరిపాలన శక్తితో తాదాత్మ్యము, ప్రకృతిలో ఉన్న అవాంఛనీయతలను దగ్గరకి రానివ్వకుండా ఉండేటటువంటి రౌద్రీశక్తితో తాదాత్మ్యము, ఈ మూడింటిని ఎలా ఉపయోగించుకోవాలో చెప్పేటటువంటి గురువుతో తాదాత్మ్యము, దాని తరువాత ఈ నాలుగు దేశకాల పరిస్థితులలో, ఆ మహాకాలుడు

యొక్క ప్రవాహములో ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలుసుకునేటటువంటి జ్ఞానాన్ని, ఆ సూత్రములను, ఆ ఫార్ములాను నేను పట్టుకుంటాను అనేటటువంటి నిర్ణయం ఇది. మీ భుజస్కందాల మీద ఆ భారం ఉంది. భుజం మీద వేసుకోవడంలో అంతరార్థం అది. నేను కూడా ఆ గురువుల యొక్క బరువుని కలిసి మోస్తాను అనే దీక్ష ఇది. ఏ విధమైనటువంటి బరువు ఇది. సృజనాత్మక, పరిపాలనాత్మక, సంహారాత్మక. ఈ మూడింటిటిని కలిపేటటువంటి గురుతత్వాత్మక, ఇదంతా కాకుండా ఫైనల్‌గా అన్నింటినీ కంట్రోల్ చేసేటటువంటి సమయం, ఆ మహాకాలుడికి అనుగుణ్యముగా నేను జీవిస్తాను అనేటటువంటిది యజ్ఞోపవీత సంస్కారము. మన జీవితాలు అలా మారాలి.

<u>అన్నప్రాసన సంస్కారము :</u>

నా దృష్టిలో ఈ సంస్కారముకంటే అద్భుతమైనటువంటిది ఇంకోటి లేదు. ఈ 16 సంస్కారాలలో నన్ను వ్యక్తిగతంగా మీరు దేన్ని ఇష్టపడతారు అంటే అన్నప్రాసన సంస్కారాన్ని ఇష్టపడతాను. పాపని ఇక్కడకి తీసుకురండి. పాయసం కూడా తీసుకోండి. పాయసాన్ని తల్లి చేతికి ఇవ్వండి. అందరూ నాతో కలిసి ఓ 5 సార్లు గాయత్రి మంత్రం చెప్పండి. ఓం . . . . . .

ఈ సంస్కారములో చాలా ప్రముఖమైనది ఏమిటంటే అన్నము ద్వారా మనస్సు ఎలా నిర్మించబడుతుంది అనేది. పుంసవన సంస్కారము నుంచి పిల్లవాడికి 5వ ఏడు వచ్చే వరకూ మీరు ఒక ప్రణాళిక ప్రకారం కనుక ఆహారం ఇస్తే, వాడిని ఇంజనీరుని చేయచ్చు, డాక్టరుని చేయచ్చు, మీరు ఏ మార్గంలో వాడిని తీసుకుని వెళ్లదలచు కుంటే ఆ మార్గంలో తీసుకుని వెళ్లవచ్చు ఆహారం యొక్క ప్రాముఖ్యత అది. ఎలాంటి అన్నము తింటామో అలాంటి మనస్సు ఏర్పడుతుంది. అంచేత అన్నముని మార్చడము ద్వారా మీరు చేతనత్వాన్ని మార్చవచ్చు. అన్నప్రాసన సంస్కారము అంటే అది. కానీ ఇప్పుడు అన్నప్రాసన అంటే ఏమిటి? ఒకసారి ఒక తీపి పదార్థాన్ని పెట్టేసి మన పని అయిపోయింది అంటాము. అన్నప్రాసన అంటే అటు సమాజానికి, ఇటు తల్లితండ్రులకి కూడా ఆహారము యొక్క క్రియేటివ్ యాంగిల్ తెలియాలి. ఎలాంటి ఆహారం తింటే ఎలా శిశువు యొక్క మనస్సు ఎలా మారుతుంది, మీరు ఏ డైరెక్షన్‌కి వాడిని మార్చదలచుకున్నారు, దానికి వాతపిత్తకఫాలు అనేటటువంటివి రోగ నిర్ధారణ చేసేటటువంటివి కావు ఆయుర్వేదములో. వాతప్రకృతి అనేటటువంటిది స్పేస్‌ని, ఆకాశ తత్వాన్ని నియంత్రించే నియంత్రణని ఇస్తుంది. పిత్తము అనేటటువంటిది అగ్నితత్వాన్ని నియంత్రించే సంస్కారముని ఇస్తుంది. కఫము పృధ్వితత్వాన్ని, పృధ్విని కంట్రోల్ చేసేటటువంటి సంస్కారముని ఇస్తుంది. మన పిల్లవాడిని ఎటు వైపు పంపించదలచుకున్నాము, స్పేస్ ఏజ్‌లోకా, ఫైర్‌ఏజ్‌లోకా, లేకపోతే మెటీరియలిస్టిక్ ఏజ్‌లోకా అనేదాన్ని బట్టి ఆహారం ఇవ్వాలి. ఈ దృష్టికోణంలో మీరు ఆ ఆయుర్వేదా విజ్ఞానాన్ని ఉపయోగించుకోవడానికి సమాయుత్తులు కండి. ఈ పిల్లవాడికి, ఈ శిశువుకి ఎలాంటి మనస్సు ఏర్పరచుకోవాలో జ్యోతిష్యశాస్త్ర సహాయంతో నిర్ణయించుకుని, ఆ రోజు తల్లితండ్రులకి ఒక లిస్ట్ ఇస్తారు ఆయుర్వేద పండితులు. జీవితాంతము పీళ్లకి ఈ ఆహారమే పెట్టండి మీరు. మనస్సులు మారిపోతాయి. అద్భుతమైనటువంటి జీవితాలు వస్తాయి. వందలాది సంవత్సరాలు ఆయుష్షు ఉండేది. మళ్లీ ఆ విద్యను మనం రివైవ్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. దాన్ని మనం గుర్తు చేసుకుంటూ, గాయత్రి మంత్రము అన్నింటికీ మూలము కనుక, గాయత్రి మంత్ర శక్తితో నిండినటువంటి ఆహారాన్ని రోజూ మనం పెడుతూ ఉంటే, అంటే పాలు ఇస్తాన్నా, ఏమి ఇస్తాన్నా, ఏ ఆహారం పెడుతున్నా దాని మీద చేయి పెట్టి మూడు సార్లు గాయత్రి మంత్రమును ఉచ్ఛరించి, ఆ తరువాత ఆ పిల్లవాడికి ఇస్తే, ఈ విద్య అంతా మెల్లిగా బీజరూపంలో అతనిలోకి వెళ్లిపోతూ ఉంటుంది. మెల్లిమెల్లిగా ఈ విద్యను మనమందరం కలిసి వృద్ధిలోకి తీసుకుని వద్దాము. ఆ లక్ష్యమును గుర్తు చేసినటువంటి ఈ శిశువుకి ఖచ్చితంగా అభినందనలు. ఈ విధంగా చేయాలి అనేది మళ్లీ ఒకసారి గుర్తు చేసాడు ఈ శిశువు మనకి.

ఇప్పుడు తల్లి ఆ శిశువుకి నెమ్మదిగా ఆ గాయత్రి మంత్రముతో చార్జ్ చేయబడినటువంటి పాయసాన్ని పడుతుంది. మనమందరం కూడా ఆ సమయంలో గాయత్రి మంత్రము ఉచ్ఛారణ చేస్తూ ఉందాము. ఓం. . . . (గాయత్రి మంత్రము సామూహికంగా అందరూ ఉచ్ఛారణ చేసారు).

<u>పెళ్లిరోజు సంస్కారము :</u>

ఈ సంస్కారము చేయించుకుంటున్న వాళ్లు ముందుకు రండి.

శక్తి-శివుడు లేనిదే, పురుషుడు-ప్రకృతి లేనిదే, స్త్రీ శక్తి-పురుషశక్తి లేనిదే సృష్టి లేదు. ఏ విధమైనటువంటి నిర్మాణాత్మకమైనటువంటి కార్యక్రమాలు కూడా జరగవు. అంచేత మన భారతీయ సంస్కృతిలో వివాహము అనేటటువంటి చాలా పెద్ద సంస్కారము. కానీ ఈ సంస్కారములో చాలా ముఖ్యమైనది ఏమిటి అంటే సప్తపది. 7 అడుగులు కలిసి వేయడం. 7 అడుగులు కలిసి వేస్తే మిత్రులు అయిపోతారు అని. ఒక జన్మకే కాదు జన్మజన్మాంతరాలకి అని కూడా అర్థము. అంచేత ఆ సప్తపది యొక్క అంతరార్థాన్ని అర్థం చేసుకుంటూ ఈ దంపతుల చేత 7 అడుగలు వేయిద్దాము. ముందు భార్య ఉంటుంది. వెనకాతల భర్త నడవాలి. నాతో పాటు అంటూ అడుగులో అడుగు కలిపి వేయండి.

<u>మొదటి అడుగు :</u> ఓం మూలాధార శక్తిం ఆవాహయామి, స్థాపయామి - మా యొక్క జీవితాలలో మూలాధార శక్తిని కలిసి పంచుకుంటాము.

<u>రెండవ అడుగు :</u> ఓం స్వాదిష్ఠాన శక్తిం ఆవాహయామి, స్థాపయామి - మా యొక్క జీవితాలలో స్వాధిష్ఠాన శక్తిని కలిసి పంచుకుంటాము. కలిసి ఉపయోగించుకుంటాము.

<u>మూడవ అడుగు :</u> ఓం మణిపూరక శక్తిం ఆవాహయామి, స్థాపయామి - మా యొక్క జీవితాలలో మణిపూరక శక్తిని కలిసి

ఉపయోగించుకుంటాము. మణిపూరక శక్తి అయినటువంటి దృష్టిని, కాళ్లను, సవ్యముగా ఉపయోగించుకుంటాము.

<u>నాలుగవ అడుగు :</u> ఓం అనాహత శక్తిం అవాహయామి, స్థాపయామి - మా యొక్క హృదయాలను పరిపూర్ణమైనటువంటి ప్రేమతో నింపుకుని ప్రకృతిలో ఈ ప్రేమ శక్తి యొక్క పరిపూర్ణతకి మా జీవితాలను ఆదర్శముగా చూపిస్తాము.

<u>ఐదవ అడుగు :</u> ఓం విశుద్ధ శక్తిం అవాహయామి, స్థాపయామి - మా యొక్క జీవితాలలో వాక్ శక్తిని ప్రేమమయంగా ఉంచుకుంటూ, పరస్పరము ప్రేమను పెంచుకుంటూ, ఆ ప్రేమను కుటుంబములో ఉంచుతూ, ఆ ప్రేమమయ కుటుంబము సమాజానికే ఆదర్శంగా అవడానికి కావలసినటువంటి విశుద్ధ శక్తిని మేము కలిసి ఉపయోగించుకుంటాము.

<u>ఆరవ అడుగు :</u> ఓం ఆజ్ఞా శక్తిం అవాహయామి, స్థాపయామి - గురువు యొక్క ప్రేరణ, గురువు యొక్క ఆజ్ఞ, ఆ గురువు చేతనత్వానికి పరిపూర్ణముగా లొంగిపోయి దానికి తగినట్లే మేము ఆచరణ చేస్తాము. మా జీవితాలను గురువు యొక్క ఆజ్ఞానుసారమే మలచుకుంటాము.

<u>ఏడవ అడుగు :</u> సహస్రార సిద్ధి -

ఇప్పుడు వెనక్కి తిరగండి. ఈ అడుగు మాత్రము భర్త అడుగులో భార్య అడుగు వేయాలి.

ఓం సహస్రార శక్తిం అవాహయామి, స్థాపయామి - నాలాంటి గురుశక్తికి లొంగిపోయినటువంటి, ప్రేమమయమైనటువంటి కుటుంబమునకు ఆదర్శంగా కనీసము ఒక వెయ్యి కుటుంబాలకి మా యొక్క మార్గదర్శనము అందేటట్టుగా చూసుకుంటాను.

ఇది భర్త మీద పడినటువంటి ప్రత్యేక బాధ్యత. కొంచెం బరువుగానే ఉంటుంది. ముందు నడవగానే సరిపోదు. బాధ్యత కూడా తలకెత్తుకోగలగాలి.

క్లుప్తంగానే మొత్తం కర్మకాండను ముగించాను. ఈ సంస్కారమహోత్సవాలు మీరు ప్రతీ నెలా చేసుకోవచ్చు. ఓ 3 రోజుల పాటు ఒక ఉత్సవంలాగా చేసుకోవచ్చు. ఇప్పుడు నేను దాని యొక్క కర్మకాండని కలుపకుండా, జ్ఞానకాండని మాత్రమే చెప్తున్నాను నేను. కర్మకాండని కూడా కలిపితే చాలా మంచిగా 3 రోజులు కూడా చేసుకోవచ్చు. కర్మకాండలో జరిగేటటువంటి తతంగములో చాలా ముఖ్యమైనటువంటి పాత్ర ఏంటి అంటే పుష్పమాలలు ఒకళ్లకి ఒకళ్లు వేసుకోవడం. పుష్పము అంటే ఏమిటో అర్థం చేసుకోండి ముందు. నా జీవితము పుష్పము వలే ఆనందదాయకంగా, ఇతరులకి ఆనందమునిస్తూ, ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ జీవిస్తాను అనేటటువంటి లక్ష్యము. పువ్వుని ఎప్పుడు చూసినా మీకు ఉషారు వస్తుంది. అర్థం అవుతోంది కదా. ఈ పూలమాలలు ఒకళ్లకి ఒకళ్లు వేసుకోవడంలోని అంతరార్థము ఏమిటంటే మా జీవితాలు ఎప్పుడూ ఆనందమయంగా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటాయి, ప్రేమమయంగా ఉంటాయి. మా జీవితాలు ఇతరులకి కూడా ఈ ఆదర్శాన్ని చూపిస్తాయి.

దంపతులు దండలు మార్చుకోండి. మనమందరం ఆ సమయంలో గాయత్రి మంత్ర ఉచ్ఛారణ చేద్దాం.

"ఓం భూర్ భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్"

ఇప్పుడు చందనధారణ. బొట్టు పెట్టుకోండి పరస్పరము.

"చందనస్య మహాత్మ్యం పవిత్రం పాపనాశనం అపదాం హరతే నిత్యం లక్ష్మి తిష్ఠతి సర్వదా".

ఏ సంస్కారమహోత్సవమునైనా ఉత్సాహంగా, ఆనందముగా జరుపుకోండి. జ్ఞానకాండ అర్థం చేసుకుంటూ కర్మకాండ కూడా కలుపుకోండి. అన్ని కుటుంబాలు కలిసిపోండి. ఈ కుటుంబము, ఆ కుటుంబము వేరు వేరు అని అనుకోవద్దు. అందరి ఆనందములో అందరూ పాలు పంచుకోవడం నేర్చుకోండి. వసుధైక కుటుంబకము అనేది ఆ విధంగా వస్తుంది. ఎవరు గొప్ప, ఎవరు తక్కువ అని కాదు. ఎవరు కుటుంబములోని సభ్యులు, ఎవరు కాదు అని కాకుండా ఏ విధంగా కావాలంటే ఆ విధంగా ఆనందముగా కర్మకాండను కూడా చేసుకోండి. ఈ జ్ఞానము, ఈ భావము ఉత్సాహంగా ఉండాలి అనేటటువంటి వేదిక మనము రగుల్చుకోబోతున్నాము. అందుకని ఈ సంస్కారములు అన్నీ అయ్యాక అగ్ని స్థాపన చేస్తాము. ఈ జ్ఞానము, ఈ భావము మాలో నిలబడాలి అనే ఉత్సాహం కోసం అగ్ని స్థాపన చేయబోతున్నాము. తదుపరి యజ్ఞము పూర్తి చేయించారు.

- - - - స్వస్తి - - - -

[illegible] 2-48